వ్యా. దోషములలో వాతము వ్యాపించుస్వభావము కలది. పిత్తకఫములకన్న నతి శీఘ్రముగ రోగముల గల్గించునది. తాను ప్రకోపమునొంది యితరములగుపిత్తకఫముల గూడ ప్రకోపింపజేయును. దోషాంతరమునకు తాను లొంగక స్వతంత్రముగ నుండును. పిత్తకఫములచే జనించురోగములకన్న నధికసంఖ్యాకములగు రోగముల గల్గించును. ఇట్టి విశేషములు వాతమునకు దక్క తక్కినపిత్తకఫములకు లేవు. పైజెప్పినకారణములచే పిత్త కఫములకన్న వాతము మిక్కిలి బలవత్తరమైనది.

ఇచ్చట నీవిమర్శనము తెలుంగునకి:—వాతమునకు చంచలగుణము స్వభావసిద్ధ ముగ నుండుటంజేసి పలుదెరంగుల వ్యాపించుశక్తి గల్గియుండును. "పిత్తం పంగు కఫఃపంగుఃపంగవో మలధాతవః, వాయునా యత్ర నీయన్తే తత్ర గచ్ఛన్తి మేఘవత్" అని తంత్రాన్తరవచనముచే పిత్తకఫములు రెండును క్రమము నియతములగుస్థానములవఁబలి యితర స్థానములకుఁబోవు సామర్థ్యము లేకుండుననియు, వాయ్యవిద్రవము యెచ్చటికి గొనిపోవునో ఆస్థానములయందెల్ల వాతముతోగూడ లేమును వ్యాపించిపోవుచుండుననియు తెలిసెడి. ఈప్రమాణముచేత పిత్తకఫములకు స్వతంత్రశక్తి లేదనియు, క్రమంతట (వాతసంబంధము లేక) వ్యాపించుశక్తి లేదనియు, ఇతరదోషముల ప్రకోపింపజేయుశక్తి లేదనియు నేర్పడినది. వాతమునకు పైజెప్పినగుణములు కల్గియుండుటంజేసి అతిశీఘ్రముగ స్వతంత్ర ముగనే వ్యాపించి రోగముల గల్గించును.

మఱియు వాతపిత్తకఫముల వేరువేరజనించు రోగముల పరిగణించునపుడు సాన్నిపాతిక సంగ్రహమున వాగ్భటాచార్యుడిట్లు చెప్పెను:—"ఆశీతిర్వాతజా రోగాశ్చత్వారింశచ్చ పిత్తజాఃవింశతి శ్శ్లేష్మజాశ్చైవ" ఈవాక్యముచే వాతమున గల్గురోగములు ఎనుబది యనియు, పిత్తజనితములు నలువదియనియు, కఫమున జనించునవి యిరువదియనియు తెలియుచున్నది. ఈపరిగణనముచే వాతజనితరోగసంఖ్య మిక్కిలి యధికముగ నున్నది గాన పైజెప్పినకారణములచే కఫపిత్తములకన్న వాతము మిక్కిలి బలిష్ఠమని చెప్పదగి యున్నది.

అవతారిక:—పైజెప్పిన వాతపిత్తకఫములచే వేరువేరుగ జనించుటంజేసి వాత ప్రకృతి, పిత్తప్రకృతి, కఫప్రకృతి యని ప్రకృతులు మూడువిధములు. వీనిస్వరూపము

వాగ్భటాచార్యునిచే నిట్లు చెప్పబడెను:—"శుక్రార్తవవైశేష్యాద్గర్భాణాం విశేషేణ విప్రకృతిః. తైశ్చ త్రిధా ప్రకృతయో హీనమధ్యోత్తమా పృథక్, సమధాతు స్సమస్తా సుశ్లిష్టా నిద్దోషా ద్విదోషజాశ్చ" మనుజులపిండోత్పత్తికి తల్లిదండ్రుల శుక్రశోణితములకూటమి ముఖ్యకారణము. అట్టి శుక్రశోణితములు నియమముగ త్రిదోషములసంబంధము కల్గియే యుండును. అట్టి మూడుదోషములలో నేదోషభాగము శుక్రశోణితములయం దధికముగ నుండునో ఆశుక్రశోణితసమవాయముచే జనించినపురుషుడు ఆప్రకృతి కల్గియుండును (వాతం బధికముగ నుండునెడ వాతప్రకృతియు, పిత్త మధికంబగునేని పిత్తప్రకృతియు, కఫం బధికముగ నుండునెడ కఫప్రకృతియు గల్గునటు) అట్టి ప్రకృతి యంత్వత్తి కాల మునసే సంక్రమించుటంజేసి మనుజులను విడువనోపదుగాని విషమున జనించినపురుషుకు విషమమే బాధకల్గకుండునిధముగ అట్టి ప్రకృతిమాత్రముచేత మనుజులకు రోగములబాధ సంభవింపనోపదు. పైజెప్పిన మూడు ప్రకృతులలో వాతప్రకృతి హీనంబును, పిత్తప్రకృతి మధ్యమంబును, కఫప్రకృతి యుత్తమంబు నగును. త్రిదోషములలో న్యూనాధిక్యములులేక సమములై శుక్రశోణితముల సంక్రమించియుండునపుడు పుట్టినమనుజుడు సమప్రకృతి యగును. ఇది యుత్తమోత్తమమైనది. మరియు మూడుదోషములలో రెండేసిదోషము లధికములుగ నుండుతరి ద్విదోషప్రకృతి (వాతపిత్త, వాతకఫ, పిత్తకఫ ప్రకృతి) సంభవించును. త్రిదోషములును సమకాలమున వానివానిప్రమాణమునకన్న నధికముగ నుండునపుడుపుట్టినమనుజుడు సన్నిపాతప్రకృతి యగును. ఈద్విత్రిదోషప్రకృతి రోగములకు కారణమగుటంజేసి నింద్యము అని పైవాక్యముల కర్థము. ఇట్టి ప్రకృతుల ననుసరించి చికిత్సానిధానమును గల్పించుట యిపసరము గావున నీక్రింద వానిలక్షణములు వేరువేర జెప్పబడును.

వాతప్రకృతిలక్షణము

మూ. ప్రాయోఽతవేవ పవనాధ్యుషితా మనుష్యాః
దోషాత్మకాః స్ఫుటితధూసరకేశగాత్రాః,
శీతద్విషశ్చలధృతిస్మృతిబుద్ధిచేష్టా
సౌహార్దదృష్టిగతయోఽపి బహ్వప్రలాపాః. ౧౩
అల్పాపి తృక్ఫజీవితనిద్రాస్వన్నస్థిచలజాగ్రదవాచః,
నాస్తికా బహ్వభుజస్సకలాసాః గీతవాద్యమృగయాకలిలోలాః.
మధురామ్లకటూష్ణమాంసకాంక్షాః కృశదీర్ఘ కృతయస్సశీర్ణయాతాః,
న దృఢా న జితేన్ద్రియా నచార్యాః న చ కాన్తావయితాః బహుప్రజా వా. ౧౪

నేత్రాణి చైషాం ఖరధూసరాణి కృశాస్యచారూణి మృతోపమాని,
ఉన్మీలితానీవ భవన్తి సుప్తా శైలప్రమస్థో గగనం చ యాతి. ౧౬
అధన్యా త్వక్‌స్థిరాద్ధాతసిరా ప్రోన్నతపిణ్డికాః,
శ్వసృగాలోష్ట్రగృధ్రాఖుకాకానూకాశ్చ వాతికాః. ౧౭

వ్యా. వాతప్రకృతికల మనుజులు వారదుష్టములగు శరీరములు గల్గియుందురు. వారివెండ్రుకలు శరీరంబును కొసలయందు చిట్లి ధూళిపటలనవిధముగ నుండును. చల్లని వస్తువులయందును శీతోపచారములయందును ద్వేషమును గల్గును. ధైర్యము, స్మృతి (జ్ఞాపకశక్తి), బుద్ధి, చేష్టలు, ఇవి నిల్కడలేక చంచలములై యుండును. ప్రీతియు దృష్టియు గమనంబును మిక్కిలి చంచలములై యుండును. విసువులేక యధికముగ మాట లాడుదురు. అట్టివారికి పిత్తకఫుబులును జీవితంబును నిద్రయు స్వల్పముగ నుండును. తొడలు మిక్కిలి కృశించి యుండును. వాక్కు చంచలమై గద్గదస్వరము కల్గియుండును. వారు నాస్తికమతము నవలంబించి యధికముగ భుజించెదరు. విలాసముతోగూడి సంగీతము నందును, వాద్యములయందును, వేటయందును, కలహమునందును ఆసక్తి కల్గియుందురు. మధుర ఆమ్లకటురసములయందును, ఉష్ణపదార్థములయందును, మాంసమునందును మిక్కిలి యాసక్తిగల్గియుందురు. కృశించి మిక్కిలి నిడుదయైనయాకారముకల్గి నడచునపుడు పాద ములచప్పుడు కల్గియుందురు. శరీరము దృఢముగాక యింద్రియముల జయింపనేరక అనార్యవర్తనులై యుందురు. కాంక్షలకు వారు ప్రియులుగారు. వారికి సంతాన మధిక ముగ నుండదు. వారికన్నులు కర్కశములై ధూళిగ్రస్తినవిధములై కృశించి సుందర ములుగాక చచ్చినవానికన్నులబోలియుండును. నిద్రగొనుచున్నపుడు కన్నులు అరమోటుపు గల్గి తెరువబడినట్లు కానబడును. స్వప్నమునందు పర్వతములపైని వృక్షములపైని ఆకసము పైని నడచినట్లు కలగనును. వానిశరీరమునందలి ధమనులును సిరలును వాతపూరితములై మాంసపుకండరములు అదరుచుండును. ఇట్టిలక్షణములు కల్గినమనుజులు వాతప్రకృతికల వారని యెరుంగునది. ఈవాతప్రకృతికలవారు ప్రశస్తులు కారు. మరియు కుక్క నక్క ఒంటె గ్రద్ద ఎలుక (పుదికొక్కు) కాకి అను నీజంతువులబోలిన స్వభావము కల్గి యుందురు.

పిత్తప్రకృతి లక్షణము

మూ. పిత్తం వహ్నిర్వహ్నిజం వాయదస్మాత్
పిత్తోద్రిక్తస్తీవ్రతృష్ణాబుభుక్షుః,

గౌరోష్ణాఙ్గిః తామ్రహస్తాక్షిపివక్త్రః
శూరో మానీ పిఙ్గకేశోఽల్పకామః (రోమా) ౧౮
దయితసూల్యవిలేపనమణ్డనస్రుచిరాశ్రితవత్సలః,
విభవసాహసబుద్ధిబలాన్వితో భవతి భీష్మగతిర్ద్విషతామపి. ౧౯
మేధావీ ప్రశిథిలసన్ధిబద్ధమాంసో నారీణామనభిమతోఽల్పశుక్ర
కామః, ఆవాసః పలితతరఙ్గనీలికానాం భుఙ్క్తేఽన్నం మధురక
షాయతిక్తశీతమ్. ౨౦
ఘర్మద్వేషీ స్వేదనః వూతిగన్ధిఃభూర్యచ్చాపక్రోధపానాశనేర్ష్యుః,
సుప్తః పశ్యేత్కర్ణికారాన్ పలాశాన్ దిగ్దాహోల్కావిద్యు
దర్కానలాంశ్చ. ౨౧
తనూని పిఙ్గాని చలాని చైషాం తన్వల్పపక్ష్మాణి హీమప్రియాణి,
క్రోధేన మద్యేన నిమేషభావో (రవేశ్చభాసా) రాగవన్త్యాశు
విలోచనాని. ౨౨
మధ్యాయుషో మధ్యబలాః పణ్డితాశ్లేశభీరవః,
వ్యాధ్యుర్ధ్వకపిమాజ్జాలయకృన్మూత్రాశ్చ పైత్తికాః. ౨౩

వ్యా. పిత్తము అగ్నిస్వరూపము లేక యగ్నిపలన బుట్టినది. కావున అట్టి పిత్త ప్రకృతికలమనుజుడు మిక్కిలి తీవ్రమైనయాకలిదప్పులుకల్గియుండును. వానిశరీరము గౌరవర్ణంబును ఉష్ణంబునై యుండును. ఆరకాళ్లును ఆరచేతులును ముఖంబును తామ్ర వర్ణము గల్గియుండును. వాడు మిక్కిలి శూరుడును అభిమానియు. పింగళవర్ణము లైన వెండ్రుకలుకల్గి స్వల్పమైనకామము కలవాడు సగును. మరియు పుష్పమాలికలయందును చందనాద్యనులేపమునందును భూషణములయందును మిక్కిలి యాసగల్గి; పుణ్యవంతుడును పరిశుద్ధుడును తన్నాశ్రయించినవారియందు ప్రీతికలవాడును, వైభవము, సాహసము, బుద్ధి, శరీరబలమును కలవాడై శత్రువులకును భయమును బుట్టించుగమనము కల్గియుండును. మిక్కిలి మేధావంతుడును, శిథిలములగు సంధిబంధములును మాంసమును, మిక్కిలి కొంచె మైన శుక్రంబును కామంబుకలవాడై స్త్రీలకు ఇష్టము లేనివాడగును. అట్టిమనుజుడు తలనెరయుటు, శరీరము ముడుతలుపడుట, నల్లనిమచ్చలు వీనికాటపట్టయినవాడగును. మధురంబును కషాయరసంబును తిక్తరసంబును శీతలంబును గను నాహారపదార్థముల భుజించును. ఎండయందు ద్వేషించును. శరీరమున చెమటబుట్టి దుర్గంధము కల్గియుండును. వానికి

మూత్రము క్రోధము దప్పి ఆళనము పరులశ్రేయమునకోరువఁజాలమి ఇవి మిక్కిలి అతిళయముగ నుండును. వాడు నిదురించునపుడు స్వప్నమున కొండగోగుపూవులను మోదుగపువ్వులను తగలబడుచుండుదిక్కులను కొరివికట్టెలను మెరపును సూర్యుని అగ్నిని చూచును. వానికన్నులు మిక్కిలి సూక్ష్ములును పెంగళవర్ణంబులును చంచలంబులును స్వల్పములగు రెప్పవెండ్రుకలు కల్గినవిగ్గు నై చలువను గోరుచుండును. మరియు నవి క్రోధముకల్గినప్పుడును మద్యపానముజేసినప్పుడును రెప్పలల్లార్చుచు అతిశీఘ్రముగ నెట్టి వారియుండును. అట్టిలక్షణములుకలవారు పిత్తప్రకృతికలవారని యెరుంగునది. మరియు వీరికి ఆయువును బలంబును మధ్యములై యుండును. మిక్కిలి పొడితులై కష్టముల గోరువ లేకయుందురు. పెద్దపులి ఎలుగుబంటి తోడి పిల్లి యిట్టలు, వీనిస్వభావము పిల్లియుందురు.

కఫప్రకృతి లక్షణము

మూ. స్నేహ్యా సోమస్నేశ్మల స్నేన సౌమ్యా గూఢస్నాయుష్టస్థిరసంహతాంసః,
తృత్తృట్‌దుఃఖక్లేశసహస్తైగతప్తో బుద్ధ్యా యుక్తస్సాత్వికస్సత్యసంధః, ప్రియద్రుదూర్ధ్వాశ్రకాన్తిశ్చిరాగోరోచనాపద్మసుగన్ధవర్ణః, ప్రలమ్బబాహుఃపృథుపీనవక్షాః మహాలలాటోఘననీలకేశః.
మృద్వఙ్గస్సమసునిభక్తచారుపాదాబహ్వోజో రతిరసశుక్రపుత్ర భృత్యః, ధర్మాత్మా వదతి న నిష్ఫలం చ జాతు ప్రచ్ఛన్నం పతతి దృష్టం చిరం చ వైరమ్. ౨౬

సమదద్విరదేన్ద్రతుల్యయాతోజలదామోఘధిమృదఙ్గసింహఘోషః, స్మృతిమానభియోగవాన్వినీతో నచ బాల్యేఽప్యతి రోదనో న లోలః. ౨౭

తిక్తం కషాయం కటుకోష్ణతీక్ష్ణం అల్పం చ భుక్త్వా బలవాంస్తథాపి, రక్తాన్తసుస్నిగ్ధవిశాలదీర్ఘసుపక్ష్మశుక్లాసితపక్ష్మలాక్షః. అల్పవ్యాహారక్రోధకోపాశనేష్టశ్శ్లాజ్యాయుర్విత్తో దీర్ఘసూత్రీ (దర్శీ), వదాన్యశ్శ్లైష్మో గమ్భీరస్థూలలక్షఃక్షమావాన్ నారోగ్య నిద్రాళుః దీర్ఘదర్శీ కృతజ్ఞః. ౨౮

ఋజుర్వపశ్చిత్సుభగస్సులజ్జో భక్తో గురూణాం దృఢసౌహృదశ్చ, స్వప్నే సపద్మాన్ సవిహాంగమాలాన్ తోయాశయాన్

పశ్యతి తోయదాంశ్చ. 30

బ్రహ్మరుద్రేన్ద్రవరుణతార్క్ష్యహంసగజాధిపైః,
శ్లేష్మప్రకృతయస్తుల్యాః తథాసంహోశ్వశోవృషైః. 31

వ్యా. శ్లేష్మము సోమాత్మకమైనది. (చంద్రునిలాగే చల్లదనము మున్నగు గుణములగలదియుంటలు). కావున శ్లేష్మము అధికముగ (ప్రకృతిగా) కలమనుష్యుడు సౌమ్యుడనబడును (శీతాదిగుణములు గల్గియుండుననుట). అట్టి సౌమ్యప్రకృతికలవానికి సంధిబాధములును అస్థులును శరీరమునందలి మాంసంబును గూఢములై ఒండొంటజేరి స్నిగ్ధములై యుండును. (శరీరమునందలి క్లోమ్లు కనుబడక యొండొంట కలిసి యిస్థులును మాంసంబును జిడ్డుకల్గి యుండుననుట). వాడు ఆకలిదప్పులకును దుఃఖమునకును కష్టములకును ఎండకును ఓరువగల్గి వానిచే శ్రమనొందకుండును. సూక్ష్మబుద్ధి కల్గి సత్వగుణము ప్రధానముగగలవాడై దబ్బరలాడక సత్యమును బల్కుచుండును. వానిశరీరవర్ణము కొట్టాలును గెరుకు రల్లును శస్త్రమును గోరోచనమును తామరపువ్వులను బంగరును బోలి యుండును. బాహువులు జానుపర్యంతము ప్రాయుచుండును. రొమ్ము విశాలమై బలిసియుండును. నుదురు విశాలముగను వెండ్రుకలు దట్టమై నల్లగ నుండును. శరీరము వేరుపెరుగ నేర్పడిన యవయవములతోగూడి మృదువుగనుండును. ఓజస్సును, ప్రజాసంతతిని, రసధాతువును, శుక్రంబును అధికముగకల్గి; పుత్రులును, భృత్యులును విశేషముగ గల్గియుండును. వాడు మిక్కిలి ధర్మమునం దాసక్తికల్గి యొకప్పుడును నిష్ఠురోక్తుల బల్కక యిరులయందు రహస్యకర్మవైరమును పెలిబుచ్చక చిరకాలమువరకును అణచిరోని యుండును. అట్టి వైరము చలింపక దృఢమై చాలకాల మునుండిచియే యుండును. వాడు మదించిన యేనుగవలె మిక్కిలి గంభీరముగ నడచును. వానికంఠధ్వని మేఘగర్జనమును, సముద్రఘోషమును మృదంగధ్వనిని సింహనాదమువలెబోలె మిగుల గంభీరముగ నుండును. ఒరులుచేయు సుహృద్రాదుల మనవక మిక్కిలి ప్రీతికల్గి వినయసంపన్నుడై బాల్యమునం దైనను మిక్కిలి రోదనముచేయు స్వభావము లేకుండును. ఒకప్పుడును చపలచిత్తుడు గాకుండును. తిక్తకషాయకటురసములుకల్గి ఉష్ణంబును తీక్ష్ణమునైన యాహారపదార్థముల భుజించును. అట్టి యాహారమును జాలమెుగ భుజించును. అయినను మిక్కిలి బలశాలియై యుండును. వానికన్నులు కోసలయందు రక్తవర్ణములై నిగనిగలాడును విశాలములును నిడుపులునై స్ఫుటముగ గనబడుచుండు శుక్లకృష్ణభాగములును కుచ్చులును కల్గియుండును. మాటలును, *క్రోధంబును, కోపంబును, ఆశనంబును, అసూయయు వానికి మిక్కిలి

---

* క్రోధ మనగా నెదుటనే మండిపడుట, కోప మనగా మనసులోపెట్టుకొని యుండురోషమని యిచ్చటి భేదమును గ్రహించవలెను.

స్వల్పముగ నుండును. ఆయువును ధనమును మిక్కిలి యధికముగ నుండును. పనులు మిక్కిలి చాలకాలము యోచించిచేయును. దానశీలుండును, శ్రద్ధావంతుడును, గంభీర స్వభావముకలవాడును, మిక్కిలి యోచనకలవాడును, ఓర్పుకలవాడును, కృతకృత్యుడును, నిద్రయం దాసక్తికలవాడును, చాలకాలము యుక్తాయుక్తముల యోచించువాడును, కృతజ్ఞుడు నగును. పటిలవర్తుడుగాక బుద్ధికలవాడును, పండితుండును, సులభముగ ననునయింపబడినవాడును, లజ్జకలవాడును, గురువులయందును, పెద్దలయందును భక్తికలవాడును, స్థిరమైన మైత్రికలవాడునునై యుండును. వాడు నిదురించునపుడు స్వప్నమునందు తామరపువ్వులతోడను చంద్రులతోడను గూడినసరస్సులను, మేఘబృందమును జూచును. బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు, వరుణుడు, గరుడుడు, హంస, వీనుగు, సింహము, గుఱ్ఱము, వృషభము అనువానితో సమానమైన స్వభావముగలవాడై యుండును. (కఫప్రకృతికల మనుజుడు పైజెప్పిన లక్షణములు కల్గియుండునని భావము.)

ప్రకృతులతారతమ్యము

మూ. సమధాతుస్సమః; తాసు శ్రేష్ఠో నిర్దోషజాః. 30

వ్యా. జనకకాలమున వాతపిత్తకఫములు మూడును పైజెప్పినరీతిగ న్యూనాధిక ములుగాక సమములై రెలిదండ్రుల శుక్ర శోణితముల గలసియున్నచో నట్టిబీజమున జనించినమనుజుడు సమప్రకృతియగును. రెండేసిదోషములు అధికములుగ నుండునపుడు జనించినవారు ద్విదోషప్రకృతి లగ్నమందురు. అట్టి ప్రకృతు లన్నిటిలో సమప్రకృతి చాల శ్రేష్ఠము. ద్విదోషజ (వాతపిత్త, వాతకఫ, పిత్తకఫ సన్నిపాత ప్రకృతులు) లాల్గును నింద్యములు (రోగకారణములనుట). ఏకదోషప్రకృతులు మూడును మధ్యములని యర్థ ముచే లభించును. అందును "త్రైకృతిస్సర్వ ప్రకృతయో హీనమధ్యోత్తమాః పృథక్" అని వాగ్భటాచార్యులు చెప్పినట్లుగా వాతప్రకృతి హీనమనియు, పిత్తప్రకృతి మధ్యమమనియు, కఫప్రకృతి యుత్తమమనియు తారతమ్యము నెరుగగునది.

ఇప్పట నీవిషయము నెరుంగునట:—శారీరస్థానమున మూడవయధ్యాయమున వాగ్భటాచార్యు డిట్లు చెప్పెను. శుక్ర శోణిత భోజ్య చేష్టా గర్భాశయర్తుషు, యస్యాన్యద్దోషాధిక్యేన ప్రకృతి స్సప్రబోధితా" శరీరమును బట్టి గర్భిణిగ నుండు సమయమున శుక్రార్తవములయందును ఆహారవిహారములయందును గర్భాశయ ఋతువుల యందును వాతాదిదోషములతో నే దోషము అధికముగ నుండునో అట్టి ప్రకృతి గర్భమునందలి శిశువునకు సంభవించునని యర్థము, అయ్యది వాతాది దోషముల పేరువేరు గను, రెండేసిదోషముల సంసర్గముచేతను సన్నిపాతముచేతను, త్రిదోషసామ్యముచేతను

సంభవించుటంజేసి (వాత, పిత్త, కఫ, వాతపిత్త, వాతకఫ, పిత్తకఫ, సన్నిపాత, భేదము లచే) యేడువిధములగుననియుం దెలిసెడి. ఇట్లుండ ఏకదోష ప్రకృతుల లక్షణములు మాత్రము చెప్పి సంసర్గసన్నిపాతలక్షణము లెందుకు జెప్పలేదనిన దోషద్వయసంసర్గలక్షణ ములబట్టియు మూడుదోషముల లక్షణముల సంసర్గమునుబట్టియుం ద్విదోష త్రిదోష ప్రకృ తుల నూహింపదగునని మూలకారుని యభిప్రాయము చేతనే "సమస్తాను శ్లేష్మో నిర్ద్యోష ద్విదోషజాః" అని సంగ్రహించెను. పైజెప్పససంసర్గసన్నిపాతప్రకృతుల లక్షణములనే వాగ్భటాచార్యులు "ప్రకృతీః ద్వయసర్వస్థాః ద్వన్ద్వసర్వగుణోదయే" అనువాక్య ముచే శారీరస్థానమున మూడవయధ్యాయమున సంగ్రహముగ చెప్పెను.

మానసికదోషములైన సత్త్వరజస్తమోగుణములచే గల్గు ప్రకృతులను శౌచము ఆస్తిక్యము మున్నగు గుణములబట్టి నిర్ణయించునది. ఈవిషయమును వాగ్భటాచార్యుడు శారీరస్థానమున మూడవయధ్యాయమున "శౌచాస్తిక్యాదిభిశ్చైవం గుణైర్గుణమయా ర్వదేత్?' అనువాక్యముచే జెప్పిరి.

అగ్నిస్వరూపము, భేదములును

మూ. సమోఽగ్నిర్విషమస్తీక్ష్ణోమన్దశ్చేతి చతుర్విధః. 39

వ్యా. జాఠరాగ్నిసమము, విషమము, తీక్ష్ణము, మందము అని నాల్గుతెరంగుల నుండును. సకలప్రాణులకును భుజింపబడిన యాహారమును జీర్ణింపజేయుటకై జఠరమున నుండు అగ్ని యిచ్చట అగ్నిశబ్దముచే జెప్పబడును. అయ్యది వాతపిత్తకఫములయొక్క సమవిషమస్థితి చే సంభవించును. అది యెట్లులనిన:—వాతపిత్తకఫములు మూడును న్యూనా ధికములుగాక సమస్థితినుండుటకై (దాన జనించిన) జాఠరాగ్ని సమాగ్నియగును. అటుగాక వాతముమాత్రము అధికమున నుండుటచేత (దాన జనించిన) జాఠరాగ్ని విషమాగ్ని యగును. పిత్తముమాత్రము అధికముగ నుండిన (దాన జనించిన) జాఠరాగ్ని తీక్ష్ణమనం బడును. కఫము అధికమైన (దానజనించినది) మందాగ్ని యనబడును. ఇట్టి యగ్ని భేదములు నానాదులయొక్క తారతమ్యమున గల్గును. ఈ విషయము వాగ్భటాచార్యుడు "త్రైధ్యే ద్విషమస్తీక్ష్ణో మన్దశ్చాగ్ని స్సమైస్సమః" అనువాక్యముచే స్ఫుటముగ జెప్పెను. వాగ్భటశారీరమున నగ్ని భేదముల నిట్లు నిరూపించును:—"సమస్సమాసే స్థాసన్తే విషమోఽగ్ని ర్వివర్ధతే, పిత్తాభివృద్ధౌతే తీక్ష్ణో మన్దోఽస్థి కఫపీడితే" ఈవాక్యముచేత సమానవాతము తనకు నియమితనాభిస్థానమునందే యుండునపుడు సమాగ్నియగుననియు, అట్టి సమానవాతము తనమార్గమును వదలి మార్గాంతరమున సంచరించుటచే విషమాగ్ని

యగుననియు, పిత్తముతో గలిసినపుడు తీక్ష్ణాగ్నియగుననియు, కఫముతో గలిసినపుడు మందాగ్నియగుననియు భావము. వాయుసంబంధములేక అగ్నిజ్వలించుట లేదుగాన సమానవాతసంబంధముచే జఠరాగ్ని జ్వలించును. అయ్యది సమస్థితి నుండక పిత్తాదులం గలిసినపుడు పైచెప్పినరీతిగ మారుచుండునని ముఖ్యభావము.

నాల్గువిధములైన యగ్నుల ప్రత్యేకలక్షణము

మూ. యః పచేత్సమ్యగేవాన్నం సమ్యగ్భుక్తం సమస్త్వసౌ,
విషమోఽసమ్యగప్యాశు సమ్యగ్వాపి చిరాత్పచేత్. 33
తీక్ష్ణో వహ్నిః పచేచ్ఛీఘ్రం అసమ్యగపి భోజనమ్,
మన్దస్తు సమ్యగన్నం ఉపభుక్తం చిరాత్పచేత్. 34
కృత్వాఽస్య శోధనాద్యోపాస్త్రయోఽపి నాథ్నాగౌరవమ్,

వ్యా. ఆహారనియమమున చెప్పినరీతిగ పరమాణాదుల ననుసరించి శాస్త్రీయముగ భుజింపబడిన యాహారమును చక్కగ పచనము నొందించి జీర్ణింపజేయునది సమాగ్ని యనబడును. దేశము కాలము మాత్ర మున్నగుపద్ధతి ననుసరింపక భుజింపబడిన యాహార మునుగూడ మిక్కిలి శీఘ్రముగ పచింపజేసినను; లేక దేశకాలమాత్రాదుల ననుసరించి యథోక్తముగ భుజింపబడిన యన్నమునుగూడ చిరకాలమునకు పచింపజేసినను, అట్టి యగ్ని విషమ మనంబడును. దేశకాలమాత్రాదుల ననుసరింపక శాస్త్రవిధి నుల్లంఘించియు భుజింపబడినయాహారమునుగూడ నతిశీఘ్రముగ పచింపజేయునది తీక్ష్ణాగ్ని యనబరగును. దేశకాలాదివిధుల ననుసరించి విధ్యుక్తముగ భుజింపబడిన యాహారమునుగూడ నోరెండుట, కడుపులో గడబిడ, ప్రేవులకూతలు, కడుపుబ్బరము, గురుత్వము అను నీయుపద్రవముల గల్గించి చిరకాలమునకు జీర్ణింపజేయు జాఠరాగ్ని మంద మనబడును.

పాకముజెందుటకు కాలనియమము అష్టాంగసంగ్రహమున నిట్లు చెప్పబడినది:—
"యామైశ్చతుర్భిర్ద్వ్యర్ధ్యంచ భోజ్య మైషజ్య యోః స్మమే, పాఽగ్నౌ భుక్తయోః ద్రాక్తు తీక్ష్ణే; మన్దే పునర్వీరాత్, సభక్త మౌషధం తస్తాత్ మన్దాగ్నేరవచారయేత్" సమాగ్నియందు భుజింపబడినయాహారము నాల్గుజాములకును, ఔషధము రెండుజాము లకును పూర్తిగ జీర్ణమగును. తీక్ష్ణాగ్నియందు ఇట్టి కాలనియతిలేక అతిశీఘ్రముగ జీర్ణ మగును. మందాగ్నియందు అట్టి కాలనియమము నుల్లంఘించి చిరకాలమునకు జీర్ణమగును. కావున మందాగ్నియందు ఆహారముతోగూడ చేర్చి యౌషధము నుపయోగించుట యుక్తము. (అట్లుజేసినచో నగ్నిదీప్తి కల్గునని భావము).

కోష్ఠభేదములు

మూ. కోష్ఠః క్రూరో మృదుర్మధ్యః* మధ్యశ్చేతి చతుర్విధః. 3౫

వ్యా. కోష్ఠము క్రూరమనియు, మృదువనియు, మధ్యమనియు, మధ్యమనియు నాల్గువిధములు.

చతుర్విధకోష్ఠలక్షణములు

మూ. ప్రభూతమారుతః క్రూరః కృచ్ఛ్రోచ్ఛ్వాసాదిభిరపి,
బహుపిత్తో మృదుః కోష్ఠః శ్లేష్మణాపి విరిచ్యతే. 3౬
†సుధర్మ్యసమమలసామ్యక్ సుసంశోధనయోగకోష్ఠదశే,

వ్యా. వాతం బధికముగ నుండుకోష్ఠము క్రూరముగ నుండును. అట్టి కోష్ఠముకల మనుజునకు నల్లతెగడ, (కాకుష్ఠము, జేముడు) మున్నగుసౌషధములచే కష్ఠముగ విరేచన మగును. (సౌమ్యములగు సౌషధములచే విరేచనము కాదనుట).

పిత్తం బధికముగ నున్నపుడు కోష్ఠము మృదువుగ నుండును. అట్టి మృదుకోష్ఠము కలవారికి ఆవుపాలచేగూడ సులభముగ విరేచనములగును.

త్రిదోషములును సముములుగ నున్నపుడు కోష్ఠము (మధ్య) సముగ నుండును. ఈకోష్ఠముకలవారికి విరేచనములు సాధారణముగ నగును.

కఫం బధికముగనున్నపుడును కోష్ఠము మధ్య మనబడును. అట్టి కఫకోష్ఠమున సులభముగ వమనము చేయించదగును.

సప్తధాతువులు

మూ. రసాసృఙ్మాంసమేదోఽస్థిమజ్జాశుక్రాణిధాతవః 3౭
సప్తదూష్యాః.....

వ్యా. రసము, రక్తము, మాంసము, మేదస్సు, అస్థులు, మజ్జ(క్రొవ్వు), శుక్రము, అను నీయేడును ధాతువులనియు దూష్యములనియు చెప్పబడును.

"శరీరం ధారయన్త్యేతే ధాత్వాహారాచ్చ సర్వదా" అని అష్టాంగసంగ్రహమున చెప్పినప్రకారము రసరక్తాదులు శరీరమును ధరించుటంజేసి ధాతువులనియు, దుష్టములగు త్రిదోషములచే నివి చెరుపబడుచుండగాన దూష్యములనియు చెప్పబడునని యెరుంగునది.

మలములు

మూ. .....మలామూత్రంశకృత్స్వేదాదయోఽపిచ,

---

* "సమశ్చేతి" అనియుండిన సమంబగు మగును. † "సమస్సమమలః" అని యుండవలెను.

వ్యా. మూత్రము, శకృత్తు, చెమట మున్నగునవి మలములనియు చెప్పబడును. ఇచ్చట 'ఆపిచ' అని చెప్పుటవలన రసాదిధాతువులచే మలమూత్రాదులు చెరుపబడుటంజేసి దూష్యములనియు, శరీరమును మలినముగ జేయుటంజేసి మలములనియు చెప్పబడునని యెరుంగునది.

సత్వము (రజస్తమోగుణములు)

మూ. స్వభావజం స్థిరం సత్వం అవికారి విపర్యయే. 3౮

వ్యా. శరీరమున మనశ్శరీరములను సంబంధించి స్వభావసిద్ధముగనే యుండి స్థిరమై ఆపత్తులు సంభవించినపుడును వికృతిజెందక యుండుశక్తియే సత్వమని చెప్పబడును.

ఇచ్చట సత్వశబ్దముచేత సత్వరజస్తమోగుణములు మూడును గ్రహింపబడును. ఈమూడును మానసికదోషములు. ఈమానసికదోషవైగుణ్యముచేత ఉన్మాదాదిమానసిక రోగములు సంభవించును.

బలము

మూ. సహజం కాలజం యుక్తికృతం దేహబలం త్రిధా,
తత్ర సర్వశరీరోత్థం; ప్రాకృతం సహజం బలమ్. 3౯
వయఃకృతమృతూత్థాం చ కాలజం యుక్తిజం పునః,
విహారాహారజనితం లబ్ధోజస్కరమౌగజమ్. ౪౦

వ్యా. శరీరమునొక్కబలము సహజము, కాలజము, యుక్తికృతము నని మూడు విధములు. అందు పైజెప్పిన సత్వరజస్తమోగుణములచేతను శరీరముచేతను శరీరమున తనంతనే పుట్టినబలము సహజ మనబడును. యౌవనవిశేషమునను, విసర్గకాలమున ఋతువిశేషమునంజేసియు కల్గినది కాలజబలము. బలకర బులగు విహారాహారములచేతను, ఓజస్సును వృద్ధినొందించు నౌషధాదిప్రయోగములచేతను రసాయన వాజీకరణాది యౌగములచేతను కల్గినశరీరబలము యుక్తిజ మనబడును.

వయోభేదములు

మూ. వయస్త్వపోడశాద్బాల్యం తత్రాధ్యర్ధ్యాబ్దియోజసాప్,
వృద్ధిరాసప్తతేర్మధ్యం తతోవృద్ధిః పరంక్షయః. ౪౧

వ్యా. (కాలభేదమున కల్గుశరీరావస్థావిశేషము వయస్సనబడును. అయ్యది బాల్యము, మధ్యము, వృద్ధత్వము నని మూడువిధములు) అందు శిశువు జనించిననాట నుండి పదునారవవత్సరమ వరకు బాల్యము. ఆట్టి బాల్యవయస్సున రసాదిధాతువులును, చక్షురాదీంద్రియములును, ధాతువుల సామ్యాయత నొందించు నోజస్సును సానాట వృద్ధి

నొందును. పదునారవవత్సరము మొదలు డెబ్బదియవవత్సరము వచ్చువరకును మధ్యమ వయస్సనబడును. ఈవయసున ధాతువులును ఇంద్రియంబులును ఓజస్సును వృద్ధినొందక పుష్టినొందును. అదిమొదలు (డెబ్బదియవవత్సరము మొదలుజేసి) ఆయుఃపరిమితివరకును వృద్ధత్వ మనబడును. ఈవయసున ధాత్వింద్రియౌజస్సులు నానాట క్షీణించును.

ఇచ్చట నీవిషయము నెఱుంగునది:—పైజెప్పిన బాల్యవయస్సు క్షీరవృత్తి (పాలనుమాత్రము ఆహారము చేయువయసు), క్షీరాన్నవృత్తి (పాలును అన్నమును గూడ నాహారముచేయువయసు), అన్నవృత్తి (అన్నముమాత్రము ఆహారము చేయు వయసు), యు, నని మూడువిధముల నుండును. ఈవయసున "వయో హోరాత్రి భూతానాం తేష్వమధ్యాదిగాః క్రమాత్" అను వాగ్భటవాక్యప్రకారము కఫము ప్రధానముగ నుండును. కావున ఈబాల్యవయసున శరీరమున స్నేహము, మృదుత్వము, సౌకుమార్యము, సౌభాగ్యము మున్నగునవియు నానాట వృద్ధినొందును.

మధ్యమవయసుగూడ మూడువిధముల నుండును. పదునారవవత్సరము మొదలు ముప్పదియవవత్సరము వరకును యౌవనము. ఈవయసున పిత్తం బధికముగ నుండుటంజేసి జాఠరాగ్ని దీప్తుడైయుండును. ప్రజ్ఞాసరిపాకంబును కలుగును. రెండవది సంపూర్ణ త్వము: నలువదియవవత్సరము వరకును వ్యాపించును. ఈవయసున సకలధాత్వింద్రి యౌజస్సులును, వీర్యంబును, పౌరుషంబును, స్మరణవిజ్ఞాన ప్రజ్ఞాదివిశేషములును సం పూర్ణములై యుండును. అదిమొదలు డెబ్బదియవవత్సరముపరకును మున్ను సంపూర్ణ ములుగ నుండుధాత్వింద్రియౌజస్సులును స్మరణవిజ్ఞానాదులును హానిలేక యథాస్థితి నుండును.

డెబ్బదియవవత్సరము మొదలు ఆయుఃపరిమితి పరకును వృద్ధత్వము. ఈవయసున పూర్వవయసులలో నానాట వృద్ధినొంది సంపూర్ణశక్తినొందియుండు సకలధాత్వింద్రియౌ దులు నానాట క్షీణించుచు, శరీరమున వలీపలితాదులు కల్గి శరీరము నానాట శిథిల మగుచుండును. ఈవయసున వాక్కు వృద్ధినొందియుండును.

మరియు పైజెప్పబడిన ధాతుమలప్రకృతులు మున్నగునవి గుణవంతములై వానివానిపరిస్థితి మారకుండునెడ మనుజుడు నూఱుసంవత్సరములు ఆయుఃపరిమాణముకల్గి ఐశ్వర్యము మున్నగు సకలభోగముల ననుభవించుచు జీవించియుండును. ఈవిషయమును వాగ్భటాచార్యుడు శారీరస్థానమున మూడవయధ్యాయమున నిట్లు చెప్పెను:—"ఇతి సర్వ గుణోపేతే శరీరే శరదాంశతమ్: ఆయుర్వైశ్వర్యమిష్టాశ్చ సర్వే భావాః ప్రతిష్ఠితాః"

దేశభేదములు

మూ. భూమిదేహప్రభేదేన దేశమావహరిహ ద్విధా,

వ్యా. భూమియనియు, శరీరమనియు దేశము రెండువిధములుగ నీయాయుర్వేద తంత్రములయందుఁ జెప్పంబడును.

భూమిదేశభేదములు

మూ. జాఙ్గలం వాతభూయిష్ఠమనూపం తు కఫోల్బణమ్. ౪౨
సాధారణం సమమలం త్రిధా భూదేశమాదిశేత్,
దేశోఽల్పవారిద్రుగణో జాఙ్గలఃస్వల్పరోగదః. ౪౩
అనూపో విపరీతోఽస్మాత్ సమస్సాధారణస్మృతః,

వ్యా. భూమియనుదేశము జాంగలము. అనూపము, సమము నని మూడువిధములు. అందు ఉదకంబును వృక్షంబులును పర్వతంబులును స్వల్పములుగనుండి వాతము ప్రబల ముగనుండు ప్రదేశము జాంగలము. ఈదేశమున రోగములు స్వల్పనుగ నుండును. (ఇందు జనించిన పశుమృగాదిజంతువులును మనుజులును ఓషధులును మున్నగునవి వాతభూయిష్ఠము లై యుండును.)

పైజెప్పిన జాంగలలక్షణములకు విరుద్ధముగ (అధికమైన జలంబును వృక్షంబులును పర్వతంబులును గల్గి) నుండుప్రదేశము అనూపము. ఈదేశమున కఫము ప్రబలముగ నుండును. దానంజేసి యీప్రదేశమునందలి జనించినపురుషులు, మృగములు, పక్షులు, ఓషధులు మున్నగునవి కఫభూయిష్ఠములై యుండును. (ఈదేశమున వ్యాధు లధికముగ సంభవించును).

పైజెప్పిన జాంగలానూపలక్షణములు సమముగనుండు ప్రదేశము సాధారణదేశ మనబడును. ఇచ్చట వాతాదిదోషములు సమములుగ నుండును. (కావున నీప్రదేశము ఆరోగ్యకరముగ నుండును). ఈప్రదేశమునందలిమనుజులు పశుపక్ష్యాదిజంతువులు ఓష ధులు మున్నగునవి సమములైన వాతాదిదోషములు గల్గియుండును.

దేహదేశము

మూ. దోషధాతుమలాధారో దేహఇత్యభిధీయతే. ౪౪

వ్యా. వాతాదిదోషములకును రసాదిధాతువులకును మూత్రపురీషస్వేదాదిమలము లకును ఆధారమైనది శరీరదేశ మనబడును.

మాత్రాదికాలపరిమాణము, నాడికాముహూర్తాదికాలభేదములు

మాత్రాది ర్వ్యక్తవస్థాచ కాలోభేషజయోగకృత్,
లఘ్వక్షరో నిమేషోవా మాత్రా స్ఫోటోఽథవాఙ్గుళేః. ౪౫
తాసాం సప్తసహస్రాణి ద్వేశతే వాపి నాడికా,
నాడికేద్వే ముహూర్తస్తేచత్వారఃపాదవర్జితాః. ౪౬

యామః; తేషామహోరాత్రం పక్షస్తేదశకపక్షశ్చ,
సమాసస్తాద్వానిదాఖుఃజ్యేష్ఠాషాఢకృతుస్మృతుః. ౪౭
ప్రావృట్‌శ్రావణభాద్రాస్యాత్, శరదాశ్వినకార్తికౌ,
మార్గశీషశ్చహేమన్తః శిశిరోమాఘఫాల్గునౌ. ౪౮
వసన్తశ్చైత్రవైశాఖౌ ఋతవషట్చ వత్సరః,
వ్యాధ్యవస్థాహ్వయః కాలః శత్రిశత్రిర్ద్వయేక్యతే. ౪౯

వ్యా. కాలము మాత్రాదిపరిమాణమును వ్యాధియొక్క అవస్థాభేదమును అనుసరించియుండును. అట్టికాలము ననుసరించి కల్పింపబడినయౌషధము అయావ్యాధులయందు చక్కగ పనిచేయును. (కావున, అట్టికాలమును తెలిసికొనుట యావశ్యకము. అట్టి కాలము నిమిషము, ఘటిక, ముహూర్తము, యామము, పవలు, రాత్రి, అహోరాత్రము, పక్షము, మాసము, ఋతువు, వత్సరమునను భేదముల గల్గియుండును. అవియెల్ల నీక్రింద వివరింపబడును.)

ఒక లఘ్వక్షరము ఉచ్చరించునంతకాలమైన కపరెప్ప నొకపరి యల్లార్చునంతకాల మైనను వ్రేళ్లతో నొకచిటికవేయునంతకాలమైనను ఒకమాత్రాకాల మనబడును. అట్టి మాత్రలు వీడువేలు రెండువందలు (౨.౧౦౦) చేరినకాలము ఒకనాడిక (గడియ) యన బడును. అట్టిగడియలు రెండైన నొకముహూర్తము. అట్టి ముహూర్తములు పాతిక తక్కువగ (అరగడియ తక్కువగ) నాల్గుగూడినకాలము ఒకయామము. (వీడున్నరగడి యలు ఒకజాము అంట) అట్టియామములు నాల్గైనచో నొకపగలు. నాల్గుజాము లొక రాత్రి. ఈరెండునుజేరి (ఎనిమిదిజాములు) ఒక యహోరాత్రము. అట్టి యహోరాత్ర ములు పదునైదుజేరి యొకపక్షము. అట్టిపక్షములు రెండుచేరిన యొకమాసము. అట్టి మాసములు రెండేసిచేరిన ఒక్కొకఋతువు. అందు జ్యేష్ఠాషాఢమాసములు రెండును నిదా ఘము (గ్రీష్మఋతువు), శ్రావణభాద్రపదమాసములు రెండునుజేరి ప్రావృట్‌కాలము (వర్షఋతువు), ఆశ్వయుజకార్తికమాసములు రెండునుజేరి శరదృతువు, మార్గశీర్షపుష్య మాసములు రెండునుజేరి హేమన్తఋతువు, మాఘఫాల్గుణమాసములు రెండును శిశిర ఋతువు. చైత్రవైశాఖమాసములు రెండునుజేరి వసంతఋతువు, ఈయారుఋతువులును జేరి యొకసంవత్సరము. ఇది మాత్రాదికాలనిర్ణయము, వ్యాధులయొక్క అవస్థాభేదము ననుసరించిన కాలభేదము అచ్చటచ్చట నాయావ్యాధుల ననుసరించి చెప్పబడును.

ఇచ్చట నీవిషయము తెలుంగునది:—పైచెప్పినఋతువు లాఱిటిలో వర్షశరద్ధే మంతఋతువులు మూడును దక్షిణాయనము. (అనగా సూర్యుడు దక్షిణమార్గమున సంచ

రించుకాలము). శిశిరవసంత గ్రీష్మఋతువులు మూడును ఉత్తరాయణము. (సూర్యుడు ఉత్తరమార్గముగ సంచరించుకాలము). మరియు పైజెప్పిన ఉత్తరాయణమున సూర్యుడు మిక్కిలి తీవ్రములైన కిరణములతో తనప్రతాపమును పూర్తిగ జూపి భూమియందును మనుజులయందును ఉండుసౌమ్యగుణముల జెరచును. దానంజేసి మనుజుల శరీరబలమును భూమియందలిద్రవమును బోలై తనచండకిరణములచే నాకర్షించును. దానంజేసి మనుజులు మిక్కిలి బలహీనులై యుందురు. ఇత్తెరగున భూమియందును మనుజులయందును గలసారము నాకర్షించుటంజేసి ఉత్తరాయణము ఆదానకాల మనంబరగును.

దక్షిణాయనమున చంద్రునియందలి సౌమ్యగుణ మధికమై వర్షములచే భూమి చల్లబడియుండును. అప్పుడు సూర్యుడు తనకు నైజముగు తీవ్రత నుడిగి మనుజులకు తాను మున్ను గ్రహించియుండిన బలమును నానాట నొసంగుచుండును. కావున దక్షిణాయనము విసర్గకాల మనంబడును. ఈవిషయమును వాగ్భటాచార్యు డిట్లు చెప్పెను:—

''శిశిరాద్యా స్త్రిభిశ్చైస్తు విద్యాదయనముత్తరం, ఆదానంచ యదాదత్తే నృణాం ప్రతిదినం బలమ్'' ''బుధవో దక్షిణాయనమ్, వర్షాదయో విసర్గశ్చ యద్బలం విసృజత్యసౌ. సౌమ్యత్వా దర్క సోమాభి బలవాన్ హీయతే రవిః, మేఘవృష్ట్యనిలైశ్శీతైః క్షాస్తతాపే మహీతలే''

సాత్మ్యలక్షణము

మూ. సాత్మ్యం సహోత్మనాభవ్యస్తం స్వాస్థ్యోత్పత్త్యనువృత్తికృత్,
దేశకాలవయోరోగదోషప్రకృతిసంశ్రితమ్. ౫౦

వ్యా. తాను కొంతకాలము ఉపయోగించి యలవాటు జేసియుండునపుడు అట్టి పదార్థములచే రోగాదులు సంభవించక శరీరస్వస్థతను కల్గించి అట్టి యారోగ్య మను సరించి యుండునెడ అట్టి వస్తువు వారికి సాత్మ్యమని భావము. అట్టి సాత్మ్యము, దేశము, కాలము, వయస్సు, రోగము, దోషములు, ప్రకృతి అనువాని నాశ్రయించియుండును.

దేశాదిసాత్మ్యవివరము

మూ. భూమిసాత్మ్యం దధిక్షీరం కరీరః మరువాసిషు,
క్షౌరః ప్రాచ్యేషు మత్స్యాస్తుసైన్ధవేష్వన్ధ్రికేషుతు. ౫౧
తైలాన్లం దశమూలాని మలయే కొంకణేషునః,
పేయామండ ఉదీచ్యేషుగోధూమోఽవన్తిభూమిషు. ౫౨
దేహసాత్మ్యం ఘృతక్షీరం మద్యం మాంసంతుకస్యచిత్
పేయాయూషోరసోఽన్యస్యగోధూమోఽన్యస్యశాలినః,

కాలసాత్మ్యం దివానిద్రా నిదాఘే బాలవృద్ధయోః,
వయసాత్మ్యం రుజాసాత్మ్యం ముస్తాపర్పాటకంజ్వరే. 43
సాత్మ్యంతైలం ఘృతం క్షౌద్రం దోషాణాంప్రకృతేఃపునః,
ప్రసంసనం సత్వయోగవ్యం భవతి గ్రాహికస్యచిత్. 44

వ్యా. మరుదేశములయందు పెరుగు పాలు పెదురుమోపులు ఇవి సాత్మ్యములై యుండును; తూర్పుదేశములయందు క్షీరంబులును, సింధుదేశంబున మత్స్యంబులును, ఆంధ్రదేశమున తైలము అప్సురసంబులును, మలయప్రాంతములయందు కందమూలంబులును, కొంకణదేశంబున పేయ గాను మండంబును, ఉత్తరమునను అవంతిదేశమునందును గోధుమలును, సాత్మ్యములై యుండును. (పైపెప్పబడినవి యన్నియు భూమి యను దేశమునకు సాత్మ్యములని భావము). దేహమునకు నెయ్యియు పాలును సాత్మ్యము లగును. కొందరి శరీరములకు మద్యమాంసంబులు సాత్మ్యములగును. కొందరికి పేయయు, యూషంబును, మాంసరసంబును; కొందరికి గోధుమలును, కొందరికి వరిధాన్యంబులును సాత్మ్యము లగును. (పైపెప్పబడిన ఘృతక్షీరాదిసాత్మ్యము దేహాముకు దేశముయొక్క-సాత్మ్యములు. ఇత్తెఱంగున భూమి దేహభేదములకే రెండు తెఱంగులైన దేశమునకు సంబంధించి సాత్మ్యము నిరూపింపబడియెను).

ఎండకాలమునను బాలవృద్ధులనుపగటినిద్ర సాత్మ్యముగ నుండును. (ఇది కాలసాత్మ్యము వయస్సాత్మ్యం లను). జ్వరమున ముంగగడ్డలును పర్పాటకంబును సాత్మ్యము లగును. (ఇది రోగసాత్మ్యము). దోషములతో చాతమునకు తైలంబును, పిత్తమునకు ఘృతంబును, కఫమునకు తేనెయును సాత్మ్యము లగును. (ఇది దోషసాత్మ్యము). చాతాది ప్రకృతులతో కొందరికి ఆవుపాలు ప్రశంసనంబును, కొందరికి గ్రాహియు నగును. (ఇది ప్రకృతిసాత్మ్యము. ఇత్తెఱంగున దేశ - కాల - వయస్సా - రోగ - దోష - ప్రకృతి సాత్మ్యము లారును వివరింపబడియె).

ఆహారము

మూ. ఆహారోఽన్నం

అన్నము మున్నగు భోజ్యపదార్థములను దేశకాలసాత్మ్యముల ననుసరించి భుజించుట యాహారము. (ఈయాహారభేదములను, వానిపరిమాణములను, గుణదోషములను, వాగ్భటాది తంత్రకారులు సవిస్తరముగ నిరూపించిరి. అందు భోజనపరిమాణమును వాగ్భటాచార్యు లిట్లు చెప్పిరి:—"అన్నేన కుక్షేర్ద్వావంశౌ పానేనైకం ప్రపూరయేత్, ఆశ్రయం పవనాదీనాం చతుర్థ మవశేషయేత్." ఉదరమున రెండు

భాగములను అన్నముచేతను, ఒకభాగమును జలముచేతను, నిండించి నాలవభాగమును వాతాదిసంచారమునకై విడిచి భుజింపగును అని భావము. ఇంకను భోజనమునకు సంబంధించినవిషయము లనేకములుగ తంత్రాంతరమున గనందగు. వానినెల్ల నీతంత్రకారుడు విస్తరభీతిచే విడచి "ఆహారోన్నం" అని సూచనామాత్రముగ తానుపక్రమించిన "ఆహారో భేషజానిచ" అనునాహార విషయమును జెప్పెను. దానివివరమును "అనుక్త మన్యతో గ్రాహ్యమ్" అనునార్యోక్తి ప్రకారము తంత్రాంతరములనుండి పాఠకులు తెలిసికొందురుగాక యని యీతంత్రకారుని యాశయముగ దోచెడి).

ద్వివిధచికిత్సలు, వానిలక్షణములు

మూ. ద్వివిధా ద్రవ్యసుద్రవ్యం చేతి భేషజమ్,
ద్రవ్యం స్థానం రసాదీనాం అద్రవ్యంలఙ్ఘనాదికమ్. ౫౫

వ్యా. చికిత్స రెండు తెఱంగులు. అందు ద్రవ్యరూపములైన త్రిగటు త్రిఫలాదులచే జేయబడునది ద్రవ్యచికిత్స యొకటి; రెండవది ద్రవ్యములేక లంఘన వ్యాయామాది రూపమైనచికిత్స. ఇది అద్రవ్యచికిత్స. అట్టి ద్రవ్యము రసగుణవీర్యవిపాక ప్రభావములకు స్థానముగ నుండును. ఉపవాసాదిరూపమైనది అద్రవ్యచికిత్స.

ద్రవ్యము రసాదులచే పనిచేయుక్రమము

మూ. ద్రవ్యం రసేన కురుతే కర్మపాకేన చాపరమ్,
గుణాన్తరేణ వీర్యేణ ప్రభావేనైవకిఞ్చన. ౫౬

వ్యా. చికిత్సార్థమై యుపయోగింపబడిన ద్రవ్యములలో కొన్ని తనయందుకల మధురాదిరసములచేత పనిచేయును. కొన్ని ద్రవ్యములు విపాకముచేతను, మరికొన్ని మృద్వాదిగుణములచేతను, కొన్ని శీతాదివీర్యముచేతను, కొన్ని ప్రభావముచేతను పని చేయును.

షడ్రసములు

మూ. రసాఃస్వాద్వమ్లలవణతిక్తోషణకషాయకాః,
షట్ ద్రవ్యమాశ్రితా తేసు యథాపూర్వంబలావహాః. ౫౭

వ్యా. మధురము (తీపి), ఆమ్లము (పులుపు), లవణము (ఉప్పు), తిక్తము (చేదు), కటువు (కారము, ఇదియే ఊషణము), కషాయము (వగరు), అని రసము లారువిధములు. ఈయారురసములును పంచభూతాత్మకమగు ద్రవ్యము నాశ్రయించి యుండును. పైజెప్పిన యారురసములును ముందుముందు ఒకదానికన్న నొకటి మిక్కిలి బలవత్తరములై యుండును. (కషాయమునకన్న కటురసంబును, దానికన్న తిక్తరసంబును, దానికన్న లవణ

రసంబును, దానికన్న నమ్లరసంబును, వీనికన్నిటికన్న మధురరసంబును మిక్కిలి బలాధికముగ నుండు నని భావము).

మరియు పైజెప్పినరసము పరస్పరసంసర్గ తారతమ్యములచే నానావిధములంగ నున్నను ప్రధానముగ నారువిధములై యుండు నని తెలియుటకై 'షట్' అని సంఖ్యా నియమము చేయబడినది.

మధురాదిషడ్రసములగుణములు

మూ. తత్రాద్యాః మారుతం ఘ్నన్తి త్రయస్తిక్తాదయః కఫమ్,
కషాయతిక్తమధురాః పిత్తమన్యేతు కుర్వతే. ౫౮

వ్యా. పైజెప్పినషడ్రసములలో మొదటనుండు (మధుర - అమ్ల - లవణ) రసములు మూడును వాతమును శమింపజేయును. ఇతరములగు తిక్తకటుకషాయరసములు మూడును వాతమును ప్రకోపింపజేయును. ఈరసములు మూడునే కఫమును శమింపజేయును. పైజెప్పిన మధురఅమ్లలవణ రసములు మూడును కఫమును ప్రకోపింపజేయును. కషాయతిక్త మధురరసములు మూడును పిత్తమును శమింపజేయును. లక్కిన అమ్ల-లవణ-కటురసములు మూడును పిత్తమును ప్రకోపింపజేయును.

మధురాదిగుణముల సీరీతి నెరుంగునది:—మధురరసము వాతపిత్తముల శమింపజేసి కఫమును ప్రకోపింపజేయును. లవణ అమ్లరసములు వాతమును శమింపజేసి కఫపిత్తముల ప్రకోపింపజేయును. తిక్తరసము కఫపిత్తముల శమింపజేసి వాతమును ప్రకోపింపజేయును. కటురసము కఫమును శమింపజేసి వాతపిత్తముల ప్రకోపింపజేయును. కషాయరసము కఫ పిత్తముల శమింపజేసి వాతమును ప్రకోపింపజేయును.

షడ్రసములవీర్యము

మూ. రసాకట్వమ్లలవణాః చిరాద్ఘ్నంత్యుష్ణాయథోత్తరమ్,
తిక్తకషాయామధురాస్తద్వదేవచశీతలాః. ౫౯

వ్యా. పైజెప్పినరసములలో కటు-అమ్ల-లవణ రసములు మూడును ఒకటికన్న నొకటి (కటురసమునకన్న అమ్లరసంబును, దానికన్న లవణరసంబును) అధికముగ నుష్ణ వీర్యము కల్గియుండును. తిక్తకషాయమధురరసములు మూడును పైజెప్పినరీతి నొకటికన్న నొకటి యధికముగ శీతవీర్యము కల్గియుండును. (ఇచ్చట వీర్య మనగ శక్తి.)

లవణాదిరసముల స్నిగ్ధత్వాదితారతమ్యము

మూ. పట్వమ్లమధురాస్స్నిగ్ధాః స్నిగ్ధవిణ్మూత్రమారుతాః,
తిక్తాకటుకషాయాశ్చరూక్షోబద్ధమలాస్తథా. ౬౦

వ్యా. లవణ-అమ్ల-మధురరసములు మూడును స్నిగ్ధములై మలమూత్ర అపాన వాతములను వెడలించును. తిక్త-కటు-కషాయరసములు మూడును రూక్షగుణముకల్గి మల మూత్ర వాతములను బంధించును.

లవణాదిరసముల గౌరవలాఘవతారతమ్యము

మూ. షట్‌కోఽకషాయాః తస్మాచ్చమధురాః గురుః,
లఘురమ్లోకటుఃతస్మాత్తస్మాదపిచతిక్తకః. ౬౧

వ్యా. లవణరసమునకన్న కషాయరసంబును, దానికన్న మధురరసంబును, మిక్కిలి గురుతరంబై యుండును. ఆమ్లరసము లఘువును, దానికన్న కటురసము లఘుతరంబును, దానికన్న తిక్తరసము లఘుతమంబునై యుండును.

త్రివిధవిపాకములు, విపాకస్వరూపము

మూ. త్రిధావిపాకోద్రవ్యస్యస్వాదమ్లకటుకాత్మతాః,
జాఠరేణాఽగ్నినాయోగాత్ యదుచేతసాస్తగమ్.
గసానాంపరిణామాన్తే సవిపాకఇతిస్మృతః. ౬౨

వ్యా. నానావిధద్రవ్యంబులును మధురవిపాకము, ఆమ్లవిపాకము, కటువిపాకము నని మూడువిధములైన విపాకము కల్గియుండును. విపాక మన:—భుజింపబడిన యాహార ద్రవ్యములయందు జఠరాగ్నిసంబంధమునుజేసి జీర్ణంబైన పిదప మధురాదిరసములకు గల్గు రసాంతరపరిణామము విపాక మనబడును. అట్టివిపాకము మధుర - అమ్ల - కటుభేద ములచే మూడువిధములుగ నుండు నని భావము.

మధురాదిరసములకు విపాకము

మూ. స్వాదుఃపటుశ్చ మధురం; అమ్లోఽమ్లం పచ్యతే రసః. ౬౩
త్రయాణాం కటురన్యేషాం; పాకస్తుల్యబలో రసైః.

వ్యా. మధుర-అమ్లరసములుగల ద్రవ్యములు మధురముగ విపాకము జెందును. ఆమ్లరసము అమ్లముగనే విపాకము జెందును. లక్కిన కటుక - తిక్త - కషాయరసములు మూడును కటువిపాకము కల్గియుండును. ఈమూడువిపాకములును ఆయారసమునకు సమానమైనశక్తి కల్గియుండును. (మధురవిపాకము మధురరసముతో సమానబలంబును అమ్లవిపాకము అమ్లరసముతో సమానగుణంబును, కటువిపాకము కటురసముతో సమాన గుణంబును నగు నని భావము.)

వింశతిద్రవ్యగుణములు

మూ. గురుమన్దహిమస్నిగ్ధశ్లక్ష్ణసాన్ద్రమృదుస్థిరాః. ౬౪

గుణౌస్ససూక్ష్మవిశదాః వింశతిస్సవిపర్యయాః.

వ్యా. గురుత్వము, మందత్వము, శీతలము, స్నిగ్ధత్వము, శ్లక్ష్ణత్వము, సాంద్ర త్వము, మృదుత్వము, స్థిరత్వము, సూక్ష్మత్వము, విశదత్వము అను నీ పదియును వీనికి విరుద్ధములైన పదితితోగూడి యిరువదియు గుణము లగును. (ఈయిరువదిగుణంబులును ఆయాద్రవ్యము నాశ్రయించి యుండును).

ఇచ్చట గురుత్వమునకు లఘుత్వంబును, మాంద్యమునకు తీక్ష్ణత్వంబును, శీతమునకు ఉష్ణంబును, స్నిగ్ధమునకు రూక్షంబును, శ్లక్ష్ణమునకు ఖరంబును, సాంద్రమునకు ద్రవంబును, మృదువునకు కాఠిన్యంబును, స్థిరమునకు సరంబును, సూక్ష్మమునకు స్థూలంబును, విశద మునకు పిచ్చిలంబును వరుసగ విపరీతగుణా లని చెరుంగునది.

స్నేహసరూక్షాది షధములు

మూ. గురుశీతమృస్నిగ్ధ మందసూక్ష్మస్యదద్రవమ్,
బౌషధం స్నేహసంజ్ఞాయాం విపరీతం విరూక్షణమ్. ౬౫

వ్యా. గురు-శీత-సర-స్నిగ్ధ-మంద-సూక్ష్మ-మృదు - ద్రవము లను నీయెనిమిదిగుణ ములు గల్గినద్రవ్యములు ప్రాయికముగ స్నేహానమగు లై యుండును. పైజెప్పినగుణములను విరుద్ధములైన గుణములు కల ద్రవ్యములు ప్రాయికముగ రూక్షములై యుండును. (విరుద్ధ గుణములను పైనిచెప్పినద్రవ్యాదులయందు చెరుంగునది).

స్వేదనస్తంభనాది షధములు

మూ. స్వేదనం గురుతీక్ష్ణోష్ణం ప్రాయశ్చైనన్మృదునమన్యథా,
ద్రవం స్థిరం సరం స్నిగ్ధం రూక్షం సూక్ష్మం చ భేషజమ్. ౬౬
స్వేదనం స్తంభనం శ్లక్ష్ణం రూక్షసూక్ష్మసరద్రవమ్,

వ్యా. గురువుగను తీక్ష్ణముగను ఉష్ణముగనుండు ద్రవ్యము ప్రాయికముగ స్వేదన ముగ (చెమటబుట్టించునదిగ) నుండును. పైచెప్పిన గుణములకన్న విరుద్ధములగుగుణములు కలద్రవ్యములు స్తంభనకరము లగును. మఱియు ద్రవము, స్థిరము, సరము, స్నిగ్ధము, రూక్షము, సూక్ష్మము, అను నీగుణములు కలద్రవ్యము స్వేదన మగును. శ్లక్ష్ణత్వము, రూక్షము, సూక్ష్మము, సరము, ద్రవము, అను నీగుణములు కలద్రవ్యము స్తంభనకర మగును.

ద్వివిధవీర్యము

మూ. ఉష్ణశీతగుణోత్కృష్టాత్ వీర్యం ద్వ్యగుణముచ్యతే. ౬౭

వ్యా. పైజెప్పినద్రవ్యములయందు ఉష్ణగుణ మధికముగ నుండుటచే నుష్ణవీర్యం బనియు, శీతగుణ మధికముగ నుండుటచే శీతవీర్య మనియు వీర్యము రెండువిధములు.

ఇచ్చట సీవిమర్శనము చెరుంగునది:—వీర్య మన నేవస్తువుచే నేవిధమైన క్రియ చేయబడునో అయ్యది వీర్యము. ఇదియే ద్రవ్యనిష్ఠమైనశక్తి, లోకమునం దేవస్తువైనను వీర్యము లేకయుండుట లేదు. ఆట్టి వీర్యముచేతనే నానావిధక్రియలను ద్రవ్యము చేయును. ఈవిషయమును వాగ్భటాచార్యుడు 'వీర్యం తద్యేన యా క్రియతే క్రియా, నావీర్యం క్రియతే కిఞ్చిత్ సర్వావీర్యకృతాహితా" ఇను సీవాక్యముచే జెప్పెను. పలుదెరంగులైన ద్రవ్యములయందును వైచెప్పబడిన గురుముందాదిగుణము లిరువదియిన్నను ఆందుష్ణగుణాధిక్యముచే ఉష్ణవీర్యంబును, శీతగుణాధిక్యముచే శీతవీర్యంబు నగును. భగవంతునిసృష్టికి లోనగుపృక్తాపృక్త ప్రపంచమెల నా నావిధస్వభావముల గర్భీయున్నను అగ్నిసోములగుణము నతిక్రమించియుండుట లేదు గావున గురుమందాదిగుణములు కల్గి యున్నను ఆందు అగ్నిగుణంబైన యుష్ణంబైనను, సోమగుణంబైన శీతంబైనను ప్రబలముగ ప్రతివస్తువునందు నుండును. కొబ్బరి మొదలైన ద్రవ్యములు ఆగ్నేయంబులును, కొన్ని సౌమ్యంబులునై యుండును. అందు అగ్నియములు ఉష్ణవీర్యంబులుగను, సౌమ్యంబులు శీతవీర్యములుగ నుండును. గావున వీర్యము ఉష్ణశీతభేదముచే రండుతెరంగులగును. ఈవిషయమును వాగ్భటాచార్యులు —"నానాత్మకమపి ద్రవ్యం అగ్నిసోమామహాబల వ్యక్తావ్యక్తం జగదిదం నాతిక్రామతిజాతుచిత్ " అనువాక్యముచ జూపించెను.

ఉష్ణశీలవీర్యముల ప్రత్యేకగుణములు

మూ. తత్రోష్ణం భ్రమతృట్ గ్లపస్వేదద హనపాకతాం,
శమం చ వాతకఫయోః కరోత్యు శీతలం పునః. ౮౮
స్తంభనం జీవనం స్తన్యం ప్రసాదం పిత్తరక్తయోః.

వ్యా. వైచెప్పిన ఉష్ణశీతవీర్యములలో నుష్ణవీర్యము భ్రమమును, దప్పిని, బడలికను, చెమటను, తాపమును బుట్టించును. ఆహారమును శీఘ్రముగ జీర్ణంచజేయును. వాతకఫములను శమింపజేయును. శీతవీర్యము తృష్ణని కర్పంచి బలమును బుట్టించును. స్తంభన మగును. రక్తమును పిత్తమును శమింపజేయును.

ద్రవ్యప్రభావ్యము

మూ. రసాదిసామ్యే యత్కర్మ విశిష్టం తత్ప్రభావజమ్. ౮౯
దన్తీ రసాద్వైస్తుల్యాపి చిత్రకస్య విరేచనీ,
మధుకస్యచమృద్వీకా ఘృతంతీక్ష్ణస్యనీ నరు. ౯౦

వ్యా. ఔషధద్రవ్యముల రండుద్రవ్యములు రసవీర్యవిపాకములచే నొకటితో నొకటి సమముగ నుండును, ఆద్రవ్యములు వేరువేరుగ నిచేసినచో నయ్యది ప్రభావ

మనబడును (రసాదులచే రెండువస్తువులు సమముగ నుండునపుడు ఆవస్తువులు రెండును ఒకవిధమైన పనిచేయుట సమంజసము; ఏనను అట్లుగాక ఆరెంటిలో నొకటి యొకవిధమైన కృత్యమును, వేరొకటి యింక నొకవిధమైనకృత్యమును జేసినచో నయ్యది ఆద్రవ్యనిష్ఠ మైన ప్రభావ మనబడును. ఇదియే వస్తునిష్ఠశక్తి) ఈవిషయమునే తంత్రాంతరమున నిట్లు చెప్పిరి:—''రసవీర్యవిపాకాదిగుణాతిశయచ్ఛాసలు, ద్రవ్యస్వభావో నిర్దిష్టః యః ప్రభావ స్సకీర్తితః.'' అని.

ఆప్రభావ మెట్టు లన:—దన్తి (నేపాళపుగింజలు) రసవీర్యవిపాకాదులచే చిత్ర మూలముతో సమానమైనవిగ నున్నను రసయాదుల రసవీర్యవిపాకములకన్న నతిరిక్తమైన ప్రభావముచే విరేచనములజేయును. చిత్రమూలము విరేచనముచేయుటలేదు. ద్రాక్ష పండు రసవీర్యవిపాకముల చే నతిమధురమునను సమానమైనను గట్టి రసాదుల నతిక్రమించి తన ప్రభావమునుజేసి మృదువిరేచనకారి యగును. అతిమధురమూత్ర మట్లు విరేచన కారికాదు. ఘృతము (నెయ్యి) రసవీర్యవిపాకములచే పాలతో సమముగ నున్నను రస వీర్యాదుల నతిక్రమించి అగ్నిదీప్తి కల్గించును. పాలుమాత్రము అట్లు చేయుటలేదు. ఇదియే వస్తునిష్ఠప్రభావము. ఇత్తెరంగున నే ఆయాద్రవ్యమునందలి ప్రభావమును ఆయా కార్యమునుబట్టి యెరుంగునది.

ద్రవ్యములకు మాత్రాదిభేదముచే కృత్యభేదనిర్ణయము

మూ. ఇతి సామాన్యతోఽ న్యేషాం ద్రవ్యాణాం పునరేవ హి,
మాత్రాయోగక్రియాదేశకాలావస్థాగిభేదతః. 20
విచిత్రప్రత్యయారబ్ధద్రవ్యభేదేన భిద్యతే.

వ్యా. ఇత్తెరంగున ద్రవ్యమునకు సంబంధించిన రసగుణ వీర్యవిపాకప్రభావముల యొక్కయు, ద్రవ్యములయొక్కయు కృత్యభేదములు సామాన్యముగ జెప్పబడెను. మఱియు నాద్రవ్యరసాదులకృత్యములు పరిణామము, సంబంధము, సంస్కారము, దేశము, కాల, అవస్థ మున్నగుచానిభేదములచేతను; విచిత్రప్రత్యయారబ్ధద్రవ్యభేదముచేతను పైజెప్పినరీతికంటె భిన్నంబులై యుండును.

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—ద్రవ్యములు విచిత్రప్రత్యయారబ్ధము లనియు, సమానప్రత్యయారబ్ధము లనియు రెండుతెరంగుల నుండును. అందు ఏద్రవ్యముచే ద్రవ్యములలోని రసవీర్యాదులకు సామాన్యముగ జెప్పబడినకర్మ భిన్నంబుగ నుండునో ఏద్రవ్యమునందు రసాదులకు కారణములగు మహాభూతములు వేరుగనుండునో, ఆరసాదు లకు ఆశ్రయమైన ద్రవ్యములకు కారణములైన మహాభూతములు వేరుగ నుండునో అట్టిద్రవ్యము విచిత్రప్రత్యయారబ్ధ మనబడును.

ఏద్రవ్యమునందు రసాదులకు కారణములగు మహాభూతములును, ఆరసాదులకు ఆశ్రయమైనద్రవ్యమునకు కారణములైన మహాభూతములును వేరువేరుగాక ఒకటేవిధముగ నుండునో అట్టిద్రవ్యము సమానప్రత్యయారబ్ధము.

(ద్రవ్యము నాశ్రయించియుండు రసవీర్యవిపాకప్రభావములకును అట్టి రసవీర్యవిపాకాదుల కాశ్రయమైనద్రవ్యమునకును పంచమహాభూతములు కారణములు. అట్టి పంచభూతములు ద్రవ్యమునకును ఆద్రవ్యము నాశ్రయించిన రసవీర్యాదులకును ఒకటే విధముగ నుండుట సాజము. అట్లున్నచో నవి సమానప్రత్యయారబ్ధములు. ముఖ్యకారణములైన పంచమహాభూతములు ప్రత్యయములగును. (అవి భిన్నములుగాక సమానములై వానిచే నారంభింపబడిన ద్రవ్యములు సమానప్రత్యయారబ్ధములు) అయ్యవి క్షీరము, చక్కెర, చెఱకు మున్నగునవి సమానప్రత్యయారబ్ధములు. ఇవి తమతమరసాదుల కనుగుణముగ కృత్యములం జేయును. పైజెప్పినరీతికి భిన్నముగ రసాదుల నాశ్రయములగు ద్రవ్యములకు కారణములైన మహాభూతములు ఒకతీరుగను, అట్టిద్రవ్యముల నాశ్రయించియుండు రసవీర్యవిపాకాదులకు కారణములైన పంచమహాభూతములు మరియొకవిధముగను ఉండునో అద్రవ్యములు విచిత్రప్రత్యయారబ్ధములు. అయ్యవి గోధుమలు యవలు మున్నగునవి. ఇవి రసాదుల కనుగుణములగు కర్మల జేయనేరవు.) అందు సమానప్రత్యయారబ్ధద్రవ్యము లనేకములుగ నున్నను వానియొక్క రసాదుల నుపదేశించుటచే వాని పరిజ్ఞానముచేతనే వానికృత్యములు సులభముగ గ్రాహ్యము లగును. విచిత్రప్రత్యయారబ్ధద్రవ్యములకు సంబంధించినకృత్యముల ప్రత్యేకముగ నుపదేశించిన గాని బోధపడజాలవు. కావున వానికి వేరువేరుగ నుపదేశించుట యావశ్యకము.

మాత్రావశ్యకత, అందు కుదాహరణము

మూ. మాత్రయాసేవితం మద్యం హాస్తి రోగాంస్తదుద్భవాన్. 21
నిషేవ్యమాణం తిలశో విషమప్యమృతాయతే,
భజతో విషరూపత్వం తుల్యాంశే మధుసర్పిషీ. 23
క్షీరోఒన్మత్తసంయోగే మధురో భవతి క్షణాత్,
ఉత్తుండక్యాస్తిన్దుకేన తిక్తతామధురాయతే. 24

వ్యా. (మాత్రయన పరిమాణము. ఇయ్యది యౌషధములుసేవించుటకును ఆహారమును భుజించుటకును ముఖ్యముగ నావశ్యకము. "అగ్నిమూలం బలం పుంసాం బల మూలం హి జీవితం" అనుప్రమాణముచ జీవితమునకు శరీరబలము ముఖ్యకారణ మనియు అట్టిబలమునకు జాఠరాగ్ని ముఖ్యకారణ మనియు చెలసేది. అట్టి జాఠరానలము ఆహారా

దుల పరిమాణము నాశ్రయించియుండును. దీనికి ఎంతపరిమాణము విధింపబడినదో అంత కన్న నధికముగ నుపయోగించుచెడ జాఠరానలము తప్పక చెడును. కావున పరిమితి నను సరించి యాహారాదుల సేవింపదగు. గుర్వాదిగుణభూయిష్ఠములగు ద్రవ్యములు పరి మాణము నపేక్షించియే స్వకృత్యములజేయ సమర్థములగును. ఈవిషయమునే వాగ్భటా చార్యులు "హ్రస్వత్రాశి సర్వకాలం స్యాత్ మాత్రాహ్యగ్నేః ప్రవర్తికా మాత్రం ద్రవ్యాణ్యపేక్షన్తే గురూణ్యపి లఘూన్యపి" అని యుపదేశించిరి. ఇట్టి మాత్రానుసారమున గల్గు గుణదోషము లిక్కింద నుదాహరణరూపముగ జెప్పబడును.)

మద్యము "యే విషస్య గుణాః ప్రోక్తాః తే ఽమద్యేవ్యవస్థితాః" ఇనువచన ప్రకారము విషమునకు జెప్పినగుణములన్నియు కల్గి మిక్కిలి తీవ్రమై ప్రాణాంతకముగ నుండును: అట్టిమద్యమును త్రగినపరిమాణముచే సేవించినచో దాన సంభవించిన రోగముల నన్నిటిని బోనడచును. విషముప్రాణహరమైనను దానిని తగిన ప్రమాణముచే నూగింజంత మాత్రము నానాటి సేవించి యభ్యాసముచేసినచో నమృతమువలె రసాయనమై జరా మరణములగుండ బారంపోలును. (ఇది మాత్రాభేదమున గల్గుగుణభేదము.) తేనెను నేతిని సమభాగములుగూర్చి కలిపి సేవించినచో విషరూపమునొంది ప్రాణాంతకమగును. ఔరము (ఉప్పు) ఆమ్లరసముతోగూడినచో ఋణకాలమునకే మధురరసముగ పరిణమించును. బాకిదొండను ఈడపండుతో గూర్చిసుంచో దానికి సహజముగ నుండుచేదును విడిచి మధురమగును. (ఈ రెండుయోగములను ద్రవ్యసంయోగమున గల్గుగుణవిశేషము).

ద్రవ్యసంయోగమున గల్గుగుణభేదము

మూ. హింగ్లుగైరికసిన్ధూత్థం గన్ధవర్ణరసాదికమ్,
పూగతామ్బూలపక్షేభ్యః గన్ధవర్ణరసోద్భవః. 21

వ్యా. ఇంగువ, గైరికము (కావిరాయి), లవణము, ఈమూడుంచేరి గంధమును వర్ణమును రసమును కల్గించును. మరియు పోకచెక్కలు, తమలపాకులు, శంఖము (శంఖ ముచే సైనసున్నము) ఈమూడును పరిమళమును వర్ణమును ద్రవమును బుట్టించును.

మూ. కోద్రవో హ్యస్యసృక్పిత్తం కరోత్యేన విదాహిభిః,
కుష్ఠం తత్కార్శ్యపితిలాః హన్తి భల్లాతకైస్సహాః. 22
గుడః కర్తాఽగ్నిసంస్తమ్భం సహానస్యభయాదిభిః,
జీవనీయమజాక్షీరం; విషం లేశేనమృత్యవే. 23
తుల్యాఽపిహాతేఽన్యస్యం విద్యాస్తావాజ్జగ్మే,
చతుర్భ్యోఽపిహిగోధూమా వాతతోవాతహృద్యవః. 24

గుడాత్తోయాచ్చ సుతరాం మూత్రలంగురు పానకమ్,
గరీయోగుడదధ్నక్తం రసాలాచాపి శుక్రలా. 8F

వ్యా. ఆరుకలు రక్తపిత్తమును హరించును. ఆయ్యవి విదాహిద్రవ్యములతోగూడి నచో రక్తపిత్తమును కల్గించును. నువ్వులను బీడిగింజలతోగూడజేర్చి యుపయోగించినచో శుష్కమును హరించును. బెల్లము జాఠరాగ్నిని స్తంభింపజేయును. అయ్యది కరకకాయ మున్నగువానితోగూడినపుడు అగ్నిని ద్వంసపజేయును. చేగపాలు బలకరము. స్థావరజం గమరూపముచే రెండునిధముల నుండుషము లేశమాత్రమైనను చంపును. అయ్యవి గుణ ముచే తుల్యములయ్యును స్థావరవిషముచే జంగమ విషంబుప జంగమవిషముచే స్థావర విషంబును ఒకటిచే నొకటి హరించును. గోధుమలు నేత్రములకు హితములు; ఆట యయ్యను వాతమును కల్గించును. యవలు గోస్తనములబోలియున్నను వాతహరములు. బెల్లము జలమును కలిసి పానం చేయగను. అయ్యిది బెల్లమునకన్నను నీళ్లకన్నను గురుత్వము గల్గి మూత్రమును పుట్టించును. రసాలయరుద్రవము బెల్లముతోడను పెరుగుతోడను కూడి యున్నచో గురుత్వముల్గి శుక్రమును వృద్ధినొందించును.

ఇక సంస్కారవిశేషమున గల్గు గుణభేదము తెలుపబడును

మూ. ఆర్ద్రికాజ్జాయతే శుంఠీ సంస్కారేణ లఘీయసీ,
లఘుభోజ్యోపిచ వస్తుభోగ్యగురువస్తుప్తపిణ్డికాః. ౭౦
క్వాలిపిష్టో గరీయస్త్వం గోధూమాదపి గచ్ఛతి,
లఘుపిత్తహరా లాజాః స్నేహితో గురుపిత్తళాత్. ౭౧
సక్థ్నాస్నిహితోలఘుర్భుద్ధాత్ గుల్మారోగ్యభేదనాగురుః,
ఆమగ్రాహి కరం తక్రం నాగరిక్యతమార్ద్రికమ్. ౭౨

వ్యా. ఆల్లమువలన శుంఠి కల్గును. అయ్యది సంస్కారవిశేషముచే లఘువగును. సత్తుపిండి లఘుపదార్థములచే చేయబడినను గురుత్వము కల్గియుండును. బియ్యముచే జేసిన సత్తుపిండి గోధుమసత్తువులకన్న గురువుగ నుండును. గురుత్వమును కల్గించునవియు పిత్త కరంబులునైన పప్పులచే చేయబడినను పేలాలు లఘుగుణంబులను పిత్తమును హరించు ననియు నగును. మలమును బంధించునవియు లఘుగుణముకల్గినవియునైన పెసలచేనైన సత్తుపిండి గురుత్వముకల్గి గుల్మమును ఆర్శస్సునుభేదించునది యగును. తక్రము ఆమముగ నుండినచో (పచ్చిమజ్జిగ) గ్రాహికర మగును. ఆల్లము సంస్కారవిశేషముచే శుంఠిగ మారినచో నటియు గ్రాహి యగును.

మూ. శ్లేష్మం తనుఃఘునో లేపః చన్దనస్యాపి దాహకృత్,

త్వగ్గతస్యోష్మణో ధాతోశ్శీతకృత్త్వన్యథా గురుః. ౮3

వ్యా. చందనమును పలుచగ శరీరముపై బూసికొనిన శ్లేష్మముగ నుండును. మిక్కిలి దట్టముగ పూసికొనిన తాపమును బుట్టించును. త్వగ్గతమైనవేడికిని రసధాతువునకును చలువ కల్గించును. వేరువిధముగ నుపయోగించిన గురుత్వము కల్గియుండును.

దేశకాలభేదమునే గల్గుగుణభేదము

మూ. ధాతకే గుడతోయాని కారణం మద్యసుక్తయోః,
దృష్టస్పర్శే హిమంద్రవ్యం త్రోత్రస్యోష్ణం తు పూరితమ్. ౮౪
వాతలంవాతకోపీచవర్షాసుమధుశిశ్యతే,
దివాస్వప్నాజ్జరాయాతీశుష్కం పూర్వేద్యుర్మద్యతః. ౮౫

వ్యా. మద్యమునకును సుక్తము (పులిసినకల్లు) నకును ఆకుపుప్పు బెల్లము నీళ్లు ఈ మూడును కారణమై యుండును. అట్టి మద్యసుక్తములు రెండును వానికి కారణములైన ద్రవ్యములును స్పర్శమున చల్లనైనను చెవిలోబోసినచో నుష్ణస్పర్శమగును. వాతమును కల్గించునదియు వాతమును ప్రకోపింపజేయునదియు నగును. వర్షాకాలమున మద్యము మిక్కిలి ప్రశస్తమగును. ముందుదినమున చేయబడినసుక్తము పగటినిద్రచే చీర్ణమగును.

కాలభేదమున గల్గుగుణభేదము

మూ. స్థూలస్థవిరబాలాదౌ వమనాదౌనిషిధ్యతే,

వ్యా. వైద్యులచేతనిషేధింపబడినసుక్తము స్థూలకాయులకును, ముసలివారికిని, బాలురు మున్నగువారికిని, వమనాదిరోగములచే బీడితులకును పానమున కర్హముగాదు.

మూ. రసాయనం కాకమాచో సద్యఃపర్యుషితా విషమ్.
చర్దివాతాద్రోగగుల్మారోచకనేత్ర చికిత్సితే.

వ్యా. కాకమాచెట్టు ఆకు మున్నగువి అప్పుడే తేబడినవి రసాయనమగును. ఒక దినము మారినచో నదియే విషతుల్యమగును. అయ్యది వాంతులయందును, హృద్రోగము నందును, గుల్మమునందును, అరోచకరోగమునందును, మిక్కిలి హితకరముగ నుండును.

మూ. నిపీడమపి నిర్ద్విష్టం వస్తేరర్శసుపిప్పినోః,
సర్వాంగవ్యాపిసం వాదే శుక్రవత్సం త్రితం విషమ్.
తన్మాంసముపయోగాయ మాంసవర్గనిషేధతే.

వ్యా. అరోచకరోగమునందును కుష్ఠములయందును వస్తియొక్కక్రీడనము నిషిద్ధము కాదు. సర్వశరీరమున వ్యాపించినదానిని చెప్పునపుడు శుక్రమునుబోలె విషముకూడ సర్వ

శరీరమున వ్యాపించియుండునని చెప్పదగును, అట్టివిషము కలజంతువులమాంస ముపయో గించువిధము మాంసవర్గములయందు చెప్పబడెను.

మూ. మన్దాగ్నిర్భవతి ప్రాయఃⅠⅠⅠⅠⅠⅠⅠⅠⅠ ౮౮

మూ. విషఘ్నమపి పయసా దేహేఽహే స్వల్పతే విషమ్,
వినాపి చోపయోగే మణిమన్త్రాదికా క్రియేత్. ౮౯

వ్యా. పాలు సాధారణముగ రసాయనమై విషహరముగ నుండును; అయినను అట్టి పాలను త్రాగుటవలన సర్పవిషము వృద్ధినొందును. ("పయఃపానంభుజఙ్గానాం కేవలం విషవర్ధనమ్" అను నార్యోక్తిచే పాలుద్రాగిన సర్పములకు విషము వృద్ధినొందునని తెలిసెడి). మణులు మన్త్రములు మున్నగునవి వానిని చికిత్సోపయోగముగ శరీరమునం దుప యోగింపబడున్నను (విషము హరించుట) మున్నగు కార్యములను జేయుచున్నవి.

నేతిసామాన్యగుణము

మూ. సర్పిస్సిన్ధ్వగతేర్ హన్తి నార్దితం చానీతివత్,

వ్యా. వెన్నకంటె నెయ్యి మిక్కిలి స్నిగ్ధమైనది. అట్లయ్యును గ్రహణాతమును వెన్నవలె హరించినట్లు నెయ్యి హరింపనోపదు.

ఉల్లిగడ్డలచే గర్భిణీదాహశమనోపాయము

మూ. స్వేదైర్వ్యాతిశీతం దాహాః ప్రాయోలశునసవాజఃⅠ ౯౦

వ్యా. ఉల్లిగడ్డలచే సైనయంట స్వేదముచే ప్రాయికముగ శాంతినొందును.

మూ. ఛర్దిఘ్నం సుఖకాట్టు సుక్తీకైవమితాతు,

వ్యా. మక్షీకల (దోసగల) మలరూపమైనతేనె వాంతులహరించును. తేనీగలు మాత్రము వాంతుల హరించుటలేదు.

మూ. సఽⅠⅠⅠⅠⅠⅠⅠⅠⅠశేభ్యో వృశ్చికానాం సముద్భవఃⅠ ౯౧
తైరేవ తే పునర్దష్టాఃసద్యో జవాతి జీవితమ్,
స్వయమేవ విషం తీవ్రం తాస్వనర్థాతిబాధతే. ౯౨
వాతప్రవృద్ధే తిమిరే సిరామోక్షో విధీయతే,
దుష్టాస్రసంగమే పీట్టో నాస్రభీతే సిరావ్యధఃⅠ ౯3
అహితాస్నక్షవశుష్కాఃహితాస్తే తు ప్రమేహిణామ్,
తదేవ మద్యం మద్యస్థ విషస్య తు విషాన్తరమ్. ౯౪
కఫే లఙ్ఘనసాధ్యేఽన్తర్జ్వరి జ్వరిగుల్మయోఃⅠ
తుల్యాపి దోషకాలాద్యా లఙ్ఘనం సమమంమతమ్. ౯౫

వ్యా. విషము స్వభావముచేతనే మిక్కిలి తీవ్రమైనది. అట్లైనను ఏసర్పాదులచే విషము జనించునో ఆట్టిజంతువుల బాధించుటలేదు. వాతవృద్ధిచే గల్గినతిమిరరోగమున సిరావ్యధనముచే రక్తమోక్షము విధింపబడినది. రక్తమునుగూర్చి భయపడువారివిషయమున రక్తముచెడియున్నపుడును సిరావ్యధనముచే రక్తమోక్షముచేయుట యుక్తముకాదు. ప్రమోహరోగము కలవారికి ద్రవములేనిసత్తుపిండి హితముకాదు. అయ్యది ద్రవముతో గూడిన మిక్కిలి హితకరమగును. మద్యము మిక్కిలి తీవ్రమైనది. అయినను మద్యపానముచే గల్గినరోగములయందు ఆమద్యమే యౌషధమగును. ఒకవిషమునకు వేరొకవిషము ఔషధమగును. "కఫేలంఘనపాచనమ్" అని చెప్పికప్రకారము కఫము కేవలము లంఘన సాధ్యము; అయినను జ్వరమునకు గుల్మములకు కఫము కారణమైనపుడు ఈరెంటికిని దోషకాలములు సమములుగ నున్నను లంఘనము జ్వరగుల్మములకింటికిని సహానచికిత్స కానోపదము. (కఫజ్వరమునకుమాత్రము లంఘణము ఉచిత చికిత్స యగునుకాని కఫగుల్మమునకు తగదనుట).

విచిత్రప్రత్యయార్థద్రవ్యగుణభేదములు

మూ. మధురం శ్లేష్మలం ప్రాయః జీర్ణధాన్యాదివాదృతే,
ముద్గాద్గోధూమతః గోద్రాక్ సితాయా జాంగలామిషాత్. ౬౬

వ్యా. ప్రాయికముగ మధురరసము కల్గినపదార్థములు కఫమును వృద్ధినొందించును. పాతపడ్లు, యవలు, పెసలు, గోధుమలు, తేనె, చక్కెర, జాంగలజంతువులమాంసము, ఇవి మధురరసములైయున్నను కఫమును వృద్ధినొందించుటలేదు.

మూ. ప్రాయోఽమ్లం పిత్తజసకృదాశిషు మలకాదృతే,
అతథ్యం లవణం ప్రాయః చక్షుషోఽన్యత్ర సైంధవాత్. ౬౭

వ్యా. అమ్లరసముకలద్రవ్యములు ప్రాయికముగ పిత్తమును వృద్ధినొందించును. దానిమ్మపండ్లును ఉసిరికకాయలునుమాత్రము అమ్లరసములైనను పిత్తమును వృద్ధినొందించకుండుటయేకాక పిత్తమును శమింపజేయును. నేత్రములకు లవణరససామాన్యము హితముకాదు. సైంధవలవణముమాత్రము హితకరము.

మూ. తిక్తం కటు చ భూయిష్ఠమనూర్జస్యం వాతకోపనమ్,
ఋతేఽమృతాపటోలీభ్యాం శుణ్ఠీకృష్ణారసోనతః. ౬౮
కషాయం ప్రాయశశ్శీతం స్తంభనం చాఽభయాం వినా,
స్యాదుష్ణరుక్ష గోధూమో వాతజిద్వాతకృన్మృదుః. ౬౯

వ్యా. తిక్తరసంబును, కటురసంబును కలద్రవ్యములు ప్రాయికముగ వృష్యములు గావు. వాతమును ప్రకోపింపజేయును. తిప్పతీగె చేదుపొట్ల, శుంఠి, పిప్పళ్లు, వెల్లుల్లి పాయలు ఇవిమాత్రము కటుతిక్తరసములు కల్గియున్నను వైజెప్పినగుణములకు విరుద్ధముగ వృష్యంబులును వాతహరంబులు నైయుండును. ప్రాయికముగ కషాయరసము శీతవీర్యంబును స్తంభనంబు నైయుండును. కరకకాయలు మాత్రము కషాయరసము కల్గియున్నను ఉష్ణవీర్యమై ప్రసంసనమగును. గోధుమలు మధురరసంబులై గురుత్వము కల్గియున్నను వాతమును హరించును. ఆట్రి రసగుణములు కల్గియున్నను యవలు వాతమును వృద్ధినొందించును.

మూ. ఉష్ణామతాన్యాహ్యయశీతం కటుస్నింహోనసూకరః,

వ్యా. మత్స్యములు మధురరసంబును గురుత్వంబును కల్గియుండినను అందు నియతమైన శీతవీర్యములేక విరుద్ధమైన ఉష్ణవీర్యము కల్గియుండును. పాలుమాత్రము మధుర రసంబును శీతవీర్యంబును కల్గియుండును. సింహమాంసము మధురరసంబును గురుణంబును కల్గియున్నను రసమున కనుగుణమైన విపాకములేక కటువిపాకము కల్గియుండును. పంది మాంసముమాత్రము రసగుణముల కనుగుణమైన విపాకము కల్గియుండును.

ప్రభావమున గల్గుగుణభేదము

మూ. మణిమన్త్రౌషధాదీనా మతర్క్యా వివిధాత్మకమ్. ౧౦౦
శల్యాకర్షణపుంజన్మప్రశమాయుర్దివసాధికమ్,
గన్ధనాగ్న్యరవి విషం యన్నియచ్ఛతి చాగదః (చాతకః). ౧౦౧
పిరే చ యతియద్వ్యుష్యమాశుశుక్రం కరోతి చ,
ఊర్ధ్వాధోభాగికం యచ్చ ద్రవ్యం యచ్ఛమనాది చ. ౧౦౨
కటుపాకరసస్నిగ్ధగురుశైత్యైః కఫవాతజిత్,
లశునే వాతకఫక్రుత్ సతు శైత్యేవ యస్మినైః. ౧౦౩
మిథో విరుద్ధా వాతాదీక రోహితాద్యాః జయన్తియత్,
కుర్వన్తి యవకాద్యాశ్చ తత్ప్రభావవిజృమ్భితమ్. ౧౦౪
హితాఽహితత్వేఽప్యేకాన్తనియమోఽస్తాదనిశ్చితః.

వ్యా. మణులు. మాత్రములు, కొన్నియౌషధములు మున్నగునవి (వానిని యౌషధరూపముగ నుపయోగింపకున్నను) శల్యాకర్షణము, పురుషజన్మము, పీడాచాది బాధలనుండికాపాడుట, నియతకాలమున నధికాయుష్యము మున్నగు నానావిధకార్యములను జేయుచున్నవి. (శరీరమునం దినుపముక్కలు గ్రుచ్చుకొనియుండిన కాంతమును

చూపినచో నాముక్కలు వెడలును. గర్భిణీస్త్రీకి పుంసవన సంస్కారమున మల్లేయూడల రసమును 'పుంసవనమని' ఇది మున్నగుమంత్రములచే నభిమంత్రించి ముక్కులోపిండిన పురుష శిశువు కలుగును. మంత్రప్రయోగాగమబలన భూతాదులు నివర్తించును. రసాయనాదిసేవనముచే ననంతమగునాయువు వృద్ధియగును. ఇవి మున్నగు కృత్యములు రసవీర్య విపాకాది సంబంధములేకయే కేవలము ప్రభావమున వైశేషిన మణిమంత్రాదులు చేయునని భావము.

మరియు చాతకపక్షి (చకోరము) పాము కఱచినవానిని తనకంటితో చూచిన విషము హరించును. వృష్యద్రవ్యము శరీరమునందలి శుక్రమును వెడలించి మగల నప్పుడే వృద్ధి నొందించును. మరియు కొన్నిద్రవ్యములు శరీరమునందలి యూర్ధ్వభాగమున గల దోషములను (వమనాదులచేత) శమింపజేయును. కొన్నియౌషధములు (విరేచనములచేత) శరీరమునం దధోభాగమున గలదోషముల శమింపజేయును.

వెల్లుల్లి కటురసంబును కటువిపాకంబును స్నిగ్ధత్వగురుత్వగుణంబులును కల్గియుండును. అట్టిగుణములచేత కఫవాతముల హరించును. నీరుల్లి అట్టిగుణములు కల్గియున్నను వైశేషిన కార్యమునకు విరుద్ధముగ కఫవాతముల వృద్ధినొందించును.

మరియు ములుఁడుగ మున్నగునవి పరస్పరవిరుద్ధములగు వాతాదిదోషముల హరించును. యవలు మున్నగు కొన్ని ధాన్యములు రసవీర్యాదులకు విరుద్ధముగ వాతాదులను కల్గించును. ఇట్టి కార్యములంజేయుట ద్రవ్యములు క్రమయంబలి రసవీర్యవిపాకాదుల కన్న నతిరిక్తమై యచింత్యమైన ప్రభావముచేతనే యని భావము. ద్రవ్యములయందు వైశేషిన రసవీర్యవిపాకాదులకన్న ప్రభావ మొఁటి యతిరిక్తముగ నున్నది కావున నియతముగ సిది హించును, ఇది యహితము నని నిర్ణయించి చెప్పనలవిగానున్నదని భావము.

ఇచ్చట నీవిమర్శనము నెయింగునది:—ద్రవ్యములయందు సాధారణముగ మృద్వాదిగుణంబులును, మధురాదిరసంబులును, శీతాదివీర్యంబులును, మధురాదివిపాకంబులును కల్గియుండును. అట్టిద్రవ్యములు వానియందలి రసాదులచే ప్రకృతదనుగుణములైన కృత్యములంజేయుచుండును. కొన్నిద్రవ్యములు అటుగాక స్వనిష్ఠరసాదులకు విరుద్ధములగు కృత్యములంజేయును. విరుద్ధములగు కృత్యములంజేయుశక్తి ఆద్రవ్యములయందు కల్గియుండును. అదియే ప్రభావమని వైనిచెప్పబడినది. అట్టిప్రభావము ద్రవ్యముల కెట్లు సంభవించెనన విచిత్రప్రత్యయార్హములగుటచే గల్గినదని వైనినిరూపింపబడినది. విచిత్రప్రత్యయారబ్ధ ద్రవ్యములు తమయందలిరసాదులకు వ్యతిరేకముగ ప్రభావముచే రసాదివిరుద్ధకార్యముల గల్గించును. సమానప్రత్యయారబ్ధద్రవ్యములు తమయందలిరసాదుల గనుగుణముగ సమాన కార్యములంజేయును. అట్టిప్రభావము ఆయాద్రవ్యముచే గల్గుకార్యమునుబట్టి యూహిం

పుదగుచుగాని ఇది యిట్టిప్రభావము కల్గినదని నిర్ణయించిచెప్ప శక్యంబుకాదు. ఈవిషయ మునే చరకాచార్యులు "ప్రభావోఽచిన్త్య ఉచ్యతే" అని యుపదేశించిరి. ద్రవ్యముల యందు ప్రభావ మొకటి రసాదులకన్న భిన్నముగ ననిర్వచనీయమై యుండుటంజేసి ఈద్రవ్యము హితము, ఇది యహితము నని నిరూపించిచెప్ప నలవికాదు. పైజెప్పినరీతిగ విచిత్రప్రత్యయారబ్ధద్రవ్యములకృత్యములును, సమానప్రత్యయారబ్ధద్రవ్యములకృత్యంబు లును ఈతంత్రకారునిచే సంగ్రహముగ "రసాదిసామ్యే యత్కర్మ" అను నరువది తొమ్మిదవశ్లోకము మొదలుజేసి, "తత్ప్రభావవిజృమ్భితం" అను నూటనాల్గవశ్లోకమువరకుం గలగ్రంథముచే నిరూపింపబడినది. ఇది యుదాహరణరూపముగ జెప్పబడినదిగాన తక్కుం గలద్రవ్యములయందును విచిత్రప్రత్యయారబ్ధత్వ సమానప్రత్యయారబ్ధత్వభేదములను దానగల్గు ప్రభావవిశేషముమ చానికృత్యములబట్టి విజ్ఞు లూహించుకొనదగును.

విరుద్ధగుణసంయోగమున సధికగుణప్రాబల్యము

మూ. విరుద్ధగుణసంయోగే భూయసాల్పంహిణీయతే. ౧౦౫

వ్యా. ఒకద్రవ్యమునందు పరస్పరవిరుద్ధములగు రసవీర్యాదులు అనేకముగ జేరి యుండునపుడు తత్తివిరుద్ధగుణములతో నేవి యధికముగ నుండునో దానిచేత తక్కువగ నుండు రసవీర్యాదులు జయింపబడును. (తక్కువగనున్న రసాదుల తిరస్కరించి యెక్కువగనున్న రసవీర్యాదులకృత్యమును ఆద్రవ్యముచేయు నని భావము).

ఇచ్చట నీయుదాహరణము నెరుంగనగును:—ఆవుపాలయందు శీతవీర్యంబును, మధురరసముచేగల్గిన స్నేహగౌరవగుణులును కలవు. ఇచ్చట శీతవీర్యముచే వాతమును వృద్ధిచేయవలసియున్నను, దానికి విరుద్ధములైన స్నేహగౌరవగుణములు నుండును బలిష్ఠ ములు. ఎట్లన లట్టిగుణబాహుళ్యముచేసి పాలు వాతహరమగును. తక్కువగల ద్రవ్య ములయందును పరస్పరవిరుద్ధగుణముల యాధిక్యమునుబట్టి యిత్తెరగుననే కార్యము నెరుంగునది.

రసాదిసైసర్గికబలము

మూ. రసంవిపాకః తౌవీర్యం ప్రభావస్తాన్యపోహతి,
బలసామ్యేరసాదీనాం ఇతిసైసర్గికంబలమ్. ౧౦౬

వ్యా. రస-విపాక-వీర్య-ప్రభావములతో రెండేసియైనను, మూడేసియైనను, నాల్గు సైనను సమానబలములై యుండునేని రసమును విపాకంబును, రసవిపాకములరెంటిని వీర్యం బును, రసవిపాకవీర్యములమూటిని ప్రభావంబును తిరస్కరించి పనిచేయును. ఇదియ రసవిపాకవీర్యప్రభావములకు స్వాభావికమైన బలము. ఒకద్రవ్యమున మధురాదిరసంబును

విపాకంబులు సమానబలములై యుండునెడ రసమును ధిక్కరించి విపాకము పనిచేయును. తేనెయందు మధురరసము కలదు. కటువిపాకము ఈ రెండును సమానబలములు. అట్టియెడ కటువిపాకము వాతనాశకంబైన మధురరసమును తిరస్కరించి స్వకృత్యమైన వాత ప్రకోపమును జేయును.

ఒక్కద్రవ్యమున రసవిపాకవీర్యములు సమములుగనున్నయెడల రసవిపాకములరెండిటిని తిరస్కరించి వీర్యము తనకృత్యమును జేయును:—ఎనుబోతుమాంసము రసవిపాకములచే మధురంబును, వీర్యముచే నుష్ణంబును నైయుండును. అట్టివీర్యము పిత్తశామకములగు మధురరసవిపాకముల తిరస్కరించి తనకృత్యమగు పిత్తప్రకోపమును జేయును.

ఒక్కద్రవ్యమున రసవిపాకవీర్య ప్రభావములు నాల్గును సమానబలములై యున్నతరి రసవిపాకవీర్యములమూడిటిని ధిక్కరించి ప్రభావము తనకృత్యమును నిర్వర్తించును. అమ్లరసవిపాకంబులును ఉష్ణవీర్యంబునైనమద్యము తనయందలి రసవీర్యవిపాకముల మూడిటిని ధిక్కరించి ప్రభావమునందేసి తీవ్రమును వృద్ధినొందించును. ఇది రసవిపాకవీర్యములకు విరుద్ధము. ఇత్తెరంగున దక్కినద్రవ్యములకును రసవిపాకవీర్యప్రభావముల కుత్తరోత్తర ప్రాబల్యము నెరుంగునది.

ద్రవ్యనిశ్చయమునకు శాస్త్రయుక్తముల యావశ్యకత

మూ. తస్మాత్ప్రయోజనేనైవ సమగ్రం ద్రవ్యమాదిశేత్,
దిశాన్యథోపదేశేపి స్వయమూహ్యా తు బుద్ధిమాన్.
నహ్యశాస్త్రమాత్రకరణైర్నచాప్తానామోచితాగమైః. ౧౦౭

వ్యా. పైజెప్పినరీతిగ ద్రవ్యములు రసాదిబలములభేదము ననుసరించి ఆయాకృత్యములజేయును కావున కేవలము ద్రవ్యమునందరి రసముమాత్రము గమనించి ద్రవ్యకృత్యముల నిర్ణయింపదగదు. పైజెప్పినమార్గమునసే రక్తిన ద్రవ్యములకును రసాదిభేదముల వానిబలాబలమును తనబుద్ధిచేతను శాస్త్రప్రమాణముచేతను గమనించి యుపయోగించునది. కేవలము శాస్త్రమాత్రమునైనను ఊహామాత్రముచేతనైను ద్రవ్యమును నిశ్చయింపంజనదు.

మూ. రసేనవీర్యేణగుణైశ్చకర్మద్రవ్యంవిపాకేనచయద్విదధ్యాత్,
సద్యోనవాతత్వకరోతిప్రాసాద్ధితోరసస్తత్రనగోచరోస్తి.

ద్రవ్యము తనయందలిరసముచేతనైను, వీర్యముచేతనైను, గుణములచేతనైను, విపాకముచేతనైను పనిచేయును. ఇట్టిపనిని కొన్నియౌషధములు అప్పుడే చేయును. కొన్ని కొంతకాలమునకు పనిచేయును. కొన్ని పనిచేయక యూరకుండును. కావున రసమును మాత్రము గమనించి హిత మని నిర్ణయించుటకు వైద్యునకు సాధ్యము కానోపదు.

ఇతి శ్రీనాగభట్టవిరచితే పరోపకారసంహితాయాం
సాధారణద్రవ్యాదిప్రకరణో నామ ద్వితీయోధ్యాయః

పరహితసంహిత

అష్టాఙ్గకాణ్డే, ద్వితీయాఽధికారః

అవతారిక:—వైయధికారాన్తమున "రసేనవీర్యేణ...గోచరోస్తి" అనుశ్లోకము చేత ద్రవ్యము రసవీర్యగుణవిపాక ప్రభావములచే పనిచేయు నని చెప్పబడినది. అట్టిరస గుణాదులు వైయధికారమున నిరూపింపబడినవి. అయ్యవి ద్రవ్యము నాశ్రయించియుండుటగాన నీరెండవయధికారమున రసాదుల కాశ్రయమైన ద్రవ్యభేదమును ఆయాద్రవ్యమునకు సంబంధించిన రసగుణాదులను చానికృత్యములను నిరూపింపబడును. అందును ఆహారమునకు సంబంధించి ధాన్యవర్గము శరీరధారణమునకు ప్రధానమగుటంజేసి ధాన్యవర్గము తొలుత చెప్పబడును. అట్టిధాన్యములు శూకధాన్యమనియు శింబిధాన్యమనియు రెండుతెరంగులు. ముండ్లు (నూగు) కల్గిన శాలిషష్టికములు మున్నగునవి శూకధాన్యమనియు, కవచమువలె నుండుకాయలతోనుండు మినుములు పెసలు కందులు సెనగలు మున్నగునవి శింబి(కాయ)ధాన్యమనియు నన్వర్థముగ చెప్పబడును. ఈరెండింటియందును శూకధాన్యము కేవలము అన్నరూపమున శరీరధారణమునకు ముఖ్యముగ నుపకారకము కావున తొలుత చెప్పబడును.

అథ ద్రవ్యనిశ్చయాధికారః,—

రక్తశాల్యాదిశూకధాన్యభేదము చాని సామాన్యగుణములు

మూ. రక్తోమహాంసకలకోయేచాన్యేశాలయశ్శుభాః,
స్వాదుపాకరసాస్స్నిగ్ధావృష్యాబద్ధాల్పవర్చసః. ౧
కషాయానురసాః పథ్యాః లఘవోమూత్రలాహిమాః,

వ్యా. రక్తశాలి (ఎఱ్ఱనిరాజనములు). మహాశాలి (పెద్దసంబావులు), కలమధాన్యములు, ఇవిగాక సారాముఖములు, దీర్ఘశూకములు, మున్నగునవి శాలిధాన్యములని చెప్పబడును. (వరిధాన్యము లనుట.) ఈవరిధాన్యములు రసపాకములచే మధురంబులును, స్నిగ్ధంబులును, వృష్యంబులును, మలమును కొద్దిగజేసి బంధించునవియు, కషాయరసమను రసమును గల్గినవియు, హృద్యకరంబులును, లఘుగుణంబులును, మూత్రకరంబులును, శీతవీర్యంబులు నై యుండును.

రక్తశాలిధాన్యగుణము

మూ. శూకజేషువర స్తత్ర రక్తస్తన్నాత్రిదోషహృత్, 2

వ్యా. పైజెప్పిన శూకధాన్యములలో రక్తశాలిధాన్యము మిక్కిలి శ్రేష్ఠమైనది. ఇత్యాది దప్పి నణచును. త్రిదోషముల హరించును.

యావకాదిధాన్యగుణము

మూ. యావకాః హాయనాః పాంసుబాహ్వనైషధకాదయః,
స్యాదూష్మాణోగురవఃస్నిగ్ధాఃపాకేఽమ్లాః శ్లేష్మపిత్తలాః. 3
సృష్టమూత్రపురీషాశ్చపూర్వంపూర్వంచనిన్దితాః,

వ్యా. యావకము, హాయనము, పాంసు, బాహ్వము, నైషధము మున్నగు వరిధాన్యములు మధురరసంబులును, ఉష్ణవీర్యంబులును, గురుగుణంబులును, అమ్లపాకంబులు నై కఫపిత్తముల వృద్ధినొందించును. మలమూత్రముల వృద్ధిచేసి వెడలించును. పైజెప్పిన మూడుధాన్యములలో ముందుముందు ఒకటికన్న నొకటి సారహీనములుగ నుండును. (యావకము నిందితము. అంతకన్న హాయనాదు లొకటికన్నొకటి నిస్సారములనుట).

శాలిధాన్యములను దేశవిశేషమున గల్గు గుణభేదములు

మూ. శుద్ధాయామవనౌజాతాఃశాలయోలఘుదీపనాఃం. 4
కషాయబద్ధవిణ్మూత్రాఃరూక్షాఃశ్లేష్మాపకర్షణాఃం,
స్థలజాఃకఫపిత్తఘ్నాఃలవణాస్తనివర్జితాఃం. 5
కేదారజాస్తుమధురాఃపిత్తఘ్నాఃకఫశుక్రలాఃం,

వ్యా. పరిశుద్ధమైనభూమి గాని కేదారమందు పండిన ధాన్యములు లఘుగుణంబులు, అగ్ని దీపనంబులును, కషాయరసంబులును, మలమూత్రముల బంధించునవియు, శ్లేష్మగుణంబులును, కఫమును తగ్గించుననియు నగును. మెట్టపొలములం బుట్టిన వరిధాన్యములు లవణామ్ల రసములు లేక కఫపిత్తముల హరించును. నీటిపారుదలకల పొలమున బండించిన వరిధాన్యములు మధురరసముకల్గి పిత్తమును హరించును. కఫమును శుక్రమును వృద్ధినొందించును.

అరువదిసాళ్లసంబావుల (షష్టిక)గుణము

మూ. స్నిగ్ధోగ్రాహీలఘుస్వాదుస్త్రిదోషఘ్నఃస్థిరోహిమఃం. 6
పాష్టికోనీహిషుశ్రేష్ఠోగౌరశ్చాఽసితగౌరవఃం,

వ్యా. షష్టికములు (అరువదిసాళ్లసంబావుల) వరిధాన్యములలో మిక్కిలి శ్రేష్ఠములు. ధాన్యమస్నిగ్ధగుణంబును లఘుగుణంబును మధురరసంబునుకల్గి మలాదుల బంధించును. త్రిదోషముల హరించును. శరీరమును దృఢముగజేయును. శీతవీర్యము కల్గియుం

డును. మరియు షష్టికములు గౌరము (గౌరవర్ణముకలది), ఆసితగౌరము (నలుపుకలిసిన గౌరవర్ణము కలది) యని రెండువిధములు. అందు ఆసితగౌరమునకన్న గౌరము మిక్కిలి శ్రేష్ఠము.

మహాబ్రీహ్యాదిగుణములు

మూ. తతఃక్రమాన్మహాబ్రీహికృష్ణబ్రీహిజతూముఖాః. ౭
కుక్కుటాండకలాభాఖ్యపారావతకశూకరాః,
వరకుద్దాలకోజ్వాలచీరశారదదుర్ధరాః. ౮
గంధనాకురువిన్దాశ్చగుణైరల్పాన్తరామతాః. ౯

వ్యా. మహాబ్రీహి (పెద్దవరి), కృష్ణబ్రీహి (నల్లవడ్లు), జతూముఖము, కుక్కుటాండము (కోడిగుడ్డువంటియాకారములది), కలభాఖ్యము, పారావతకము, శూకరము, వరకము, ఉద్దాలకము, జ్వాలము, చీరము, శారదము, దుర్ధరము, గంధనము, కురువిందము, అనుసీవిధధాన్యములు వరుసగ నొకదానికన్ననొకటి కొంచెము భేదముగలగుణములు కల్గియుండును. షష్టికములకన్న కొంచెము స్వల్పములగు గుణముల గల్గియుండును.

ఇతరధాన్యగుణములు

మూ. స్వాదురమ్లవిపాకోఽన్యశ్రీహిః పిత్తకరో గురుః,
బహుమూత్రపురీషశ్చ త్రిదోషస్త్వేవపాటలః. ౧౦

వ్యా. పైపేర్కొన్న షష్టికములకన్న నితరములగు వరిధాన్యములు మధురరసంబులును, అమ్లవిపాకంబులును, గురుత్వము కల్గినవియునై పిత్తమును వృద్ధినొందించును. మూత్రపురీషములను అధికముగ గల్గించును. పాటలమనుధాన్యముమూత్రము త్రిదోషములను మిక్కుటముగ జేయును. (పాటలపుష్పమువంటి యాకారము కల్గినధాన్యము పాటలము). ఇయ్యది త్రిదోషముల వృద్ధినొందించునది కావున భోజనమున కర్హము కానోపదు.

ఇచ్చట ధాన్యవర్గమున జతూముఖము, ఉద్దాలకము, పతంగము, శకునాహ్వయము మున్నగుపేర్లు చెప్పబడినవి. ఇవి ఆయాపేరునుబట్టి వానియాకారము రంగు మున్నగునవి తెలియవలెను. కాని వీనిని ప్రత్యేకముగ నిర్ణయింప వీలుపడదు. ఒక్కొకదేశమున కొన్ని కొన్నిధాన్యములు పైరుపెట్టబడును. కావున వానినామరూపాదిభేదములను ఆయాదేశములంగల కర్షకుల (పైరుసాగుచేయువారల) మూలమున తెలియందగునుగాని కేవలము శాస్త్రమునుబట్టి నిర్ణయింప వలనుపడదు. ఈవిషయమును అష్టాంగహృదయవ్యాఖ్యానమగు సర్వాంగసుందరమున నిట్లు సూచించిరి:—"ఏవం పతంగాదయోఽనాదేశేషు కరణాది భ్యోఽవధార్యాః" (అష్టాంగహృదయవ్యాఖ్యానము సూత్ర. 11. ఆరవయధ్యాయము) అట్టి ప్రాచీనవ్యాఖ్యాతలకే దురూహముగ నుండునపుడు ఇతరుల కెట్లు సాధ్యములు?

కొఱ్ఱలు మొదలగుతృణధాన్యముల సామాన్యగుణములు

మూ. కక్కుకోద్రనసీవారశ్యామాకాని హిమం లఘు,
తృణధాన్యం పవనకృత్ లేఖనం కఫపిత్తజిత్ . ౧౧

వ్యా. కంగు (కొఱ్ఱలు), కోద్రవము (వరగలు), సీవారము (నివ్వరిధాన్యము), శ్యామాకము (చామలు) ఇవి మున్నగునవి తృణధాన్యములు. ఆదిశబ్దముచేత శిబిరము, ప్రకాంతికము, మధూళికము, గవేధుకము అడవిగోధుమలును తృణధాన్యముల జేరినవని తెలిసెడి). ఈతృణధాన్యములు శీతలంబులును లఘువులునై వాతమును ప్రకోపింప జేయును. లేఖనమగును. కఫపిత్తముల హరించును.

లేఖనమన:—"విశిష్యతి శ్లేష్మాణం తద్ధాతూంశ్చ తల్లేఖనం మతమ్" అనువచన ముచే మిక్కిలి తీక్ష్ణత్వమున రసాదిధాతువులను శోషించు నవి యని యెరుంగునది.

ప్రియంగుకోరదూషకవిశేషగుణములు

మూ. భగ్నసన్ధానకృత్తత్ర ప్రియఙ్గుర్బృంహణోగురుః,
కోరదూషకపరంగ్రాహిస్పర్శతోవిషాపహాః. ౧౨

వ్యా. పైజెప్పినతృణధాన్యములలో నొల్లాగు విరిగినయెముకలు మున్నగువానిని అతుక జేయును. శరీరమును బలియ జేయును. గురుత్వము కల్గియును ఆల్ప మిశ్రకటముగ మలాదుల బంధించును. శీతలమైనస్పర్శము గలిగియుండును. విషమును హరించును.

కొఱ్ఱలు ఎరుపు పసుపు తెలుపురంగులు నాల్గుతెరంగులు. అందు క్రమముగ నొకదానికన్నొకటి శ్రేష్ఠము. రూక్షము మున కఫహరంబులు నగును. ఈవిషయమును సుశ్రుతాచార్యు లిట్లనిరి:—"రక్తాః పీతాశ్చ కృష్ణాశ్చ శ్వేతాశ్చైవ ప్రియఙ్గవః, యథోత్తరం ప్రధానాస్స్యుర్ విద్యాత్ కఫహరాస్తృతాః"

ఉద్దాలకాదిగుణము

మూ. ఉద్దాలకస్తువీర్యోష్ణో సీవారస్తద్వదేవహి,
గున్ద్రాకపాయమధురాః గురుస్తత్తానిలాపహాః. ౧౩

వ్యా. ఉద్దాలకములు వీర్యమునందు ఉష్ణగుణములగును. నివ్వరిధాన్యము కఫమును వృద్ధి నొందించును. గుంద్రి యనుధాన్యము కషాయమధురరసములుకల్గి గురుత్వముకల్గియుండును. పిత్తవాతములహరించును.

నవధీముఖ, మధూలీగుణములు

మూ. నవధీముఖ మధూలీ చ మధురాస్నిగ్ధశీతలే,

వ్యా. నందీముఖి, మధూలి అను నీరెండుధాన్యములును మధురంబులును స్నిగ్ధంబులును శీతలంబులునై యుండును. (నస్టీముఖమనునది సన్నగ నిడుపుగ నస్టీముఖమునుబోలె వంకరగనుండును. దీనిని వంకసంబావు అని కర్షకులు చెప్పుదురు).

యవలగుణము

మూ. రూక్షశ్శీతోగురుస్స్నిగ్ధః సరోవడ్వాతకృద్యవః. ౧౮
వృష్యశ్శ్లేష్మవిశోషహా మూత్ర మేదఃపి త్తకఫాన్ జయేత్,
పీనసశ్వాసకాసోరు స్తమ్భకణ్డ్వఙ్గామయాన్.

వ్యా. యవలు రూక్షశీతగురుగుణంబులును మధురరసంబును కల్గియుండును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. మలమును వాతమును అధికముగజేయును. శుక్రమును వృద్ధినొందించి దార్ఢ్యమును కల్గించును. మూత్రరోగమును, మేదోరోగమును, పిత్తకఫములను, పీనసమును (పడిసెము), శ్వాసరోగములను, ఊరుస్తంభవాతమును, కంఠరోగములను, చర్మగతరోగములను ఈరోగము నన్నిటిని యవలు హరించును.

అనుయవ, పంశుయవ(నెదురుబీయ్యము)ల గుణములు

మూ. న్యూనోయవాదనుయవో; రూక్షోష్ణోవంశజోయవః,

వ్యా. యవధాన్యములోజేరినవి అనుయవలు; ఇవి యవలకన్న కొంచెము తక్కువ గుణములు కల్గియుండును. నెదురుబీయ్యమునూడ యవలలోనే చేరినని, అయినప్పటి రూక్ష ఉష్ణగుణంబులు కల్గియుండును.

గోధుమలగుణము

మూ. వృష్యశ్పీతోగురుస్స్నిగ్ధో జీవనో వాతపి త్తహా. ౧౯
సన్ధానకారీమధురో గోధూమస్తైర్యకృత్స్మృతః,

వ్యా. గోధుమలు శుక్రమును వృద్ధినొందించును. శీతగురు స్నిగ్ధగుణమును కల్గియుండును. బలమును కల్గించును. వాతపిత్తముల హరించును, విరిగిన అవయవముల నతుకజేయును. రసపాకములచె మధురముగ నుండును. శరీరమున శీఘ్రముగ వ్యాపించి దార్ఢ్యమును కల్గించును.

గోధుమలగుణము చరకమున నిట్లు చెప్పబడినది:—"స్థైర్యకృత్ సకషాయశ్చ బల్యః శ్లేష్మవికారహా, సన్ధానకృన్మధురో గోధూమస్స్నిగ్ధదుశీతలః" ఈశ్లోకమున గోధుమలకు కషాయరసంబును కఫవాతిత్వంబును చెప్పబడినది.

ఇది శూకధాన్యవర్గము.

అవతారిక:—ఈన్నమున కుపయోగించు శాకధాన్యవర్గమును జెప్పినపిదప వ్యంజనాదుల కుపయుక్తములగు శింబీధాన్యములవర్గ మిక్కింద జెప్పబడును:—

శింబీధాన్యములు, వానిసామాన్యగుణములు

శింబీధాన్యవర్గః :—

మూ. ముద్గాఢకీమసూరాది శిమ్బిధాన్యంవిబన్ధకృత్,
కషాయంస్వాదుసఙ్గ్రాహి కటుపాకం హిమంలఘు.
మేదశ్లేష్మాస్రపిత్తేషు హితం లేపనసేకయోఃి. ౧౬

వ్యా. పెసలు, కందులు, చిరుసెనగలు మున్నగునవి శింబీధాన్యము లనబడును. ఇవి సామాన్యముగా సోష్మశస్సుల బంధించును. కషాయమధురరసములుకల్గి మలమును బంధించును. కటువిపాకముకల్గి శీతవీర్యంబును లఘుగుణము కల్గియుండును. మేదోరోగము నందును రక్తపిత్తమునందును కఫరోగమునందును వాతముగ నుండును. పూయటకును పరిషేకమునకును వాతముగనుండును.

శింబిధాన్యము:—సంచివలె నుండు ఫలము శింబి యనబడును, అందు కల్గిన ధాన్యము శింబిధాన్యము. (కాయధాన్యమనుట). ముద్గాది యనునాదిశబ్దముచేత సెనగలు ఆనుములు నువ్వులు మున్నగునవి గ్రహింపబడును. కాయలతో పుట్టినవి యెల్ల శింబిధాన్యమని ఫలితార్థము.

సంగ్రాహలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"భేదిత్రత్ పిణ్డితాద్ భావాత్ శకృదాదాయ్ భినత్తియత్, విపరీతమతోగ్రాహి" నిష్టముగనుండు మలాదులను భేదించునది సంగ్రాహి యనబడును. దీనికి విరుద్ధముగ మలాదులబంధించునది సంగ్రాహి యని యర్థము. "ఇచ్ఛట నిబన్ధకృత్" అనుపదమునకు సోష్మశస్సుల బంధించునదియనియును, "సంగ్రాహి" యనుపదమునకు మలమును బంధించునది యనియును నర్థము.

మరియు "హరితాస్తేష్వపివర్షాః పృషమ్యాః క్రిమికారిణీ, వర్ష్యాః పరంప్రలేపాద్ర్యాః మసూరాః గ్రాహిణోభ్యశమ్" (పైజెప్పిన ముద్గాదిధాన్యములతో పెల్లపెసలు మిగుల శ్రేష్ఠములు. మకుష్ఠములు (ఏదుపెసలు) క్రిముల గల్గించును. చిరుసెనగలు నలుగు పెట్టుట మున్నగుకృత్యములచే శరీరమునకు కాంతినిచ్చును. మలమును మిక్కిలి బంధించును) అని హరితాదిగుణవిశేషములు అష్టాంగసంగ్రహమున జెప్పబడినది.

పీల్లపెసలు, అడవిపెసలు, పెద్దపెసలు, బటానులు, వీనిగుణములు

మూ. హరితాస్తేష్వపివర్షాః పృషమ్యాశ్చతైస్సమాః,
కషాయమధురాస్వాద్యాః గ్రాహిణోరూక్షశీతలాఃి. ౧౭

మకుష్ఠకాఃప్రశస్యన్తే రక్తపిత్తజ్వరాదిషు,
వర్ణ్యాఃపరంప్రలేపాద్యైఃకలాయాఃవాతలాఽపరమ్. ౧౮

వ్యా. పెసలలో పిల్లపెసలు మిక్కిలి శ్రేష్ఠములు. అడవిపెసలును పిల్లపెసలతో సమానములుగ నుండును. మకుష్ఠములు (పెద్ద పెసలు) కషాయమధురరసములుకల్గి హృదయమున కనుకూలములై మలమును బంధించును. రూక్షశీతగుణములు కల్గియుండును. రక్తపిత్తము జ్వరముమున్నగురోగములయిందు మిక్కిలి ప్రశస్తములు. నలుగుపెట్టుటను చే శరీరమునకు వర్ణమును కల్గించును. కలాయములు (బటానులు) మిక్కిలి వాతమును వృద్ధిజేయును.

కందులగుణము

మూ. ఆఢ్యవేకఫపిత్తాఘ్నా గ్రాహిణీరూక్షశీతలా,
కషాయమధురాగురుర్విజ్వరా సారనాశినీ. ౧౯

వ్యా. కందులు కఫపిత్తముల హరించును. మలమును బంధించును. రూక్షశీతగుణములును కషాయమధురరసంబులును గురుత్వంబును కల్గియుండును. జ్వరమును అతిసారమును హరించును.

మిసుములగుణము

మూ. మాషస్స్నిగ్ధోబలశ్లేష్మలపిత్తకరస్సరః,
గురూష్ణోఽనిలహాస్వాదుఃశుక్రవర్ధ్యవిరేకకృత్. ౨౦

వ్యా. మిసుములు స్నిగ్ధములుగ నుండును. శరీరబలమును మలమును పిత్తమును వృద్ధినొందించును. శరీరమున శ్లేష్మముగ వ్యాపించును. గురూష్ణగుణములు కల్గి మధురంబై వాతమును హరించును. శుక్రమును పుష్టిజేసి స్రవింపజేయును.

కాకాండోలాదిగుణము

మూ. ఫలానిమాషవద్విద్యాత్ కాకాణ్డోలాత్థగుప్తయోః,

వ్యా. కాకాండోలయను కాయధాన్యమునను దులగొండి గింజలకును మిసుములకు జెప్పినగుణములు తల్గియుండు నని యెరుంగునది.

అలచందులగుణము

మూ. రాజమాషోఽనిలకరోగ్రాహీబలకృద్గురుః. ౨౧

వ్యా. రాజమాషము (అలచందు) వాతమును పుష్టినొందించును. గ్రాహిగుణముకల్గి మలమును పుష్టినొందించును. గురుత్వము కలడు.

ఉలవలగుణము

మూ. ఉష్ణోఽనులుత్థాఽపాకేఽమ్లోఽశుక్రాశ్మ శ్వాసపీనసాన్,
కాసాఽర్శఃకఫవాతాంశ్చహన్త్యపిత్తాస్రదాఽపహమ్. ౨౨

వ్యా. ఉలవలు ఉష్ణవీర్యంబును అమ్లవిపాకంబును కల్గియుండును; శుక్రమును, ఆశ్మరీరోగమును, శ్వాసకాసములను, పీనసమును, అర్శోరోగమును, కఫవాతములను హరించును. ఉష్ణవీర్యంబు లగుటఁజేసి విశేషముగ రక్తపిత్తమును కల్గించును.

ఉలవలగుణము అష్టాంగసంగ్రహమున నిట్లు చెప్పబడినది. "కషాయస్వాదురూక్షోష్ణాః కులుత్థారక్తపిత్తలాఃా, పీనసశ్వాసకాసార్శో గిక్క- నాహకఫానిలాన్, హన్త్యశ్మ శుక్ర శుక్రం దృష్టిం శోఫం తథోదరమ్" ఈవాక్యములచేత ఉలవలు కషాయమధురరస ములు కల్గియుండుననియును, ఎక్కిళ్లను కడుపుబ్బరమును, శుక్రాశ్మరిని, శుక్రమును, దృష్టిని, శోఫమును, ఉదరమును హరించుననియుం తెలిసేది.

నల్లనియులవలు ఆడవియులవలు వీనిగుణము

మూ. కృష్ణాఃప్రశస్తాఃపన్యాస్తునేత్రాభిష్యన్దనాశనాఃా,

వ్యా. ఉలవలు నలుపుతెలుపురంగులచే రెండువిధములు. అందు నల్లనివి మిక్కిలి శ్రేష్ఠములు. ఆడవియులవలు నేత్రాభిష్యందరోగముల హరించును.

ఆనుములగుణము

మూ. నిష్పావోవాతపిత్తాస్రస్తన్యమూత్రకరోగురుఃా, ౨౩
సరోవిదాహాదృష్ట్యకఫశోఫవిషాపహఃా,

వ్యా. ఆనుములు వాతము, పిత్తము, రక్తపిత్తము, స్తన్యము (చనుబాలు) మూత్రము, వీనిని వృద్ధిచేయును, గురుత్వమును కల్గించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. తాపము పుట్టించును. దృష్టిని శుక్రమును కఫమును శోఫమును విషమును నశింపజేయును.

నువ్వులగుణము

మూ. ఉష్ణస్నిగ్ధోహిమస్పర్శోమేధోఽగ్నిబలకృత్తథా గురుఃా. ౨౪
అల్పమూత్రకటుఃపాకేమేధాగ్నికఫశుక్రకృత్,
కృష్ణఃప్రశస్తఃతమనుశుక్లస్తమనుచారిణఃా. ౨౫

వ్యా. నువ్వులు ఉష్ణవీర్యము కల్గియుండును. చర్మమునకు చాల హితకరము. స్పర్శమున చల్లగ నుండును. పెద్దప్రేగులకు హితకరము. బలమును కల్గించును. గురుత్వము కల్గినది. మూత్రమును తగ్గించును. కటువిపాకము కల్గియుండును. బుద్ధిని జఠరాగ్నిని కఫ

మును శుక్రమును వృద్ధినొందించును. నల్లనివువ్వులు మిగుల ప్రశస్తములు. తెల్లనివి వీని గుణముల ననుసరించియుండును.

అగసి-పుసుమవిత్తనముల గుణము

మూ. స్నిగ్ధోమాస్వాదుతిక్తోష్ణకఫపిత్తకరీగురుః,
దృక్ఛుక్రహృత్కటుఃపాకేతద్వద్బీజంకుసుమ్భజమ్. ౨౬

వ్యా. అగసివిత్తులు స్నిగ్ధంబులును, మధురవిపాకంబులును, తిక్తరసంబులును, ఉష్ణ వీర్యంబులునై కఫపిత్తముల వృద్ధినొందించును. గురుత్వమును కల్గించును. దృష్టిని శుక్ర మును హరించును. కటువిపాకము కల్గియుండును. పుసుమవిత్తులును అగసివిత్తనములకు జెప్పబడినగుణములు కల్గియుండును.

ఆవాలగుణము

మూ. కటుపాకరసస్తీక్ష్ణోరూక్షోష్ణకిఫవాతజిత్,
పిత్తస్రకృత్కాసిద్ధార్థః తద్వద్వారుణసర్షపః. ౨౭

వ్యా. తెల్లనిఆవాలు కటురసంబును కటువిపాకంబును తీక్ష్ణరూక్షగుణంబులును ఉష్ణవీర్యంబును కల్గియుండును, కఫవాతముల హరించును. రక్తపిత్తమును ప్రకోపింప జేయును. ఎఱ్ఱనియావాలును పైజెప్పినగుణములు కల్గియుండును.

ధాన్యములలోను శ్రేష్ఠమాధమములు

మూ. షష్టికాయవగోధూమాః లోహితాయేచశాలయః,
ముద్గాఢకీమసూరాశ్చతాన్యేషుప్రవరామతాః. ౨౮
మాషోత్రసర్షపవరకోద్రవశూకస్త్వతేషుచ,

వ్యా. పైజెప్పబడిన ధాన్యవర్గములలో షష్టికములును, యవలును, గోధుములును, ఎఱ్ఱనివరిధాన్యంబులును, పెసలును, కందులును, చిరుసెనగలుకు, ఈధాన్యములు మిక్కిలి శ్రేష్ఠములు. శింబీధాన్యములలో మినుములును, కృణధాన్యములలో యావకూకమును ధాన్యంబులును మిక్కిలి హీనములు. (అష్టకరములనుట).

శ్రీఘ్ర-ప్రాలధాన్యములగుణములు

మూ. నవధాన్యమభిష్యన్దినైకకేదారజంచయత్.
లఘువర్షోషితం దగ్ధభూమిజంస్థలజంభక్షిత్,
శీఘ్రజన్మతథాసాత్మ్యంనిస్తుషంయుక్తిభర్జితమ్. ౩౦

వ్యా. నూతనమైనధాన్యంబును (శ్రీఘ్రవియనుట), ఆనేకవిధములైన పొలములలో పుట్టినధాన్యంబును అభిష్యంది (సోత్లస్సులద్రవమునుం కల్గించునది) యగును. ఒకసంవత్సర

కాలము ప్రాతబడిన ధాన్యంబును, అగ్నిచే దగ్ధమగు భూమిలో పుట్టినధాన్యంబును, మెట్ట భూమిలో ఫలించినధాన్యంబును లఘుగుణముకల్గి చుల్కనగ జీర్ణమగును. శీఘ్రకాల మున ఫలించినధాన్యంబును, ఆలవాటుచే శరీరమునకు సాత్మ్యమైనధాన్యంబును, యథోచిత ముగ వేయించి పుట్టుతీయబడిన ధాన్యంబును చుల్కనగ జీర్ణమగును.

ఇది శింబిధాన్యవర్గము.

అథ కృతాన్నవర్గః :—

అవతారిక:—పైవర్గములకెంటిచేత నాహారమున కుపయుక్తములగు పూకశింబీ ధాన్యములగుణాదులు చెప్పబడినవి. పిదప అట్టిధాన్యముల పక్వముజేసి యాహారరూపమున కుపయోగింపవలయుగాన కృతాన్నవర్గ మిక్కింద గుణాదులచే నిరూపింపబడును:—

మండపేయాదిస్వరూపము, మండగుణము

మూ. మండపేయవిలేపీనామోదనస్యచలాఘువమ్. 30
యథాపూర్వం; శివస్తత్ర మణ్డోవాతానులోమనః,
తృట్ గ్లానిశేషదోషఘ్నః పాచనోధాతుసామ్యకృత్. 31
స్రోతోమార్దవకృత్ స్వేదీసంధుక్షయతిచానలమ్,

వ్యా. మండము, పేయ, విలేపి, అన్నము, అసు నీయపక్వాహారములు నాల్గును వెనుకటి కొకదానికన్నకొకటి లఘువుగ నుండును. (అన్నమునకన్నవిలేపియు, దానికన్న పేయయు, దానికన్నమండంబును లాఘవముకల్గి చుల్కనగ జీర్ణమగువనుట). వానిలో మండమనునది మిక్కిలి హితకరమైనది. వాతమును అనులోమముగ సంచరింపజేయును. దప్పిని బడలికను వమనాదులను జేసినపిదప శేషించియుండు దోషలేశమును హరించును. భుజింపబడిన యాహారమును జీర్ణింపజేయును. విషమములుగ నుండువాతాదిదోషములను సమస్థితికి దెచ్చును. సోతస్సుకు మృదుత్వమును కల్గించును. ఒడలిపై జెమటబుట్టించును. జాఠరాగ్నిని జ్వలింపజేసి యాకలిగల్గించును.

మండపేయాదిస్వరూపమును చరకాచార్యు లిట్లుపదేశించిరి:—"సిక్థైర్విరహితో మణ్డాః పేయాసిక్థసమన్వితా ఘనసిక్థావిలేపీస్యాత్ యవాగూర్విరళద్రవా" (మెతుకు లేకుండ కాచబడినగంజి మండము. కొంచెముగ మెతుకులుండునట్లు కాచబడినగంజి పేయ, దట్టముగ మెతుకులుండునట్లు కాచబడినగంజి విలేపి, లేటగ కాచబడినగంజి యవాగువు)

"లాజామ్బు సైన్ధవకణా ధాన్యనాగరదాడిమైః, యుక్తో విమృదితశ్చ భూతో మణ్డాః సంస్కృతఉచ్యతే, నిర్దిష్వా ప్రాకృతాపేయా తత్ర దాడిమతణ్డులైః" అని మండ పేయాలక్షణములు తంత్రాంతరమున జెప్పబడినవి. వరిపేలాలు, నీళ్లు, సైంధవలవణము

పిప్పళ్లు, దనియాలు, శుంఠి, దానిమ్మపండ్లరసము వీనినిచేర్చి బాగుగ కాచి పిసికి వడియ కట్టబడినగంజి మందమనియు, మజ్జిగ, దానిమ్మపండ్లరసము, బియ్యము వీనినిచేర్చి మెతుకులు లేకుండ కాచబడినగంజి పేయ యనియు భావము.

లాజమండగుణము

మూ. లాజమణ్డోఽగ్నిమంథనోదాహమూర్ఛాశ్వపాకరః. 33
తృష్ణాతిసారశమనోధాతుసామ్యకరశ్శనైః,

వ్యా. వరిపేలాలచే సిద్ధముచేయబడినమండము అగ్నిని పుట్టించును. తాపము మూర్ఛ మున్నగురోగముల బారందోలును. దప్పిని అతిసారమును శమింపజేయును. విషమ స్థితినుండువాతపిత్తకఫములను సమస్థితికి దెచ్చును. ఇయ్యది మిక్కిలి శ్రేష్ఠమైనది.

పేయాగుణము

మూ. తృట్తృష్ణాదిచదౌర్బల్యక్షుత్పీరోగజ్వరాపహా. 34
మలాసులోమనీపథ్యాపేయాదీపనపాచనీ,

వ్యా. పేయ యనుగంజి ఆకలిదప్పులను, బలహీనమును, కడుపునొప్పిని, జ్వరమును వారించును. వాతాది క్రమక్రమమార్గములకు మరల్చును. మిక్కిలి పథ్యకరమైనది. జాఠ రాగ్నిని దీపింపజేయును. భుజింపబడినయాహారమును జీర్ణింపజేయును.

యవాగుగుణము

మూ. తృడ్దాహశ్రమహారా పిత్తఘ్ని దుర్జరాసరా. 35
గురుర్వీయవాగూఃభక్తోత్థా క్రమిశ్లేష్మవివర్ధినీ,

వ్యా. అన్నముచేసి వార్చి సిద్ధమైనయవాగు (గంజి) దప్పిని, తాపమును శ్రమ మును వారించును. పిత్తమును వారించును. కష్టముగ జీర్ణమగును. శరీరమునందు శీఘ్ర ముగ వ్యాపించును. గురుత్వము కల్గియుండును క్రిములను కఫమును వృద్ధినొందించును.

విలేపిగుణము

మూ. విలేపీగ్రాహిణీహృద్యా తృష్ణాఘ్ని దీపనీ హితా. 36
ప్రణారోగిణీరోగసంశుద్ధి దుర్బలస్నేహపాయినామ్,

వ్యా. విలేపి యనునది మలమును గట్టిపరచును. హృదయమునకు చాలకరముదప్పి నణచును. ప్రణరోగముకలవారికిని, నేత్రరోగముకలవారికిని, వమనవిరేచనాదులచే దేహశోధనము జేసికొనినవారికిని, బలహీనులకును, స్నేహపానముజేసినవారికిని మిక్కిలి హితమైనది. (విలేపి యనగా జావ.)

పక్వాన్నగుణము

మూ. సుధా తప్రస్రుతః స్విన్న స్స్యక్తోష్ణాఽచోదనోలఘుః. 32
యశ్చాగ్నేయౌషధక్వాథసాధితో భృష్టతణ్డులః,
విపరీతో గురుక్షీరమాంసాభ్యైగ్యశ్చ సాధితః. 33

వ్యా. బియ్యమును చక్కగ కడిగి నుడితిని (మూఁడుసార్లు) వంచి వండి చక్కగ నుడికింపబడి గంజివార్చి ఆవిరి తగులనే యణగి (ఇగరూరిన) నది యన్నము. అయ్యది మిక్కిలి లఘుగుణము కల్గియుండును. (చులకనగ జీర్ణమగునట్లు.(చిత్రమూలముకుంది మొదలగు అగ్నేయౌషధమలకషాయమున సిద్ధముచేయబడిన యన్నంబును, వేయించిన బియ్యముచే సిద్ధమైనయన్నంబును అంతకన్న లఘువుగ నుండును. పైజెప్పినదానికన్న విపరీతమైన (చక్కగ కడగక గంజివార్చక చల్లనైయుండు) అన్నము గురువుగ నుండును. మరియు మాంసము పాలు మధురపదార్థములు మున్నగ ద్రవ్యములజేర్చి సిద్ధముచేయబడిన యన్నమునూడ గురువుగ నుండును.

"విపరీతః" అనుదానికి వివరమును "ఆధౌత ప్రసృత స్విన్నశీతశ్చాభ్యోదనో గురుః"అని చరకాచార్యుడు చెప్పెను.

శాకగుణము

మూ. స్విన్ననిష్పీడితం శాకం సహాధ్యం సంస్కృతం హి తత్,

వ్యా. శాకములను చక్కగ నుడికించి ఆనదలిరసమును పిడిచి తిరుగమోతబెట్టి సంస్కరింపబడిన మిక్కిలి వాతకరము.

మాంసరసగుణము

మూ. శుష్యతాం వ్యాధియుక్తానాం శుద్ధానాం శుద్ధికాంక్షిణామ్. 34
కృశానామతిరూక్షణాం ధాత్వగ్నీన్ద్రియౌజసామ్,
దృష్టి శ్రవణవహ్న్యోర్బలవర్ణస్వరార్థినామ్. 35
భగ్నవిశ్లిష్టసన్ధీనాం వ్రణినాం వాతరోగిణామ్,
కాసినాం శ్వాసినాం పథ్యః ప్రీణనో మాంసజో రసః. 36

వ్యా. మాంసమువలనపుట్టినరసము (అనఁగా మాంస ముడికించిననీరు) వ్యాధులచే శోషించినవారికిని, వమనాదులచే శోధనచికిత్సజేసికొనినవారికిని, శోధనమును కోరువారికిని, శరీరము కృశించినవారికిని, ఊరుక్షీతరోగముచే శుష్కించినవారికిని, ఇంద్రియంబులను రసాదిధాతువులను ఓజస్సును క్షీణించినవారికిని, దృష్టిపాటవమును శ్రవణశక్తిని

అగ్నిబలమును ఆయుర్వృద్ధిని శరీరకాంత్యాతిశయమును కంఠస్వరస్వారస్యమును గోరు వారికిని, విరిగి సడలిన సంధిబంధములుకలవారికిని, వ్రణములచే బాధితులకును, వాతరోగ పీడితులకును, కాసశ్వాసరోగములుకలవారికిని, (మాంసరసము) మిక్కిలి వాతకరము. పైకెప్పిన రోగములయందు మాంసరసము మిక్కిలి యుపాయ్యత నొందించును.

సొమ్ము, ఆనప్లమాంసరసగుణము

మూ. సామ్యో మాంసరసోవృష్యో బృంహణః పవనాపహః,
తస్మా ద్గురుతరోఽనప్లః శుక్రతో బృంహణః పరమ్. ౮౭

వ్యా. పులుపుకెర్చి పక్వముచేయబడిన మాంసరసము వృష్యంబును, (శుక్రవృద్ధి కరము), శరీరమును బలియజేయునదియు, వాతహరంబు నగును. పులుపులేకుండుమాంస రసము పైకెప్పినదానికన్న గురుతరమై శుక్రము నధికముగ వృద్ధిచేయును. శరీరమును మిక్కుటముగ బలియజేయును.

ముద్గరస (పెసరకట్టు) గుణము

మూ. మౌద్గస్తు పథ్యస్సంశుద్ధ వ్రణకృశ్ఛ్రాక్షిరోగిణామ్,

వ్యా. ముద్గరసము (పెసరకట్టు) వమనవిరేచనాదిచికిత్సచే శరీరశోధనముచేసి కొనినవారికిని, వ్రణరోగులకును, కంఠరోగమును నేత్రరోగములుకలవారికిని మిక్కిలి వాతకరము.

పెసరకట్టుస్వరూపము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"ముద్గానాం ద్విపలం తోయే శృతమర్ధాఢకోన్మితే. పాదస్థం మర్దితం పూతం దాడిమస్య ఫలేన తు. యుక్తం సైన్ధవవిశ్వాభ్యాం ధాన్యామ్లేన పాచకార్మికైః, కణా జీరకయోశ్చూర్ణాత్ శాస్త్రేనావ చూర్ణితమ్, సంస్కృతో ముద్గయూషోఽయం పిత్తశ్లేష్మహరోమతః" (అర్ధాఢక పరిమితమగు జలమున రెండుపలములు పెసరపప్పుచేసి నాల్గవపాలు మిగులునట్లుకాచి యారసమును చక్కగ మర్దించి వడియగట్టి అందు దానిమ్మపండురసమును, సైంధవలవణము, శుంఠి, దనియాలు, వీనిని ప్రత్యేకము కాలుకర్షమునంతున చూర్ణముచేసినవానిని కలిపి; వీపప్పల్లను జీలకఱ్ఱను ప్రత్యేకము శాణపరిమితమును చూర్ణముచేసి కలిపి తిరుగ మోతబెట్టిన నయ్యది ముద్గయూష మనబడును. (ఇదియే ముద్గరసము, పెసరకట్టు). ఈ ముద్గరసము పిత్తకఫముల హరించును. మిక్కిలి పథ్యకరము.)

ఊలపకట్టుగుణము

మూ. వాతానులోమికాశ్చోష్ణో గుల్మతూనీ ప్రతూనిజిత్. ౮౩

వ్యా. కుష్ఠరసము (ఊలపకట్టు) ప్రతిలోమముగ నుండువాతమును అనులోమముగ సంచరింపజేయును. గుల్మమును, తూని ప్రతూని యను వాతరోగములను హరించును.

కుల్మాషగుణము

మూ. కుల్మాషాः గురవోः;రూక్షాः హితళాः భిన్నవర్చసః,

*వ్యా. కుల్మాషములు (మినపపిండిచే చేయబడినకుడుములు) గురుత్వమును కల్గించును. వాతమును వృద్ధిజేయును. మలమును భేదించును.

మాషసూపగుణము

మూ. ప్రభూతాభ్యన్నరమతోమాషసూపః పరఃస్మృతః. ౪౪

వ్యా. మిగుబపప్పు లోపల మిక్కిలి మలమును వృద్ధినొందించును.

ఫలకాంబలికగుణములు

మూ. ఫలకామ్బలికా హృద్యా సాధితా స్వాషధానుగా,

వ్యా. కొన్నియౌషధములజేర్చి భక్ష్యముజేయబడినయూషము **ఖండయూష** మనియు కాంబలికమనియు రెండువిధముల నుండును. ఈరెండును మిక్కిలి హృదయము నకు వాతములు. ఇయ్యవి ఎట్టిగుణములుగల యౌషధములచే సిద్ధములగునో **ఆయూషధ** ములకు జెప్పినగుణములు గల్గియుండును.

ఫలకాంబలికాదిలక్షణములు తంత్రాంతరమున నిట్లు చెప్పబడినవి:—"విశిఖేన రస్తత్ర యూషో ధాన్యైः ఫలైः, మూలైశ్చ తిలకల్కామ్లప్రాయైः కామ్బలికస్స్మృతాः, స్నేయాः కృతాఽకృతా స్తేతు స్నేహాదియుతవర్జితాः, అల్పమాంసాదయः స్వచ్ఛాः దకలావణికాः స్మృతాः" మాంసమునుచేర్చి సిద్ధముచేయబడినది రసము. ముద్గాదిధాన్యములనుజేర్చి సిద్ధముచేయబడిన యూష మనబడును. ఫలములు వేర్లును గూర్చి సిద్ధము చేయబడినది ఫలము, నువ్వులపిండిని పులిచింతాసుజేర్చి సిద్ధముచేయ బడినది కాంబలికము. వీనిలోనే స్నేహాదులజేర్చి సిద్ధముచేయబడినది కృతము. స్నేహా దులజేర్పక సిద్ధముచేయబడినది అకృతము, శుంఠి మున్నగునౌషధముల గొంచెముగజేర్చి సిద్ధముచేయబడినది దకలావణిక. అని యర్థము.

యూషాదులయందు గురుత్వతారతమ్యము

మూ. విద్యాద్యూషరసే సూపే శాకే చైవోత్తరోత్తరమ్. ౪౫
గౌరవం తనుసాన్ద్రస్నిగ్ధస్వాదుత్వేతు పృథక్తథా,

వ్యా. యూషము, రసము, సూపము, శాకము, అనువానియందు గౌరవము వరుసగ నొకదానికన్న నొకదానియం దధికముగ నుండును. మరియు నివి పలుచగనైనను, చక్కగనైనను, పులుపుగనైనను, మధురముగనైన నున్నపుడు గురుత్వము **ఆయూషభావము** నకు దగినట్లు వేరువేరుగ నుండును.

తెలికపిండి మున్నగువానిగుణములు

మూ. తిలపిణ్యాకవికృతి శుష్కశాకం విరూఢకమ్. ౪౬
శాణ్డాకీ వటకం దృష్ట్వా దోషలంగ్లపనం గురు,
పిణ్యాకోగ్లపనం రూక్షం విష్టమ్భి దృష్టిదూషణం. ౪౭

వ్యా. నువ్వులచేతను తెలికపిండిచేతను జేయబడినపదార్థములు, ఎండినకూర గాయలు, విరూఢకము (తరుగాను మున్నగునవి), శాండాకి, వడియములు, ఇవియన్నియు నేత్రములకు హానిచేయును. వాతాదిదోషములను వృద్ధినొందించును. బడలికను కల్గించును. చిరకాలమునకు జీర్ణమగును. నువ్వులగానుగపిండి బడలికనిచ్చును. రూక్షగుణము కల్గియుండును. మలమును బంధించును. దృష్టిని చెరచును.

వరిపేలాలగుణము

మూ. లాజా స్ఫుటీ చర్దితీసార మేహమేదః కఫచ్ఛర్దిః,
కాసపిత్తోపశమనాః దీపనాలఘువో హిమాః. ౪౮

వ్యా. వరిపేలాలు దప్పిని, వాంతిని, అతిసారమును, ప్రమేహమును, మేదోరోగమును, కఫమును హరించును. కాసమును పిత్తమును శమింపజేయును. జాఠరాగ్నిని దీపింపజేయును. తేలికగా జీర్ణమగును. శీతవీర్యము కల్గియుండును.

అటుకులు పేపుడుబియ్యము వీనిగుణములు

మూ. పృథుకాగురవోబల్యాః కఫనిష్ఠ్యూతకారిణః,
ధానావిష్టమ్భినీరూక్షాంతర్వణే లేఖనీ గురుః. ౪౯

వ్యా. అటుకులు గురుత్వమునకల్గియుండును; బలకరములు; కఫమును వృద్ధిచేయును; మలమును బంధించును. పేపుడు మలమును బంధించును రూక్షగుణము కల్గియుండును. తృప్తినొందించును; వాతాదులను భేదించును. గురుత్వము కల్గియుండును.

సత్తుపిండిగుణము

మూ. సక్తవోలఘవఃక్షుత్తృట్శ్రమనేత్రామయవ్రణాన్,
ఘ్నన్తిసన్తర్పణాఃపానాత్ సద్యఏవబలప్రదాః. ౫౦
నోదకాన్తరితా నద్యోఽనిశాయాంసకేవలాన్,
నభుక్త్వాసద్యోజైశ్చితాన్వాద్యాన్నవాబలాన్. ౫౧

వ్యా. పేపుడుబియ్యపుపిండి సత్తువు (సత్తుపిండి) యనబడును. ఇయ్యది లఘువుగ నుండును. ఆకలిని, డప్పిని, శ్రమమును, నేత్రరోగములను, వ్రణములను హరించును. తృప్తినికల్గించును. దీనిని ఉదకముతోగూర్చి త్రాగినయెడల అప్పుడే బలమును కల్గించును.

అట్టి సత్తుపిండిని త్రాగునపుడు నడుమ నీళ్లు త్రాగకూడదు. దినమునకు రెండుపూటల యందును, రాత్రియందును త్రాగకూడదు. భుజించినపిదప దీనిని ఉపయోగింపంజనదు. దీనిని బలము మున్నగుద్రవద్రవ్యములతోగూర్చి త్రాగవలెనుగాని ఆటుగాక ఈపిండిని మాత్ర ముపయోగింపంజనదు. పండ్లతో నమని తినగూడదు. అధికముగ తినజనదు.

పర్పట (అప్పడముల) గుణము

మూ. పర్పటాలఘువోరుచ్యాఃలస్తు యూషే తౌరపర్పటః. ౫౨

వ్యా. పర్పటము (అప్పడములు) తేలికగ జీర్ణమగును. రుచిని బుట్టించును. తౌర పర్పటము మిక్కిలి తేలికగా నుండును.

రాగషాడబగుణము

మూ. హృద్యారు చికరావ్యష్యాగురవో రాగషాడబాఃౖ
ప్రీణనాఃభ్రమతృట్‌ఛర్ది మదమూర్ఛశ్రమచ్ఛిదఃౖ. ౫౩

వ్యా. రాగషాడబములు హృదయమునకు హితములు. రుచిని పుట్టించును. శుక్ర మును వృద్ధినొందించును. గురుత్వము కల్గియుండును. ఇంద్రియాదులకాప్యాయత నొందించును. భ్రమమును, దప్పిని, వమనములను, మదమును, మూర్ఛను, శ్రమమును హరించును.

రాగషాడబలక్షణములు తంత్రాంతరమున నిట్లు చెప్పబడినవి:— "క్వథితంతు గుడోపేతం సవాకారఫలం నవమ్. తైలనాగరసంయుక్తం విద్ధిరాగషాడబమ్" "సితా రుచకసిద్ధార్థైఃౖ సవృక్షామ్లపరూషకైఃౖ, జమ్బ్వాఫలరసైర్యుక్తో రాగోరాజికయాన్వితఃౖ" "బెల్లము, మామిడిపండురసము ఈరెంటిని ఉచకమునజేర్చి కాచి అందు తైలమును శుంఠిని కలిపిన నయ్యది రాగషాడబ మనియు; పుచదార, ఊష్ణ, తెల్లావాలు, చింత పండు, చిట్టీశపండు, నేరేడుపండ్లరసము, ఎఱ్ఱనిఆవాలు వీనినన్నిటినిగూర్చి చేయబడిన పానకము రాగ మనియు భావము.

రాగషాడుపవిశేషగుణములు

మూ. తృట్‌ఛర్దిశ్రమనుత్ మణ్డస్యాఃపీతస్నిగ్ధోబలప్రదఃౖ,
ప్రమేహాతీయకుష్ఠానిన చ సుక్తఃౖ మన్థపాయినఃౖ. ౫౪

వ్యా. పైచెప్పిన రాగషాడబములను మద్యముతోగూడజేర్చి త్రాగినచో దప్పిని, వాంతిని శ్రమమును పోగొట్టి తోడనే బలమును కల్గించును. మండమునజేర్చి త్రాగినచో ప్రమేహమును కుష్ఠమును తీయమును హరించును.

రసాలగుణము

మూ. రసాలా బృంహణీనృప్యా స్నిగ్ధా బలాగ్నిరుచప్రదా,

వ్యా. (పెరుగును చేతితోచిలికి, అందు మిరియాలును శుంఠిని పొడిచేసివేసి, చక్కెరనుగూర్చి చేయబడినది రసాల) అయ్యది శరీరమును బలియజేయును. శుక్రమును వృద్ధినొందించును. స్నిగ్ధముగ నుండును బలమును కల్గించును. రుచిని పుట్టించును.

పానకగుణము

మూ. శ్రమత్యట్ క్షుత్ క్లమహరం పానకం ప్రీణనం గురు. ౪౫
విష్టమ్భి మూత్రలం హృద్యం గుణా ద్రవ్యగుణం చ తత్,
స్నేహనం తర్పణం హృద్యం వాతఘ్నం సగుడం దధి. ౪౬

వ్యా. చక్కెర చెల్లము మున్నగువానిచే జేయబడినపానకము శ్రమమును ఆకలిని దప్పిని బడలికను వారించును. తృప్తిని కల్గించును. గురుత్వము కలిగియుండును; మలమును బంధించును. మూత్రమును అధికముగ జేయలించును,హృదయమునకు హితకరము. మరియు నీపానకములయందు ఏవస్తువులనుచేర్చిన ఆవస్తువులగుణము కలిగియుండును.

భక్ష్యవిశేషగుణములు

మూ. కూర్చికాదిత్రయా భక్ష్యాః గురవోఽనిలపిత్తజిత్,
వైష్టికా గురవో భక్ష్యాః వీర్యేణోష్ణాః త్రిదోషలాః. ౪౭
ఛేదనా లఘవో రూక్షాః భృశం వాతప్రకోపనాః,
ముద్గాని జాస్తుగురవో యథా ద్రవ్యగుణానుగాః. ౪౮
ఘృతపక్వాలఘుతరాః తైలికాగురవపిత్తలాః,

వ్యా. (పాలనుకాచి గడ్డ తెర్లునప్పుడు పెరుగుసైనను మజ్జిగసైనను సమభాగముగ కలిపిన నయ్యది విరిగి పెరుగుగడ్డకట్టి నీళ్లు వేరుగ నేర్పడును. అందు గడ్డగనుండునది కూర్చిక(జున్ను)అనబడును. అందు పెరుగుచేసైనది దధికయనియయు, మజ్జిగచేసైనది తక్ర కూర్చికయనియయు చెప్పబడును) కూర్చికనుగూర్చి చేయబడినభక్ష్యములు గురుత్వముకలిగి వాతమును పిత్తమును వారించును. పిండిచే జేయబడినభక్ష్యములు గురుత్వముకలిగి ఉష్ణవీర్య ములుగనుండును. త్రిదోషముల ప్రకోపింపజేయును మలమును భేదించును, మినుములఘు గుణముకలిగి రూక్షములై వాతమును మిక్కుటముగ ప్రకోపింపజేయును. పెసలు మున్నగు వానిచే జేయబడినభక్ష్యములు గురుత్వము కలిగియుండును. మరియు భక్ష్యములు ఏద్రవ్య ముచే జేయబడునో ఆద్రవ్యగుణములు ఆభక్ష్యములకు కలిగియుండును. మరియు నేతిలో కాల్చబడినభక్ష్యములు మిక్కిలి లఘువుగ నుండును. నూనెలో కాల్చబడినవి గురుత్వము కలిగి పిత్తమును వృద్ధినొందించును.

ఫేసకాదిభక్ష్యములగుణములు

మూ. ఫేనకా లఘువః పథ్యాః మోదకాగురుబృంహణాః. ౪౯
యావకశ్వాసకాసఘ్నాః శష్కులయ్యాః కఫపిత్తలాః,

వ్యా. ఫేనకములు (పేణీలు) చుల్కుగ జీర్ణమగును. పథ్యకరములు. మోదకములు (కుడుములు) గురుత్వముకలిగి బలకరములై శరీరమును బలియజేయును. యవలచే జేయబడినభక్ష్యములు శ్వాసకాసముల హరించును. చక్కిలములు కఫపిత్తముల వృద్ధి నొందించును.

భక్ష్యములకుపాకాదిభేదములచేగల్గుగుణవిశేషములు

మూ. మృదుపాకాశ్చయే భక్ష్యాః స్నిగ్ధాలాశ్చ కలిలాశ్చయే. ౫౦
యోతోయ తారితాయేచ స్విన్నాశ్చాప్యభ్యసి దుర్జరాః,
మూలకకపటభాక్షకం స్వంగారవిపాచితాశ్చ. ౫౧
ఏకయోనీ లఘూశ్చ విద్యాత్ అసూపానుత్తరోత్తరమ్,

వ్యా. పచ్చియుండునట్లు మృదుపాకముగ పక్వముచేయబడినభక్ష్యములును లావుగ నుండుభక్ష్యములును, ఊండలుగ నుండుభక్ష్యములును, నీళ్లలో నుంచిన పైనతేలుచుండు భక్ష్యంబులును, నీళ్లతోనుడికిన భక్ష్యములును జీర్ణము గావు. ఏరుడుపిడకల నిప్పనకాల్చిన వియు, పెంకుపై కాల్చబడినవియు, మంగలమున కాల్చబడినవియు, పెనముపై కాల్చ బడినవియు నగునపూపములు ఇవియన్నియు సేకజాతిగ నుండునెడ ఇవి వరుసగ నొకటి కన్ననొకటి లఘువుగ నుండును.

వేసవారపక్వయూసములగుణములు

మూ. వేసవారో గురుస్నిగ్ధః బలోపచయవర్ధనః. ౫౨
పరిశుష్కం స్థిరం స్నిగ్ధం ప్రీణనం బృంహణం గురు,
రోచనం బలమేధాగ్ని మాంసౌజ శ్శుక్రవర్ధనమ్. ౫౩
తదేవ పిష్టం పిష్టత్వాత్ పరిశుష్కసమం లఘు,
వృష్యం ఛర్దిహరం బల్యం పథ్యం శోల్యా మిషం లఘు. ౫౪
యదుద్ధృతరసం మాంసం న తత్పుష్టిబలానవామ్,
విష్టమ్భి దుర్జరం రూక్షం విసం మారుతావహామ్. ౫౫

వ్యా. (శుంఠి, దనియాలు జీలకర, ఇగువ, నెయ్యి మొదలగువస్తువులచేర్చి కలియగొట్టి పక్వముచేయబడిమాంసము వేసవారము). అట్టి వేసవారము గురుత్వముగల్గి స్నిగ్ధముగనుండును. బలమును శరీరపుష్టిని వృద్ధినొందించును.

మరియు ఇగరవండినమాంసము శరీరమునకు స్థిరత్వమును కల్గించును. స్నిగ్ధముగ నుండును ఇంద్రియాదులకు ఆహ్లాదమును కల్గించును. శరీరపుష్టి నిచ్చును. గురుత్వము కల్గియుండును; రుచి పుట్టించును. బుద్ధిని, జాఠరాగ్నిని, మాంసమును, ఓజస్సును, శుక్రమును, వృద్ధినొందించును.

మెత్తగ మర్దించి పక్వముచేయబడినమాంసము పిష్టముగ నుండుటవలన పరిశుష్క-మాంసముతో సమగుణముకలిగియుండును. లఘుత్వము కలిగియుండును.

శూలమున గ్రుచ్చి పక్వముచేయబడిన మాంసము శూల్యము. అయ్యది శుక్రమును వృద్ధినొందించును. వాంతులను హరించును బలకరంబును హృద్యంబు నగును; చుల్క-నగ జీర్ణమగును.

వండి రసముదీయబడినమాంసము రసహీనమగుటంజేసి శరీరపుష్టిని బలమును గలిగింప నోపదు. మలమును బంధించును. చాలకాలమునకు కష్టముగ జీర్ణమగును. రూక్షగుణము కలిగి వాతమును వృద్ధినొందించును.

ఇది కృతాన్నవర్గము.

అథ మాంసవర్గః—

అవతారిక:—కృతాన్నవర్గమును జెప్పినపిదప అన్నమునకు వ్యంజనరూపము నుపయోగింపదగిన మాంసశాకవర్గములలో మాంసము గుణోత్తరంబుకావున తొలుత మాంసవర్గము చెప్పబడును:—

మృగభేదములు

మూ. హరిచ్ఛేణకురఙ్గర్శ్యగోకర్ణమృగమాత్మరక్షాః,
శశశమ్బరచామష్క-శరభాద్యామృగాస్స్మృతాః. ౬౬

వ్యా. జింక, నల్లనిజింక, లేడి, ఎలుగుగొడ్డు, కణుదులు, ఎఱ్ఱనిజింక, చెవులపిల్లి (కుందేలు), జింకపోతు, చారుష్కము, శరభము ఇవిమున్నగుజంతువులు మృగజాతితో చేరినవి. ఇచ్చట ఆదిశబ్దముచేత పొడలయుట్టే, దుప్పి మున్నగునవియు మృగజాతిలోచేరిన వని యెరుంగునది.

విష్కిరభేదములు

మూ. లావవర్తికవర్తీర రక్తవర్తక కక్కరాః,
కపిఞ్జలోపచక్రాఖ్య చకోరకురుచాహ్వయః. ౬౭
వర్తకా వర్తికా చైవ తిత్తిరీ కృకరశ్శిఖీ,
తామ్రచూడాఖ్యకరకగోనర్దగిరివర్తికాః. ౬౮

తథా శారపదిన్ద్రాహ్వాః వరటాశ్చేతి విష్కిరాః,

వ్యా. లావుకపిట్ట, వర్తికము, వర్తీరము, రక్తవర్ష్మకము, కర్కరము, కపింజలము (చిత్రవర్ణములగురెక్కలుకలపక్షి), ఉపచక్రము, చకోరము, కురుబాహుకము, వర్తకము (వెలిచెపిట్ట), వర్తిక (మానవల్లంకి), తిత్తిరి (తీతువుపిట్ట), కృకరము, నెమలి, కోడి, వరకము, గోనర్దము (బెగ్గురుపక్షి), గిరివర్తికము, శారపదిమము, ఇన్ద్రాహ్వాము, వరట (ఆడహంస), ఈపక్షిజాతులు విష్కిరము లని చెప్పబడును. (''వికీర్యభక్షయత్యేతి విష్కిరః'' అనువ్యుత్పత్తిచేత కాళ్లతో జిమ్ముచు ముక్కుతో పురుగులు మున్నగువానిని తినునవి విష్కిరము లని యెరుంగునది).

ప్రతుదవివరము

మూ. జీవం జీవకదత్యూహా భృఙ్గాహ్వా శుకశారికాః. ౬౯
లట్వా కోకిలహారీత కపోతా చటకాదయః,
ప్రతుదాః.....

వ్యా. జీవంజీవకము (వెన్నెలపులుగు), దత్యూహాము (కూకురుగుడ్డంగి), భృంగాహ్వాము (కూకటి మూగపిట్ట), చిలుక, గోరువంకపిట్ట, లట్వ (ఊరపిచ్చుక), కోవిల, హారీతము (పసరిపిట్ట), కపోతము (గువ్వపిట్ట), చటక (ఊరపిచ్చుక మగది), ఇవిమున్నగు పక్షులు ప్రతుదములు, ''ప్రతుద్యభక్షయంతీతి ప్రతుదాః'' అను వ్యుత్పత్తిచేత ముక్కుతో మాంసాదులను పొడిచి తినుపక్షులు ప్రతుదము లని యెరుంగునది).

విలేశయములు

మూ. .....శ్వేకగోథావాశ్వవిదాద్యా బిలేశయాః. ౭౦

వ్యా. కప్ప, ఊదుము, పాము, ముండ్లపంది మొదలగునవి బిలేశయములు, (బొరియలయందు వసించునవి).

ప్రసహములు

మూ. గోఖరాశ్వతరోష్ట్రాశ్వద్విపసింహర్క్షవానరాః,
మార్జాలమూషకవ్యాఘ్రవృకబభ్రుతరక్షవః. ౭౮
లోపాకజమ్బుకశ్వేనచామవాంతాదవాయసాః,
శతఘ్నీవాతకృకలగృధ్రోలూకకులిఙ్గకాః. ౭౯
ధూమకా మధుహా చేతి ప్రసహా మృగపక్షిణః,

వ్యా. ఆవు, గాడిద, కంచరగాడిద, ఒంటె, గుఱ్ఱము, చిరుతపులి, సింహము, ఎలుగుబంటి, కోతి, పిల్లి, ఎలుక, పెద్దపులి, తోడేల, ముంగిస, సివంగి, లోపాక (వరదు

నక్క), నక్క, అనునీమృగములును; శ్యేనము (డేగ), చామము (పాలపిట్ట), వాంతాదము (వాంతిచేసినయశుద్ధమును తినుపక్షివిశేషము), కాకి, శతఘ్ని, కరకము, గ్రద్ద, గుడ్లగూబ, కులిఙ్గకము (నల్లనివీచ్చుక), ధూమిక, మధుహా, అనుసిపక్షులును ప్రసవాములు, ("ప్రసవ్యాధిష్ఠయంతీతి ప్రసవాః" అనువ్యుత్పత్తిచేత తనకు లోబడినజంతువులను బలాత్కారముగ లాగికొని తినునట్టిజంతువు లని తెలిసెడి).

మహామృగములు

మూ. వరాహమహిషస్యక్రురురోహితదారుణాః (వారణాః). 23
సృమరశ్చమరః ఖడ్గో గవయశ్చ మహామృగాః,

వ్యా. పంది, ఎనుబోతు, జింకబోతు, రురు(దుప్పి), రోహితము, ఏనుగు, సృమరము (చమరభేదము), చమరీమృగము, ఖడ్గమృగము, గవయము, అను నీజంతువులు మహామృగము లని చెప్పబడును. (మృగజాతిలో గొప్పవి మహామృగములు).

అప్సరములు

మూ. హంససారసకాదమ్బబకచక్రాహ్వసర్పకాః. 24
బలాకో క్రౌఞ్చశ్చక్రాహ్వమస్తు క్రౌఞ్చాదయో ప్సరాః,

వ్యా. హంస, సారసము (బెగ్గురుపక్షి), కలహంసము, కొంగ, కారండవము (నీరుకోడి), ప్లవము (నీటికప్ప), బలాక (తెల్లనికొంగ), ఉత్క్రోశము (పెన్నెడపులుగు), చక్రాహ్వము (చక్రవాకము), మద్గు (నీరుకాకి), క్రౌంచము ఇవిమొదలగుజంతువులు అప్సరములు (నీటియందు సంచరించునవి).

మత్స్యములు

మూ. మత్స్యా రోహితపాఠీనకూర్మకుమ్భాఽకర్కటాః. 25
శుక్తిశఙ్ఖోద్గ్రీశమూర్ఖకశఫరీవర్మచర్మ్మీకాః,
జలూకనక్రమకరశింశుమారతిమిఙ్గిలాః. 26
రాజీచీలచిమాద్యాశ్చ మాంసమిత్యాహుఃపృథా,

వ్యా. రోహితము, పాఠీనము (అనేకదంతములు కలమత్స్యవిశేషము), తాబేలు, కుంభీరము (కారుమొసలి), ఎండ్రకాయ, ముత్యములుపుట్టునట్టిజలచరము, శంఖము (నత్తలు), ఆర్ద్రీకము, నత్తగుల్లలు, శఫరి (బెడిసచేప), వర్మి, చర్మ్మీక, జలూక (జలగ) నక్రము, మకరము, శింశుమారము, (ఈమూడును పైచెప్పబడిన కుంభీర మనునదియు మొసలిజాతితో చేరినవి). తిమింగిలము (ఇది గొప్పచేప), రాజి (చారలుకలమత్స్యవిశేషము), చీలచిమము ఇవి ముప్పగునవి మత్స్యజాతివిశేషములు. ఇత్తెరంగున మృగములు

మొదలుఁజేసి మత్స్యజాతివరకును జెప్పబడిన జంతుజాతు లెనిమిదియు మాంసమునకు ఉపాదానకారణము లగుటంజేసి మాంస మెనిమిదివిధములుగ నుండు నని ప్రాచీనమహార్షులు చెప్పెదరు. (పైజెప్పబడిన మృగములు, విష్కిరములు, ప్రతుదములు, బిలేశయములు, ప్రసహములు, మహామృగములు, అప్చరములు, మత్స్యములు, అను నీయెనిమిది జంతువులు మాంసమునకు కారణములు; కావున మాంసము ఎనిమిదివిధముల నుండు నని భావము).

చరకాచార్యులు జంతువర్గముల నిట్లు పరిగణనముచేసెను. "ప్రసహ్యభక్ష్యస్తితి ప్రసహాస్తేన సంజ్ఞితాః, భూశయా బిలశాయిత్వాత్, ఆనూపానూపసంశ్రయాత్, జలేన పాసాజ్జలజాః, జలేచ రాజ్జలేచరాః, స్థలజాజాజ్జలాశ్రాః ప్రోక్తాః మృగాజాజ్జలచారిణః, వికార్యవిష్కిరాశ్చేతి, ప్రతుద్యప్రతుదాస్మృతాః, యోనిరష్టవిధా త్వేషాం మాంసానాం పరికీర్తితా" బలాత్కారముగ నాహారపదార్థమును లాగికొని తినువి ప్రసహములు. భూమియందరి బొరియలలో నుండువి భూశయములు. జలప్రాంతమున సంచరించునవి ఆనూపములు, నీటియందు పుట్టి యందుండునని జలజములు (మత్స్యాదులు), జలముపై సంచరించునవి జలచరములు (నీటికోడి మున్నగునవి). మెట్టభూమియందుపుట్టి మెరకస్థలములయందు సంచరించునని జాంగలములు అవియే మృగజాతికి చేరినవి. తాళ్లతో చిమ్ముచు నాహారమును తినునని విష్కిరములు. మాంసాదులను ముక్కున బొడిచితినునవి ప్రతుదములు. ఈయెనిమిదిజాతుల వర్గములును మాంసముయొక్క ఉత్పత్తికి కారణములుగ నుండును. కావున మాంసము ఎనిమిదివిధములని భావము. ఈపరిగణనము నకును ప్రకృతగ్రంథమున జెప్పినదానికి భేదము కిస్పష్టము. ఈశ్లోకములయందు ప్రసహాదిసంజ్ఞలకు నిర్వచనమే సన్వర్థకచెప్పబడియె.

జాంగల ఆనూపజంతువిభాగము

మూ. యోనిష్వజావీ వ్యామిశ్రగోచరత్వాన్నిష్పత్తే. 22

ఆద్యాన్యాన్యాః జాఙ్గలాఽనూపాః మధ్యా సాధారణౌ స్మృతౌ,

వ్యా. పైజెప్పినమాంసయోనివర్గము లెనిమిదింటితో మేక, గొఱ్ఱె అను నీరెండు జాతులును జాంగలానూపదేశనియమములేక రంటియందును సంచరించునుగాన ఇయ్యది జాంగలము ఇయ్యది ఆనూపము నని నిర్ణయించి చెప్పవలనుపడదు. కావున పైవర్గములలో జెప్పబడలేదు. మరియు పైజెప్పిన యెనిమిదిమాంసయోనివర్గములలో మొదట చెప్పబడిన మృగవిష్కిరప్రతుదములు మూడును జాంగలదేశమున సంచరించునవిగాన జాంగలము లని చెప్పబడును. కడపటనుండు మహామృగ అప్చరమత్స్యవర్గములు మూడును ఆనూపదేశమున సంచరించునవి కావున ఆనూపము లని చెప్పబడును. నడుమనుండు తక్కిన

విలేశయప్రసహవర్గములు రెండును జాంగలదేశమందును ఆనూపదేశమందును (రెండు దేశములయందు) సంచరించునవి కావున సాధారణము లని చెప్పబడును.

ఇచ్చట మధ్యే సాధారణా స్మృతే లని ద్వివచనమును నిర్దేశించుటచేత నడుమ నుండు రెండువర్గములు సాధారణములనియు, దానికిముందు మూడువర్గములు జాంగలము లనియు, వెనుకటిమూడువర్గములు ఆనూపములనియు నూహింపదగియున్నది గాన నా రెండిటికిని వేరుగ సంఖ్యను నిర్దేశించుట యనవసరము.

జాంగలమాంసగుణము

మూ. తత్ర బద్ధమలాః రుచ్యాః మాంసానాముత్తమా హిమాః. 28
కషాయస్వాదువిశదాః లఘవో జాఙ్గలాహితాః,
పిత్తోత్తరే వాతమధ్యే సన్నిపాతే కఫాసుగే. 2F

వ్యా. పైజెప్పినమాంసములలో జాంగలజంతువులమాంసములు మలములను బంధించును. రుచిని బుట్టించును. అన్నిటిలో నీమాంసము లెక్కినవానికన్న మిక్కిలి శ్రేష్ఠములు. శీతవీర్యంబును, కషాయమధురరసంబులును విశదలఘుగుణంబులును కలిగియుండును. ఈమాంసములు పిత్తం బధికముగను వాతము మధ్యముగను ఉండి కఫముననుసరించిన సన్నిపాతమునందు మిక్కిలి వాతకరములు.

ఐణకమాంసగుణము

మూ. తామ్రోత్రా హరిణాః కృష్ణస్నిగ్ధో హ్యాదస్త్రిదోషజిత్,
లఘుర్యూథ షడ్రసశ్శీతః కటుచాసౌ విపచ్యతే. 30

వ్యా. ఐణకలలో నెఱ్ఱనిచారకలిగినది హరిణము. నల్లనిచారకలిగినది ఏణము. ఈ రెంటిమాంసము హృద్యంబుమనకు సాత్మకరమై త్రిదోషముల హరించును. చుల్లనగ జీర్ణమగును. మధురాదిరసము లారునుకలిగి శీతవీర్యమై యుండును. విపాకము జెందునపుడు కటువుగ నుండును.

కుండేటిమాంసగుణము

మూ. దీపనః కటుకః పాకే గ్రాహీ కూర్మో హిమశ్శశః,

వ్యా. కుండేటిమాంసము అగ్నిని దీపింపజేసి యాకలి బుట్టించును. కటువిపాకము కలిగియుండును. మలాదులబంధించును. రూక్షగుణంబును శీతవీర్యంబును గలిగియుండును.

లావుకమాంసగుణము

మూ. లావాః కషాయమధురాః లఘవోఽగ్నివివర్ధనాః. 31
విపాకే కటుకాః పథ్యాః సన్నిపాతేఽనిలాపహే,

వ్యా. లావుకపిట్టలమాంసము కషాయమధురరసంబును లఘుగుణంబును అగ్నిని వృద్ధి చేయునదియు నగును. కటువిపాకము కలిగియుండును. వాతము హీనముగనుండు సన్ని పాతమున మిక్కిలి వాతకరము.

కపింజలమాంసగుణము

మూ. పిత్తశ్లేష్మవికారేషు సర్వేషు కపిఞ్జలాః. ౮౪
మన్దవాతేషు శస్యన్తే శైత్యమాధుర్యలాఘవైః,

వ్యా. కపింజలమాంసము శీతవీర్యంబును మధురరసంబును కలిగి చుల్కనగ జీర్ణ మగును. వాతము మందముగనుండు పిత్తకఫరోగములయందును, రక్తదోషమున గలిగిన రోగమునందును మిక్కిలి ప్రశస్తము.

వర్తికమాంసగుణము

మూ. కపిఞ్జలసమః పథ్యో వార్తికో వహ్నిదీపనః. ౮౩
ఛర్యరోచకజ్వరశ్వాసక్షతకోష్ఠామయాన్ జయేత్,

వ్యా. వర్తిక మనుపక్షియొక్కమాంసము కపింజలమాంసముతో సమగుణముకలిగి పథ్యకరంబును అగ్నిదీపనకరంబు నగును. ఛర్యము రోచము జ్వరము శ్వాసము క్షతములు కోష్ఠమున సంభవించు రోగములు వీనినన్నిటిని హరించును.

వర్తకాదిమాంసగుణము

మూ. ఈషదుష్ణా గురుస్నిగ్ధా బృంహణా వర్తకాదయః. ౮౪
తిత్తిరస్తేష్వపి వరో మేధాగ్నిబలశుక్రకృత్,
గ్రాహీ వర్ణ్యోఽనిలశ్లేష్మహరః పుంసామ్. ౮౫

వ్యా. వర్తకము మున్నగుజాంగలజంతువులమాంసములు కొంచెముగ నుష్ణము కలిగి యుండును. గురుత్వముకలిగి స్నిగ్ధములై శరీరపుష్టిని కలిగించునవిగ నుండును. వానితో తిత్తిరపక్షి (తీతువుపిట్ట) మిక్కిలి శ్రేష్ఠము. బుద్ధిని జఠరాగ్నిని బలమును శుక్రమును వృద్ధినొందించును. మలమును బంధించును. శరీరకాంతిని కలిగించును. వాతాధికమైన సన్ని పాతమును ముఖ్యముగ హరించును.

శమీమాంసగుణము

మూ. నాతిపథ్యశిఖీ పథ్యః శ్రోత్రస్య రవయో దృశామ్,
స్వాదుపాకరసస్నిగ్ధో బృంహణో బలకృద్గురుః. ౮౬

వ్యా. శమీమాంసము మధురరసంబును మధురవిపాకంబును స్నిగ్ధగుణంబునుకలిగి స్వల్పముగ పథ్యకరంగును. చెవులకును కంఠస్వరమునకును వయస్సునకును కన్నులకును మిక్కిలి వాతకరము. శరీరపుష్టిని బలమును కలిగించును. గురుత్వము కలిగియుండును.

కోడిమాంసగుణము

మూ. ఉష్ణోవృష్యోఽనిలహరః స్వేదనశ్చాపి కుక్కుటః,
వృష్యో లఘుర్దీపనీయః గ్రామ్యస్తు శ్లేష్మకృద్గురుః. ౮౭

వ్యా. కోడిమాంసము ఉష్ణంబును బలకరంబును వాతహరంబును నగును. శరీరమునకు చెమట బుట్టించును. శుక్రమును వృద్ధినొందించును. తేలికగ జీర్ణమగును. ఆకలిపుట్టించును. (ఇది అడవికోడిగుణము) ఊరకోడి గురుత్వముకలిగి కఫమును వృద్ధినొందించును.

వాగ్భటాచార్యుడు నెమలిమాంసగుణములచ్చో "తద్వచ్చ కుక్కుటో శ్లేయః" అని చెప్పియున్నారు కాబట్టి నెమలిమాంసమునకు చెప్పినగుణములుకూడ అడవికోడిమాంస మునకు కలిగియుండునని యెరింగునది.

కాక కపోతమాంసగుణములు

మూ. గురుస్స్నిగ్ధోష్ణకాకః కపోతస్స్వాదోషకృత్,

వ్యా. కాకిమాంసము గురుత్వమును కలిగించును. ఉప్పగనుండును. కపోతమాంసము దోషముల నన్నిటిని కలిగించును.

చటకవల్గుజమాంసగుణములు

మూ. చటకస్స్నిగ్ధపాతఘ్నః కఫశుక్రవివర్ధనః. ౮౮
వల్గుజో మధురస్స్నిగ్ధః బద్ధమూత్రోఽతిమేదురః,

వ్యా. పొరపిచ్చుకమాంసము స్నిగ్ధపాతమును హరించును. కఫమును శుక్రమును మిక్కిలి వృద్ధినొందించును. వల్గుజము అనుపిట్టమాంసము మధురరసంబును స్నిగ్ధంబును నగును. మూత్రమును బంధించును. మేదస్సును మిక్కుటముగ వృద్ధినొందించును.

బిలేశయాదివర్గములమాంససామాన్యగుణములు

మూ. గురూష్ణస్స్నిగ్ధమధురా వర్గాశ్చాతో యథోత్తరమ్. ౮౯
మూత్రశుక్రకృతో బల్యాః వాతఘ్నాః కఫపిత్తలాః,

వ్యా. పైజెప్పబడినవర్గములుగాక తక్కినవర్గములందలి జంతువులమాంసములు ఒక వర్గమునకన్న నొకవర్గము ఈచెప్పంబడుగుణములచే నొకదానికన్న నొకటి యధికముగ నుండును. గురుత్వము, ఉష్ణము స్నిగ్ధము అనుగుణములును, మధురరసంబును కలిగియుం డును. మూత్రమును శుక్రమును బలమును వృద్ధినొందించును. వాతమును హరించును. కఫ పిత్తముల వృద్ధినొందించును. (ఈగుణములు ఒకవర్గమునకన్న నొకవర్గమున నధికముగ నుండు నని భావము).

మహామృగ, ప్రసహామలమాంసవిశేషగుణములు

మూ. శీతా మహామృగాస్తేషాం క్రవ్యాదాః ప్రసహాః పునః. ౯౦

లవణానురసాః పాకే కటుకా మాంసవర్ధనాః,
జీర్ణాఽరోగ్య గ్రహణీదోషశోషాగ్నినాం పరం హితాః. ౯౧

వ్యా. ఆవర్గములలో మహోమృగములమాంసము శీతవీర్యము కలిగియుండును. మాంసమును తినునట్టి (పిల్లిగడ్డ మున్నగునవి) ప్రసవాములు కొంచెము ఉప్పగ నుండును, కటువుగ విపాకముజెందును. మాంసమును వృద్ధినొందించును. జీర్ణమైన ఆరోగ్యరోగము నందును, గ్రహణిరోగమునందును, శోషరోగమునందును మిక్కిలి హితకరములు.

గోధామాంసగుణములు

మూ. స్వాదుపాకరసాబల్యా గోధాపిత్తాఽనిలప్రణుత్,

వ్యా. ఉడుముమాంసము మధురరసాంబును మధురవిపాకంబును కలిగియుండును. బలమును వృద్ధినొందించును. పిత్తవాతములు హరించును.

గోమాంసగుణము

మూ. శుష్కకాసశ్రమాఽత్యగ్ని విషమజ్వరపీనసాన్. ౯౩
కార్శ్య కేవలవాతాంశ్చ గోమాంసం సన్నియచ్ఛతి,

వ్యా. గోమాంసము, శుష్కకాసము (పొడిదగ్గు)ను, శ్రమమును, మితిమీరిన జఠరాగ్నిని, విషమజ్వరమును, పీనసమును, శరీరకృశత్వను, కేవల వాతరోగములను పీని సన్నింటిని హరించును.

మూషికాదిమాంసగుణము

మూ. మధురా లఘవో బల్యాః చక్షుష్యాః శోణితా హితాః. ౯౩
పిత్తలాః శ్లేష్మవిణ్మూత్రాః కాసాఽశ్మర్యశ్వసనాశనాః,
మూషికాశ్శ్లక్ష్ణకృష్ణాశ్చ చిత్రాశ్చ సదృశా గుణైః. ౯౪
ఉన్దురుస్త్వధురం పాకే గురుర్వభిష్యన్ది మేదురమ్,
కల్గాస్తి క్తమధురాః కషాయానురసా హితాం. ౯౫
వాతశోణితపిత్తేషు విశేషాత్ శ్లేష్మశుక్రలాం,

వ్యా. ఎలుకలమాంసము మధురరసాంబును లఘుగుణాంబునగును. బలమును కలిగించును. నేత్రములకు హితము, రక్తమునకు హితమునుండి. పిత్తమును వృద్ధినొందించును. మలమూత్రములను ఎడరించును. కాసమును ఆర్శస్సును శ్వాసమును హరించును. ఎలుకలు శుక్లకృష్ణచిత్రవర్ణములచ మూడువిధముల నుండును. ఈమూడును సమానగుణము లై యుండును చుంచెలుక పాకమున మధురముగ నుండును. గురుత్వము కలిగియుండును. శ్లేష్మకస్సు ద్రవమును పుట్టించును. మేదస్సును వృద్ధినొందించును. కలిగములు లిక్త

మధురరసములు ప్రధానముగను, కషాయరసము పరసముగను కలిగియుండును. వాతరక్త వ్యాధియందును పిత్తరోగములయందును మిక్కిలి హితకరములు.

పందిమాంసగుణము

మూ. స్నేహనం బృంహణం వృష్యం శ్రమఘ్నమనిలాపహమ్. ౯౬
వారాహం పిత్తలం బల్యం స్వేదనం రోచనం గురు,

వ్యా. పందిమాంసము దేహమున స్నేహమును కలిగించును. శరీరపుష్టినిచ్చును. శుక్రమును వృద్ధినొందించును. వాతమును హరించును, పిత్తమును వృద్ధినొందించును. బలమును కలిగించును. చెమటపుట్టించును. రుచిని కలిగించును. గురుత్వము కలిగియుండును.

ఎనుబోతుమాంసగుణము

మూ. ఉష్ణో గరీయాన్ మహిషః స్వప్నదార్ఢ్యబృహత్వకృత్. ౯౭

వ్యా. ఎనుబోతుమాంసము ఉష్ణగుణముకలిగి మిక్కిలి గురుత్వముగలిగి యుండును నిద్రను కలిగించును, శరీరమును దృఢముగజేసి బలియజేయును.

ఈగుణములజెప్పి పిదప వరాహగుణముల జెప్పనపుడు "తద్వద్వరాహశ్శ్రేష్ఠః" అని వాగ్భటాచార్యులు చెప్పిరి గాన వైజెప్పిన మహిషమాంసగుణములు వరాహమాంస మునకును కలిగియుండునని యెరుంగునది.

హంసాదిమాంసగుణములు

మూ. స్వరవర్ణకరో హంసః బలాకాస్నేహనీ హిమా,
వస్తిశుద్ధికరః క్రౌఞ్చః స్వాదుపాకరసో హిమః. ౯౮
ఉదకకుక్కుటకా వృష్యా శ్లేష్మలా వాతనీ గురుః,

వ్యా. హంసమాంసము కంఠస్వరమును శరీరవర్ణమును బాగుచేయును. బలాక (హంసవిశేషము) శరీరమున స్నేహమును కలిగించును. శీతవీర్యమగును. క్రౌంచమాంసము వస్తిని శుభ్రపరచును, పాకమునందును రసమునందును మధురముగ నుండును. శీతవీర్యము కలిగినది. నీరుకోడిమాంసము వృష్యముగ నుండును. లావుకపిట్టమాంసము కఫమును వృద్ధిచేయును. గురుత్వముచేయును.

మత్స్యములగుణము

మూ. కఫపిత్తకరాః మత్స్యాః పరం పవననాశనాః. ౯౯
కషాయమధురాస్తేషాం శష్పశైవాలభోజినః,
రోహితో మారుతహరో న తత్స్థైర్యం పిత్తకోపనః. ౧౦౦

వ్యా. మత్స్యములు కఫపిత్తముల వృద్ధినొందించును. ప్రధానముగ వాతమును హరించును. వానిలో రోహితమను మత్స్యము లేత్రగరికను పాచిని తినుటవలన కషాయ మధురరసములు కలిగియుండును. దీవున పిత్తమును విశేషముగ ప్రకోపింపదు.

పాఠీనకూర్మవరాహగుణములు

మూ. పాఠీనం మధురం రుచ్యం స్వాదుపాకరసం లఘు. ౧౦౧
మేదురం మధురం స్రంసి కూర్మం పిత్తహరం గురు.

వ్యా. పాఠీనమనుమత్స్యము మధురరసము కలిగియుండును. రుచిని పుట్టించును. మధురవిపాకంబును లఘుగుణంబును కలిగియుండును. తాబేటిమాంసము మేదస్సును వృద్ధి నొందించును. మధురరసము కలిగియుండును. మలాదులహత్తు సడలించును. పిత్తమును హరించును; గురుత్వము కలిగియుండును.

కుళీరాదిగుణములు

మూ. కుళీరః పరమం వృష్యో బృంహణః ప్రీణనో గురుః. ౧౦౧
సాముద్రకర్కటాభేదీ మధురో భృశమేదురః,
పిత్తఘ్నాః కృమయస్సృష్టవిణ్మూత్రాః చక్రుమే హితాః. ౧౦౨
శమ్బూకస్సృష్టవిణ్మూత్రః మధురః పిత్తరోగహా,
శఙ్ఖశఙ్ఖనఖౌతద్వద్భేదనం చ పరం గురు. ౧౦3

వ్యా. ఎండ్రకాయ మిక్కిలి శుక్రమును వృద్ధినొందించును. శరీరపుష్టి నిచ్చును. తృప్తినికర్గించును. గురుత్వము కల్గియుండును. సముద్రమునందలి యెండ్రకాయలు మల ములు భేదించును. మధురముగ నుండును. మేదస్సును మిక్కిలి వృద్ధినొందించును. ముత్యపుచిప్పలు పిత్తమును హరించును. మలమూత్రములను వెడలించును. కప్పలకు మిక్కిలి వాతకరములు. నత్తగుల్లలు మలమూత్రముల వెడలించును. మధురరసముగ నుండును. పిత్తరోగముల హరించును. శంఖము, శంఖనఖము ఈరెండును నత్తగుల్లలవలె మలమును భేదించును. మిక్కిలి గురుత్వము కల్గియుండును.

పాటలాస్యాదిమత్స్యగుణములు

మూ. మధురం పాటలాస్యం స్యాత్ రుచ్యం మేధ్యమగుర్వపి,
వర్తితం మధురం మేధ్యం లఘురుచ్యమమేదురమ్. ౧౦౪
విదుళం పిచ్ఛిలం కిఞ్చిత్ మధురం శ్లేష్మలం గురుః,
అమేదురం రోమరం స్యాన్మధురం లఘుపిత్తలమ్. ౧౦౫

వ్యా. పాటలాగ్యమనుమత్స్యము మధురరసంబును రుచికరంబును బుద్ధిని వృద్ధి నొందించునదియుం నగును. గురుత్వము లేకుండును. వర్తికము మధురంబును, బుద్ధికరం బును, లఘుగుణంబును, రుచికరంబును నగును. శరీరమును బలియజేయదు. వదుశమను మత్స్యము పిచ్చిలంబును కొంచెము మధురంబును కషమును వృద్ధినొందించునదియుం గురు గుణంబు నగును. రోమరమను మత్స్యము మేదురముగా నోపదు; మధురంబును లఘు గుణంబును పిత్తకరంబునగును.

సహస్రదుష్ట్రగుణము

మూ. సహస్రదన్తి వట్రనంసి త్రిదోషం స్వాదుమేదురమ్,
మధురం కటుకం పాకే రుచ్యం తృష్ణం (కృష్ణం) ప్రమేహనుత్.

వ్యా. సహస్రదంష్ట్ర (అనేకదంష్ట్రములుకల) అనుమత్స్యము మలమును పెడలించును. అందు బలీయుండునది త్రిదోషములను వృద్ధినొందించును. మధురముగ నుండును. నల్లనివి మధురరసంబును కటువిపాకంబును కలిగి రుచికరముగ నుండును. ప్రమేహములను వారించును.

వర్తిరమత్స్యగుణము

మూ. పిత్తతో మధురో మేధ్యో వర్తిరాళోఽన్లసాధనః,
రుచ్యోఽగ్నిమాద్యకృద్వృష్యో మతివిధ్వంసనోఽగ్నికృత్.

వ్యా. వర్తిరమనుమత్స్యము పిత్తకరము. మధురరసము కలిగినది. మేధాకరము. ఆయ్యది పులుపునుజేర్చి హృద్యమునుజేసినచో రుచికరంబగును. జఠరాగ్నిని మందగింప జేయును. శుక్రమును వృద్ధినొందించును. బుద్ధిని చెరచును. అగ్నిని దీపింపజేయును.

పెద్దవి చిన్నవియగుమత్స్యముల గుణములు

మూ. కేవలం మేదురం రుచ్యం దోషలం శుక్రవర్ధనమ్. ౧౦౭
ఈషత్స్వాదురసః క్షుద్రమత్స్యో దోషత్రయాపహాః,

వ్యా. మత్స్యజాతిలో పెద్దవియైన బలీయుండు మత్స్యములు సామాన్యముగ రుచికరములుగ నుండును. త్రిదోషములను శుక్రమును వృద్ధినొందించును. చిన్నవిగనుండు మత్స్యములు కొంచెముగ మధురరసముకలిగి దోషత్రయమును వారించును.

సంస్కారవిశేషముచే మత్స్యగుణభేదము

మూ. విరసం తిక్తమధురం తద్గుల్మార్శో వాతరోగి చ. ౧౦౮
మత్స్యకప్రియకోఽపథ్యోమధుకశ్లేష్మతోగురుః,
తద్వచ్ఛవాతతాతెద్యావాతఘ్నాఆమ్లసాధనో. ౧౦౯

వ్యా. మత్స్యములను చిట్టిపుఁ బారతో జేర్చి పక్వముచేసినచో తిక్తమధురరసములు కలిగి రుచికరముగా నుండును. వాతహరముగ నుండును. స్త్రీయకమనుమత్స్యము మధుర రసంబును అభ్యంకరంబు నగును. మధుక మనునది కఫమును వృద్ధినొందించును. గురుత్వము కలిగియుండును. ఈరెండును వాతమును వృద్ధినొందించును. ఈరెండిటిని పులుసుచేర్చి పక్వముజేసినచో వాతహరము లగును.

గర్గరాదిమత్స్యగుణములు

మూ. అతిగుర్వతిమేధ్యం చ దోషలం గర్గరం విదుఃి,
అమేధ్యం మధురం పథ్యం సర్వదోషహరం లఘు. ౧౧౦
మీనకం కటుకం పాకే తద్వత్తేన ముచుండికా,
చర్మతో మధురాః పథ్యాః బల్యాః పిత్తహరాో లఘ్వ్యాః. ౧౧౧
పాటలంతిక్తమధురం అమేధ్యం నాతిదోషలమ్,
సాముద్రః కిక్కసో మత్స్యో దీపనః కృశబృంహణాః,
అరోచకహరః స్నిగ్ధః వృషశ్లేష్మాస్రా నిలాపహాః. ౧౧౨

వ్యా. గర్గర మనుమత్స్యము మిక్కిలి పెద్దదియగునేని బుద్ధిని మిక్కిలి వృద్ధి చేయును. చిన్నది యగునేని బుద్ధికి వాచకరము కానోపదు. మధురమై హ్యంకరమగును. త్రిదోషముల హరించును. మీనక మనునది కటువిపాకము కలిగియుండును. ముచుండిక యనునది వర్ణమును కలిగించును. చర్మల మనునది మధురంబును హ్యంబును బలకరంబును పిత్తహరంబును నై లఘువుగ నుండును. పాటల మనునది తిక్తమధురరసములు కలిగి యుండును. బుద్ధికి హితముకాదు. దోషముల నుచెమగ వృద్ధిజేయును. సముద్రమున పుట్టిన కిక్కస మనుమత్స్యము అగ్నిని దీపింపజేయును. కృశించినవారిని బలియజేయును. అరుచిని హరించును. స్నిగ్ధముగ నుండును. శుక్రమును వృద్ధినొందించును. కఫవాతముల హరించును. (ఇచ్చట మత్స్యవిశేషనామములు తెలియుటకు దురూహ కావున వాని నామభేదముల మత్స్యములబట్టు వారిమూలమున నరయంచిగును.)

మేకలుగొఱియలు వీనిమాంసములగుణములు

మూ. నాతిశీతం గురు స్నిగ్ధం మాంసమాజమపోషలమ్,
శరీరధాతుసామాన్యాదనభిష్యన్ది బృంహణమ్. ౧౧౩
మిహరీతమతో జ్ఞేయమావికం బృంహణం తు తత్,

వ్యా. మేకమాంసము స్వల్పముగ శీతగుణము కలిగియుండును. గురుత్వము జేయును. స్నిగ్ధముగ నుండును. దోషములను స్వల్పముగ వృద్ధినొందించును. మేకలశరీ

రమునందలి మాంసాది ధాతువులు మనుజులశరీరమునందలి ధాతువులతో సమానములగు గుణములు కలిగియుండుటంగాన వానిమాంసమస్రోక్షస్సుల ద్రవింపకయే శరీరమునకు పుష్టిని కలిగించును. గొఱ్ఱెమాంసము వైదెప్పినమేకమాంసమునకన్న వ్యతిరేకములగుగుణములు కలిగియుండుటం. శరీరమునుమాత్రము పుష్టినొందించును. (గొఱ్ఱెమాంసము అత్యుష్ణగుణము కలిగియుండియు శరీరపుష్టిని కలిగించు నగుట.)

ఇచ్చట నీవిషయము నెరుంగునది:—భూమిగుణంబును జలగుణంబును కల ద్రవ్యము బృంహణమగుట సాజము. ఆయ్యది స్రోక్షస్సుల ద్రవింపజేయకమానదు. ఇచ్చట మేకమాంసము ఆనభిష్యందియై బృంహణం బొల్లగునని యూహంక కల్గును. అయినను మేకమాంసము తనయందగి యచింత్యమగుప్రభావమునంజేసి ఆనభిష్యందియు బృంహణంబు నగునని యెరుంగునది.

భుజింపదగని మాంసము

మూ. అతిమేద్యం త్యజేన్మాంసం హతం వ్యాధివిషోదకైః. ౧౧౪
స్వయం మృతం చాయ పూర్ణం ఆగోచరమృతం కృశమ్,

వ్యా. ఆపరిశుద్ధమైన మాంసంబును మిక్కిలి బలసినజంతువులమాంసమును, వ్యాధుల చేతను, విషముచేతను, నీళ్లచేతను, చచ్చినజంతువులయొక్కమాంసంబును, తనంతనే చచ్చిన జంతువులమాంసంబును, ఆమముచే నిండియుండుజంతువులమాంసంబును, తనను తెలియని ప్రదేశమున చచ్చిన జంతువుల మాంసంబును మిక్కిలి కృశించినజంతువులమాంసంబును విడువం దగును (భుజింపజాలదగుట), మరియు మాంసము నధికముగ భుజింపదగదు.

గ్రామ్యమాంసము

మూ. సద్యో హతం వయస్థం చ శుద్ధం సురభి శస్యతే. ౧౧౫

వ్యా. అప్పుడు చంపబడినజంతువులమాంసంబును, మంచివయసునుండు జంతువుల మాంసంబును, సువాసనకలిగినమాంసంబును, దోషరహితమై శుద్ధముగ నుండుమాంసంబును తినుటకు ప్రశస్తముగ నుండును.

బాలాదిమాంసగుణవిశేషములు

మూ. గురూణ్యన్యాని బాలానాం కషాయమధురం పలమ్. ౧౧౬
వృద్ధానాం స్నాయుభూయిష్ఠబల్యం గురుదోషలమ్,
పుంస్త్రియోః పూర్వపశ్చార్ధే గురుణీ గర్భిణీ గురుః. ౧౧౭

వ్యా. కోడిగ్రుడ్లు మున్నగునవి గురుత్వము కలిగియుండును. బాల్యవయసునను నుండు జంతువులమాంసము కషాయము మధురరసములు కలిగించును. ముసలిజంతువుల

మాంసము స్నాయువులచే నిండియుండును. ఈమాంసములు గురుత్వముకలిగి దోషముల వృద్ధినొందించును. బలమును కలిగింపనోపవు. మఱియు మగజంతువుల పూర్వశరీరము నందలి మాంసంబును, ఆడుజంతువుల పెనుకశరీరమునందలిమాంసంబును, చూటితోనుండు జంతువులమాంసంబును గురుత్వము కలిగియుండును.

మాంసములలో గురులఘుతారతమ్యము

మూ. లఘుః యోషిచ్ఛతుష్పాత్సు విహంగేషు పునః పుమాన్,
శిరస్కన్ధోరుపృష్ఠస్య కట్యాస్సన్ధ్యోశ్చ గౌరవమ్. ౧౧౮
తథానుపక్వాశయయోః యథా పూర్వం వినిర్దిశేత్,
శోణితప్రభృతీనాం చ ధాతూనాముత్తరోత్తరమ్. ౧౧౯
మాంసాద్గరీయో వృషణమేభ్యో వృక్కయకృద్గుదమ్,
మత్స్యానాం గురువూర్ధ్వార్ధం మహోదేహస్యగౌరవాః. ౧౨౦
లావరోహిత గోవైణాః స్వే స్వే వర్గే వరాః పరమ్.

వ్యా. నాల్గుకాళ్లుకల (ఆవు మున్నగు) జంతువులలో నాడుజంతువులమాంసంబును, పక్షిజాతిలో మగజంతువులమాంసంబును లఘువుగ నుండును. ఏజంతువులయందును తల, భుజములు, వీపు, నడుము, తొడలు, అనునవయవములలో నుండుమాంసములు పెనుకకు వరుసగ నొకదానికన్ననొకటి గురుత్వము కలిగియుండును. (తొడలమాంసమునకన్న నడుమమాంసంబును, దానికన్న వీపుమాంసంబును, దానికన్న ముంగికాళ్ళ పైభాగము నందలిమాంసంబును, వీనికన్నిటికన్న శిరస్సునందలిమాంసంబును గురుత్వము కలిగియుండునట). ఆమపక్వాశయముల నుండుమాంసములో పక్వాశయమాంసమునకన్న నామాశయ మాంసము గురుత్వము కలిగియుండును. రక్తాదిధాతువులలో నొకటికన్ననొకటి వరుసగ గురుత్వము కలిగియుండును. (రక్తమునకంటె మాంసంబును, మాంసమునకన్న మేదస్సును, మేదస్సుకన్న అస్థులును, అస్థులకన్న మజ్జయు, మజ్జకన్న శుక్రంబును గురుత్వము కలిగిన దగుట). మాంసమునకన్న వృషణాంబులును, వృషణములకన్న మేఢ్రంబును, దానికన్న వృక్కములును, ఆంత్రకన్న యకృత్తును, దానికన్న యకృత్తుకును వరుసగ గురుత్వము కలిగియుండును. మత్స్యములశరీరమున పూర్వభాగంబును, గొప్పయాకార ములు కలమత్స్యంబులును మిక్కిలి గురుత్వము కలిగియుండును. మఱియు లావంబును, లోహితమత్స్యంబును, ఉడుమును, ఏణంబును, వానివానివర్గములలోమిక్కిలి శ్రేష్ఠములు. (విష్కిరములలో లావుకపిట్టయు, మత్స్యములలో రోహితమత్స్యంబును, బిలేశయము లలో నుడుమును, మృగములలో నల్లనియేళ్లయు మిగుల శ్రేష్ఠము లగుట).

ఇత్యామిషవర్గః (ఇదిమాంసవర్గము)

అథశాకవర్గః—

ఆవతారిక:—ఆహారమున కుపయుక్తములగు వ్యంజనములతో మాంసవర్గమును చెప్పినపిదప శాకవర్గమిక్రిందగుణాదులచే నిరూపింపబడును.

పాతాదిశాకసామాన్యగుణములు

మూ. శాకం పాతా శతీ శూషా (వూషా) సునిషణ్ణసతీనజమ్,
త్రిదోషఘ్నం లఘుగ్రాహి సరాజక్షవవాస్తుకమ్. ౧౭౧

వ్యా. చిరుబొద్ది, శతి, నల్లదురదగొండి, చెంచలి, సతనము (పెద్దపెసర), చిలుక కూర, చక్రవర్తికూర, ఆను నీశాకములు వాతాదిదోషముల మూటిని హరించును. చుల్కనగ జీర్ణమగును. మలమును బంధించును.

సునిషణ్ణాదిశాకములవిశేషగుణములు

మూ. సునిషణ్ణోఽగ్నికృద్వ్యక్షఘ్నః తేషురాజక్షవఃపరమ్,
గ్రహణ్యర్శోవికారఘ్నః వర్ష్యోభేదితువాస్తుకమ్. ౧౭౨

వ్యా. పైపైచెప్పినశాకములలో చెంచలికూర విశేషముగ నగ్నిదీప్తి కలిగించి యూకలిపుట్టించును. శుక్రమును వృద్ధిచేయును. చిలుకకూర గ్రహణిరోగమును అర్శోరోగమును హరించును. చక్రవర్తికూర మలమును భేదించును.

చాచాకు పులిచింతాకుకూరల గుణములు

మూ. హస్తిదోషత్రయం కుష్ఠం వృష్యా సోష్ణా రసాయనీ,
కాకమాచీ సరాస్వర్యా చాక్షేర్నిస్లూఽగ్నిదీపనీ. ౧౭౩
గ్రహణ్యర్శోఽనీలశ్లేష్మహిక్తోష్ణాగ్రాహిణీలఘుః,

వ్యా. కాచిమాకుకూర దోషత్రయమును హరించును. కుష్ఠములను పోగొట్టును. శుక్రమును వృద్ధినొందించును. కొంచెము ఉష్ణవీర్యముగ నుండును. రసాయనమై జరామరణముల పోనడచును. శరీరమునం దతివేగముగ వ్యాపించును. కంఠస్వరమునకు హితకరము. పులిచింతాకు పుల్లగ నుండును. అగ్నిని దీపింపజేయును. గ్రహణిరోగము, అర్శోరోగము, వాతకఫములు వీనియందు మిక్కిలి హితకరము. ఉష్ణవీర్యము కలిగియుండును. మలాదుల బంధించును. తేలికగ జీర్ణమగును.

చిట్టెకూరగుణము

మూ. తణ్డులీయో హిమో రూక్షః స్వాదుపాకరసో లఘుః,
మదపిత్తనిషాస్రఘ్నః.....

వ్యా. చిట్టికూర శీతవీర్యంబును, రూక్షగుణంబును, మధురవిపాకంబును, మధుర రసంబును కలిగియుండును. తేలికగ జీర్ణ మగును. మదమును, పిత్తమును, విషమును, రక్త దోషమును వీనిని వారించును.

గృంజనగుణము

మూ. .....గృంజనం (ముంజాతం) వాత పిత్తజిత్. ౧౨౪
స్నిగ్ధం శీతం గురుస్వాదు బృంహణం శుక్రకృత్పరమ్,

వ్యా. గృంజనము (నీరుల్లికూర) వాతపిత్తముల హరించును. స్నిగ్ధంబును శీతవీర్యం బును గురుగుణంబును మధురంబు నగును. శరీరపుష్టి నిచ్చును. శుక్రమును వృద్ధిచేయును.

భ్రామరశాకగుణము

మూ. భ్రామరం మధురం. హృద్యం సుగన్ధం భక్తరోచినమ్. ౧౨౫
పిత్తా నీలకరం వృష్యం గ్రాహి శ్లేష్మకరం న చ,

వ్యా. భ్రామర మనుశాకవిశేషము మధురముగను హృదయమున కనుకూలముగ నుండును. మంచివాసనగలిగి యన్నమున రుచిబుట్టించును. పిత్తవాతముల వృద్ధిజేసి శుక్ర మును వృద్ధినొందించును. మలమును బంధించును. కఫమునుమాత్రము వృద్ధినొందింపదు.

ఆభీకశాకగుణము

మూ. అభీకా శీతమధురా త్రిదోషశమనీ లఘుః. ౧౨౬
హృద్యా రుచిప్రదా వృష్యా సుగన్ధా స్పష్టమూత్రవిట్,

వ్యా. ఆభీక మనుశాకము శీతవీర్యంబును మధురరసంబును నై త్రిదోషముల శమింపజేయును. హృదయమున కనుకూలముగ నుండును. రుచిని కలిగించును. శుక్రమును వృద్ధినొందించును. మంచి పరిమళము కలిగియుండును. మలమూత్రముల వెడలించును.

పిల్లిపీచరమొలకలగుణము

మూ. శతావర్యంకురాస్తిక్తాః వృష్యాః దోషత్రయాపహాః. ౧౨౭

వ్యా. పిల్లిపీచరమొలకలు తిక్తరసముగలిగి శుక్రమును వృద్ధినొందించును. త్రిదోష ములను వారించును.

పొన్నగంటికూరగుణము

మూ. పత్తూరో దీపన స్తిక్తః శ్లేష్మకః కఫవాతజిత్,

వ్యా. పొన్నగంటికూర అగ్నిని దీపింపజేయును. తిక్తరసము కలిగియుండును. శ్లేష్మవృద్ధిని, ఆరోగ్యరోగమును, కఫవాతములను వారించును.

UNIVERSITY OF HYDERA
Acc No. 25

కసివెందగుణము

మూ. క్రిమికాసకఫోక్లేదాఁ కాసమర్దోజయేత్సరః. ౧౨౮

వ్యా. కసివెంద క్రిములను, కాసములను, కఫమును, ఓకళింతలను వారించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును.

కుసుంభినర్షపశాకములగుణములు

మూ. రూక్షోష్ణమమ్లం కౌసుమ్భంగురుపి త్తకరం సరమ్,
గురూష్ణం సార్షపం బద్ధవిణ్మూత్ర సర్వదోషకృత్. ౧౨౯

వ్యా. కుసుమకూర రూక్షగుణంబును, ఉష్ణవీర్యంబును, ఆమ్లరసంబును కలిగియుండును. గురుత్వమును జేయును. పిత్తమును వృద్ధినొందించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. ఆవకూర గురుత్వంబును ఉష్ణవీర్యంబునుకలిగి మలమూత్రముల బంధించును. త్రిదోషములను ప్రకోపింపజేయును.

తూటికూరగుణము

మూ. లఘుపత్రాతు యాచిల్లీ సావాస్తుకసమామతా,

వ్యా. చిన్నఆకులుకల తూటికూర చక్రవర్తికూరకు సమానగుణములు కలిగియుండును.

బిబశాకగుణము

మూ. శీతం పిత్తహరం బిమ్బం అమేధ్యం తృడ్వినాశనమ్. ౧౩౦
వాతశ్లేష్మకరం స్వాదు సతిక్తం తత్ఫలం తథా,

వ్యా. దొండాకు శీతవీర్యంబును పిత్తహరంబును సై మేదస్సును కొంచెము తగ్గించును. దప్పి నణచును. గొండపండు వాతకఫముల వృద్ధినొందించును. మధురతిక్తరసములు కలిగియుండును.

పటోలాదిశాక సామాన్యగుణము

మూ. పటోలసప్తలారిష్టశాకైషావల్గుజాఽమృతాః. ౧౩౧

వేత్రాగ్రబృహతీవాశాసుషవీతిలపర్ణికాః,
మణ్డూకపర్ణికరోటీకారవేల్లకపర్వటాః. ౧౩౨
నాడీకలాయగోజిహ్వావార్తాకం వనతిక్తకమ్,
కరీరం కులకా వన్ధీ కుచేలా శకునాచనీ. ౧౩౩
కటిల్లం కేముకం శీతం సగోశాతకకర్కశమ్,
తిక్తం పాకే కటు గ్రాహి వాతలం కఫపిత్తజిత్. ౧౩౪

వ్యా. పొట్ల, సంబరేణు, వేము, శార్జ్గిష్ఠ, బావంచి, తిప్పతీగె, పెదురుగొమ్ము, ములక, ఆడ్డసరము, నుమవి, తిలపర్ణి, మండూకపర్ణి (సరస్వతియాకు), డావరడంగి, శాకర, పర్వాటకము, నాడీకలాయము, గోజిహ్వా (కర్పూరపుబెండ), వార్తాకము (వంగ), మన తిక్తకము (కొండిసెపాల), పెదురుమొలక, చిట్టితుమికి, నందివృక్షము, కుచేల, శకునాదని, ఎట్టగలిజేరు, కేముకము, బీర, కర్కశము, ఆను నీశాకములు సామాన్యముగ శీతవీర్యం బును కటువిపాకంబును, తిక్తరసంబును కలిగి మలాదుల గ్రహించును. వాతమును వృద్ధి దించును. కఫపిత్తముల హరించును.

పొట్లగుణము

మూ. హృద్యం పటోలం క్రిమినుత్ స్వాదుపాకం రుచిప్రదమ్,
త్రిదోషశమనం చాగ్ర్య నాళంజ్వరనిబర్హ్ణమ్. ౧౩౫
మూలంవిరేచనంపత్రంపిత్తఘ్నంకఫజిల్లతా,

వ్యా. పైజెప్పినశాకములలో పొట్ల హృదయమునకు హితకరము. క్రిములను పోగొట్టును. మధురవిపాకముగ నుండును. రుచిని బుట్టించును. త్రిదోషముల శమింప జేయును. మరియు నీపొట్లచెట్టుయొక్కకాడలు జ్వరమును హరించును. వేరు విరేచన ములజేయును. ఆకు పిత్తమును హరించును. తీగె కఫమును హరించును. (కావున నీపొట్ల త్రిదోషహర మగుట).

చేంత్రాసి, సంబరేణుకూరలగుణము

మూ. ఋరశీ మూత్రలా తిక్తమధురా పాచనీ గురుః. ౧౩౬
సప్తలా ఋరశీ తుల్యా శర్కరాశ్మరినాశనీ,

వ్యా. ఋరసి (చేంత్రాసిఆకుకూర) మూత్రమును వెడలించును. తిక్తమధురరసములు కలిగియుండును. ఆహారాదుల పచింపజేయును. గురుత్వము కలిగియుండును. సంబరేణు ఋరచేంత్రాసితో సమానగుణము కలిగియుండును. శర్కరాశ్మరిని హరించును.

వేపాకు వేపపూతగుణము

మూ. తిక్తం కషాయం పిత్తఘ్నం చక్షుష్యం కఫపిత్తజిత్. ౧౩౭
మేధ్యం కఫహరం రుచ్యం పత్రం పుష్పం చ నిమ్బజమ్,

వ్యా. వేపఆకును వేపపూతయు తిక్తకషాయరసములు కలిగియుండును. అందు ఆకు పిత్తహరంబును, నేత్రములకు హితకరంబును, కఫపిత్తహరింబు నగును. వేపపూత మేధ స్సును వృద్ధినొందించును. కఫమును హరించును. రుచిని పుట్టించును.

గురుజగుణము

మూ. శార్జ్గేష్టా గ్రాహిణీ తిక్తా దీపనీ వాతపిత్తలా. ౧౩౮
సకషాయగురుర్శ్లేష్మగ్రహణీ పాండురోగజిత్,

వ్యా. శార్జ్గేష్టా (గురుజ) మలాదుల నిరోధించును. తిక్తరసము కలిగియుండును. అగ్నిని దీపింపజేయును. వాతపిత్తములను స్తంభిపజేయును. కషాయరసము అనురసముగ నుండును. గరుత్వము కలిగియుండును. కఫరోగములను గ్రహణిరోగమును పాండురోగ ములను హరించును.

బావంచిపెదురుమోపులగుణము

మూ. అవల్గుజః కటుః వాకే లిక్తః పిత్తకఫాపహాః. ౧౩౯
వేత్రాగ్ర కృమిజిత్తిక్తం కూష్మాండం పిత్తకఫాపహమ్,

వ్యా. బావంచిపూర కటుపాకంబును తిక్తరసంబు కలిగియుండును. పిత్తకఫముల హరించును. వెదురుమోపు క్రిములను హరించును. తిక్తరసము కలిగియుండును. రూక్షంబై పిత్తకఫముల హరించును.

చిన్నములక మొదలగువానిగుణములు

మూ. లఘూన్యశ్మ బృహతీకా సింహ కట్టకా నిదిగ్ధికాః. ౧౪౦
కటుతిక్తరసాః లఘ్వ్యః కఫవాతాశ్మసాంహితః,

వ్యా. చిన్నమండ్లషంగ, చిన్నములక, చిన్నవాకుడు సిదిగ్ధిగా (చిన్నతెల్ల వాకుడు), ఇవికటుతిక్తరసములు కలిగియుండును. లఘుగుణములు, కఫవాతములయందుమ ఆరోగ్యరోగములయందును మిక్కిలి హితములు.

సారాకుమున్నగుశాకములగుణములు

మూ. అమ్లపక్ష్మలతాలాబుః వృత్తనాదేయరాజికాః. ౧౪౧
మహాబృహతోశ్మ మధురాః బృహణాః స్నిగ్ధతలాః,
అభిష్యన్దకరాంగుష్ణాః పిచ్ఛిలాదృష్టిదూషణాః. ౧౪౨
వాతపిత్తహరాః పథ్యాః కుష్ఠినశ్చ కఫక్రిమీన్,
వృక్షం తు పవికాసఘ్నం కఫపిత్తహరం పరమ్. ౧౪౩

వ్యా. సారచెట్టు పొడవుగ నుండునదియు పర్తులంబుగ నుండునదియు రెండు విధములు. అయ్యది అమ్లపాకము కల్గియుండును. నాదేయము, రాజిక (ఆవ), పెద్ద ములక పెద్దవాకుడు మున్నగునవి మధురంబును, పుష్టికరంబును, స్నిగ్ధంబును, శీతలంబును

నగును. స్రోతస్సుల స్రవింపజేయును. గురుత్వము కల్గియుండును. పిచ్చిలం బగును. దృష్టిని చెరచును. వాతపిత్తములను హరించును. శుక్రమును వృద్ధినొందించును. కఫమును క్రిములను కల్గించును. ములక మున్నగువానితోడిమలు వాంతిని దగ్గును హరించును. విశేషముగ రక్తపిత్తమును హరించును.

అరటివల్లారియూతుశాకములగుణము

మూ. కదలీ పిత్తజనీ పిచ్ఛిలా పహ్నిమాద్యకృత్,
మణ్డూకపర్ణి కటుకా శ్లేష్మఘ్నీ కృమిశోధనీ. ౧౪౪

వ్యా. అరటి పిత్తమును కల్గించును. పిచ్ఛిలంబును జఠరాగ్నిని మాదగించునదియు నగును. సరస్వతియాకు కటురసంబును కఫహరంబు నగును. కృమిమునందరిదోషమును హరించి శుభ్రపరచును.

ఆకారక, కాకర, వినిగుణము

మూ. కర్కటం వా తలగ నాతిక్షాయం స్వాదు తిక్తకమ్,
కారవేల్లం సకటుకం దీపనం కఫపిత్తజిత్. ౧౪౫
కుష్ఠమేహజ్వరశ్వాసకాసారుచిహరం లఘు,

వ్యా. ఆకారక ఎండ్రముపు పృద్ధినొందించును. మధురతిక్తకషాయరసములు కొంచెముకొంచెముగ కలిసియుండును. కాకర కొంచెము కటురసముకల్గి తిక్తరసము ప్రధానముగ నుండును. అగ్నిని దీపింపజేయును. కఫపిత్తములను జయించును. కుష్ఠమును ప్రమేహములను జ్వరమును శ్వాసకాసములను రుచిని ముఖ్యముగ హరించును.

పెంగగుణము

మూ. వార్తాకం కటుతిక్తోష్ణం మధురం కఫవాతజిత్.
సక్షారమగ్నిజననం హృద్యం రుచ్యమపి త్తలమ్. ౧౪౬

వ్యా. వంకాయ ప్రధానముగ కటురసంబును, కొంచెముగ తిక్తరసంబును, కల్గి, ఉష్ణవీర్యంబును మధురవిపాకంబును కల్గియుండును. కఫవాతములను హరించును. కొంచెము ఉప్పగ నుండును. జఠరాగ్నిని వృద్ధినొందించును. హృదయమునకు హితకరము. రుచిని బుట్టించును. పిత్తమును కొంచెముగ జేయును.

కటుకాఫల రీరగుణములు

మూ. పిత్తలం గురువిష్టమ్బి నతిక్తం కటుకాఫలమ్,
కఫమాధ్మానకరం కషాయస్వాదుతిక్తకమ్. ౧౪౭
రూక్షం ముఖజాడ్యగళశోషదరం వ తత్,

వ్యా. కటుకాఫలము పిత్తమును వృద్ధినొందించును. గురుత్వము కల్గియుండును. మలమును బంధించును. కొంచెముగ తిక్తరసము కల్గియుండును. వెదురుమోవు కడుపుబ్బరమును జేయును. కషాయమధురతిక్తరసములును రూక్షగుణంబును కల్గియుండును. ముఖరోగమును పాండురోగమును కల్గించును. గొంతెండునట్లు చేయును.

ఆడ్డసరము అగసి వీనిపువ్వులగుణములు

మూ. వృషాఽగస్త్యోస్తు పుష్పాణి తిక్తాని కటుకాని చ. ౧౮౮
క్షయకాసహరాణ్యగ్నిదీపనాని లఘూని చ,

వ్యా. ఆడ్డసరపుపువ్వులును అగసిపువ్వులును తిక్తకటురసములు కల్గియుండును. క్షయమును కాసమును హరించును. అగ్నిని దీపింపజేయును. లఘుగుణము కల్గియుండును.

బీరగుణము

మూ. కఫపిత్తహరాహృద్యా లఘ్వ్యోకో శాతకీ మతా. ౧౮౯
కుష్ఠమేహక్షయశ్వాసకాసారుచి వినాశినీ,
స్వాదుకోశాతకీ తద్వద్ మధురా గురుపాకయోః. ౧౯౦
మహాకోశాతకీ పిత్తకోపనీ తాద్యగుణైః,

వ్యా. బీరచెట్లు చిన్నబీర, తీయబీర, పెద్దబీర యని మూడుతెరుగులు. అందు చిన్నది కఫపిత్తముల హరించును. హృదయమునకు హితకరము. కుష్ఠమును, ప్రమేహమును, క్షయమును, శ్వాసకాసములను, అరుచిని హరించును. తీపుగల్గినది. పైజెప్పినగుణములుకల్గి రసమునందును విపాకమునందును మధురముగ నుండును. పెద్దబీర రసవిపాకముల యందు మధురమై పిత్తమును వృద్ధినొందించును.

బూరుగపువ్వుగుణము

మూ. శాల్మలీ కుసుమం స్వాదుకషాయం రూక్షశీతలమ్. ౧౯౧
రక్తపిత్తహరం గ్రాహి శుక్రలం దీపనం లఘు,
బద్ధమూత్రా సరాభఙ్గక్షీకషాయ మధురాగురుః. ౧౯౨

వ్యా. బూరుగపువ్వు మధురకషాయరసములును, రూక్షగుణంబును, శీతవీర్యంబును కల్గియుండును. రక్తపిత్తమును హరించును. మలాదుల బంధించును. శుక్రమును వృద్ధినొందించును. అగ్నిని జ్వలింపజేయును. తేలికగ జీర్ణింపజేయును. భంజి (ప్రత్తి) మూత్రమును బంధించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. కషాయమధురరసములుకల్గి గురుత్వము కల్గియుండును.

మట్టి మొదలగువానిచిగుళ్లగుణములు

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ ప్లక్షపద్మాదిపల్లవాః,
కషాయాస్తన్మ్బనాశ్మీతాః వాతాః పిత్తాతిసారిణామ్. ౧౫౩

వ్యా. మట్టి, అత్తి, రావి, జువ్వి, తామర మున్నగువానియిగురులు కషాయరసము కల్గియుండును. వాతాదుల స్తంభింపజేయును. శీతవీర్యములు. పిత్తాతిసారరోగములు కల వారికి వాతకరములు.

చిరిబిల్వముంజాతకగుణములు

మూ. దీపనాః కఫవాతఘ్నాః చిరిబిల్వాఙ్గురాస్సరాః,
వాతపిత్తహరస్స్వాదుః వృషుర్మ్యో ముఞ్జాతకస్తన్వతః. ౧౫౪

వ్యా. కానుగచిగుళ్లు అగ్నిని దీపింపజేయును. కఫవాతముల హరించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. ముంజాతము వాతపిత్తముల హరించును. మధురముగ నుండును. శుక్రమును వృద్ధినొందించును.

బచ్చలిహారగుణము

మూ. పాలక్యా పిచ్ఛిలా గుర్వీ శ్లేష్మలా భేదినీ హిమా,
స్వాదుపాకరసా స్నిగ్ధా మలఘ్నీ చాపుష్యపోదకాదకీ. ౧౫౫
కషాయా రసగాశ్చ స్యుః చక్షుష్యో గ్రాహిశీతలః,

వ్యా. మట్టబచ్చలి పిచ్ఛిలంబును, గురుత్వగుణంబును, కఫములు వృద్ధినొందించు నదియు, మలముల భేదించునదియు, శీతవీర్యంబును, రసవిపాకములచే మధురంబును, స్నిగ్ధంబు నగును. దుంపబచ్చలి మలమును హరించును. మట్టబచ్చలికిచెప్పిన పిచ్ఛిలాది గుణములన్నియు కల్గియుండును. చుంచు (పాలమబచ్చలి) కషాయరసముగల్గి మచ్చు బచ్చలిగుణములను కల్గియుండును. నేత్రములకు హితకరము. మలమును బంధించును. శీతవీర్యము కల్గియుండును.

నేలగుమ్మడు, పాలకూరగుణములు

మూ. విదారీ వాతపిత్తఘ్నీ మూత్రలా స్వాదుశీతలా. ౧౫౬
జీవనా బృంహణీ పథ్యా గుర్వీ వృష్యా రసాయనీ,
పథ్యా సర్వదోషఘ్నీ జీవన్తీ మధురా హిమా. ౧౫౭
శాకానాం ప్రవరా; న్యూనా ద్వితీయా కిఞ్చిదేవ తత్,
పయస్యా మధురా వృష్యా గుర్వీ పిత్తప్రణాశినీ. ౧౫౮

వ్యా. పేలగుమ్మడి వాతపిత్తముల హరించును. మూత్రమును సరళముగ నధికముగ పెడలించును. మధురరసంబును శీతవీర్యంబును కల్గియుండును. శరీరబలమును పుష్టిని కల్గించును. కంఠస్వరమునకు హితముగ నుండును. గురుత్వముకలిగి శుక్రమును వృద్ధినొందించును. రసాయనము నగును. (ఆయువును వృద్ధినొందించి జరావ్యాధులహరించుననుట).

పాలకూర నేత్రములకు హితకరము. త్రిదోషములహరించును. మధురరసంబును శీతవీర్యంబును కలిగియుండును. రండవది పాలకూరశాకవర్గమున మిక్కిలి శ్రేష్ఠముగ నుండును. పైజెప్పిన పాలకూరకన్న కొంచెము తక్కువగ గుణమును కలిగియుండును ఈరెండవపాలకూర మధురంబును, శుక్రవృద్ధికరంబును, గురుత్వము కలిగినదియు, పిత్తహరంబునై యుండును. (పాలకూరలో రెండువిధములు. ఆరెంటిగుణములును వేర్వేరుగ పైనిచెప్పబడినదని యెరుంగునది)

గుమ్మడీమున్నగుశాకములసామాన్యగుణములు

మూ. కూష్మాణ్డతుమ్బీ కాలింగకర్కారూకార్యారునిమ్బకమ్ (తిణ్డిశమ్)
తథా త్రపుసచీనాకచిర్భిటంకఫవాతకృత్. ౧౫౯
భేదివిష్టమ్భీ భిషగ్భిర్ది స్వాదు పాకరసం గురు,

వ్యా. కూశ్మాండము (పెద్ద (బూడిద) గుమ్మడికాయ), సొరకాయ, పుచ్చకాయ, చిన్నగుమ్మడికాయ, ఉర్వారు (దోస), నింబుకము, త్రపుసము (ములుదోస), చీనాకము దోసలలోభేదము (పగిడీకాయ). చిర్భిటము (నక్కదోసకాయ) ఈకాయచిసుసులన్నియు కఫమును వాతమును కల్గించును. వాతాదుల భేదించును. మలమును గట్టిపరిచి బంధించును. స్రోతస్సుల స్రవింపజేయును. మధురమైనవిపాకంబును కల్గియుండును. గురుత్వము కల్గియుండును.

కూశ్మాణ్డవిశేషగుణములు

మూ. పిత్తజిత్తేషు కూశ్మాణ్డం బాలం మేద్యం కఫావహమ్. ౧౬౦
పక్వం లఘూష్ణం సతిక్తం దీపనం వస్తిశోధనమ్,
స్వస్వ(స్తన్య)దోషహరం వృష్యం పథ్యం చ్ఛోపవికారిణామ్.

వ్యా. పైజెప్పినవానిలో లేతపెద్దగుమ్మడికాయ పిత్తమును హరించును. మేదస్సును వృద్ధినొందించును. కఫమునును వృద్ధినొందించును. ముదిరినపండుచో లఘుగుణంబును ఉష్ణవీర్యంబును కొంచెముగ తిక్తరసము కలిగినదియు నగును. అగ్నిని దీపింపజేయును. వస్తిని శుభ్రముచేయును. స్తన్యమునందలి దోషమును హరించును. శుక్రమును వృద్ధినొందించును. మనస్సుకు సంబంధించిన ఉన్మాదాదిరోగములు కలవారికి మిక్కిలి హృద్యకరము. మరియు

వల్లీఫలానాం ప్రవరం కూష్మాండం" అని వాగ్భటాచార్యులు నుడివిరిగాన తీగెకాయ దినుసులలో గుమ్మడికాయ మిక్కిలి ప్రశస్తము.

గుమ్మడియాకుకూరమున్నగువానిగుణము

మూ. కూష్మాండశాకం వాతఘ్నం ఆనుఘ్నం దీపనం పరమ్,
సన్నిపాతజ్వరే శోషే విదాహే చ ప్రశస్యతే. ౧౬౫
తద్వత్తుమ్బ్యాదళం స్వాదు మూత్రలం స్వాదు పిత్తజిత్,
క్రిమిశూలవిషఘ్నం చ శల్లకాశ్మరిభేదనీ. ౧౬౬
వర్షోభవే ఫలం తస్య గరీయో రూక్షశీతలమ్,

వ్యా. గుమ్మడియాకుకూర వాతమును హరించును. అమదోషమును పోగొట్టును. అగ్నిని మిక్కిలి దీపింపజేయును. సన్నిపాతజ్వరమునందును, ధాతుశోషమునందును, దాహమునందును, మిక్కిలి ప్రశస్తము.

సొరాకును ఆట్టిగుణములుగలిగి మధురముగ నుండును. మూత్రమును వృద్ధి నొందించును. మధురవిపాకమై పిత్తమును హరించును. క్రిములను శూలను విషమును హరించును. సొరతీగె అశ్మరీరోగమును భేదించును. సొరకాయ (ముదినది) మలమును భేదించును. గరిష్ఠము రూక్షగుణంబును శీతవీర్యంబును కలిగి యుండును.

పుచ్చకాయగుణము

మూ. కాళిన్దం ప్లవగం తిక్తం స్థాపనం శోణితస్య చ. ౧౬౭

వ్యా. పుచ్చకాయయును, ప్లవగమను ఫలవిశేషంబును, తిక్తరసము కలిగియుండును. రక్తమును స్థిరపరచును.

తామరతూండ్లు మొదలగువాని గుణములు

మూ. మృణాళబిసశాలూకకుముదోత్పలకన్దకమ్.
కళమ్బనాళిశేలుపకలిఙ్గకురుమ్బకమ్,
చిల్లీలట్వాకిలోణీకాకురూటకగవేధుకాః. ౧౬౮
జీవన్తక స్తోళగజం యవశాకసువర్చలాః,
ఆలుకాని చ సర్వాణి తథాసూప్యాని లక్ష్మణమ్. ౧౬౯
స్వాదు రూక్షం సలవణం వాతశ్లేష్మకరం గురు,
శీతలం సృష్టనిష్మూత్రం ప్రాయో విష్టభ్య జీర్యతి. ౧౭౦

వ్యా. తామరకాడలు, తామరదుంపలు, తామరదంటు, తెల్లకలువదుంప, నల్ల కలువదుంప, "కలంబుశాకము, నాళీశాకము, శేలూషమనుశాకవిశేషము, కలింబిర, కురుంబిక, చిల్లి, లటూక, లోణిక, కుహూటక, గవెధుక, జీవంతక, ఎడగజ, యవశాక, సువర్చల,"అను నీశాకవిశేషములు, ఆలుకము లన్నియు,నూప్యశాకములు(మినుము, పెసర మున్నగుశాకములు), లశ్మణశాకము, ఈశాకము లన్నియు మధురరసంబును, రూక్షగుణం బును కలిగి లవణరసము అసురసముగ నుండును. వాతకఫములను కలిగించును. గురుత్వము కలిగియుండును. వీర్యమున శీతలముగ నుండును. మలమూత్రముల వెడలించును. ఇవి యన్నియు ప్రాయికముగ కడుపులో నుండగట్టి పిమ్మట జీర్ణమగును.

మరియు "స్విన్నం నిష్పీడితరసం స్నేహాఢ్యం నాతిదోషలమ్" అని వాగ్భటా చార్యులు చెప్పిరిగన పైజెప్పినవానిని చక్కగ నుడికించి యుదరిరసమును పిడిచి నెయ్యి మొదలగుస్నేహముల నధికముగ చేర్చి తిరుగమూతబెట్టినచో నధికముగ బోషకరము గాకుండునని యెరుంగునది.

ఇచ్చట నీవిషయము చెరుంగునది:—"ఆలుకానిచ సర్వాణి" అనుచోట ఆలు కములను:—ఆవి ఐదువిధములు పిండాలుకము, కాష్ఠాలుకము, శ్వేతాలుకము, రక్తా లుకము, ఆలుకము, నని యైదు ఆలుకములు, పెండలము పిండాలుకము, కఱ్ఱి పెండలము (వాడగనుసు (ఆకువల్లి) కాష్ఠాలుకము, తెల్లగెనుసు (చిటిగడదుంప) శ్వేతాలుకము, ఎఱ్ఱగనుసు రక్తాలుకము, బంగాళాదుంపలు (ఊర్లగడ్డలు) ఆలుకము. ఈయైదువిధములగు ఆలుకములును గ్రహింపబడును.

వైకుంఠ (గ్లాడ్గెర) గుణము

మూ. వైకుణ్ఠం కటు తిక్తోష్ణం క్రిమిగుల్మకఫాపహమ్,
అరోచివిషానిలహరం తద్వద్రుచ్యం రుకుతుమ్బకమ్. ౧౮౫

వ్యా. గ్లాడ్గెరకటుతిక్తరసంబును, ఉష్ణగుణంబును కలిగియుండును. క్రిములను గుల్మమును కఫమును హరించును. కుతుంబకము (ఏనుగతుమ్మకూర) గ్లాడ్గెరతో సమాన గుణములుకలిగి అర్శస్సును విషమును వాతమును హరించును. రుచికరంబుగ నుండును.

బాష్ప (మునుగుదామర) గుణము

మూ. బాష్పః త్రిదోషక్రిమికృత్ గురుః స్వాదురసస్సరః,
రక్తబాష్పమవబాష్పో మధురౌ శ్లేష్మపిత్తలౌ. ౧౮౬
సరౌ చ హారితస్త్వేవమ్లబాష్పస్త్రిదోషలః,
రక్తారోష్ణుః తోయబాష్పో గుర్వ్యశ్లేష్మవాతజిత్. ౧౮౭

వ్యా. బొప్పము (మణుగుదామర, (లేక ఆక్తపత్తియాకు), ఇది త్రిదోషములను చేయును. గురుత్వము కలిగియుండును. మధురరసముగ నుండును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును.

రక్తబొప్పము (ఎఱ్ఱనిది), మహాబొప్పము (పెద్దది), ఈరెండును మధురరసము కలిగి కఫపిత్తముల వృద్ధినొందించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. వారిత (పచ్చని) వర్ణముకలిగినదికూడ పైజెప్పినగుణములు కలిగియుండును. ఆమ్ల (పుల్లని) బొప్పము త్రిదోషముల వృద్ధిజేయును. తోయబొప్పము (నీటితోనుండునది) రక్తార్శస్సును వారించును. గురుత్వముజేయును. కఫవాతముల వారించును.

చక్రమర్ద సువర్చలా గుణములు

మూ. చక్రమర్దో గురుశ్శీతః కషాయః క్రిమికుష్ఠజిత్,
సువర్చలా కఫోద్రేకమూత్రకృచ్ఛ్రాశ్మరీహరా. ౧౭౧

వ్యా. చక్రమర్దము (తగిరిస) గురుత్వంబును, శీతవీర్యంబును, కషాయరసంబును కలిగియుండును. క్రిములను కుష్ఠమును హరించును. సువర్చల (ప్రాస్తుతిరుగుడుచెట్టు) కఫమును ప్రకోపించియున్నపుడును, మూత్రకృచ్ఛ్రమునందును, అశ్మరీరోగమునందును హితకరము.

పెండలము మున్నగువాని సామాన్యగుణములు

మూ. కన్దాః పిణ్డాలుమథ్వాలుహస్త్యాద్యానాం చహిమాస్సరాః,
గురవో మధురాః వాత స్తన్య మేదఃకఫావహాః.

రక్తపిత్తహరాశ్చైవ వృష్యాఃబృంహణరాశ్చాగ్నిదూషణాః, ౧౭౨

వ్యా. పెండలముగడ్డ, తీయకందగడ్డ, చాడగసుగడ్డ, ఇవి శీతగుణముకలిగి శరీరమున శీఘ్రముగ వ్యాపించును. గురుత్వము కలిగియుండును. మధురరసము కలిగియుండును. వాతమును స్తన్యము (చనుబాలు)ను మేదస్సును కఫమును వృద్ధినొందించును. రక్తపిత్తమును హరించును. శుక్రమును వృద్ధినొందించును. చాలకాలమునకు కష్టముచే జీర్ణమగును. జఠరాగ్నిని చెరిచి యూకరిని మందగింపజేయును.

పెండలమున విశేషగుణము

మూ. కటూష్ణో వాతకఫహా పిణ్డాలుః పిత్తవర్ధనః. ౧౭౩

వ్యా. పెండలము కటురసంబును ఉష్ణగుణంబును కలిగి వాతకఫముల హరించును. పిత్తమును వృద్ధినొందించును.

మూలక శాకగుణము

మూ. మూలకం మధురం శీతం గురు చ స్థూలకన్దకమ్,

వ్యా. ముల్లంగిఆకు మధురరసంబును శీతవీర్యంబును స్థూలమైనముల్లంగి గురుత్వము కలిగినదియు నగును.

ముల్లంగికాయలగుణము

మూ. నాతిశీతఫలంతస్యకషాయంకటుకంగురుః. ౧౭౪

వ్యా. ముల్లంగికాయలు కొంచెముగ శీతలమును కలిగించును. కషాయకటురసములు కలిగియుండును.

వల్లీకందగుణము

మూ. వల్లీకన్దః కషాయోఽతిదుర్జరః క్రిమివాతకృత్,
ముకున్దకన్దః శిశిరః కటుపాకో బలప్రదః. ౧౭౫
రుచ్యః ప్రమేహస్థౌల్యామకఫవాతకరో గురుః,

వ్యా. తీగపెండలము కషాయరసముకలిగి మిక్కిలి కష్టముచే జీర్ణమగును. క్రిములను వాతమును కలిగించును. ముకుందకందము ( ) శీతవీర్యంబును, కటువిపాకంబును, బలకరంబును నగును. రుచిని బుట్టించును. ప్రమేహమును స్థౌల్యమును, ఆమకఫవాతములను కలిగించును. గురుత్వము కలిగియుండును.

చిన్నముల్లంగిగుణము

మూ. అతిసారక్రిమిశ్లేష్మవాతదిస్మూత్రబన్ధనమ్. ౧౭౬
శాకోటం మధురం సోష్ణం వాతపిత్తాపహం సరమ్,
కుష్ఠమేహక్రిమిహరం తత్స్కన్ధ (కన్ద)స్త్వర్శసాంహితః. ౧౭౭

వ్యా. శాకోటము (చిన్నముల్లంగి) మధురంబును ఉష్ణవీర్యంబును నగును. అతిసారమును, క్రిములను, కఫమును, వాతమును హరించును. అధికముగ వడలుమూత్రమును బంధించును. ముఖ్యముల వాతపిత్తములను కుష్ఠములను ప్రమేహములను క్రిములను హరించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. ముల్లంగిగడ్డ ఆరోగ్యారోగములకలవారికి మిక్కిలి హితకరము.

కందగడ్డగుణములు

మూ. దీపనస్సారణో రుచ్యః కఫఘ్నో నిశదో లఘుః,
విశేషాదర్శసాం పథ్యః తత్కన్దస్తు వనసూరణః. ౧౭౮

వ్యా. కందగడ్డ అగ్నిని దీపింపజేయును. రుచికరముగ నుండును. కఫమును హరించును. విశదలఘుగుణములు కలిగియుండును. అడవికందయం పైచెప్పినగుణములు కలిగియుండును. అయ్యది ఆరోగ్యారోగములకలవారికి మిక్కిలి పథ్యము.

మూ. రాటశాకం క్రిమిశ్లేష్మహరం స్వాదుకషాయకమ్,

వ్యా. రాటశాకము క్రిములను కఫమును హరించును. మధురకషాయరసములు కలిగియుండును.

తక్కలి, ఉలిమిరి, గరిజేరు, కరివేపాకు, వీనిగుణములు

మూ. తక్కారివరణం స్వాదు సతిక్తం కఫవాతజిత్. ౧౭౯
వర్షాభ్వీకాలశాకం చ సతీక్షారం కటుతిక్తకమ్,
దీపనం భేషనం హన్తి గురుశోఫకఫానిలాన్. ౧౮౦

వ్యా. తక్కలి, ఉలిమిరి ఈరెండును మధురతిక్తరసములు కల్గియుండును. కఫ వాతములను హరించును. తెల్లగరిజేరు ఎఱ్ఱగరిజేరు అని రెండువిధములైన గరిజేరులును, కరివేపాకును రొంచెము ఉప్పగ నుండును. కటుతిక్తరసములు గల్గియుండును. అగ్నిని దీపింపజేయును. మలాదుల భేదించును. విషము శోఫ కఫమును వాతమును హరించును.

మునగకాయ, పువ్వు, వీనిగుణము

మూ. ఫలంమోచ్చాఃపుష్పంచవాతఘ్నంకఫపిత్తజిత్,

వ్యా. మునగచెట్టుకాయలును పువ్వులును కన్నులకు హితములు. కఫపిత్తములను హరించును.

మోదుగపువ్వు, చిగుళ్లు, వీనిగుణములు

మూ. కటూష్ణం పిత్తలం గుల్మశూలఘ్నం దీపనం లఘు. ౧౮౧
కాసాఽశ్మరీప్రమేహఘ్నం కింశుకం పుష్పపల్లవమ్,

వ్యా. మోదుగపువ్వులును మోదుగచిగుళ్లును కటురసము ఉష్ణవీర్యంబును కల్గియుండును. పిత్తమును వృద్ధినొందించును. గుల్మము శూలనొప్పిని హరించును. అగ్నిని దీపింపజేయును. తేలికగ జీర్ణమగును. దగ్గును రాళ్లని ప్రమేహమును హరించును.

ఆముదపుఆకు, మువ్వ, ప్రబ్బలి, వీనిగుణములు

మూ. ఏరణ్డస్య ఫలం పుష్పం ఉష్ణం కృచ్ఛ్రక్రిమిప్రణుత్. ౧౮౨
వాతశ్లేష్మయితిక్తాస్లా భేదనే తిలవేణిసా,
తద్వత్పృష్ఠాచ్ఛగుళ్ళ:..... ౧౮౩

వ్యా. చిట్టాముదపుకాయలును పువ్వులును ఉష్ణముగ నుండును. మూత్రకృచ్ఛ్ర ములు క్రిములను హరించును. మువ్వ, ప్రబ్బలి ఈరెండును వాతమును వృద్ధినొందించును. కటుతిక్తఆమ్లరసమును కల్గియుండును. మలాదుల భేదించును. పెద్దాముదముకూడ పైచెప్పినగుణములు కల్గియుండును.

ఎదురుమోవులగుణము

మూ. .....సంశకరారస్తువిదాహినః,
వాతపిత్తకరా రూక్షాః కటుపాకాః కఫాపహాః. ౧౮౪

వ్యా. ఎదురుమోవులు తాపమును బుట్టించును. వాతపిత్తములను పుట్టించును. రూక్షగుణము కల్గియుండును. కటువిపాకము కల్గియుండును. కఫమును హరించును.

తెల్లజిల్లేడుగుణములు

మూ. అర్కకుసుమం పత్రం ఫలం చ కటుతిక్తకమ్,
కాసశ్వాసహరం కణ్డ్యం వ్రణఘ్నం దీపనం లఘు. ౧౮౫

వ్యా. తెల్లజిల్లేడుపువ్వును, ఆకులును, కాయలును, కటుతిక్తరసములు కల్గియుండును. కాసశ్వాసములను హరించును. కంఠమునకు హితకరము. వ్రణముల మాన్చును. అగ్నిని దీపింపజేయును. లఘుగుణము కల్గియుండును.

ములుగోరింటగుణము

మూ. కంఠమేహజ్వరశ్వాసకాసారుచినిబర్హణమ్,
పిత్తళం శ్లేష్మవిషజిత్ రుచ్యమాగ్నిబళం స్మృతమ్. ౧౮౬

వ్యా. ములుగోరింట కంఠరోగములను, ప్రమేహములను, జ్వరమును, శ్వాస కాసములను, అరుచిని పోగొట్టును. పిత్తమును వృద్ధినొందించును. కఫమును విషమును హరించును. రుచిని బుట్టించును.

ఉత్తమకన్యగుణము

మూ. కటూష్ణం తిక్తవిశదం విషఘ్నం పిత్తకోపనమ్,
ఫలముత్తమకన్యాయాః సకోరం దీపనం లఘు ౧౮౭

వ్యా. ఉత్తమకన్య (.....) యనుదానిఫలము కటువిపాకంబును కలిగియుండును. విషమును హరించును. పిత్తమును ప్రకోపింపజేయును. కొంచెము ఉప్పగనుండును. అగ్నిని దీపింపజేయును. తేలికగ జీర్ణమగును.

తుద్రదంతి (సిన్నదింటెన) గుణము

మూ. తుద్రదన్తిఫలం స్వాదు కషాయం రూక్షశీతలమ్,
విష్టమ్భిగురుశోఫఘ్నంకఫమారుతకారిచ. ౧౮౮

వ్యా. తుద్రదంతి (సిన్నదింటెన) ఫలము మధురకషాయరసములును, రూక్ష గుణంబును, శీతవీర్యంబును కలిగియుండును. మలాదుల బంధించును. గురుత్వముజేయును. శోఫను హరించును. కఫవాతముల ప్రకోపింపజేయును.

మెట్టతామరగుణములు

మూ. లక్ష్మీః పిత్తహరా గుర్వీ వాతశ్లేష్మవివర్ధినీ,
సౌభాగ్యగర్భజననీ మహాలక్ష్మీశ్చ తత్సమా. ౧౮౭
గంధలక్ష్మీః కఫకరీ కటూష్ణార్తవశోధినీ,

వ్యా. లక్ష్మీ (మెట్టదామర) పిత్తమును హరించును. గురుత్వము కలిగియుండును. వాతకఫముల హరించును. సౌందర్యమును కలిగించును. గర్భమును కల్గించును. మహాలక్ష్మీ (పెద్దమెట్టదామరయు) పైచెప్పినగుణములు కలిగియుండును. గంధలక్ష్మీ (వాసనగలమెట్టదామర) కటురసంబును ఉష్ణవీర్యంబును కలిగియుండును. కఫమును వృద్ధినొందించును. ఋతుర్క్తమును శుభ్రపరచును.

మూ. తద్వచ్ఛతోయలక్ష్మీస్స్యాత్ వాతశోణితనాశినీ. ౧౮౮

వ్యా. తోయలక్ష్మీ (నీటిదామర)కూడ పైచెప్పినగుణములు కలిగియుండును. వాత రక్తమును హరించును.

కాకజంఘగుణములు

మూ. కాకజఙ్ఘామరుత్పిత్తవిషఘ్నీ మధురా చ సా. ౧౮౯
రక్తకాండా తు సా వ్రణ్యా లక్ష్మీవన్నవనం గుణైః,

వ్యా. కాకజంఘ (వెలమసంధి) వాతపిత్తములను విషమును హరించును. మధురముగ నుండును. ఆయ్యది యెఱ్ఱనికాడలు కలిగియున్నచో వ్రణములకు హితముగ నుండును. పైచెప్పిన మెట్టదామరగుణములుకలిగి సౌభాగ్యమును గర్భోత్పత్తిని చేయును.

బోడతరము, వానిభేదములు ప్రత్యేకగుణములు

మూ. శ్రమణీ (శ్రావణీ) కటుతిక్తోష్ణా రూక్షా వాతానులోమనీ. ౧౯౦
ఆంత్రవృద్ధ్యశ్మరీశూలగుల్మార్శఃశ్వాసనాశినీ,
శ్రావణీ కఫదోషఘ్నీ లఘుః స్వాదురసా హిమా. ౧౯౧
తమస్వినీ వాతహరా కఫకృమివినాశినీ,
ముణ్డీ త్వచ్యాసుగన్ధోష్ణా కృమిగుల్మకఫాపహా. ౧౯౨
కుష్ఠఘ్నీ మధురాస్నిగ్ధా పిచ్ఛిలాశ్లేష్మలాగురుః,
వృత్తపత్రా విశేషేణ ప్రమేహఘ్నీ ప్రకీర్తితా.

వ్యా. శ్రమణి బోడతరము కటుతిక్తరసములు కలిగి యుష్ణవీర్యముగ నుండును. రూక్షగుణము కలిగినది వాతమును అనులోమముగ సంచరింపజేయును. ఆంత్రవృద్ధి (అండవృద్ధి)ని, అశ్మరీరోగమును, శూలరోగమును, గుల్మమును, అర్శస్సును, శ్వాసమును

హరించును. శ్రావణి (చిన్నబోడతరము) కఫమును హరించును. మధురరసంబును శీతవీర్యం బును కలిగియుండును. తపస్విని (విత్తుబోడతరము) వాతమును, కఫమును, కృములను హరించును. ముండి (తెల్లబోడతరము చర్మమునకు చాల మేలుచేయును. మంచిహరి మళము కలిగి యుష్ణవీర్యా బగును. కృములను, గుల్మమును, కఫమును కుష్ఠమును హరిం చును. మధురంబును స్నిగ్ధాబును పిచ్ఛిలంబును కఫమును హరించునదియు గురుత్వము కలిగినదియు నగును. పైచెప్పినవానికంటె గుండ్రమైన ఆకులుకలది విశేషముగ ప్రమే హముల హరించును. (గుండ్రని ఆకులుకలిగినదియు తెల్లనిబోడతరంబును అన్నిటికంటె మిక్కిలి శ్రేష్ఠము.

సేలతాటిగుణము

మూ. వారాహీ కన్దముద్భురా లఘ్వీ పిత్తానిలప్రణుత్. ౧౯3

వ్యా. సేలతాటిగడ్డ మధురముగ నుండును. లఘుగుణముకలిగి పిత్తమును వాత మును హరించును.

సహదేవిగుణము

మూ. సహదేవీ జ్వరహరా రక్తపిత్తప్రసారిణీ,
వృష్యా చేతోవికారఘ్నీ మజ్జాశ్యక్రాన్తసంయుతా. ౧౯౪

వ్యా. సహదేవి జ్వరమును హరించును. రక్తపిత్తమును పెడలించును. శుక్రమును వృద్ధినొందించును. మనోదోషమును (మనస్సంబంధములగు నున్మాదాదిరోగములను) హరించును. మంగళకరమైనది.

గౌళి (పావిలాకు) కూరగుణము

మూ. గౌళీ సకాష్మమధురా పిచ్ఛిలా శ్లేష్మకృద్గురుః,
అత్యగ్నిపిత్తశమనీ సదా గౌళీ మహాత్యపి. ౧౯౫

వ్యా. గౌళి (పాలాకు) కూర శరీరమున శీఘ్రముగ వ్యాపించును. పులుపును తీపును కల్గి పిచ్ఛిలమై యుండును. కఫమును వృద్ధినొందించును. గురుత్వము కలిగి యుండును. అత్యగ్నిని (మిక్కిలితీక్ష్ణమైనజఠరాగ్నిని), అధికమైనపిత్తమును శమింప జేయును. పెద్దపావిలికూరకూడ పైచెప్పినగుణములు కలిగియుండును.

కార్పాసగుణము

మూ. వాతఘ్నోఽమ్లం కార్పాసం స్రంసనం దీపనం లఘు,

వ్యా. కార్పాసము (ప్రత్తియాకు) అమ్లరసముకలిగి వాతమును హరించును. మలా దుల స్రవింపజేయును. అగ్నిని దీపింపజేయును. తేలికగ జీర్ణమగును.

ఎలుకచెవియాకుగుణము

మూ. ఆఖుకర్ణీ బలాసఘ్నీ వాతలా కటుపాకినీ. ౧౯౬
క్రిమిజిత్ బద్ధవిణ్మూత్రా కషాయమధురా హిమా,

వ్యా. ఎలుకచెవియాకు కఫమును హరించును. వాతమును వృద్ధినొందించును కటువిపాకము కలిగినది. క్రిములను హరించును. మలమూత్రములను బంధించును. కషాయ మధురరసంబులును శీతవీర్యంబును కలిగియుండును.

సైకతశాకగుణము

మూ. సరం వికాసి మధురం కృచ్ఛ్రరోగ్నిశ్మరినాశనమ్. ౧౯౭
ఆనులోమ్యకరం శాకం సైకతం శీతలం లఘు,

వ్యా. సైకతశాకము (ఇసుకప్రదేశమున బుట్టినశాకవిశేషము) శరీరమున శీఘ్ర ముగ వ్యాపించును. వికాసిగుణము కలిగియుండును. మధ్యరముగ నుండును. మూత్ర కృచ్ఛ్రమును అరోచకరోగమును హరించును. వాతాదులను అనులోమముగ సంచరింప జేయును. శీతవీర్యంబును లఘుగుణంబును కలిగియుండును.

బర్బరగుణము

మూ. బర్బరం కటు తిక్తోష్ణం వాతశ్లేష్మహరం లఘు. ౧౯౮
రోచనం దీపనం రూక్షమామఘ్నానం తతస్సితమ్,

వ్యా. బర్బరశాకము (ఆనపకూర) కటుతిక్తరసంబులును, ఉష్ణవీర్యంబును కల్గి వాత కఫముల హరించును. లేలికగ జీర్ణమగును. రుచిని పుట్టించును. నోట నీరు వెడలించును. రూక్షగుణము కల్గియుండును. తెల్ల ఆనపకూర పైచెప్పినదానికన్న కొంచెము తక్కువ గుణములు కలిగియుండును.

పిన్నదూలగొండిగుణము

మూ. దుస్పర్శః కఫపిత్తఘ్నః జ్వరాతీసారశోషకృత్ (హృత్.) ౧౯౯
దీపనః పాచనః స్నిగ్ధః కషాయః స్తమ్భనో లఘుః,

వ్యా. దుస్పర్శము (పిన్నదూలగొండి) కఫపిత్తముల హరించును. జ్వరమును అతి సారమును శోషమును హరించును. అగ్నిని దీపింపజేయును. భుజింపబడిన యాహారమును జీర్ణింపజేయును. స్నిగ్ధముగను పగరుగను నుండును. వీర్యమును స్తంభింపజేయును; చులకనగ జీర్ణమగును.

పల్లేరాకు, గొంతెమగోరుకూరలగుణము

మూ. గోక్షుర స్తిక్తమధురః పిత్తతో మూత్రకృచ్ఛ్రజిత్. ౨౦౦

కషాయస్వాదుపాకోష్ణా వాతఘ్ని చ ప్రసారిణీ,

వ్యా. గోక్షురము (పల్లేరాకుకూర) చేదును తీపియు కలిగియుండును. పిత్తమును వృద్ధినొందించును. మూత్రకృచ్ఛ్రమును హరించును. ప్రసారిణి (గొంతెమగోరు) కషాయరసంబును మధురవిపాకంబును ఉష్ణవీర్యంబును కలిగియుండును. వాతమును హరించును.

యక్ష్మాఘ్నీవజ్రవల్లీగుణములు

మూ. తిక్తోష్ణా కటుకా పాకే క్రిమిశూలకఫాపహా. ౨౦౧
యక్ష్మాఘ్నీవజ్రవల్లీతురూక్షోష్ణాక్రిమిజిత్పరా,
తిక్తామేదోఽనిల శ్లేష్మగ్రహణీకుష్ఠగుల్మజిత్. ౨౦౨
స్రావణీసర్పమేహఘ్నా వత్సాదనఫలప్రవా,

వ్యా. యక్ష్మాఘ్నీ యనునది తిక్తరసంబును కటువిపాకంబును ఉష్ణవీర్యంబును కలిగి క్రిములను శూలను కఫమును హరించును. వజ్రవల్లి (నల్లేరు) గూడ ఉష్ణగుణములు కలిగి యుండును. క్రిములను హరించును తిక్తరసము కలిగి మేదస్సును వాతమును కఫమును గ్రహణిని కుష్ఠములను గుల్మమును జయించును. స్రోతస్సుల స్రవింపజేయును. మేహ ములను నన్నిటిని హరించును.

చింతచిగురు, పూలు వీనిగుణములు

మూ. పల్లవం తింత్రిణీ కస్యకషాయం కఫనాశనమ్. ౨౦౩
క్రిమికండూవిషఘ్నం చ వ్రణశోధనరోపణమ్,
శీతం స్వాగ్నకషాయాఽమ్లం తత్పుష్పం వాతపిత్తజిత్. ౨౦౪

వ్యా. చింతచెట్టుచిగురు కషాయ(వగరు) రసము కలిగియుండును. కఫమును హరించును. క్రిములను, దురదను, విషమును హరించును. వ్రణముల శుభ్రపరచిమాన్చును. చింతపువ్వులు శీతవీర్యంబును, కషాయ (వగరు) అమ్ల (పులుపు) రసంబులును కలిగియుం డును. వాతపిత్తముల హరించును.

పిణ్యాకశాక (తెలికపిండియాకుకూర) గుణము

మూ. పిణ్యాకశాకం కటుకం కషాయం శ్లేష్మవాతజిత్,
గాఢ్దేరుకీ హరేత్పిత్తం కషాయమధురం గురు. ౨౦౫
విషఘ్నం ఖాదిరం శాకం చక్షుష్యం కఫమేహజిత్,

వ్యా. పిణ్యాకశాకము (తెలికపిండిచెట్టు ఆకుకూర) కటుకషాయరసములుకలిగి వాతకఫముల జయించును. జిబిలిక పిత్తమును హరించును. కషాయమధురరసములు కలిగి

యుండును. గురుత్వము జేయును. పుల్లవెలగాకుకూర నేత్రములకు హితకరము. కఫమును మేహమును హరించును.

ముస్తరీశాకాదిగుణములు

మూ. ముస్తరీశాకమర్శోఘ్నం క్రిమిశ్వయథుగుల్మజిత్.
రక్తపిత్తాపహం వస్తిరోగఘ్నం క్రిమిమఞ్జరి. ౨౦౬

వ్యా. ముస్తరీశాకము ( ) అర్శస్సులహరించును. క్రిములను, వాపును, గుల్మమును, జయించును. క్రిమిమంజరి యనుశాకము రక్తపిత్తమును, వస్తిరోగములను హరించును.

హరితమంజరీశాకగుణము

మూ. గుల్మశూలాఽగ్నినాం పథ్యా తీక్ష్ణా హరితమఞ్జరి. ౨౦౭

వ్యా. హరితమంజరి (ఉత్తరేణి) గుల్మరోగమునందును శూలరోగమునందును అగ్నిరోగమునందును పథ్యకర మైనది. తీక్ష్ణమైనది.

ఇండుపకాయగుణము

మూ. కతకస్య ఫలం తిక్తం పిత్తమేహకఫప్రణుత్,

వ్యా. కతకఫలము (ఇండుపకాయ = చిల్లగింజలచెట్టుకాయ) కూర చేదుగనుండును. పిత్తమును ప్రమేహములను కఫమును హరించును.

ముష్కకశాకగుణము

మూ. ముష్కకం దీపనం భేది మేహార్శఃపాణ్డుగుల్మజిత్. ౨౦౮

వ్యా. ముష్కకము (మొక్కపుచెట్టు = కణపచెట్టు) దినికాయలు మున్నగునవి అగ్నిని దీపింపజేయును. మలమును భేదించును. ప్రమేహము, అర్శస్సు, పాండురోగము, గుల్మము వీనినన్నిటిని హరించును.

టుండుకఫల (పెద్దమానుకాయ) గుణము

మూ. టుణ్డుకస్య ఫలం రుచ్యం దీపనం కఫవాతజిత్,

వ్యా. టుండుక (ఆరళు=పెద్దమాను) దినికాయరుచిని బుట్టించును. అగ్నిని దీపింపజేయును. కఫమును వాతమును హరించును.

బిద్దికాయగుణము

మూ. మేషశృంగీఫలం మేహగుల్మకుష్ఠక్రిమిప్రణుత్. ౨౦౯

వ్యా. మేషశృంగి (బిద్దిచెట్టు). దినికాయ ప్రమేహములను, గుల్మమును, కుష్ఠమును, క్రిములను హరించును.

కొడిసెపాల, పొన్న, వీనిగుణములు

మూ. కౌటజస్తుగురూష్ణం చ వాతఘ్నం భేది తత్ఫలమ్,
రుచ్యం రూక్షం కషాయామ్లం గుర్వపథ్యకరం ఫలమ్. ౩౧౦
వృష్యం గ్రాహి చ పౌన్నాగం మేహపిత్తాఽనిలాపహమ్,

వ్యా. కుటజము (కొడిసెపాలచెట్టు=పెద్దఅంకుడుచెట్టు). దీని ఆకుకూర గురుత్వం ఖును ఉష్ణంబును కలిగియుండును. వాతమును హరించును. దీనికాయలకూర మలమును భేదించును. పున్నాగము (పొన్నచెట్టు), దీనికాయలకూర రుచికరముగ నుండును. రూక్షముగ నుండును. వగరును పులుపును కలిగి గురుత్వముచేయును. పథ్యమునకు కూడదు. శుక్రమును వృద్ధినొందించును. మలాదుల గ్రహించును. మేహములను పిత్తమును వాతమును హరించును.

అంబష్ఠ ఫలగుణము

మూ. అమ్బష్ఠాయాః ఫలం వృష్యం దీపనం వాతపిత్తజిత్. ౩౧౧

వ్యా. అంబష్ఠము (విరిగిచెట్టు లేక అంబాళము). దీనికాయలకూర శుక్రమును వృద్ధినొందించును. అగ్నిని దీపింపజేయును. వాతపిత్తముల హరించును.

భృంగరాజగుణము

మూ. వర్ణ్యశ్శస్యరో(రో)లఘుర్భృఙ్గ స్తేష్మఘ్నః కటుతిక్తకః,

వ్యా. భృంగరాజము (గుంటకలగరాకు) కూర శరీరమునకు వర్ణమును కలిగించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. తేలికగ జీర్ణమగును. కఫమును హరించును. కార మును చేదును కలిగియుండును.

మధూక (ఇప్ప) గుణము

మూ. పుష్పం శీతం మధూకస్య పిత్తతృష్ణాజ్వరాపహమ్. ౩౧౨
ఫలం తస్య తతో న్యూనం గురు విష్టమ్భ జీర్యతి,
క్రిమికుష్ఠఘ్నకర్మాస్య పుష్పమాఖువిషాపహమ్. ౩౧3

వ్యా. మధూకము (ఇప్పచెట్టు, దీనిపువ్వులు) శీతవీర్యము కలిగియుండును. పిత్త మును, దప్పిని, జ్వరమును హరించును. క్రిములను, కుష్ఠమును, ఎలుకవిషమునుకూడ హరిం చును. దానికాయలు పువ్వులకన్న కొంచెముతక్కువగుణములు కలిగియుండును. కడు పులో గడబిడచేసి మలమును బంధించి జీర్ణమగును.

కోకిలఫలగుణము

మూ. కోకిలస్య ఫలం రుచ్యం విష్టమ్భిగురువాతళమ్,

సతిక్తమధురం పథ్యం శీతలంచ కఫాస్రజోఃహరం. ౨౧౪

వ్యా. కోకిలము అనుదానికాయలు రుచికరముగ నుండును. మలమును బంధించును. గురుత్వముగలిగి వాతమును వృద్ధినొందించును. చేదును తీపియుంకలిగి శీతవీర్యముగ నుండును. కఫమునకును రక్తమునకును హితకరముగ నుండును.

భుజంగసింహా, కమిూఫలగుణములు

మూ. కన్దో భుజఙ్గసింహాయాఃదోషత్రయనిబర్హణమ్,
శమిూఫలం గురుస్వాదు రూక్షోష్ణం కేశనాశనమ్. ౨౧౫

వ్యా. భుజంగసింహా అనుదానిదుంప త్రిదోషముల హరించును. జమ్మికాయలు గురుత్వంబును, మధురరసంబును, రూక్షోష్ణగుణంబులును కలిగియుండును. తలవెండ్రుకల నూడించును.

ఆరటిపువ్వు, మోవులగుణము

మూ. కదలీకుసుమం తిక్తంకషాయం గ్రాహిదీపనమ్,
ఉష్ణవీర్యంబలాసఘ్నం తాదృశే స్తస్యఫల్గవఃః. ౨౧౬

వ్యా. ఆరటిపువ్వు తిక్తకషాయరసములు కలిగియుండును. మలమును బంధించును. అగ్నిని దీపింపజేయును. ఉష్ణమైనవీర్యము కలిగియుండును. కఫమును హరించును. ఆరటి మోవుకూడ పూతకు చెప్పినగుణములు కలిగియుండును.

ఆరటిభేదములు, వానితారమ్యము గుణము

మూ. సుగన్ధ శుక్లకృష్ణాశ్చ శైలరమ్భా యథోత్తరమ్,
నన్దితాఃమూలమాసాంతు కషాయ మధురం గురు. ౨౧౭

వ్యా. సుగంధి(పరిమళముకలఆరటి), శుక్ల (తెల్లఆరటి), కృష్ణ (నల్లఆరటి,) అశ్మ (రాతిఆరటి), శైల (కొండఆరటి) అనుభేదములుకల ఆరటిచెట్లలో నుత్తరోత్తరము ఒకదానికన్నొకటి హీనముగ నుండును. వీనిదుంపలు వగరును తీపియు గురుత్వంబును కలిగియుండును.

ఆరటియూచగుణము

మూ. రమ్భాస్తమ్భో హి మస్తృష్ణా సోమరోగప్రమేహజిత్,

వ్యా. ఆరటిమ్రానిలోనుండు నడిమియూచ చలువచేయును. దప్పిని సోమరోగమును ప్రమేహమును జయించును.

పనసకాయగుణము

మూ. పనసస్య ఫలం స్వాదు శ్లేష్మలం వాతపిత్తజిత్.

తద్విశేషాః వివర్జ్యాస్స్యుః గుల్మిభిః దుర్బలాత్మభిః,

వ్యా. పనసకాయకూర మధురముగ నుండును. కఫమును వృద్ధిజేయును. వాత పిత్తముల జయించును. పనసకాయలను గుల్మరోగముకలవారును, బలహీనులును విడువ వలెను.

పెనువెపచెట్టుగుణము

మూ. టుణ్డుకస్య ఫలం రూక్షం వాతశ్లేష్మహరం లఘు,

వ్యా. పెనువేపచెట్టుకాయ రూక్షంబును, వాతకఫహారంబును లఘుగుణంబునై యుండును.

అత్తికాయలగుణము

మూ. స్తమ్భనానికషాయాణి శ్లేష్మఘ్నాని హితానిచ. ౨౧౯
ఉదుమ్బరశలాటూని రక్తపిత్తాతిసారషు,

వ్యా. అత్తికాయలు మలములను వీర్యమును స్తంభింపజేయును. వగరు కలిగి యుండును. కఫమును హరించును. ఇయ్యవి రక్తపిత్తరోగముకలవారికిని, అతిసారరోగ పీడితులకును మిక్కిలి వాతకరము.

కలబందగుణము

మూ. కుమారీ శ్లేష్మలా తిక్తా చక్షుష్యా పిత్తజిత్సదా(రా). ౨౨౦
కషాయ తిక్తమధురం తస్యాః పుష్పం ప్రమేహజిత్,

వ్యా. కలబంద కఫమును వృద్ధినొందించును. చేదుకలిగియుండును. కన్నులకు మిక్కిలి హితకరము. పిత్తమును హరించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. కలబందపువ్వు వగరును చేదును తీపియు కలిగియుండును. ఇయ్యది ప్రమేహములను విశేషముగ హరించును.

నాళికాకగుణము

మూ. అనుష్ణం బద్ధపిణ్డాత్ర నాళ(డ)కాకంతు పిచ్ఛిలమ్. ౨౨౧

వ్యా. నాళికాకము (కిక్కిసగడ్డకూర) పొంచెము ఉష్ణముగ నుండును. మల మూత్రములబంధించును. పిచ్ఛిలముగ నుండును.

ప్రవాళికాకగుణము

మూ. ప్రవాళం కటుతిక్తోష్ణం సరం శ్లేష్మానిలాపహమ్,

వ్యా. ప్రవాళ (పొగడ) కాకము కటురసముకలిగి చేదుగనుఉష్ణముగను ఉండును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. కఫమును వాతమును హరించును.

ఆత్తిపండుగుణము

మూ. ఉదుమ్బరమధూపాన్ద్రు శోషఘ్నో లఘురూక్షణీ. ౨౨౨

వ్యా. ఆత్తిపండు మధురరసము కలిగియుండును. పాండువులను శోఫలను వారించును. లఘుగుణము కలిగినది. శరీరమును రూక్షముగ జేయును.

లోణిక శాకగుణములు

మూ. లోణికారూక్షలవణీ చక్షుష్యా సర్వదోషజిత్,
తథా లవణికాలోణౌ వచక్షుష్యౌ వరే చతౌ. ౨౨౩

వ్యా. లోణిక (పాయిలాకు) రూక్షగుణంబును లవణరసంబును కలిగియుండును. కన్నులకు హితముగ నుండును. లవణిక (ఉప్పికూర), లోణ (పుల్లపాయిలకూర), ఈ రెండును కన్నులకు హితములు కావు.

ముల్లంగిగడ్డగుణము

మూ. యద్బాలమివ్యక్తరసం కిఞ్చిత్తిక్తం సతిక్తకమ్,
తన్మూలకం దోషహరం లఘుసోష్ణం నియచ్ఛతి. ౨౨౪
గుల్మ కాస హృయ శ్వాస వ్రణ నేత్రగదామయాన్,
స్వరాగ్ని సాదోదావర్తపీనసాంశ్చ; మహత్పునః. ౨౨౫
రసే పాకేచ కటుకం ఉష్ణవీర్యం త్రిదోషకృత్,
గుదా (ర్వ)భిష్యన్దిచ స్నిగ్ధం స్విన్నం తదపి వాతజిత్. ౨౨౬
వాతశ్లేష్మహరం శుష్కం సర్వమామంత్రిదోషలమ్,

వ్యా. రసము స్ఫుటముగ తెలియక కొంచెము ఉప్పగను కొంచెము చేదుగను నుండు లేతముల్లంగి దుంపవాతాదిదోషములను హరించును. ఆయ్యది పాలికట్టిన మగును. కొంచెముగ ఉష్ణము కలిగియుండును. గుల్మమును, కాసమును, హృయమును, శ్వాసమును, వ్రణములను, నేత్రరోగములను, కంఠమున కిల్బిరోగములను, స్వరహీనమును, అగ్నిమాంద్యమును, ఉదావర్తమును, పీనసమును ఈలాటి యితరరోగముల నన్నింటిని వారించును. ఆయ్యది ముదిరియున్నచో కటువిపాకంబును, కటురసంబును, ఉష్ణవీర్యంబును, కలిగి త్రిదోషముల ప్రకోపింపజేయును. గురుత్వంబును కలిగి స్రోతస్సుల స్రవింపజేయును. దానిని ఉడికించి చెయ్యి మున్నగుస్నేహద్రవ్యములతో పక్వముచేసినచో నయ్యది వాతమును వారించును. అయ్యది యెండినచో వాతకఫముల వారించును. లేతదియైనను ముదిరినదియైనను పక్వముచేయక పచ్చిగ నున్నచో త్రిదోషముల వారించును.

గగ్గెర మున్నగువానిగుణములు

మూ. కుదేరశిగ్రుసురస సుముఖాసురిభూస్వణమ్. ౨౨౭
ఫణిజ్జా(జ్జా)ర్జకజమ్మ్యార్ప్రభృతి గ్రాహిశాలకమ్.
విదాహికటురోష్ణం హృద్యం దీపనరోచనమ్. ౨౨౮
పృచ్ఛ్రకృమిహృత్తీక్ష్ణం దోషోల్లేశహరంకిరం)లఘు.

వ్యా. నల్లగగ్గెర, మునగ, నల్లతులసి, సుముఖ (ఆడవిగగ్గెర), నల్లావాలు;, కామంచి భూరి, ఫణిజ్జక (తెల్లగగ్గెర, ఆర్జక (మటుపము), జుబిరము (కరపత్రకము), ఇవి మున్నగు వానిచే జేయబడినపచ్చడి మున్నగువ్యంజనములు విదాహికరిములు. కటురసంబును, రూక్ష గుణంబును, ఉష్ణవీర్యంబును గలిగియుండును. హృదయమునకు హితకరము. అగ్నిని దీపింపజేయును. రుచి పుట్టించును. కిన్నులసను శుక్రమును క్రిములను హరించును. మిక్కిలి తీక్ష్ణముగ నుండును. వాతాదిదోషములను వానిస్థానములనుండి వడలించును. (దోషములచె గలిగినయోకరింతల హరించును) లేలికగ జీర్ణమగును.

నల్లతులసి, ఆడవిగగ్గెర వీనిగుణములు

మూ. వాత్కృకాసశ్రమశ్వాస పార్శ్వరుక్కృమీగస్థ్యహా. ౨౨౯
సురసః; సుముఖో నాతిపి..హాగ్ని(ఘ్ని)శ్లోష్ణహా,

వ్యా. సురస (నల్లతులసి) ఎక్కిళ్లను, కాసమును, శ్రమమును, శ్వాసమును ప్రక్కనొప్పిని, శరీరమునందలి దుర్గంధమును హరించును. సుముఖము (ఆడవిగగ్గెర) కొంచెముగ తాపమును గలిగించును. విషమును శ్లేష్మమును హరించును.

పచ్చికొతిమిరిగుణము

మూ. ఆర్ద్రో(ర్ద్రి)కాతిక్త మధురా మూత్రలా న చ పిత్తకృత్. ౨౩౦

వ్యా. ఆర్ద్రిక (పచ్చికొతిమిరి) చేదుగ తీపిగ నుండును. మూత్రమును పుట్టించి వెడలించును. కొంచెముగ పిత్తమును చేయును.

వెల్లుల్లిగడ్డలగుణము

మూ. లశునోభృశతీక్ష్ణోష్ణః కటుపాకరసస్సరః,
హృద్యః కేశ్యో గురుర్వృష్యః స్నిగ్ధో రోచనదీపనః. ౨౩౧
కిలాసకుష్ఠగుల్మార్శో మేహక్రిమి కఫానిలాన్,
సహిద్రా పీనసశ్వాసకాసాన్ హన్త్యస్రపిత్తకృత్. ౨౩౨

వ్యా. లశునము (వెల్లుల్లి) మిక్కిలి తీక్ష్ణముగ నుండును. ఉష్ణవీర్యంబును కటువిపాకంబును కటురసంబును గలిగియుండును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. హృద

యమునకు మిక్కిలి వాతకరము. మెదుకుల వృద్ధినొందించును. గురుత్వము కలిగి యుండును. శుక్రమును వృద్ధినొందించును. స్నిగ్ధముగ నుండును. రుచిని పుట్టించును. అగ్నిని దీపింపజేయును. కిలాసము (తెల్లకుష్ఠము)ను, కుష్ఠములను, గుల్మమును, అరోచి రోగమును, ప్రమేహమును, క్రిములను, కఫమును, వాతమును ఎక్కిళ్లను, పీనసమును, శ్వాసకాసములను, ఈరోగముల నన్నిటిని పోగొట్టును. రక్తపిత్తమును కలిగించును.

మరియు అష్టాంగసంగ్రహమున వెల్లుల్లి విశేషగుణము లిట్లు చెప్పబడినవి:— "పత్రే సక్షారమధురం మధ్యే మధురపిచ్ఛిలం, తీక్ష్ణోష్ణం లశునం శ్రద్ధే" వెల్లుల్లి కూకు కొంచె ముప్పగను తీపుగ నుండును. మధ్యభాగమున గొంచెము మధురంబును పిచ్ఛిలంబునై యుండును. దానిగడ్డలు మిక్కిలి తీక్ష్ణంబులును ఉష్ణవీర్యంబులు నగును. అని భావము.

ఈవాక్యము ననుసరించి ప్రకృతగ్రంథమున చెప్పినతీక్ష్ణోష్ణగుణములు వెల్లుల్లి గడ్డల నుద్దేశించి చెప్పబడెనని యెరుంగునది.

నీరుల్లిగుణము

మూ. పలాండుస్తర్పణస్నాయీ శ్లేష్మతోనాతిపిత్తలః,
కఫవాతాగ్నసాం పథ్యః స్వేదేఽభ్యవహృతో తథా. 233

వ్యా. నీరుల్లి వెల్లుల్లికంటె కొంచెము లక్ష్మవగుణములు కలిగియుండును. కఫమును వృద్ధినొందించును. స్వల్పముగ పిత్తమును చేయును. కఫముచేతను వాతముచేతను కలిగిన అరోచిరోగములయందు స్వేదవిధిచేయుటకును ఆహారముగ భుజించుటకును మిక్కిలి పథ్యముగ నుండును.

ఇచ్చట నీరుల్లి కఫమును వృద్ధినొందించునదియైనను కఫారోచిరోగమున ప్రభావ ముచే పథ్యకర మని యెరుంగునది. మరియు అంత్రాంతరమున తెల్లనినీరుల్లిగుణము లిట్లు చెప్పబడినది. "స్నిగ్ధారుచిమ్యః స్థిరధాతుకారీ బలాగ్న్యనేకమేధా కఫపుష్టిదశ్చ, స్వాదు ర్గురుశ్లేష్మితపిత్తశస్తః సపిచ్ఛిలః క్షీరపలాండురుక్తః" క్షీరపలాండు (తెల్లనినీరుల్లి) స్నిగ్ధ ముగను రుచికరముగ నుండును. ధాతువులకు స్థిరత్వమును కలిగించును. బలమును, బుద్ధిని, కఫమును, శరీరపుష్టిని కల్గించును. మధురముగ నుండును. గురుత్వము కలిగియుండును. రక్తపిత్తమునందు మిక్కిలి ప్రశస్తము. జిగటగ నుండును అని యర్థము.

గృంజనగుణము

మూ. తీక్ష్ణో గృంజనకో గ్రాహీ దీపనో (పి త్తనాం) హితశ్చాన్నస్య చ,

వ్యా. గృంజనము (ఉల్లిలో నొకవిధమైనది) మిక్కిలి తీక్ష్ణముగ నుండును. మలా దులను బంధించును. అగ్నిని దీపింపజేయును. పిత్తరోగులకు హితకారి కానోపదు.

హింగుపత్రి, భూకందగుణములు

మూ. హింగుపత్ర్యా కటుఃపథ్యాఃభూకన్దస్త్వతిదోషలఃః. ౩౩౪

వ్యా. హింగుపత్రి (గారచెట్టు), దినిమూర కటురసము కలిగియుండును. పథ్యకర మైనది. పుట్టకొక్కుదోషముల వృద్ధినొందించును.

కర్జూరాదిమస్తకగుణములు

మూ. శీతలాఃశ్లేష్మలాఃవృష్యాఃమధురాఃరసపాకయోఃః,
పిత్తాని లఘ్వ్నాఃఖర్జూరనారికేళాదిమస్తకాఃః. ౩౩౫

వ్యా. ఖర్జూరపుచెట్లు టెంకాయిచెట్లు మున్నగువానిమస్తకములు (కొసలలో గర్భ మొనరుండుమోవులు) శీతలములుగ నుండును. కఫమును వృద్ధినొందించును. శుక్రపుష్టి నిచ్చును. విపాకమునందును రసమునందును మధురముగ నుండును, (ఇచ్చట ఆదిశబ్దముచేత తాటిచెట్టు, ఈతచెట్టు మున్నగువానిమోవులుగూడ గ్రహింపబడును.

శాకవర్గమున శ్రేష్ఠములైనవి

మూ. సతీనోవాస్తుకశ్చుంచుఃచిల్లీమూలకపోతకాఃః,
మణ్డూకపర్ణీజీవన్తిశాకవర్గే ప్రశస్యతే. ౩౩౬

వ్యా. సతీన (పెద్దపెసరశాకము), వాస్తుకము (చెంచలికూర), చుంచుశాకము, చిల్లి (చిలుకకూర), లేత ముల్లంగి, మండూకపర్ణి (సరస్వతియాకు), జీవంతి (పాలకూర, ఈశాకములు శాకవర్గములలో మిక్కిలి ప్రశస్తములు.

పత్రాదిశాకములలో గురుత్వతారతమ్యము

మూ. పత్రే పుష్పే ఫలే నాళే కన్దేచ గురుతాక్రమాత్,

వ్యా. పత్రశాకములు (ఆకుకూరలు), పుష్పశాకము (పూతకూరలు), ఫలశాక ములు (కాయగూరలు), నాళశాకములు (కాడలకూరలు), కందశాకములు (గడ్డ కూరలు), అను నీశాకములు వరుసగ నొకటినొకటి మిగుల గురుత్వము కలిగి యుండును. (పత్రశాకమునకంటె పుష్పశాకంబును, దానికన్న ఫలశాకంబును, అంతకన్న నాళశాకంబును, అంతకన్న కందశాకంబును గురుత్వము కలిగియుండుననుట).

"మూలకేతు విపర్యయః" అని చరకాచార్యులు చెప్పిరి కావున ముల్లంగియందు మాత్రము పైదెప్పినవరుసకు తలక్రిందుగ (కంద - నాళ - ఫల - పుష్ప - పత్రములు) గురుత్వము గలిగియుండునని తెలియునది.

అగ్రాహ్యశాకము

మూ. అసఞ్జాత రసం శుష్కరూక్షస్నిగ్ధమహోమలమ్. ౩౩౭

శాకం నాద్యాత్ తథా రాత్రౌ త్రికం తత్రయుతం తథా,

వ్యా. మధురాదిరసములు కలుగకుండుశాకంబును, ఎండినశాకంబును, మిక్కిలి రూక్షముగనుండుశాకంబును, మిక్కిలి స్నిగ్ధముగనుండుశాకంబును, పక్వముగాని శాకంబును, కోమలముగ నుండుశాకంబును, ఇట్టిశాకముల భుజింపజనదు. మరియం రాత్రి పూట తినగూడదు. మూడుకూరలు కలిపివండినది తినగూడదు. మజ్జిగతోశాకమును దినరాదు.

ఇది శాకవర్గము.

ఆవతారిక:—ఇత్తెరంగున భోజనమునకు ముఖ్యమైన శాకవర్గమునుజెప్పి పిదప "భుక్తావసానే ఫలం భుజ్యతే" అను ధర్మావచనప్రకారము భోజనాంతమున తినదగిన ఫలముల జెప్పుటకై యీక్రింద ఫలవర్గము చెప్పబడును:—

అథ ఫలవర్గః :—

ద్రాక్షపండుగుణము

మూ. ద్రాక్షా ఫలోత్తమా గ్నేష్యా చక్షుష్యా స్పష్టమూత్రలిట్,
స్వాదుపాకరసాస్నిగ్ధా సకషాయా హిమాగురుః. ౨౩౮
నివా స్త్యనిలపిత్తాస్రక్షిక్తాస్యత్వ మదాత్యయాన్,
తృష్ణా కాసజ్వర(శ్రమ)శ్వాస స్వరభేదక్షతక్షయాన్. ౨౩౯
కురుతే గుర్వీ శ్లేష్మా కఫపిత్తప్రదూషణౌ,

వ్యా. పలుదెరంగులైన పండ్లజాతులలో ద్రాక్షపండు కడుంగడు శ్రేష్ఠము. శుక్రమును వృద్ధినొందించును. కన్నులకు మిక్కిలి హితకరము. మలమూత్రములను సరళముగ జెడలించును. మధురమైన రసముకలిగి మధురముగనే విపాకముచెందును స్నిగ్ధముగనుండును. కొంచెముగ వగరురసము కలిగియుండును. శీతవీర్యముకలది. గురుత్వము కలిగియుండును. వాతము, పిత్తము, నోటిచేదు, మదాత్యయము, దప్పి, శ్వాసకాసములు, జ్వరము, (శ్రమము), స్వరభేదము, ఊరఃక్షతము, క్షయము వీనినన్నిటిని వారించును. (ఇవి తీపుద్రాక్షపండ్లగుణములు) పుల్లద్రాక్షపండు కఫపిత్తములను చెరచును.

దానిమ్మపండుగుణము

మూ. ఉద్రిక్తపిత్తా జయతి త్రిదోషా స్వాదుదాడిమమ్. ౨౪౦
పిత్తావిరోధినాత్యుష్ణం అగ్నే వాతకఫాపహమ్,
సర్వం హృద్యం లఘుస్నిగ్ధం గ్రాహిరోచనదీపనమ్. ౨౪౧

వ్యా. తియ్యనిదానిమ్మపండు పిత్తం బధికముగ నుండుత్రిదోషముల శమింప జేయును. పుల్లనిదానిమ్మపండు కొంచెము ఉష్ణమును చేయునుగాని పిత్తమునకుమాత్రము విరోధముకాదు. వాతకఫములమాత్రము హరించును. (పిత్తమును ప్రకోపమునైనను శమ మునైనను నొందించక వాతకఫములమాత్రము హరించునుట) పైజెప్పిన పుల్ల, తియ్య, దానిమ్మపండ్లు హృదయమున కనుకూలములును, చులకనగ జీర్ణమగునవియు, స్నిగ్ధంబు లును, మలమును బంధించునవియు, రుచిని బుట్టించునవియు, జఠరాగ్నిని దీపింపజేయు నవియు నగును.

ఆరటిపండు మున్నగుఫలములసామాన్యగుణము

మూ. మోచ ఖర్జూర పనస నారికేళ పరూషకమ్,
ఆమ్రాత తాళకాశ్మర్య రాజాదనమధూకజమ్, ౨౪౨
సౌవీరబదరాక్షోల ఫల్గుశ్లేష్మాతకోజ్ఝలం(ద్భవమ్),
హితామాభిషుకాక్షోడముకూలకనిరోచకమ్. ౨౪౩
ఉరుమాణం ప్రియాళంచ బృంహణం గురుశీతలమ్,
దాహక్షతక్షయహరం రక్తపిత్తప్రసాదనమ్. ౨౪౪
స్వాదుపాకరసం స్నిగ్ధం విష్టమ్భి గురుశుక్రలమ్(కృత్),

వ్యా. అరటి, ఖర్జూరము, పనస, నారికేళము (టెంకాయ), ఈదు, ఆమ్రాతకము, నల్లమామిడి (కొండమామిడి), తాటి, గుమ్మడి, పాల, ఇప్ప, సౌవీరము (కమ్మరేగు), బద రము (రేగు), ఆంకోలము (ఊడుగ) బిల్వము, ఫల్గు (కుక్కమేడి, బ్రహ్మమేడి), విరిగి వాతామము (చాగము) ఆభిషుకము, ఆక్షోటము (ఆక్రోటు) ముకూలకము, నరోచకము, ఉరుమాణము, ప్రియాళ (మొరళి), అను నీవృక్షములఫలములు అన్నియును సామాన్య ముగ శరీరపుష్టినిచ్చును, గురుత్వము కలిగియుండును. శీతవీర్యము కలిగియుండును. తాప మును, ఉరఃక్షతమును, క్షీయమును హరించును, రక్తపిత్తమును శమింపజేయును. రసము నందును విపాకమునందును మధురముగ నుండును. స్నిగ్ధముగ నుండును. మలమును బంధిం చును. గురుత్వము కలిగియుండును. శుక్రమును వృద్ధినొందించును.

టెంకాయవిశేషగుణములు

మూ ఫలంతు నారికేళస్య పిత్తఘ్నం కఫవాతకృత్. ౨౪౫
తత్కోపాలం (త్తుబొలం) మృదుతరం తస్యాగ్రపిశితంచయత్,
ఆటోపోదరశూలాన్త్ర పరికర్తవిధాయితత్. ౨౪౬
తదేవ పక్వం నిష్కర్కపాలమనిలాపహమ్,

దన్తరోగే విశేషేణ హితం తద్వాతశోణితే. ౩౪౭
మలషణ్ఢ్యయకృచ్ఛ్లేష్మం శ్లేష్మలం వాతనాశనమ్,
నారికేళఫలం స్వాదువిరూక్షం దోషలం గురు. ౩౪౮

వ్యా. టెంకాయ పిత్తమును హరించును. కఫవాతముల ప్రకోపింపజేయును. అయ్యదిలేకదిగ నుండునేని దాని లోపలిగుజ్జు మృదువుగ నుండును. అయ్యది కడుపులో నాటోపము (గాలిబిడ)ను, కడుపునొప్పిని, ప్లీహవ్రణము యందు పనిక్రమము (కోత)ను కల్గించును. టెంకాయ చక్కగ ముదిరి పండి పైచిప్పలతో సంబంధములేక వదలియున్నచో నయ్యది వాతమును హరించును. దంతరోగములయందును విశేషముగ వాతరక్తమునందును హితకరము. మలమును వృద్ధిచేయును. శుక్రమును వృద్ధినొందించును. కఫమును ప్రకోపింపజేయును వాతమును హరించును. టెంకాయ మొలకయెత్తియున్నచో మిక్కిలి మధురముగ నుండును. దోషములనన్నిటిని ప్రకోపింపజేయును. గురుత్వము కలిగియుండును.

ఈతపండు విశేషగుణము

మూ. అత్యమ్లమీషన్మధురం కషాయానురసం లఘు,
వాతఘ్నం పిత్తజననం ఆమం విద్యాత్సరూషకమ్. ౩౪౯
తదేవ పక్వం మధురం వాతపిత్తనిబర్హణమ్,

వ్యా. ఈతకాయ చక్కగ మాగక కాయగా నుండునది అధికముగ పులుపును, కొంచెముగ తీపియు, వగరు అనురసముగను కలిగియుండును. తేలికగ జీర్ణమగును. వాతమును హరించును. పిత్తమును వృద్ధినొందించును. ఆయ్యది చక్కగ మాగి పండినచో మధురమై వాతమును హరించును.

ఖర్జూరపుపండుగుణము

మూ. వాతహృత్పిత్తకృద్బీకాఖర్జూరంవాతకోష్ఠకృత్. ౩౫౦
పక్వం వా తత్ఫలం స్వాదు పిత్తశ్లేష్మప్రణాశనమ్,
దుర్జరం మూత్రలంభేదికఫన్యాధిఘ్నవృద్ధిశుక్రలమ్. ౩౫౧

వ్యా. ద్రాక్షపండును ఖర్జూరపుపండును ఈ రెండును వాతహరములుగ నున్నను కోష్ఠమున వాతమును అధికముగజేయును. (కోష్ఠమును వాతభూయిష్ఠమైన క్రూరకోష్ఠముగ జేయుననుట) ఖర్జూరఫలము పక్వమై పండినచో మధురముగనుండును. పిత్తము కఫమును రక్తమును వృద్ధినొందించును. చాలకాలమునకు కష్టముచే జీర్ణమగును. మూత్రమును వృద్ధిజేసి వెడలించును. మలమును భేదించును. కునికిపాటును కలిగించును. స్రోతస్సుల ద్రవము పుట్టించును. శుక్రమును వృద్ధిచేయును.

ఖర్జూరపుకాయగుణము

మూ. తరుణం స్వాదు శుక్రఘ్నం అగ్నిదం వాతపిత్తలమ్,
తస్య మజ్జాపి తరుణం కిఞ్చిన్మదకరం లఘు. ౩౫౭

వ్యా. ఖర్జూరపుకాయ మధురముగనుండును. శుక్రమును హరించును. జఠరాగ్నిని వృద్ధినొందించును. వాతపిత్తముల వృద్ధినొందించును. దాని మజ్జ(మోవు)యం కొంచెము మదమును కలిగించును. చుల్కనగ జీర్ణమగును.

గుమ్మడుపండుగుణము

మూ. స్నేహలం వాతపిత్తఘ్నం సస్నేహమధురం సరమ్,
మూత్రలస్వాదుపాకఞ్చ ఫలం కూష్మాణ్డజం హిమమ్. ౩౫౩

వ్యా. గుమ్మడుపండు కఫమును వృద్ధినొందించును. వాతపిత్తముల హరించును. స్నిగ్ధముగను మధురముగను చుండి శరీరమున శీఘ్రముగ వ్యాపించును. మూత్రమును వృద్ధినొందించి వెడలించును. మధురవిపాకము కలిగియుండును. శీతవీర్యముగ నుండును.

రాజాదనఫలగుణము

మూ. శకృన్మూత్రనిబన్ధఘ్నం కేశ్యం మేధ్యం రసాయనమ్,
స్నిగ్ధం స్వాదుకషాయంచ రాజాదనఫలం గురు. ౩౫౪

వ్యా. రాజాదనఫలము (చారపప్పు) మలమూత్రముల బంధమును హరించును. వెండ్రుకల వృద్ధినొందించును. మేధస్సును బలపరచును. రసాయనమై జరావ్యాధుల నివర్తింపజేయును. స్నిగ్ధంబును, మధురకషాయ రసంబులును కలిగియుండును. (దీనిని బిక్కిపప్పు అని యందురు.)

బాదముపండుగుణము

మూ. వాతామముష్ణవీర్యంతు కఫపిత్తకరం పరమ్,

వ్యా. బాదముపండు మిక్కిలి యుష్ణమైన వీర్యము కలిగి కఫముల వృద్ధి నొందించును.

మొరళిపండు, దానిపప్పు (చారపప్పు) గుణము

మూ. పరం వాతహరం స్నిగ్ధం అనుష్ణంతు ప్రియాళుజమ్. ౩౫౫
ప్రియాళు మజ్జామధురః వృష్యః పిత్తానిలాపహాః,

వ్యా. ప్రియాళు (మొరళిపండు) మిక్కిలి వాతహరము. స్నిగ్ధము, కొంచెము ఉష్ణమునుచేయును. మొరళివిత్తులలోనిపప్పు (చారపప్పు) మిక్కిలి మధురంబును శుక్ర వృద్ధికరంబును పిత్తవాతముల హరించునదియు నగును.

రేగువిత్తుల పప్పుగుణము

మూ. కోలమజ్జాగురు స్తస్వత్ తృట్ఛర్ధిశ్వాసవిచ్ఛసః. 3౫౬

వ్యా. రేగుపండులోని పప్పు పైజెప్పిన గుణములుకలిగి గురుత్వముగ నుండును. దప్పిని, వాంతులను, శ్వాసమును హరించును.

ఈడపండుగుణము

మూ. మధురం శ్లేష్మలం శీతం రుచ్యం పారేవతం గురు,
తదేవామ్లం గురూష్ణం స్యాత్ రోచన్యశ్లేష్మపిత్తలమ్. 3౫౭

వ్యా. పారేవతము (ఈడపండు) తీపి పులుపు అను రసములు కలిగియుండుటచే మధురంబును, అమ్లంబును అని రెండువిధములు.) అందు మధురముగనుండు యీడపండు శీతవీర్యంబును రుచికరంబును, గురుత్వవిశిష్టంబు నగును. అమ్లముగనుండు ఈడపండు గురుత్వంబును ఉష్ణవీర్యంబును కలిగియుండును. రుచినిపుట్టించును. కఫమును పిత్తమును వృద్ధినొందించును.

ఈడపండు భేదములను "స్యాచ్ఛమ్లం శీతమున్నంచ ద్విధాపారేవతం గురు" అని రెండువిధములుగ వాగ్భటాచార్యులు చెప్పిరి.

గజనిమ్మపండుగుణము

మూ. ఆరుకం గురునాత్యుష్ణం వాతఘ్నం నాతిపిత్తలమ్,
బృంహణం మధురప్రాయం అమ్లంతుకఫపిత్తలమ్. 3౫౮
కఫఘ్నం మధురం గ్రాహి పిత్తశ్లేష్మప్రదూషణమ్,
కషాయానురసం శీతం వృష్యం విష్టమ్భివాతలమ్. 3౫౯

వ్యా. ఆరుకము (గజనిమ్మ) దీనిపండు మధురము అధికముగనుండునది యొకటి. పులుపు అధికముగనుండునది రెండవది. సామాన్యముగ మధురముగ నుండునది మూడవది. వగరు అనురసముగ గలిగినది నాల్గవది. ఇట్టి రసభేదములచే గజనిమ్మ నాల్గు తెరంగుల నుండును. ఈవిషయము నిఘంటువున నిట్లు చెప్పబడినది:—"ఆరుకం వీరసేనంచ వీరా వీరారుకం తథా, విద్యాజ్జాతి విశేషేణ తచ్చ తు ర్విధమారుకమ్" ఆరుకము, వీరసేనము, వీరము, వీరారుకము అని గజనిమ్మ జాతిభేదముచే నాల్గువిధములు అని భావము. ఈనాల్గిటి గుణములను ప్రకృత గ్రంథకారుడు పైశ్లోకములచే వేరువేరుగజెప్పెను.)

గజనిమ్మపండు మిక్కుటముగ మధురమైనది గురుత్వము కలిగియుండును. కొంచెముగ నుష్ణమును చేయును. వాతమును హరించును. కొంచెముగ పిత్తమును చేయును. శరీరపుష్టిని కలిగించును. పుల్లగనుండు గజనిమ్మపండు కఫపిత్తముల వృద్ధినొందించును.

సామాన్యముగ మధురమైనది మలమును బంధించును. కషాయరసము (వగరు) కొంచెము కలిగి మధురముగనుండునది పిత్తకఫముల చెరచును. శీతవీర్యము కలిగియుండును. శుక్ర ముసు వృద్ధినొందించును. మలమును బంధించును. వాతమును వృద్ధిచేయును.

తుమ్మికిపండుగుణము

మూ. దాహతృష్ణాప్రవాహఘ్నం రూక్షం కర్కన్తుజంఫలమ్,
తైన్దుకం గ్రాహి మధురం కషాయం రూక్షశీతలమ్. ౨౬౦

వ్యా. తుమ్మికిపండు తాపమును, దప్పిని, హరించును. తీవ్రముగనుండు విరేచన ముల నిలిపును. రూక్షగుణము కలిగియుండును. తుమికిపండు మలమును కట్టును. మధుర ముగను వగరుగను ఉండును. రూక్షగుణంబును శీతవీర్యంబు నగును.

దంతీఫలగుణము

మూ. దన్త్యాఃకషాయ మధురం వాతలం గురుశీతలమ్,
టఙ్కం కషాయ మధురం వాతలం గురుశీతలమ్. ౨౬౧

వ్యా. దంతీఫలము (దంతినపండు), టంకమను ఫలవిశేషంబును కషాయ మధుర రసములు కలిగి వాతమును వృద్ధినొందించును. శీతవీర్యము.

వెలగపండుగుణము

మూ. కపిత్థమామం కణ్ఠ్యా (కణ్ఠ) ఘ్నం దోషలం దోషభూతిదు,
పక్వం హిద్మావమధుజిత్ సర్వం గ్రాహివిషాపహమ్. ౨౬౨

వ్యా. వెలగకాయ (పండక కాయగా నుండునది) దురదను పోగొట్టును (కంఠ మును చెరచును). వాతాదిదోషముల బ్రకోపింపజేయును. చక్కగ పండిన వెలగపండు వాతాదిదోషముల హరించును. ఎక్కిళ్లను వమనములను హరించును. వెలగకాయ యైనను పండైనను మలమును బంధించును. విషముల హరించును.

నారింజపండుగుణము

మూ. నారఙ్గ మమ్లం సుస్వాదు కషాయ గురుశీతలమ్,
వాతశ్లేష్మహరం హృద్యం విశదం భక్తరోచనమ్. ౨౬౩

వ్యా. (నారంగము (నారింజ) దీనిపండు తియ్యగను పుల్లగను ఉండుటచే మధు రామ్ల భేదములచే రెండువిధములు) ఈరెండువిధములైన నారింజపండ్లును కషాయరసము అనురసముగ నుండును. గురుత్వంబును శీతవీర్యంబును కలిగియుండును. వాతకఫముల హరించును. హృదయమునకు అనుకూలమైనది. విశదగుణము కలిగియుండును. అన్నమునై రుచిపుట్టించును.

నేరేడుపండ్లగుణము

మూ. జాంబవంగురువిష్టమ్భి శీతలం భృశవాతలమ్,
కషాయ మధురం గ్రాహి కఫపిత్తనిబర్హణమ్. ౩౬౪
(సఙ్గ్రాహి మూత్రశకృతోః అకర్ణ్యం కఫపిత్తనుత్,)

వ్యా. నేరేడుపండు గురుత్వము కలిగియుండును. స్తంభనకరము. శీతగుణంబును వీర్యంబును కలిగినది. వాతమును మిక్కిలి ప్రకోపింపజేయును. కషాయ(వగరు) మధుర (తీపియు)ములు కలిగియుండును. విరేచనముల కట్టును. కఫపిత్తముల హరించును. (మల మూత్రములను నిరోధించును. కంఠమునకు హితముకాదు. కఫపిత్తముల హరించును).

క్షీరవృక్షఫలములగుణము

మూ. క్షీరవృక్షఫలం స్వాదు కషాయం గురుశీతలమ్,
వాతలం కఫపిత్తా సృఙ్మేహాతీసారనాశనమ్. ౩౬౫

వ్యా. రావి, అత్తి, జువ్వి, మట్టి ఇవి క్షీరవృక్షములు; వీనిపండ్లు తీపియు వగరును గురుత్వంబును శీతవీర్యంబును కలిగియుండును. వాతమును వృద్ధినొందించును. కఫమును, పిత్తరక్తమును, ప్రమేహములను, అతిసారమును హరించును.

మామిడికాయ పండు వీనిగుణము

మూ. వాతపిత్తాస్రకృద్బాలం బద్ధాస్థికఫపిత్తకృత్,
గుర్వామ్లం వాతజిత్పక్వం స్వాద్వమ్లం కఫశుక్రకృత్. ౩౬౬
సహాకారరసోహృద్యః సుగన్ధిః (సురభిః) భక్తరోచనః,
ఆమ్రస్య మజ్జా కృమికృత్ గ్రాహీ స్వాదుకషాయకః. ౩౬౭

వ్యా. లేతమామిడికాయ (విత్తుబట్టకుండునది) వాతమును పిత్తరక్తమును వృద్ధి నొందించును. ముట్టెపట్టినది కఫపిత్తముల వృద్ధిచేయును. చక్కగపండినమామిడిపండు గురుత్వము కలిగియుండును వాతమును హరించును. మధురముగను పుల్లగను ఉండు మామిడిపండు కఫమును శుక్రమును హరించును. తియ్యమామిడిపండు హృదయమునకు హితకరము. మంచిపరిమళముకలిగి యన్నమునందు రుచిని బుట్టించును. మామిడిపండు తెంకలోనిపప్పు క్రిములను కలిగించును. విరేచనముల బంధించును. తీపియు వగరును కలిగియుండును.

పేలసామ్లగుణము

మూ. పేలసామ్లం కషాయోష్ణం రూక్షం వాతకఫాపహమ్,
బాలం తద్వాతపిత్తఘ్నం పిత్తఘ్నం వత్సరోషితమ్. ౩౬౮

వ్యా. వేతసామ్లము (పుల్లపుల్లచిలి) కషాయరసంబును ఉష్ణవీర్యంబును రూక్ష గుణంబును కలిగియుండును. వాతకఫములు హరించును. అయ్యది లేతదిగనుండునేని వాత పిత్తములు హరించును. సంపక్వకాలముగడచినది పిత్తమునుమాత్రము హరించును.

చింతపండుగుణము

మూ. లఘూష్ణం గ్రాహితిన్త్రిణ్యాః ఫలం బీజస్తు జన్తుకృత్,
తిన్త్రిణీ కఫలాత్కిఞ్చిత్కిఞ్చిదూనం కోలామ్లజంగుణైః. ౩౬౯

వ్యా. చింతపండు లఘుగుణంబును ఉష్ణవీర్యంబును కలిగియుండును. విరేచనముల బంధించును. చింతవిత్తనములు జంతువుల కలిగించును. పుల్లనిరేగుపండు చింతపండుకంటె కొంచెము తక్కువయైనగుణములు కలిగియుండును.

అష్టాఙ్గసంగ్రహమున చింతపండుగుణము లిట్లు చెప్పబడినవి:—"వృక్షామ్లం గ్రాహి రూక్షోష్ణం లఘురోచనదీపనమ్. వాతశ్లేష్మహరం కిఞ్చిదూనం కోలామ్లజం తతః" చింతపండు పైపైపుల్లనరూక్షాదిగుణములేగాక రుచికరంబును అగ్నిదీపనంబును నగును. కఫ వాతముల హరించును. కొండమామిడి చింతపండుకన్న కొంచెము తక్కువయైనగుణములు కలిగియుండును. అని భావము.

మారేడుపండు, కాయలగుణములు

మూ. గుర్వగ్నిదోషకృద్బిల్వం దోషలంపూతిమారుతమ్,
పక్వం; బాలం పున స్తీక్ష్ణం పిత్తలం లఘుదీపనమ్. ౭౭౦
వాతశ్లేష్మఘ్నముష్ణంచ;స్నిగ్ధం గ్రాహ్యభయం పరమ్,

వ్యా. మారేడుపండు (పండినది) గురుత్వముకలిగి కష్టముచే జీర్ణమగును. జఠరాగ్నిని చెరిచి యూకలిని మాడగింపజేయును. వాతాదిదోషములను వృద్ధినొందించును. దుర్గంధముగ నపానవాతమును వెడలించును. మారేడుకాయ (పండనిది) తీక్ష్ణముగనుండును. పిత్తమును వృద్ధినొందించును. లేలికగ జీర్ణమగును. జఠరాగ్నిని దీపింపజేయును. వాతకఫముల హరించును. ఉష్ణవీర్యంబును కలిగియుండును. పండును కాయయు (ఈరెండును) విరేచనముల కట్టును.

చేమపండు, వేపపండు, వీనిగుణము

మూ. క్షారోష్ణామ్లగురుస్నిగ్ధం వాతలం దృగ్ఘ్నమగ్నికృత్. ౭౭౧
ఫలం వేత్రస్య నిమ్బస్య పిత్తశ్లేష్మహరం పరమ్,

వ్యా. చేమపండు క్షారముగను, ఉష్ణముగను, పులుపుగను, గురువుగను, స్నిగ్ధముగను ఉండును, వాతమును వృద్ధినొందించును. దృష్టిని చెరచును. జఠరాగ్నిని వృద్ధినొందించి యూకలిబుట్టించును. వేపపండు పిత్తకఫముల హరించును.

జమ్మిపండు మున్నగువానిగుణములు

మూ. శమ్యాః గురూష్ణం కేశఘ్నం రూక్షం పీలుఫలం పిత్తలమ్. ౨౭౨
కఫవాతహరం భేది ప్లీహార్శః క్రిమిగుల్మజిత్,
సతిక్తం స్వాదుయత్పీలునాతూష్ణం తత్త్రిదోషజిత్. ౨౭౩
అస్వాదల్పాన్తరగుణమైఙ్గుదం సవికఙ్కతమ్,
పనసస్యఫలం తృష్ణాశ్లేష్మనిబర్హణమ్. ౨౭౪

వ్యా. జమ్మిపండు గురుత్వంబును ఉష్ణగుణంబును కలిగియుండును. తలవెండ్రుకల నూడించును. రూక్షగుణము కలిగియుండును. పీలు ఫలము (వరగోగుపండు) పిత్తమును వృద్ధినొందించును. కఫవాతముల హరించును. మలమును భేదించును. ప్లీహము, అర్శస్సు, కృమిరోగములు, గుల్మము, ఈరోగముల హరించును. కొంచెము చేదుగను మధురముగను ఉండుపరగోగుపండ్లు కొంచెముగ నుష్ణమును జేయును. త్రిదోషముల హరించును. గార పండును, పుల్లవెలగపండ్లును కొంచెమించుమించుగ నీగుణముల గలిగియుండును. పనస పండు దప్పిని శ్లేష్మకఫములను హరించును.

మాదీఫలములగుణము

మూ. త్వక్తిక్తకటుకా స్నిగ్ధా మాతులుఙ్గస్య వాతజిత్,
బృంహణం మధురంమాంసం వాతపిత్తహరం గురు. ౨౭౫
లఘుతిక్తహరం (తత్కేసరం) కాసశ్వాసహిక్కామదాత్యయాన్
ఆస్యశోషానిలశ్లేష్మవిబన్ధచ్ఛర్దిరోచకాన్. ౨౭౬
గుల్మోదరార్శఃప్లీహాని మన్దాగ్నిత్వం చ నాశయేత్.

వ్యా. మాతులుంగము (మాదీఫలము)యొక్కచర్మము చేదును కారమునుకలిగి స్నిగ్ధముగ నుండును. వాతమును హరించును. మాదీఫలమలమాంసము (గిజరు) మధురమై శరీరమునకు పుష్టిని కలిగించును. వాతపిత్తములను హరించును. గురుత్వము కలిగియుండును. మాదీఫలములకేసరములు లఘుత్వముకలిగి కాసశ్వాసములను, ఎక్కిళ్లను, మదాత్యయమును హరించును. ఆస్యశోష (నోరెండుట)ను, వాతకఫములను, మలమూత్రాది బంధమును, వాంతిని, అరోచకమును, గుల్మమును, ఉదరమును, అర్శోరోగమును, ప్లీహరోగమును, అగ్నిమాంద్యమును వీసినన్నిటిగూడ హరించును.

జీడిపండుగుణము

మూ. భల్లాతకస్య త్వఙ్మాంసం బృంహణం స్వాదుశీతలమ్. ౨౭౭
తదస్థ్యగ్నిసమం మేధ్యం కఫవాతహరం పరమ్,

వ్యా. జీడిపండుయొక్క చర్మంబును గింజరును శరీరమునకు పుష్టిని కలిగించును. మధురరసంబును శీతవీర్యంబును కలిగియుండును. జీడివిత్తులు నిష్పావలె మిక్కిలి తీక్ష్ణమై యొడలిపైన బొబ్బలుగలిగించి పుండుచేయును. బుద్ధికిచాలహితకరము; కఫవాతముల ముఖ్యముగ హరించును. (ఇచ్చట 'అగ్నిసమం' అనుచోట చిత్రమూలమునకు సమానమైనగుణము కలది యనియు నర్థముచేయుట సమంజసముగ నున్నది).

పూతినీఫలగుణము

మూ. పిచ్ఛిలం స్వాదు తిక్తోష్ణం విసర్పిఘ్నం కఫాపహమ్. ౨౭౮
పూతినీఫలమస్యాస్థిక్రిమికృద్రోచనం హితమ్,

వ్యా. పూతినీఫలము (పూతినపండు) పిచ్ఛిలముగను, మధురతిక్తరసములు కలిగినదిగను, ఉష్ణవీర్యముగను ఉండును. విసర్పమును, కఫమును హరించును. దానివిత్తులు క్రిములను కలిగించును. రుచిని పుట్టించును. మిక్కిలి హితకరమైనది.

మూ. నిదాఫలం పిత్తకరం తద్వత్తద్గౌరుకీఫలమ్, ౨౭౯
కషాయమధురం తీక్ష్ణం వాతలం కఫపిత్తజిత్,

వ్యా. నిదా (?) ఫలము పిత్తమునుజేయును జిబిలికపండు అటులనే కషాయరసముతోగూడిన మధురరసము కలిగియుండును. తీక్ష్ణగుణముకలది. వాతమును జేయును కఫపిత్తముల జయించును.

ఓకపండుగుణము

మూ. ఆమ్లం తిక్తాహృద్యం పిత్తకృత్కరమర్దకమ్. ౨౮౦
మధురం కరమర్దం స్యాత్ తృష్ణాతిక్తాస్యనుత్ లఘు,

వ్యా. కరమర్దకము (ఓకపండుఁకలివిపండు) పుల్లనిది నోటిచేదును పోగొట్టును. హృదయమున కనుకూలమైనది. పిత్తమును కల్గించును. తియ్యని (తీపికల) ఓకపండు దప్పిని నోటిచేదును పోగొట్టును. తేలికగ జీర్ణమగును.

నిమ్మపండుగుణములు

మూ. రోచనో దీపన స్తీక్ష్ణః సుగన్ధిర్ముఖశోధనః. ౨౮౧
మదహార్వ (కరో)హారోహృద్యః వమిఘ్నో భుక్తవాసదః,
తృష్ణాశూలవిబన్ధఘ్నః ఛర్దిశ్వాసహరో గురుః. ౨౮౨
జమ్బీరః కఫవాతఘ్నః క్రిమిహా భక్తరోచనః,
వాతాహతం దంతశఠం గురూష్ణం కఫపిత్తనుత్. ౨౮౩

వ్యా. నిమ్మకాయ రుచిని బుట్టించును. జఠరాగ్నిని దీపింపజేయును. శీతమువ నుండును. మంచిపరిమళమును కల్గించును. నోటిని శుభ్రపరచును. మద్యాదులచే గల్గిన మదము (తిక్క)ను హర్షమును హరించును. హృదయమున కనుకూలమైనది. వాంతుల బోగొట్టును. భుజింపబడిన యాహారమును యుక్తమైనస్థితి నుంచును. దప్పిని, శూలలను, మలబంధమును హరించును. వాంతులగల్గించు శ్వాసమును హరించును. గురుత్వము కలిగి యుండును. జంబీరము (తీయనిమ్మపండు) కఫవాతములను, క్రిములను హరించును. అన్నమునై రుచిబుట్టించును. వేరొకవిధమైన నిమ్మపండు గురూష్ణగుణముల గలిగియుం డును. కఫపిత్తముల హరించును.

మూ. సూర్యాఫలస్తు మధురామ్లమనుష్ణవీర్యం
తృష్ణావిదాహశమనం క్రిమికృత్పరం స్యాత్,
పుచ్ఛాఫలం సమధురం క్రిమికృత్కషాయం
పిత్తఘ్నమభ్రకజరం రసబన్ధకారి. ౨౨౪

వ్యా. తుమ్మకిపండు కొంచెము పులుపుతోగూడిన తీపురసముగలది. శీతవీర్యముగలది. దప్పి, మంట వీనిని పోగొట్టును. క్రిములను బుట్టించును. సరగుణము కలది. కారుమినుము పండు తీపు వగరు రుచులుకలిగి క్రిములను కలిగించును. పిత్తమును హరించును. అభ్రక మును బూరణముచేయును. మఱియు రసమును బంధించుట కుపయోగించును.

ఫలవర్గములో నుత్తమములు అధమములు

మూ. దాడిమామలకం ద్రాక్షా ఖర్జూరం సపరూషకమ్,
రాజాదనం మాతులుఙ్గం ఫలవర్గే ప్రశస్యతే. ౨౨౫
ఫలానామవరం తత్ర లకుచం సర్వదోషకృత్,

వ్యా. దానిమ్మపండ్లు, ఉసిరికపండ్లు, ద్రాక్షపండ్లు, ఖర్జూరపుపండ్లు, చిట్టీకపండ్లు, మొరళిపండ్లు, మాదీఫలములు, ఇవియన్నియు పైజెప్పినఫలములలో నుత్తమములు. కమ్మ రేగుపండు పండ్లజాతిలో నధమము. ఇయ్యది దోషముల నన్నిటిని ప్రకోపింపజేయును.

వర్జనీయఫలములు

మూ. శిశిరార్కాశనివ్యాళక్రిమిక్లిష్టమదేశజమ్. ౨౨౬
అకాలసమ్భవం క్లిన్నం పురాణం చ త్యజేత్ఫలమ్,
ద్రాక్షావివర్జితం శుష్కం తథామం బిల్వవర్జితమ్. ౨౨౭

వ్యా. మంచుచేతను, సూర్యునివేడిచేతను, పర్వము మున్నగు క్రూరజంతువులచేతను, పురుగులచేతను, వీనిసంబంధముచే నొడినపండ్లును, యుక్తముకానిదేశమున పుట్టినపండ్లును

ఆకాలమున ఫలించినపండ్లును (ఏదినుసుపండ్ల కేదికాలమో దానినివిడచి యితరకాలమున ఫలించినపండ్లనుట), కుళ్లినపండ్లును, ప్రాకబడినపండ్లును గ్రాహ్యములు కావు. (కావున అట్టి దుష్టఫలముల భుజింపందగదు) మరియు ద్రాక్షపండ్లుతప్ప తక్కినఫలములు ఎండినచో నవి గ్రాహ్యములుగావు. మారేడుదక్క తక్కినఫలము లెవ్వియైన పండకున్నచో నవియంను గ్రాహ్యములుకావు. (ద్రాక్షపండ్లు ఎండినదియు, బిల్వఫలము పండకుండునదియు గ్రాహ్యములు. ఈరెండుదక్క తక్కినఫలములు ఎండినను, పండకుండినను గ్రాహ్యములు కావు అని భావము.)

ఇది ఫలవర్గము సమాప్తము.

జలవర్గః :—

అవతారిక:—"అనుపానం కరోత్యూర్జాం తృప్తిం వ్యాప్తిం దృఢాగ్నితామ్, అన్నసన్ధాత్శైథిల్యవిక్లిత్తిజరణాని చ" అను వాగ్భటవచనప్రకారము భుజించునపుడు జలమును అనుపానముగజేసినచో మనస్సంతోషంబును తృప్తియు మున్నగుగుణములకలిగి భుజింపబడినయాహారము శిథిలమై తేలికగ జీర్ణమగునని తెలియుచున్నదిగాన భోజనమునకు ముఖ్యములైన ధాన్యశాకఫలవర్గములజెప్పి, పిదప అట్టియాహారమునకు గుణోత్తేజనమును గలిగించుజలవర్గము ఈక్రింద చెప్పబడుచు.

ఐంద్రోదకము, దానిగుణము

మూ. జలమేకవిధం సర్వం పతత్యైన్ద్రం నభస్థలాత్
తత్పత త్పతితంచైవ దేశకాలావపేక్షతే. అలా
ఖాత్పతితోనువాయ్వాదిస్పృష్టం కాలానువక్తిభిః,
శీతోష్ణస్నిగ్ధరూక్షాద్యైర్యథాసన్నం మహాగుణైః. అర్కా

వ్యా. నానావిధములగు నవాంతరభేదములుగల జలమంతయు జాతిచే నొకటే యగును. అయ్యది యింద్రునిచే ప్రేరేపింపబడి యూకసమునుండి పుడమికి దిగునుగాన ఐంద్రమనబడును. మరియు నాజలము దివమునుండి పుడమింబడుచుండునదియు పడి పదియు జాంగలాదిదేశములను, గ్రీష్మాదికాలములను అపేక్షించును. ఆకసమునుండి పడుచుండుజలము ఆయాకాలము నసువర్తించు చంద్రునిచేతను గాలిచేతను సూర్యునిచేతను స్పృశింపబడి, శీతము ఉష్ణము స్నిగ్ధము రూక్షము మున్నగుగుణముల కలిగియుండును. భూమిపైబడినజలము ఆభూమి కెట్టిగుణములు (శీతోష్ణస్నిగ్ధరూక్షాదిగుణములు) కలిగి యుండునో, ఆభూమిపైబడిన జలమునకు నట్టిగుణములే కలిగియుండును.

(ఆకసమునుండి క్రిందికిదిగుచుండుజలము అవ్యక్తరసంబును నిర్గుణంబుకై యున్నను శీతాదికాలముల ననుసరించియుండు చంద్రసూర్యవాతసంబంధమునంజేసి అట్టిగుణముల గలిగియుండును. భూమిపయింబడినది భూమికి శీతాదిగుణములు కల్గునిధమున దానిపయిం బడిన జలముగూడ అట్టిభూమి సంబంధమునంజేసి శీతోష్ణాదిగుణవిశేషములు కలిగియుండు నని భావము.)

ఉదకభేదములు

మూ. తద్భౌమం ధారతౌషారే కారకం హైమమిత్యపి,
భౌమం తదుద్భగతం తత్ర ధారం గఙ్గాసముద్రజమ్. ౨౯౦

వ్యా. వైజెప్పిన నామాన్యజలము భౌమము, ధారము తౌషారము, కారకము, హైమము నని భేదములుగలిగియుం; అందు భూమియందుండునది భౌమజలము. గంగానది వలనను సముద్రమువలనను ధారగా మబ్బునుండి వెడలినది ధారజలము (అత్తిచెట్టు మున్నగు వానినుండి బిందువులుగ స్రవించునది తౌషారము. ఉదయకాలమునందలి మంచునీళ్లును తౌషారము వడగండ్లజలము కారకము. మంచుగడ్డసీళ్లు హైమము.) (''యాభిరాదిత్యస్త పతి, తాభిః పర్జన్యో వర్షతి'' అనుశ్రుతిప్రమాణముచే వేసవికాలమున రవి భూమి యందలిజలము నాకర్షించి యాజలమునే మేఘములమూలముగ వర్షించునని తెలిసెడి. ఆయ్యది ధారవలన కల్గునదికావున ధార మనబడును. అందు గంగోదకమును పీల్చి దానినే ధారారూపముగ వర్షించిన గాంగ మనబడును. సముద్రోదకమును పీల్చి ధారగ వర్షించి నచో సాముద్ర మనబడునని భావము.)

గంగోదకము, దానిగుణము

మూ. గఙ్గామ్బుజీవనం హృద్యం శ్లోదిబుద్ధిప్రబోధనమ్,
తస్వవ్యక్తరసం మృష్టం శీతం లఘ్వమృతోపమమ్. ౨౯౧
సూరోద్ధృతప్రయుక్తత్వాత్ లఘువాతకఫాపహమ్,
శైత్యజీవనసౌమ్యత్వైః పిత్తరక్తవిషార్తిజిత్. ౨౯౨
యేనాభివృష్టమతులం శాల్యన్నం రాజతస్థితమ్,
అక్లిన్నమవివర్ణం చ తత్తోయం గాఙ్గం.....,

వ్యా. అట్టి గంగోదకము శరీరబలమును కలిగించును. హృదయమునకు చాల హిత కరము. ఆహ్లాదమును కలిగించును. బుద్ధికి వికాసమును కలిగించును. తేలికగా నుండును. స్ఫుటముగాని రసము కలిగియుండును. పరిశుద్ధమైనది. స్వర్గముచేతను వీర్యముచేతను శీతమైనది. చులకనగ జీర్ణమగును. అమృతమునుబోలె త్రిదోషముల సమస్థితినుంచి ని

బాధను హరించును. మరియు నయ్యది సూర్యునిచే నాకర్షింపబడి వర్షింపబడినది యగుటం జేసి మిక్కిలి తేలికయై విశేషముగ వాతకఫముల హరించును. శీతగుణముగలిగి బలకరమై సౌమ్యగుణం బగుటంజేసి పిత్తరక్తమును విషముచే గలిగినబాధను నివర్తింపజేయును.

పరియన్నమును వెండిపాత్రములో నునిచి యేవర్షాచారోదకమును అందుబోసి నచో నాయన్నము నిర్మలమై వర్ణముచెడక అన్నము చెడకుండునో అట్టిబలము గాంగో దకమని యెరుంగునది.

సాముద్రోదకము, దానిగుణము

మూ. .....అన్యథా. ౨౯3

సాముద్రం: తన్న పాతవ్యం మాసాదాశ్వయుజాద్వినా,

వ్యా. పైజెప్పినలక్షణములకన్న విరుద్ధలక్షణములు కలిగినది సాముద్రోదకము. (ఏయుదకమును బోసినచో వెండిపాత్రమున నుండు పరియన్నము వివర్ణమై చెడిపోవునో అయ్యది సాముద్రజలమనుట). అట్టి సాముద్రజలమును ఆశ్వయుజమాసమునందుతప్ప యితరమాసములయందు పానముచేయంజనదు. (ఆశ్వయుజమాసమునందుమాత్రము పైజెప్పినసాముద్రోదకము పథ్యకర మనుట.)

మూ. యేన కేనాపి(యేనహి) వాతేన వారి ముఞ్చతి వాసవః. ౨౯౪

తేన తేన హి దోషస్పృక్ స్పృశ్యతే తద్గుణేన చ,

వ్యా. సామాన్యముగ గాలిసంబంధముచే మేఘము వర్షించును. అట్టియెడ మేఘము ఎట్టిగాలిసంబంధముచే వర్షించునో అట్టిదోషమును గుణంబును ఆవానసీళ్లకు కలిగియుండుమం. (గాలి దుష్టములైన విషాదులసంబంధము కలిగియుండినచో గాలి యోగవాహి (ఎట్టివస్తువుతో సంబంధముకల్గునో ఆవస్తువుయొక్కగుణాదులు కలిగియుం డును) కావున అట్టివిషాదులయందలి చెడ్డగుణములు కలిగియుండును: అట్టిగాలియొక్క స్పర్శములకలిగిన వానసీళ్లు ఆగాలియొక్కదోషంబులును దుష్టగుణంబులును కలిగి యుండును. ఇత్తెరంగునసే మంచిగుణంబులును గాలియొక్కగుణభేదములబట్టి వాన సీళ్ల యందును సంక్రమించును).

జలమునకు ఋతువిశేషములగల్గు రసవిశేషములు

మూ మధురంశీ క్తమధురం కషాయమధురం తను. ౨౯౫

త్రిదోషళం త్రిదోషఘ్నం హేమన్తాదిషుతత్క్రమాత్,

వ్యా. హేమంతఋతువునందలి జలము మధురముగ నుండును. శిశిరఋతువునందు చేదుగను మధురముగను ఉండును. వసంతఋతువునందు వగరును తీపియు కలిగియుం

డును. గ్రీష్మఋతువున లేలికగ నుండును. వర్షఋతువునందలి జలము త్రిదోషముల ప్రకోపింపజేయును. శరదృతువునందలి జలము త్రిదోషముల వారించును. ఇత్తెరంగున ఋతుభేదముచే వర్షోదకగుణము మారుచుండును.

వర్షజలమునకు ఋతుభేదముచే గల్గుగుణవిశేషములను చరకాచార్యు లిట్లుపదే శించిరి:—"ఋతావృతా విహ ఖ్యాతాః సర్వప్రాణ్యనుసోగుణాః, ఈషత్కషాయమధురం సునూక్ష్మం విశదం లఘు, ఆరూక్షమనభిష్యన్దిసర్వం పానీయముత్తమమ్, గుర్వభిష్యన్ది పానీయం వార్షికం మధురం నవమ్, తనులఘ్వనభిష్యన్ది ప్రాయశ్శరది వర్షతి, తత్తు యే సుకుమారాస్స్యుః స్నిగ్ధభూయిష్ఠభోజనాః, తేషాం భోజ్యే చ భక్ష్యే చ లేహ్యే పేయే చ శస్యతే, హేమన్తే సలిలం స్నిగ్ధం పుష్యం బలహితం గురు, కిఞ్చిత్తతో లఘుతరం శిశిరే కఫవాతజిత్, కషాయమధురం రూక్షం విద్యాద్వాసన్తికం జలమ్, గ్రైష్మకం త్వనభిష్యన్ది రూపమిత్యేష నిశ్చయః" వర్షోదకము ప్రతిఋతువునందును గుణములు మారుచుం డును. వర్షజలము సామాన్యముగ కొంచెముగ వగరుతోగూడిన తీపికలిగి సూక్ష్మవిశదలఘు గుణములు కలిగి, రూక్షముగాక స్నిగ్ధత్వమును కలిగించకయుండినచో నయ్యది సర్వోత్తమము. వర్షర్తువునందు భారముకలిగి స్నిగ్ధత్వముల ద్రవింపజేయునదియు, మధు రంబును, క్రొత్తదియు నైనజలమును వర్షించును. శరదృతువునందు మిక్కిలి లేలికయై సూక్ష్మమైనజలమును ప్రాయికముగ వర్షించును. ఈజలము స్నిగ్ధత్వమును కలిగిం చదు. ఈజలము మిక్కిలి సుకుమారులకును, స్నిగ్ధపదార్థముల విశేషముగ భుజించువారి కిని, భక్ష్యభోజ్యపేయ లేహ్యపానీయాదులయందు విశేషముగ నుపయోగింపందగియుం డును. హేమంతఋతువునందు స్నిగ్ధంబును, శుక్రవృద్ధికరంబును, బలకరంబును, భారము గలిగినదియు నగుజలమును వర్షించును. ఆంతకన్న కొంచెము లేలికయైనజలమును శిశి రఋతువున వర్షించును. ఆయ్యది కఫవాతముల జయించును. కషాయమధురరసములును, రూక్షగుణంబును కలిగినజలమును వసంతఋతువున వర్షించును. గ్రీష్మఋతువున జలము స్నిగ్ధత్వముల ద్రవింపజేయకుండును. ఇత్తెరంగున ఋతుభేదముచే గుణములు వర్షోదకము నకు మారుచుండు నని భావము.

గాంగోదకోత్పత్తికాలము

మూ. గాఙ్గమాశ్వయుజే మాసి ప్రాయో వర్షతి దేవరాట్. ౨౯౬
స్వాత్యాం పయోదనిర్ముక్తం లఘుపథ్యతరం మతమ్,

వ్యా. ఇంద్రుడు ప్రాయికముగ నాశ్వయుజమాసమునందు గాంగోదకమును వర్షించును. సూర్యుడు స్వాతీగతుడై యుండునపుడు మేఘములనుండి విడువబడినజలము మిక్కిలి లేలికయై పథ్యతరముగ నుండును.

పాకార్హమైనజలము

మూ. హిమధాతుశిలాపృష్ఠవస్త్రాదిభ్యశ్చ్యుతం జలమ్. ౨౯౭
హేమమృణ్మయపాత్రస్థం రత్నైర్భిన్నమణిప్రభమ్,
ససుగన్ధగుణోపేతం స్పృష్టమర్కేన్దుమారుతైః. ౨౯౮
విధినా వక్ష్యమాణేన వాసితం తత్సదా భజేత్,
తదభావే తు భూయిష్ఠమాన్తరిక్షౌసుకారియత్. ౨౯౯

వ్యా. మంచునుండియు, పర్వతములయందలి ధాతువులనుండియు, రాళ్లనైనుండియు, వస్త్రములనుండియు వారినయుదకమును బంగరుపాత్రమునందైనను, మట్టికుండయందైన నుంచి పగిలినమణినిబోలె స్వచ్ఛముగ నుండుజలమును పచ్చకప్పురము పట్టివేరు మున్నగుసుగంధద్రవ్యములచే పరిమళింపజేసి, సూర్యునిచేతను చంద్రునిచేతను గాలిచేతను స్పర్శము కల్గునట్లుంచి, క్రింద "శుచిపృథ్వీస్థలే—సర్వరోగజిత్" (౩౦౩-౩౦౬) అను గ్రంథముచే జెప్పంబడువిధిప్రకారము పటిలముగ నుంచబడినజలమును ఎల్లప్పుడు నుపయోగింపదగును. పైజెప్పినగాఙ్గోదకము దొరకనినాడు ఆంతరిక్షోదకముతో సమానమైనజలము నుపయోగింపగును.

జలమునకు భూమిభేదమున గల్గురసభేదము

మూ. శ్వేతే కషాయం తత్ స్వాదుకృష్ణే తిక్తఞ్చ పాణ్డురే,
నీలేకషాయమధురం దేశే లవణమూషరే. ౩౦౦
సౌరం కపిలే మిశ్రం మిశ్రే చామ్బుగుణాధికే,
మధురం లవణామ్లం తు భవేదమ్బుగుణాధికే. ౩౦౧
తేజోఽధికే తు కటుకం కషాయం పవనాధికే,
దివ్యానుకారీత్వవ్యక్తరసత్వాత్ ఖగుణాధికే. ౩౦౨

వ్యా. తెల్లనిభూమియందుండుజలము వగరుగలిగియుండును. నల్లనిప్రదేశమునందలి జలము తీపికలిగియుండును. పాండువర్ణముకలప్రదేశమునందలిజలము చేదుగనుండును. నీలవర్ణముగనుండుస్థలమునందలి యుదకము వగరును తీపియు కలిగియుండును. చౌటిమట్టి ప్రదేశమునందుజలము ఉప్పగనుండును. కపిలవర్ణమైనస్థలమునందలియుదకము పుంచెము ౹౹రము (కారము) కలిగియుండును. పైజెప్పినవర్ణములతో రెండేసిమూడేసిరంగులు మిశ్రముగ నుండుస్థలమునందలిజలము ఆయావర్ణములకు ప్రత్యేకముగ జెప్పిన రెండేసిమూడేసి రసములు మిశ్రముగ గలిగియుండును.

మరియు (పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము, అను పంచభూతములగుణములన్నియు భూమికి కలవు, కాని వానిలో నొక్కొకచోట నొక్కొకభూతము

యొక్కగుణ మధికముగ నుండును. అందు) జలగుణ మధికముగగలభూమియందలి జలము మధురముగ నుండును. భూమిగుణాధికమైన భూమియందలియుదకము ఉప్పును పులుపును కలిగియుండును. తేజోగుణ మధికముగ నుండుభూమియందలిజలము కటురసము కలిగి యుండును. వాయుగుణ మధికముగనుండుజలము కషాయరసము కలిగియుండును. ఆకా శము అవ్యక్తగుణము కావున అట్టి యాకాశాంశ మధికముగ నుండుజలము దివ్యోదక మునుబోలె నవ్యక్తరసమై యుండును.

జలమునుంచవలసినపద్ధతి

మూ. శుచిపృథ్వ్యసితే శ్వేతదేశేఽర్కపవనాహతమ్,
ఆకాశశ్యామమ్బునో వాపి గుణభూయిష్ఠయా మృదా. 303
నిర్మితైరంగుళఘునైః ద్విచత్వారింశదున్నతైః
మధ్యేసమం సమాలక్ష్య త్రిచత్వారింశదఙ్గులైః. 304
వకుళస్య ఫలాకారైః స్నిగ్ధనీరన్ధ్రనిర్మితైః,
బిలే సైకతగర్భే వా మూలే కుమ్భ్యర్నివేశితైః. 305
ఆన్తరిక్షసమం పీతం వాతపిత్తకఫాపహమ్,
స్నిగ్ధం శీతం లఘు స్వచ్ఛం చక్షుష్యం ముఖరోగజిత్. 306

వ్యా. ఆకాశగుణమైనను ఉదకగుణమైనను అధికముగగల భూమియందలి మట్టిని దెచ్చి యామట్టిచే నొక అంగుళపరిమితమైనపునంబును, నలువదిరెండంగుళములపరిమితికల యెత్తును, మధ్యభాగమున వంకరటింకరగాక సమమై నలువదిమూడంగుళముల విస్తీర్ణంబును కలిగి, పొగడకాయనుబోలె గుండ్రనైన యాకారముకలిగి, నున్నని మెరపుగలిగి, అణు మాత్రమైనను సందులేక నిర్మలముగ నుండునట్లు కుండలను చేయవలెను. పరిశుద్ధమై విశాలముగ నలుపుతెలుపురంగులుకలిగిన ప్రదేశమున సూర్యరశ్మియు గాలియు అడ్డము లేక సోకుచుండుశుభ్రమైనజలమును పైజెప్పినరీతిగ విధ్దముచేయబడిన కుండలచే గ్రహిం చునది. పిచప గుంతలత్రవ్వి యందు మంచి యినుకనుబోసి పైజెప్పినసీళ్లకుండలను పదిల ముగ నుంచునది. ఇత్తెరంగున నుంచబడినజలము అంతరిక్ష (భూమిపైబడకమునుపు వర్ష ధారలనుండి గ్రహింపబడిన) జలమునకు సమానగుణములు కలిగియుండును. ఆజలమును పానముజేసినచో వాతపిత్తకఫముల హరించును. అయ్యది స్నిగ్ధంబును శీతంబును లేలిక యైనదియు స్వచ్ఛంబుగై యుండును. నేత్రములకు మిక్కిలి హితకరము. నోటియందు కల్గురోగముల నన్నిటిని జయించును.

హంసోదకము

మూ. తప్తం తప్తాంశుకిరణైః శీతం శీతాంశురశ్మిభిః,

సమన్తాదప్యహోరాత్రం అగస్త్యోదయనిర్విషమ్. 302
శుచిహంసోదకం నామ నిర్మలం మలనిర్జలమ్,
నాభిష్యన్దినవారూఢం పానాదిష్వమృతోపమమ్. 303

వ్యా. పగటియందు సూర్యకిరణముల స్పర్శముచే కాగి వెచ్చనై రాత్రులయందు చంద్రకిరణములచే చల్లబడి అగస్త్యోదయముచే కీటలూతాదివిషముచే విడువంబడి రేయింబవలును పరిశుద్ధమై నిర్మలముగ నుండుజలము హంసోదక మనబడును. ఈహంసోదకము త్రిదోషముల హరించును. పడిసెము మున్నగుబాధల గలిగించక రూఢముగ నుండును. స్నానపానాదుల కన్నిటికిని అమృతమునుబోలె మిక్కిలి ప్రశస్తముగనుండును.

ఇచ్చట నీవిమర్శనము నెరుంగునది:—ఆకసమునుండి వర్షరూపమునవచ్చుజలము రెండుతెరంగులు. అందొకటి గాంగము. ఆకాశగంగలో నుండుజలమును మేఘములు గ్రహించి యాజలమును వర్షించిన నయ్యది గాంగము. దీనిలక్షణము "యేనాభివృష్టమమలం...తత్తోయం గాఙ్గం" అనుశ్లోకమున జెప్పబడినది. దీనికి వ్యతిరిక్తలక్షణములు కలిగినది సామ్ముద్రము. దీనిలక్షణము "అన్యథా సామ్ముద్రం తన్నపాతవ్యం మాసాదాశ్వయుజాద్వినా" అని చెప్పబడినది.

వర్షమురియు మేఘములతోగూడ దుష్టములగుపురుగులు విషజంతువులు మున్నగు జంతువులు మెలగుచుండును గాన వానిబలన గలిగినవర్షోదకమునందు విషాదిసంబంధము తప్పక కల్గును. అగస్త్యు లుదయించినవెనుక అట్టివిషము హరించి జలము నిర్మలమగును. కావున ఆశ్వయుజమాసమునందు వర్షోదకమును గ్రహించి పైజెప్పినరీతిగ పదిలముగ నునిచి పానాదుల కుపయోగింపదగును. ఈయభిప్రాయముచేతనే "నపాతవ్యం మాసాదాశ్వయుజాద్వినా" అని చెప్పబడినది.

మరియు "ప్రవృత్తాయాం శరద్యస్మాత్ పశ్చాద్యాతే ప్రవాత్యపి, హేమన్తే వాపి గృహ్ణీయాత్ తజ్జలం మృణ్మయైర్ఘటైః" అని తంత్రాంతరమున నున్నది. శరదృతువు గడచినను పడమటిగాలి వీచుచుండు హేమంతఋతువునందును పైజెప్పినజలమును మట్టికుండలచే గ్రహింపదగునని యర్థము. ఈవాక్యమునుబట్టి యాశ్వయుజమాసమునకు మున్ను వర్షోదకము గ్రహింపదగదుగాని కార్తీకమార్గశిరమాసములయందు నిషేధములేదని తెలిసెడి. ఈవిషయము జతూకర్ణతంత్రమున నిట్లు కంఠోక్తిగ జెప్పబడినది:—"వర్షాసు చరన్తి ఘనైస్సహోరగాః వియతిచ కటలూతాశ్చ, యద్విషమాప్తమపేయం ఖజలమగస్త్యోదయాత్పూర్వమ్" వర్షఋతువునందు మేఘములతోగూడ సర్పంబులును కీటలూతాది విషజంతువులును ఆకసమున సంచరించును. కావున నాకాలమున వర్షజలము విషముచే

దుష్టముగ నుండును. కావున నగస్త్యోదయమునకు (ఆశ్వయుజమాసమునకు) పూర్వము ఆజల మును గ్రహింపంజన దని భావము. కొందరాచార్యులు "ఆశ్వినవీవ పరమాన్తరిక్షం గ్రాహ్యమ్" అని నుడివిరి. ఆశ్వయుజమాసమునదక్క తక్కినమాసములయందు ఆంతరిక్ష జలమును గ్రహింపదగదని వీరిసిద్ధాన్తము.

భౌమజలగ్రహణకాలము

మూ. సర్వేషామేవ భౌమానాం ప్రత్యూషే గ్రహణం (హిమమ్.)
తదా హి శీతమధికం సచాపాం ప్రవరోగుణః. 30౯

వ్యా. భౌమజలము తటాకాదిభేదములచే నానేకవిధముల నుండును. అట్టిభేద ములు కలభౌమజలమును ప్రాతఃకాలమున గ్రహింపగును. ఆకాలమున జలము మిక్కిలి చల్లదనము కలిగియుండును. ఉదకమునకు చెప్పబడినగుణములలో చల్లదనము ప్రధానము కావున ప్రభాతకాలమున మిక్కిలి శీతలముగ నుండుటంజేసి యక్కాలమున భూమిగత జలమును గ్రహించుట మిగుల ప్రశస్తము.

భౌమజలభేదములు

మూ. తాటాకకాపసారసచౌణ్డప్రాస్రవణవాప్యకైదారమ్. 310
ఔద్భిదపల్వలజాతం నాదేయం మృదుశిలోద్భవం భౌమమ్,

వ్యా. తాటాకము, కాపము, సారసము, చౌండము, ప్రాస్రవణము, వాప్యము, కైదారము, ఔద్భిదము, పాల్వలము, నాదేయము, మృదుశిలోద్భవము (ఔపలము)నని భౌమజలము (భూమియందుండుజలము) పదునొకండుభేదములు కలిగియుండును.

తాటాకజలలక్షణము

మూ. కులోత్థపనీతం పరితః పరీతం తాటాకముక్తం తటబన్ధనేన.

వ్యా. వర్షము కురిసినప్పుడు భూమిపైబడి వ్యాపించియుండుజలము కాలువల మూలముగ నొకచోట (గొప్పల్లమున)జేరి దానికి గట్టు బటువుగ నుండుటంజేసి యచ్చోట నిలిచినజలము తాటాకము (తటాకమున నుండునది) అని చెప్పబడును.

తాటాకజలలక్షణములు సుశ్రుతమున నిట్లు చెప్పబడినది:—"ప్రశస్తభూమి భాగస్థం నైకసంవత్సరోషితమ్, కషాయ మధురాస్వాదం తాటాకం సలిలం స్మృతమ్" ప్రశస్తమైన భూమిభాగమునజేరి యచ్చటనే యనేకసంవత్సరములు నిల్కడగనుండి పగరును తీపియు కలిగినజలము తాటాక మని భావము.

కాప, సారసజలలక్షణములు

మూ. కాపం గభీరేచసృతం గిరేర్వాసృతం స్థిరం సారసమేకతోమ్బు.

వ్యా. మిక్కిలి లోతుగలబావియందు నిల్కడగనుండుజలము కూపము. జలము పర్వతమునుండిస్రవించి సరస్సులయందు స్థిరముగ నుండుజలము సారసము.

ఈలక్షణములు సుశ్రుతమున నిట్లు చెప్పబడినవి:—"భూమ్యుత్ఖాతసముద్భూతం ఇన్ద్రనీలసమప్రభమ్, విమలం మధురాస్వాదం కూపం జలముదాహృతమ్, నద్యాద్యైర్జల వరాద్వాపి సృతమేకాన్తసంస్థితమ్ కుముదామ్భోజసఞ్ఛన్నం వారి సారసముచ్యతే" భూమిలో స్రవ్వబడిన బావియందుపుట్టి ఇంద్రనీలమణిబోలె నీలవర్ణమై నిర్మలమై మధురముగ నుండుజలము కూపమని చెప్పబడును. నదినుండియైనను, ఉన్నతమగుపర్వతమునుండియైనను ప్రవహించి యొక్కచోట (గుంటలో) నిలిచి అల్లి తామర మొదలగువానిచే గప్పబడి స్థిరముగ నిలిచియుండుజలము సారసము (సరస్సున నుండునది) అని యర్థము.

చౌండ, ప్రాస్రవణజలలక్షణములు

మూ. శ్వభ్రేఽశ్మనాం చౌణ్డమయత్నజాతాం
సానూద్భవం ప్రాస్రవణం గిరీణామ్,

వ్యా. రాళ్లబొరియలయందు ప్రయత్నములేక తనంతనే పుట్టినజలము చౌండము; పర్వతమయొక్క చరియయందు పుట్టినజలము ప్రాస్రవణము.

వీనిలక్షణములు సుశ్రుతమున నిట్లున్నది:—"స్వయం కీర్ణం శిలాశ్వభ్రే నీలోత్పలనిభం జలమ్, లతావితానసంచ్ఛన్నం బుద్బుదైశ్చాప్యధోయతమ్ స్పృష్టం వాతహిమాతపైః, లఘుశీతామలం స్వాదుస్మృతం ప్రాస్రవణం జలమ్" రాళ్ల యొక్కపల్లముల (పడియల)యందు తనంతనే జారిపడి నిలిచి నల్లకలువలతో సమానమైన వర్ణముకలిగి తీగెలగుమిచే గప్పబడియుండుజలము చౌండము, కొండలయొక్క చరుల యందు పుట్టి గాలిచేతను మంచుచేతను ఎండచేతను స్పృశింపబడి తేలికయై చల్లనై నిర్మలముగను మధురముగను ఉండుజలము ప్రాస్రవణము.

వాప్య, కైదారజలలక్షణములు

మూ. దీర్ఘేఽశ్మనా ఫేనయుతేన వాప్యం
హ్రస్వామ్బుకైదారమితి ప్రదిష్టమ్. 30

వ్యా. రాళ్లచేతను సున్నముచేతను పడికట్లుకట్టి బావివలె నిర్మింపబడినచోట నిల్కడగ నిలిచియుండుజలము వాప్యము. (నడబావియందలిజలము). పైరుపెట్టి మడిలో నుండుజలము కైదారము.

వాప్యజలలక్షణము సుశ్రుతమున నిట్లున్నది:—"పాషాణైర్బద్ధకాశ్చిర్యా బద్ధాస్యా ధ్యాతుషూపవల్, వాటీసా ఖలువిజ్ఞేయా కృతసోపానపద్ధతికా" పలుగురాళ్లచేసైనను

ఇటికరాళ్లచేసైనను బావివలె కట్టి మెట్లు లోనికి దిగుటకు వసతిమార్గముగ కట్టినది వావి యనబడును. దానియందు నిలుకడగ నిలిచియుండుజలము వాప్య మని భావము. (కైదార జలలక్షణము సుశ్రుతమున గానరాదు).

ఔద్భిద, పాల్వలజలలక్షణములు

మూ. యద్వాలుకాస్వమ్బుక రోద్ధ్రతాసు తదౌద్భిదం
పాల్వలమల్ప గర్తే,

వ్యా. భూమియందలియిసుకను త్రవ్వి యెత్తి తోడినపుడు భూమిని పగులదీసికొని స్వయముగ భూమినుండిపుట్టిన యాఁటజలము ఔద్భిదము. (ఇదియే కీసిరు అనబడును). భూమిపైనుండు చిన్నచిన్నపడియలలో నుండుజలము పాల్వలము. (పల్లములలో నుండు జలము).

ఔద్భిదజలలక్షణము సుశ్రుతమున నిట్లున్నది:—"విదార్యభూమిముద్భూతం మహాత్యాధారయాస్రవత్, యజ్జలంవేదితవ్యం తత్ ఔద్భిదం స్వాదు శీతలమ్." తనంతనే భూమిని బ్రద్దలుచేసికొని గొప్పధారగా పైకిఁజెడలునది ఔద్భిదము. (భూమిని భేదించి పుట్టిన జలము). ఇయ్యది మిక్కిలి మధురమై కడుంగడు చల్లగ నుండును. (పాల్వలజలలక్షణము సుశ్రుతమున గానరాదు).

నాడేయ, ఔపలజలలక్షణములు

మూ. నాడేయమున్నిప్రభవప్రవాహో వర్షోపలాదౌ ఫలమైన్దుకాన్తమ్.

వ్యా. పర్వతములనుండి ప్రవహించునదుల ప్రవాహజలము నాడేయము (నదీసంబంధజలము) అనబడును. వర్షధారలలోనుండి పడురాళ్లు వడగండ్లు, దానివలన బుట్టినజలము ఔపలము. చంద్రకాన్తము మున్నగుమణులనుండి పుట్టినజలముకూడ ఔపల మనబడును.

నాడేయజలము సుశ్రుతమున నిట్లు చెప్పబడినది:—"నద్యాం శైలస్రవాయాం గోమేదకమణిప్రభమ్, ప్రశస్తభూమిభాగస్థం జలం నాడేయముచ్యతే." పర్వతములయందు పుట్టినసనదులజలము ప్రశస్తమైనభూమిభాగమున నున్నది నాడేయజలము. ఇయ్యది గోమేదకమణిబోలినకాంతి కలిగియుండును. (సుశ్రుతమున ఔపలజలమును చెప్పియుండలేదు.).

ఇత్తెఱంగున నుపక్రమానుసారముగ పదునొకండు భౌమజలభేదముల లక్షణములు వేరువేరుగ చెప్పబడినవి. సుశ్రుతమున కైదార, పాల్వల, ఔపలములు అనుభేదములు మూటిని విడిచి తక్కిన కూపాదిభేదము లెనిమిదిటికిని ప్రత్యేకలక్షణములు చెప్పబడినవి.

అష్టాంగసంగ్రహమున వాగ్భటాచార్యులును:—"కూపం సారసతాటాకచౌండ్య ప్రాస్రవనౌద్భిదమ్, వాహినీదీతోయమితి తత్పునస్సప్తకమష్టధా" అనువాక్యముచే నెనిమిది భేదములను జెప్పి వానిగుణాదులను ప్రత్యేకముగ నుడివెను. ఇది సుశ్రుతసమ్మతము.

తాటాకజలగుణములు

మూ. తాటాకం వాతలం స్వాదు కషాయం కటుపాచి చ,

వ్యా. తాటాక (తటాకమునందలి) జలము వాతమును వృద్ధినొందించును. వగరును తీపియు కలిగి పాకమున కటువుగ నుండును.

కొపజలగుణము

మూ. సక్షారం పిత్తలం కొపం దీపనం నాతివాతలమ్, 3౧౪

వ్యా. కొపజలము (బావినీళ్లు) కొంచెము ఉప్పుగను పిత్తకరముగను ఉండును. అగ్నిని దీపింపజేయును. కొంచెముగ వాతమును కలిగించును.

దీనిగుణము అష్టాంగసంగ్రహమున నిట్లు చెప్పబడినది. "కొపం స్వాదుత్రిదోషఘ్నం లఘు హృద్యంచ సర్వదా." ఈవాక్యముచేత కొపజలము మధురముగ నుండు ననియు త్రిదోషహర మనియు ఎప్పటికిని హృద్యకర మనియు తెలిసెడిని.

సారసజలగుణము

మూ. తృష్ణాఘ్నం సారసం బల్యం కషాయమధురం లఘు,

వ్యా. సారస (సరోవరమునందలి) జలము దప్పి హరించును. శరీరబలమును కలిగించును. వగరును తీపియు కలిగి తేలిగ నుండును.

చౌండజలగుణము

మూ. చౌండమగ్నికరం రూక్షం ఉష్ణం కఫపిత్తకృత్. 3౧౫

వ్యా. చౌండ (రాళ్లపడియలనుండు) జలము జఠరాగ్నిని వృద్ధినందించును. రూక్షముగ నుండును. తీపి కలిగియుండును. కఫపిత్తముల వృద్ధినందించును.

ప్రాస్రవణోదకగుణము

మూ. కఫఘ్నం దీపనం హృద్యం లఘు ప్రస్రవణోద్భవమ్,

వ్యా. ప్రాస్రవణోదకము కఫమును హరించును. అగ్నిని దీపింపజేయును. హృదయమున కనుకూలము. తేలికగా నుండును.

వాప్యజలగుణము

మూ. వాతశ్లేష్మహరం వాప్యం సకటు స్వాదు పిత్తళమ్. 3౧౬

వ్యా. వాప్య (నడబావియందలి) జలము వాతకఫముల హరించును. కొంచెము కారంబును తీపియుకలిగి పిత్తమును వృద్ధినొందించును.

వాప్యజలగుణము అష్టాంగసంగ్రహమున నిట్లు చెప్పబడెను. "సక్షారం కటువాప్యంచ పిత్తఘ్నం కఫవాతజిత్, లఘ్వల్పదోషం సుస్వాదు నవవాప్యంవార్నికహ." కొంచెము

ఊష్ణగను కారముగనుండు నడబావినీళ్లు త్రిదోషముల హరించును. క్రొత్తగ త్రవ్వబడిన నడబావియందు వర్షసంబంధములేక పుట్టిననీళ్లు మిక్కిలి మధురముగ నుండును. తేలికగ నుండి స్వల్పముగ త్రిదోషముల కల్గించును. (ఈవాక్యముచేత రసభేదముచేతను, పురాణ నవీనభేదముచేతను, వాప్యజలమునకు గుణవిశేషములు చెప్పబడినవి.)

కైదారోదకగుణము

మూ. కైదారం మధురం స్రోక్తం విపాకే మధుదోషకృత్,

వ్యా. కైదార (మడియ్యలలోని) జలము రసవిపాకములయందు మధురముగ నుండును. త్రిదోషముల కలిగించును.

ఔద్భిదజలగుణము

మూ. మధురంపిత్త శమన.మవిదాహ్యౌద్భిదం స్మృతమ్. 302

వ్యా. ఔద్భిద (భూమిని భేదించి కలిగిననేరూట) జలము మధురముగ నుండును. పిత్తమును శమింపజేయును. విదాహకరము కాదు. దీనిగుణ మష్టాంగసంగ్రహమున నిట్లు న్నది. "ఔద్భిదం స్వాదు పిత్తఘ్నం దీపనం గురుకిఞ్చన." ఈవాక్యముచేత ఔద్భిదము దీపనకరం బనియు లంచెముగ గురుత్వమును కలిగియుండు ననియు విశేషగుణము చెప్పబడియె.

పాల్వలోదకగుణము

మూ. తద్వత్పాల్వలమున్దిష్టం విశేషాద్దోషలం తు తత్,

వ్యా. పాల్వల (పడియలబోని) జలము ఔద్భిదమువలెబోలె మధురంబును అవిదాహియునై యుండునుగాని విశేషముగ దోషముల వృద్ధినొందించును.

నాదేయ, ఔపలజలగుణములు

మూ. నాదేయం వాతలం రూక్షం దీపనం కటుకైజసమ్. 303

వ్యా. నాదేయ (నదీసంబంధమైన) జలము వాతమును వృద్ధినొందించును. రూక్ష గుణము కలిగియుండును. ఔపల (పడగండ్ల)జలము అగ్నిని దీపింపజేయును. కటురస ముకు కలిగియుండును.

నదీజలగుణము సంగ్రహముగ నిట్లు చెప్పబడినది:—"అనభిష్యన్దినాదేయం కటుకం కఫపిత్తజిత్, విశదం వాతలం రూక్షం ఆసప్తిత్రలాఘవమ్." నదీజలము కటురసము కలిగి యుండును. కఫపిత్తములను హరించును. విశదగుణము రూక్షగుణము కల్గి యొంచెము వాత మును కలిగించును. ఒకకాలమున లఘుత్వంబును ఒకకాలమున గురుత్వంబును (నియతము లేక) కలిగియుండును. సోకిత్రస్తుల స్రమింపనేరదు. ఇత్తెఱంగున తాటాకాదిలక్షణానుసార ముగ వానిగుణములు వేరువేర చెప్పబడినవి.

కొన్ననదీవిశేషముల జలగుణములు

మూ. పశ్చిమోదధిగాశ్శీఘ్రవహా యాశ్చామలోదకాః,
పథ్యాస్సమూసాత్తానద్యః విపరీతా స్తథోన్యథా. 308

వ్యా. పడమటిసముద్రమునకేరుననవియు, మిక్కిలి శీఘ్రముగ ప్రవహించుననవియు, నిర్మలమైనజలము కలిగినవియు నగునదులయందరి నీళ్లు మిక్కిలి పథ్యకరములు. ఇది సామాన్యముగ జెప్పబడినది. పైజెప్పినలక్షణములకన్న విపరీతములగు లక్షణములు కల నదులు సామాన్యముగ నపథ్యకరములు.

హిమవత్పర్వతమునను మలయమునను పుట్టిన నదులజలగుణము

మూ. ఉపలాస్ఫాలవిక్షేపనిచ్ఛైదైః భేదితోదకాః,
హిమవన్మలయోద్భూతాః పథ్యాస్తాఏవ చ స్థిరాః. 309
క్రిమిశ్లీపదవ్యాధ్యర్బుదశిరోరోగాన్ ప్రకుర్వతే,

వ్యా. హిమవత్పర్వతమునందును, మలయపర్వతమునందును పుట్టిన నదులు రాళ్లపై బడి యభిఘాతమునొంది నీటిదోషమాత్రయు పోయి లేటగ నుండును కావున ఆనదుల జలము పథ్యకరము. మరియు నాపర్వతములయందు పుట్టి ప్రవహింపక స్థిరముగనుండు జలము కలగసులు క్రిమిరోగమును, శ్లీపదము (బోదకాలు = ఏనుగకాలు)ను, రొమ్ము నొప్పిని, కంఠరోగములను, శిరోరోగములను కలిగించును.

కొన్నిదేశములయందలి నదీజలగుణవిశేషములు

మూ. ప్రాచ్యావన్త్యాపరాన్తోత్థాః దుర్నామాని మహేన్ద్రజాః. 310
ఉదరశ్లీపదాతజ్కాన్ సహ్యావింధ్యభవాః పునః,
కుష్ఠపాణ్డుశిరోరోగాన్ దోషఘ్నాః పారియాత్రజాః. 311
బలపౌరుషకారిణ్యాః సాగరాంభస్స్త్రిదోషకృత్.

వ్యా. ప్రాచ్య (గౌడ) దేశములయందును, ఆవన్త్య (మాళవ) దేశమునందును, అపరాన్త (కొంకణ) దేశమునందును పుట్టిన నదులును, మహేంద్రపర్వతమున పుట్టిన నదులును దుర్నామరోగమును ఉదరరోగములను శ్లీపదములను కలిగించును. సహ్యపర్వతమునందును వింధ్యపర్వతమునందును పుట్టిన నదులు, కుష్ఠరోగమును, పాండురోగమును, శిరోరోగములను కలిగించును; (కావున పైజెప్పబడిన నదులజలము పానాదులకు దగదనుట.) మరియు పారియాత్రపర్వతమున బుట్టిన నదులు త్రిదోషములహరించును. బలమును శుక్రమును మిక్కిలి వృద్ధినొందించును; (కావున అట్టి నదులజలము పానాదుల కర్హమనుట.)సముద్రోదకము త్రిదోషముల వృద్ధినొందించును.(కావున గ్రాహ్యముకాదు).

ఋతుభేదముచే తటాకాది జలోపయోగనిర్ణయము

మూ. వాపీతటాకసజ్జాతం హితం హేమన్తశీతయోఃం. 3 ౨౩
కూపం వసన్తే చౌడ్డామ్బుసరఃప్రస్రవణోద్భవమ్,
గ్రీష్మవర్షాసు కూపం చ సర్వం శరది శస్యతే. 3 ౨౪

వ్యా. వాపీజలమును తాటాకజలమును హేమంత శిశిరఋతువులయం దుపయోగింపనగును. కూపోదకమును వసంతఋతువునం దుపయోగింపంజను. గ్రీష్మవర్ష ఋతువులయందు చౌండసారస ప్రాస్రవణోదకములను కూపోదకమునుపయోగింపవలెను. శరదృతువునందు తాటాకాదిజలముల నన్నిటి నుపయోగింపదగును.

నారికేళోదకగుణము

మూ. నారికేళో (నాళికెరో) దకం స్నిగ్ధం స్వాదువృష్యం హిమం జలమ్,
తృష్ణాపిత్తానిలహరం పరం వస్తివిశోధనమ్. 3 ౨౫

వ్యా. టెంకాయనీళ్లు స్నిగ్ధముగను మధురముగను ఉండును. శుక్రమును వృద్ధిచేయును. చల్లగ (శీతవీర్యముగ) నుండును. తేలికగజీర్ణమగును. దప్పినిపిత్తవాతములను హరించును. అగ్నినిదీపింపజేయును. వస్తిని శుభ్రముచేయును.

ఆత్తిపళ్లిగుణము

మూ. ఉదుంబరజలం గ్రాహికషాయం మధురం హిమమ్,
దాహప్రమేహాతీసారతృష్ణాసృగ్దరిణోం హితమ్. 3 ౨౬

వ్యా. అత్తిచెట్టునుండిస్రవించునీళ్లు (అత్తికల్లు) నిరాతంకముగవెడల మలాదుల నిలుపును. వగరునుతీపియుంకలిగి శీతవీర్యముగనుండును. తాపము, ప్రమేహము, అతిసారము, దప్పి, రక్తప్రదరము, అనునీరోగములుకలవారికిమిక్కిలి హితకరము.

తాటికాయనీళ్లుమున్నగువానిగుణములు

మూ. తాలజం తరుణం తోయం పిత్తానిలహరం గురు,
మూలామ్బుశాల్మల్యాదీనాం స్వస్వకారణవద్గుణాఃం. 3 ౨౭

వ్యా. తాటికాయలోని లేతనీళ్లు పిత్తమును వాతమును హరించును. గురుత్వముకలిగియుండును. ఊరుగచెట్టుమున్నగువృక్షములవేళ్లపలనబుట్టిజలము దానిదానికి కారణములైన వృక్షములగుణములు కలిగియుండును.

చంద్రకాన్తజలము, దానిగుణము

మూ. చన్ద్రికాన్తోద్భవం రక్తపిత్తవిషపిత్తజ్వరాపహమ్,
చరాచరాణామహితం తోయమన్యత్వగ్నినాశనమ్. 3 ౨౮

వ్యా. చంద్రకాంతపుమణులనుండి స్రవించుజలము పిశాచాదులను విషమును పిత్త మును జ్వరమును వారించును. ప్రాతఃకాలమునపడిన నీరుతౌహారము. ఈజలము అగ్నినిచెర చునుగాన నీజలము చరాచరములకు పథ్యకరము కానోపదు. చంద్రకాంతజలము దౌపల భేదమునచేరినది. సింహావలోకనన్యాయముగ నిచ్చటచెప్పబడినది .

కారక, హైమజలములగుణములు

మూ. అతిశీతం గురుశ్లేష్మవాతఘ్నం కరకోద్భవమ్,
హైమోదం శ్రమమూర్ఛ్నం రూక్షం పుష్పానుగం హిమమ్.

వ్యా. (పడగండ్లపలనగలిగినజలము కరకోద్భవము, కారకము ననిచెప్పబడునుం) పడ గండ్లనీళ్లు మిక్కిలిచల్లగను భారముగను ఉండును. కఫవాతములపృద్ధినొందించును. (మంచు పలనపుట్టినజలము హైమము.) ఆయ్యది శ్రమమును మూర్ఛను వారించును. రూక్షగుణము కలిగియుండును. శీతవీర్యమై బుతురక్తమున కనుకూలముగ నుండును.

(ఇచ్చట నీవిషయము నెఱుంగునది:—తోయవర్గమున తొలుత భౌమ, ధార, తౌహార, కారక, హైమభేదములచే నైదువిధములుగ జలభేదము చెప్పబడెను. గాంగ సామ్ముద్రాదిభేదములచే ధారజలమును, తాటాకతాపాదిభేదములచే భౌమజలంబును, వాని వానిలక్షణగుణాదులును వివరింపబడినవి. పిదప ఉదుంబరశాల్మలాదితౌహారజలంబులును చెప్పబడినవి. పిదప కారకహైమజలములగుణాదులును చెప్పబడినవి. ఇత్తెఱంగున భౌమాది పంచవిధజలంబులు, వానిలక్షణగుణాదులును పూర్తిగ పైగ్రంథమున వివరింపబడినమి.)

పానార్హజలలక్షణము

మూ. అగస్త్యమవ్యక్తరసం శీతం తృష్ణాహరం లఘు,
అచ్ఛం చ తోయం గుణవత్ విపన్నం స్యాద్విపర్యయే. 330

వ్యా. వాసనయు తీపు మున్నగురసంబులును స్ఫుటముగ గానరాక లీనమై నల్ల దనముగలిగి, తేలికయై, స్వచ్ఛముగ నిగనిగలాడుచు, దప్పి నణచుశక్తి కలిగినజలము మిక్కిలి గుణవంతముగ నుండును. (గాన ఆట్టిజలము పానమున కర్హముగ నుండును.) పైపెచ్చినగుణములకు విరుద్ధములగు గుణములగలిగినజలము చెడ్డది. (కావున పానార్హము కాదు.) వాసనయు రసంబులును స్ఫుటముగ తెలియుచు చల్లదనము లేశ బరువై కలక కారి యుండుజలము దప్పి నణచదుం అదియే దుష్టజలమనుట.

దుష్టజలము

మూ. న పిచేత్పఙ్కశైవాలతృణపర్ణావిలాస్తృతమ్,
సూర్యేన్దుపవనామృష్టమభివృష్టం ఘనం గురు. 330

ఫేనిలం జన్తుమత్తప్తం దన్తగ్రాహ్యతిశైత్యతః,
అనార్తవం చ యద్దివ్యమార్తవం ప్రథమం చ యత్. 331

వ్యా. ఖురద, పాచితీగలు, గడ్డిపోచలు, ఆకులు మున్నగువానిచే గప్పబడి కలక బారినజలంబును, సూర్యునిచేతను చంద్రునిచేతను గాలిచేతను స్పృశింపబడనిజలంబును, అప్పుడే వర్షించినజలంబును, చిక్కగను బారముగను ఉండుజలంబును, నురుగుతోగూడిన జలంబును, పురుగులు మున్నగుజాతులతోగూడినజలంబును, వేడిగనుండుజలంబును, మిక్కిలి చల్లదనముచేత పండ్లుకిట్టికొనునట్లు చేయుజలంబును స్నానమునకు అర్హముకాదు. మరియు అనార్తవమైన దివ్యోదకము పానముజేయంజనదు. (వర్షబుతువునతప్ప తక్కిన కాలమున వర్షించుదివ్యోదకము అనార్తవము. ఆట్టియనార్తవదివ్యోదకము త్రాగదగదని భావము.) మరియు వర్షబుతువున వర్షించిన ఆర్తవదివ్యోదకమును తొలుదొలుత వాన కురియునప్పుడు పానముజేయంజనదు. (అట్టి ప్రారంభదశయందు పాలెపురుగులు మున్నగు విషజంతువులమలమూత్రవిషాదిసంబంధమునంజేసి వర్షోదకము చెడియుండును కావున వర్షప్రారంభమున దివ్యోదకము ఆర్తవమైనను పానార్హము కాదపుట. ఈవిషయమును వాగ్భటాచార్యులు 'ప్రథమంచ యత్, లూతాదిజన్తు విణ్మూత్ర విషసంశ్లేషదూషితమ్' అని కంఠోక్తిగ జెప్పెను.)

ఇచ్చట ఆర్తవశబ్దమున బుతు వనగ వర్షశరదృతువులు నాల్గుమాసములును గ్రహింప బడును. శరదృతు జలము అగస్త్యోదయముచే కీటలూతాదివిషనిర్ముక్తమగును కావున ప్రశస్తమైన దని పైనిచెప్పబడినది. కావున బుతుశబ్దముచేత నాల్గుమాసములును గ్రాహ్యములు. ఆనాల్గుమాసములయందలి వర్షోదకము ఆర్తవము. ఇతరకాలమునందలివర్షజలము అనార్తవము నని యెఱుంగునది.

దుష్టజలమును చక్కజేయువిధము

మూ. త్రిరాత్రముషితం తచ్చ ప్రసన్నమమృతోపమమ్,
అభివృష్టం; విహీనస్య దోషాః స్పర్శాదిసంశ్రయాః. 333
దోషః స్పర్శేఽపి శైత్యోష్ణే పైచ్ఛిల్యానీలవర్ణతాః,
రూపే రసే రసవ్యక్తీ గన్ధే దుర్గన్ధసంభవః. 334

వ్యా. పైజెప్పినరీతిగ అనార్తవమైనదివ్యోదకంబును, ఆర్తవమైనను క్రొత్తగ బుతుప్రారంభమున వర్షించబడిన దివ్యోదకంబు పానార్హముకాదు; వర్షోదకము భూమి పైబడి పంకశైవాలాదులచే చెడినపుడు ఆట్టిదుష్టమైన యుదకమును మూడురాత్రుల కాలము ఒకపాత్రమునందు నిశ్చలముగ నునిచినచో నయ్యది తేటగ తేరి మడ్డియంతయు

పాత్రలో క్రిందిభాగమున నిలిచి నిర్దుష్టమగును కావున నయ్యది యమృతమునుబోలె పానార్హమగును.

గుణహీనమైనజలమున దోషములు స్పర్శ, రూప, రస, గంధముల నాశ్రయించి సంధవించును. అందు మిక్కిలి చల్లదనంబైనను మిక్కిలి వేడియైనను కలిగినజలము స్పర్శ మున దుష్టమైనది. పిచ్చిలమై కొంచెము నీలవర్ణమైనజలము రూపముచే దుష్టము. మధు రాదిరసములు స్ఫుటముగ గానవచ్చినజలము రసముచే దుష్టము. దుర్గంధము కల్గినజలము గంధముచే దుష్టము.

మరియు దుష్టజలమును బాగుచేయువిధము అష్టాంగసంగ్రహమున నిట్లు చెప్ప బడినది:—"ఘనవస్త్రపరిస్రావైః క్షుద్రజన్తువిరక్షణమ్, వ్యాపన్నస్యాస్య తప్తమగ్నే ర్న్యాయసపిణ్డైర్వా పర్ణీమూలబిసగ్రన్థి ముక్తాకతకశైవలైః, వస్త్రగోమేదకాభ్యాం వా కార యేత్తత్ప్రసాదనమ్. పాటలాకరవీరాదికుసుమైర్దగ్ధనాశనమ్." దుష్టములగు సూక్ష్ములైన పురుగులు మున్నగుజంతువులచే చెడిపోజలమును దట్టమై నిర్మలమైనగుడ్డచేత వడగట్టునది. ఖరద ప్రాచిగడ్డి ఆకులు మున్నగువాని సంబంధముచే జలముచెడి దుర్గంధముతో గూడి యుండుచెడ పైపెచ్చినరీతిగ తొలుత వడగట్టి పిమ్మట ఎండలోనైనను నిష్ణాతులైనను, నిష్ణాతకాలిన యినుపగుండుచేనైనను అనీల్లను కాచి, మోదుగవేరు, తామరదుంపలు, ముత్యములు, చిల్లగింజలు, నాచుతీగెలు, వస్త్రము, గోమేదకమణి, వీనిచే లేదునట్లుచేసి పిదప పాటలపుష్పము, కరవీరపుష్పము మున్నగువానగల పుష్పుల సం దునిచిన నో దుర్గం ధముపోయి జలము శుభ్రమగును. అయ్యది పానార్హమగును.

జలముయొక్కవీర్యవిపాకములచే గల్గుదోషములు

మూ. శీతం పీతం విషం కుర్యాత్ కుక్షిరోగం స పీనసమ్,
వీర్యే దోషాత్ విపాకే తు చరాద్విష్టభ్య జీర్యతి. 33½

వ్యా. మిక్కిలి చల్లగానుండువీర్యము కలజలమును పానముచేసినచో వీర్యదోషము చేత కుక్షిరోగమును పీనసము (పడిసెము)ను కలిగించును. జలము విపాకమున చెడ్డదిగా నున్నపుడు ఆట్టిజలము చిరకాలమునకు మలమును బంధించి జీర్ణమగును. (ఇచ్చట విషశబ్ద మునకు జల మని యర్థము.)

జలపానమున కొన్నినియమములు

మూ. పానీయం న తు పానీయం పానీయేఽన్యప్రదేశజే,
అజీర్ణే క్వథితం చామే పక్వే జీర్ణేఽపి నేతరత్. 33¾
శీతే విధిరయం తప్తే త్వజీర్ణే శిశిరం త్యజేత్,

వ్యా. ఒకదేశమునందలిజలమును త్రాగినయెడ ఆయ్యది జీర్ణముకాక మునుపు వేరొండుదేశమునందలి జలమును త్రాగంజనదు. (బాలియందలినీళ్లు త్రాగి అది జీర్ణము కాకుండునపుడే మరల తటాకాదిజలమును పానముచేయకూడదు. ఇత్తెఱంగునసై సార సాదులకుగూడ నెఱుంగునది). మరియు చల్లనినీళ్లు త్రాగి అది జీర్ణము కాకుండునపుడు వేడినీళ్లను త్రాగకూడదు. వేడినీళ్లు త్రాగి అది జీర్ణమైనపుడును చల్లనినీళ్లు త్రాగజనదు. ఇది కాగి చల్లారినజలమునకు జెప్పిన నియమము. కాగి వేడిగ నుండుజలమును త్రాగినపుడు అజలము జీర్ణము కానప్పుడు చల్లనినీళ్లను త్రాగంజనదు.

ఉదకప్రాశస్త్యము, జలపానావశ్యకత్వము

మూ. పానీయం ప్రాణినాం ప్రాణాః విశ్వమేవ హి తన్మయమ్. 332
అతోఽత్యన్తనిషేధేన న క్వచిద్వారి వార్యతే,

వ్యా. సకలప్రాణులకు ప్రాణాధారమైనది జలము. చరాచరప్రపంచమంతయు జలము నాధారముగ జేసి యున్నది. కావున బలపానము ఒకప్పుడును సర్వాత్మనా నిషిద్ధము కాదు. (జలము సకలప్రాణులకును ప్రాణముసకు ముఖ్యాధారము కావున ఒకవేళ వేడినీళ్లను, కొన్నిసమయములయందు చల్లనినీళ్లను, కొన్నివేళల కాగిచల్లారిననీళ్లను, కొన్నిసమయములయందు ఔషధములతోగూర్చియు, ఆయాకాలదోషరోగాదుల ననుసరించి తత్తదనుగుణముగ నీళ్లు త్రాగవలెనుకాని బొత్తుగ నీళ్లను త్రాగకుండదగదనిభావము.) ఈవిషయమునే అష్టాంగసంగ్రహమున నిట్లు చెప్పియున్నది: —"క్వచిదుష్ణం క్వచిచ్ఛీతం క్వచిత్క్వథితశీతలమ్, క్వచిద్దోషజనంయుక్తం నక్వచిద్వారవార్యతే." ఈవాక్యముచేత నుదకపానము ఆవశ్యక మని స్ఫుటమగుచున్నది.

మరియు జలము జగత్తుకును ప్రాణము ప్రాణులు మున్నగువానికి ముఖ్యమైన యాధారముగ నుండునని "ఆపోవా ఇదం సర్వం విశ్వాభూతాన్యాపః ప్రాణావా ఆపః... రాప ఓమ్" అనుశ్రుతివాక్యము కానించినది. ఈయభిప్రాయమునే వాగ్భటాచార్యుడు అష్టాంగసంగ్రహమున "అన్నపానేషు సలిలమేవశ్రేష్ఠం సర్వరసయోనిత్వాత్, సర్వభూతశారీరత్వాత్, జీవనాదిగుణయోగాచ్చ" అనువాక్యముచే జెప్పెను.

జలపానము లేనందున గల్గునుపద్రవములు

మూ. ఆస్యశోషాఙ్గసాదౌ వా మృత్యుర్వా తదలాభతః. 333

వ్యా. దప్పికలిగినపుడు జలమును త్రాగనిచో గొంతెండును. శరీరము కృశించి బడలును. ఒకవేళ మరణముకూడ సంభవించును. కావున దప్పి యెత్తినపుడెల్ల జలమును త్రాగవలెను.

జలపానవిధము, సుయోగాతియోగములగుణదోషములు

మూ. కేవలం సౌషధం పక్వం ఆమముష్ణం హిమం చ యత్,
సంవీక్ష్యమాత్రయాయుక్తంఅమృతం; విషమన్యథా. 33
అతియోగేన సలిలతృష్ణత్యోపి ప్రయోజితమ్,
తస్మాదయోగవాహేన లాఘువాన్నచ యోజయేత్. 34

వ్యా. అట్టిజలమును కేవలము జలమాత్రమునైన, ఔషధములగూర్చియైన కాచి యుష్ణముగనైన చల్లగనైన సుపయోగించవలెను. లేక చల్లనినీళ్లనైనను, పైజెప్పినవిధముగ కాచి చల్లారిననీళ్లనైనను సమయమును గమనించి త్రాగవలెను. పైజెప్పబడినవిధముగ నీళ్లు త్రాగునపుడు ఆ యూదోషాదులను పరిస్థితులను గమనించి తదనుకూలముగ తగినపరిమాణము గల్పించి త్రాగినచో నమృతమునుబోలె జీవనాధార మగును. అటుగాక మితిమీరి త్రాగినచో విషమునుబోలె ప్రాణాంతక మగును; కావున దప్పి యధికముగ నున్నను, తగిన మాత్రము గల్పించి యుపయోగింప నగునుగాని మితిమీరి త్రాగజాలదు. యుక్తియుక్తముగాక పలుమారు జలమును నియమము లేక త్రాగజాలదు.

కొష్ణ(కొంచెము వెచ్చనైన) జలమును పానముజేయదగినవారు, దానిగుణము

మూ. ఆమవిష్టమ్భయోఃకోష్ణం నిష్పీపాసోపితత్పిబేత్ (జలంపిబేత్),
యావన్తి శ్లేదయన్త్యాస్యం అతిశ్లేదోగ్నినాశనః. 35
పిబద్ధకఫవాతాభ్యాం ముక్తామాశయబన్ధనః,
పచ్యతే శీఘ్రమాహారఃకోష్ణతోయప్రవీక్షితః. 36

వ్యా. భుజింపబడినయాహారము జీర్ణముకాకుండునప్పుడును, కఫవాతములు ఆమాశయమున బంధింపబడియున్నపుడును దప్పి లేకున్నను కాగి కొంచెము వేడిగనుండునీళ్లు త్రాగవలెను. ఎంతనీళ్లచేత నోట ద్రవముపుట్టునో అంతనీళ్లు త్రాగనగును. అంతకన్న నధికముగ నీళ్లు త్రాగినచో జాఠరాగ్ని నశించును. కావున మితముగ నోట ద్రవముపుట్టునంత జలము త్రాగవలెను. ఇట్లైనంగున మితముగ త్రాగినచో కఫవాతములు బంధముపడలి ఆమాశయమున బంధమును పడలి అందు కఫవాతములచే నిరోధింపబడిన యాహారము పట్టుపడలి కొంచెముగ వేడియైనజలముచే ద్రవముకలిగి అతిశీఘ్రముగ పచింపబడి జీర్ణమగును. కావున ఆట్టిసమయమున దప్పిలేకున్నను కొంచెముగ వేడిగ నుండుజలమును మితముగ త్రాగవలెను.

శీతజలపానానర్హులు

మూ. అనవస్థితదోషాగ్నేః వ్యాధిక్షీణబలస్యచ,

నాల్పమప్యాయుముదకం హితం తద్ధి త్రిదోషకృత్. 383

వ్యా. వాతాదిదోషంబులును జఠరాగ్నియు నొకరీతి నుండక అప్పుడప్పుడును పలుదెఱంగుల మారుచుండునేని అట్టివారికిని, వ్యాధులచే శరీరము కృశించినవారికిని, బలము నశించినవారికిని, చల్లనినీళ్లు కొంచెమైన పానముచేయందగదు. అట్టివారికి చల్లనినీళ్లు త్రిదోషముల ప్రకోపింపజేయును (కావున పథ్యకరము కాదనుట).

సర్వజలపాననిషిద్ధులు

మూ. తేజసః ప్రతిపక్షత్వాన్నాగ్నిర్వర్జయేజ్జలం,
సర్వమేవ తథాస్యన్లీహవిద్రధిగుల్మినః. 384
పాణ్డ్వాదరాతిసారోఽరోగ్రహణీదోషశోషిణాం,
కుష్ఠమేహప్రతిశ్యాయ జ్వరారుచ్యక్షిరోగిణాం. 385

వ్యా. అగ్నికి జలము ప్రత్యక్షవిరుద్ధమైనది కావున జఠరాగ్ని మందగించి యుండునపుడు చల్లనినీళ్లనైను వేడినీళ్లనైనను, మరియేవిధమైననీళ్లను త్రాగకూడదు. మరియుం నేత్రాభిష్యందిరోగము, ప్లీహవృద్ధిరోగము, విద్రధివ్రణము, గుల్మము, పాండురోగము, మహోదరము, అతిసారము, అరోచకరోగము, గ్రహణీరోగము, శోషరోగము, కుష్ఠము, ప్రమేహము, పీనసము (పడిసెము), జ్వరము, అరోచకము, అక్షిరోగము అను నీవ్యాధులయందును ఏవిధమైనజలమును పానముచేయందగదు. (దప్పి యెత్తినపుడు ఏవిధమునైన మితముగ జలపానముచేయవలెనని "నక్వచిద్వారిహార్యతే" అనువాక్యముచే చెప్పబడినది కావున ఆయావ్యాధ్యనుసారముగ యథోచితముగ నీళ్లు త్రాగవలె ననియెఱుంగునది. ఈవిషయము క్రిందచెప్పబడును.

పైచెప్పినవ్యాధులయందు జలపానమున కుపాయము

మూ. కామమల్పమశక్తే తు పేయమౌషధసంస్కృతమ్,
భుక్తే శరన్నిదాఘాభ్యాం పిబేత్థన్వస్థోఽపి చాల్పశః. 386

వ్యా. పైచెప్పినవ్యాధులయందు మిక్కిలి దప్పిచే అశక్తముగ నున్నపుడు ఔషధములచే సంస్కరింపబడినజలమును స్వల్పముగ త్రాగవలెను. శరదృతువునందును, ఎండకాలమునందును స్వస్థముగ నుండువారునుకూడ మిక్కిలి స్వల్పముగ నీళ్లు త్రాగవలెను.

భోజనకాలమున జలపాననియమము

మూ. భుక్తస్యాదౌ జలం పీతం అగ్నిసాదం కృశాఙ్గతామ్,
అన్తే కరోతి *స్థూలత్వం ఊర్ధ్వమామాశయాత్కఫమ్. 387

---

* స్థూలత్వమ్.

మధ్యేమధ్యాజ్జఠాం సామ్యం ధాతూనాం జరణం సుఖమ్,

వ్యా. భోజనకాలమున తొలుతనే జలమును పానముచేసినచో జఠరాగ్నిని కఫింప జేయును. శరీరమును కృశింపజేయును. భోజనాంతమున నీళ్లు త్రాగినచో శరీరము స్థూల మగును. ఆమాశయమునకు పైభాగమున కఫమును వ్యాపింపజేయును. భోజనమధ్యకాల మున నీళ్లుత్రాగినచో అతిస్థూలమును కృశమునుగాక శరీరము సమస్థితి నుండుము. రస రక్తాదిధాతువులు సమస్థితి నుండును. సుఖముగ జీర్ణ మగును.

తోదకగుణము

మూ. శీతం మదాత్యయగ్లాని మూర్ఛాచ్ఛర్దిమదభ్రమాన్,
తృష్ణోష్ణదాహపిత్తాసృక్‌విషాణ్యమ్బునియచ్ఛతి. 3౮౮
గళగ్రహోరఃక్షతయోఃప్రాగ్భక్తంచ నవం స్థిరమ్,

వ్యా. శీతోదకము మదాత్యయమును, బడలికను, మూర్ఛను, వమనమును, మద మును, భ్రమమును, దప్పిని, ఉష్ణమును, తాపమును, పిత్తరక్తమును, విషమును వారించును. మరియు గళగ్రహమునందును ఉరఃక్షతమునందును భోజనమునకు ముందు పాత మొదలగు చోట్ల స్థిరముగనుండుజలమును పానముజేయనగును.

వేడినీళ్లగుణము

మూ. దీపనం పాచనం కణ్ఠ్యం లఘూష్ణం వస్తిశోధనమ్. 3౮౯
హిత్వాధ్మానానిలశ్లేష్మసవ్యశుద్ధే (శుద్ధిః) నవజ్వరే,
కాసామపీనసశ్వాసపార్శ్వరుక్షు చ శస్యతే. 3౯౦

వ్యా. వేడినీళ్లు అగ్నిని దీపింపజేసి భుజింపబడిన యాహారమును జీర్ణింపజేయును. కంఠమునకు మిక్కిలి హితకరము. మిక్కిలి తేలికయై చులకనగ జీర్ణమగును. వస్తిని (మూత్రపుటిత్తిని) శుభ్రముచేయును. ఎక్కిళ్లు, ఆధ్మానము (కడుపుబ్బరము) వాతశ్లేష్మ రోగములు, ఈరోగములయందును వమనవిరేచనాదిశోధనచికిత్సచేసినపుడును, నూతన జ్వరమునందును, కాసరోగమునందును, ఆహారము జీర్ణముకాకుండునప్పుడును, పీనస (పడిసె)మునందును, శ్వాసరోగమునందును, ప్రక్కనొప్పియందును, వేడినీళ్లు త్రాగుట మున్నగుకార్యముల కుపయోగించుట చాల ప్రశస్తము.

వేడినీళ్లను కాచునపుడు క్వాణభేదమువే గుణభేదములు తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది:—"క్షీణపాదత్రిభాగార్ధం దేశర్తుగురులాఘవాత్, క్వథితం ఫేనరహితం ఆవేగమమలం హితమ్" నీళ్లను కాచునపుడు జాంగలాదిదేశమునొక్కయు, హేమంతాది ఋతువులనొక్కయు గురులాఘవముల ననుసరించి నాల్గవభాగమును, లేక మూడవపం

తును, లేక అర్ధభాగంబును మిగులునట్లు కాచి, నురుగును, వేగంబును, మలినంబును లేని వేడినీళ్లను ఆయాదేశకాలానుగుణముగ పానాదుల కుపయోగించినచో మిక్కిలి హిత కరమగును.

పైజెప్పినభాగభేదముల ననుసరించి కాచబడినవేడినీళ్లగుణము సుశ్రుతమున నిట్లున్నది:—"యత్కథ్వగ్యమానం నిశ్వేగం నిష్ఫేనం నిర్మలం లఘు, చతుర్భాగావశేషంతు తత్తోయం కఫరోగనుత్, తత్పాదహీనం పిత్తఘ్నం హీనమర్ధేన వాతనుత్" పైజెప్పిన రీతిగ నాల్గవపాలు మిగులునట్లు కాగి వేగములేక (పొంగు ఆణగి) నురుగు నిలిచి నిర్మల ముగ నుండుజలము కఫరోగముల వారించును. నాల్గవభాగము ఇగురునట్లు కాచబడినవేడి నీళ్లు పిత్తమును వారించును. సగపాలు మిగులునట్లు కాచబడినవేడినీళ్లు వాతమును వారిం చును. అని భావము.

కాగిచల్లారిననీళ్లగుణము

మూ. అనభిష్యన్ది లఘు చ తోయంక్వథితశీతలమ్,
పిత్తయుక్తే హితం దోషే ధ్యుషితం తత్త్రిదోషకృత్. 3౫౧

వ్యా. కాగి చల్లగ చల్లారినజలము సోకితస్సులయందు ద్రవమును పుట్టించదు (జలుబు కలిగించదనుట). తేలికగ జీర్ణమగును. పిత్తముతో కూడినదోషమునందును (వాత పిత్తము, పిత్తకఫము, సన్నిపాతము అనుపిత్తసంసర్గమునందును) మిక్కిలి హితకరము. (కాగినీళ్లు మరుసటిదినముపరకున్నచో సయ్యని అధ్యుషితము) అట్టిప్రాచినీళ్లు త్రిదోష ముల ప్రకోపింపజేయునుగాన హితముగాదు.

ఇది జలవర్గము.

అథ క్షీరవర్గః—

అవతారిక:—"ఆపోవా ఇదగ్ం సర్వం" ఇది మున్నగు ప్రమాణములచే ప్రాణమునకు ముఖ్యాధారమైన జలవర్గమును పైనిచెప్పి, పిదప "క్షీరం జీవనీయానాం, క్షీరకృతాభ్యాసో రసాయనానాం" అనుసంగ్రహవచనముచే జీవనీయరసాయనములలో ముఖ్యమైన దని నిర్ణయింపబడినక్షీరవర్గము క్రింద చెప్పబడును.

క్షీరసామాన్యగుణము

మూ. స్వాదుపాకరసం స్నిగ్ధమోజస్యం ధాతువర్ధనమ్,
వాతపిత్తహరం వృష్యం శ్లేష్మలం గురుశీతలమ్.
ప్రాయః పయం.....

వ్యా. క్షీరము మధురవిపాకంబును మధురరసంబును స్నిగ్ధగుణంబును కలిగియుం డును. ఓజస్సునకు మిక్కిలి హితకరము. రసరక్తాదిధాతువుల వృద్ధినొందించును. వాతపిత్త

ములు హరించును. శుక్రమును వృద్ధినందించును. కఫమును వృద్ధినొందించును. గురుత్వము కలిగియుండును. శీతవీర్యముగ నుండును. పైజెప్పినగుణములు ప్రాయికముగ క్షీరసామాన్యములై యుండును.

"గవ్యం మాహిషమాజం చ కారభం స్త్రైణమాలికమ్, ఐధమైకశఫం చేతి క్షీరమష్టవిధం స్మృతమ్" అనుతంత్రాన్తరముచే గవ్యము (ఆవుపాలు), మాహిషము (ఎనుము పాలు), ఆజము (మేకపాలు), కారభము (ఒంటెపాలు), స్త్రైణము (స్త్రీలచనుబాలు), ఆవికము (గొఱ్ఱెపాలు), ఐధము (ఏఁగుపాలు), ఐకశఫము (ఒకటే గిట్టకలగుఱ్ఱము మున్నగుజంతువులపాలు) ననిక్షీరము ఎనిమిదివిధములుగ నుండు నని తెలియుచున్నది; కావున అట్టిభేదములు లేక పాలసామాన్యముగ పైజెప్పినగుణములు కలిగియుండునని "ప్రాయఃపయసి" అనువాక్యముచే తెలిసెడి విశేషగుణములు క్రిందవివరింపబడును).

ఆవుపాలసామాన్యగుణములు

మూ. .....అత్రగవ్యంతుదీపనీయంరసాయనమ్. 3౫3
క్షతక్షీణహితం మేధ్యం బల్యం స్తన్యకరం పరమ్,
శ్రమభ్రమమదాలక్ష్మీశ్వాసకాసాతిసారజిత్. 3౫4
జీర్ణజ్వరం మూత్రకృచ్ఛ్రం రక్తపిత్తం చ నాశయేత్,

వ్యా. పాలు జాతుభేదములనుబట్టి పలుచైఱుగుల నుండును. అందు ఆవుపాలు మిక్కిలి బలకరము. రసాయనము (జరావ్యాధులహరించి ధాతువుల వృద్ధినొందించునది). ఉరఃక్షతరోగులకును ధాతువులు క్షీణించినవారికిని మిక్కిలి హితకరము, మేధాశక్తిని కలిగించును. బలకరము, చనుబాలను (అడువారికి) కలిగించును. శ్రమమును, భ్రమమును, మదమును, ఆలక్ష్మిని, శ్వాసకాసములను, మిక్కుటమైనదప్పిని, ఆకలిని, జీర్ణమైనజ్వరమును, మూత్రకృచ్ఛ్రమును, రక్తపిత్తమును హరించును.

ఆవులవర్ణాదిభేదములచే గల్గుగుణవిశేషములు

మూ. బాలానాం బాలవత్సానాం శుక్లానాం వాతహృత్పయః. 3౫5
మధ్యానాం మధ్యవత్సానాం కృష్ణానాం పిత్తనాశనమ్,
వృద్ధానాం వృద్ధవత్సానాం శోణానాం శ్లేష్మజిద్గవామ్. 3౫6

వ్యా. బాల్యవయసునుండు ఆవులయొక్కయు, లేతదూడగల ఆవుయొక్కయు తెల్లావులయొక్కయుపాలు వాతమును హరించును. నడివయసునుండు ఆవులయొక్కయు, నడివయసునుండు దూడకలఆవులయొక్కయు, నల్లనిఆవులయొక్కయు పాలు పిత్తమును హరింపజేయును. ముదురుఆవుయొక్కయు, ముదిరినదూడకలఆవుయొక్కయు, ఎఱ్ఱని రంగుకలఆవుయొక్కయు పాలు కఫమును హరించును.

ఎనుముపాలగుణము

మూ. హితమత్యగ్న్యనిద్రేభ్యః గరిష్ఠోమాహిషంహిమమ్,

వ్యా. ఎనుముపాలు ఆవుపాలకన్న గురుత్వముకలిగి శీతవీర్యముగ నుండును. మిక్కిలి తీవ్రమైనజాఠరాగ్నికలవారికిని నిదురబట్టకుండువారికిని మిక్కిలి హితకరమైనది.

తంత్రాంతరమున:—"గురుశీతతరం గవ్యాత్ మాహిషం స్వప్నలం పయః" అని యుండుటంజేసి ఎనుముపాలు ఆవుపాలకన్న గురుతరంబును శీతంబునై యుండు నని స్ఫుట ముగఁదెలిసెడి.

మేకపాలగుణము

మూ. అల్పామ్బుపానవ్యాయామకటుతిక్తాశనైర్లఘు. 3½2
ఆజం శోషజ్వరశ్వాసరక్తపిత్తాతిసారజిత్,

వ్యా. మేకలు కొద్దిగ నీళ్లుత్రాగి అధికముగ సంచరించి కారము చేదునుకల ఆకు లలమములను తినుచుండును; కావున అట్టియాహారవిహారాదులుకలమేకలపాలు మిక్కిలి లఘుతరముగ నుండును. శోషను, జ్వరమును, శ్వాసమును, రక్తపిత్తమును, అతిసారమును వారించును.

గొఱ్ఱెపాలగుణము

మూ. కాసఘ్నం నాతిశీతోష్ణం అపిత్తవ్యం తూష్ణమూవికమ్. 3½3
వాతవ్యాధిహరం హిధ్మాశ్వాసపిత్తకఫప్రదమ్,

వ్యా. గొఱియలపాలు ఉష్ణశీతములు అధికముగ లేక రెండుగుణములును సమ ములుగ నుండును. కాసముల వారించును. హృదయమునకు హితకరము కాదు. ఉష్ణ వీర్యము కలిగియుండును. వాతరోగములను వారించును. ఎక్కిళ్లను శ్వాసమును పిత్తకఫ ములను వృద్ధినొందించును.

మేక, ఆవు, గొఱ్ఱె, ఎనుము, వీనిపాల నుపయోగింపదగినవారు

మూ. క్షీరమాజం హితం బాలే వృద్ధే గోక్షీరమావికమ్. 3½4
తతక్షీణే క్షతేప్విష్టం మాహిషం.....

వ్యా. మేకపాలు బాలురకు హితకరము. ఆవుపాలును గొఱ్ఱెపాలును వృద్ధులకు చాల హితకరములు. గాయములచే కృశించినవారికిని ఉరఃక్షతరోగముకలవారికిని ఎను ముపాలు చాల హితకరము.

స్త్రీలచనుబాలగుణము

మూ. .....మానుషంపునః,

నస్యేనరక్తపిత్తఘ్నం తర్పణేనాక్షిశూలజిత్. 3౬౦

వ్యా. చనుబాలు నస్యముచేసినచో రక్తపిత్తమును హరించును. కన్నులలో నుంచిన నేత్రరోగములు నివర్తించును. కండ్లనొప్పులును నివర్తించును.

పచ్చిపాలగుణము

మూ. పయోఽభిష్యన్ది గురూష్ణం క్షీరాదన్యత్ర మానుషాత్,

వ్యా. కాచక పచ్చిగనుండుపాలు స్త్రీలచనుబాలుతప్ప తక్కినవన్నియు కఫమును ప్రకోపింపజేసి స్రోతస్సులను స్రవింపజేయును. చనుబాలుమాత్రము పచ్చిదిగూడ అభిష్యందకరముకాదు. ఈవిషయమునే "వనితాస్తన్యమామేవ హితం భయః" అని యితర తంత్రకారులు చెప్పిరికావున చనుబాలు పచ్చివే మిక్కిలి హితకర మని తెలియునది. (పీనిని కాచగూడదు).

కాచబడినపాలగుణతారతమ్యము

మూ. అర్ధోదకం క్షీరశిష్టం ఆమూల్లఘుతరం స్మృతమ్. 3౬౧
నిర్జలం చ శృతం ద్వ్యత్రిచతురష్టాంశశేషితమ్,
యథాశ్రుతతరం సారం గురుబల్యతమం పయః. 3౬౨

వ్యా. పాలకు సగపాలు నీళ్లుకలిపి పాలుమాత్రము మిగులునంతదనుక కాచబడిన పాలు పచ్చిపాలకంటె మిక్కిలి లఘువుగ నుండును. పాలలో నీళ్లు రెండొంతులైన జీర్ణక సగమైనను, మూడవవంతైనను, నాల్గవవంతైనను, ఎనిమిదవవంతైనను మిగులునట్లు కాచ బడినపాలు ఒకదానికన్న నొకటి సారవంతంబును, గురుతరంబును, మిక్కిలి బలకరంబును నైయుండును.

*సంతానికాగుణము

మూ. స్వాదు పాకరసా స్నిగ్ధా రక్తపిత్తప్రసాదినీ,
వాతఘ్నీ తర్పణీ బల్యా రుచ్యా సన్తానికా గురుః. 3౬3

వ్యా. (పాలంతయు చుండి ముద్దయగునట్లు కాచిన నయ్యది సంతానిక యన బడును. (ఇదియే పాలాక్రవ). అట్టి సంతానిక మిక్కిలి మధురరసంబును మధురవిపాకం బునుకలిగి మిక్కిలి స్నిగ్ధతరమై యుండును, రక్తపిత్తమును శమింపజేయును. వాతమును హరించును. తృప్తి కలిగించును. మిక్కిలి బలకరము. రుచిని పుట్టించును. మిక్కిలి గురు త్వము కలిగియుండును.

---

* సంతానిక యనగా మీగడ యని తెలియుచున్నది.

ధారోష్ణాదిక్షీరగుణములు

మూ. ధారోష్ణమమృతం గవ్యం ధారాశీతం త్రిదోషలమ్,
శృతశీతం తు పిత్తఘ్నం శృతోష్ణం కఫవాతజిత్. 3౬౪

వ్యా. పాలుపితుకునప్పుడు ధారగవెడలును. ఆట్టిధార పితుకుసమయమున వేడిగ నుండును. ఆట్టిపాలు ధారోష్ణము. అవుపాలు ధారోష్ణముగ నున్నపుడు అమృతమును బోలె బలాదుల గలిగింప సమర్థమై యుండును, పిండినవెనుక చల్లబడినపచ్చిపాలు త్రిదోష ముల కలిగించును. కాగి చల్లారినపాలు పిత్తమును హరించును. మఱి వేడిగనుండుపాలు కఫవాతముల హరించును.

ఆగ్రాహ్యక్షీరములు

మూ. అనిష్టగన్ధమస్నం చ వివర్ణం విరసంచయత్,
వర్జ్యం సలవణం క్షీరం యచ్చాసి గ్రథితం భవేత్. 3౬౫

వ్యా. మనసు కింపుగాని వాసనగలిగినదియు, పులుపెక్కినదియు, పాలకు స్వాభా విక మైనవర్ణమునకు మారునీలపీతాదివర్ణములు కలిగినదియు, రుచిచెడినదియు నగుపాలు విడువందగును. మరియు ఊష్ణకలితమైనపాలును, గడ్డగ (పెరుగువలె) నుండుపాలును, గ్రాహ్యము కాదు.

పాలుచెడుటకు కాలనియమము

మూ. ముహూర్తాద్ద్వాదశాత్తీవ్రం క్షీరం భజతి విక్రియామ్,
శృతం తద్ద్విగుణాత్కాలాత్ అతీవ్రం తద్విషోపమమ్. 3౬౬

వ్యా. పచ్చిపాలు ఐదుముహూర్తములకాలము (10 గడియలు) గడచినచో చెడి విషముతో సమానమగును.

కొన్నికారణములచే పాలకు గురులాఘవసంప్రాప్తి

మూ. పిణ్యాకాస్లశినీనాం తు గుర్వభిష్యన్ది తద్భృశమ్,
అచేష్టయా చ ప్రదోషార్ధరీయస్స్నృతమాపసమ్. 3౬౭
వ్యాఖ్యాతోఽనేన లఘిమా చేషావత్ప్రకృతిష్వపి,
హ్రస్వేషు చాతిదీర్ఘేషు మాంసలేష్వేవమాదిశేత్. 3౬౮

వ్యా. గానుగపిండిని మిక్కిలి పులిసినకుడితినీళ్లు మున్నగువానిని తినుచుండుగోవు మున్నగువానిపాలు మిక్కిలి గురుత్వము కలిగియుండును. కఫమును వృద్ధినొందించును. మరియు రాత్రులయందు పశ్వాదులు సంచారము మున్నగుచేష్టలు లేకయుండును కావున ప్రదోష (సాయంకాలము తీయబడిన) క్షీరమునకన్న దోషస (ఉదయకాలమున

తీయబడిన) క్షీరము మిక్కిలి గురుత్వము కలిగియుండును. ఇట్లు చెప్పుటచేత చేష్టలు (సంచారాదిరూపముగ) చేయుచుండు స్వభావము కలిగినజాతువుల పాలు లఘుత్వము కలిగియుండు నని స్ఫుటముగ తెలియుచున్నది. ఇత్తెఱంగునసే హ్రస్వజాతువుల పాలకును, దీర్ఘములుగ నుండుజాతువుల పాలకును, బలిసియుండుజాతువుల పాలకును గురులాఘవముల నిర్ణయించునది. (పొట్టిగనుండుజాతువుల పాలు లఘు వనియు, దీర్ఘజంతువుల పాలు గురు వనియు, సామాన్యముగనుండుజాతువుల పాలు లఘు వనియు, మిక్కిలి బలిసియుండు జంతువుల పాలు గుర్వత్వము కలిగియుండు ననియు భావము).

ఱొకాయపాలగుణము

మూ. వృష్యమమ్లం గురు స్వాదు విదాహి కఫపిత్తకృత్,
నారికేళోద్భవం క్షీరం కాప్లశ్లేష్మానిలాపహం. 317

వ్యా. పచ్చికొబ్బెరనుండి తీయబడినపాలు (కొబ్బెర నూనెయగొట్టి యందుండిపిండిన పచ్చిరసము ఱొకాయపాలు అనబడును.) శుక్రమును వృద్ధిచేసి సంభోగేచ్ఛను వృద్ధిచేయును. ఉష్ణవీర్యము కలిగియుండును. గురుగుణంబును, మధురరసంబును, తాపమును బుట్టించునదియు నగును. కఫమును, పిత్తమును వృద్ధినొందించును. దగ్గును, శ్లేష్మమును వాతమును హరించును.

పెరుగుసామాన్యగుణము

మూ. అమ్లపాకరసం గ్రాహి గురూష్ణం, దధివాతజిత్,
మేదశ్శుక్రబలశ్లేష్మరక్తపిత్తాగ్నిశోషకృత్. 318
రోచిష్ణుశ్చ స్తమరుచౌ శీతకే విషమజ్వరే,
పీనసే మూత్రకృచ్ఛ్రే చ స్వాదుశ్లేష్మవివర్ధనమ్. 319
నైవాజ్యాన్నిశి నైవోష్ణం వసన్తోష్ణశరత్సు న,
నాముద్గసూపం నాక్షౌద్రం సాఘృతం నసితోపలమ్. 320
నచానామలకం నాతినిత్యం నామన్థమన్యథా,
జ్వరాసృక్పిత్తవీసర్పపిత్తపాణ్డ్వామయభ్రమప్రదమ్. 321

వ్యా. పెరుగు అమ్లపాకంబును, అమ్లరసంబునుకలిగియుండును. మలాదులనుబంధించును. గురుగుణంబును, ఉష్ణవీర్యంబునై వాతమును హరించును. మేదస్సును, శుక్రమును, బలమును, శ్లేష్మమును, రక్తమును, పిత్తమును, అగ్నిని, శోషము (నంజు)ను, కలిగించును. రుచిని పుట్టించును కాపున అరోచకమున మిగుల ప్రశస్తమైనది. మరియు పడిసెమనందును, మూత్రకృచ్ఛ్రమనందును, హితకరముగనుండును. మిక్కిలిలీపికలిగినపెరుగు కఫమును వృద్ధి

నొందించును. మరియును పెరుగును రాత్రులయందు భుజింపజాలదు. నిష్ప మొదలగు వానిచే వేడిపుట్టించి యుపయోగింపదగదు. వసంతఋతువునందును గ్రీష్మకాలమునను శరదృతువునందును ఉపయోగింపదగదు. మరియు పెసలపప్పు, తేనె, నెయ్యి, చక్కెర, ఉసిరికకాయలపిండి అను నీవస్తువులతో నొకదానితోగూర్చి యుపయోగించవలెను. కాని అటుగాక పెరుగునుమాత్ర ముపయోగింపదగదు. మరియు ప్రతిదినమునను విడువక యుపయోగించినచో రోగములగలిగించును కావున ఒకానొకసమయమున నుపయోగించవలెనుగాని విడువక ప్రతిదినంబును ఉపయోగింపదగదు. మందము (పాలయందు చేమిరి బెట్టినపిదప పేరకయుండు నడిమియవస్థ నుండుపెరుగు)ను భుజింపదగదు. (పేరిపేరక యుండుపెరుగు నుపయోగించుసెడ నందలిస్నేహము స్రోతస్సులయందు సంక్రమించి త్రిదోషముల బ్రకోపింపజేయును). పైజెప్పిననియమము ననుసరింపక యిచ్చవచ్చినట్లు పెరుగు నుపయోగించినచో జ్వరము, రక్తపిత్తము, విసర్పము, కుష్ఠము, పాండురోగము, భ్రమము, మున్నగు నసేకరోగముల బుట్టించును.

మూ. దధ్నస్సారస్తు విష్టమ్భి రూక్షణం గ్రాహి వా తలమ్,
దీపనీయం లఘుతరం సకషాయం రుచిప్రదమ్. 328

వ్యా. పెరుగుయొక్కసారము (పిండితీసినపిప్పి) మలమును బంధించును. రూక్షగుణమును (శరీరమునందలి స్నేహము లేకుండుటను) కలిగించును. మలాదులను ద్రవము లేకుండునట్లుచేయును. వాతమును వృద్ధినందించుగ. చులకనై జఠరాగ్నిని దీపింపజేయును. కషాయరసము గలిగి రుచిని బుట్టించును.

దధిమస్తుగుణము

మూ. వాతఘ్నం కఫకృద్రూక్షం బృంహణాం బలవర్ధనమ్,
కుర్వాద్బుక్తాభిలాషం చ దధిమస్తుపరిస్రుతమ్. 329

వ్యా. పెరుగునుండి తీయబడినతేటనీరు వాతమును హరించును. కఫమును వృద్ధినొందించును. శరీరమును బలియజేసి బలమును వృద్ధినొందించును. అన్నమును భుజించుటయం దభిలాష పుట్టించును.

దధిసారగుణము

మూ. దధ్నస్సారో గురుర్వృష్యః వాతఘ్నః కఫపిత్తలమ్,
రసస్తు వాతకఫహా కణ్ఠస్రోతో విశోధనః. 330

వ్యా. పెరుగుయొక్కసారము (చిక్కనిపెరుగు) గురుత్వముకలిగి వృష్యమై వాతమును హరించును. కఫపిత్తముల వృద్ధినందించును. పెరుగుయొక్కరసము (పెరుగు నీరు లేకనే చిలికినది) వాతకఫముల హరించును. కంఠనాళమును శుభ్రపరచును.

గేదె, మేక, గొఱియ వీనిపెరుగు గుణము

మూ. మాహిషం దధివిష్టమ్భి గురూష్ణం వాతకృత్పరమ్,
దధ్యాజం కఫవాతఘ్నం లఘుగుల్మహృయాపహమ్. 322
దుర్నామశ్వాసకాసేషు హితమగ్నేశ్చ దీపనమ్,
ఓషనం కఫవాతానాం గురుర్నామ్నాం బావికం దధి. 323
నే పాకే చ నుధుర్ం బాహ్యభిష్యన్ది నోషలమ్,

వ్యా. గేదెలపెరుగు మలమును బంధించును. గురుత్వంబును ఉష్ణవీర్యంబును కలిగి వాతమును వృద్ధినొందించును. మేకపెరుగు కఫవాతములు హరించును. చుల్కాగై శీఘ్ర ముగ జీర్ణమగును. గుల్మము హృయము పోగొట్టును. దుర్నామ మను రోగమును శ్వాస కాసములను హరించును. గాన అట్టిరోగములయందు మిక్కిలి పథ్యమై యుండును. జఠరాగ్నిని దీపింపజేసి యూకలి బుట్టించును. గొఱియలపెరుగు కఫవాతములను దుర్నామ రోగమును ప్రకోపింపజేయును. రసమునందును విపాకమునందును మధురమై యుండును. స్రోతస్సులను విశేషముగ స్రవింపజేయును. రోగముల బుట్టించును.

మజ్జగ సామాన్యగుణము

మూ. తక్రం లఘు కషాయాన్లం దీపనం కఫవాతజిత్.
శోథోదరారోచ గ్రహణీదోషమూత్రగ్రహారుచిః.
ప్లీహగుల్మఘృతవాధిగ పాణ్డ్వామయాన్ జయేత్. 330

వ్యా. మజ్జగ (సగపాలు నీళ్లు చిలికిన) లేదిక కలిగి శీఘ్రముగ జీర్ణమగును. కొంచెము వగరును పులుపును కలిగియుండును. జాఠరాగ్నిని దీపింపజేయును. కఫవాత ములు హరించును. శోథము, ఉదరము, అరోచకరోగము, గ్రహణిదోషము, మూత్రబంధము, అరోచకము, ప్లీహవృద్ధి, గుల్మము, హృద్రోగముగ నెయ్యిద్రాగుటచే గలిగినవ్యాపత్తు, విషము, పాండురోగము అను నివ్యాధులను శమి ంపజేయును.

మజ్జగభేదములు

మూ. నిర్జలం మథితం గోళం, పాదాంశజలమిశ్రితమ్
ఉదశ్విత్, అర్ధసలిలం తక్రం, త్ర్యంశజలాన్వితమ్. 331
క్రమేణ లాఘవం తత్రాస్యాత్ రూక్షం తక్రం త్రిదోషజిత్,

వ్యా. పెరుగున నీళ్లు కొంచెమైన కలపక పెరుగుమాత్రము కవ్వముతో చిలికి చేయబడినమజ్జిగ గోళ మనబడును. పెరుగుకు నాల్గవపాలు నీళ్లుకలిపి కవ్వముతో చిలక బడినమజ్జిగ ఉదశ్విత మనబడును. సగపాలు నీళ్లుకలిపి పెరుగును చిలికి చేయబడిమజ్జిగ

తక్ర మనబడును. పెరుగున మూడుపాళ్లు నీళ్లుకలిపి చిలికి చేయబడినమజ్జిగ (కాలీయ మనబడును). పైజెప్పబడినవానిలో నొకదానికన్ననొకటి లాఘవము కలిగియుండును. అందును కడపట జెప్పబడిన తక్రము లఘుతరమై త్రిదోషముల హరించును.

తక్రవిశేషగుణములు

మూ. రూక్షతీక్ష్ణోష్ణకట్వమ్లకషాయగ్రాహిదీపనమ్. 3ఆ౩
ఛర్దిప్ర మేహశ్వయథుభగందరగరోదరమ్,
కామిలాం కఫవాతాంశ్చ జాతం తక్రం వ్యపోహతి. 3ఆ3
మన్దజాతం భవేత్తక్రం రూక్షతీక్ష్ణాతిదుర్జరమ్,
అతిజాతం భృశామ్లోష్ణం తృష్ణాపిత్తవివర్ధనమ్. 3ఆ౪
తక్రం గ్రాహికషాయామ్లమన్లమేవ తు భేదనమ్,
తక్రమామం కఫం కోష్ణం హన్స్తరక్షోకరోతి చ. 3ఆ౫

వ్యా. పైజెప్పినప్రకారము సాధారణముగ (జడ్డులేక) చేయబడినమజ్జిగ రూక్ష-తీక్ష్ణ-ఉష్ణగుణములును, కటు-అమ్ల-కషాయరసములును కలిగియుండును. అయ్యది మలమును బంధించి అగ్నిని దీపింపజేయును. వమనము, ప్రమేహము, వాపు, భగందరము, విషము, ఉదరరోగము, కామిల కఫవాతములు వీసినన్నింటిని హరించును పెన్న పూర్తిగ పెడలకుండునట్లు చిలకబడినమజ్జిగ మందజాత మనబడును. ఇయ్యది రూక్షగుణముకలిగి స్రోస్రస్సుల స్రవింపజేయును. కష్టముమీ ద జీర్ణమునకు జీర్ణమగును. జిడ్డు కొంచెమైన లేక చిలకబడినమజ్జిగ అతిజాత మనబడును. ఇయ్యది మిక్కిలి పులుపుకలిగి యుష్ణమై యుండును. దప్పిని పిత్తమును వృద్ధినొందించును. మరియు వగరును పులుపుకలమజ్జిగ మలమును బంధించును. కేవలము పులుపుమాత్రము కలిగినమజ్జిగ మలమును భేదించి స్రవిత్తిపజేయును. మరియు పచ్చిమజ్జిగ కఫమునం గలకఫమును హరించును. కంఠమున కఫమును కలిగించును.

మజ్జిగ నుపయోగింపం దగనిసమయములు

మూ. నైవ తక్రం పిబేద్రాత్రౌ నోష్ణకాలే న దుర్బలే,
న మూర్ఛాభ్రమదాహేషు న రోగే రక్తపైత్తికే(పిత్తజే). 3ఆ౬

వ్యా. గాయములు కలిగినప్పుడును, ఉష్ణకాలమునందును, శరీరములో బలముతగ్గి యున్నప్పుడును, మూర్ఛారోగమునందును, భ్రమునందును, దాహమునందును రక్తపిత్త రోగమునందును తక్రమునుమజ్జిగ నుపయోగింపందగదు.

మరియు మజ్జిగను ముఖ్యముగ నుపయోగింపదగినకాలమును సుశ్రుతాచార్యు డిట్లుపదేశించెను:— "శీతకాలేస్నిమాన్యేచ కఫోద్రేష్యామయేషుచ, మార్దవే విరోధే దుష్టేచ

వాయూ తక్రంప్రశస్యతే" (మంచుకాలమునందును, కాయాగ్నిమందగించియుండు నపుడును, కఫముచే జనించినరోగములయందును, కంఠనాళము మున్నగు స్రోతోమార్గ ములు వ్యత్యస్తములుగ నుండునపుడును, వాతమ్ముప్రకోపించినపుడును మజ్జిగ నుపయో గించుట మిక్కిలి ప్రశస్తము.)

వాత - పిత్త - కఫముల ప్రకోపమున మజ్జిగ నుపయోగించువిధము

మూ. వాతేఽమ్లం సైన్ధవోపేతం పిత్తే స్వాదు సశర్కరమ్,
కఫే తక్రం పిబేచ్ఛాపి వ్యోషక్షౌరసమన్వితమ్. 3౮౭

వ్యా. మరియు వాతము ప్రకుపితమైనయపుడు పులిసినమజ్జిగను సైంధవలవణమును గూర్చి యుపయోగింపగును. పిత్తము ప్రకోపమునందినపుడు తీపిగలమజ్జిగను పంచదార గలిపి యుపయోగింపదగును. కఫము ప్రకోపించినపుడు త్రికటుకములచూర్ణమును ఉప్పును మజ్జిగలో కలిపి ఆట్టిమజ్జిగ నుపయోగించవలెను.

మజ్జిగకు సంబంధించిన మరికొన్నిగుణములు

మూ. ఈషదమ్లం తు తద్వృష్యం వ్యక్తామ్లం దీపనం పరమ్,
పీనసశ్వాసకాసాదౌ సిద్ధమేష ప్రశస్యతే. 3౮౮
సర్వథా దోషజిత్తక్రం గ్రహణ్యాం; దోషకృద్వ్యత్యయే,
గ్రహణీదోషిణాం తక్రం దీపనం గ్రాహిలోడనాత్. 3౮౯
పథ్యం మధురపాకత్వాత్ స చ పిత్తప్రకోపనమ్,
కషాయాస్లత్వాత్ వికాసిత్వాత్ రూక్షోష్ణత్వేన కఫే హితమ్.
వాతే స్వాద్వమ్లసాంద్రత్వాత్ పథ్యం ధాతువిదాహి తత్,
దగ్ధాభిమన్థనాద్దగ్ధ్నః గురుణశ్చాతిశోధనాత్. 3౯౧
అనుద్ధృతస్నేహముఖాత్ దగ్ధాద్యోషాహతం లఘు,
శస్యతే మూహిషం తక్రం కామిలాపాణ్డురోగయోః. 3౯౨
తక్రం త్వజావిప్రభవం దుష్టగర్హ్యం త్రిదోషలమ్,

వ్యా. కొంచెము పుల్లగనుండుమజ్జిగ వృష్యము (శుక్రవృద్ధికరము)గ నుండును. మిక్కిలి పులుపుకలిగినమజ్జిగ జఠరాగ్నిని మిక్కిలి దీపింపజేయును. పీనసరోగము, శ్వాసము, కాసము మున్నగువ్యాధులయందు కాచబడినదాని నుపయోగించుట ప్రశస్తము. గ్రహణిరోగమునందు మజ్జిగ నుపయోగించినచో నసేకవిధముల దోషహరముగ నుండును. వ్రణములయందు మజ్జిగ నుపయోగించినచో నసేకదోషముల గల్గించును. మరియు మజ్జిగ ద్రవమును శోషింపజేయును కావున గ్రహణిరోగములకలవారికి మలమును బంధించి

విశేచముల నిలుపును. జఠరాగ్నిని దీపింపజేసి ఆకలి పుట్టించును. అయ్యది మధురముగ విపాకము చెందును. శావున పిత్తహరమై పథ్యముగ నుండును. మరియు మజ్జిగయందు కషాయ (వగరు) రసంబును, ఉష్ణవీర్యంబును వికాసిగుణంబును, రూక్షగుణంబును కలిగి యుండుటంజేసి అయ్యది కఫహరమగును; శావున దానిని కఫరోగములయందు విశేషముగ నుపయోగింపదగును. మధుర, ఆమ్లరసంబులును, సాంద్రగుణంబు గలిగియుండుటంబట్టి వాత రోగమున మిక్కిలి హితకరము, రసాదిధాతువులను తపింపజేయును. మరియు పెరుగును కవ్వముచే చిలికినయెడ దానియందలి గురుత్వగుణము హరించును. చిలికి పెరుగునందలి వెన్నదీయకుండుమజ్జిగకన్న వెన్నదీసినది మిక్కిలి చుల్కనై యుండును. గేదెమజ్జిగ శామిలారోగమునందును పాండురోగమునందును మిక్కిలి ప్రశస్తమైయుండును. మేకల మజ్జిగయు, గొఱియలమజ్జిగయు, చెడ్డవాసనగలమజ్జిగయు వాతాదిదోషముల మూడిటిని వృద్ధినొందించును శావున ఉపయోగింపంజనదు.

వెన్న (నూతనముగ దీయబడినది) గుణము

మూ. నవనీతం నవం వృష్యం శీతం వర్ణబలాగ్నికృత్. 3F3
సద్యోఽర్శోఘ్నం వాతపిత్తాస్రక్ క్షయార్శోఽర్దితకాసనిత్,
చక్షుష్యం బాలవృద్ధానాం ప్రశస్తం సౌకుమార్యకృత్. 3F4
శోఫే చోరఃక్షతే చేష్టం కఫమేదో విలాయనమ్,

వ్యా. పెరుగునుండి చిలికి తశ్శాలమున దీయబడినవెన్న సంభోగశక్తిని వృద్ధినొందించును. శీతవీర్యమై శరీరబలమును శాంతిని జాఠరాగ్నిని వృద్ధినొందించును. మల ముల వెడలనీయక నిరోధించును. వాతపిత్తములను రక్తక్షయమును ఆర్శోరోగము ఆర్దిత వాతము అను నీరోగములను హరించును. కన్నులకు మిక్కిలి హితకరము. బాలురకును వృద్ధులకును మిక్కిలి ప్రశస్తము. శరీరసౌకుమార్యమును గలిగించును. శోఫమునందును ఉరఃక్షతమునందును హితకరము. కఫమును మేదస్సును కరగించును.

ప్రాతఃవెన్నపాలలోనివెన్నలగుణములు

మూ. గుర్వభిష్యన్ది చక్షుష్యం నవనీతం చిరోద్ధృతమ్. 3F5
సహోరకటుకామ్లత్వాత్ ఛర్దిర్శఃకుష్ఠకారి చ,
క్షీరోద్భవంతు సంగ్రాహి రక్తపిత్తక్షీరోగజిత్. 3F6

వ్యా. చిరకాలమునుండి చేర్చియుంచినవెన్నగురుత్వముకలిగించును. స్రోతస్సుల నుండి ద్రవము స్రవింపజేయును. కన్నులకు హితకరము. గొంచెము హరింపును కటురసం మును పులుపును కలిగియుండుటంజేసి వాంతిని ఆర్శోరోగమును కుష్ఠమును కలిగించును.

పాలనుండి తీయబడినవెన్న మలమును బంధించును. రక్తపిత్తమును నేత్రరోగమును హరించును.

నేతిగుణము

మూ. శస్తం ధీస్మృతిమేధాగ్నిబలాయుశ్శుక్రచక్షుషామ్,
బాలవృద్ధప్రజాకాంతిసౌకుమార్యస్వరార్థినామ్. 3౯'2
క్షతక్షీణపరిసర్పశస్త్రాగ్నిగ్లపితాత్మనామ్,
వాతపిత్తవిషోష్మాభశోషాలక్ష్మీజ్వరాపహమ్. 3౯౮
స్నేహానాముత్తమం శీతం వయసః స్థాపనం ఘృతమ్,
సహస్రవీర్యం గదిభిః శ్రుతం కర్మసహస్రకృత్. 3౯౯

వ్యా. నెయ్యి బుద్ధి, జ్ఞాపకశక్తి, మేధ(ధారణాశక్తి), జాఠరాగ్ని, శరీరబలము, ఆయువు, శుక్రము, నేత్రములు, వీనికి మిక్కిలి హితమును జేయును. మరియు బాలురకును, ముసలివారికిని సంతతిని కాంతిని సౌకుమార్యమును కంఠస్వరమును కోరువారికిని, ఊరుక్షతము ధాతుక్షయము విసర్పను శస్త్రములు అగ్నిచే గువానిచే బాధింపబడినవారికిని మిక్కిలి హితకరము. మరియు వాతము, పిత్తము, విషము, ఉష్ణాభము, శోషము, అలక్ష్మి, జ్వరము అను నీవ్యాధుల హరించును. స్నేహద్రవ్యములలో మిక్కిలి శ్రేష్ఠమైనది. శీత వీర్యము కలిగి వయస్సును చెడసేయక స్థిరముగ నుండజేయును. మరియు నెయ్యి వస్త్వంతర సంబంధము సంస్కారవిశేషము మున్నగువానిచే రూపాంతరమునొంది అనేకగుణములు కలిగి అనేకకార్యములజేయు శక్తి స్వాభావికముగ గలిగియుండును.

ఘృతమండగుణము

మూ. తద్వచ్చ ఘృతమండ్లోఽపి రూక్షసూక్ష్మప్రసాస్సరః,

వ్యా. ఘృతమండము నేతియొక్కగుణములు కలిగియుండును. మరియు రూక్ష సూక్ష్మగుణములుకలిగి తేలికయై శరీరధాతువులయందు శీఘ్రముగ వ్యాపించును.

ప్రాతనేతిగుణములు

మూ. మదాపస్మారమూర్ఛాయశిరఃకర్ణాక్షియోనిజాన్. ౪౦౦
పురాణం జయతి వ్యాధీక్ వ్రణశోధనరోపణమ్,

వ్యా. మిగుల ప్రాతబడిననెయ్యి మదము, అపస్మారము, మూర్ఛ, శిరోరోగము, కర్ణరోగము, నేత్రరోగము, యోనిలోబుట్టిన నానావిధరోగములు వీనిని పోగొట్టును. వ్రణములయందలి పూయాదులను శుభ్రముచేసి మాన్చును.

---

* నేతిమాటికి తేలునట్టి నూనెవంటిలేట.

పురాణఘృతభేదములు; వానిగుణములు

మూ. షష్టివర్షాప్రభృతిషు జీర్ణమిత్యభిధీయతే. ౪౦౧
దశవర్షస్థితం సర్పిః లావణోరససమం హిమమ్,
మేధ్యం విరేచనేష్వగ్ర్యం కామ్బం వర్షశతం భువి. ౪౦౨
కేవలం సప్తశంధౌతాత్ గ్రహఘ్నం సర్వదోషజిత్,

వ్యా. ఆరుసంవత్సరములకు మించినకాలమువరకు నుంచబడిననెయ్యి జీర్ణమని చెప్పబడును. పదిసంవత్సరములకాలము నుంచబడిననెయ్యి లక్కవంటిరంగుకలిగి శీతవీర్యమై యుండును. ఇయ్యది మేధాశక్తిని కలిగించును. విరేచనౌషధములలో మిగుల ప్రశస్తమైనది. నూరుసంవత్సరముల కాలము కుండలోబోసి భూమిలో పాతిపెట్టబడిననెయ్యి కాంభ మనబడును. ఇయ్యది శతధౌతఘృతమునకు సమానముగ పనిచేయును. నానావిధ గ్రహములను హరించును. నానావిధరోగములను జయించును.

కిలాటపుచకాదిగుణములు

మూ. బల్యాః కిలాటాః రుచకాః తక్రఖాణ్డవమౌరటాః. ౪౦౩
సక్షీరశాకపీయూషా రోచనా వహ్నిసాదనాః,
శుక్రఘ్నద్రాఘకరాః విష్టబ్ధిగురుదోషలాః. ౪౦౪

వ్యా. కిలాటములు, రుచకములు, తక్రఖాండము, మౌరటము, క్షీరశాకము, పీయూషము ఇవియన్నియు రుచిని బుట్టించును. జాఠరాగ్నిని మండింపజేయును. శుక్రమును, నిద్రను కఫమును కల్గించును. మలమును బాధించును. గురుత్వము గల్గించును. త్రిదోషములను వృద్ధినొందించును. మిక్కిలి బలమును కల్గించును.

పెరుగు నెయ్యి మున్నగువాని సామాన్యగుణభేదములు

మూ. విద్యాద్ధధిఘృతాదీనాం గుణదోషాః యథా పయః,
గవ్యే క్షీరఘృతే శ్రేష్ఠే గర్హితే చాగిసమ్భవే. ౪౦౫

వ్యా. ఆవు, గేదె, మేక మున్నగునాయాజంతువులపాలకు ప్రత్యేకముగ చెప్పబడినగుణదోషములు ఆయాజంతువుల పాలచే సిద్ధమైన పెరుగు నెయ్యి మున్నగువానికిని

---

* పైనివివరించినపన్నియు పాలతోను పెరుగుతోను మజ్జిగతోను చేయబడిన భక్ష్యవిశేషములును వ్యంజనవిశేషములును పైయున్నవి. కిలాటములు = జున్నుబూరెలు. రుచకములు = పాలపూరీలు. తక్రఖాండవము = మోరు (చల్ల)పులుసు. మౌరటము = రాయితా. (పెరుగుకూర) క్షీరశాకము = కూట్టుకూర. పీయూషము = దూదుపేడా అని యూహింపబడుచున్నవి.

కల్గియుండును. మరియు ఆవుయొక్కపాలును నెయ్యియు మిక్కిలి శ్రేష్ఠము. గొరియల పాలును, నెయ్యియు మిక్కిలి నింద్యములు.

ఇది క్షీరవర్గము.

అథ ఇక్షువర్గః—

ఆవతారిక:—చెరకురసము క్షీరమునకు సమానములగుగుణాదుల గల్గియుండును కావున క్షీరవర్గమును జెప్పినపిదప ఇక్షువర్గము చెప్పబడును:—

మూ. ఇక్షోరసో గురుస్స్నిగ్ధః బృంహాణః కఫమూత్రకృత్,
వృష్యశ్శీతః పునర్నవీత్ భుక్తోవాతప్రకోపనః. ౪౦౬
రక్తపిత్తప్రశమనః స్వాదుపాకరసస్సరః,
సోఽగ్రే సలవణో వన్హిపీడితశ్శ్లక్ష్ణకారకః. ౪౦౭
మూలాగ్రజం తుజగ్ధా పీడనాన్మలసఙ్క్షరాత్,
కిఞ్చిత్తిక్తాలవిధృత్యా చ విక్రియా యాతి యాన్త్రికః. ౪౦౮
విదాహిగురువిష్టంభితేనాసా.....

వ్యా. చెరకురసము గురువుగను, స్నిగ్ధముగ నుండును. శరీరమును బలియజేయును. కఫమును మూత్రమును శుక్రమును వ్యర్థినొందించును. శీతవీర్యము కల్గియుండును. వాతమును హరించును. చెరకును పండ్లతో నమలి రసమును భుజించిన వాతమును ప్రకోపింపజేయును. రక్తపిత్తమును హరించును. మధురమైనవిపాకంబును రసంబును గల్గియుండును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. చెరకుయొక్క కొసయందలిరసము కొంచెము ఉప్పగ నుండును. పండ్లచే నమలితీయబడిన చెరకురసము చక్కెరతో సమానమైనగుణము కల్గియుండును. యంత్రముచే దీయబడినరసములో వేరుకొనపురుగుపట్టిన చెరకుసంబంధము గల్గియుండుటచేతను, మురికిచేరియుండుటచేతను కొంచెముకాలము విలంబనమున జనించుటచేతను ఆరసము వికారమును చెందును. కావున యంత్ర(గానుగ) సాధనమునుండి తీయబడినచెరకురసము విదాహిగుణము కల్గియుండును. (జాఠరాగ్నిసంబంధముచే విపాకమునొంది పిత్తమును వృద్ధినొందించి చిరకాలమునకును జీర్ణముగాకుండునని భావము.) అట్టి కారణములచే నియ్యది మలమును బంధించును.

మరియు చెరకును స్థానభేదముచే మధుర్యాదిభేదము సుశ్రుతమున నీరీతిచెప్పబడినది:—"అతీవ మధురో మూలే మధ్యే మధుర ఏవ చ, అగ్రే క్వథీషు విజ్ఞేయః ఇక్షూణాం లవణోరసః" (చెరకు సామాన్యముగా క్రిందిభాగమునందు మిగుల మధుర రసంబును, మధ్యభాగముగ సామాన్యముగ మధురరసంబును, కొసయందును గణుపులయందును ఉప్పని రసంబును కల్గియుండును.)

ఫాణితము, దానిగుణము

మూ. .....సతుపాకతః. ౪౦౯

త్యక్త్వా ద్రవత్వమప్రాప్తం ఘనతాం చాపిఫాణితమ్,
సతౌరంగుర్వభిష్యన్దిచయకృన్మూత్రశోధనమ్. ౪౧౦

వ్యా. ఆట్టిచెరకురసము పాకభేదముచే కేవలము ద్రవముగాక మిక్కిలి ఘన భావము చెందకయుండిన నయ్యది ఫాణితము. ఆయ్యది కొంచెము తౌరముకల్గి గురుత్వ ముతో గూడియుండును. స్రోత్రస్సుల ద్రవింపజేయును. త్రిదోషములను వానివాని స్థానములయందు వృద్ధినొందించును. మూత్రమును శుభ్రముచేయును.

బెల్లము సామాన్యగుణములు

మూ. నాతిశ్లేష్మకరో ధాతుః సృష్టమూత్రశకృద్గుడః.
ప్రభూతక్రిమిమజ్జాసృక్ మేదోమాంసకఫాపహః. ౪౧౧

వా. సంస్కారవిశేషముచే నిర్మలమైనబెల్లము కొంచెముగ కఫమును కల్గించును. మలమూత్రములను బైటకెడలించును. సంస్కారములేమించేసి మురికితోగూడియుండు బెల్లము క్రిములను, మజ్జను, రక్తమును, మేదస్సును, మాంసమును, కఫమును, వీని నన్నింటి నధికముగ జేయును.

ప్రాతఃబెల్లము, రాత్రి బెల్లము, వానిగుణములు

మూ. పథ్యః పురాణో వాతఘ్నశ్చ సవిశ్లేష్మాగ్నిసాదకృత్,

వ్యా. ప్రాతఃబెల్లము మిక్కిలి పథ్యకరంబును వాతకరంబు నగును. రాత్రిబెల్లము కఫమును వృద్ధినొందించును. జాఠరాగ్నిని మందగింపజేయును.

మత్స్యండికాదిగుణములు

మూ. వృష్యాః శీతత్రిగుణపిత్తాః రక్తపిత్తాసలాపహాః. ౪౧౨
మత్స్యణ్డికాఖణ్డసితాః క్రమేణ గుణవత్తమాః,

వ్యా. మత్స్యండిక (ముద్ద యగునట్లు కాచబడినచెరకుపాగు) ఖండశర్కర (కల్కండ), పంచదార, ఇవిమూడును శుక్రమును వృద్ధినొందించును. ఊరుశీతము నందును ధాతుత్రయమునందును మిక్కిలి వాతకరములు. రక్తపిత్తమును వాళమును హరించును. మరియు పైజెప్పిన మూడింటిలో నొకదానికన్ననొకటి వరుసగ గుణాధిక ముగ నుండును. (మత్స్యండికమునకన్న ఖండశర్కరయు, దానికన్న పంచదారయు గుణాధికముగ నుండు నని భావము)

యావశర్కరాగుణము

మూ. తద్గుణా తిక్త మధురా కషాయా యావశర్కరా. ౪౦౩

వ్యా. దుంపదగొండిమండి తీయబడిన చక్కెర యావశర్కర యనబడును. ఇయ్యది తీపికలిగి కొంచెము పగరుతో గూడియుండును. చక్కెరకు సామాన్యముగ జెప్పబడిన గుణముల గలిగియుండును.

అన్నిశర్కరలకును సామాన్యములగు గుణములు

మూ. దాహతృట్ఛర్దిమూర్ఛాస్రపిత్తఘ్నీస్సర్వశర్కరాః,

వ్యా. పలు అంగులైన చక్కెరలన్నియు నామాన్యముగ తాపమును, దప్పిని, వాంతిని, మూర్ఛను, రక్తపిత్తమును హరించును.

మరియు చక్కెరయొక్క పరిస్థితిసిబట్టి గుణములు హరుచుండునని గ్రంథాంతర మున నిట్లు చెప్పబడినది:—"యథా యథాఽఽసాం సైర్మల్యా మధురత్వం యథా యథా, స్నేహలాఘవశైత్యాది సారత్వా చ తథా తథా." (చక్కెర మొదలగువాని నిర్మల త్వంబును మాధుర్యంబును ఏరీతి గలుగునో ఆవిధముగ దాని దాని కనుగుణమై లఘు త్వంబును, శైత్యాదివిశేషంబులును, సారవత్త్వంబును చక్కెరల కన్నిటికిని కలిగియుండు, నని భావము.)

ఇప్పపువ్వుల చక్కెరగుణము

మూ. రూక్షంమధుకపుష్పోత్థఫాణితంవాతపిత్తకృత్.
కఫఘ్నం మధురం కేచిత్కషాయం వస్తిదూషణమ్, ౪౦౪

వ్యా. ఇప్పపువ్వులచే గలిగిన ఫాణితము శర్కరాభేదము వాతపిత్తములను కలిగించును. కఫమును హరించును. విపాకమున మధురమైయుండును. కషాయి (వగరు) రసము కలిగియుండును. వస్తిని చెరచును.

అథ మధువర్గః—

లేనె సామాన్యగుణములు

మూ. చతుష్పాచ్ఛేదితృట్ శ్లేష్మవిషహిద్ధ్రాస్రపిత్తనుత్. ౪౦౫
కుష్ఠమేహక్రిమిచ్ఛర్దిశ్వాసకాసాతిసారజిత్,
వ్రణశోధనసంస్థాన రూపణం వాతలం మధు. ౪౦౬
రూక్షంకషాయమధురం యోగవాహిహిమంగురు,
వృష్యంచ.....

వ్యా. లేనె నేలమూలకు మిక్కిలి వాతకరమైనది. దానిని భక్షించినయెడల కోష్ఠమున నుండుమలము ఉండలుకట్టయున్నచో వానిని విడదీసి విభజించును. దప్పిని, కఫమును, విషమును, ఎక్కిళ్లను, రక్తపిత్తమును హరించును. కుష్ఠము, మేహము, క్రిమి

రోగము, వాంతి, శ్వాసకాసములు, అతిసారము, అను నీవ్యాధుల హరించును. వ్రణము లను పరిశుద్ధముచేయును. వ్రణములయందలి చెడ్డనీరును వెడలించి శుభ్రపరచును. పలు విధములచీలి చీలియున్న వ్రణాదుల నొకటిగఁజేర్చి మాన్చును. వ్రణరోగములయందు వ్రణములపై లేపనాదులకు తేనె నుపయోగింపఁ జనుగాని త్రాగకూడదు. అటు త్రాగి నచో వాతమును వృద్ధిజేయును. మరియు రూక్షగుణము కలిగియుండును. కషాయరస ముతో గూడినచుఱురసము కలిగియుండును. దోషగవాహి వివస్తృతో తేనె చేర్చ బడునో అవస్తృయొక్కగుణముల గలిగియుండునఁట). శీతవీర్యంబును గురుత్వంబును కలిగియుండును. శుక్రమును వృద్ధినొందించును.

తేనె యొనిమిదివిధములు; అందు పౌష్పికభ్రామరగుణములు

మూ. .....అష్టవిధంతచ్చపౌష్పాత్నపైషాస్వయాత్. ౪౧౭

రూక్షోష్ణంవాతపిత్తాస్రజ్వరకారిదాహిచ,
పౌష్పికంభ్రమరవర్ణం; శ్వేతం తు భ్రామరం గురు. ౪౧౮

పైచ్ఛిల్యాద్యాతభూయస్త్వాత్ తత్త్వసర్వహితంవ్యయమ్,

వ్యా. పైకెప్పబడిన తేనె యొనిమిదివిధముల నుండును. పుష్పములనుండి పుట్టినతేనె పౌష్పికము. ఇయ్యది విషవస్తువులనే గలుగుటంజేసి రూక్ష-ఉష్ణగుణములుకలిగి వాత-పిత్త రక్తములను, మదము (మత్తు)ను కలిగించును. తాపమును బుట్టించును. ఈతేనె నేతి వర్ణము కలిగియుండును. తుమ్మెదలు చేర్చిపెట్టినతేనె భ్రామరము; ఇయ్యది తెల్లనిరంగు కలిగియుండును. గురుత్వమును జేకూర్చును. పైకెప్పిన పౌష్పిక-భ్రామరములను రెండువిధము లైనతేనె పిచ్ఛిలంబును వాతభూయిష్ఠంబును నగుటంజేసి యంపరకును వాతకరము కానోపదు.

క్షౌద్ర మను తేనెగుణము

వనేచైవమవతేచ్ఛాత్ర క్షౌద్రాకారం పిమం గురు. ౪౧౯
శ్విత్ర మేహ క్రిమిశ్లేష్మ పిత్తఘ్నంస్వాదుపాకిచ,

వ్యా. హిమవంతమునందుండు అడవులలో క్షౌద్రమను తేనె పుట్టును. ఇది గొడుగు వలె నుండుతెల్లలో బుట్టుటంజేసి క్షౌద్ర మనబడును. ఇయ్యది శీతవీర్యంబును గురుత్వం బును కలిగియుండును. శ్విత్రము, ప్రమేహము, క్రిమిరోగము, శ్లేష్మము, పిత్తము, అనువానిని హరించును. మధురమగు విపాకము చెందును.

అర్ఘ్య మను తేనెగుణము

మూ. మధూకపుష్పనిర్వాసోజక్షౌద్రాకారశ్రమోద్భవమ్. ౪౨౦

అగ్ర్యంయుధ్వతిచక్షుష్యం పిత్తశ్లేష్మనిబర్హణమ్,
కషాయంకటుకంపాకేబలంతిక్తకువాతలమ్. ౪౩౧

వ్యా. జరత్కారములు నీగెలయొక్క శ్రమమునందలి యిష్టపెట్లపువ్వులనుండి స్రవించినది అగ్ర్యము అనబడును. ఇయ్యది తక్కినతేనెలకన్న నానానిక్రియలచే నేత్రములకు మిక్కిలి హితకరమగును. పానముచే పిత్తకఫముల వారించును. కషాయరసంబును, కటువిపాకంబును, కొంచెము తిక్తరసంబుకల్గి బలకరమై యుండును. వాతమును కొద్దిగ కల్గించును.

ఔద్దాలకాదిమధుగుణములు

మూ. ఔద్దాలకస్తు వాత్శ్లేకం జ్వరకుష్ఠవిషాపహమ్,
రుచ్యముష్ణం కషాయామ్లం పిత్తకృత్కటుకాపి చ. ౪౩౨
పత్రోపరిస్థితం దాళం మధురామ్లం కషాయకమ్,
క్షౌద్రం కపిలనర్ణం స్యాత్ లేఖనం లఘుశీతలమ్. ౪౩౩
తస్మాల్లఘుతరం రూక్షం శ్వాసాదిషు గరంహితమ్,
మాక్షికం తైలవర్ణంచ మధువన్మధుశక్రరా. ౪౩౪

వ్యా. పుట్టలో పుట్టినతేనె ఔద్దాలక మనబడును. ఇయ్యది జ్వరమును, కుష్ఠమును, విషమును హరించును. రుచిని బుట్టించును. ఉష్ణవీర్యంబును, కషాయ-అమ్లరసంబులును కల్గి పిత్తమును వృద్ధినొందించును. ఆకులపై నుండుతేనె దాళ మనం దగును. ఇయ్యది మధుర-అమ్ల-కషాయరసములు కల్గియుండును. క్షౌద్ర మనుతేనె కషాయరసము కపిలవర్ణముగ నుండును. ఇయ్యది మలాదులలేఖనము చేయును. మిక్కిలి చుల్కనై శీతవీర్యముగ నుండును. నూనెపంటి రంగుకల్గినది మాక్షీక మనుతేనె, ఇయ్యది క్షౌద్రమునకన్న మిక్కిలి చుల్కనై రూక్షంబును, శ్వాసకాసాదిరోగములయందు మిక్కిలి హితకరంబునై యుండును. పైజెప్పినతేనెలలో దేనిపలన నే చక్కెరపుట్టునో ఆచక్కెరకు దానిపుట్టుకకు కారణమగుతేనెకు జెప్పినగుణములు కల్గియుండును.

నూతన-పురాణమధుగుణములు

మూ. బృంహణీయం మధునవం నాతిశ్లేష్మకరం సరమ్,
మేదస్థాల్యాపహం గ్రాహి పురాణ మతిలేఖనమ్. ౪౩౫

వ్యా. క్రొత్తనైనతేనె శరీరమును పుష్టి నొందించును. కొంచెముగ కఫమును వృద్ధి చేయును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. మేదస్సును, శరీరమయొక్క స్థూలత్వ

మును పోగొట్టునది ప్రాతలేనె, మలాదుల వెడలనీయక బంధించును. అట్టిమలాదులను మిక్కిలి లేఖనముజేయును.

పక్వ-ఆమమధుగుణములు

మూ. దోషత్రయహరం పక్వం ఆమం త్వగ్లం త్రిదోషజిత్,
సభక్తం బృంహణం ప్రోక్తం అభక్తం త్వపకర్షణమ్. ౪౨౬
ఉష్ణముష్ణార్తనుష్ణేన యుక్తం చోష్ణేర్నహాస్తితత్,

వ్యా. పక్వమైన తేనె మూడుదోషముల హరించును. పచ్చితేనె పులుపుకల్గి త్రిదోషములను హరించును. అట్టితేనెను భుజించినపిమ్మట నుపయోగించినచో శరీరపుష్టి జేయును. భుజించకముపు ఉపయోగించినమెడ శరీరస్థూలతను తగ్గించును. మరియు తేనెను వేడిగ కాచి యుపయోషించిను, లేక ఉష్ణప్రధానములగు వ్యాధ్యాదులచే పీడింప బడినవాని కుపయోగించినను, లేక ఉష్ణముగనుండు దేశకాలాదులయం దుపయోగించినను, లేక ఉష్ణముగనుండు ఆహారాదిపదార్థములతోగూర్చి యుపయోగించినను అట్టివారిని తప్పక చంపును. (కావున పైజెప్పినరీతిగ నుపయోగింపుజనదనుట).

మూ. ప్రచ్ఛర్దనేనిరూహేచ మధూష్ణం నసువార్యతే. ౪౨౭
అలబ్ధపాకమేవాశు తయోర్యస్తాన్నవర్తతే,
మండూ పురాణాన్మధుగః తీక్ష్ణోరూక్షోలఘుస్తనుః. ౪౨౮
నివృత్తిశ్చ నిరూహేషు విషమేదఃకఫాపహాః,
శర్కరేక్షువికారాణా ఫాణితం చ వరాఽవరే. ౪౨౯

వ్యా. ఉష్ణముగనుండు తేనె వమనమునకును, నిరూహావస్తికిని ఉపయోగించినచో అట్టితేనె పాకముజెందకయే పైట పడలును కావున పైజెప్పినరెంటియందును నిషిద్ధము కాదు. (వేడితేనెనుపయోగించినచో నయ్య జీర్ణమగునంతకాలము శరీరమున నుండినచో నయ్యాది పైజెప్పినరీతిగ చెరుపుచేయును. వమననిరూహావస్తులయందు తేనె జీర్ణముకాక ముందే పైటపడలును. కావున వేడితేనె నుపయోగించినచో చెరుపులేదని భావము). మరియు తేనెమిక్కిమండము ప్రాతతేనెకంటె తీక్ష్ణంబును, రూక్షంబును, లఘువు నైయుండును. ఇయ్యది నిరూహావస్తి కుపయోగింపం జనదు. విషదోషమును, మేదస్సును, కఫమును హరించును. మరియు చెరకురసముచే నేర్పడుబెల్లము మొదలగువానిలో చక్కెర మిగుల శ్రేష్ఠమైనది. ఫాణితము నికృష్టమైనది.

ఇది తేనెవర్గము.

అథ తైలవర్గః—

మూ. తైలం స్వయోనివత్తత్ర ముఖ్యం తీక్ష్ణం వ్యవాయిచ,

త్వగ్దోషకృదచక్షుష్యం సూక్ష్మోష్ణం శ్లేష్మకృన్నచ. ౪౩౦

ఎ॥ పలుచెఱుగునైననూనెలును ఆయానూనెకు కారణమైనవస్తువుయొక్కగుణములు ప్రధానముగ కల్గియుండును. (ఏవస్తువునుండి యేనూనె పుట్టునో ఆనూనెకు ఆవస్తువుయొక్కగుణములు గల్గియుండును) అట్టినూనెలలో నువ్వులనూనె ముఖ్యమైనది. ఇయ్యది తీక్ష్ణముగ నుండును. శరీరమునం దంతట వ్యాపించుస్వభావము కలిగినది. వ్యవాయి (అనగా శరీరమున లోలోపల వ్యాపించి పిమ్మట జీర్ణమగుస్వభావము కలిగిన దనుట.) దీనిని విడువక పానముజేసినచో చర్మమును చెరచును. కన్నులకు హితకరముకాదు. శరీరమునందలి సూక్ష్మములగు స్రోతస్సులలో వ్యాపించుస్వభావము కలిగినది. ఉష్ణమైన వీర్యము కలిగినది. కఫమును కలిగించదు.

తైలవిశేషగుణము

మూ. కృశానాం బృంహణాయాలం స్థూలానాం కర్శనాయ చ.
బద్ధవిట్కం కృమిఘ్నం చ సంస్కారాత్సర్వదోషజిత్. ౪౩౧

వ్యా. పైజెప్పినతైలమును ఆయాకార్యములంగూర్చి సంస్కారమునుజేసినచో నయ్యది కృశించిన శరీరములవారికి పుష్టిని కలిగించును. మేదోవృద్ధిచే స్థూలమైనశరీరము కలవారిని కృశత నొందించును. ఈరెండుకృత్యములయందును సమర్థముగ నుండును. మలము అధికముగ వెడలుచున్నయెడ దానిని బంధించును. కృములను హరించును.

ఇచ్చట నీవిమర్శనము నెఱుంగునది:—ఒకవస్తువు పరస్పరవిరుద్ధములగు రెండుపనుల జేయనోపను. ఇది యసంభవసిద్ధము. ఇట్లుండ తైలము కృశించినవారిని బలియజేయు ననియు, బలిసినవారిని కృశించునట్లుచేయుననియు నటుట యెట్లు సంగతము? బలుపు, కృశత్వ, అను నీరెండును రేజస్తమిరంబులంబోలె నొకటొకటి విరుద్ధములు. అట్టి విరుద్ధ గుణములను తైలము ఎట్లు కలిగింపనోపును? అను నాశంక కల్గును. దాని కీసమాధానము నెఱుంగునది:—కృశించినశరీరములవారికి శరీరమునందలి స్రోతోమార్గములు మిగుల సంకోచమునొందియుండును. దానంజేసి బృంహణద్రవ్యములు నిరాఘాటముగ లోపల ప్రవేశింప సమర్థములు కాకయుండును. అట్టియెడ తైలము తనయందలి తీక్ష్ణాదిగుణ ములచే స్రోతస్సులయందు వేగముగ ప్రవేశించి తనశక్తినిబట్టి శుద్ధిచేయును. అట్టి తైలమును బృంహణములగు ద్రవ్యములగూర్చి సంస్కరించి యుపయోగించినచో నట్టి యౌషధములగుణము శరీరమున శీఘ్రముగ వ్యాపింపజేయును. దానివలన శరీరము పుష్టినొందును. సంతోషము బలము కాంతి మొదలగుగుణాదులను క్రమముగ కల్గును. ఈవిషయమునే "స్రోతస్సు తత్ప్రశుద్ధేషు రసాద్యాస్తూపజాయతే, తేనుష్టిర్బల వర్ణౌ పరంపుష్టిశ్చ జాయతే" అనువాక్యముచే తంత్రాంతరమునజెప్పిరి. ఇత్తెఱంగుననే స్థూలశరీ

రమగు కలవారికి సూక్ష్మములగు స్రోతోమార్గము లన్నిటియందును తైలము శీఘ్రముగ ప్రవేశించి తనయందలి తీక్ష్ణోష్ణాదిగుణము మేదస్సును క్షీణింపజేసి స్థూలమగుశరీరమును కృశింపజేయును. కావున మైదేపినమూలము సమంజసము. ఇట్టి పరస్పరవిరుద్ధగుణముల గలిగించుశక్తి తైలమునకు ప్రభావమునంజేసి కల్గునని యెరుంగునది. మరియు నీతైలమును అతియోగదోషమును.

ఆముదపుగుణము

మూ. సతిక్తోష్ణమేరణ్డం తైలం స్వాదుసరం గురు,
వర్చ్యగుల్మాఽనిలకఫాఽ ఉదరం విషమజ్వరమ్. ౪౩౨
రుగ్శోఫాచకటీగుహ్యకోష్ఠపృష్ఠాశ్రయా జయేత్,
తీక్ష్ణోష్ణం పిచ్ఛిలం విస్రం రక్తైరణ్డోద్భవం త్వతి. ౪౩౩

వ్యా. ఆముదము కొంచెముగ చేదును కారమును తీపిని కలిగియుండును. శరీరమునం దతిశీఘ్రముగ వ్యాపించును. నూనెకంటె భారము కలిగి చిరకాలమునకు జీర్ణమగును. వర్మరోగమును, గుల్మరోగమును, వాతకఫములను, మహోదరమును, విషమజ్వరములను హరించును. మరియు నడుమునందును, గుహ్యాస్థలమునను, కోష్ఠమునందును, వీపునందును కలిగిననొప్పిని వాపును హరించును. ఎట్టినియామదములనుండి తీయబడినయామదము మిక్కిలి తీక్ష్ణంబును ఉష్ణంబును పిచ్ఛిలంబును నై దుర్గంధము కలిగియుండును.

అగసినూనె - కుసుమనూనె వీనిగుణములు

మూ. ఉమాకుసుమ్భజం చోష్ణం త్వగ్దోషకఫపిత్తకృత్,

వ్యా. అగసివిత్తులనూనెయు, కుసుమలనూనెయు మిక్కిలి యుష్ణవీర్యములు. చర్మమును చెరచును, కఫపిత్తముల వృద్ధినొందించును.

నేపాళపుగింజలు మున్నగువాని నూనెగుణములు

మూ. దన్తమూలకరఞ్జోత్థకరఞ్జారిష్టశిగ్రుజమ్. ౪౩౪
సువర్చక్షేత్రుదీపీలు శిగ్రునీసీసపమ్భవమ్,
సరళాగురుదేవాహ్వాశిగ్రుపాసారజన్తు చ. ౪౩౫
తువరాఽరుష్కరోత్థం చ తీక్ష్ణం కట్వమ్లపిత్తకృత్,
అర్శఃకుష్ఠకృమిశ్లేష్మశుక్రమేదోఽనిలాపహమ్. ౪౩౬
భృశోష్ణతీక్ష్ణకటుకేతువరారుష్కరోద్భవే,
విశేషాత్కృమికుష్ఠఘ్నే తథోర్ధ్వాఽధోవిరేచనే. ౪౩౭

కిరఞ్జనిమ్బజే తిక్తే నాత్యుష్ణే చ వినిర్దిశేత్,
కషాయతిక్తకటుకం (సారళం) వ్రణశోధనమ్. ౪౩౮

కటూష్ణం సాక్షపం తీక్ష్ణం కఫశుక్రానిలాపహమ్,
అక్షౌతిముక్తజాక్షోటనారికేళమధూకజమ్. ౪౩౯

త్రపుసైర్వారుకూష్మాణ్డశ్లేష్మాతకపియాళజమ్,
వాతపిత్తహరం కేళ్యం(వృష్యం) శ్లేష్మలం గురుశీతలమ్. ౪౪౦

అక్షం స్వాదు హిమం కేళ్యాం గురుపిత్తానిలాపహమ్,
పిత్తశ్లేష్మప్రశమనం శ్రీపర్ణ్యా కింశుకోద్భవమ్. ౪౪౧

తిలతైలం వరం తేషు కౌసుమ్భమవరం పరమ్,

వ్యా. దంతివిత్తులు, ముల్లంగివిత్తులు, ఆవాలు, కానుగవిత్తులు, మునగవిత్తులు, వేపగింజలు సువర్చల (ప్రొద్దుతిరుగుచెట్టు) గింజలు, గారకాయవిత్తులు, గోగువిత్తులు, గంటెనవిత్తులు, కడిమిగింజలు, సరళీదేవదారుగింజలు, ఆగరు, చేప, దేవదారు, ఇరుగుడు, సంబరేణు, నీరుడు గింజలు, నల్లజీడిగింజలు పైజెప్పినవానినుండి తీయబడినవానె తీక్ష్ణంబును, కటు-ఆమ్లరసంబును కలిగి పిత్తమును వృద్ధినొందించును. అరోచకరోగము, కుష్ఠములు, క్రిమిరోగము, కఫము, శుక్రరోగము, మేదోరోగము, వాతము వీనన్నిటిని పోగొట్టును. అందు నీరుడుగింజల తైలంబును, నల్లజీడిగింజలతైలంబును, తక్కినవానికంటె మిక్కిలి తీక్ష్ణంబులను, కారము కలిగినవియు, ఉష్ణవీర్యంబులు నగును. విశేషముగ కృములను కుష్ఠములను హరించునవియు, ఊర్ధ్వాధోమార్గములయందు వమనవిరేచనముల జేయునవియు నగును.

మరియు కానుగగింజలనూనెయు వేపనూనెయు చేదుకలిగి కొంచెము ఉష్ణము కల్గును. సరళీదేవదారునూనె కషాయతిక్తకటురసంబులుకలిగి వ్రణములను శుభ్రము జేయును. ఆవనూనె కటురసంబును ఉష్ణవీర్యంబును తీక్ష్ణగుణంబులుకలిగి కఫమును శుక్ర దోషమును వాతమును హరించును.

మరియు తాండ్రగింజలనూనెయు, పాదిరిగింజలనూనెయు, ఓడుగుగింజలనూనెయు, కొబ్బరినూనెయు, ఇప్పనూనెయు, ములుదోసగింజలనూనెయు, నక్కదోసగింజలనూనెయు, పెద్దగుమ్మడిగింజలనూనెయు, విరిగిగింజలనూనెయు, మొరిగింజలనూనెయు, ఇవియన్నియు వాతపిత్తముల హరించును. పెండ్రుకలకు మిక్కిలి హితకరములు. కఫమును వృద్ధి నొందించును. గురుత్వమును కలిగించును. శీతవీర్యము కలిగియుండును. అందు తాని విత్తులనూనె మధురరసంబును, శీతవీర్యంబును, పెండ్రుకలకు హితకరంబును, గురుత్వము కలిగినదియు, పిత్తవాతముల హరించునదియు నగును. మరియు గుమ్మడిగింజలనూనెయు,

మాంసమగింజలనూనెయు పిత్తకఫముల హరించును. పైచెప్పబడిన నాలుగు భేదములలో నువ్వుల నూనె మిక్కిలి ప్రశస్తము. కుసుమగింజలనూనె మిక్కిలి యధమము.

వసామజ్జలగుణములు

మూ. వసా మజ్జా తు వాతఘ్నౌ బలపిత్తకఫప్రదౌ. ౪౪౨
మాంసానుగస్వరూపౌ చ విద్యాన్నైదోఽపి తావివ,

వ్యా. స్నేహద్రవ్యములలో చేరినవసయు మజ్జయు వాతమును హరించును. శరీర బలమును, పిత్తమును, కఫమును వృద్ధినొందించును. మరియు పైచెప్పినవసామజ్జలు రెండును ఏజంతువుమాంసములవల పుట్టునో అట్టి మాంసమునకు చెప్పినగుణములు కలిగియుండును. మరియు మేదస్సుకూడ పైచెప్పినవిధముగ గుణాదులను గలిగియుండును.

వసాభేదములలో తారతమ్యము

మూ. శాలూకీ సాకరీ బాకీ హంసజా కుక్కుటోద్భవా. ౪౪౩
వసా శ్లేష్మా స్వవర్గేషు కుంభీరమహిషోద్భవా,
కాకమద్గువసా తద్వత్ కారణ్డోత్థా చ నిన్దితా. ౪౪౪
శాఖాదమేదసాం భాగం హస్తినం చ వరావరమ్,

వ్యా. కప్ప, పంది, కొంగ, హంస, కోడి, అను నీజంతువులమాంసమున పుట్టిన వస, తక్కినజంతువులవసకంటె మిక్కిలి శ్రేష్ఠము. మరియు కారుమొసలి, ఎనుబోతు, కాకి, నీరుకోడి, కారండవము (నీరుకాకి), అను నీజంతువులవస మిక్కిలి నిందితము.

మరియు ఆకులమేసెడిజంతువులమేదస్సులలో మేకపోతుమేదస్సు మిక్కిలి శ్రేష్ఠము; ఏనుగులమేదస్సు మిక్కిలి నిందితము.

ఇది తైలవర్గము.

మద్యవర్గః—

మూ. దీపనం రోచనం మద్యం తీక్ష్ణోష్ణం తుష్టిపుష్టిదమ్. ౪౪౫
సస్వాదుతిక్తకటుకం అమ్లపాకరసం సరమ్,
సకషాయం స్వరారోగ్యప్రతిభావర్ణకృల్లఘు. ౪౪౬
నష్టనిద్రాఽతినిద్రేభ్యో వాతం పిత్తాస్రదూషణమ్,
కృశస్థూలహితం రూక్షం సూక్ష్మం స్రోతోవిశోధనమ్.
వాతశ్లేష్మహరం యుక్త్యా పీతం విషవదన్యథా. ౪౪౭

వ్యా. పలుదెఱంగులైనమద్యములును జాఠరాగ్నిని దీపింపజేయును. రుచిని బుట్టించును. తీక్ష్ణంబును ఉష్ణంబును నగుగుణములను గలిగియుండును. సంతసమును పుష్టిని గలి

గించును. తీపియం చేదును కారమును గలిగి, ప్రధానముగ పులుపును అమ్లవిపాకమును కలిగియుండును. శరీరమున శీఘ్రముగ వ్యాపించుస్వభావము కలిగియుండును. కొంచెముగ మగరుకలిగినవి కంఠస్వరమును, శరీరారోగ్యమును, బుద్ధివికాసమును, శరీరకాంతిని కలిగించును. లేలికగ జీర్ణమగును. నిదురబట్టనివారికిని, అధికముగ నిదురవచ్చువారికిని మిక్కిలి హితకరము. రక్తమును పిత్తమును చెరచును. కృశించినవారికిని, స్థూలశరీరులకును హితకరము. రూక్షముగ నుండును. సూక్ష్మగుణంబుచే స్రోతోమార్గములయం దలిశీఘ్రముగ వ్యాపించును. అట్టిస్రోతస్సులను శుభ్రపరచును. వాతకఫములను వారించును. అట్టి మద్యమునకు శాస్త్రమునందు జెప్పినపద్ధతిప్రకారము తగినపరిమాణముతో సేవించిన వైజెప్పిన మంచిగుణములగలిగించును. అటుగాక తన కిచ్చవచ్చినట్లు విధినియమములులేక యుపయోగించినచో విషముబోలె ప్రాణములను తప్పక హింసించును.

క్రొత్త-ప్రాతమద్యములగుణములు

మూ. గురుతద్దోషజననం నవం జీర్ణమతోఽన్యథా,

వ్యా. అట్టిమద్యము క్రొత్తదిగనున్నచో గురువుగ (చిరకాలమునకు జీర్ణమగునదిగ) నుండును. వాతపిత్తశ్లేష్మముల మూడిటిని వృద్ధినొందించును. ప్రాతమద్యము నవీన మునకంటె చుల్కనగ జీర్ణమగును. త్రిదోషములవారించును.

ఇచ్చట ఒకసంవత్సరకాలమునకు లోననుండుమద్యము నవీన మనియు, అంతకన్న మునుపు చేర్చబడినది నవీన మనియు కొందరాచార్యులు వ్యవస్థచేసిరి.

మద్యపానమునందు నిషిద్ధోపచారములు

మూ. పేయం నోష్ణోపచారేణ న విరక్తక్షుధాతురైః. ౪౪౮

నాత్యర్థతీక్ష్ణమృద్వల్పసంభారం కలుషం న చ,
(నాతితీక్ష్ణమృదుస్పర్శఘనం వ్యాపన్న మేవ వా)

వ్యా. వైద్యోక్తనంబడినమద్యమును ఉష్ణములగు నాహారవిహారాద్యుపచారముల జేసికొనుచు నుపయోగింపంజనదు. విరేచనములైనప్పుడును, మిక్కిలి యాకలిగొన్నసమయ మునను, మద్యము నుపయోగింపందగదు. (అట్టిసమయములయందు వాతాదిదోషములు సమస్థితి నుండక విషమగతి నుండును కావున మద్యము నుపయోగింపందగదనుట.) మరియు మిక్కిలి తీక్ష్ణములుగ నుండుమద్యములను, మిక్కిలి మృదువులుగ నుండుమద్యములను ఆయామద్యముల కుండపలసినపరిమితికంటె తక్కువయైనపరిమాణముగల మద్యములను ఉపయోగింపంజనదు.

సురామద్యగుణము

మూ. గుల్మోదరారోచక గ్రహణీశోషవ్యాత్ప్లేహనీ గురుః. ౪౪౯

సురాఽనిలఘ్నీ మేదోఽస్రక్ స్తన్యమూత్రకఫావహా,

వ్యా. సుర యనుమద్యము గుల్మము, ఉదరరోగము, అర్శోరోగము, గ్రహణిరోగము, శోఫ పీనసన్నిటిని హరించును. శరీరమును జిడ్డుగల్గునట్లుచేయును. గురుత్వము గల్గియుండును. వాతమును హరించును. మేదస్సును చనుబాలను మూత్రమును కఫమును వృద్ధినొందించును.

వారుణీమద్యగుణము, ఖగలాదిగుణములు

మూ. తద్గుణా వారుణీ హృద్యా లఘుతీక్ష్ణా నిహన్తి చ. ౪౫౦
శూలశ్వాసవిబన్ధాగ్న్యానపీనసాన్,
(శూలప్రవాహికాశోఫతృష్ణాకుష్ఠార్శసాం హితా,)
జగలః పాచనో గ్రాహీ రూక్షస్తద్వచ్చ మేదకః. ౪౫౧
పక్వసోఽమృతసాత్వాత్ విష్టమ్భీ చ దోషకోపనః,

వ్యా. వారుణి యనుమద్యము పైజెప్పినసురామద్యముతో సమానమైనగుణము కలిగినది. హృదయమునకు హితకరమైనది. లఘుతీక్ష్ణగుణంబులు కలిగియుండును. శూల, శ్వాసము, బంధము, అగ్నిమాంద్యము, శ్వాసము, మలబంధము, కడుపుబ్బరము, పీనసము (పడిసెము), వీనిని నివర్తింపజేయును. (శూల, ప్రవాహికము, శోఫము, దప్పి, కుష్ఠము, అర్శస్సు, అను నీరోగములయందు పథ్యకరము.)

జగలము (వారుణీమద్యములో నర్ధభాగమున ఘనముగ నుండుమెద్దు) ఆహారమును జీర్ణింపజేయును. వెడలుచుండుమలమును గట్టిగజేయును. మేదకము (జగలము యొక్క క్రిందిభాగమున నుండుమెద్దు) జగలమునకు సమానమైనగుణము కలిగియుండును. రూక్షముగ నుండును. పక్వసము (మద్యకల్పములో జలమును జేర్చి చేయబడినది) సారము లేకుండుటంజేసి మలమును బంధించును. త్రిదోషములం గోపింపజేయును.

తానికాయలమద్యము

మూ. నాతితీవ్రమదా లఘ్వీ పథ్యా వై భీతకీ సురా. ౪౫౨
వ్రణే పాణ్డ్వామయే కుష్ఠే చాత్యర్థం విరుధ్యతే,

వ్యా. తానికాయలచే చేయబడినమద్యము అతితీవ్రమైన మదమును గలిగింపదు. పథ్యకరము, లఘుగుణము కలిగినది. వ్రణము, పాండురోగము, కుష్ఠము, ఈవ్యాధుల యందును ఇతరమద్యములపలె మిగుల నిషిద్ధమైనదికాదు.

యవసురాదిమద్యగుణములు

మూ. విష్టమ్భినీ యవసురా గుర్వీ రూక్షా త్రిదోషలా. ౪౫౩

కోవాళీ బృంహణీ గుర్వీ శ్లేష్మలస్తు మధూదకః,

వ్యా. యవసుర యనుమద్యము మలమును బంధించును. గురుత్వము కలిగియుండును. రూక్షగుణముకలిగి త్రిదోషముల వృద్ధినొందించును. కోవాళి యనుమద్యము పుష్టిని కలిగించును. గురుత్వమును జేయును. మధువనుమద్యము కఫమునువృద్ధినొందించును.

అరిష్టమద్యగుణము

మూ. యథా ద్రవ్యగుణోఽరిష్టః సర్వమద్యగుణౌధికః. ౪౫౮
గ్రహణీపాండుకుష్ఠార్శశ్శోఫశోథోదరజ్వరార్ద్ర,
హన్తి గుల్మక్రిమిప్లీహ్నాః కషాయాః కటువాతలః. ౪౫౯

వ్యా. అరిష్టమనుమద్యము అయామద్యమున కుత్పత్తికి ప్రధానకారణమైన ద్రవ్య మయొక్కగుణము కలిగియుండును. ఈయరిష్టమద్యము తక్కినమద్యములకంటె నధిక ములగు గుణములు కలిగియుండును. మరియు గ్రహణిరోగము, పాండురోగము, కుష్ఠ రోగము, అర్శోరోగము, శోఫ, శోథ, ఉదరరోగము, జ్వరము, గుల్మము, క్రిమిరో గము, ప్లీహవృద్ధి అను నీరోగముల హరించును. కషాయకటురసముల గలిగి వాతమును హరించును.

మార్ద్వీకమద్యగుణము

మూ. మార్ద్వీకం లేఖనంహృద్యం నాత్యుష్ణం మధురం సరమ్. ౪౬౦
అల్పపిత్తానిలం పాణ్డుమేహార్శః క్రిమినాశనః,

వ్యా. ద్రాక్షనుండి తీయబడినమద్యము మార్ద్వీకము. ఇయ్యది కఫమయందలి మిక్కిలి తీక్ష్ణమైనగుణముచేత ధాతువులను శోధించును. హృదయమునకు హితకరమైనది. మిక్కుట ముగ నుష్ణమునుచేయదు. (స్వల్పముగ చేయు ననుట). మధురముగ నుండును. శరీరమునం దలి ధాతువులలో శీఘ్రముగ వ్యాపించును. ఇతరమద్యములకంటె స్వల్పముగ పిత్తవాత ములను చేయును. పాండువు, క్రిమి అను నీరోగముల హరించును.

ఖార్జూరాదిమద్యగుణములు

మూ. అస్తాదల్పాన్తరగుణం ఖార్జూరం వాతలం గురు. ౪౬౧
శార్కరస్సురభిస్స్వాదుః హృద్యో నాతిమదో లఘుః,
సృష్టమూత్రశకృద్వాతో గౌడస్తర్పణదీపనః. ౪౬౨
వాతపిత్తకరశ్శీధుః స్నేహశ్లేష్మవికారహా,

వ్యా. ఖర్జూరమద్యము ద్రాక్షమద్యమునకంటె స్వల్పములగు గుణములు కలిగి యుండును. వాతమునుమాత్రము వృద్ధినొందించును. చక్కెరతో సంబంధించినమద్యము

మంచి పరిమళము కలిగియుండును. మధురముగ నుండును. హృదయమునకు మేలుచేయును. కొంచెముగ మదమును కలిగించును. లేలికగ జీర్ణమగును.

చెల్లమంతో సిద్ధముచేయబడినమద్యము మూత్రమును మలమును వాతమును వీనిని బైట వెడలించును. ఇంద్రియాదులకు తృప్తిని కలిగించును. అగ్నిని దీపింపజేయును. శీధు వనుమద్యము వాతపిత్తముల వృద్ధినొందించును. స్నేహపానవ్యత్యాసమున గలిగినయంప ద్రవములను, కఫరోగములను వారించును.

పక్వరసాదిమద్యగుణము

మూ. మేదశ్శ్లేష్మోదరారోష్ణుః తత్ర పక్వరసో వరః, ౪౫౯
ఛేద మథ్వాసవః తీక్ష్ణుః మేహాపీనసకాసజిత్,
సురాసవస్తీ ప్రమదః స్వాదుతీక్ష్ణో ఒనిలాపహాః. ౪౬౦
మైరేయో మధురో వృష్యః స్వాదుస్సన్తర్పణో గురుః,

వ్యా. (శీధురసము అనుమద్యము పక్వరసము, అపక్వరసము నని రెండు తెఱంగులు. అందు కాచబడినచెరకురసముచే గలిగినది పక్వరసము, చెఱకురసమును కాచక పచ్చిగనే సిద్ధముచేయబడినది అపక్వరసము, అందు) అపక్వరస మను శీధుమద్యము మేదస్సును, శ్లేష్మను, ఉదరమును, అర్శస్సును వారించును. ఇయ్యది మిగుల శ్రేష్ఠము.

(తేనెచే సిద్ధముచేయబడినమద్యము మాధవ మనబడును) ఇయ్యది శరీరమున గట్టి పడి మలాదుల విడదీయును. మిక్కిలి తీక్ష్ణగుణము కలిగియుండును. ప్రమేహమును, పీనసమును, కాసమును వారించును.

(సురయనుమద్యములలో తేనెజేర్చి సిద్ధముజేయబడినది సురాసవము) ఆయ్యది తీవ్రమైనమదమును గలిగించును. లేపి కలిగి తీక్ష్ణముగ నుండును. వాతమును హరించును.

మైరేయమనుమద్యము మధురంబును, వృష్యంబును, ఇంద్రియాదుల దృప్తినొందించునదియు, గురుత్వము కలిగించునదియు నగును.

మూ. ధాతక్యభిషుతో జీర్ణః రూక్షో రోచనదీపనః. ౪౬౧
ద్రాక్షాసవో మధుసమః పరమం స తు దీపనః,
మాధ్వీకసదృశోః ప్రోక్తః మృద్వీకేక్షురసాసవః. ౪౬౨
సమాసాదాసవో హృద్యః వాతళః స్వాదుథానుగః,
ద్రాక్షేక్షుమాక్షీకం శాలీరు త్తమా ప్రీపిపఞ్చమాః. ౪౬౩
*మద్యకారా యవేళోన్న యావన్మదతి రూపకమ్,
గుణైర్యథోల్బణంవిద్యాన్మద్యమాకారసఙ్కరాత్. ౪౬౪

---

* ఈగుర్తుగలశ్లోకము సరిగా నర్థము నిచ్చుటలేదు. కాబట్టి వ్యాఖ్యానకారులు వివరింపలేదు.

వ్యా. ఆకాపువ్వుతో సిద్ధముచేయబడినమద్యము (ఆసవము) ప్రాతదియైనచో రూక్షణంబును, రుచిని బుట్టించునదియు, అగ్నిని దీపింపజేయునదియు నగును. ద్రాక్ష మద్యము (ద్రాక్షపండ్లతో సిద్ధముచేయబడినయాసవము) మధుమద్యముతో సమానమై యుండును. ఇట్యాది మిక్కిలి దీపనముగ నుండును. మరియు ద్రాక్షపండ్లచే సిద్ధమైనయాసవంబును, చెఱుకురసముచే సిద్ధమైనయాసవంబును మాధ్వీకమద్యముతో సమానగుణములుగ నుండును. మఱియు ఆసవములు ఏయేద్రవ్యములనుండి సిద్ధముచేయబడునో ఆయాద్రవ్య ములకు జెప్పినగుణములు ప్రధానములుగగలిగి, హృదయమునకు హితకరంబులును, వాత మును వృద్ధినొందించునవిషం నగును. ఇది సామాన్యముగ నాసవముల కన్నిటికి నియతము.

మరియు ద్రాక్షపండ్లు, చెఱుకురసము, లేసె, శాలిధాన్యము, వ్రీహిధాన్యము, అను నీయైదిటిచే సిద్ధములగుమద్యములు మిక్కిలి యుత్తమములు.

శుక్త (పులిసినకల్లు) గుణము

మూ. రక్తపిత్తకఫోత్లేశీ శుక్తం వాతానులోమనమ్,
భృశోష్ణతీక్ష్ణరూక్షామ్లమ్* హృద్యం రుచికరం సరమ్. ౪౬౫
దీపనంశిశిరస్పర్శం పాండ్వామయకృమినాశనమ్,

వ్యా. శుక్తము (పులిసినకల్లు) రక్తపిత్తమును కఫమును బోగొట్టును. ప్రతిలోమ ముగ సంచరించువాతమును అనులోమగతిగ జేయును. మిక్కిలి ఉష్ణంబును, తీక్ష్ణంబును, రూక్షంబును, ఆమ్ల (పులుపు) రసంబును నగును. హృదయమునకు హితకరమగును. రుచిని పుట్టించును. రసాదిధాతువులయందు శీఘ్రముగ వ్యాపించును. జాఠరాగ్నిని దీపింప జేయును. చల్లనైనస్పర్శము కలిగియుండును. పాండురోగము, నేత్రరోగములు, క్రిములు, వీనిని కూరింపజేయును.

గుడాదిశుక్తసారతమ్యము

మూ. గుడేక్షుమధ్వమార్ద్వీకశుక్తం లఘు యథోత్తరమ్. ౪౬౬

వ్యా. గుడ (బెల్లముచే సిద్ధమైన) శుక్తము, ఇక్షు (చెరకురసముచే సిద్ధమైన) శుక్తము, మద్య (మద్యముచేసైన) శుక్తము, ద్రాక్ష (ద్రాక్షపండ్లచే సిద్ధమైన) శుక్తము అను నీనాల్గుశుక్తభేదములలో నొకదానికంటె నొకటి లఘువుగ నుండును.

---

* విదాహిభృశతీక్ష్ణోష్ణమ్.

ఆసుతలక్షణము

మూ. కన్దమూలఫలాద్యం చ తద్వద్విద్యాత్తదాసుతమ్,

వ్యా. గడ్డలు, వేళ్లు, పండ్లు మొదలగువానినిచేర్చి సిద్ధముచేయబడినగుడ ళుక్తము మున్నగు పైచెప్పినళుక్తములను ఆసుతము లనబడును. ఇవి పైచెప్పినవిధమగనే వరుసగ నొకదానికంటెనొకటి లఘుతరముగ నుండును. (అధికళక్తికలగుడాదిళుక్తములు కంద మూలాదులగుణముల నాకర్షించి యాకందమూలాదులకు తనస్వరూపమునే కలుగచేయు నని భావము.)

శాండాకిగుణము

మూ. శాణ్డాకి చాసుతం చాన్యత్ కో(కా)లామ్లం రోచనం లఘు.

వ్యా. (ముల్లంగి, ఆవకూర, ఈరెండిటినిచేర్చి పక్వముచేసి నల్లజీలకఱ్ఱి, నల్లావాలు, వీనిచే భావనచేసినది శాండాకి యనబడును.) అట్టిశాండాకియు, కాలవిశేషమునందేసి పులి సినళుక్తంబును రుచిని కల్గించును. తేలికగ జీర్ణమగును.

ధాన్యామ్లగుణము

మూ. ధాన్యామ్లం భేది తీక్ష్ణోష్ణం పిత్తకృత్ స్పర్శశీతలమ్,
శ్రమక్లమహరం రుచ్యం దీపనం వస్తిశూలసుత్.
శస్తమాస్థాపనే హృద్యంలఘువాతకఫాపహమ్,

ధాన్యామ్లము (కలి) కఠినముగ నుండుమలమును భేదించును. తీక్ష్ణంబును, ఉష్ణ వీర్యంబు నగును. పిత్తమును వృద్ధిచేయును. స్వాభావికముగ శీతస్పర్శము కలిగియుండును. వ్యాయామాదులచే నైనఆయాసమును, వ్యాయామాదికారణములేకయే కలిగినబడలికను పోగొట్టును; రుచిని బుట్టించును. అగ్నిని దీపింపచేయును. వస్తిలో కలిగినశూలను హరించును. ఆస్థాపనవస్తియందు మిగుల ప్రశస్తమైనది. హృదయమునకు మేలుచేయును. తేలికగ జీర్ణమగును. వాతకఫముల హరించును.

సౌవీరక-తుషోదకగుణములు

మూ. ఏభిరేవ గుణైర్యుక్తే సౌవీరకతుషోదకే.
క్రిమిహృద్రోగగుల్మార్శః పాణ్డుశోఫనిబర్హణే,
తేక్రమాత్ విద్విషైర్విద్యాత్ సతుషైశ్చ యవైః కృతః.

వ్యా. పొట్టులేనియవలచే సిద్ధముచేయబడిన కాంజికము సౌవీరకము, పొట్టుతో గూడినయవలచేత సిద్ధముచేయబడిన కాంజికము తుషోదకము ఈరెండును పైచెప్పినధా న్యామ్లగుణములు కలిగియుండును. మరియు క్రిమిరోగమును, హృద్రోగమును, గుల్మ

మును, ఆర్శోరోగమును, పాండురోగమును, శోఫమును పైజెప్పినసావీరకతుషోదకములు హరించును.

ఇది మద్యవర్గము.

మూత్రవర్గము, దానిసామాన్యగుణము

మూ. మూత్రం గోఽజావిమహిషీగజాశ్వోష్ట్రఖరోద్భవమ్,
పిత్తలం రూక్షతీక్ష్ణోష్ణం లవణానురసం కటు. ౪౭౧
క్రిమిశోఫోదరానాహ శూలపాండుకఫానిలాన్,
గుల్మారుచివిషశ్విత్రకుష్ఠార్శాంసి జయేల్లఘు. ౪౭౨

వ్యా. ఆవు, మేక, గొఱ్ఱె, గేదె, ఏనుగు, గుఱ్ఱము, ఒంటె, గాడిదె, అను నీజంతువులమూత్రము పిత్తమును వృద్ధినొందించును. రూక్ష-తీక్ష్ణ-ఉష్ణగుణంబులును, లవణరసము అనురసముగగల కటురసంబును కలిగియుండును. క్రిమిరోగము, శోఫము, ఉదరము, కడుపుబ్బరము, శూల, పాండురోగము, కఫము, వాతము, గుల్మము, అరోచకము, విషము, శ్విత్రము, కుష్ఠము, అర్శోరోగము అను నీరోగముల నన్నిటిని హరించును. చుల్కనగా భేదనమగును.

గోమూత్రగుణము

మూ. దీపనం పాచనం భేది లేఖ్యం గోమూత్రముత్తమమ్,
విరేకాస్థాపనాలేపస్వేదాదిషు చ పూజితమ్. ౪౭౩

వ్యా. పైజెప్పినమూత్రవర్గములలో గోమూత్రము మిక్కిలి యుత్తమము. ఇయ్యది అగ్నిని దీపింపజేయును. భుజింపబడిన యాహారపదార్థముల భేదింపజేయును. గట్టిపడి యుండుమలాదుల భేదించును. విరేచనమునకును, ఆస్థాపనవస్తికిని, పట్టువేయుటకును, చెమటబట్టించు స్వేదనకర్మమునకును క్షీమన్నగు నిరూహచికిత్సలకును మిగుల ప్రశస్తముగ నుండును.

మేకపంచికము

మూ. కాసశ్వాసహరం ఛాగం కామలాపాండుశోఫజిత్,
పూరణాత్కర్ణశూలఘ్నం కటుతిక్తమశీతలమ్. ౪౭౪

వ్యా. మేకపంచికము కాసశ్వాసముల హరించును. కామల, పాండురోగము, శోఫ, అనురోగముల హరించును. చెవిలో నిండించినయెడ చెవిపోటును పోగొట్టును. కటుతిక్తరసములు కలిగి శీతలము కాకయుండును.

గొఱియలమూత్రగుణము

మూ. కాసప్లీహోదరశ్వాసశోషవర్ప్యగ్రహే హితమ్,
సక్షారతిక్తకటుకమున్ముష్ణం వాతఘ్నమావికమ్. ౪౭౫

వ్యా. గొఱియలమూత్రము కారము చేదు ఉప్పును కలిగి యుష్ణముగ నుండును. కాసము, ప్లీహము, ఉదరము, శ్వాసము, శోషము, మలబంధము అను నీరోగములయందు హితకరముగ నుండును. వాతమును హరించును.

గేదెలమూత్రగుణము

మూ. దుర్నామోదరశూలేమ కుష్ఠమేహావిశుద్ధిషు,
ఆనాహశోఫగుల్మేషు హితం పాణ్డౌ చ మాహిషమ్. ౪౭౬

వ్యా. ఎనుములమూత్రము దుర్నామ మనువ్యాధియందును, ఉదరరోగము నందును, శూలరోగమునందును, కుష్ఠములయందును, ప్రమేహమునందును, శోధనచికిత్స యందును, కడుపుబ్బరమునందును, శోఫమునందును, గుల్మవ్యాధియందును, పాండురో గమునందును మిక్కిలి హితకరముగ నుండును.

ఏనుగు మున్నగువాని మూత్రములగుణము

మూ. దద్యాత్ క్షయే కిలాసే చ గజవాజిసముద్భవమ్,
వాస్త్యున్మాదమపస్మారకృమికుష్ఠం చ రాసభమ్. ౪౭౭
గ్రహమేదోవికారఘ్నం తీక్ష్ణం గ్రహణిరోగనుత్,
దీపనం గార్దభం మూత్రం కృమివాతకఫాపహమ్. ౪౭౮
కషాయతిక్తమేషాణాం హిద్మశ్వాసహరం శకృత్,

వ్యా. ఏనుగులమూత్రంబును గుఱ్ఱములమూత్రంబును, క్షయరోగమునందును, కిలాస (సిబ్బె) మునందును ఉపయోగింపంజను. గాడిదలమూత్రము ఉన్మాదమును, అప స్మారమును, క్రిములను, కుష్ఠమును వీనినన్నిటిని హరించును. మరియు మలమూత్రాది బంధమును, మేదోరోగమును హరించును. తీక్ష్ణముగ నుండును. గ్రహణిరోగమును హరించును. అగ్నిని దీపింపజేయును. వాతకఫములను హరించును. పైజెప్పినజంతువుల పురీషము కషాయతిక్తరసములు కలిగియుండును. ఎక్కిళ్లను శ్వాసమును హరించును.

పిత్తగుణము

మూ. పిత్తం తిక్తం విషహరం రోచనం కఫపిత్తజిత్. ౪౭౯

వ్యా. ఆవు మొదలగువ నిపిత్తము (గోరోచనము మొదలగునవి) కొంచెము చేదుగ నుండును. విషమును హరించును. రుచిని పుట్టించును. కఫపిత్తముల హరించును.

మనుష్యులమూత్రగుణము

మూ. తిక్తం పామాహరం మూత్రం మానుషం తు విషాపహమ్,

వ్యా. మనుష్యులమూత్రము కొంచెము చేదుగ నుండును. తీటను మాన్పును. విషమును హరించును.

బంగరుగుణము

మూ. సువర్ణం బృంహణం స్నిగ్ధం మధురం రసపాకయోః
మేధ్యంవిషాపహం శీతం సకషాయం రసాయనమ్. ౪౮౦

వ్యా. బంగరు శరీరపుష్టిని కలిగించును. స్నిగ్ధముగ నుండును. రసమునందును విపాకమునందును మధురముగ నుండును. బుద్ధిని వృద్ధినొందించును. విషమును పోగొట్టును. శీతవీర్యంబును, రసాయనంబును నగును. [జర(ముదిమినము)ను వ్యాధిని రానీయక ఆయువును వృద్ధిచేయునది రసాయనము.]

వెండిగుణము

మూ. రూప్యం స్నిగ్ధం కషాయామ్లం విపాకే మధురం సరమ్,
వయసస్థాపనం శీతం లేఖనం వాతపిత్తజిత్. ౪౮౧

వ్యా. వెండి స్నిగ్ధంబును, కషాయ-అమ్లరసములు కలిగినదియును, మధురవిపాకంబునునై శరీరమున శీఘ్రముగ వ్యాపించుస్వభావము కలిగియుండును. వయస్సును స్థిరముగ జేయును. శీతవీర్యముకలిగినది మలాదుల లేఖనముజేయును. వాతపిత్తముల జయించును.

తామ్రగుణము

మూ. తామ్రం సతిక్తమధురకషాయం లేఖనం లఘు,
కటుపాకరసం శీతం రోపణం కఫపిత్తజిత్. ౪౮౨

వ్యా. తామ్రము (రాగి) చేదు తీపి వగరును కలిగియుండును. మలాదుల లేఖనముజేయును. లఘుగుణము కలిగియుండును. కటురసంబును కటువిపాకంబునుకలిగి శీతవీర్యమగును. వ్రణముల మాన్పును. కఫపిత్తముల హరించును.

కాంస్యగుణము

మూ. కాంస్యం కషాయానురసం విశదం లేఖనం పరమ్,
దృష్టిప్రసాదనంరూక్షం తిక్తంపిత్తకఫాపహమ్. ౪౮౩

వ్యా. కంచు తిక్తరసము ప్రధానంబుగను, కషాయరసము అనురసంబుగను కలిగియుండును. మరియు విశదంబును లేఖనంబునునై దృష్టిని నిర్మలముగజేయును. రూక్షంబుగ నుండును. పిత్తకఫముల హరించును.

ఇత్తడిగుణము

మూ. రీతికాకటుతిక్తోష్ణాగుల్మప్లీహకఫాస్రజిత్,

వ్యా. ఇత్తడి కటుతిక్తరసంబులును, ఉష్ణవీర్యంబును కలిగి గుల్మమును ప్లీహవృద్ధిని కఫమును రక్తమును జయించును.

సీసగుణము

మూ. సతిక్తలవణం భేదిపాండ్వుత్వక్కృమివాతనుత్. ౪౮౪
సీసం లేఖసమత్వగ్ధం కషాయం గ్రాహి మేహాదిత్,

వ్యా. సీసము తిక్తరసంబును లవణరసంబును కలిగియుండును. పాండురోగమును చర్మరోగమును క్రిమిరోగమును వాతమును హరించును. మలాదుల లేఖనముజేయును కషాయరసము మిక్కుటముగ కలిగియుండును. మలాదులను వెడలసీయక నిలుపును. విశేషముగ ప్రమేహముల హరించును.

వంగగుణము

మూ. తద్వద్వఙ్గాహ్వాయం తిక్తం సీసతుల్యగుణం సరమ్. ౪౮౫

వ్యా. వంగము సీసమునకు సమానగుణములు కలిగియుండును. చేదు కలిగి శరీరమున శీఘ్రముగ వ్యాపించుస్వభావము కలిగియుండును.

తీక్ష్ణలోహగుణము

మూ. చతుష్యం కృష్ణ(తీక్ష్ణ)లోహం తు కషాయం స్వాదు తిక్తకమ్,
లేఖనం వాతనుత్ శీతం క్రిమిపిత్తకఫప్రణుత్. ౪౮౬

వ్యా. కృష్ణలోహము (ఇనుము ఉక్కు) నేత్రములకు హితకరము. పగరు, తీపి, చేదు అను నీమూడురసములును కలిగియుండును. ధాతువులను లేఖనముచేయును. వాతమును హరించును. శీతవీర్యము కలిగినది. క్రిములను వాతపిత్తకఫములను హరించును.

వర్త-కాంతలోహములగుణములు

మూ. వర్తలోహం త్రిదోషఘ్నం కట్వమ్లం నాతిశీతలమ్,
తీక్ష్ణోద్వరమయస్కాన్తం మేహపాణ్డ్వామయాపహమ్. ౪౮౭
వయసస్థాపనం వృద్ధ్యం వృష్యం స్యాత్కాన్తకాసనుత్,

వ్యా. వర్తలోహము త్రిదోషముల హరించును. కటు అమ్లరసంబులు కలిగియుండును. కొంచెముగ శీతలమును కలిగించును. అయస్కాంతము తీక్ష్ణ (ఉక్కు) లోహమున కంటె మిక్కిలి శ్రేష్ఠముగనుండును. మేహరోగములను, పాండురోగములను, హరించును.

భయస్సు (యౌవనము)ను చెడసేయక నిలుపును. శుక్రమును వృద్ధినొందించును. హృదయమునకు మిక్కిలి హితకరము. కుష్ఠమును కాసమును హరించును.

లోహకిట్టగుణము

మూ. కిట్టం కటూష్ణం క్రిమినుత్ పురాణం పాండుశోషనుత్. ౪౮౮
శ్వయాదిసర్వదోషఘ్నం సంస్కారాత్సర్వదోషనుత్,

వ్యా. కిట్టము (ఇనుపచిట్టెము) కటురసంబును ఉష్ణగుణంబును కలిగియుండును. క్రిములను హరించును. ఆయ్యది మిక్కిలి ప్రాశ్వదియైనచో పాండువులను, శోషమును, శ్వయ మున్నగురోగములను హరించును. మరియు సంస్కారవిశేషముచేత నానావిధరోగములను హరించును.

ఇది లోహవర్గము.

మాణిక్యగుణములు

మూ. మాణిక్యం శిశిరం స్నిగ్ధం మృదుకాన్తికరం లఘు. ౪౮౯
దీపనం వృష్యమాయుష్యంమనోజ్ఞం గ్రహదోషనుత్,

వ్యా. మాణిక్యము శీతవీర్యంబును, స్నిగ్ధంబును, మృదుగుణంబునునై శరీరకాంతిని కలిగించును. తేలికగ జీర్ణమగును. అగ్నిని దీపింపజేయును. శుక్రమును వృద్ధినొందించును. ఆయుఃవును వృద్ధినొందించును. మిక్కిలి మనోరంజకమై నానావిధగ్రహములదోషములను హరించును.

ముత్యములగుణము

మూ. మక్తాఫలం హిమస్పర్శం తీక్ష్ణం చోష్ణం శ్వయాపహమ్. ౪౯౦
దీపనం కఫశూలఘ్నం మనోజ్ఞం సర్వదోషనుత్,

వ్యా. ముత్యములు స్పర్శమున చల్లగ నుండును. తీక్ష్ణగుణంబును, ఉష్ణవీర్యంబునునై శ్వయమును హరించును. అగ్నిని దీపింపజేయును. కఫమును శూలలను హరించును. మనస్సునకు మిక్కిలి రమ్యంబును త్రిదోషహరంబును నగును.

పవడపుష్పరాగములగుణము

మూ. ప్రవాళం కఫపిత్తఘ్నం రక్తపిత్తాతిసారజిత్. ౪౯౧
పుష్పరాగం పుష్టికరం శ్లేష్మలం గురుశీతలమ్,

వ్యా. పగడము కఫపిత్తములను, రక్తపిత్తమును అతిసారమును హరించును. పుష్పరాగము శర-ఇంద్రియములకు పుష్టిని కలిగించును. కఫమును వృద్ధినొందించును. గురుత్వమును కలిగించును. శీతలమును కలిగించును.

తార్క్ష్యాదిమణిగుణములు

మూ. తార్క్ష్యం తుపిత్తలంకాంతం లఘుగ్రాహి త్రిదోషనుత్.
నీలం శీతం గురు స్నిగ్ధం మధురం పిత్తనాశనమ్,
గోమేదకం కఫహరం లేఖనం వహ్నిదీపనమ్.
వజ్రవైడూర్యకేస్నిగ్ధే సర్వారోగాణ వ్యపోహతః,

వ్యా. తార్క్ష్యము(పచ్చ)పిత్తమును వృద్ధినొందించును. మనోహరమైనది. తేలికగ జీర్ణమగును. విరేచనముల నడ్డుపరచును. త్రిదోషముల హరించును. నీలమణి శీతవీర్యము. గురుత్వమును గల్గించును. స్నిగ్ధముగనుండును. మధురరసము కలిగినది. పిత్తమును శమింప జేయును. గోమేదకమణి కఫమును హరించును. ధాతువుల లేఖనముజేయును. అగ్నిని దీపింపజేయును. వజ్రము, వైడూర్యము, అను నీమణులు రెండును స్నిగ్ధములుగ నుండును. రోగముల నన్నిటిని పోనడచును.

రత్నసామాన్యగుణములు

మూ. సర్వాణి రత్నాని మనోహరాణి నిష్ణ్నాని సంయోగవశేన
రోగాణ, నిహన్యురేతాని సదాధృతాని గ్రహైశ్చజాతాస్సకల
లాశ్చ పీడాః.

వ్యా. పైచెప్పినరత్నములన్నియు మిక్కిలి మనోహరములు, వీనిభస్మాదులను ఆయారోగముల కనుకూలములైన యౌషధములతోగూర్చి యుపయోగించినయెడ రోగ ముల నన్నిటిని హరించును. మరియు నీమణులను ఎల్లపుడును ధరించినయెడ క్రూరము లగు మాతృకాదిగ్రహములచే గలిగిన నానావిధబాధలను నివర్తింపజేయును.

స్ఫటికగుణములు

మూ. స్ఫటికం శీతలం హృద్యం చక్షుష్యం వ్రణకుష్ఠనుత్,
సౌరమున్మీవీర్యం చ కాచం దృష్టితృదష్టినాత్.

వ్యా. స్ఫటికము శీతలముగ నుండును. హృదయమునకు హితకరము. నేత్రములకు హితమైనది. వ్రణములను కుష్ఠములను మాన్పును. సౌరరసముకలిగి యున్మీవీర్యమై యుం డును. దీనిని నేత్రముల కంజనముచేసినచో కాచరోగమును హరించి దృష్టికి బలము నిచ్చును.

శంఖ-సముద్రములగుణములు

మూ. శఙ్ఖోదధిమలౌ శీతౌ కషాయావతిలేఖనౌ,
తుత్థం సౌరకటుకం కషాయం విశదం లఘు.

లేఖనం ఛేదిచత్తుష్యం క్రిమికణ్డూవిషాపహమ్,

వ్యా. శంఖంబును, ఉదధిమలంబు (సముద్రపునురుగు)ను, శీతవీర్యములు. కషాయ రసము కలిగియుండును. ఇవిరెండును మిక్కిలి లేఖనములు. తుత్థము (మైల్‌తుత్తము) క్షారకటురసములు కలిగియుండును. కషాయరసము అనురసముగ నుండును. శీతలఘుగుణం బులను కలిగియుండును. ఇత్యాది ధాతువులను లేఖనముజేయును. మలాదుల ఛేదించును. నేత్రములకు హితకరము. క్రిములను దురదను విషమును వారించును.

రసకగుణములు

మూ. రసకో రఙ్జకో రూక్షః శ్లేష్మఘ్నో వాతకృద్గిమః. ౪౭౭
విశదోగ్రైరికస్నిగ్ధః కషాయమధురో హిమః,
క్షత్తుభ్యోరక్తపిత్తఘ్నఃచర్దిహిద్ధ్మావిషాపహః. ౪౭౮

వ్యా. రసక మనునది రక్తవర్ణమును కలిగించును. రూక్షంబై యుండును. కఫమును వారించును. వాతమును వృద్ధినొందించును. శీతవీర్యముకలిగినది. గైరికము (కావిరాయి) విశదంబును స్నిగ్ధంబును, కషాయమధురరసములుకలిగినదియు, శీతవీర్యంబును నగును. నేత్ర ములకు హితమైనది. రక్తపిత్తమును వారించును. వాంతిని ఎక్కిళ్లను విషమును పోగొట్టును.

అథ గన్ధకాదయః—

గంధకగుణములు

మూ. గన్ధకః కటుతిక్తోష్ణః క్రిమికుష్ఠవిషప్రణుత్,
స్నిగ్ధం కషాయం కటుకం హరితాళం విషప్రణుత్. ౪౭౯

వ్యా. గంధకము కటుతిక్తరసంబులును, ఉష్ణమైనగుణవీర్యంబులును కలిగియుం డును. క్రిములను కుష్ఠమును, విషమును వారించును. తాళకము స్నిగ్ధంబును కషాయరసం బును కటురసంబును కలిగియుండును. విషమును వారించును.

మణిశిలగుణము

మూ. కఫఘ్నీ తిక్తకటుకా మనోహ్వా లేఖనీ సరా,

వ్యా. మణిశిల కఫమును వారించును. తిక్తకటురసములు కలిగియుండును. ధాతు వుల లేఖనముచేయును. శరీరమున శీఘ్రముగ వ్యాపించుస్వభావము కలిగినది.

గంగసిందూరగుణము

మూ. సిన్దూరం కటుకం పుణ్యం విషవీసర్పకుష్ఠజిత్. ౪౮౦

వ్యా. గంగసిందూరము కటురసంబును, విషమును విసర్పమును కుష్ఠమును వారిం చును. పావనమైనది.

కాంక్షీగుణము

మూ. కాంక్షీకషాయకటుకా కేళ్యా కర్ణ్యా విషప్రణుత్,
కణ్డూవిసర్పశ్విత్రాణాం నాశినీ వ్రణరోపణీ. ౫౦౧

వ్యా. కాంక్షీ యనునది (?)) కషాయకటురసములు కలిగియుండును. వెండ్రుకలకు హితకరము. కంఠమునకు మిక్కిలి మేలుచేయును. విసర్పము, దురద, విషము, శ్విత్రకుష్ఠము అనువానిని పోగొట్టును. వ్రణముల మాన్పును.

కాసీసగుణము

మూ. కాసీసం పుష్పకాసీసం లవణామ్లకషాయకమ్,
ఉష్ణం కఫానిలశ్విత్రవిషకణ్డ్వామయాపహమ్. ౫౦౨

వ్యా. కాసీసము (అన్నభేది) వాలుకాకాసీసము, పుష్పకాసీసము నని రెండువిధములు. ఈరెండును లవణ-ఆమ్ల-కషాయరసంబులును, ఉష్ణగుణవీర్యంబులును కలిగియుండును. కఫమును, వాతమును, శ్విత్రకుష్ఠమును, విషమును, కుష్ఠరోగమును హరించును.

కంకుష్ఠగుణము

మూ. కఙ్కుష్ఠం కటుతిక్తోష్ణం వ్రణ్యం శూలనిబర్హణమ్,

వ్యా. కంకుష్ఠము కటుతిక్తరసములుకలిగి, ఉష్ణవీర్యముగ నుండును. వ్రణములకు హితకరము. శూలరోగమును హరించును.

మాక్షీకగుణము

మూ. స్వాదుతిక్తకషాయోష్ణం మాక్షీకం రాజయక్ష్మజిత్. ౫౦౩
మేహకుష్ఠాక్షిరుక్పాణ్డుచ్ఛర్దివాద్మవిషాపహమ్.

వ్యా. మాక్షీకము మధురతిక్తకషాయరసంబులును, ఉష్ణవీర్యంబును కలిగినది. రాజయక్ష్మమును, ప్రమేహమును, కుష్ఠములను, నేత్రరోగములను, పాండురోగమును, పవనమును, ఎక్కిళ్లను, విషమును, వీని నన్నింటిని హరించును.

విమల-సస్యగుణములు

మూ. కటుకౌ లేఖనౌ స్వాదుపాకౌ విమలసస్యకౌ. ౫౦౪

వ్యా. విమలంబును, సస్యకంబును ధాతువుల లేఖనము జేయును. మధురపాకము కలిగినవి.

చపల-వజ్ర-వైక్రాన్తగుణములు

మూ. తిక్తోష్ణమధురస్నిగ్ధః లేఖనశ్చపలోపలః,
కుష్ఠఘ్నో వజ్రవైక్రాన్తౌ రాజయక్ష్మవిషాపహౌ. ౫౦౫

వ్యా. చపలము తిక్తరసంబును, ఉష్ణవీర్యంబును, మధురవిపాకంబును కలిగినది. స్నిగ్ధముగ నుండును. లేఖనము, వజ్రంబును, వైక్రాంతంబును కుష్ఠమును హరించును. రాజయక్ష్మమును విషమును హరించును.

అభ్రకగుణము

మూ. అభ్రకం బల్యమాయుష్యం రూక్షం పిత్తానిలాపహమ్,

వ్యా. అభ్రకము బలమును కలిగించును. ఆయువును వృద్ధినందించును. రూక్ష గుణము కలిగినది. పిత్తమును వాతమును హరించును.

అంజనములు, వానిగుణములు

మూ. కన్దళా కటుతిక్తోష్ణా మేహకుష్ఠవిషాపహా. ౫౦౬
కషాయమధురం శీతం లేఖనం నీలమఞ్జనమ్,
రక్తపిత్తవిషచ్ఛర్దిహిక్కాఘ్నం దృక్ప్రసాదనమ్. ౫౦౭
స్రోతోఽఞ్జనం వరం తత్ర; తతస్సౌవీరకాఞ్జనమ్,
కఫఘ్నం తిక్తకటుకం ఛేదిసోష్ణం రసాఞ్జనమ్. ౫౦౮
పుష్పాఞ్జనం నేత్రరుజో విషహిక్కాపహం హిమమ్,
నీలాఞ్జనం ప్రమేహార్శోమేదోఘ్నం నేత్రరోగజిత్. ౫౦౯

వ్యా. స్రోతోంజనము (శుక్తాయి) కటుతిక్తరసంబులును, ఉష్ణవీర్యంబునుకలిగి, మేహరోగములను, కుష్ఠములను, విషమును బోగొట్టును. నీలాంజనము కషాయ మధురరసం బులును, శీతవీర్యంబును, కలిగి దోషముల లేఖముచేయును. రక్తపిత్తమును, విషమును, వాంతిని, ఎక్కిళ్లను హరించును. నేత్రములను నిర్మలముగ జేయును. వైజెప్పిన అంజనముల రెంటిలో స్రోతోంజనము మిగుల శ్రేష్ఠమైనది.

సౌవీరాఞ్జనము కఫమును హరించును. తిక్తకటురసములు కలిగియుండును. రసాం జనము మలాదుల ఛేదించును. ఉష్ణవీర్యముకలిగినది. పుష్పాఞ్జనము నేత్రరోగముల కన్నిం టికిని అనుకూలముగ నుండును; విషమును ఎక్కిళ్లను హరించును. శీతవీర్యము కలిగినది. వైజెప్పిన నీలాంజనము ప్రమేహములను, అర్శోరోగమును, మేదోరోగమును, నేత్రరో గములను హరించును.

శిలాజతువు, దానిసామాన్యగుణములు

మూ. హిమాద్రిస్థో ధాతురసశ్శిలాఖ్యోఽభిదీయతే,
శిలాభ్యోయస్య యజ్జాతం ధాతోస్తత్తద్గుణం వదేత్. ౫౧౦
సర్వం చ తిక్తకం రూక్షం నాత్యుష్ణం కటుపాకతః,

వ్యా. హిమాలయమున స్వర్ణాదిధాతువులవలన పుట్టినరసము (సారము) శిలాజిత్తని చెప్పబడును. హిమాలయమునందలి రాళ్లయందు ఏధాతువువలన నేరసము పుట్టునో అట్టి ధాతురసమునకు ఆధాతువుయొక్కగుణములే స్థాయికముగ కలిగియుండును. మరియు శిలాజతు సామాన్యముగ తిక్తరసంబును, రూక్షగుణంబును, కొంచెముగ నుష్ణగుణంబును, కటువిపాకంబును కలిగియుండును.

గోమూత్రశిలాజతు, కర్పూరశిలాజతుగుణములు

మూ. భేదనం సకషాయామ్లం శాసాం తత్ర ప్రశస్యతే. ౫౧౧
గోమూత్ర గన్ధికృష్ణం గుగ్గుల్వాభం విశేష్కరమ్మృత్స్నామ్,
స్నిగ్ధమనమ్లకషాయం మృదుగురుచశిలాజతుశ్రేష్ఠమ్. ౫౧౨
యోగవాహిరసో వ్రణ్యః చక్షుష్యం క్రిమికుష్ఠజిత్.

వ్యా. అట్టి శిలాజతువులలో గోమూత్రమునుబోలిన వాసనకలిగి నల్లగ నుండునది గోమూత్రశిలాజతువు. ఇయ్యది మలమూత్రాదుల పట్టును వదలించి భేదించును. జిగురుగ నుండును. స్నిగ్ధమును కషాయామ్లరసములు లేనిదియు మృదువును బరువైనదియునగు శిలాజతువు శ్రేష్ఠమైనది. ఈశిలాజతువు యోగవాహి ; (ఏవస్తువుతోగూడిన నావస్తువు గుణములుగల్గినది). కొంచెము దుర్గంధముకల్గియుండును. నేత్రములకు హితకరము ; క్రిములను కుష్ఠములను వారించును. ఈరెండింటిలో గోమూత్రశిలాజతువు మిగుల గుణోత్తరమైనది.

ఇచ్చట నీవిషయము నెఱుంగునది:—ఎండకాలమున హిమాలయపర్వతమునందలి ధాతువులు కఠినమగుసూర్యతాపమునంజేసి కరగి రాళ్లపై వ్యాపించి గడ్డకట్టియుండును. అదియే శిలాజతువు. ఇయ్యది గోమూత్రశిలాజతువు అనియు, కర్పూరశిలాజతువు అనియు రెండు తెఱంగులు. అందు నల్లనై గోమూత్రమునుబోలిన వాసనకల్గినది గోమూత్రశిలాజతువు. గుగ్గిలమువలె గడ్డకట్టి తెల్లనిరంగుకల్గినది కర్పూరశిలాజతువు. ఈరెండింటిలో గోమూత్రశిలాజతువు మిక్కిలి శ్రేష్ఠమైనది. ఈరెంటిగుణాదులు వేరువేరయైని బేరొక్కనంబడియె.

పెదురుప్పగుణము

మూ. కషాయమధురా రూక్షా కాసఘ్నీ వంశలోచనా. ౫౧౩
తుగాక్షీరిక్షయశ్వాసకాసఘ్నీ మధురా హిమా,

వ్యా. పెదురుప్పకషాయము మధురరసముకల్గియుండును. రూక్షగుణము కల్గినది. ఇయ్యది శ్వాసకాసములను క్షయమును వారించును. శీతవీర్యము కల్గినది.

లవణసామాన్యగుణము

మూ. విష్యన్దిలవణం సర్వం సూక్ష్మం స్వాప్తమలం లఘు. ౫౧౪
వాతఘ్నం నాతితీక్ష్ణోష్ణం రోచనం కఫపిత్తనుత్,

వ్యా. పలుచెరంగులగులవణములన్నియు స్రోతస్సులనుండు స్రవింపజేయును. సూక్ష్మగుణము (శరీరమున వ్యాపించుస్వభావము) కలిగి. మలాదులను వెడలించును. తేలికగ జీర్ణమగును. వాతమును హరించును. కొంచెముగ తీక్ష్ణగుణంబును ఉష్ణంబును కలిగినది. రుచిని పుట్టించును. కఫమును పిత్తమును హరించును.

సైంధవలవణగుణము

మూ. సైన్ధవం తత్ర సుస్వాదు వృష్యం హృద్యం త్రిదోషనుత్. ౫౧౫
అప్యనుష్ణం దృశ్యం అవిదాహ్యగ్నిదీపనమ్,

వ్యా. సైంధవలవణము (ఇందుప్పు) రుచికరముగ నుండును. శుక్రమును వృద్ధి నొందించును. హృదయమునకు హితకరము. త్రిదోషములహరించును. కొంచెముగ నుష్ణ ముని కలిగించును. కంటిరోగములయందు మిక్కిలి హృద్యకరము. మంటబుట్టింపదు. జఠ రాగ్నిని దీపింపజేయదు.

సౌవర్చలలవణలక్షణము

మూ. లఘుసౌవర్చలం హృద్యం సుగన్ధ్యుద్గారశోధనమ్. ౫౧౬
కటుపాకం విబన్ధఘ్నం దీపనీయం రుచిప్రదమ్,

వ్యా. సౌవర్చలలవణము తేలికగ జీర్ణమగును. హృదయమునకు మిక్కిలి హిత కరము. మంచిపరిమళముకలిగినది. వమనరూపమైన శోధనముచేయును. కటువిపాకము కలిగినది. మలబంధమును నివర్తింపజేయును. అగ్నిని దీపింపజేయును. రుచిని పుట్టించును.

బిడాలవణగుణము

మూ. ఊర్ధ్వాధఃకఫవాతానులోమనం దీపనం బిడమ్. ౫౧౭

వ్యా. బిడాలవణము కఫమును హరించును. ఊర్ధ్వముగను శరీరమున క్రింది భాగమునను సంచరించువాతమును అనులోమముగ సంచరింపజేయును. జఠరాగ్నిని దీపింపజేయును.

సాముద్రలవణగుణము

మూ. విబన్ధానాహవిష్టమ్భశూలగౌరవనాశనమ్,
విపాకే స్వాదుసాముద్రం గురుశ్లేష్మవివర్ధనమ్. ౫౧౮

వ్యా. సాముద్ర (సముద్రమునపుట్టిన) లవణము మలబంధమును, కడుపుబ్బరమును విష్టంభము (కడుపులో గుడగుడ యనుశబ్దము)ను, శూలనొప్పిని, గురుత్వమును నశింప

జేయును. మధురముగ విపాకము నొందును. గురుగుణము కలిగియుండును. కఫమును వృద్ధినొందించును.

◀● బౌద్భిదలవణగుణము ●▶

మూ. సతిక్తకటుకఖారం తీక్ష్ణముల్లోకదిబౌద్భిదమ్,

వ్యా. బౌద్భిదలవణము (భూమిని పగులగొట్టి పుట్టిన చౌటియుప్పు) కొంచెము చేదును కారముగను తీక్ష్ణగుణంబులు కలిగియుండును. దోషములను వైకి ప్రకోపింప జేయును.

◀● కృష్ణలవణగుణము ●▶

మూ. కృష్ణేసౌవర్చలగుణౌ లఘ్వాద్యౌ గన్ధవర్జితాఃXIIF

వ్యా. కృష్ణలవణము (నల్లనియుప్పు) సౌవర్చలలవణమునకుజెప్పిన లఘ్వాదిగుణములు కలిగియుండును. కాని సుగంధముమాత్రము లేదు.

◀● రోమక, పాంసులవణములగుణములు ●▶

మూ. రోమకంలఘు; పాంసూత్థం సఖారసం క్లేష్మలం గరు,

వ్యా. రోమకలవణము మిక్కిలి చుల్లనగ జీర్ణమగును. పాంసూత్థము (పాంసులవణము) కొంచెము ఉప్పగ నుండును. కఫమును వృద్ధినొందించును. గురుత్వము కలిగియుండును.

◀● లవణోపయోగనియమము ●▶

మూ. లవణానాం ప్రయోగే తు సైన్ధవాదీన్, ప్రయోజయేత్ .IIIం

వ్యా. చికిత్సావిషయమై లవణముల నుపయోగింపవలసినప్పుడు వైజెప్పిన సైన్ధవాదిలవణముల నుపయోగింపనగును. (వైజెప్పిన సైన్ధవాదిలవణములను వరుసగ రెండు, మూడు, నాల్గు, మున్నగుసంఖ్యల ననుసరించి యుపయోగించవలె ననుట.)

మరియు లవణముల గుణాదితారతమ్యము ఖరనాదునిచే నిట్లు చెప్పబడినది:— ''సైన్ధవం సారకం పాక్యం సౌవర్చలమథౌద్భిదమ్. పూర్వపూర్వం గుణోత్కృష్టం బౌష్ట్యం వైషాం యథోత్తరమ్' సైన్ధవము, సారకము, పాక్యము, సౌవర్చలము, బౌద్భిదము, అను నీయైదువిధములైనలవణములు ముందుముందును ఒకదానికంటెనొకటి శ్రేష్ఠమైనగుణము కలిగియుండును. (బౌద్భిదమునకంటె సౌవర్చలంబును, దానికంటె పాక్యంబును, దానికంటె సారకంబును, వీనికన్నిటికంటె సైన్ధవలవణంబును (శ్రేష్ఠమనుట). మరియు వైజెప్పిన సైన్ధవాదిలవణము లుత్తరోత్తరము ఒకదానికంటె మరియొకటి యుష్ణగుణాధికముగ నుండు నని భావము.

యవక్షారగుణము

మూ. గుల్మహృద్గ్రహణీపాండు ప్లీహానాహగదాపహా,
శ్వాసార్శఃకఫవాతాం (కాసాం)శ్చ మద్యేవ్యవశూకజాః. శ్లో౧౧

వ్యా. యవశూకములనుండి పుట్టినయవక్షారము గుల్మమును, హృద్రోగమును, గ్రహణిని, పాండురోగమును, ప్లీహవృద్ధిని, కడుపుబ్బరమును, కంఠరోగములను, శ్వాస రోగములను, ఆర్శోరోగమును, కఫవాతములను, (కాసమును), వీనినన్నింటిని శమింప జేయును.

క్షారసముదాయసామాన్యగుణములు

మూ. క్షారస్సర్వశ్చ పరమం తీక్ష్ణోష్ణః కఫజిల్లఘుః,
పిత్తాస్రదూషణః పాకీ ఛేద్యభేద్యాదోషవిదారణః. శ్లో౨౨
అపథ్యాః కటులావణ్యాత్ శుక్రౌజఃకేశచక్షుషామ్,

వ్యా. క్షారములన్నియు మిక్కిలి తీక్ష్ణంబులును, ఉష్ణంబులును నగును. కఫమును (శ్లేష్ములను) హరించును. చులకనగ జీర్ణములగును. పిత్తమును రక్తమును చెరచును. పాకము నొందించును. దోషాదుల ఛేదించును. హృదయమునకు ప్రతికూల మైనది. పక్వములైన గండాదివ్రణములను పగులదీయును. క్షారముగను ఉష్ణగను ఉండుటచేత శుక్రమునకును, ఓజస్సుకును, వెండ్రుకలకును, నేత్రములకును అపథ్యములు క్షారవు.

త్రిక్షారము

మూ. క్షారత్రయం యవక్షారస్సర్జికాక్షారటఙ్కణాః. శ్లో౨౩

వ్యా. యవక్షారము, సర్జక్షారము, టంకణక్షారము ఆను సీమూడును క్షారత్రయ మని చెప్పబడును. (ఈశాస్త్రమున క్షారత్రయమని చెప్పినచోట పైజెప్పిన మూడుక్షారము లను గ్రహింపనగుననిభావము).

ఇంగువగుణము

మూ. వాఙ్గువాతకఫానాహశూలఘ్నం పిత్తకోపనమ్,
కటుపాకరసం రుచ్యం దీపనం పాచనం లఘు. శ్లో౨౪

వ్యా. ఇంగువ వాతమును, కఫమును, కడుపుబ్బరమును, శూలను, హరించును. పిత్తమును ప్రకోపింపజేయును. కటువైన పాకంబును రసంబును కల్గినది. రుచిని బుట్టించును. అగ్నిని జ్వలింపజేసి (ఆకలిపుట్టించి) ఆహారమును జీర్ణింపజేయును. లేలికగుణము కలిగియుండును.

హరీతక్యాదయః—

కరకకాయలు, వానిభేదములు

మూ. హరీతకీ సప్తవిధా విజయా పూతనా మృతా
జీవన్తీ త్రివృతా రోహిణ్యభయా చేతి తాః క్రమాత్. ౫౨౫
కమ్బుగ్రీవా విశుద్ధాజ్గీ మాంసళా, హేమపిజ్గళా,
పంచకోణా చతుఛ్కోణా కృష్ణవర్ణాతతః పునః. ౫౨౬
శ్రేష్ఠా సరిత్తటారణ్య పర్వతోత్థా యథోత్తరమ్,

వ్యా. కరకక్కాయలు విజయ, పూతన, అమృత, జీవన్తీ, త్రివృత, రోహిణి, అభయ, అనుపేర్లచే నేడుతెఱంగుల నుండును. అందు శంఖమును బోలియుండునది విజయ, తెల్లనిరంగు కల్గికది పూతన, స్థూలమైయుండునది అమృత, బంగారురంగును పింగళవర్ణంబును కలిగినది జీవన్తి, ఐదుముఖములుకలిగినది త్రివృత, నాల్గుకోణములుకలిగినది రోహిణి, నల్లనిరంగుకలిగినది అభయ. (పైజెప్పినలక్షణములును నామభేదములును కలిగియుండుటంజేసి హరీతకి యేడుతెఱంగులగునని భావము) ఈయేడు విధములైన కరకకాయలు నదులగట్టున పుట్టినవి శ్రేష్ఠములు, ఆడవులలో బుట్టినవి అంతకంటె శ్రేష్ఠములు, కొండలలో బుట్టినవి అన్నిటికంటె మిగుల శ్రేష్ఠములు.

శ్రేష్ఠములగు కరకకాయల లక్షణము

మూ. సవస్నిగ్ధా ఘనా ఛిన్నా జలే మగ్నాఽతిగౌరవాత్. ౫౨౭

వ్యా. మరియు స్నిగ్ధవియు, నునుపుకలిగినవియు, ఊదకములో వైచినయెడ భారముచే మునుంగునవియునైన కరకక్కాయలు మిక్కిలి శ్రేష్ఠతమములు.

కరకకాయగుణము

మూ. కషాయా మధురా పాకే రూక్షా విలవణా లఘుః,
దీపనీ పాచనీ మేధ్యావయసస్థాపనీ పరా. ౫౨౮
ఉష్ణవీర్యా సరాయుష్యా బుద్ధీన్ద్రియబలప్రదా,
కుష్ఠవైవర్ణ్యవైస్వర్య్యపురాణవిషమజ్వరాన్. ౫౨౯
శిరోఽక్షిపాణ్డుహృద్రోగకాసలాగ్రహిణీగదాన్,
సశోషశోఫాతిసారదాహమోహవమిక్రిమీన్. ౫౩౦
శ్వాసకాసప్రసేకార్శఃప్లీహోనాహగరోదరమ్. ౫౩౧
వీబన్ధం స్రోతసాం గుల్మం ఊరుస్తమ్భమరోచకమ్,
హరీతకీ జయేద్వ్యాధీంస్తాంస్తాంశ్చ కఫవాతలాన్. ౫౩౨

వ్యా. కరకకాయ వగరురసమును ప్రధానముగ కలిగియుండును. విపాకమున మధురము రూక్షగుణము కలిగినది. లవణరస మొక్కటిదక్క తక్కినమధుర అమ్ల తిక్త కషాయ కటురసములైదిటితో గూడియుండును. జఠరాగ్నిని దీపింపజేయును. భుజింపబడినయాహారము మున్నగువానిని పచింపజేయును. బుద్ధిని వికసింపజేయును. ముదిమిని రానీయక వయస్సును స్థాపించును. ఉష్ణమైన వీర్యము కలిగినది. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. ఆయువును వృద్ధినొందించును. బుద్ధికిని చక్షురాదీంద్రియములకును మిక్కిలి బలమును కలిగించును. కుష్ఠము, వివర్ణత్వము, కంఠస్వరదోషము, ప్రాతబడి చాలకాలముగ వ్యాపించి పడలకుండు జ్వరము, విషమజ్వరము, శిరోరోగము, నేత్ర రోగములు, పాండువు, హృద్రోగము, కామల, గ్రహణీరోగము, శోషము, శోఫము, అతిసారము, తాపము, మోహము (చిత్తభ్రమము), పవనము, క్రిమిరోగము, శ్వాసకాసములు, ప్రసేకము (నోట జొల్లుకారుట), అర్శోరోగము, ప్లీహరోగము, కడుపుబ్బరము, విషము, మహోదరము, స్రోతస్సులబంధము, గుల్మము, ఊరుస్తంభవాతము, అరోచకము ఈ రోగముల నన్నింటిని వారించును. మరియు కఫముచేతను వాతముచేతను సంభవించిన పలుదెఱంగులైన రోగములనుగూడ వారించును.

ఇచ్చట 'విలవణా' అనుపదముచేత లవణరస మొక్కటిదక్క తక్కుంగల మధురాదిరసము లైదును కరకకాయకు కలిగియుండు నని అర్థము లభించుచున్నను 'కషాయా' అని వేరుగ చెప్పుటచేత కషాయరసము ప్రబలముగ ప్రధానమైయుండు ననియు, తక్కిన మధురాదిరసములు అనురసములుగ కలిగియుండుననియు భావము. ఈవిషయమునే చరకాచార్యులు "హరీతకీం షడ్రసాం ఉష్ణాం విలవణాంశివామ్" అనువాక్యముచే స్ఫుటముగ నుపదేశించిరి.

మరియు ఆట్టిపంచరసాత్మకమగుటంజేసియే కరకకాయ త్రిదోషహరమని ధన్వంతరి లిట్లు చెప్పిరి.—"స్వాద్వమ్లభావాత్పవనం, కటుతిక్తతయాకఫమ్; కషాయ మధురత్వాచ్చ హన్తిపిత్తం హరీతకీ" కరకకాయ మధురామ్ల రసములచే వాతము, కటుతిక్తరసములచే కఫమును, కషాయమధురరసములచే పిత్తమును హరించు నని భావము.

ఉసిరికకాయగుణము

మూ. తద్వదామలకం శీతం అమ్లపిత్తకఫాపహమ్,

వ్యా. ఉసిరికకాయ కరకకాయకు చెప్పినగుణములును రసవీర్యాదులును కలిగియుండును. శీతవీర్యముకలిగి అమ్లపిత్తమును కఫమును హరించును.

మరియు సుశ్రుతాచార్యుడు ఉసిరికకాయలగుణాదుల దెలుపుచు త్రిదోషహరత్వము నిట్లు నిరూపించెను:—"చక్షుష్యం సర్వదోషఘ్నం వృష్యమామలకీఫలమ్, హన్తి

వాతం కదమ్లత్వాత్ పిత్తం మాధుర్యశైత్యతః, కఫం రూక్షకషాయత్వాత్ ఫలేభ్యో ఽభ్యధికంతుతత్." ఉసిరికకాయ నేత్రములకు మిక్కిలి హితకరము. త్రిదోషములను వారించును. శుక్రమును వృద్ధినందించును. మరియు నయ్యది అమ్లరసము కలిగియుండుటచే వాతమును హరించును. మధురరసంబును శీతవీర్యంబును కలిగియుండుటవలన పిత్తమును వారించును. రూక్షగుణంబును కషాయరసంబును కలిగియుండుటజేసి కఫమును వారించును. ఇత్తెరంగున త్రిదోషహరంబు గావున నియ్యది ఫలవర్గములో మిక్కిలి శ్రేష్ఠమైనది యని భావము. మరియు "ఆమ్లభావాజ్జయేద్వాత పిత్తం మాధుర్యశైత్యతః, కఫం రూక్షకషాయత్వాత్ ఏవమేవత్రిదోషజిత్" అనువాక్యముచేత కృష్ణత్రేయుడును త్రిదోష హారకత్వమును నిరూపించిరి.

తానికాయగుణము

మూ. కటుపాకం హిమం కేశ్యం అక్షిమాషచ్ఛ తద్గుణమ్. ౫33

వ్యా. తానికాయ కటుపాకంబును, శీతవీర్యంబును కలిగియుండును. వెండ్రుకలను వృద్ధినొందించును. ఇయ్యది కరక ఉసిరికకాయలకంటె కొంచెము తక్కువయైనగుణములు కలిగియుండును.

కరకకాయనుపయోగింపదగనివారు

మూ. అధ్వశ్రాన్తేషు వృద్ధేషు గర్భిణ్యృతుమతీషు చ,
బాలేషు క్షీరవీర్యేషు పథ్యం జాతు న యోజయేత్. ౫3౮

వ్యా. త్రోవనడచుటచే శ్రమనొందినవారికిని, ముసలివారికిని, గర్భవతులగు స్త్రీలకును, ఋతుమతులగువారికిని, బాలురకును, పాలనే ఆహారముచేసి యుండువారికిని కరకకాయల నుపయోగింపంజనదు.

త్రిఫలాప్రమాణము, దానిగుణము

మూ. ఫలమేకం హరీతక్యాః విభీతక్యాః ఫలద్వయమ్,
ధాత్రీఫలాని చత్వారి త్రిఫలాఖ్యామయాపహా. ౫3౯
రోచనీ త్వగ్గదక్లేదమేదోమేహకఫాపహా,

వ్యా. కరకకాయ యొకటియు, తానికాయలు రెండును, ఉసిరికకాయలు నాల్గును ఒకటిగగూర్చిన త్రిఫలములని చెప్పబడును. ఈత్రిఫలములు నేత్రరోగములనువారించును. రుచినిబుట్టించును. చర్మగతములైన రోగములను వ్రణములయందలిద్రవమును, మేదోరోగమును, ప్రమేహములను, కఫరక్తరోగములను వారించును.

ఇచ్చట సినిర్ణయము చెఱుంగునది:—పైజెప్పిన త్రిఫలాపరిమాణమునుబట్టి కరకకాయలో నర్ధభాగము భారము కలిగినది తానికాయయగియు, సాల్గవవంతు భారముకలిగి

నది యుసిరికకాయయనియు, తెలియుచున్నది. మరియు తానికాయకు కర్షఫలమని పేరు కలదు. అనగా కర్షప్రమాణము కలిగినదనుట. అట్టి కర్షఫలములు రెండైనచో నొకకరక కాయకు సమముగ నుండునుకావున కరకకాయ రెండుకర్షముల ప్రమాణము కలిగినది. అట్టి కరకకాయకు నాల్గు ఉసిరికకాయలు సమానములు కావున ఉసిరికకాయ అర్ధకర్షపరిమాణము కలిగినది. (కరకకాయ రెండుకర్షముల పరిమాణము కలిగినదనియు, తానికాయ కర్షప్రమాణము కలిగినదనియు, ఉసిరికకాయ అర్ధకర్షప్రమాణము కలిగినదియు ఫలితార్థము).

చతుర్జాత-త్రిజాతకములు; వానిగుణము

మూ. సకేసరం చతుర్జాతం త్వక్పత్రైలం త్రిజాతకమ్. ౸3౬
పిత్తప్రకోపి తీక్ష్ణోష్ణం రూక్షం దీపనరోచనమ్,

వ్యా. దాల్చినిచెక్క, ఆకుపత్రి, ఏలకులు, ఈమూడునుచేరిన సముదాయము త్రిజాతకమని చెప్పబడును. (దీనికే త్రిసుగంధమనియు నామాంతరము కలదు). ఈత్రిజాతకముతోగూడు నాగకేసరములుచేరినకూటమి చతుర్జాత మని చెప్పబడును. ఈత్రిజాత చతుర్జాతములు పిత్తమును ప్రకోపింపజేయును. తీక్ష్ణ, రూక్ష, ఉష్ణగుణములు కలిగియుండును. అగ్నిని దీపింపజేయును. రుచిని బుట్టించును.

మిరియములగుణము

మూ. రసే పాకే చ కటుకం కఫఘ్నం మరిచం లఘు. ౸3౭

వ్యా. మిరియాలు రసమునందును విపాకమునందును కటువుగ నుండును. కఫమును వారించును. తేలికగ జీర్ణమగును.

పిప్పలిగుణము

మూ. శ్లేష్మలా స్వాదుశీతార్ద్రా గుర్వీ స్నిగ్ధా చ పిప్పలీ,
సా శుష్కా విపరీతా తు స్నిగ్ధా వృష్యా రసే కటుః. ౸3౮
స్వాదుపాకానిలశ్లేష్మశ్వాసకాసాపహా సదా,
నవామత్యుపయుజ్యేత రసాయనవిధిం వినా. ౸3౯

వ్యా. పిప్పలి పచ్చిదిగ నున్నయెడ కఫమును వృద్ధినొందించును. మధురరసంబును, శీతవీర్యంబును, గురు-స్నిగ్ధగుణంబులును కలిగియుండును. అట్టి పిప్పలి యెండినచో పచ్చి పిప్పలికి పైజెప్పినగుణములకంటె విరుద్ధములగుగుణాదులు కలిగియుండును. (ఉష్ణవీర్యంబును, లఘుగుణంబును కలిగియుండుననుట). స్నిగ్ధగుణముకలిగి శుక్రమును వృద్ధినొందించును. కటురసము కల్గియుండును. మధురవిపాకముకలిగినది. వాతమును, కఫమును, శ్వాస

కాసములను వారించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. ఇట్టిగుణములు కలిగియున్న పిప్పలిని వర్ధమానపిప్పలి మున్నగుఔసాయనవిధులయందు దక్క తక్కినయౌషధములయోగ ములయందు విశేషముగ నుపయోగింపంజనదు.

శుంఠిఅల్లముగుణములు

మూ. నాగరం దీపనం వృష్యం గ్రాహిహృద్యం విబన్ధనుత్,
రుచ్యం లఘు స్వాదుపాకం స్నిగ్ధోష్ణం కఫవాతజిత్. ౫౪౦
తద్వదార్ద్రకమ్.....

వ్యా. శుంఠి అగ్నిని దీపింపజేయును. శుక్రమును వృద్ధినొందించును. విరేచనము లగుచున్నవానిని నిలుపును. హృదయమునకు హితకరము. మలాదులుబంధింపబడియఁన్నచో వానిని సరళముగ వెడలించును. (స్రోతస్సులను శుద్ధిపఱచు ననుట). రుచిని పుట్టించును. లేలికగ జీర్ణమగును. మధురముగ విపాకమునొందును. స్నిగ్ధ-ఉష్ణములను గుణముల గలిగి యుండును. కఫవాతముల వారించును. అల్లముకూడ పైజెప్పబడినగుణములు కలిగి యుండును.

త్రికటుకములగుణము

మూ.....ఏతచ్చ త్రయం త్రికటుకం, జయేత్,
స్థౌల్యాఽగ్నిసదనశ్వాసకాసశ్లీపదపీనసాన్. ౫౪౧

వ్యా. పైజెప్పబడినమిరియాలు, పిప్పలి, శుంఠి ఈమూడును జేరినసముదాయము త్రికటుకములని చెప్పబడును. ఈత్రికటుకములు స్థూలత్వమును, అగ్నిమాంద్యమును, శ్వాసకాసములను, శ్లీపదము (బోదకాలు)ను, పీనసము (పడిసెము)ను వారించును.

{ చవ్యముయొక్కయు, మోడియొక్కయు చిత్రమూలముయొక్కయు గుణములు }

మూ. చవికా పిప్పలీమూలం, మరిచాల్పాన్తరం గుణైః,
చిత్రకోగ్నిసమః పాకే శోఫార్శఃక్రిమికుష్ఠహా. ౫౪౨

వ్యా. చవ్యము, పిప్పలీమూలము (మోడి), ఈరెండును మిరియములకంటె కొంచెము తక్కువైనగుణము కలిగియుండును. (కటువైనరసపాకంబులును, లఘుగుణం బును, ఉష్ణవీర్యంబును కలిగి కఫమును వారించు నని భావము). చిత్రమూలము విపాక మునం దగ్ని సమానముగ నుండును. శోఫమును, అరోచకరోగమును, కుష్ఠమును వారించును.

పంచకోలము, దానిగుణము

మూ. పిప్పలీ పిప్పలీమూలం చవ్యం చిత్రకనాగరమ్,

పఞ్చకోలం; ప్లీహగుల్మశూలానాహాఽగ్నిమాన్ద్యనుత్. ౫౮౩

వ్యా. పిప్పలి, పిప్పలీమూలము (మోడి), చవ్యము, చిత్రమూలము, శుంఠి, ఈ యైదును జేరినసముదాయము పంచకోల మనబడును. ఇయ్యది ప్లీహరోగమును, గుల్మ మును, కడుపుబ్బరమును, శూలమును, అగ్నిమాంద్యమును బోనడచును.

మహాపంచమూలము; దానిగుణములు

మూ. బిల్వకాశ్మర్యతర్కారీపాటలాటుణ్డుకైర్మహత్,
జయేత్కషాయం తిక్తోష్ణం (తీక్ష్ణోష్ణం) పఞ్చమూలం కఫానిలౌ

వ్యా. మారేడు, గుమ్మడు, తక్కెడ, కలిగొట్టు, దుంటిలము, అను నీయైదును జేరినసముదాయము మహాపంచమూల మనబడును. ఈమహాపంచమూలము పగరును, చేదును, ఉష్ణగుణంబును కలిగియుండును. కఫమును వాతమును వారించును.

హ్రస్వపంచమూలము; దానిగుణము

మూ. హ్రస్వం బృహత్యంశుమతీద్వయగోక్షురకైస్స్మృతమ్,
స్వాదుపాకిరసం, నాతిశీతోష్ణం, సర్వదోషజిత్. ౫౮౫

వ్యా. వాకుడు, పెద్దములక, ముయ్యాకుపొన్న, కోలపొన్న, పల్లేరు అను నీయైదును జేరినసముదాయము హ్రస్వ (లఘు) పంచమూల మని చెప్పబడును. ఇయ్యది మధురరసంబును, మధురవిపాకంబు, సమశీతోష్ణంబులును కలిగియుండును. త్రిదోషములను వారించును.

మధ్యమపంచమూలము దానిగుణము

మూ. బలాపునర్నవైరణ్డశూర్పపర్ణీద్వయేన తు
మధ్యమం; కఫవాతఘ్నం, నాతిపిత్తకరం సరమ్. ౫౮౬

వ్యా. చిట్టామట్టి, గలిజేరు, ఆముదము, పిల్లపెసర, అడవిపెసర ఈయైదునుజేరిన సముదాయము మధ్యమపంచమూల మనబడును. ఇయ్యది కఫవాతములు వారించును. కొంచెముగ పిత్తమును చేయును. శరీరమున శీఘ్రముగ వ్యాపించుస్వభావము కలిగినది.

జీవనపంచమూలము ; దానిగుణము

మూ. ఆభీరువీరా జీవన్తీ జీవకర్షభకైస్స్మృతమ్,
జీవనాఖ్యం చ; చక్షుష్యం వృష్యం పిత్తానిలాపహమ్. ౫౮౭

వ్యా. పిల్లిపీచర, పెద్దమ్ముడు, పాలకూర, జీవకము, ఋషభకము అనునీయైదును జేరినసముదాయము జీవనపంచమూలమని చెప్పబడును. ఇయ్యది నేత్రములకు హితకరము. శుక్రమును వృద్ధిచేయును. పిత్తవాతములను వారించును.

తృణపంచమూలము ; దానిగుణము

మూ. తృణాఖ్యంపి త్తదిద్దర్భకాశేక్షుశరశాలిభిః,

వ్యా. దర్భ, కాశము (ఱెల్లు), ఇక్షు (తిప్పతీగెల్లు), శర (తుండుఱెల్లు), శాలి (కిక్కిసగడ్డి), అను నీయైదును జేరినసముదాయము తృణపంచమూల మనబడును. ఇయ్యది పిత్తమును హరించును.

వల్లీపంచమూలము, కంటకపంచమూలము, వానిగుణము

మూ. అజశృఙ్గీ హరిద్రా చ విదారీ సారిబా మృతా. ౫౪౮

వల్ల్యాఖ్యం; కణ్టకాఖ్యం తు శ్వాదంష్ట్రాఽఽభీరుసైర్యకైః,
న వాంస్త్రాకరమర్దశ్చ సర్వదోషహరే తు తే. ౫౪౯

వ్యా. ఒడ్డి, పసపు, నేలగుమ్ముడు, సుగంధపాల, తిప్పతీగె, ఈయైదును జేరినసము దాయము వల్లీపంచమూల మనబడును. పల్లేరు, పిల్లిపీచర, ములుగోరింట, అవాంస్త్ర (ఆదొండ), కరమర్దము (కలివి ■ వాక), ఈయైదును జేరినసముదాయము కంటకపంచ మూలని చెప్పబడును. ఈచెప్పబడిన (వల్లీకంటక) పంచమూలములు రెండును త్రిదోష ముల హరించును.

బిలాత్రయగుణము

మూ. బిలాత్రయం స్వాదువృష్యం స్నిగ్ధం శీతం బలప్రదమ్,
తత్ర నాగబలా వృష్యా శుక్రక్షీణహితా గురుః. ౫౫౦

వ్యా. బిలాత్రయము [బిల (చిఱాముట్టి), అతిబల (పేరాముట్టి), నాగబల (జిబ్బిక) అను నీమూడుపు] మధురరసము కలిగినవి. శుక్రమును వృద్ధినొందించును. స్నిగ్ధంబును శీతవీర్యంబును నగును. బలమును కలిగించును. ఆమూడిటిలో నాగబల (జిబ్బిక) ప్రధానముగ శుక్రమును వృద్ధినొందించును. ఊరుక్షతక్షరోగముకలవారికి ధాతు వులు క్షీణించినవారికిని మిక్కిలి హితకరము. గురుత్వము కలిగియుండును.

పసుపు-మ్రానిపసుపు, వీనిగుణములు

మూ. కటుతిక్తే నిశే కుష్ఠమేహాపిత్తకఫాపహే,
ప్రలేపాజ్జయతః కణ్డూం శోఫం దుష్టవ్రణం విషమ్ ౫౫౧

వ్యా. పసుపు, మ్రానిపసుపు, (ఈ రెండును) కటుతిక్తరసములు కలిగినవి. కుష్ఠమును ప్రమేహమును పిత్తకఫములను హరించును. దీనిని చాది పైనిపూసినయెడ దురదను, వాపును, దుష్టమైనవ్రణమును, విషమును పోగొట్టును.

తిప్పతీగెగుణము

మూ. తిక్తామృతా త్రిదోషఘ్నీ గ్రాహిణ్యుష్ణా రసాయనీ,
దీపనీ జ్వరహృద్దాహకామలా వాతరక్తనుత్. ౫౫౭

వ్యా. తిప్పతీగె తిక్తరసము కలిగియుండును. త్రిదోషముల హరించును. మల మూత్రాదుల బంధించును. ఉష్ణవీర్యము కలిగినది. రసాయనము (జరామరణముల పోగొట్టునది) జఠరాగ్నిని దీపింపజేయును. జ్వరమును, దప్పిని, తాపమును, కామలారోగమును, వాతరక్తమును హరించును.

ములుగోరింటగుణము

మూ. సైర్యక స్తిక్తమధురః స్నిగ్ధోష్ణః కఫవాతనుత్.

వ్యా. సైర్యకము(ములుగోరింట) తిక్తమధురరసములు కలిగినది. స్నిగ్ధంబును, ఉష్ణవీర్యంబును, కఫవాతహరంబును నగును.

హింస్ర (?) గుణము

మూ. హింస్రా తిక్తా సకటుకా తిక్తోష్ణాశోఫజిల్లఘుః. ౫౫౩

వ్యా. హింస్ర తిక్తకటురసములు కలిగియుండును. ఉష్ణవీర్యము కలిగినది. శోఫమును హరించును. లఘుగుణము కలిగినది.

నల్లజీలకఱ్ఱ మున్నగువానిగుణము

మూ. కారవ్యః కుష్ఠికాజాజీ కబరీ ధాన్యతుమ్బరు,
అన్నగన్ధహరం రుచ్యం దీపనం కఫవాతజిత్. ౫౫౪

వ్యా. నల్లజీలకఱ్ఱ, పెద్దజీలకఱ్ఱ, తెల్లజీలకఱ్ఱ, కలరి (కారింగువ), దనియాలు, కొత్తిమిరి ఇవి అన్నగంధమును హరించును. రుచిని బుట్టించును. అగ్నిని దీపింపజేయును. కఫవాతములను హరించును.

ఓమముయొక్కగుణము

మూ. అజమోదాత్రయం రూక్షం సతిక్తం కటుకం లఘు,
ఉష్ణం కఫానిలహరం క్రమిజిత్పాగ్ని దీపనమ్. ౫౫౫

వ్యా. పెద్దఓమము, కురాసానిఓమము, నల్లనిఓమము ఈమూడును రూక్షణంబును, తిక్తకటురసంబులును, లఘుగుణంబును, ఉష్ణవీర్యంబును కలిగియుండును. కఫమును, వాతమును, క్రిములను హరించును. అగ్నిని దీపింపజేయును.

జీరకద్వయగుణము

మూ. రసే పాకే చ కటుకం తీక్ష్ణోష్ణం కఫవాతజిత్,

మేథాగ్నివర్ధనం రుచ్యం గన్ధాఢ్యం జీరకద్వయమ్. ౫౫౬

వ్యా. రెండువిధములైనజీలకఱ్ఱ (జీలకఱ్ఱ, అడవిజీలకఱ్ఱ,) రసమునందును విపాకమునందును మధురముగ నుండును. తీక్ష్ణ, ఉష్ణగుణములు కలిగియుండును. కఫవాతములను వారించును. బుద్ధిని జఠరాగ్నిని వృద్ధినొందించును. రుచిని పుట్టించును. మంచిపరిమళము కలిగినది.

హింగుపత్రి మున్నగువానిగుణము

మూ. హింగుపత్రీ కటుతిక్తోష్ణా క్రిమిశ్లేష్మహారా పరమ్,
రాజికా సర్షపా తద్వత్ రుచ్యాఽరుచ్యే ఉభే క్రమాత్.

వ్యా. హింగుపత్రి కటుతిక్తరసంబులును, ఉష్ణవీర్యంబును కలిగియుండును. క్రిములను కఫమును హరించును. సేన్నావాలును, పెద్దావాలును వైజేపినహింగుపత్రగుణములు కలిగియుండును. అందు సన్నావాలు రుచికరంబులు. పెద్దావాలు రుచికరములు గావు.

సదాప మున్నగువానిగుణములు

మూ. శతాహ్వాకుష్ఠతగరసురదారుహరేణవః,
ఏలాలవఙ్గసరళత్వక్ వ్యాఘ్రనఖచోరకాః. ౫౫౭
లఘూష్ణాఃకటుకాఃపాకేకఫవాతనిబర్హణాః,

వ్యా. సదాప, చెంగల్వకోష్ఠు, గ్రంథితగరము, దేవదారు, రేణుకలు, ఏలకులు, లవంగములు, సరళదేవదారు, లవంగపుచెక్క, వ్యాఘ్రనఖము, కచోరములు ఇవి లఘువులై ఉష్ణవీర్యంబులును కటువిపాకంబులునై కఫవాతముల వారించును.

విషాద్వయముస్తాగుణములు

మూ. పాచనం కఫపిత్తఘ్నం తిక్తం శీతం విషాద్వయమ్. ౫౫౮
కఫఘ్నం తిక్తకటుకం ముస్తం సఙ్గ్రాహిపాచనమ్(దీపనమ్)

వ్యా. విషాద్వయము (తెల్లఅతివస, నల్లఅతివస) పాచనముజేయును. కఫపిత్తముల వారించును. చేదును శీతవీర్యంబును కలిగియుండును. తుంగగెడ్డలు కఫమును పోగొట్టును. చేదును కారమును కలిగియుండును. మలమును గట్టిపరచును. భుజింపబడిన యాహారముల జీర్ణింపజేయును. (బలమును కలిగించును).

భూనింబపర్పటాదిగుణములు

మూ. తిక్తశీతౌ జ్వరహరౌ లఘూభూనిమ్బపర్పటౌ. ౫౫౯
నిమ్బస్తిక్తోష్ణమః కుష్ఠకృమిపిత్తకఫాపహః,
మహానిమ్బః పరంగ్రాహీ కషాయో రూక్షశీతలః. ౫౬౦

వ్యా. వేలవేమును, పర్పాటకంబును చేదుకల్గి శీతవీర్యములై జ్వరహారములుగ నుండును. శీఘ్రముగ జీర్ణములగును. వేము చేదుగనుండును. శీతవీర్యము కలిగినది. కుష్ఠములను క్రిములను కఫరోగములను హరించును. పెద్దవేము మిక్కుటముగ మలాదులబంధించును. వగరును రూక్షగుణంబును శీతవీర్యంబును కలిగియుండును.

మూ. *యశ్చోత్కటస్సదా వా స్నిగ్ధద్రవపిచ్ఛిలో విగతశుక్లకృ,
మహిషాక్షిపుష్పరాగస్ఫటికాసితీనీరదచ్ఛాయః. ౫౬౨
యః పద్మరాగరాగో యః కనకేనపాదలో, యోవా,
యస్త్విన్ద్రనీలమమలం భగోన్మత్తకాన్తిరల్పేన. ౫౬౩

మూ. గుగ్గులుః పిచ్ఛిలః స్పర్శే విశదోఽభ్యవహారతః,
సస్వాదుకటుకస్తిక్తసకషాయో రసాయనమ్. ౫౬౪
వృష్యశ్చ(వ్రణ్యస్స్వర్యః కటుః పాకే రూక్షసూక్ష్మోఽగ్నిదీపనః,
క్లేదమేదోఽనిలశ్లేష్మగణ్డమేహాపచీకృమీన్. ౫౬౫
పిటకాగ్రన్థిశోఫాంశ్చవాస్యుష్ణస్సంసనో లఘుః,

వ్యా. గుగ్గిలము స్పర్శముచే పిచ్ఛిలమై విశదముగ నుండును. తినినచో తీపియు కటురసంబును తిక్తకషాయరసంబులును కలిగియుండును. ఇయ్యది రసాయనము (ముసలితనమును పోగొట్టి యాయువును వృద్ధినొందించునది). ఇంద్రియపుష్టిని జేయును. వ్రణములు మాన్పును. కంఠస్వరమునకు మేలుచేయును. విపాకమున కటువుగ నుండును. రూక్ష సూక్ష్మగుణములుకలిగి అగ్నిని దీపింపజేయును. వ్రణాదులయందలి ద్రవమును మేదోవృద్ధిని వాతకఫములను గల్లిగండములను ప్రమేహములను అపచి వ్రణమును క్రిములను పిటకలను గ్రంథులను శోఫమును వీనినన్నింటిని హరించును. ఉష్ణవీర్యమైనది. మలాదుల సడలింప జేయును. చుల్కనగ జీర్ణమగును.

కుక్కుటశింబపత్రగుణము

మూ. విషశోఫవిసర్పఘ్నం పత్రం కుక్కుటశింబిజమ్. ౫౬౬

కుక్కుటశింబి (?) పత్రము విషదోషమును విసర్పమును శోఫను బోగొట్టును.

---

* ఈశ్లోక మిచ్చట సన్నివేశముకాదు. ఇది రత్నలక్షణములలో నుండి యిచ్చట పడియుండును. లేక మహిషాక్షిగుగ్గిలమయొక్క భేదములను నిరూపించునదియై యుండును.

శంఖపుష్పీవచాగుణములు

మూ. శఙ్ఖపుష్పీ సరా తిక్తా మేధ్యా క్రిమివిషాపహా,
వచా వాతకఫారోశోఘ్నీ లేఖనీ బుద్ధివృద్ధికృత్. ౫౬౭

వ్యా. శంఖపుష్పి అనునది శరీరమున శీఘ్రముగ వ్యాపించును. తిక్తరసము కలిగియుండును. బుద్ధిని వృద్ధినొందించును. క్రిములను విషమును హరించును. వసవాతమును హరించును. కఫమును అరోశోరోగమును హరించును. దోషముల లేఖనము చేయును. బుద్ధిని విశేషముగ వృద్ధినొందించును.

అవల్గుజెడగజబీజులగుణములు

మూ. అవల్గుజెడగజయోః బీజం వాతకఫప్రణుత్,
మధురం రక్తపిత్తఘ్నం వ్రణశోధనరోపణమ్. ౫౬౮
గురుస్వాదు హిమం వృష్యం చక్షుష్యం స్వరవర్ణకృత్,

వ్యా. బావంచివిత్తులును, తగిరిసవిత్తులును వాతకఫములను హరించును. మధుర రసము కలిగియుండును. రక్తపిత్తములను హరించును. వ్రణముల శుద్ధిపరచి మాన్చును. గురుత్వముగలిగి మధురవిపాకముగ నుండును. శీతవీర్యముకలిగినది శుక్రవృద్ధిచేయును. కన్నులకు వాతకరము కంఠస్వరమును శరీరకాంతిని కలిగించును.

కర్పూరపుబెండగుణము

మూ. ప్రపౌణ్డరీకం చక్షుష్యం శిశిరం వ్రణరోపణమ్. ౫౬౯
కషాయమధురం వృష్యం రక్తపిత్తప్రసాదనమ్,

వ్యా. ప్రపౌండరీకము (కర్పూరపుబెండ) కన్నులకు హితకరము. శీతవీర్యము వ్రణములను మాన్చును. పగరును తీపియు కలిగియుండును. శుక్రమును వృద్ధిచేయును. రక్తపిత్తమును నిర్మలముగ చేయును.

తెల్లమిరియాలగుణము

మూ. చక్షుష్యం శ్వేతమరిచం శూలవైస్వర్యశుక్రహృత్. ౫౭౦

వ్యా. తెల్లమిరియములు కన్నులకు మిక్కిలి హితకరములు. శూలను, కంఠస్వర భేదమును, శుక్రదోషమును హరించును.

అష్టవర్గగుణములు

మూ. బుద్ధివృద్ధి ద్వికాకోలీ ద్వే మేదే జీవకర్షభౌ,
అష్టవర్గోఽహిమస్వాదుః వృష్యో పిత్తానిలాపహాః. ౫౭౧

వ్యా. బుద్ధివృద్ధి, కాకోళి, క్షీరకాకోళి, మేద, మహామేద, జీవకము, ఋషభకము, ఈయెనిమిదియుంజేరి అష్టవర్గ మనబడును. ఈవర్గము, శీతవీర్యంబును, మధుర రసంబును కలిగినది. శుక్రమును వృద్ధినందించును. పిత్తవాతములహరించును.

వృద్ధదారుగుణము

మూ. వాతజిత్కటు తిక్తోష్ణః శ్లేష్మఘ్నో వృద్ధిదారుకః,

వ్యా. వృద్ధదారుకము వాతము హరించును. కటుతిక్తరసంబులును ఉష్ణవీర్యంబును కలిగినది. కఫమును హరించును.

దంతీగుణములు

మూ. దంతీ తీక్ష్ణోష్ణకటుకా జీర్ణే చ్ఛ్వాతకఫోదరమ్. ౸౨౩
అరోగ్య వ్రణాశ్మరీశూలం హంతి శోధనదీపనీ,

వ్యా. దంతిబీజములు (నేపాళపుగింజలు) తీక్ష్ణ-ఉష్ణగుణంబులును, కటురసంబును కలిగియుండును. వాతకఫములను ఉదరమును హరించును. ఆరోగ్యరోగమును, వ్రణములను, అశ్మరీరోగమును, శూలరోగమును హరించును. మలాదుల శోధించును (వమన విరేచనములజేయును.) అగ్నిని దీపింపజేయును.

ఎఱ్ఱతెగడగుణము

మూ. కటుకోష్ణా త్రివృత్తృష్ణా కృమిశ్లేష్మోదరప్రణుత్. ౸౨౩
శోఫపాండ్వామయశ్లీహ హంత్రీ శ్రేష్ఠా విరేచనీ,

వ్యా. ఎఱ్ఱతెగడ కటురసంబును ఉష్ణవీర్యంబును కలిగినది. దప్పిని, క్రిములను, కఫమును, ఉదరమును హరించును. శోఫమును, పాండురోగమును, ప్లీహవృద్ధిని పోగొట్టును. విరేచనౌషధములలో నిది మిగుల శ్రేష్ఠమైనది.

తెల్లతెగడలగుణము

మూ. కషాయా మధురా రూక్షా విపాకే మధురా త్రివృత్. ౸౨౪
కఫపిత్తప్రశమనీ శ్వేతా త్వనీలకోపనీ,

వ్యా. తెల్లతెగడకషాయము మధురరసంబులును, రూక్షగుణంబును, మధురవిపాకంబును కలిగియుండును. కఫపిత్తముల శమింపజేయును. వాతమును మాత్రము ప్రకోపింపజేయును.

జిల్లేడుపాలు, జెముడుపాలు వీనిగుణములు

మూ. క్షీరమర్కస్య తీక్ష్ణోష్ణం రూక్షం సలవణం లఘు. ౸౨౫
వాతఘ్నమూర్ధ్వవిషదిత్; స్నుహీక్షీరం పునస్సరమ్,

కటుతిక్తం లఘు స్నిగ్ధం తత్కుష్ఠోదరగుల్మినామ్. ౫౭౬
శ్రేష్ఠమేతద్విరేకాచ్చా యే చ స్యుః దీర్ఘరోగిణః,

వ్యా. జిల్లేడుపాలు తీక్ష్ణ-ఉష్ణ రూక్షగుణంబులును, లవణరసంబును కలిగినది. తేలికగా జీర్ణమగును. వాతమును, ఎలుకలవిషమును హరించును. జేముడుపాలు శరీరమున శీఘ్రముగ వ్యాపించును. కటుతిక్తరసంబులును, లఘుస్నిగ్ధగుణంబులును కలిగినది. ఆయ్యది కుష్ఠరోగము, మహోదరము, గుల్మరోగమును కలవారికి మిక్కిలి శ్రేష్ఠమైనది. మరియు దీర్ఘకాలముగ ననుసరించినరోగములు కలిగినవారికిని, పైజెప్పినకుష్ఠాదిరోగులకు విరేచనమునకై జేముడుపాలు మిక్కిలి శ్రేష్ఠమైనది.

కృతమాలగుణము

మూ. కృతమాలస్సరస్తిక్తః గురూష్ణః క్రిమిశూలనుత్. ౫౭౭
తత్ఫలం మధురం బల్యం వాతపిత్తాపహం సరమ్,

వ్యా. కానుగ శరీరమున శీఘ్రముగ వ్యాపించును. చేదును, గురు-ఉష్ణగుణంబులును కలిగినది. క్రిములను శూలలను హరించును. దానికాయ మధురముగ నుండును. బలకరము, వాతపిత్తములను హరించును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును.

ఆడ్డసరపుగుణము

మూ. వాళా తిక్తకషాయా స్యాత్ వాతశ్లేష్మా వ్రనాశినీ. ౫౭౮
దుష్టవ్రణాపహా దన్త్యా శ్లేష్మఘ్ని చీ మరీచికా,

వ్యా. ఆడ్డసరము తిక్తకషాయరసములు కలిగియుండును. వాతకఫములను రక్తపిత్తమును హరించును. మిరియాలు దుష్టవ్రణముల హరించును. దంతములకు హితకరము. కఫమును హరించును.

రేగుపండు, బావంచివిత్తులు వీనిగుణములు

మూ. ఛేనిలస్య ఫలం తిక్తం విషశూలహరం లఘు. ౫౭౯
వాకుచ్యబీజం హృద్రోగదోషాపహం లఘు,

వ్యా. రేగుపండు కొంచెము చేదుకలిగియుండును. విషమును శూలమును హరించును. తేలికగ జీర్ణమగును. బావంచివిత్తులు హృదయరోగమును, త్రిదోషములను హరించును.

శల్యకమధూకఫలగుణము

మూ. శల్యకస్య ఫలం శోఫ కాచవ్రణవిషాపహమ్. ౫౮౦
మధూకశీతలో రూక్షఃప్లీహమేహవ్రణాపహాః,

వ్యా. శల్యకమయొక్కఫలము శోఫమును, కాచమునునేత్రరోగమును విషమును హరించును. మధూకము (ఇప్ప) శీతవీర్యంబును, రూక్షగుణంబును, ప్లీహవృద్ధిని ప్రమేహములను హరించునదియు నగును.

నీటిపాచిగుణము

మూ. శైవాలపత్రశైవాలే మధురస్నిగ్ధపిచ్ఛిలే. ౫౮౧
కేశ్యే శోణితపిత్తఘ్నే గురుణీ శ్లేష్మవాతలే,

వ్యా. నీటిలోనుండుపాచియు, నీటిపై నాకులు కలిగి వ్యాపించియుండుపాచియు మధురముగను, స్నిగ్ధపిచ్ఛిలగుణములుకలిగియు నుండును. వెండ్రుకలకు హితకరము. రక్తపిత్తమును హరించును. గురుత్వముచేయును. కఫవాతములను వృద్ధినొందించును.

ఆశ్మంతకము భూజపత్రి వీనిగుణములు

మూ. అశ్మన్తకః కఫపిత్తాస్రకాసచాతుర్థికాపహాః. ౫౮౨
గ్రాహీ శీతకషాయశ్చ భూర్జో వ్రణ్యః కఫాస్రజిత్,

వ్యా. ఆశ్మంతకము కఫమును, రక్తపిత్తమును, కాసములను, చాతుర్థికజ్వరమును హరించును. భూజపత్రి మలమును బంధించును. శీతవీర్యంబును కషాయరసంబును కలిగినది. వ్రణములకు హితకరము. కఫమును రక్తదోషమును హరించును.

పెనువేము, కాంచనారము - వీనిగుణములు

మూ. అరలుః కోవిదారశ్చ వ్రణ్యౌ పిత్తకఫాపహౌ. ౫౮౩

వ్యా. అరలు (పెనువేము), కోవిదారము (కాంచనారము = దేవకాంచనము) ఈరెండును వ్రణములను హితకరములు. పిత్తకఫములను హరించును.

పద్మగుణము

మూ. కషాయం మధురం పద్మం రక్తపిత్తకఫాస్రజిత్,

వ్యా. పద్మము (తామరపువ్వు) వగరును తీపును కలిగియుండును. రక్తపిత్తమును, కఫమును, రక్తదోషమును హరించును.

సర్పాక్షీ, సూర్యభక్త, సువవా వీనిగుణములు

మూ. సర్పాక్షీ సూర్యభక్తా చ కటుతిక్తే వ్రణాపహే. ౫౮౪
సువకః (హాః) కటుకస్తిక్తః వాతశ్లేష్మవిషాపహాః,

వ్యా. సర్పాక్షీ, సూర్యభక్త (ప్రొద్దుతిరుగుడుచెట్టు) ఈరెండును కటుతిక్తరసములు కలిగియుండును. వ్రణములను హరించును. నల్లవావిలి కటుతిక్తరసములు కలిగి వాత కఫములను విషములను హరించును.

మ్రుంగపండు గుణము

మూ. మదనం కటుకం కోల కుక్కురాఖువిషాపహమ్. ౫౫౫

వ్యా. మదనఫలము (మ్రుంగపండు) కటురసము కలిగియుండును. పంది, తోడేలు, పందికొక్కు అను నీజంతువులవిషమును హరించును.

చేదుసొర మున్నగువానిగుణములు

మూ. ఇక్ష్వాకుః తిక్తోళజీమూతః రూక్షోష్ణకటుతిక్తకః. ౫౫౬
గాఢప్రచ్ఛర్దనః కుష్ఠపాండుశోఫవిషాపహాః,

వ్యా. చేదుసొర, దేవదాళి ఈ రెండును రూక్షోష్ణగుణంబులును, కటుతిక్తరసంబులు కలిగియుండును. గాఢముగ వమనముచేయించును. కుష్ఠమును, పాండువును, శోఫమును, విషమును హరించును.

మదనగుణము

మూ. మదనశ్ఛర్దనస్తిక్తః కటురూక్షోవ్రణే హితః. ౫౫౭
వస్తిశోఫప్రతిశ్యాయగుల్మశ్వాసే చ విద్రధౌ,

వ్యా. మ్రుంగకాయ వాంతిచేయించును. తిక్తరసము కలిగినది. కటువిపాకంబును రూక్షగుణంబును కలిగియుండును. వ్రణరోగమున హితకరము. వస్తిరోగములయందును, నంబలయందును, పీనసమునందును, గుల్మరోగముసందును, శ్వాసరోగమునందును, విద్రధి వ్రణమునందును హితకరము.

జనుపగుణము

మూ. శణపుష్పీ రసే తిక్తా ఛర్దినీ శ్వయథౌ కఫే. ౫౫౮
రాజయక్ష్మణి పిత్తాస్రే పాండురోగే చ శస్యతే,

వ్యా. జనుము తిక్తరసము కలిగియుండును. వాంతిని కలిగించును. వాపునందును, కఫమునందును, రాజయక్ష్మమునందును, పిత్తరక్తమునందును, పాండురోగమునందును మిక్కిలి హితకరము.

శంఖిని (దింటెన) మున్నగువానిగుణములు

మూ. శంఖినీ కటుతిక్తోష్ణా లఘ్వీ స్నిగ్ధావిరేచనీ. ౫౫౯
కంగుణీ కటుతిక్తోష్ణా వ్రణాశ్మ మేథ్యా విరేచనీ,
వర్ణకృన్మదయన్తీ చ వ్రణ్యా వర్ణ్యా కఫాపహా. ౫౬౦

వ్యా. దింటెన కటుతిక్తరసములును, ఉష్ణవీర్యంబును, లఘుస్నిగ్ధగుణంబులును కలిగియుండును. విరేచనముల జేయును. కుంకుడు కటుతిక్తరసముకలిగి ఉష్ణవీర్యముగ

నుండును. వ్రణములయందును బుద్ధికిని హితకరము. విరేచనముల చేయును. మల్లె శరీర వర్ణమును కలిగించును. వ్రణముల హరించును. కఫమును పోగొట్టును.

పూలాసధుత్తూరగుణము

మూ. కషాయశీతం పూలాసం శోణితస్థాపనం గురు,
దుత్తూరః కటుతిక్తోష్ణః కుష్ఠకణ్డూవ్రణాపహాః. ౫౯౧

వ్యా. పూలాసము కషాయరసంబును శీతవీర్యంబును కలిగినది. రక్తమును స్థిరముగ చేయును. గురుత్వము చేయును. ఉమ్మెత్త కటుతిక్తరసములును ఉష్ణవీర్యంబును కలిగి యుండును. కుష్ఠమును దురదను వ్రణములను హరించును.

బావంచిమన్నగువానిగుణములు

మూ. వాకుచీ తు క్రిమిహరా రసే తిక్తా రసాయనీ,
గుఞ్జా రూక్షా హిమా వ్రణ్యా విషమేహక్రిమిప్రణుత్. ౫౯౨
శిరీషో విషహా వ్రణ్యా స్నిగ్ధోష్ణః శ్వాసకాసజిత్,
అదర్శనీ క్రిమిశ్లేష్మవిషగుల్మోదరాపహా. ౫౯౩
శోఫఘ్నీ స్తమ్భనీ కణ్డూవిషఘ్నీ గిరికర్ణికా,
ఖదిరః ఖదిరశ్చాపి తిక్తశీతః కఫాపహాః. ౫౯౪
దన్తీ ప్రమేహపీనర్సకాసకణ్డూక్రిమిప్రణుత్,
కదుష్ణా రేచనీ వ్రణ్యా కాసఘ్నీ చేన్ద్రవారుణీ. ౫౯౫
మూర్వా తిక్తారసా మేహవిషకుజ్వరకాసజిత్,

వ్యా. బావంచివిత్తులు క్రిములను హరించును. తిక్తరసము కలిగియుండును. రసాయనము (జరనువ్యాధులను హరించునది). గురిగింజలు రూక్షగుణంబును, శీతవీర్యంబును కలిగినది. వ్రణములకు హితకరము. విషమును, ప్రమేహమును, క్రిములను హరించును. దిరిసనపువిత్తులు విషమును హరించును. వ్రణములకు హితము. తీక్ష్ణోష్ణగుణములు కలిగినది. శ్వాసకాసములను హరించును. అదర్శని (మాల్కంగిని) క్రిములను కఫమును హరించును. విషమును, గుల్మములను, ఉదరములను హరించును. కొండగోగు శోఫమును హరించును. మలాదులను స్తంభింపజేయును. దురదను విషమును హరించును. చండ్ర, పెలిచండ్ర ఈ రెండును తిక్తరసంబును, శీతవీర్యంబుమ కలిగియుండును. కఫమును హరించును. దంతి ప్రమేహమును, విసర్పమును, కాసమును, దురదను క్రిములను హరించును. చండ్రవారుణి (చండ్రపొడ) కొంచెముగ నుష్ణమై యుండును. విరేచనముచేయును. వ్రణములకు హితకరము. కాసమును హరించును. చాగతిక్తరసముకలిగినది. మేహములను, విషమజ్వరములను, కాసములను హరించును.

అశ్వగంధాదిగుణములు

మూ. తిక్తాఽశ్వగన్ధా బలకృత్ విషవాతకఫాపహా. ౪౯౬
నిర్గుణ్డీ కటుతిక్తోష్ణా క్రిమివాతకఫాపహా,
కాసదివ్యాతశమనీ వృశ్చికాలీవిషాపహా. ౪౯౭
తిక్తకింశుకయోర్బీజం సరమున్నం గరాపహమ్,
వాతఘ్నం చ తయోఃక్షీరం వ్రణశుక్రక్రిమిప్రణుత్. ౪౯౮
గ్రన్థిపర్ణం హిమం స్వాదు తిక్తం వాతకఫాపహమ్,
కాలీస్వాదుకషాయోష్ణా స్తమ్భినీ వ్రణరోపణీ. ౪౯౯
బోళాం తిక్తం హిమం వీర్యే పిత్తఘ్నం కఫదోషజిత్,
కషాయా సల్లకీ తిక్తా పిత్తాస్రశ్లేష్మనీబర్హణీ. ౫౦౦
శైలేయం శిశిరం తిక్తం కణ్డూకుష్ఠవిషాస్రజిత్,
లాక్షా పిత్తాస్రజిత్తిక్తా బ్రాంహీ ప్రజ్ఞావివర్ధనీ. ౫౦౧
సితం విసర్పశుద్వ్రణంసిద్ధం సన్ధానకారి చ,

వ్యా. అశ్వగంధ (పెన్నేరుగడ్డ) చేదుగ నుండును. బలమును కలిగించును. విషమును వాతకఫములను హరించును. నల్లవావిలి కటుతిక్తరసంబులును, ఉష్ణవీర్యంబును కలిగియుండును. క్రిములను వాతకఫములను హరించును. తేలుమణిచెట్టు దగ్గును శమింపజేయును. వాతమును, తేలు మున్నగువానివిషమును హరించును. కొడిశెవిత్తులును మోదుగవిత్తులును శరీరమున శీఘ్రముగ వ్యాపించును. ఉష్ణవీర్యము, విషమును హరించును. మరియు కొడిశెపాల మోదుగ ఈరెండిటిపాలు వ్రణముల మాన్పును. శుక్రదోషమును క్రిములను హరించును. మాచిపత్రి శీతవీర్యంబును మధురతిక్తరసంబులును కల్గినది. వాతకఫములను హరించును. తాళిసపత్రి మధురకషాయరసంబులును ఉష్ణవీర్యంబును కల్గియుండును. వలమును స్తంభింపజేయును. వ్రణముల మాన్చును. బాలింతబోళము చేదుగ నుండును. శీతవీర్యము కలిగినది. పిత్తమును, కఫమును హరించును. ఆందుగుచెట్టుబంక చేదుగ నుండును. పిత్తకఫములను హరించును. శిలాజతువు శీతవీర్యంబును, తిక్తరసంబును కలిగినది. దురదను కుష్ఠమును విషమును హరించును. రక్తదోషమును బోగొట్టును. లక్కతిక్తరసము కలిగినది. పిత్తరక్తమును హరించును. బ్రాహ్మి (సరస్వతియాకు) జ్ఞానమును వృద్ధినొందించును. తెల్లవావిలి విసర్పమును పోగొట్టును. వ్రణములకు హితకరము. విరిగిన యెముకలు మున్నగువానిని అతుకజేయును.

లవంగములగుణము

మూ. వరాళం తిక్తకటుకం కషాయం స్వాదుదీపనమ్. ౬౦౨
ఛర్దితృష్ణాశ్వయథుజిత్ వృష్యం బుద్ధేశ్చ వర్ధనమ్,

వ్యా. లవంగము తిక్తకటుకషాయరసములును, మధురవిపాకంబును కలిగియుండును. అగ్నిని దీపింపజేయును. వాంతిని దప్పిని వాపును హరించును. శుక్రమును బుద్ధిని వృద్ధి చేయును.

జాజికాయగుణము

మూ. జాతీఫలం సుగన్ధాఢ్యం స్వాదుతిక్తకషాయకమ్. ౬౦౩
మేధ్యం తృష్ణాహరం వృష్యం గరఘ్నం బలకృత్ స్ఫుటమ్.

వ్యా. జాజికాయ మంచిపరిమళము కలిగియుండును. మధురతిక్తకషాయరసములు కలిగినది. బుద్ధిని వృద్ధినొందించును. ఒప్పిని పోగొట్టును. శుక్రమును వృద్ధినొందించి సంభోగశక్తిని కలిగించును. విషమును హరించును. బలమును కలిగించును.

తక్కోలములగుణము

మూ. ఛర్యహారమరుచిహ్నం సౌష్ఠవం సోతిథత్తే. ౬౦౪
విషహారముదరారోగ్యే మూత్రకృచ్ఛ్రాశ్మరీంశ్చ,
జ్వరనయనముఖోత్థాన్ హన్తి తక్కోలబీజమ్. ౬౦౫

వ్యా. తక్కోలములు కటుకషాయరసంబులును, శీతవీర్యంబును కలిగియుండును. త్రిదోషములను, ఛర్యమును, అరోచకమును పోగొట్టును. శరీరసౌకుమార్యమును కలిగించును. విషమును హరించును. మహోదరము, మూలవ్యాధి, మూత్రకృచ్ఛ్రము, అశ్మరీరోగము, జ్వరము, నేత్రరోగములు, ముఖరోగములు అను నీవ్యాధులను హరించును.

మూ. కటుకం మధురం పాకే బల్యం హృద్యం విషాపహమ్,
వ్రణశుద్ధికరం శ్లేష్మహరం మర్కటకీఫలమ్. ౬౦౬

వ్యా. మర్కటకీఫలము (పెద్దదూలగొండివిత్తులు) కటురసంబును, మధురవిపాకంబును కలిగియుండును. బలకరంబును, హృదయమునకు హితకరంబును, విషహరంబును అగును. వ్రణమును శుద్ధిచేయును. కఫమును హరించును.

అగరుగుణము

మూ. కటుతిక్తోష్ణమగరు స్నిగ్ధం వాతకఫాపహమ్,
పిత్తాసృగ్విష తృడ్దాహకుష్ఠమేహాన్ గురుర్వ్రణమ్. ౬౦౭

వ్యా. ఆగరు కటుతిక్తరసంబులును, ఉష్ణవీర్యంబును, స్నిగ్ధగుణంబును కలిగియుండును. వాతకఫముల హరించును. రక్తపిత్తమును, విషమును, దప్పిని శ్రాపమును, బడలికను వీనినన్నిటిని పోగొట్టును. గురుత్వంబును, రూక్షగుణంబును కలిగియుండును.

చందనము, పట్టివేరు, కురువేరు వీనిగుణములు

మూ. సర్వం సతిక్తమధురం చన్దనం శిశిరం సరమ్,
లఘుతిక్తం తథోశీరం వాలకం పాచనంచ తత్. ౬౦౯
జ్వరాతిసారవమథుర క్తపిత్తతృట్ శ్రాపహమ్,

వ్యా. పలుచెఱుగులైనచందనములును తిక్తమధురరసంబులును, శీతవీర్యంబును కలిగియుండును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును; పట్టివేళ్లు లేరికయై తిక్తరసము కలిగియుండును. కురువేరు జఠరాగ్నిని జ్వలింపజేసి యామదోషమును పచింపజేయును. జ్వరాతిసారములను, వమనములను, రక్తపిత్తమును, ఊరుతృషమును హరించును.

కర్పూరము మున్నగువానిగుణములు

మూ. సస్వాదుతిక్తస్తల్పాఘ్నుః కర్పూరశ్చేన్నోహిమః. ౬౧౦
వాతాకస్తూరికా తద్వన్తుఖశోషహరా పరమ్,
దస్తదార్ద్ధ్యకరం రుచ్యం తైలం కర్పూరసమ్భవమ్. ౬౧౧

వ్యా. పచ్చకర్పూరము మధురతిక్తరసములు కలిగియుండును. దప్పి నణచును. కఠినముగ నుండుమలమును విడదీయును, శీతవీర్యముకలది. కస్తూరికిని పైజెప్పినగుణములు కలిగియుండును. నోరెండుటను హరించును. కర్పూరమునుండి తీయబడినతైలము దంతములకు పటుత్వమును కలిగించును. రుచిని బుట్టించును. కట్టెలను కాల్చి చేయబడినకర్పూరము కర్పూరతైలమునకు జెప్పినగుణములు కలిగియుండును. మరియు తీక్ష్ణోష్ణగుణములు కలిగియుండును.

కస్తూరిగుణము

మూ. కటుతిక్తకషాయోష్ణా కస్తూరీకఫవాతజిత్,
మోయజస్తు విషాస్రఘ్ని కణ్డూపైవర్ణ్యజిచ్ఛసా. ౬౧౨

వ్యా. కస్తూరి కటు-తిక్త-కషాయరసంబులును, ఉష్ణవీర్యంబును కలిగినది. కఫవాతములను హరించును. ఛాతుష్యమును సర్పము మున్నగువాని జంతువులవిషమును, రక్తదోషమును, దురదను, వివర్ణత్వమును వీనినన్నిటిని మాన్పును.

మృగస్వేదగుణము

మూ. ఉష్ణవీర్యోమృగస్వేదః కఫమారుతకుష్ఠజిత్,
భూతక్షుద్రజోద్భవస్య ద్వదశాలపలిత్రప్రదమ్. ౬౧౩

వ్యా. మృగస్వేదము (మృగములపిత్తము) ఉష్ణవీర్యముగ నుండును. కఫమును, వాతమును, కుష్ఠమును హరించును. బూతుపిల్లిగడ్డ (అండము)లోని క్రొవ్వువంటివస్తువు కఫ వాతములను హరించేను. ఆకాలమునసే వెండ్రుకలు నరయునట్లు చేయును.

దవనము, ముర వీనిగుణములు

మూ. దవనోవిషజిత్పిత్త కుష్ఠకచూ్ఛ్రవ్రణాపహా,
మురాతిక్తాకషాయా సృక్పిత్తాశ్లేష్మవిషాపహా. ౬౧౪

వ్యా. దవనము విషమును హరించును. పిత్తము, కుష్ఠము, దురద, వ్రణములు వీని నన్నిటిని మాన్చును. ముర యనుగ్రంథ్యము తిక్తకషాయరసములు కలిగియుండును. రక్త పిత్తమును, కఫమును, విషమును హరించును.

తామరసాదిపుష్పగుణములు

మూ. కషాయమధురం శీతం పద్మం పిత్తకఫాస్రజిత్,
తద్వద్వకుళపున్నాగకుముదోత్పలపాటలమ్. ౬౧౫
సచంపకం తతోన్యూనం మణికోరణ్డశింశుకమ్,

వ్యా. తామరపువ్వుకషాయము మధురరసములును, శీతవీర్యంబును కలిగియుండును. పిత్తకఫములను రక్తదోషమును హరించును. మరియు పొగడపువ్వులును, పొన్నపువ్వులును, కలువపువ్వులును, నల్లకలువలును, పాదిరిపువ్వులును, తామరపువ్వులకు జెప్పినగుణములే కలిగియుండును. మరియు సంపంగిపువ్వులు కుణి(నందివృక్షముపూలు), గోరంటపువ్వులు, మోదుగపువ్వులు ఇవియన్నియు తామరపువ్వులకు జెప్పినగుణముల కొన్ని కొంచెము తక్కువయైనగుణములు కలిగియుండును.

జాజి మున్నగువానిపువ్వులగుణములు

మూ. మాలతీమల్లికాపుష్పం తిక్తం జయతిమారుతమ్. ౬౧౬
విషపిత్తకఫోన్మాదం సిన్దువారంచ తద్గుణమ్,

వ్యా. జాజిపువ్వులును, మల్లెపువ్వులును, తిక్తరసము కలిగియుండును. వాతమును, విషమును, పిత్తమును, కఫమును, ఉన్మాదమును జయించును. మరియు లెల్లవావిలిపువ్వు లును అట్టిగుణములు కలిగియుండును.

మొగలిపువ్వు మున్నగువానిగుణములు

మూ. కఫఘ్నం కైతకం పుష్పం శిరీషం విషహారిచ. ౬౧౭

వ్యా. మొగలిపువ్వులు కఫమును హరించును. దిరిసెనపువ్వు విషమును హరించును.

మంకెనపువ్వుమున్నగువానిగుణము

మూ. బన్ధూకం శ్లేష్మలం గ్రాహి తద్వదేవచ యూథికా. ౬౯.౮
నేపాళం కోష్ణకటుకం ముఖనేత్రవికారజిత్,

వ్యా. మంకెనపువ్వు కఫమును వృద్ధినొందించును. మలాదుల నిరోధించును. అడవి మొల్లపువ్వుకూడ పైజెప్పినగుణముల గలిగియుండును. నేపాళపుష్పము కొంచెముగ నుష్ణ గుణంబును కటురసంబును కలిగియుండును. ముఖరోగములను, నేత్రరోగములను జయించును.

చేమంతి, మొల్లపువ్వులగుణము

మూ. *తరుణీ గ్రాహిణీ శీతా సర్వదోషహరాలఘుః. ౬౯౯
కషాయానురసస్నిగ్ధః కుబ్జకాశీతివాతహా,
కున్దః కటురసశ్శీతో విషఘ్నశ్చాపి శీతలః. ౬౯౦

వ్యా. చేమంతిపువ్వు మలమును బంధించును. శీతవీర్యము కలది. త్రిదోషమును హరించును. తేలికగ జీర్ణమగును. వగరుతోగూడిన తీపికలిగియుండును. కుబ్జకవాతమును, ఎనుబదివిధములైన వాతములను హరించును. మొల్లపువ్వులు కటురసంబును శీతవీర్యంబును కలిగినది. విషముల హరించును. చలువజేయును.

దంతధావనగుణము

మూ. శ్లేష్మావలేపదౌర్గన్ధ్యం వదనస్యాపకర్షతి,
సౌమనస్యం రుచిం చాస్యే విధత్తే దన్తధావనమ్. ౬౯౧

వ్యా. దంతధావనము (పలుదోముట) వలన నోటిలో కఫము చుట్టుకొనియుండుటను, దుర్గంధమును పోగొట్టును. మనస్సునకు నిర్మలతను నోటికి రుచిని కలిగించును.

జిహ్వాలేఖనగుణము

మూ. జిహ్వా విలేఖనం తద్వత్ ముఖప్రక్షాళనం జయేత్. ౬౯౨
శోషం ముఖస్య పిత్తాసృక్పిటకాపక్ష్మనీలికాః,

వ్యా. నాలుకను గీచుటచేతకూడ పైజెప్పినగుణములు కలిగియుండును. ముఖమును కడుగుటవలన నోరెండుటను, రక్తపిత్తమును, పొక్కులను, మంగును, పుట్టుమచ్చలను మాన్చును.

తాంబూలగుణము

మూ. తామ్బూలం సకటుక్షారం రుచ్యముష్ణం కఫప్రణుత్. ౬౯౩

---

* తరుణి యనగా గులాబి యని కొంద రందురు.

నాగవల్లీదళం వృష్యం వాతశ్లేష్మనిషూదనమ్. ౬౨3
కఫపిత్తహరం రూక్షం వక్త్రక్లేదమలాపహమ్,
కషాయ మిషన్మధురం లఘువూగఫలం సరమ్. ౬౨౪
సరకః కటుకస్తీక్ష్ణః తౌరో రూక్షో లఘుస్సరః,
ఆస్యం దవాత్యుపచితం కణ్ఠకోష్ఠస్య సేవితమ్. ౬౨౫

వ్యా. తాంబూలము కటుతౌరరసములుకలిగి, ఉష్ణవీర్యంబును, రుచికరంబును, కఫహరంబును నైయుండును. తమలపాకు సంభోగశక్తిని వృద్ధినొందించును. వాతకఫములను హరించును. వక్కలు కఫపిత్తములను హరించును. రూక్షగుణముకలిగినది. ముఖమునందలి చెమ్మను మాలిన్యమును హరించుచు. పగరును మధురంబును కలిగియుండును. తేలికగ జీర్ణమగును. శరీరమున శీఘ్రముగ వ్యాపించును. సున్నము కారము కలిగి తీక్ష్ణముగ నుండును. రూక్షలఘుగుణంబులు కలిగి శరీరమున తీవ్రముగ వ్యాపించును. దానిని అధికముగ నుప యోగించినచో నోట మంట పుట్టించును. కంఠమునందును కోష్ఠమునందును మంట పుట్టించును.

తౌరాధిక్యమునగల్గుదోషములు

మూ. రూక్షోష్ణతీక్ష్ణక్లేదిత్వాత్ ప్రసాదం హన్తిచక్షుషః,
పాణ్డుంచ కురుతే తస్మాత్ తౌరోఽత్యర్థనిషేవితాః. ౬౨౬

వ్యా. సున్నము రూక్ష-ఉష్ణ-తీక్ష్ణగుణములుకలిగి చెమ్మను పుట్టించునది యగుటం జేసి కన్నులప్రసన్నతను పోగొట్టును. పాండురోగమును బుట్టించును. కావున సున్నమును మితిమీరి యుపయోగింపంజనదు.

తౌరముచే నగుగుణము

మూ. పాపోపశమనం కేశ నఖరోమోపమార్జనమ్,
హర్షలావణ్యసౌభాగ్యకరముత్సాహవర్ధనమ్. ౬౨౭

వ్యా. వెండ్రుకలను గోళ్లను రోమములను శరీరమున నెదుగనీయక ఖండించుచున్నచో పాపము హరించును. సంతోషము, సౌందర్యము, శరీరకాంతి ఇవి వృద్ధినొందును. ఉత్సాహము అంతకంత యినుమడించును.

అభ్యంగనగుణము

మూ. అభ్యఙ్గో మార్దవకరః సజరాశ్రమవాతహా,
దృష్టిప్రసాదపుష్ట్యాయుస్స్వప్నసుత్వక్త్వదార్ఢ్యకృత్.
సుకేశశ్మశ్రుతోమూర్ధ్ని కపాలేన్ద్రియతర్పణః. ౬౨౮

వ్యా. అభ్యంగముచేత శరీరమున మార్దవముకల్గును. ముడిమిని, శ్రమమును, వాత మును వారించును. కన్నులచూపులకు నిర్మలముగజేయును. శరీరమునకు పుష్టికల్గును. ఆయువును వృద్ధినొందించును. నిదుర చక్కగబట్టును. చర్మము చక్కబడును. దృఢశక్తి కల్గును. పెండ్రుకలు వృద్ధినొందును. శిరస్సునందలి యభ్యంగనముచే కపాలమునకును, చక్షురాదీంద్రియములకును చలువను కలిగించి తృప్తిని బుట్టించును.

కర్ణపూరణపాదాభ్యంగగుణములు

మూ. హానుమన్యాశిరఃకర్ణశూలఘ్నం కర్ణపూరణమ్. ౬౨౯
పాదాభ్యఙ్గస్తు తత్స్థైర్యనిద్రాదృష్టి ప్రసాదకృత్,
పానసుప్తి శ్రమస్తమ్భసంశోచ స్ఫుటనప్రణుత్. ౬౩౦

వ్యా. అభ్యంగసమయమున నూనెను చెవులలో నిండించుటచేత దవుడలసంధి యందును, మెడనరములయందును, శిరస్సునందును, కంఠమునందును కలిగినశూల మున్నగు బాధలను నివర్తింపజేయును. పాదముల కభ్యంగనముచేయుటవలన పాదములను స్థిరపరచును. నిదురపట్టును. కంటిచూపును తేటపరచును. పాదములయందు స్పర్శజ్ఞానము లేకున్నచో దానిని పోగొట్టును. శ్రమమును స్తంభించుటను, మడతలుపడుటను, పగులుటను మాన్చును.

స్నేహసేచనగుణము

మూ. స్నేహాఃక్లేశశ్రమహరాఃభగ్నసన్ధిప్రసాదనాఃక్షుతాగ్నిదగ్ధాభిహతాఃసృష్టమాత్రాప్రవూరితా. ౬౩౧

వ్యా. పైపైప్పినరీతిగ నూనె మొదలగుస్నేహద్రవ్యములను తగినప్రమాణముతో చెవులయందు నింపినచో కష్టమును శ్రమమును వారించును. విరిగినకీళ్లను చక్కబరచును. చెవిలో గాయములను కాలినపుండ్లను అభిఘాతము మాన్పును.

వ్యాయామగుణము

మూ. లాఘవం కర్మసామర్థ్యం దీప్తోగ్నిఃమేదసఃక్షయఃి,
విభక్తఘనగాత్రత్వం వ్యాయామాదుపజాయతే. ౬౩౨

వ్యా. శరీరమున కాయాసమును గలిగించుపని వ్యాయామము. అట్టి వ్యాయామమువలన శరీరమున చురుక్కనయు, పనులజేయుటకు సామర్థ్యంబును, జఠరాగ్నిని దీపనంబును, శరీరమున మిక్కుటముగ వృద్ధినొందినమేదోనాశంబును, శరీరమున దృఢశక్తియు, అవయవములవిభాగంబును కల్గును. ("శరీరాయాసజననం కర్మ వ్యాయామమున్యతే" అను అష్టాంగసంగ్రహవాక్యముచే దెలిసెడి.)

ఉద్వర్తనగుణము

మూ. ఉద్వర్తనం కఫహరం మేదసః ప్రవిలాపనమ్,
స్థిరీకరణమఙ్గానాం త్వక్ప్రసాదకరం పరమ్. ౬౩౩

వ్యా. సున్నిపిండి మొదలగువానిచే శరీరమునై నలుగుపెట్టికొనుట ఉద్వర్తనము. అట్టి యుద్వర్తనముచే నమేదోవృద్ధియు, కఫంబును హరించును. అవయవముల దృఢపరచును. చర్మమును నిర్మలముగ జేయును.

స్నానగుణము

మూ. దీపనం వృష్యమాయుష్యం స్నానమూర్జాబలప్రదమ్,
కణ్డూమలశ్రమస్వేదతన్ద్రీ తృట్ దాహాపాప్మ(తాప)జిత్. ౬౩౪

వ్యా. స్నానమువలన అగ్నిదీపనంబును, శుక్రవృద్ధియు, ఆయుర్వృద్ధియు, ఊర్జాబలంబును, బలంబును కల్గును. దురదయు, శరీరమునై నుండుమురికియు, శ్రమంబును, చెమటయు, తునికిపాటును, దప్పియు, తాపంబును హరించును.

(స్నానము జాఠరాగ్నిలోనుండి రోమరంధ్రములమూలమున పెడలు అగ్నిజ్వాలలను అడ్డగించి మరల లోనికిం బ్రవేశింపజేయును. మరియు త్వక్కు నాశ్రయించిన భ్రాజకపిత్తమునుగూడ లోనికి ప్రవేశింపజేయును. దానంజేసి జాఠరాగ్ని వృద్ధినొంది యాకలి పుట్టించు నని తంత్రాంతరముల చెప్పబడినది.)

స్నాననిషిద్ధులు

మూ. స్నానమర్దితనేత్రాస్య కర్ణరోగాతిసారిషు,
ఆధ్మాన పీనసా జీర్ణ భుక్తవత్సు చ గర్హితమ్. ౬౩౫

వ్యా. ఆర్దితవాతము, నేత్రరోగము, ముఖరోగము, కర్ణరోగము, అతిసారము, ఆధ్మానము, పీనసము అజీర్ణము అను నీరోగములచే బాధపడువారికిని భుజించినవారికిని స్నానము చేయంజనదు.

పాదప్రక్షాళనగుణము

మూ. పాదప్రక్షాళనం పాదమపాదమలరోగశ్రమాపహమ్,
చక్షుః ప్రసాదనం వృష్యం ధనధాన్యవివర్ధనమ్. ౬౩౬

వ్యా. పాదముల గడిగికొనుటవలన పాదములయందలి మలినంబును, పాదమునగల్గు రోగంబులును, శ్రమంబును హరించును. కన్నులు నిర్మలములుగ నుండును. శుక్రము వృద్ధినొందును. ధనధాన్యంబులును వృద్ధినొందును.

దేవాదిపూజనవిధి

మూ. దేవతాపితృవిప్రాణాం పూజనం గోత్రవర్ధనమ్,

యశస్యం స్వర్గ్యమాయుష్యం దీనానాథానుకంపనమ్. ౬౩౭

వ్యా. దేవతలను, పితృదేవతలను, బ్రాహ్మణులను పూజించుటచే వంశము వృద్ధినొం దును. మరియు దీనులయందును, దిక్కులేనివారియందును దయగలిగియుండుటచే కీర్తి కలుగును. పరలోకమున స్వర్గాదిసుఖము, కల్గును. ఆయువు వృద్ధినొందును.

ఆహారగుణము

మూ. ఆహారోబృంహణోవృష్యాః (సద్యాః) బలకృద్దేహధారకః,
ఆయుస్తేజస్సముత్సాహకృత్తేభ్యోఽగ్నివివర్ధనః. ౬౩౮

వ్యా. ఆహారముచేయుటవలన శరీరమునకు పుష్టికల్గును. శుక్రము వృద్ధినొందును. శరీరమున కప్పుడే బలముకలిగించి ధరింపజేయును. ఆయువును తేజమును ఉత్సాహమును కల్గించి తేజమును జాఠరాగ్నిని వృద్ధినొందించును.

అత్యుష్ణాద్యాహారములచే గల్గుగుణదోషములు

మూ. అత్యుష్ణమన్నంమదదాహతృష్ణాః బలప్రణాశంభ్రమమస్రపిత్తమ్,
శీతంతు సాదాఽరుచిపిన్నా శహృల్లాసనిష్టమ్భనరోమహర్ష్ణా.
కరోతి; రూక్షం బలవర్ణనాశం తృక్స్రుక్షతాం వాతశకృన్నిరోధం,
స్నిగ్ధం తృణ్ణ్లేష్మచయప్రకోపహృద్గౌరవాలస్యరుచిప్రణాశాఖ్.
అతిస్థిరం మూత్రశకృద్విబద్ధం అతృప్తిమవ్యాప్తిమశీఘ్రపత్తిమ్,
అతిద్రవం పీనసమేహకాసస్యన్దాఖ్ కరోత్యగ్నిబలంచ హన్తి.

వ్యా. మిక్కిలి వేడిగనుండుఅన్నమును భుజించినచో తిక్కను, తాపమును, దప్పిని, బలహీనతను, భ్రమమును, రక్తపిత్తమును కల్గించును. మిక్కిలి చల్లగనుండుఅన్న మును భుజించినయెడ శరీరకార్శ్యంబును, అరుచియు, అగ్నినాశంబును, వ్యాల్లాసంబు (రొమ్మదరుట)ను, మలబద్ధంబును, రోమాంచంబును కల్గును. మిక్కిలి రూక్షమై (జిడ్డులేక) యుండు అన్నమునుభుజించినచో శరీరబలంబును, కాంతియు నశించును. చర్మము జిడ్డు లేక రూక్షముగ నుండును. ఆపానవాతంబును మలంబును నిరోధింపబడును. మిక్కిలి స్నిగ్ధ మైన (జిడ్డుకలపదార్థములతోగూడిన)యన్నమును భుజించినయెడ కఫమును వృద్ధినొందిం చును. నోట నీరుపెడలును. రొమ్ము బరువు నుండును. మలయం దుత్సాహము తగ్గును. నోటికి రుచిచెడును. మిక్కిలి కఠినముగ నుండుఆహారమును భుజించినయెడ మలమూత్ర ములు బంధింపబడును. తృప్తికలుగదు. శరీరమున నాహారగుణము శీఘ్రముగ వ్యాపింపదు. శీఘ్రముగ జీర్ణము కానోపదు. మిక్కిలి ద్రవరూపముగ నుండునాహారమును భుజించి

నచో పీనసంబును, ప్రమేహంబును, కాసంబును, ప్లీహకుష్ఠులయందు స్రావంబును కల్గును. జఠరాగ్నిబలము నళించును.

అతిమధురాద్యాహారగుణము

మూ. అతిమధురమనలశమనం భుక్తమసాత్మ్యం నపుష్టయే వపుషః,
ఆతిలవణమచక్షుష్యం తీక్ష్ణోత్క్లేష్మం జఠరాగ్నిహరమ్. ౬౮౨

వ్యా. మిక్కిలి మధురముగనుండు నాహారముజేసినయెడ జఠరాగ్నిని చల్లార్చును. అసాత్మ్యమైన (అలవాటులేని) యాహారమును భుజించినయెడ శరీరమునకు పుష్టికల్గదు. మిక్కిలి ఉప్పగలయాహారమును భుజించిననాడు కన్నులకు చెరుపుకల్గును. మిక్కిలితీక్ష్ణంబును మిక్కిలి పులుపును కలయాహారము త్వరలో జీర్ణమగును.

కాలనిద్రాగుణము

మూ. పుష్టివర్ణబలోత్సాహం అగ్నిదీప్తిమతద్ధితామ్,
కరోతిధాతుసామ్యం చ నిద్రాకాలే నిషేవితా. ౬౮౩

వ్యా. సకాలమున నిదురజేసినయెడ శరీరమున పుష్టియు, కాంతియు, బలంబును, ఉత్సాహంబును, అగ్నిదీప్తియు, ఋనికిపాటులేకుండుటయు, ధాతువులసమస్థితియు కల్గును.

అంగమర్దనగుణము

మూ. ప్రీతినిద్రాకరం వృష్యం కఫవాతశ్రమాపహామ్,
సంవాహనం మాంసరక్తత్వక్ప్రసాదకరం పరమ్. ౬౮౪

వ్యా. సంవాహనము (అంగమర్దనము) ఇంద్రియమునకు పుష్టినికల్గించును. ప్రియముగ నిద్రను కల్గించును. కఫమును వాతమును శ్రమమును హరించును. మాంసమునకును రక్తమునకు చర్మమునకు సౌకుమార్యమును కల్గించును.

సుఖశయనాసనగుణములు

మూ. శ్రమానిలహరం వృష్యం పుష్టినిద్రాధృతిప్రదమ్,
సుఖశయ్యాసనం; దుఃఖం విపరీతమతం మతమ్. ౬౮౫

వ్యా. సుఖమై (మృదువుగ) యుండుపడకయు, ఆసనంబును శరీరశ్రమమును వాతమును హరించును. ఇంద్రియపుష్టిచేయును. శరీరపుష్టిని, సుఖనిద్రను, మనోధార్ఢ్యమును కల్గించును. అట్టి శయనాసనములు కఠినములుగ నున్నపుడు పైజెప్పినగుణములకు విరుద్ధముగ నుండును.

హొర్చొనియుండుట, తిరుగుటచే గల్గుగుణములు

మూ. ఆస్యావర్ణబిలశ్లేష్మ సౌకుమార్యకృదన్యథా,
అథోర్ధ్వాగ్నిబలాయూంషి కుర్యాచ్చఙ్క్రమణం సుఖమ్. ౬౮౬

వ్యా. విర్వ్యాపారముగ గూర్చొని యుండుటచేత శరీరకాంతియు, బలంబును, కఫంబును, శరీరసౌకుమార్యంబును కల్గును. అటుగాక సంచరించుటచేత జఠరాగ్ని వృద్ధి నొందును. శరీరమునకు బలముకల్గును. ఆయువు వృద్ధినొందును. శరీరమునకు సుఖము కల్గును.

పాదరక్షలను ఛత్రమును ధరించుటచే నగుగుణములు

మూ. మారుతస్యానులోమ్యం చ ఖుడస్తమ్భశ్రమాపహమ్,
అన్యర్థసంజ్ఞం పాదత్రం బలదృచ్ఛుక్రరక్షణమ్. ౬౮౭
వర్ణ్యం నేత్రహితం ఛత్రం వాతవర్షాతపాపహమ్,
పాదత్రాణం మృజావర్ణతేజోబలవివర్ధనమ్. ౬౮౮

వ్యా. పాదరక్షల ధరించుటవలన వాత్రము అనులోమముగ సంచరించును. ఖుడ వాతము, స్తంభవాతము, శ్రమంబును హరించును. శరీరబలమును కన్నులను శుక్రమును కాపాడును. గొడుగును పట్టుకొనుటవలన శరీరమునకు వర్ణము (కాంతి) కల్గును. కన్నులకు మిక్కిలి హితకరము. గాలికిని వర్షమునకును ఎండకును అడ్డముగ నుండును.

(పాదరక్షలనుధరించుటచేత పాదములందు మలాదులు చేరకుండును. శరీరవర్ణం బును, తేజంబును, బలంబును వృద్ధినొందును).

ఉష్ణీషదండధారణగుణము

మూ. పవిత్రం కేశ్యముష్ణీషం వాతాతపరజోఽపహమ్,
సతోష్ణత్వాన్మహాబలసైర్యస్థైర్యవీర్యవివర్ధనమ్. ౬౮౯

అవష్టమ్భకరంచాపి రక్షోఘ్నం దణ్డధారణమ్,

వ్యా. తలగుడ్డను శిరంబున ధరించుటచేత పవిత్రత కల్గును. వెండ్రుకలకు చాల హితకరము. గాలి యెండ ధూళి మున్నగువానిచే శిరంబున కభిఘాతము కలుగనీయక కాపాడును. చేతకట్టను బూని సంచరించుటచేత మనోబలంబును, ఉత్సాహంబును, శరీర బలంబును, స్థిరతయు, ధైర్యంబును బాహుపీర్యంబును వృద్ధినొందును. శరీరమున కాధార ముగ నుండును. రాక్షసపిశాచాదులెంత జేరనీయక దూరముగపుచ్చును.

చామరములు, వీవనలు, వీనినుండివెడలుగాలిగుణము

మూ. వాలవ్యజనమోజస్యం మక్షికాదినివారణమ్. ౬౯౦

శోషదాహశ్రమస్వేద మూర్ఛాఘ్నో వ్యజనానిలః,

వ్యా. చామరములవీచులచే గల్గుగాలి ఓజస్సును వృద్ధినొందించును. చీమలు దోమలు మున్నగువాని బాధనివారక పాఱిపోలును. వీవనలనుండి వెడలుగాలి శోషమును తాపమును శ్రమమును చెమటను మూర్ఛను శాంతపఱచును.

తూర్పు మున్నగునష్టదిక్కులగాలికరరగుణాదులనిర్ణయము

మూ. లవణాః కటుకస్స్నేహోష్ణాయోఽన్లకషాయకః. ౬౫౧

తిక్తస్సర్వరసస్స్నేహుః ఇతి ప్రాగాదిమారుతాః,

ప్రాగ్వాయురుష్ణోఽభిష్యన్ది త్వగ్దోషార్శోవిషక్రిమిహా. ౬౫౨

సన్నిపాతజ్వరం శ్వాసం కాసం వాతంచ కోపయేత్,

పశ్చిమశ్శిశిరోహన్తి మూర్ఛాం దాహం వృషం విషమ్. ౬౫౩

వ్యా. తూర్పు మొదలగు నష్టదిక్కులనుండి వీచుగాలి వరుసగ లవణాదిరసములు కల్గియుండును. (తూర్పుగాలి ఉప్పగను, అగ్నిమూలగాలి కారంబును, దక్షిణపుగాలి తీపియు, నైఋతిదిక్కునందలిగాలి వగరును, పడమటిదెసగాలి పులుపును వగరును, వాయుదెసగాలి చేదును, ఉత్తరఈశాన్యదిక్కులగాలి లవణాదిరసములన్నియు కల్గియుండును అని భావము).

అందు తూర్పుగాలి ఉష్ణవీర్యముగ నుండును. నేత్రరోగములను, చర్మదోషమును, అరోచకరోగమును, విషమును, క్రిములను, సన్నిపాతజ్వరము, శ్వాసకాసములను, వాతమును పీనసన్నింటిని ప్రశాంతపఱచేయును. పడమటిగాలి మిక్కిలిచల్లగనుండును. మూర్ఛను, తాపమును, ఇంద్రియపుష్టిని విషమును హరించును.

తీవ్రమైనగాలిమున్నగువానిగుణములు

మూ. ప్రవాతః కార్శ్యవైవర్ణ్యస్తమ్భకృద్గాఢవాతదృఢ్బలిమాన్,

శ్రమాగ్నిమూర్ఛాజరయేత్; అప్రవాతస్తతోఽన్యథా,

అగ్నివాతకఫస్తమ్భశీతవేపథునాశనః,

ఆమాభిష్యన్దజరణః రక్తపిత్తప్రదూషణః. ౬౫౪

వ్యా. మిక్కిలి తీవ్రమైనగాలి శరీరమున కృశతను, వివర్ణతను, స్తంభమును కల్గించును. దప్పిని, భ్రమమును, బడలికను, జఠరాగ్నిని, మూర్ఛను హరించును. స్వల్పమైనగాలి పైపేర్కొనగుణములకు విరుద్ధములైనగుణములు కల్గియుండును. అగ్నిని, వాతమును,

కఫమును, స్తంభమును, చలువను, కంపమును, వీనినన్నిటిని శమింపజేయును. ఆమదోష మును, అభిష్యందరోగమును వారించును. రక్తపిత్తమును శమింపజేయును.

ఎండనీడలగుణములు

మూ. ఆతపోభ్రమతృట్ స్వేదమూర్ఛాదాహం వివర్ణతామ్,
కుర్యాత్పిత్తాస్రమగ్నించ ఛాయాత్వేతా నపోహతి. ౬౫౫

వ్యా. ఎండ భ్రమమును, దప్పిని, చెమటను, మూర్ఛను, తాపమును, వైవర్ణ్యమును, పిత్తరక్తమును, అగ్నిని వృద్ధినొందించును. నీడ వైదెప్పినభ్రమ దప్పి మున్నగువానిని పోగొట్టును.

అధ్యాయవిమర్శోపసంహారము

మూ. శూకధాన్యాదికైర్వర్గైః పృథక్ద్రవ్యనిశ్చయః,
ఇత్యుక్తః కల్పవత్పర్వః స్వస్థాతురవిభాగతః. ౬౫౬

ఇతివివిధాన్నాదివర్గః.

ఇతి పరహితసంహితాయాం ద్వితీయోధ్యాయః.

వ్యా. ఇత్తెఱంగున శూకధాన్యాదివర్గ భేదములచేత ఒక్కొక్కద్రవ్యమును నిర్ణయించి స్వస్థాతురవిభాగముల ననుసరించి దానిదాని కల్పానుసారముగ ద్రవ్యగుణాదులు సెప్పంబడెను.

ఇయ్యది పరహితసంహితయందు రెండవయధ్యాయము పూర్తియయ్యెను.



పరహితసంహిత

స్వస్థవృత్తాధికారః, తృతీయాఽధికారః

స్వస్థలక్షణము

మూ. సమదోషస్సమాగ్నిశ్చ సమధాతుమలక్రియః,
ప్రసన్నాత్మేన్ద్రియమనాః స్వస్థ ఇత్యభిధీయతే. ౧

వ్యా. దోషములు (వాతపిత్తశ్లేష్మములు) మూడు తమతమనియతపరిమాణమున నుండి జాతరాగ్ని న్యూనాధికతలఁజెందక సమస్థితినుండి రసాదిసప్తధాతువులును, మల ములును తాము చేయునట్టిక్రియలును వైగుణ్యము నొందక సమస్థితినుండి మనస్సును, చక్షురాదీంద్రియములును నిర్మలములై యున్నపురుషుడు స్వస్థుడు (రోగములు లేక స్వ స్థత నున్నవాడు) అని చెప్పబడును.

త్రిదోషములచే శరీరమునకుగల్గుఉపకారము

మూ. దోషధాతుమలామూలం సదా దేహస్య; తంచలః,
ఉచ్ఛ్వాసనిశ్వాసచేష్టావేగప్రవర్తనైః. ౨
సమ్యగ్ధాత్వాశ్చ ధాతూనాం అక్షీణాం పాటవేనచ,
అనుగృణ్ణాత్యవికృతః; పిత్తం పక్త్యగ్నిదర్శనైః. ౩
క్షుత్తృట్ప్రసాదప్రభా-మేధాధీశౌర్యతనుమార్దవైః,
శ్లేష్మాస్థిరత్వస్నిగ్ధత్వసన్ధిబన్ధక్షమాదిభిః. ౪

వ్యా. వాతపిత్తశ్లేష్మరూపములైన మూడుదోషములును, మూత్రము మున్నగుమలము లును, రసరక్తాదిసప్తధాతువులును శరీరమున కెల్లప్పుడును మూలకారణములై యుండును— (హొమ్మలు మున్నగునవాంతరఅవయవములతోఁగూడిన గొప్పవృక్షమునకు వేళ్లు ప్రధానకార ణములై యావృక్షమును పోషించుటంగి, కరచరణాద్యంగప్రత్యంగములతో గూడిన శరీర మునకు దోషధాతుమలములు ప్రధానముగ నాధారములై శరీరమును పోషించి ధరింప జేయు నని భావము.)

అందు వికృతిఁజెందకుండువాతము అన్నిపనులయందు నుత్సాహము, ఉచ్ఛ్వాస నిశ్వాసములు, చేష్టలు (శరీరమునకును వాక్కునకును మనస్సునకును సంబంధించినవ్యాపా రములు), వేగప్రవర్తనము (మలమూత్రాదుల సకాలమున వెలువెడలించుట), రసాది

ధాతువులను శరీరమున చక్కగ వ్యాపింపజేయుట, చక్షురాదీంద్రియములకు వానివాని పనులయందు పాటవము, అను నీవ్యాపారములచేత శరీరమునకు మిక్కిలి తోడ్పడి యను గ్రహించును.

వికారముచెందక సమస్థితి నుండుపిత్తము భుజింపబడిన యాహారమును పచింపజేయుట, శరీరమున వేడిపుట్టించుట, కన్నులకు పదార్థములజూచుశక్తిని గల్గించుట, ఆకలిని దప్పిని రుచిని కాంతిని ఐట్టించుట, బుద్ధిని మేధను శౌర్యమును శరీరమార్దవమును ఐట్టించుట, అను నీపనులచేత శరీరమున కుపకారముజేయును.

వికారము చెందక సమస్థితి నుండుశ్లేష్మము శరీరదార్ఢ్యమును, స్నిగ్ధత్వమును, సంధి బంధమును, ఓర్పును కల్గించువ్యాపారముచేత శరీరమున కుపకరించును.

రసాదిధాతువులకృత్యములు

మూ. ప్రీణనం జీవనం లేపః స్నేహధారణపూరణే,
గర్భోత్పాదశ్చ ధాతూనాం శ్రేష్ఠం కర్మ క్రమాత్ స్మృతమ్.౫౫

వ్యా. రస-రక్త-మాంస-మేదస్-అస్థి-మజ్జ-శుక్రము లను సప్తధాతువు లేడును వరుసగ మనఃప్రీణనము, ఓజోవృద్ధి, లేపము, స్నేహము, ధారణము, పూరణము, గర్భోత్పత్తి అను నీయేడుపనులను జేయుచుండు. రసాదిధాతువుల కివి వరుసగ ప్రధానకృత్యములు.

ఇచ్చట నీవివరణము నెఱుంగునది—భుజింపబడిన యాహారములు పిత్తముచే పాకమునొంది రస(ద్రవ)రూపముగ పరిణమించును. అయ్యది స్రోతస్సులయందు బ్రవేశించి యింద్రియములకు ప్రసన్నతను గల్గించి దానిమూలమున మనస్సును ప్రీతిగల్గించును. ఇదియే ప్రీణనము. ఈకృత్యము రసధాతువునకు ప్రధానమైనది. జీవనాధారమైన యోజస్సును వృద్ధినందించుట రక్తధాతువునకు ప్రధానకృత్యము. లేపమన పూసి(గ్రమ్మి) కొనియుండుట. శరీరమునం దస్థులు మాంససంబంధము లేకయుండుచో నసమర్థము లగును. కావున ఆట్టి యస్థులపై పూసినవిధముగ గ్రమ్మి యావరించియుండుట మాంసమునకు ప్రధానకృత్యము. శరీరమునందలి యంగప్రత్యంగములయందు స్నిగ్ధత్వమ్ము(జిడ్డు)ను కలిగించుట మేదోధాతువునకు ప్రధానకృత్యము. అవయవవిభాగములతో గూడినశరీరమును ధరించియుండుట యస్థులకు ప్రధానకృత్యము. అస్థులయందలి బోలుగనుండు రంధ్రమును స్నేహముచే నిండించియుండుట మజ్జధాతువునకు ప్రధానకృత్యము. గర్భోత్పత్తిని జేయుట శుక్రధాతువునకు ప్రధానకృత్యము.

మరియు పైజెప్పినకృత్యములు రసాదిధాతువులకు ప్రధానకృత్యము లనుటచే నితరవ్యాపారములను అనుషంగికములుగా రసాదిధాతువులకుం గలవని యెఱుంగునది. అవి

దెవ్వియనః—దృష్టి, రక్తపోషణము మున్నగునవి రసధాతువునకు;శరీరకాంతి, ప్రసన్నత, మాంసపోషణము మున్నగునవి రక్తధాతువునకును; బలమును మేదోవృద్ధిని గలిగించుట మున్నగునవి మాంసమునకును; చెమట పుట్టించుట, శరీరదార్ఢ్యమును గలిగించుట, అసులను, పుష్టినొందించుట మొదలగునవిమేదోధాతువునకును; మజ్జనుపోషించుట మున్నగునవి యస్థులకును; బలము, అస్థిపూరణము, శుక్రపుష్టి మొదలగునవి మజ్జధాతువునకును; మనస్సంతోషము, మనశ్శరీరబలము మున్నగువానిని కలిగించుట శుక్రధాతువునకు అనుమంగికవ్యాపారములని యెఱుంగునది. రసాదిధాతువులు పైజెప్పినవ్యాపారరూపములైన తమతమకృత్యములచే శరీరమును పోషించు నని ముఖ్యభావము.

మల-మూత్ర-స్వేదములకృత్యములు

మూ. అవష్టమ్భః పురీషస్య మూత్రస్యక్లేదవాహనమ్,
స్వేదస్య క్లేదవిధృతిః.....

వ్యా. దేహమును పక్కబలమై ధరించియుండుట పురీషమునకు కృత్యము.ద్రవమును వహించుట (వ్యాపింపజేయుట) మూత్రకృత్యము. ఆర్ద్రవమును ధరించుట స్వేద కృత్యము. ఇవి మలమూత్రస్వేదముల కృత్యములు.

ప్రాతఃకాలకృత్యములు

మూ. .....స్వస్థస్తు ప్రాతరుత్థితాః. ౬
శరీరచిన్తాం నిర్వర్త్య కృతశౌచో నిశోధయేత్,
అర్కన్యగ్రోధఖదిరకరఞ్జకకుభాదిభిః. ౭
కరవీరాదిభిర్దన్తాన్ దన్తమాంసాన్యబాధయన్,
హోమాదిపత్త్రైర్నిర్లేఖ్యజిహ్వం పూర్ణముఖోజలైః. ౮
ముఖం ప్రక్షాళయేదష్టోః యోజయేద్ధరుడాజ్ఞనమ్,
తతో నావనగణ్డూషధూమకామ్బులభాగ్భవేత్. ౯

వ్యా. లొలత ''సమదోషస్సమాగ్నిశ్చ' అనువాక్యమున జెప్పినస్వస్థలక్షణములతో గూడినపురుషుడు ప్రాతఃకాలమున నిదురమేల్కాంచి శయనమును విడిచి లేచి తత్కాల మున శరీరపరిస్థితులకు సంబంధించినవిషయములను చక్కగ నాలోచించి మూత్రపురీషముల విసర్జించి మలాదులు నివర్తించుటకై యథోక్తముగ ప్రక్షాళనమును జేసికొని పిమ్మట మృదువైనసలును, వగరు చేదు కారమునుకల జిల్లేడు, మట్టి, చండ్ర, కానుగు, మద్ది, కాజి, వాడగన్నేరు మొదలగువానిపుల్లలచేత దంతమాంసములగు చిగుళ్లకు బాధకలుగ కుండ బల్లు తోమవలెను. పిదప బంగారు వెండి మొదలగువానిరేకులచేత నాలుకను

మలినముపోవునట్లు గీచి నోటియందు నిండుగ నీళ్లచేత నిండించి పుక్కిలించి యుమిసి నీళ్లచే ముఖమును నిర్మలముగ కడుగవలెను. పిమ్మట గరుడాఞ్జనము సౌవీరాంజనము మున్నగు నంజనములను కంటికిబెట్టి నస్యమును గండూషమును ధూమపానములను జేసికొని తాంబూలము నుపయోగింపనగు.

నస్యగండూషవిధి

మూ. తైలమేవచ నస్యార్థే నిశాభ్యాసేన శస్యతే,
కేసరం మాతులుఙ్గస్య ఫలం మధుఫలద్వయమ్. ౧౦
కర్షాంశం శర్కరావ్యోషసైన్ధవం తారయేన్ముఖే,
గుడార్ధికం వా మధునా ఏసం వాద్యోషమశ్నవమ్. ౧౧
తతః కోష్ణామ్బుకవ్యూషం కుర్యాత్కవలధారణాన్ముఖశుద్ధయే,

వ్యా. నస్యమునకు తైలముచే ప్రతిదినంబును అభ్యాసముచేయించు నుపయోగించవలెను. మరియు నాగకేసరములు మాదీఫలము ఈరెండునుచేరి యొకపలంబును, రెండుపలములు తేనెయు, చక్కెర, త్రికటుకములు, సైంధవలవణము ఈమూడునుచేరి కర్షపరిమితంబును వీనినన్నిటి నొకటిగజేర్చి నోట నుంచుకొనవలెను. లేక బెల్లమును అల్లమును ఒకటిగగూర్చియైనను, లేక తేనెను అల్లపురసమును కలిపియైనను నోట నుంచుకొనవలెను. కొంతకాల ముంచుకొని దాని నుమిసి గోరువెచ్చనినీటిచేత నోరు పుక్కిలించి యుమిసి నచో కంఠంబును నోరును పరిశుద్ధమగును.

ధూమపాన, తాంబూలనియమము

మూ. తతో ధూమం పిబేన్నిత్యం నిశాకర్పూరనాగరైః,
సకర్పూరంచ తామ్బూలం భక్షయేత్కారమాత్రయా. ౧౩

వ్యా. పిమ్మట పసుపు, పచ్చకప్పురము, శుంఠి, ఈమూటినిగూర్చి వర్తిచేసి దానిని ముట్టించి నోట పొగ పీల్చవలెను. పిదప పచ్చకప్పురముతోగూడిన తాంబూలమును నమలవలెను. అట్టి తాంబూలమున కారముగలలవంగాదులను మితముగగూర్చి యుపయోగించునది.

అభ్యంగననియమము

మూ. అథ జాతాన్నపానేచ్ఛుః మారుతఘ్నైస్నుగన్వితైః,
యథర్తు సుఖసంస్పర్శైః తైలైరభ్యఞ్జమాచరేత్. ౧౩
త్వగ్రక్తమాంసమేదోఽస్థివ్యాపిర్మాత్రశ్లథైః పృథక్,
స్నేహస్య తేన వాతోఽస్థినివిష్టస్త్వచ మాప్నుయాత్. ౧౪

ప్రత్యహం సేవనేకాలః, ప్రతివారనిషేవణే,
ముహూర్తపఞ్చకం తిస్రే దన్యాథాతు వికారకృత్. ౧౫

వ్యా. వైజేప్పినరీతిగ దంతధావనసన్యగండూషాదులజేసికొన్నపిదప వాతహారంబు లను, మంచిసువాసనకల్గినవియు, శీతోష్ణస్థితి కనుకూలమైన సుఖ స్పర్శము కల్గినవియు, నగుతైలములచేత నభ్యంగనము చేసికొనవలెను. అట్టి యభ్యంగనము చేసికొనువారికి జీర్ణమై యూకలి కల్గి యన్నపానములయం దిచ్ఛకల్గియుండవలెను. అట్టి యభ్యంగనము నూరడుగుల నుచ్చరించునంతకాలము ధరించ (డోరనియ్యు)వలెను. అట్లుం దుటచేత నిరుపదియడుగులకాలముతో ల్వక్కునందు తైలాదులు వ్యాపించును. ఇత్తెఱం గున రక్తమాంసమేదోఽస్థిధాతువులయందు వరుసగ నొక్కొక్కధాతువునం దిరువదేసియడు గుల కాలమువంతున తైలము వ్యాపించును. దానంజేసి యస్థియందు వ్యాపించియుండు వాతము చర్మముపై వ్యాపించును. ప్రతిదినంబును అభ్యంగనమును అలవాటుచేయుచుండు వారి కిది కాలనియమము. అటుగాక వారమున కొకతూరి యభ్యంగనముచేయువారు ఐదు ముహూర్తములకాలము తైలాభ్యంగనముజేసికొనవలెను. ఈకాలనియమమును విడిచి చేసి కొనినచో పలుతెఱంగులగువ్యాధులు సంభవించును.

వ్యాయామగుణము

మూ. వ్యాయామస్స్నేష్మనాశాయ వాయునాశాయ మర్దనమ్,
స్నానం పిత్తవినాయ త్రీణి నిత్యం సమాచరేత్. ౧౬
సేవోఽనుశక్త్యా వ్యాయామః ప్రబలైస్స్నిగ్ధభోజిభిః,
శీతకాలే వసన్తే చ మన్దమేవ తతోఽన్యథా. ౧౭

వ్యా. (శరీరమున కాయాసమును బుట్టించుకు స్తి మున్నగుపనులు వ్యాయామ మన బడును.) ఆయ్యది కఫమును హరించును. శరీరమును మర్దనాదులచే పిసికించుకొనుట మర్ద నము. ఆయ్యది వాతమును హరించును. స్నానము పిత్తమును హరించును. కావున మను జులు ఆయాదినమున వృద్ధినొందు త్రిదోషములను హరించి సమస్థితి నుంచుటకై వ్యాయా మమర్దనస్నానముల ప్రతిదినంబును విడువక యాచరించవలెను. అందు వ్యాయామమును బలవంతులును స్నిగ్ధంబులగునాహారములభుజించువారును అర్ధశక్తిగ నాచరించవలెను. (శరీ రమున శ్రమకల్గుటకు ముందే విడువవలెననుట). మరియు నట్టివ్యాయామమును శీతకాల మైన హేమంతశశిరఋతువులయందును, వసంతఋతువునందును అర్ధశక్తిగ నాచరించ వలెను. తక్కినఋతువులయందు మిక్కిలి స్వల్పముగ జేయవలెను.

అర్ధశక్తి

మూ. స్తనయోరన్తరే భ్రూణే సర్వసన్ధిషు కక్షయోః,

స్వేదోద్గమే లలాటే చ శక్త్యర్ధ మితి కథ్యతే. ౧౮

వ్యా. స్తనమూలమధ్యప్రదేశమునను (రొమ్ముమీదను), ముక్కుమీదను, కీళ్లయందంతటను, చంకలయందును, నుదుటియందును, ఈస్థలములయందు చెమట పుట్టినచో నర్ధశక్తి యని యెఱుంగనగును. (అట్లు చెమటబోడమునంతకాలము వ్యాయామము చేయవలెనని భావము).

వ్యాయామానంతరకృత్యము

మూ. తం కృత్వాసు సుఖం దేహం మర్దయేచ్చు సమన్ తతః,
తదన్తే ముద్గమాషాదిగర్భోద్వర్తనమాచరేత్. ౧౯
కషాయాపఘృష్టస్నేహః స్నాత్వా సర్వాఙ్గలేపనమ్,
గన్ధామలకకల్కేన కిఞ్చిత్తైలాక్తేన తు. ౨౦
కృత్వా స్నాత్వా కృతాలేపో నిశా కర్పూరటఙ్కణైః,
జమ్బీరామ్లేనలిప్తైః తతః స్నానం సమాచరేత్. ౨౧

వ్యా. పైజెప్పినరీతిగ వ్యాయామమునుజేసి శరీరమునకు సుఖముగ మర్దనము చేయించుకొనవలెను. పిమ్మట పెసలపప్పు ఉద్దిపప్పు మున్నగువానిచే సిద్ధముచేయబడిన నలుగపిండిచేత నలుగుపెట్టుకొని, వగరుకలపస్తువులచేత (ఇప్పపిండి మున్నగువానికల్కము చేత) నొడలిపై గిడ్డును బోగొట్టి స్నానముచేసి, గంధద్రవ్యములతోగూడిన ఉసిరికపిండి యందు నూనె కొంచెము కలిపి శరీరమునంతను లేపనముచేసి మరల స్నానముచేసి, పసుపు కర్పూరము పటిక ఈమూటిని జేర్చి అందు నిమ్మకాయరసమును కలిపి దానిని ఒంటికి పూసికొని స్నానముచేయవలెను.

ఉష్ణోదకస్నానగుణము

మూ. ఉష్ణామ్బునాధఃకాయస్య పరిషేకోబలావహాః,
తే నైవచోత్తమాఙ్గస్య బలవాన్తేఽక్షి చక్షుషామ్. ౨౨

వ్యా. వేడినీళ్లచేత కంఠస్నానముజేసినచో మిక్కిలి బలము కల్గును. తలకు స్నానముచేసినచో పెద్దుకలకును కన్నులకును చెఱుపుచేయును. (కావున తలకుమాత్రము వేడినీళ్లుగాక చల్లగనుండునీళ్లచే స్నానముచేయుట మంచిది).

వస్త్రాదిధారణవిధి

మూ. శుద్ధామ్బరధరస్స్రగ్వీ రత్నాభరణభూషితః,
విదధ్యాదఙ్గరాగఞ్చకస్తూరీచన్దనాదిభిః. ౨౩

వ్యా. పైజెప్పినవిధముగ స్నానముచేసి శుభ్రములగుబట్టలగట్టికొని, పుష్పమాలికలను రత్నాభరణాదులను యథాసంభవముగ నలంకరించుకొని కస్తూరిచందనము మున్నగు వానిచేత శరీరముపై బూసికొనవలెను.

సురార్చనాదివిధి

మూ. స్నాతః ప్రణమ్య సురవిప్రగురూన్యథాస్వం
వృత్తిం విధాయ చ సమస్తపరిగ్రహస్య,
ఆపానభూమి మథగన్ధజలాభిషిక్తం
ఆహారమణ్ణపసమీపగతాంశ్రయేత. ౨౪

వ్యా. పైజెప్పినవిధిప్రకారము స్నానాదివిధులదీర్చికొని ఇష్టదేవతలను బ్రాహ్మణులను గురువులను వారివారికి దగినట్టులు వందనములజేసి, శ్రమకాశ్రితులగు పరివారజనమునకు దగినవృత్తిని నియమించి, వాసనద్రవ్యములతోగూడిన జలముచే శుభ్రముచేయబడిన పానస్థానమును జేరవలెను. అయ్యది భోజనగృహమునకు సమీపమున నుండవలెను.

యుక్తమద్యసేవచే గల్గుగుణములు

మూ. సమ్భవన్తి న తే రోగాః మేదోఽనిలకఫోద్భవాః,
విధియుక్తాద్వినామద్యాత్ వేగస్సిధ్యతిదారుణః. ౨౫
ఆసూపం జాఙ్గలం మాంసం విధినాధ్యుపకల్పితమ్,
పథ్యం సహాయమాప్యా సమ్యక్పరిణమేత్కృతమ్. ౨౬
అనలోత్తేజనం రుచ్యం శోకభ్రమవినాశనమ్,
న చాతః పరమన్యత్స్యాత్ ఆరోగ్యబలపుష్టికృత్. ౨౭
రక్షతా జీవితం తస్మాత్ పేయమాత్మవతా సదా,
యుక్తముద్యస్య మద్యోత్థోనవ్యాధిరుపజాయతే. ౨౮

వ్యా. విధ్యుక్తప్రకారము మద్యపానముచేసినచో మేదస్సుచేతను, వాతముచేతను, కఫముచేతను కల్గురోగములు సంభవింపనేరవు. విధి ననుసరింపక మద్యమును పానముచేసినచో మిక్కిలి తీవ్రమైనవేగము సంభవించును. విధ్యుక్తప్రకారము సంస్కరించి కల్పింపబడిన అనూపజాంగలమాంసము భక్ష్యముగనున్నను అనుపానసహాయములేనినాడు ఎట్లు చక్కగ జీర్ణమగును? (మద్యపానసహాయములేనినాడు యుక్తియుక్తముగ సేవింపబడినమాంసముకూడ జీర్ణము కానోపదనుట) అగ్నిని జ్వలింపజేయునదియు, రుచికరంబును, దుఃఖమును భ్రమమును నివర్తింపజేయునదియు నగు పదార్థము మద్యమునకన్న వేరొండు లేదు. (అట్టి యగ్నిదీప్తి మున్నగుగుణములు కలిగినది మద్య మొక్కటియే యనుట).

మరియు మద్యము సాహోగ్యమును శరీరబలమును పుష్టిని కల్గించును. కావున మనోనిగ్ర హాముకలమునుండు తనజీవితమును కాపాడుకొనదలచినచో నెల్లపుడును తగిననియమముల ననుసరించి యుక్తియుక్తముగ మద్యమును సేవింపనగును. యుక్తియుక్తముగ మద్యమును పానముచేసినచో మద్యపానముచే జనించుమదాత్యాయాదివ్యాధులు నొకప్పుడును సంభవింపవు.

మద్యసంధానము

మూ. పురాణం ఘృతకుమ్భం వా కుమ్భం వాపి దృఢం నవమ్,
శీతైశ్శతావ్యనిచులైజమ్బూపుష్పశుక్లైర్జలైః. ౨౯
ప్రక్షాలితం జతుస్రుతం వల్కలైర్వంశవేత్రజైః,
వేష్టయే న్నరజాకారం గవాక్షోకారమేవవా. ౩౦
జమ్బ్వాదుమ్బరపత్రేణ కుష్మేన చ కుశేన చ,
ప్రమృజ్యాతులసీబిల్వ మాతులుఙ్గకపిత్థజైః. ౩౧
ప్రవాలైర్నిర్మలైరన్తఃసంఘృష్టం చ ముహుర్ముహుః,
లిప్తం చిత్రకమూలస్య కల్కేనాస్తర్విశేషతః. ౩౨
తథా సపిప్పలీకేన మధునాధూపితం పునః,
గుగ్గుల్వగురుసంజ్ఞాభ్యైరథ కర్పూరమిశ్రితైః. ౩౩
చాతుర్జాతకకస్తూరీ జాతి తక్కోల కక్కుభైః,
వాసయే న్మల్లికాజాతి కున్దచమ్పకపాటలైః. ౩౪

వ్యా. నేతితోమాగిన ప్రాతకుండనైనను, లేక దృఢముగనుండు క్రొత్తకుండ నైనను మద్యము నుంచుట కుపయోగింపనగును; అట్టిభాండమును తోలుత సదాపు, ప్రబ్బలి, నేరేడుపువ్వులు ఈమూటిని చేర్చి నీళ్లుకాచి చల్లార్చి అట్టి చల్లనినీళ్లచే కడిగి, లక్కను కఱగించి పూసి, వెదురు ఈనెలచేనైనను పేముదబ్బలచేనైనను కుండకు వెలుపల మద్దెలకు వారుతోకట్టువిధముగ నల్లవలెను. లేక గవాక్షులవలె సందులుండునట్లు చిక్కముగవలె నల్లవలెను. పిమ్మట నేరేడాకులు, ఆత్తియాకులు, చెంగల్వకోష్టు, దర్భలు వీనిచేత లోభాగమున శుభ్రముగ తుడిచి; తులసి, మారేడుచిగుళ్లు, మాదీఫలవృక్షము యొక్కచిగుళ్లు, వెలగచిగుళ్లు, వీనిని నిర్మలముగజేసి కుండలోభాగమున వైచి పలు మారు రుద్దునది. పిదప చిత్రమూలముపేరును పిప్పళ్లను లేనెఱూర్చి మెత్తగ నూరి కల్కముజేసి కుండలోభాగమున దట్టముగ పూయనగును. పిమ్మట అగరు, గుగ్గిలము, చందనము, పచ్చకర్పూరము, చాతుర్జాతము (ఏలకులు, లవంగాలు, ఆకుపత్రి (దాల్చిని

చెక్క) నాగకేసరములు) కస్తూరి, జాజిమొగ్గలు, తక్కోలములు, కుంకుమపువ్వు వీనిని మెత్తగ చూర్ణముచేసి యాచూర్ణముచే ధూపమువేసి లోభాగమున పొగబట్టవలెను, పిమ్మట మల్లెపువ్వులు, జాజిపువ్వులు, మొల్లపువ్వులు, సంపంగిపువ్వులు, పాదిరిపువ్వులు, అనునీసుగంధపుష్పములచే కుండలోభాగమున వాసనకలిగింపజేయవలెను. (ఇట్టి సంస్కారముచేయబడిన కుండలో నునిచి భద్రము చేయవలె ననుట.)

త్యాజ్యమద్యదోషము - దోషప్రశమనోపాయములు

మూ. పిచ్ఛిలం ఫేనిలం సాన్ద్రం సజన్తుం చాసవం త్యజేత్,
పిచ్ఛిలంతు పరిస్రావ్యసోష్ణం శాస్త్రే నిధాయచ. 3౫
చూర్ణం మరిచపిప్పల్యోః దత్వాథాన్యేనిధాపయేత్,
ఫేనేవేనిలమాలోడ్య బహుశో ధూపమర్పయేత్. 3౬
ఉష్ణం గుడోదకం దత్వాసాన్ద్రేథాన్యే నిధాపయేత్,
త్రిమాత్రీకం కలావేల్లం దత్వా శాస్త్రే నిధాపయేత్. 3౭
పిప్పలీ పిప్పలీమూలం చవ్యం కుష్ఠం హరేణుకమ్,
మరిచం చూర్ణమేతేషాం అష్టిభూతే ప్రదాపయేత్. 3౮
ముస్తాతేజోవతీచవ్యం మజ్జిష్ఠాసహభద్రయా,
అవక్షేచప్రయోక్తవ్యం ఉష్ణేశాస్త్రేనిధాపయేత్. 3౯
అగస్త్యే కుష్మఫలినీ మూంస్యేలాచన్దనం క్షీపేత్,
థాన్యరాశౌ న్యసేదేవం శీధ్వరిష్టాసవక్రమః. ౪౦

వ్యా. మద్యము పిచ్ఛిలముగనున్నను, నురుగుతోగూడియున్నను, చిక్కగనున్నను, ఈగలు చీమలు మున్నగుజంతువులతోగూడియున్నను అట్టి మద్యమును గ్రహింపందగదు. అందు పిచ్ఛిలముగ నుండుమద్యమును తేరనిచ్చి పైతేటనే పంచుకుని వేడిగ నున్నచో చల్లారినపిదప మిరియాలను పిప్పళ్లను చూర్ణముచేసి అందువైచి పైజెప్పినవిధముగ సంస్కరింపబడినభాండమున నునిచి వాసెనగట్టి పదిలముగ మూతమూసి ధాన్యరాశియందుంచునది. నురుగుతోగూడినమద్యమును పలుమారు కలియబెట్టి మిరియములు పిప్పలి ఈరెంటిచూర్ణముచే పొగవేసి ధాన్యరాశి నుంచునది. చిక్కగనున్నచో వేడిగనుండు వెల్లపుపానకమును మద్యములోగలిపి మూసి ధాన్యరాశిలోనుంచునది. త్రిమాత్రీకము, ( ) కల ( )వేల్లము ( ) అనువానినికూడ నందు జేర్చునది. మరియు మద్యము పులిసియున్నచో పిప్పళ్లు, మోడి, చవ్యము, చెంగల్వకోష్ఠు, రేణుకలు, మిరియాలు, వీనినన్నిటిని చూర్ణముచేసి అందు కలుపునది. మద్యమున మంచిరంగులేనిచో

తుంగగడ్డలు, మాల్కంగిని, చవ్యము, మంజిష్ఠి, భద్రముస్తలు, వీనిసన్నిటిని చూర్ణముచేసి ఉష్ణము కాంతమైనవిదప మధ్యములో నునిచి ధాన్యరాశిలో నుంచునది. మంచివాసన లేనిచో చెంగల్వకోష్టు, ఫలిని ( ), జటామాంసి, ఏలకులు, చందనము వీనిసన్నిటిని చూర్ణముచేసి మధ్యమున జేర్చి ధాన్యరాశిలో నుంచునది. ఈరీతి మధ్యమును అరిష్టమధ్యమును పైజెప్పినక్రమముగ సంస్కరించవలెను.

మధ్యాసవము, దానిగుణము

మూ. త్రిగుణామ్బుసిమృద్వీకాం క్షౌద్రం చ పృథగాఢకమ్,
పక్త్వా పాదస్థితం పూతం కుడవం పిప్పలీరజుః. ౪౧
శర్కరా వింశతి పలాద్ధ్యుషితే ఘృతభాజనే,
సప్తాహాం స్థాపయే దేష హృద్యో మధ్వాసవస్మృతః. ౪౨
వృష్యస్తన్యో విషాదఘ్నుః శ్రమఘ్నో బృంహణశ్చసః,

వ్యా. మూడింతల (ఆరుఆఢకముల) నీళ్లలో ఒకఆఢకము ద్రాక్షపండ్లరసంబును, * ఒకఆఢకము తేనెయు కలిపి నాల్గవపాలు మిగులునట్లు కాచి దించి పడగట్టి యందు కుడవపరిమితము పిప్పలిచూర్ణంబును, ఇరువదిపలములు చక్కెరయు కలిపి పైజెప్పినరీతిగ సంస్కరింపబడిన నేతికుండలో బోసి యేడుదినములకాలము ధాన్యరాశిలో నుంచునది. ఇయ్యది మధ్వాస మనబడును. మిక్కిలి రమ్యమైనది. ఇయ్యది దప్పిని, మనోఖేదమును, శ్రమమును వారించును. ఇంద్రియములకు పుష్టిని కలిగించును. శరీరమును బలియ జేయును.

మత్స్యండికాసవము, దానిగుణము

మూ. పచేచ్చతుర్గుణేతోయే దశమత్స్యండికాతులాః. ౪౩
పఞ్చపఞ్చపలే యష్టిమఞ్జిష్ఠే ప్రస్థపిప్పలీమ్,
శారిబాయాః పలద్వన్ద్వం తులామేకాం గుడస్యచ. ౪౪
త్రిభాగశేషమున్మితం ఘృతభాణ్డే నిధాపయేత్,
మత్స్యణ్డికాసవోవృష్యః పిత్తోద్రేకజరాహరః. ౪౫

వ్యా. పదితులములు (పదివందలపలములు) మత్స్యండికను దానికి నాలిగింతల నీళ్లలో బోసి, అందు అతిమధురము వినుపలములును, వినుపలములు మంజిష్ఠియు, ఒక ప్రస్థము పిప్పళ్లును, రెండుపలములు నుగంధపాలవేరును, ఒకతులము (నూరుపలములు)

---

* పాకముచేయుటకు పూర్వము తేనెను మూలములో చెప్పినను పాకానంతరమే తేనెను చేర్చవలెను.

బెల్లంమును కలిపి, మూడవపాలు మిగులునట్లు కాచి చేతిలో మాగినకుండను పైజెప్పిన విధముగ సంస్కరించి పైజెప్పినకషాయమును వడగట్టి పాత్రలో బోసి ధాన్యరాశిలో నుంచిన నయ్యది మక్స్యండికాసవ మనబడును. ఇయ్యది వృష్యము (ఇంద్రియపుష్టి కరము), పిత్తోద్రేకమును ముడిమిని హరించును.

పైష్టికాసవము, దానిగుణము

మూ. నవానివృద్ధి (వ్రీహీ) బీజాని పచేత్తోయ చతుర్గుణే,
త్రిభాగస్థం త్రిభాగోష్ణం జలం తద్వస్త్రగాలితమ్. ౪౬
కుమ్భే నిధాపయే త్తత్ర శాలికోద్రవపిష్టజాన్,
కబళానర్కకిరణైః శోషితాన్నిద్రవాన్ లఘూన్. ౪౭
ప్రమాత్రాస్తతోదర్వ్యా పాణినావావిఘుట్టయేత్,
లబ్ధపాకం తదుత్తీర్ణం పాత్రే లబ్ధసుగన్ధిభిః. ౪౮
సితావిధూపితే ధూమ్రైః వాసితేచ నిధాపయేత్,
వేత్రైః పాత్రం చ సంవేష్ట్యధృతోఽయం పైష్టికాసవః. ౪౯
సర్వప్రాణిహితః పాణ్డుకుష్ఠార్శోఽరజరాహరః,

వ్యా. కొత్తవియగువడ్లబియ్యమును నాల్గింతనీళ్లుపోసి మూడవభాగము నీరుండునట్లు కాచి దించి వస్త్రమున వడగట్టి కుండలో బోసియుంచునది. పిదప రాజనంపు బియ్యమును ఆరుకబియ్యమును పిండిచేసి ఆందు నీళ్లు కలిపి యుండలుగజేసి యెండలో చెమ్మలేకుండునట్లు ఎండించి వానిని పైజెప్పినసీటి లో వైచి ప్రాయ్యిమీదబెట్టి చేతితో సైనను గరిటితోనైనను కలియబెట్టుచు పక్వమగునందాక వండునది. పాకమువచ్చినపిదప దించి పైజెప్పినరీతిగ ధూపమువేసి పరిమళయుక్తములగుపువ్వులచే వాసనగలిగింపబడిన కుండలోబోసి యాకుండకు పైభాగమున పేముదబ్బలచే చిక్కముగలే బిగియించి ధాన్యరాశి నుంచునది. ఇది పైష్టికాసవ మనబడును. ఇయ్యది సకలప్రాణులకును హితకరము. పాండువులను ఆకలి దప్పులను దుఃఖమును ముసలితనమును పోగొట్టును.

నారికేళాసవము, దానిగుణము

మూ. చాతుర్జాతకతక్కోల త్రిఫలావ్యోషచిత్రకైః. ౫౦
కతకీఫలసిద్ధార్థ హరిద్రాభిశ్చ లేపితే,
చణ్డాంశుశోషితే భాణ్డే నారికేళోదకం ధృతమ్. ౫౧
పక్షం నిధాపయే ద్ధాన్యే నారికేళాసవోహ్యయమ్,

అర్శోభగన్దరశ్వాసశోషవైస్వర్యగుల్మినామ్. ౫౨
పాణ్డూదరప్రతిశ్యాయ కుష్ఠారోచకినాంహితః,

వ్యా. చాతుర్జాతకము (ఏలకులు, లవంగాలు, దాల్చినిచెక్క, నాగకేసరములు), తక్కోలములు, త్రిఫలములు (కరక-తాని-ఉసిరికకాయలు), త్రికటుకములు (శుంఠి' పిప్పలి, మిరియాలు), చిత్రమూలము, చిల్లగింజలు, తెల్లనియావాలు, పసుపు అను నీవస్తువులను నూరి కుండ లోభాగమున దట్టముగ పూసి సూర్యునియెండ నెండించి యాపాత్రలో దొంకాయసీళ్లుపోసి పదిలముగ మూసి పదునైదుదినములాలము ధాన్యరాశిలో నుంచినచో నయ్యది నారికేళాసవమనబడును. ఇయ్యది ఆర్శోరోగము, భగందరము, శ్వాసము, శోషము, వైస్వర్యము (కంఠస్వరము మారియుండుట), గుల్మరోగము, పాండువ్యాధి, ఉదరము, పీనసము, కుష్ఠము, అరోచకము అను నీవ్యాధులచే పీడితులకు మిక్కిలి హితకరము.

మూ. గుడేక్షురససమ్భూతాకాలేన వికృతిం గతా. ౫౩
ధాతకీపుష్పసమ్మిశ్రాసురామ్లికం తదుచ్యతే,

వ్యా. బెల్లముచేతను చెఱకురసముచేతను జనించి కొంతకాలమునకు వికృతిజెంది పుల్లనై ఆరెపువ్వుతోగూడినది సుర యనబడును. అదియే అమ్లిక మనియు చెప్పనగును.

మాధ్వీకము

మూ. అర్జకీధాతకీతిక్తా క్వాథసమ్మిశ్రకంమధు. ౫౪
ద్రౌష్మణాం సుచిరం కాలముషితం వికృతిం గతమ్,
పిలీనాజ్యసమచ్ఛాయం కటుతిక్తకసోత్కటమ్. ౫౫
కాచభాజనమధ్యస్థం మాధ్వీకం పరికీర్త్యతే,

వ్యా. తులసి, ఆరెపువ్వు, తిక్త (పిప్పళ్లు) ఈమూడిటినిసూర్చి క్వాథముచేసి అందు తేనెను కలిపి చాలకాలము ధాన్యపుటమునొక్క ఆవిరిలో నుంచినచో నయ్యది వికృతిజెంది కరగిన నేతితో సమానమైనరంగుకలిగి కటుతిక్తరసము లధికముగనుండు మధురరసము కలిగియుండును. దీనిని గాజుపాత్రమున నుంచునది. ఇయ్యది మాధ్వీక మనబడును.

సురాసన్ధానము

మూ. ప్రియఙ్గుముద్ధూరికృత్వా శోషయిత్వా విచూర్ణయేత్. ౫౬
యవాగ్రం యవనాళస్య తేన చూర్ణేన మిశ్రయేత్,
అన్యం తథా విధం పిష్టం పృథక్సంస్థాపయేద్ఘటే. ౫౭
యావనాళాగ్ర సమాశోష్య తే న పిష్టేన మిశ్రయేత్,

యావాగ్రం పూర్వనిర్దిష్టం తస్మిన్ పిష్టోదకేక్షిపేత్. ౫౮
ఘటేషు స్థాపయేత్తత్తు నివాతే ధారయేదిదమ్,
అహోరాత్రోషితం పిష్టం ఫేనిలం మద్యగన్ధిచ. ౫౯
జగలం నామతఖ్యాతం సురాబీజం మదావహమ్,
నిక్షిప్య తత్ర పానీయం గాలయేచ్ఛతపోనకే. ౬౦
యద్యానస్త్రేణ సంవేష్ట్యగాలయేన్నిర్మలం రసమ్,
ఏవంచ శాలిగోధూమం యవశ్యామాకకోద్రవైః. ౬౧
కృతాపైష్టీసురావృష్యా పాండురేతిచ కీర్త్యతే,

వ్యా. కొట్టులను మొలకకట్టి మొలకలెత్తినపిదప నెండించి మెత్తగ పిండి విసరి యుంచునది. యవలను మొలకకట్టి బియ్యముచేసి పైకెప్పినపిండితో జేర్చునది. ఈరెంటి నొకటిగ కలిపి యొకకుండలో నుంచవలెను. మరియు యవలను పిండిచేసి వేరొకకుండలో నునిచి యూపనాళములను ఎండించి యవల పిండిలో జేర్చునది. పైకెప్పినయవాగ్రము పైకెప్పినపిండినీళ్లలో జేర్చునది. ఇత్తెరంగున గూర్చబడినవానిని వేరువేరుగ కుండలలో నునిచి నీళ్లు కలిపి వానినెగట్టి గాలిలేనిచోట నొకయహోరాత్ర ముంచునది. అయ్యది నురుగుతోగూడి మద్యమువంటివాసన గలిగియుండును. అట్టి పులిసినపిష్టము జగల మనియు, సురాబీజ మనియు చెప్పబడును. ఇదియే మత్తును గలిగించును. అట్టి సురాబీజమున పానార్హమైనతాటికల్లు మున్నగువానిని కలిపి సన్ననికండ్లుగల జల్లెడతో నిర్మలముగ వడగట్టునది. లేక కుండకు గుడ్డవానెగట్టి శుభ్రముగ వడగట్టియుంచునది. ఇత్తెఱుంగుననే రాజమాషము, గోధుమలు, యవలు, చామలు, ఆరుకలు మున్నగుధాన్యములచేగూడ సిద్ధముచేయునది. ఇది పైకెప్టి(పిష్టవికారమైన) సుర యని చెప్పబడును. పాండుసుర యనియు బేర్కొన బడును. ఇయ్యది యింద్రియమును వృద్ధినొందించును.

కృష్ణసుర

మూ. అర్జునాధవధూల్లాకరోహితానాం త్వచశ్శుభాః. ౬౨
సంశుష్యక్వాథయేత్పశ్చాత్ అతవే పరిశోషయేత్,
చూర్ణం కుష్మాషకం కృత్వా తచ్చూర్ణేన విమిశ్రయేత్. ౬౩
యవనాళకపిష్టాన్నం పృథక్కృత్వా విమిశ్రయేత్,
ధారయేచ్ఛోష్మణి చిరం యథా తత్పక్వతాం వ్రజేత్. ౬౪
సురాబీజసమం చాస్మిన్ తథా లోడ్యనిధాపయేత్,
ఏవం కృష్ణసురాస్నిగ్ధగన్ధ కార్ష్ణ్యరసాన్వితా.

వ్యా. మద్దిపట్ట, చుండ్రపట్ట, పోకపట్ట, ములుమోదుగపట్ట వీనిని మెత్తగ దంచి కుండలో నునిచి నీళ్లలోసి యుడకబెట్టి యూటలను ఎండలో చెన్నుగట్లు ఎండించి చూర్ణము జేసి యుంచునది. పిదప మిరుములను వేయించి చూర్ణముజేసి పైజెప్పినచూర్ణములో కలిపి యుంచునది. పిమ్మట పైజెప్పబడినరీతిగ యవనాళికిష్టాన్నమును పక్వముజేసి పైచూర్ణములో కలిపి ఆదియంతయు కలిసి పక్వమగునట్లు ధాన్యపుటమునగదలి యూవిరిలో చిరకాలముంచునది. మరియు నందు సురాబీజమునకు సమముగ నీళ్లు కలిపి కలియబెట్టి పక్వమగునందాక ధాన్యరాశి నుంచవలెను. ఇయ్యది స్నిగ్ధంబును పరిమళంబును నల్లనిరంగును మంచిరుచియు కలిగియుండును, కావున కృష్ణసుర యని చెప్పబడును.

ద్రాక్షాసవము

మూ. మృద్వీకారసమాసుత్య విక్వథ్య ప్రాపితం దినే,
దార్ద్రాక్షాసవం వదన్త్యేకం తరుణీజనవల్లభమ్. ౬౬

వ్యా. ద్రాక్షపండ్లరసమును ఆసుతముగజేసి వికృతిజెంది పులియునట్లుచేసినచో నయ్యది ద్రాక్షాసవ మనబడును. ఇయ్యది యౌవనవతులగుస్త్రీలకు మిక్కిలి హితమైనది.

ఆసుతలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడినది—"గుడామ్బునాసతైలేన కన్దమూలఫలైస్తథా, సన్ధితం చామ్లతాం యాతం గుడసూక్తం తదుచ్యతే ఏవమేవేక్షు సూక్తం స్యాత్ మృద్వీకాసమ్భవం తథా" ఈశ్లోకములచే ద్రాక్షపండ్లరసమున కంద మూలాదులజేర్చి యొకపాత్రలో నుంచి మూతబెట్టి చీలమన్నుజేసి యొకమాసముదినము లుంచుటచే నయ్యది పులిసిన నయ్యది ద్రాక్షాసుత మని తెలిసిడి. ఈయాసుతమునకు సూక్తమనియు పేరుకలదు.

నారికేళాసవము

మూ. నారికేళోదకం భూరి స్థాపయిత్వా ఘటోదరే,
మిశ్రితం ధాతకీపుష్పైః నారికేళాసవం విదుః. ౬౭

వ్యా. కొబ్బరికాయనీళ్లను పైజెప్పినవిధిగ సంస్కరింపబడిన కుండలోబోసి యందు ఆరెపువ్వులు కలిపి కొన్నిదినములు పట్టియూరినందుంచినచో నయ్యది నారికేళాసవమని చెప్పనగును.

మధూకాసవాదులు

మూ. క్వాథం మధూకపుష్పాణాం ధాతకీక్వాథమిశ్రితమ్,
మధూకమాసవం ప్రాహుః వైశిమూసుమయోజకే. ౬౮
పానసీపికృతిం మిశ్రం ధాతక్యాపానసాసవః,
ఈషదుష్ణీకృతః పూతో రసాలాస్యాద్రసో ఘుటే. ౬౯

త్రిగాత్రముషితో మద్యః శీధున్నామ మదావహా,
ఖర్జూరాదిరసాయత్తం మద్యం తన్నామసంజ్ఞితమ్. ౭౦

వ్యా. ఇప్పపువ్వులక్వాథమునందు ఆరెపుప్పులక్వాథమును కలిపి కొంతకాలము ధాన్యరాశితో నుంచిన నయ్యది మధూకాసవమని చెప్పనగును. పనసపండ్లరసమును ద్రాక్ష పండ్లరసమువలె నాసుతముగజేసి పులిసినపిదప ఆరెపువ్వులక్వాథమునుజేర్చి ముందుచెప్పిన రీతిగ సంస్కరింపబడినకుండంలోబోసి గాలి తగలనీయక వానెగట్టి మూసి చీలమన్ను చేసి కొన్నిదినము లుంచినచో నయ్యది పానసాసవ మనబడును. పండ్లరసమును కొంచెముగ వెచ్చజేసి పడగట్టి కుండలో నుంచినచో నయ్యది రసాల యనబడును. పైజెప్పినవిధిగా సిద్ధముజేయబడినమద్యము మూడుదినములు గడచినచో శీధు వనంబరగు. ఇయ్యది మిక్కిలి మదమును పుట్టించును. మరియు ఖర్జూరము మున్నగుపండ్లరసము ననుసరించి మద్యమునకు నామభేదము కల్గును. (ఖర్జూరపుపండ్లరసముచే సిద్ధమైనది ఖర్జూరమద్యము, ద్రాక్షపండ్లచే సిద్ధమైనది ద్రాక్షామద్యము. ఇత్తెరుంగుననే తక్కిననామభేదముల నెరుంగునది)

ప్రభువులకు మద్యపానవిధి

మూ. స్వాస్తృతే తు శయనే కమనీయే పుత్రమిత్రరమణీభిరుపేతః,
స్వం యశః కలితచారణసఙ్ఘే వందిమాగధిగణే పఠతి ద్రాక్. ౭౧
విలాసినారీ సవిలాసశోభిగీతం సనృత్యం కలతూర్యఘోషైః,
కాఞ్చీకలాపైశ్చలకిఙ్కిణీకైః క్రీడావిహఙ్గైశ్చ కృతానునాదమ్.
మణికనకసముత్థైరంబుదాభిర్విచిత్రై ర్గలధివివిధ భక్తిశ్రీమవస్త్రావృతాఙ్గైః, అపి మునిజనవృత్తిశ్లోభసం పాదినీభిః చకితహరిణలోల ప్రేక్షణాభిః ప్రియాభిః. ౭౩
స్తననితమ్బకృతాదరగౌరవాదలసమాకులమీశ్వరసంశ్రయాత్
ఇతగతిస్ఖలితాభిరుపస్కృతం తరుణచిత్తవిలోభనకార్ముకమ్. ౭౪
యావనాసవమత్తాభిర్విలాసాధిష్ఠితాత్మభిః,
సఙ్ఘాచర్యమాణం విధివత్తన్వఙ్గీభిరితస్తతః. ౭౫
తాళవృన్తనళినీదళానిలైః శీతలీకృతమతీవ శీతలైః,
దర్శనేఽపి విదధద్వపానుగం సాధకం కిముత దేహజన్మనామ్. ౭౬
చూతరసేన్దురశ్మిభిః కృతవాసం మల్లికయోజ్జ్వలయా చ సనాథమ్,
స్ఫాటికశుక్తిగతం సతరఙ్గం కాన్తమనఙ్గమివోద్వహదఙ్గమ్. ౭౭

మూ. తాళీసాద్యం చూర్ణమేలాదికం వా హ్యహ్యం ప్రశస్యప్రయోగ్యాయ
స్నానం వాతత్వాగ్నిభ్యో భూమిభాగే సుమృష్టే తోయోష్ణ్యం
శ్రం దాపయిత్వా తతశ్చ. ౭౮
ధృతిమాన్ స్మృతిమాన్విత్వం అనూన్నాధికమాదరత్,
ఉచితేనోపచారేణ సర్వమేవోపపాదయత్. ౭౯
పీత్వైవం చషకత్రయం పరిజనం సన్తాప్య సర్వం తతో
గత్వావరభువం పురస్సుభిషజో భుఞ్జీత భూయోఽత్ర చ
మాంసాపూపఘృతాదిభిస్సహరిభిస్త్యక్త్వా చ సౌవర్చలం
ద్విస్త్రిర్వానిశి చాల్పమేవ వనితా సంసర్జనార్థం పిబేత్. ౮౦

వ్యా. రాజసుందరమైన మంచియాస్తరములతో గూడియుండినశయనమునందు పరుండి, పుత్రులు మిత్రులు భార్య మొదలైనస్వబాంధవులతోగూడి, తనయొక్కకీర్తిని చారణసంఘము వందిమాగధులు పాడుచుండగాను, విలాసవతులగు స్త్రీలయొక్క సవిలాసమగుగానము నృత్యములు మధురమగుతూర్యనాదములు వినుచు, స్త్రీలకాంచీధ్వనులు క్రీడకొఱకు పెంచబడిన చిలుకలు మొదలగు పక్షుల ధ్వనులు వీనితో ననునాదము చేయబడుచుండగాను, మణులు బంగారు వీనివల్ల బయలుదేరిన మేఘజ్యోతిస్సువంటితేజస్సుతోగూడి విచిత్రమైనట్టియు సముజ్జ్వలరంగములవలనిరేఖలవలె వెలిగెడిపట్టుచీరెలుగట్టిన యంగసౌష్ఠవముచేత మునిజనులయొక్క చిత్తవృత్తినిగూడ క్షోభింపజేసెడి బెదరుచుండు లేడిచూపులవంటి చూపులుగల స్త్రీయాంగనలు, స్తనములయొక్కయు పిరుదులయొక్కయు బరువుచేత మందముగాను ప్రభుసన్నిధానమునందన వ్యాకులముగాను నడచుచు తొట్రుపడు చుండెడివారై, తరుణులచిత్తమును వశపరచుకొనుపనియందు ఎక్కువనేర్పుగలవారై, యింకను యౌవనమదముచేతను ఆసవపానమదముచేతను మదవిలాసములతోగూడిన శరీర ములుకలవారై యిటునటు తెచ్చి యందింపుచుండునట్టియు, తాటిపీవనలచేత తామరపాకు పీవనలచేత విసరబడి మిక్కిలి చల్లగాజేయబడినట్టియు, చూచినంతనే తనకు వశపరచుకొను నట్టియు, మన్మథవికారమును గలిగించునట్టియు, మామిడిపండురసము, పచ్చకర్పూరము వీనితోజేర్చబడినట్టియు, మల్లిపుష్పములచే సువాసితమగునట్టియు స్ఫటికపాత్రలలో బోయ బడి తరంగములెట్టుచున్నట్టియు మనోహరమైన మన్మథనిశరీరమువలె శోభించుచుండును.

వ్యా. పైకెప్పులడినరీతిగ నిర్మాణముచేయబడినమద్యమును దగ్గరనుంచుకొని తొలుత తాళీసాదిచూర్ణమునైనను, ఏలాదిచూర్ణమునైనను, వయస్సును స్థాపింపజేయునట్టి యౌష ధమునైనను యథోచితముగ సేవించి, ఆట్టిమద్యము నభిలషించుమిత్రులకు మద్యమున

నీళ్లకలిపియిచ్చి, పిదప సగిసుద్ధనైనంతటాంగో మద్యమును బోసి త్రాగవలెను. మద్యమును త్రాగునప్పుడు మనుజుడు స్థైర్యముతోగూడి, జ్ఞాపకశక్తికలిగి న్యూనాధిక్యములు లేక తగినయుపచారములజేసినొనును పానమునకై యుంచుకొనినగిన్నెతో మూడుగిన్నెలమద్యమును త్రాగి తనచెంతనుండు పరిజనులనుచదరిని సన్మానముజేయుచు భోజనశాలనుంబోయి వైద్యునిముందుంచుకొని భోజనముచేయనగును. మరియు భుజించునపుడు మాంసము, అపూపములు, చెక్కెర, హరితశాకము మున్నగువానిలోగూర్చి భుజింపవలెను. సౌవర్చలలవణము మాత్రము గూర్పరాదు. ఇత్తెరంగున రెండుమూడుసార్లు జీర్ణశక్తి ననుసరించి భుజింపవలెను. మరియు స్త్రీసంభోగమునకై రాత్రివేళ గొంచెముగ మద్యపానము జేయవలెను.

మూ. రహసి దయితామఙ్కే కృత్వా భుజాన్తరపీడనాత్,
పులకితతనుం జాతస్వేదాం సకమ్పపయోధరామ్.
యది సరభసం శీధోర్వా రాన్నసంయతతే కృతీ
కమనుభవతి క్లేశపాయం తదా గ్రవాసగ్రహామ్. ౮౧

వ్యా. భుజసమ్మర్దమనంజేసి పులకితమైన శరీరముకలిగినదియు స్వేదముతోగూడి నదియు కంపించుచున్నస్తనములుకలిగినదియు నగుప్రియురాలిని తనయంకపీఠినుంచుకొని క్రమక్రమముగ మద్యమును పానముజేసి యాలింగనాదిసుఖముల ననుభవించినచో కృతార్థుడగును. అట్టిమద్యమును సేవింపక సంభోగసుఖము ననుభవింపవలెనన్న మిక్కిలి శ్రమము కల్గును. అట్టి క్లేశబహుళమగునుఖమును ఏమానవు డభిలషించును. ఎవ్వడును గోరడనుట.

మద్యపానావశ్యకత

మూ. ఇత్థం యుక్త్యా పిబేత్సద్యం న త్రివర్గాం విహాయ యః,
అపారసంసారసుఖం పరమం సోధిగచ్ఛతి. ౮౨
ఐశ్వర్యస్యోపభోగాయ స్పృహణీయం సురైరపి,
అన్యథా హి వివిత్సస్యాత్ ఐశ్వర్యాత్తాపవేష్టనం ధనమ్. ౮౩
ఉపభోగేన రహితో భోగవానితి చిన్త్యతే,
నిర్మితోఽతికదర్యోఽయం విధినా నిధిపాలకః. ౮౪
తస్మాద్వ్యవస్థయా పానం పానస్య సతతం మతమ్,

వ్యా. పైజెప్పినవిధి ననుసరించి యుక్తియుక్తముగ మద్యమును పానముజేయందగును. త్రివర్గము (ధర్మార్థకామము)లను విడువకయే మనుజుడు విధియుక్తముగ మద్య

మును పానము జేయుంగో వాడు అనంతమైన సంసారసుఖమును అత్యధికముగ ననుభవింప గలడు. ఐశ్వర్యసుఖము ననుభవించుటకై మద్యము దేవతలచేగూడ గోరబడినది. కావున ప్రతిమానవుఁడును సుఖము ననుభవించుటకై మద్యసేవ జేయందగు. అట్టిసుఖము ననుభవింపక కేవలము ధనముపై నాసగొన్నవానిధనము పశ్చాత్తాపము (మెనుకచించించుట)ను నగ్నిని వృద్ధినొందింప కట్టెలబోలియుం డురు. ఉపభోగములేని మనుజుఁడు కేవలము ధనమునకు కావలియుండుటకై బ్రహ్మచే సృష్టింపబడి లుబ్ధుడని చెప్పనగును. కావున ధనలాభము లేక పానమునకు జెప్పిననియమము ననుసరించి మద్యమును సేవించుట యుక్తియుక్తము.

మద్యపానావధి

మూ. జ్ఞాత్వా విషయలుబ్ధానామింద్రియాణాం స్వతన్త్రతామ్. ౨౫
యావద్దృష్టేర్నసమ్భ్రాన్తిః యావన్నశ్యేద్భ్రమో మనః,
తావదేవ విరన్తవ్యం మద్యాదాత్మవతా సదా. ౨౬

వా. చక్షురాదీన్ద్రియములు ఆయావిషయములం దాసగలిగియుండును కావున అట్టియింద్రియముల స్వతంత్రశక్తినిసుస్థిరంగి వాటి స్వాతంత్ర్యము మారకమునుపును, కన్నులు తిరుగకుండునంతలోను, మనస్సు భీయాదులచే కలతనొందకమునుపును స్వాధీనచిత్తుడైమద్యపానమునుండి విరమించవలెను. (ఇంద్రియంబులును మనస్సును వికృతిజెందకమునుపే మద్యపానమును విరమించవలెనని భావము.)

మద్యపానార్హోపచారములు

మూ. అభ్యఙ్గోద్వర్తనస్నానవాసోధూపానులేపనైః,
స్నిగ్ధోష్ణైర్భాసితశ్చాన్నైః పిబేన్మద్యం న సీదతి. ౨౭

ఉపచారైశ్చ శిశిరైః యవగోధూమభుక్తిభుక్,
స్నేహ్యతో ధన్వకైర్మాంసైః మద్యం మరిచసంస్కృతైః. ౨౮

వ్యా. వాతప్రకోపమునందు అభ్యంగనము, ఉద్వర్తనము (నలుగుపెట్టికొనుట), స్నానము, వస్త్రధారణము, ధూపము, అనులేపనము (చందనాదులబూసికొనుట) అను సీయుపచారములను స్నిగ్ధంబులును ఉష్ణంబులును నగునితరోపచారంబులను జేసికొని మద్యమును సేవింపదగును. పిత్తమున శీతోపచారములజేసికొని యవాన్నమును గోధుమాన్నమును భుజించి మద్యమును పానము సేయందగును. మెట్టప్రదేశమునబుట్టి యుష్ణవీర్యముగనుండుమాంసములను మిరియాలచే సంస్కరించి భుజించి మద్యమును సేవింపనగును. ఇట్టినియమముతో మద్యపానము జేసినచో వికృతియు హానియు గల్గదు.

త్రిదోషానుగుణమద్యములు, దోషానుసారపానకాలము

మూ. తత్ర వాతేహితం మద్యం ప్రాయః పైష్టికగౌడికమ్,
పిత్తే సామ్లాబ్జమధు, కఫే మాధ్వ్వీకారిష్టమాధవమ్. ౮౯
ప్రాక్పిబేత్ శ్లేష్మలో మద్యం భుక్తస్యోపరి పైత్తికః,
వాతికస్తు పిబేత్మధ్యే సమిదోషో యదేచ్ఛతి. ౯౦

వ్యా. మరియు వాతము ప్రకుపితమైనపుడు పైష్టిక(పిండిచేసిద్ధమైన) మద్యంబును, గౌడిక(బెల్లముచే సిద్ధమైన) మద్యంబును ప్రాయికముగ హితమైయుండును. పిత్తప్రకోపమున ఉదకముతోగూడిన మధుమద్యము హితకరము. కఫప్రకోపమున మాధ్వీకారిష్టంబును, మాధవమద్యంబును హితకరములు. మరియు కఫప్రకోపముకలవాడు భోజనమునకు ముందు (పరగడుపున)ను, పిత్తప్రకోపముకలవాడు భుజించినమ్మటను, వాతప్రకోపముకలవాడు భోజనమధ్యకాలమునను మద్యముత్రాగవలెను.

శరీరధారణోపాయము

మూ. ఆహారశయనబ్రహ్మచర్యైర్యుక్త్యా ప్రయోజితైః,
శరీరం ధార్యతే నిత్యం అగారమివ ధారిభిః. ౯౧

వా. మరియు ఆహారము, శయనము (పడక, నిద్రాదులు), బ్రహ్మచర్యము (స్త్రీసంభోగాదివిషయములలో నింద్రియముల నియమించి స్వాయత్తముగ నుంచుకొనుట.) అను నీమూడిటి దేశకాలసాత్మ్యాదులను శాస్త్రపద్ధతిని అనుసరించి యుక్తియుక్తముగ నుపయోగించినచో నవి స్తంభములు మున్నగునవి యిండ్లను ధరించియుండువిధముగ శరీరమును దృఢముగ ధరించి కాపాడును.

చతుర్విధాన్నభేదములు

మూ. అథాన్నం భక్ష్యభోజ్యావలేహ్యా పేయత్వకల్పితమ్,
శస్తం స్వాదుకరస్పర్శవర్ణగన్ధరసాన్వితమ్. ౯౨

వ్యా. అన్నము (ఆహారముచేయుటకు దగినపదార్థము) భక్ష్యము, భోజ్యము, అవలేహ్యము, పేయము అనుభేదములచేఁ గల్పింపబడినది రుచియు, చేత తాకినచో సుఖస్పర్శంబును, మంచివర్ణంబును, సువాసనయు, మధురాదిరసంబులును కలిగియున్నచో మిక్కిలి ప్రశస్తముగ నుండును.

(నమలి తినఁబడినది భక్ష్యమనియు, నమలకయే చప్పరించి తినఁదగినది భోజ్యమనియు నాలుకతో చప్పరించితినఁదగినట్లు కొంచెము ద్రవముగ నుండునది అవలేహ్యమనియు,

మిక్కిలి ద్రవరూపమై శ్రాగదగినది పేయమనియు భేదముల నెరుంగునది.) ఇదియే చతుర్వి ధాన్నము.

గోధుమపూరీలు, బొట్టెలు

మూ. ప్రక్షాళితానాం శుభ్రాణాం శోషితానాం ఘరట్టకే,
చూర్ణితానామపగిషం గోధూమానాం రజో మృదు. ౯౩
ససర్పిర్లవణక్షీరనీరం మర్దనపండ్డితమ్,
కోష్ణస్రాన్తకరాస్ఫాలమర్దితం చిక్కణీకృతమ్. ౯౪
స్నిగ్ధే కరతలే గోళాన్ కల్పయేత్తాంశ్చ రూషితాన్,
శాలితణ్డులచూర్ణేన కరసఘాట్చారవర్తులాన్. ౯౫
విస్తృతాన్ సితవస్త్రాభ్యాం తప్తకర్పరమస్తకే,
తిపేత్పక్త్వా చాపనయేత్ యావత్కార్ష్ణ్యం న జాయతే. ౯౬

మందకా ఇతి విఖ్యాతాః ప్రాగ్వద్గోళాన్ ప్రసారితాన్,
అఙ్గారేషు తిపేత్కిఞ్చిత్ కృష్ణాస్తేఽఙ్గారపోళికాః. ౯౭

వ్యా. గోధుమలను సీళ్లలోబోసి శుభ్రముగ కడిగి పక్కముక్క దంచి యెండించి తిరుగటలో నునిచి మెత్తగ పిండివిసరి ఆపిండిలో నెయ్యి, ఉప్పు, పాలు, నీళ్లు, ఈనాల్గిటిని మితముగ జేర్చి మర్దించి ముద్దజేసియుంచుకొని యాముద్దను పిడికిటిచే గుద్ది మర్దించి మిక్కిలి మెత్తగతీగెలవలెనొగునట్లు చేయునది. పిమ్మట చేతికి నేయిబూసి యాపిండి ముద్దలో కొంచెముకొంచెముగ లీసియుంచుకొని యుండలుచేయునగును. పిపప నొక్కొక యుండను లీసికొని బియ్యపుపిండి పైనజల్లి పల్లెమున నుంచి చేతితో గుండ్రముగ తెల్లని గుడ్డవలె పలుచగ విశాలముగ సగుసట్లు తట్టునది. వానిని వేడిగ కాలినపెనుముపై నొక టొకటిగ నునిచి చార్చి నల్లబడకమునుపే వెలికిం దీసియుంచునది. ఇవి మందకములను భక్ష్యవిశేషములు (పూరీలు). మరియు పైజెప్పినరీతిగ గోధుమపిండి యుండలుజేసి గనగన మనియుండు నిప్పలపైనుంచి కొంచెము నల్లబడునట్లు కాల్చిన సయ్యవి అంగారపోళిక లన బడును (నిప్పనకాల్చినపూరీలు). లేక పైజెప్పినరీతిగ పెనుముపైకాల్చి పిమ్మట నిప్పపైన కొంచెము నల్లబడునట్లుంచినను అంగారపోళిక లనబడును.

మనోహరములు

మూ. పక్వాద్వేభిదుళాః పిష్టాః సైలా మరిచశర్కరాః,
సజీరార్ద్రకసిన్ధూత్థహింగవో గోళమధ్యగాః. ౯౮

కిఞ్చిత్పర్యసారితా స్తైలే పక్వాకారా మనోహరాః,
సంభారగర్భాస్తే గోళాః లడ్డుకాస్తైలపాచితాః. ౯౯

వ్యా. సెనగలును పెసలును రెండేసిభుండములు కలిగియుండును కావున భిదురిము లనబడును. వానిలో నొకదానిని (అనగా పెసలబేడలనైనను, సెనగబేడలనైనను) మెత్తగ నుడికించి మెత్తగ నూరి అందు ఏలకులు, మిరియాలు, చక్కెర, బీలకఱ్ఱ, శుంఠి, సైంధవలవణము, ఇంగువ, వీసినన్నిటిని పొడిచేసి కలిపి యుండలుజేసి పైజెప్పినరీతిగ పక్వము చేయబడినపిండిలో నునిచి పొదిగి కొంచెము విస్తరించునట్లు తట్టి నూనెలో పక్వముజేసిన నవి మనోహరములని చెప్పనగును. పైజెప్పినసంభారమును లోపలనుంచి యుండలుజేసి నూనెలో కాల్చనచోలడ్డుకము లనబడును. ఇవియేపుడుములు, ఉండ్రాళ్లు నని చెప్పనగును.

మజిగొన్నిభక్ష్యవిశేషముల సాధనప్రకారము

మూ. సేవ్యా స్తన్తుసమా గోళాః ప్రతానాః క్షీరపాచితాః,
మాషస్య విదళాత్ క్లిన్నాత్ నిస్త్వచః పరిమేచితాత్. ౧౦౦
సాసమ్భారాన్వితా మృద్వీ స్థాపయే త్తగమా స్తతః,
అమ్లాత్ గోళా స్తరళిస్థాత్ పటికాయాం నివేశితాన్. ౧౦౧
ఆస్యం తు వస్త్రగర్భిణ్యాం పిధాయ పరిపాచితాత్,
అవతార్యానుమరిచచూర్ణదత్తావచూర్ణనాన్. ౧౦౨
ఘృతాక్తాసనుధూపాయేత్ ఘృతరామఠజీరకైః,
పీతాత్ కుణ్డలికాత్ మాషగోళవిస్తారితాత్ ఘనాన్. ౧౦౩
నైకచ్ఛిద్రాసృతా స్తైతేలోహితాతాః పూరకాస్మృతాః,
పక్వాస్తవేవ నిచ్ఛిద్రాః పైలేమరిచశర్కరాః. ౧౦౪
మన్దకామధితే క్షిప్తాః కాజికా కాంజికాహ్వయాః,
పచ్యమానే సమధితే కాంజికే జీరకార్ద్రకమ్. ౧౦౫
సైన్ధవం మరిచాత్ ఖణ్డాత్ క్షిప్త్వా పక్వా ఘనత్వతః,
ఉత్తార్య వటకాత్ క్షిప్తాత్ పితిరేన్మారిచం రజః. ౧౦౬
హిఙ్గునా ధూపితాశ్చైతే వటకాస్తే ఘనాహ్వయాః,
త్రిజాతకైలామరిచ శర్కరాకదళీఫలైః. ౧౦౭
పూర్ణం సజీరకైర్నర్గోళితేన గుడేన వా,
మోద్గర్వావిదళాత్ శాళిపిష్టగోళీకృతాజలే. ౧౦౮

అపూపా మోదకాశ్చైవం తైలేక్షూత్థాకరికాస్తథా,
సుస్నిగ్ధాస్నసలిలే శుష్కాః రాత్రిక్షుణ్ణా ఉలూఖలే. ౧౦౯
నిస్తుషా మాతనే భృష్టాకర్షాకేచూర్ణితా యవాః,
పాదాంశైతైలా స్తత్తుల్యగుడాశ్చార్ధోదకాగుడాత్,
సశుణ్ఠిహిజ్జుచరిచమూర్ణజీరక సైన్ధవాః. ౧౧౧
సితహిజ్వస్లవణశూలప్రోతషపాచితాః,
ఘృతాక్తాః సిద్ధచరిచ చూర్ణక్లిన్నా భటీకృతమ్. ౧౧౨
ఖడ్డా జర్జరితాః ప్రాగ్వత్ అమ్లేపక్వాసహిజ్జుని,
యుక్తా జీరకమేథాకచూర్ణోథాన్యార్ద్రికద్రవాన్. ౧౧౩
శుష్కాజ్యభృష్టాచరిచనిర్ణభందభవేత్రకమ్,
ఘృతేన చక్కలీం భ్రష్టాకేలాసశర్కరాః. ౧౧౪
సమాతులుఙ్గార్ద్రికకేసరేణ పధిస్థితాః సైన్ధవజీరకాభ్యామ్,
తక్రావయుక్తామరిచేన హింగ్వాద్రధూపితాః శర్కరికాః ప్రశస్తాః.

వ్యా. గోధుమపిండి మొదలగువానితో దారములవలె దయారుచేయబడి గుండ్రముగా ముక్కలుచేసి పాలతో పాక మొనర్చిన విప్రకారము లనబడును. (సేమ్యా పాయసమువంటిది) మినుములు వినీరి నానబెట్టి పొట్టుపోవునట్లు కడిగి రుబ్బిన మృదువైన పిండి నొకనాడు లవణాదిసంభారములను చేర్చి నిలువయుంచవలెను. మరునాటి కది పులిసినతరువాత దానిని అనుబుట్టలలోబెట్టి యొక్కపాత్రకు లోపల నీరుపోసి వైన గుడ్డతో మూసి వానెనగట్టి దానిమీద నాబుట్టలనుంచి మీద మూతవైచి వండవలెను. అట్లుడికించి దింపినవెంటనే వానిమీద మిరియపుపొడిని చల్లవలెను. నేతితో కడుపవలెను. ఇంగువ జీలకఱ్ఱ నేతితో వేచి యాపొగను వీనికి పట్టించవలెను ఇట్లుచేసిన వానిని కుండలికములందురు. (అనగా కుడుములు). పిండిని (అనగా బియ్యము మినుపప్పు మొదలైన వానితోఁ జేయబడినది) ముద్దగా కలిపి లవణాదులనుచేర్చి అనేకరంధ్రములుగల గుడ్డలో నుండిగాని యినుపసాధనము (జంతికలగొట్టము) లోగాని ఉంచి నూనె మరిగించి యందులో పిడువబడి ఎఱ్ఱగా వేగినవి పూరకము లనబడును. (జంతికలు). ఆట్టి పిండితోనే రంధ్రములలోనుంచికాక చేతితో నూనెలో పుణికినవి మరిచశర్కర లనబడును. (పుణుకులు) ఆట్టిపుణుకులనే నీరు వేయక తరిచిన పెరుగులో వైచినచో మంధకము లనబడును. (పెరుగుపుణుకులు). తరవాణి (పులిగంబిలో) వైచినచో కాంజీకము లనబడును. మథితమనుమజ్జిగ, కాంజికము (పులిగంజి) వీనిని మరిగించుచుండగా నందు జీలకఱ్ఱ

అల్లము సైంధవలవణము, మిరియాలుపొడి శాకఖండములు (కూరముక్కలు) వీనిని వైచి చక్కగా మరిగించి దిగుపకు దించి యందు వడియములను వేచి పదపేసి మిరియపుచూర్ణమును చల్లవలెను. ఇంగువను వేచి యూపాగను పట్టించి (ఇంగువ నూనె పోసి) సిద్ధపరచినయూవడియములు ఘనము లనబడును. దాల్చినచెక్క, ఆకుపత్రి, ఏలకులు, మిరియములు, పంచదార, ఆరటిపండ్లు వీనిని అనురూపముగా చేర్చి ముద్దచేసి దానిలో కొంచెము జీరకము చేర్చి యుండలుగాజేసి తోపు (పొరపు)లో పొదిగి నేతిలోవేచినను లేక బెల్లము పెసరపప్పు ఉడికించినముద్దచేర్చి చేసినముద్దలను (పూరణమును) వరి మినుము కలిసినపిండి నీటిలోకలిపి ఆమ్మ్దతో పొడిపి నేతిలో వేచిన వానిని అపూపములు లేక మోదకము లేక ఉత్కారికలు అని పేరు. నీటిలో నుడికించి యొండించబడినయవలను తొలినాడురాత్రి రోటిలో దంపి పొట్టుచెరిగి క్రొత్తమూకుటిలో వేచి తిరుగలిలో పిండిగా విసరిపిండిలో నాల్గవభాగము నూనె పిండితో సమానము బెల్లము చేర్చి బెల్లములో సగము నీరుపోసి తుంటి ఇంగువ మిరియాలపొడి జీలకఱ్ఱ సైంధవము చేర్చి మేదించి రొట్టెలుగాజేసి ఇంగువ ఉప్ప కొంచెము పుల్లనిరసమును పైనిఱ్ఱాసి కూలమునకు గ్రుచ్చి నిప్పుమీద కాల్చినతరువాత నెయ్యి కొంచెము సైంధవము మిరియములుపొడి చేర్చి పైనిఱ్ఱాసిన నవి భటీకృతము లనబడును.

పైవిధముగా సిద్ధపరచబడినయవలపిండితో నీరుకలిపి యుండలుగాజేసి యెండించి 1 వడియములవలె నేతిలో వేచి పులుసులో ఇంగువ జీలకఱ్ఱ మెంతిపొడి ధనియాలు అల్లము చేర్చి అందువైచి యుడికించవలెను. ఇది యొకవిధమైన వ్యంజనమగును. యవల పిండితో చక్కిలములుచుట్టి నేతితో వేచి పంచదారపాగుపట్టి యందు ముంచినచో కికిటీలము లనబడును.

పైనుకచెప్పబడిన మరిచశర్కర లనబడుపుణుకులు, మాదీఫలపుకూసములు అల్లపు ముద్ద సైంధవము జీలకఱ్ఱ మిరియములపొడి వీనిని పెరుగులో వైచి దానితో వాసనకలిగించిన నవి (శర్కరికలు) చాలా ప్రశస్తమైన వ్యంజనములగును.

మాంసపాకవిధి

మూ. ఆజస్య కన్ధరం ఛిత్వా గాళితాత్ స్వల్పసైన్ధవాత్. ౧౧౬
అఙ్గుళీ మర్దితాద్రక్తాత్ సిరాజాలమపాహరేత్,
పూగీఫలమితాఁ ఖణ్డాఁ ఆజమాంసస్య నిసిరాన్. ౧౧౭
పూర్వవత్సంస్కృతాన్మేద సమభ్యర్చే విపాచితాఁ,
స్తోకావశేషపాకాంస్తాఁ సక్షుర క్తసమన్వితాన్. ౧౧౮

వ్యాఖ్యాతా హింగ్వజీరాభ్యాం చూర్ణితైరవచూర్ణితా,
వీలామరిచకర్పూరైః కృష్ణపాకం ప్రచక్షతే. ౧౧౯

వ్యా. రోగాదులులేక శుభ్రముగనుండు మేకపోతును కంఠము తెగకోసి దాని రక్తమును వస్త్రమున వడగట్టి యందుండుసన్ననినరములు మున్నగువాని దూరం ఱుచ్చి అందు కొంచెముగ సైంధవలవణమును కలిపి చేతప్రళ్ళచే నారక్తమును చక్కగ గిలకొట్టి యుంచునది. మిమ్మట నామేకపోతు మాంసమును ఎఱకలంటకుండ ముక్కలుగ ఖండించి అందు సిరలు మున్నగునవి లేకుండునట్లు శుభ్రపరిచి ఉప్పసిళ్ళలో శుభ్రముగ కడిగి యాముక్కలను చితపుడు మున్నగునమ్లరసముస సంభారము (మసాల) తోకూడ కలిపి పండునది. అయ్యది కొంచెము పాకము కావలసియుండగనే పైజెప్పినరక్తమును సత్తు పిండిని కలిపి వాసనకై యింగువను జీలకఱ్ఱను కలిపి అందు ఏలకులు మిరియములు పచ్చ కర్పూరము ఈమూటిని పొడిచేసి కలిపి చక్కగ పక్వముచేయునది. ఇది సామాన్యముగ మాంసపాకక్రమము.

మాంసవటకములు

మూ. అఙ్గారభర్జితం మాంసం తిలశేషం కల్పితం యుతమ్,
కేసరైర్మాతులుఙ్గస్య గృఞ్జనస్యార్ద్రకస్య చ. ౧౩౦
ధూపయేత్సర్పిషాహ్యఙ్గు స్నిగ్ధవోషణజీరకైః,
ఆమం మాంసం సలవణం హ్యఙ్గుతోయేన మేళయేత్. ౧౩౧
పూరితం మాంసచూర్ణేన తద్గోళాన్వాతపే క్షిపేత్,
యథారుచి పచేత్తైలే తే మాంసవటకాస్స్మృతాః. ౧౩౨

వ్యా. నిగనిగబాడుచుండునిప్పలపైన మాంసఖండములను చక్కగ వేయించి సన్ననిచూర్ణముగచేసి అందు మాదీఫలముల కేసరముల(మాదీఫలముల లోపలనుండుగిజరు)ను, ఉల్లిపాయలను, అల్లమును కలిపి ఇంగువ సైంధవలవణమును పిప్పళ్ళను జీలకఱ్ఱను ఒకటిగ జేర్చి నేతితో తిరుగబోతబెట్టి యుంచునది. పీదప పచ్చిమాంసములో ఉప్పు మితముగ జేర్చి ఇంగువనీరు కలిపి మెత్తగ పిసికి యామాంసములో పైజెప్పినమాంసచూర్ణమును పొదుగుచు నుండలుజేసి యాయుండలను ఎండలో బాగుగా నెండించి యుంచునది. తన కిష్టమైనప్పుడు నూనెలో కాల్చి యుపయోగించునది. ఇవి మాంసవటకము లనబడును.

మాంసపాకవిశేషములు, అందుమర్మరములు

మూ. శూలవేష్టితమఙ్గారతప్తం కఠినతాం గతమ్,
వికిరేత్తైస్నిగ్ధవేనాత్ర తచ్ఛుణ్ఠ్యామర్మరో మతః.

వ్యా. మాంసమును శూలమున గ్రుచ్చి పొగలేనిమంటలలో ద్రవమంతయు చుండి గట్టి పడునట్లు గాచి, దానిపైని సైంధవలవణమును శుంఠిపొడిచేసి చల్లియుంచునది. ఇట్లు పక్వముచేయబడినమాంసము 'మర్మరము' అని చెప్పబడును.

వర్ణశుణ్ఠికాచక్కలీసాధనప్రకారము

మూ. అజాయాః కాలఖండస్య ఖండాద్వ్యఙ్గుళసమ్మితాత్,
అఙ్గారతప్తాస్సంభారికర్ణస్నస్యాచ్ఛౌణ్ఠికాః. ౧౨౩
పూగీఫలమితాత్ ఖండాత్ కాలఖండస్య భర్జితాత్,
అఙ్గారే తైలసమ్మిశ్రాత్ సజీరోషణసైన్ధవాత్. ౧౨౪
ధూపయేదిఙ్గునా తైన వా చక్కలీః పరికల్పయేత్,

వ్యా. ఆడమేకయొక్క యకృత్తు (నల్లపిబ్బను ను రెండేసియంగుళములుగా ఖండించి పొగలేనిమంటలమీద కార్చు యందు సంభారము (సుబారుగుండ) ను చల్లియుంచిన నవి వర్ణశుణ్ఠిక లనబడును. ఎకలంటేసి యకృత్ఖండములనుచేసి నిప్పులమీద నూనెవేసి మూతటిలోవేచి యందుజీలకఱ్ఱ మిరియములు సైంధవమును చూర్ణించి చల్లి యింగువ వేచి యాపొగను పట్టించి యుంచవలెను. వానిని ఏండి మెదిపి చక్కలుగాగూడ చేయ వచ్చును. వీనిని చక్కళీయందురు.

వృక్కపాకవిధి

మూ. పట్వమ్లభావితౌ వృక్కౌ పచేత్తైలే ద్విధా కృతౌ. ౧౨౫
అన్యేషాం శ్వాపదానాం చ వాకస్యాదజమాంసవత్,

వ్యా. వృక్కములను రొక్కొక్కటి రెండేసితునియలుగజేసి ఉప్పును పులుపు చేర్చి భావనచేసి తైలమున పచనముచేయనగును. శ్వాపదములు (ఏదుపందులు) మున్నగు తక్కినవానిమాంసములనుకూడ మేకమాంసమువలెనే పక్వము చేయనగును.

ఉపఖండపాకవిధి

మూ. మాంసఖణ్డాస్సవర్ణాహిహింగుతోయేన సేచితాః.
త్ర్యహం ఛాయావిశుష్కాస్స్యుః ఉపఖణ్డాస్తతః పరమ్.
అఙ్గారపుఞ్జ భృష్టాస్తే బహ్వాస్వాద రుచిప్రదాః,

వ్యా. మాంసపుముక్కలను ఇంగువనీళ్లతో దడిపి మూడుదినములు నీడ నెండించి పిదప పొగలేనిమంటలలో చక్కగ వేగనిచ్చి యుంచునది. యకృత్తువృక్యములు మున్నగు వానినికూడ నిట్లు చేయునది. ఇయ్యవి మిక్కిలి రుచికరముగ నుండును.

మస్తిష్కపాకము

మూ॥ మస్తిష్కం శాఖినే కృత్వం శుద్ధవస్త్రమాస్థాయే తత్పరే)
తైలం వాస్తమ్మాసం ధూపయేద్గుణా తతః.

వ్యా. మస్తిష్కమును (మెదడును) శాంతికమున పక్వముజేసి విమ్మట యెండ బెట్టి మసాలచేర్చి తైలములో పక్వముచేసి ఇంగువ తిరుగలోపట్టవలెను.

పక్షిమాంసపాకము

మూ. ఆపాదచఞ్చుపుచ్ఛాన్తం పచేదేవం ఖగామిషమ్,
అశేల్యవిస్రపేచ్ఛల్యం తైలసాముద్రఘృష్టకాత్. ౧౨౮

వ్యా. పక్షులయొక్కకాళ్లు, ముక్కులు, తోక, ప్రేవులు మున్నగువానిని దూరం బుచ్చి తక్కినమంచిమాంసమున తైలమును ఉప్పును జేర్చి చక్కగ దుద్ది దానియందు ఎముకలముక్కలును దుర్గంధమును బంధనఁబిగురు)యు వదలునట్లు శుభ్రపరిచి పైచెప్పిన రీతిగ పక్వముచేయనది.

మత్స్యములపాకవిధము

మూ. మత్స్యాన్నిశీర్షపుచ్ఛాన్నార్ హరిద్రోదకథావితాన్,
వస్త్రపీడనముక్తోమాధూపయేద్ధానకస్థితాన్. ౨౨౯
మత్స్యఖణ్డాన్ సంవణనుమ్భేషు చతురఙ్గులాన్,
విదార్య భోజనారమ్భే భర్జయిత్వా భారఖణ్డకాః. ౧౩౦

వా. మత్స్యములను తలలను తోకను ప్రేవులను దూరంబుచ్చి పసుపునీళ్లలో చక్కగ కడిగి గుడ్డలోబెట్టి గట్టిగ పిడిచి బాణలిలో నునిచి కొద్దిగ యూవిరికానిచ్చి నాలుగేసియంగుళముల ముక్కలుగజేసి ఉప్పుతోకూడ కుండలో నునిచి భోజనకాల మునకు మునుపు పేయించునది. ఇయ్యవి భారఖండములని చెప్పబడును.

మఱియొకమత్స్యపాకవిధానము

మూ. చిఞ్చాన్లపత్రగోధూమచూర్ణకీర్ణవిపాచితమ్,
తైలేఽగ్నితప్తే పిఙ్గాభం సితామరిచసైన్ధవమ్. ౧౩౧
యథారుచ్యాణకే తైలే పాచ్యం జ్వలతి వానలే,
మత్స్యాన్ఖణ్డాంశ్చ యోః ఖణ్డాఃనిర్ధూమాఙ్గారభృష్టయోః.
తైలపక్వాస్ససమ్భారాః వ్యాఘ్రీతా హింగునా హితాః,

వ్యా. పైచెప్పినరీతిగ మత్స్యములను ముక్కలుజేసి చీల్చి లోపలనుండు ప్రేవులు మున్నగువానిని విడదీసి చింతాకును గోధుమపిండినిగూర్చి నిప్పుచే బాగుగ కాగినతైలమున

కొంచెము చక్కెరను మిరపపొడిని సైంధవలవణమునుకూడ కలిపి యుడకబెట్టి, పిమ్మట బాణలిలో నూనెవోసి అందు మత్స్యఖండముల నునిచి పక్వముచేయునగును.

మరియు మత్స్యములను కోడి మున గువాన్నిగుడ్లను పాగలేనినిప్పులలో వేపుడు పెట్టి పిదప సంభారములతోగూర్చి తైలమున పక్వముజేసి యింగువ తిరుగుబోతపెట్టినచో మిక్కిలి హితముగ నుండును.

శాకముల పక్వముజేయువిధము

మూ. అథ శాకైడర్థదధ్నస్నలవణోషణజీరకైః. ౧౩౩
సమం స్నిగ్ధాని శాకాని మాషచూర్ణరసోనయోః
పక్వాని ప్రతివాపేన ఘృతం దత్వావతారయేత్.

వ్యా. శాకద్రవ్యములను కరికాయలపులుపునందును పులిసినపెరుగునందును జేర్చి అందు ఉప్పును విప్పళ్లను జీలకర్రను జేర్చి యుడకబెట్టి అందు మినపపిండిని ఉల్లిపాయలను జేర్చి నేయ్యిగూర్చి తిరుగబోతపెట్టి దించునది.

గర్గేర మున్నగుశాకములపాకము

మూ. వైకుంఠపల్లవం స్నిగ్ధం శైడరోషణజీరకైః. ౧౩౪
యుక్తం సధాన్యదధ్నాఢ్యేధూపయేన్మద్ఘృతమ్,
హరిమన్థరివన్నాభూతులీకన్దశాఖికాన్. ౧౩౫
కున్దలీకదలీనాళికేరాణాం లవణాన్వితైః,
తైలాక్తైస్నిగ్ధం పచేచ్ఛాకం జీవన్త్యా ఖదిరం జలే. ౧౩౬
పరిస్రావ్యాధపాకీ తు చూర్ణితైస్తాలికాన్తరే,
సాముద్రమరిచాజాజీమూషైర్లశునసర్పిషా. ౧౩౭
పచేచ్ఛాకం తదా లఘ్వ్యాహరితత్వేవతారయేత్,

వ్యా. గర్గేరచిగుళ్లలో కలికాయలపులుపును విప్పళ్లను జీలకఱ్ఱను జేర్చి యుడికించి అందు ధాన్యమును పులిసినపెరుగును జేర్చి మెల్లగ కలియబెట్టి తిరుగబోతబెట్టునది. మరియు మూంగ్కొండాకును, గలిజేరాకును, తులసియాకును, అల్లమునుగూడ వైబెప్పిన రీతిగ పక్వముచేయునది. మరియు కుందరి ( ) అరటికాయలు, టెంకాయ, పీనిని ఉప్పును కారమునుజేర్చి యుడకబెట్టి బాణలిలో తిరుగబోతపెట్టి పక్వముజేయనగును.

మరియు పాలకూరను ఖదిరశాకమును నీట్లలోసి యుడకబెట్టి అర్ధపక్వసమయమున వీట్లవంచి యొకస్థాలియం దునిచి, ఉప్పు, మిరపకాయలు, జీలకఱ్ఱ, మినుములు, పీనిని

పొడిచేసి అందువైచి, ఉల్లిపాయలను నేతిని కలిపి తిరుగబోత పెట్టి అయ్యాది పచ్చగనుండు నపుడు దించునది.

మూలకశాకపాకము

మూ. మూలకం స్విన్నమస్లేన పక్వం క్షీరాజ్యజీరకైః. ౧౩౮
అవచూర్ణ్యలశాకం స్యాత్ స్విన్నం చిఞ్చాదశేన వా,

వ్యా. మూలక(ముల్లంగి)శాకమును పులుపుచేర్చి వండి అందు క్షీరమును ఆజ్యమును జీలకఱ్ఱపొడిని జేర్చి చింతాకునుకూడ జేర్చి పక్వముగవేపుడుపెట్టి పక్వము చేయనగును.

హరితశాకాదిపాకము

మూ. హరితం సూరణాత్కన్దం పిష్టైర్గోధూమశాలిజైః. ౧౩౯
ఆలిప్తం క్షీరసమ్మిశ్రం భృష్టం పీతతాం గతమ్,
ఆజాజిముద్గపూపాఢ్యమరిచైరవచూర్ణవత్. ౧౪౦

వ్యా. హరితశాకమునందును కందగెడ్డలయందును గోధుమపిండిని బియ్యపుపిండిని కలిపి పాలులోసి పచ్చనగునందాక వేయించి, అందు జీలకఱ్ఱను పాలను ఆజ్యమును మిరప పొడిని గూర్చి తిరుగబోత పెట్టి పక్వముచేయవలెను.

వేత్రాగ్రశాకపాకము

మూ. బద్ధ్వా (ఛిత్వా) బహిస్త్వగ్వేత్రాగ్రం సరసోనఘృతోపణే,
సహింగుజీరసిద్ధార్థతిలమాషలవాణ్డకే. ౧౪౧
తోయే విపక్వం ధూపాయేత్ ఘృతజీరకహింగ్వభిః,

వ్యా. పెదురుమోవులను పైపెరడుచివ్వి ఉల్లిపాయలు, నెయ్యి, పిప్పళ్లు, ఇంగువ, జీలకఱ్ఱ, ఆవాలు, నువ్వులు, ఉద్దిపప్పు, నీరుల్లిగెడ్డలు వీనిన్నిటిని చేర్చి నీళ్లుపోసి పక్వము జేసి, ఇంగువ, జీలకఱ్ఱ, నెయ్యి ఈమూటిని జేర్చి తిరుగబోత పెట్టవలెను.

బోడతరమున్నగుశాకములపక్వముచేయువిధము

మూ. ముణ్డీం చూర్ణోదకే పక్త్వా యథౌక్తీం తణ్డులోదకైః.
స్రావయేన్నారికేళస్య పత్రకూర్చోపకేఽమృతామ్,
కుమార్యాస్తాలతరుణపత్రాస్తరపిధానయా. ౧౪౩
పచేదామలకామ్లానివ్యమ్లాని వ్యఞ్జనాని వా,
శ్లేష్మాతకస్య పత్రేణ రమ్భాయా వార్కకోమలమ్.
బృన్తామలాన్యథోమూలాభ్యాం వధితం వస్కరాఙ్గరమ్,

శుష్కాశాకస్య భాగం భూతృణస్య విచక్షేద్వ్యగుమ్. ౧౪౫
శుష్కాశాజలం సూక్ష్మజీర్ణధితం నాడీ(ర్ణ)కాన్యే,
ధాతం పక్వమణిక్తం న్యస్తైలాలక్తపల్లవమ్. ౧౪౬
కుడ్మలీవత్ సంస్కృతలవణాభ్యస్తు నిక్షిపేత్,
ఆమ్రామ్రాతకజమ్బూనాం తుల్యాన్యస్యుః పల్లవాని చ. ౧౪౭
మేషశృఙ్గ్యభయాబిల్వకుటజాన్యాదిబోత్పలమ్,
కరీరాత్కరమర్దాచ్చ లవణాభ్యసి నిక్షిపేత్. ౧౪౮
ఆమ్రామ్రాతకజమ్బ్వాచిఛ్ఛాకులకటుణ్డుకాత్,
కరమర్దోత్పలం మూలం పూర్ణాన్యుస్కారాఙ్కురమ్. ౧౪౯
ఆర్ద్రకం చాపి లవణైలేలాజీరు నిక్షిపేత్,
తౌళితం దారితం సక్తుపద్మిజోషణజీరకైః. ౧౫౦
ఆలిప్తం ఘృతహిఙ్గుభ్యాం వ్యాఘూర్ణితం రుచ్యమార్ద్రకం,
జమ్బ్వామ్లం జపాపుష్పచూర్ణం సంయోజ్య పల్లవైః.
బద్ధం సుగన్ధిధూపాణాం స్వదతే రక్తమార్ద్రకమ్,

వ్యా. బోడశరమును గండి నీళ్లయందును, యఱుష్( ) యను శాకమును కడుగునీళ్లయందును, లెప్పతీగెను లొంగాయచెట్టాకును క్షారముజేసి యూఱారోదకము నందును, వండి నీట్లువడబోసినచో శుభ్రముగ నుండును. కుమారి(కలుమాద)శాకమును లేత తాటియాకులపై నునిచి పైనలేతతాటాకులచే మూసి వండవలెను. పులుపులేనివ్యంజనపదార్థములు ఏవిసైనను ఉసిరిక కాయలపులుపు చేర్చి పక్వముచేయనగును. మస్కారాంకుర మనుశాకమును విరిగిచెట్టాకుచేసైనను, అరటియాకుచేసైనను, పొన్నగంటియాకుచేసైనను, ముల్లంగియాకుచేసైనసగప్పి వండి యెనిచి పక్వముచేయవలెను. గలిజేరుకూరను శుంఠిచేర్చి పక్వముచేయవలెను. పైజెప్పిన మస్కారపునర్నవశాకములలెంటిని పులుసు కధికముగజేర్చి పక్వముచేయవలెను. నాడీ (గువ్వగుత్తి శాకమును శుంఠినీళ్లయందును గిలగొట్టి శుభ్రముగ కడిగి వండినచో చేదులేకయుండును. తెల్లజిల్లెడుచిగుళ్లనుకూడ పైజెప్పినరీతిగ శుభ్రము చేసి కుండలీ( )శాకముతోగూడజేర్చి పక్వముజేసి ఉప్పును పులుసుకూర్చినచో చేదులేక పక్వముగ నుండును. మరియు మామిడిచిగుళ్లు, అంబాళపు (నల్లమామిడి)చిగుళ్లు, నేరేడుచిగుళ్లు, ఒద్దిచిగుళ్లు, కరకచిగుళ్లు, మారెడుచిగుళ్లు, కొడిసెపాలచిగుళ్లు, తామర చిగుళ్లు కలువచిగుళ్లు, కెదురుకోవులు, (వెణుతురుచిగుళ్లు,) ఓకచెట్టుచిగుళ్లు, వీని నన్నిటిని ఉప్పునీళ్లలో నుంచవలెను. మరియు మామిడికాయలు, అంబాళపుకాయలు,

నిమ్మకాయలు, చింతకాయలు, ఉసిరికకాయలు, దుండిలపుకాయలు, కలివికాయలు, కలువ దుంపలు, మస్కరాంకురము, అల్లము వీని నన్నిటిని ఉప్పు నూనె ఆవాలు ఈమూటితో కలిపి యూరబెట్టనగును. మరియు నల్లమును చక్కగ కడిగి ముక్కలుగ చీల్చి సత్తుపిండిని ఉప్పును పిప్పళ్ళను జీలకరను పొడిచేసి అల్లపుముక్కలకు పూసి నేతిలో నింగువచేర్చి తిరుగబోతపెట్టి, నిమ్మపండ్లపులుసును జపాకుసుమమార్ణమును అందు కలిపి సుగంధ(మంచి వాసనకల) వృక్షములఆకులచే వానెనకట్టి యొకరాత్రి యుంచినయెడల మిక్కిలి రుచిగ నుండును.

శౌళనము, హరితము, ఆసుతము, అనుసంస్కారభేదములు

మూ. యత్కిఞ్చిదామం పట్వన్నమధిసర్పిర్విమిశ్రితమ్. ౧౫౨
యామమాత్రోషితం విద్యాత్ శౌళనం హరితం చ తత్,
మూలం ఫలం వాథ్యుషితం బదరాన్నారనాళయోః. ౧౫౩
జానీయాదాసుతం కామం తైలసర్పయుక్తయోఃి,

వ్యా. చేనినైన నొకపదార్థమును పచ్చిగనే, ఉప్పు నిమ్మపండ్లరసము పెరుగు నెయ్యి వీనియందు కలిపి ఒకజాముకాలము డూరబెట్టినచో నయ్యది (అట్లసంస్కారము) శౌళన మనియు, హరిత మనియు చెప్పబడును. మరియు రేగుకాయలపులుసునందును గంజి యందును నూనె ఆవాలు ఈరెంటిని కలిసి అందు దుంపలనైనను కాయలనైనను డూర బెట్టిన నయ్యది ఆసుత మనబడును.

మాంసరసవిధానము

మూ. వేణలావమయూరాదిమాంసం జర్జరితం కృతమ్. ౧౫౪
దగ్ధ్వాషాత్తథా ముద్గాత్ స్థాప్య నాగరసారభమ్,
ఆవాప్యం భర్జితం సౌమ్యం పచేత్తోయే చతుర్గుణే. ౧౫౫
చతుర్భాగావశిష్టం తత్ ఇష్టేనామ్లే విమిశ్రితమ్,
జీరకార్ధర్శికసింధూత్థరసోనమరిచాన్వితమ్. ౧౫౬
పాదావశేషం ధూపాయేత్సర్పిర్మరిచజీరకైఃి,
వేమ మాంసరసఃి.....

వ్యా. జింక, లావుకపిట్ట, నెమలి మున్నగుజంతువులమాంసమును చిన్నచిన్నముక్కలుగ జేసి, వేయించిన మినుపబేడల పిండిని, పెసలబేడలపిండిని కలిపి, తుంటిచే వాసనగల్గునట్లు తిరుగబోతచేసి, వేయించి నాలిగింతల నీళ్లు పోసి స్వల్పమైన యగ్నిజ్వాలచే వండి, సాల్గవ పాలురసము మిగులునప్పుడు తనకిచ్చవచ్చినపులుసురసమును కలిపి, అందు జీలకర అల్లము

ఉప్వ ఉల్లిపాయలు మిరియాలు వీనిని పొడిచేసి కలిపి, మిరియాలను జీలకర్రను నేతితో తిరుగుబోతబెట్టి యుంచునది. ఇది మాంసరస మనబడును. (చాలబలకరమైన యాహారము.)

మత్స్యరసవిధానము

మూ. .....మత్స్యాన్నహతశుభఖండితాన్. ౧౫౭
సకుస్తుమ్బురుపత్త్రీలాజీరకాద్రీకసైన్ధవైః,
ఫలామ్లాద్రీకగోధూమైః పక్త్వా తోయే పరిస్రుతమ్. ౧౫౮
వత్సదాడిమతోలామ్లమస్తుసైన్ధవసారభమ్,
పక్వం మన్థేన మథితం నామ్నామత్స్యరసస్మృతః. ౧౫౯

వ్యా. పెద్దమత్స్యములను ముక్కలుగజేసి, అందు దనియాలు, లవంగపత్రి, ఏలకులు, జీలకర, శుంఠి, సైంధవలవణము, పీనిపొడిని, చింతపండును అల్లమును, గోధుమపిండిని కలిపి, నీట్లుపోసి వండి వడబోసి అందు వత్సక ( )ము, దానిమ్మపండ్ల రసము, రేగుకాయపులుపు, పెరుగుమిదిలేట, సైంధవలవణము, వీనినన్నిటిని కలిపి పక్వముచేసి కవ్వముచే చిలికి యుంచునది. ఇది మత్స్యరస మనబడును.

ఖడ, కాంబలికములు

మూ. శర్కరాలవణవ్యోషచోచమోచాఫలైస్స్మృతమ్,
తక్రం సతిన్త్రిడీకామ్లైః ఖడఃకామ్బలికఃపునః. ౧౬౦
సాధ్యస్సతిలకల్కైస్తైఃధూపయేత్తోచహిఙ్గునా,

వ్యా. చక్కెర, ఉప్వ, వ్యోషము (శుంఠి, పిప్పలి, మిరియాలు), ఆకుపత్రి, అరటిపండు వీనినన్నిటిని మజ్జిగతోజేర్చి, అందు చింతపండుపులుసుచేర్చి పక్వముజేసినచో నయ్యది ఖడ మని చెప్పబడును. మరియు పైజెప్పినవానితోగూడ నువ్వులపిండినికూడ చేర్చి పక్వముజేసినచో నదియే కాంబలిక మనబడును. పైజెప్పినరెంటియందును ఇంగువ తిరుగ బోతపెట్టవలెను.

బాలము అనునది మొదలగు తక్రభేదము

సైన్ధవోషణపత్త్రీలాజీరకైస్సహపాచితమ్. ౧౬౧
వ్యాఘ్రహ్రుతంఘృతహిఙ్గుభ్యాం తక్రం బాలం విధీయతే,
అమ్లోదంతీక్ష్ణచిఞ్చామ్లశర్కరాభిశ్శృతం జలమ్. ౧౬౨
ఇష్టసారభసంభారవాసితాదధిమడ్డుకమ్,

వ్యా. ఉప్వ, పిప్పలి, ఆకుపత్రి, ఏలకికాయలు, జీలకట్టి ఆనునీద్రవ్యములజేర్చి కాచబడినమజ్జిగలో నెయ్యి ఇంగువ జేర్చి తిరుగుబోతబెట్టిన నయ్యది బాలతక్ర మన

బడును. మరియు పుసినమజ్జిగపై తేటనీటిలో ఉప్పును, పులిచింతాకులపులుపు, చక్కెర నుగూర్చి కాచిన మజ్జిగ అమ్లోద మనబడును. పెరుగునందు తనకిష్టమైనపచ్చకప్పురము మున్నగువాసనద్రవ్యములంగూర్చి పరికుళించునట్లు చేసినచో నయ్యది మడ్డుక మనబడును.

సిక్థక, రసాల, శిఖరిణీభేదములు

మూ. గుడదాడిమశుక్తాస్లధనికాసైన్ధవాన్వితా. ౧౬౩
వేశికామాత్రులుజ్ఞస్య సిక్థకానామనామతః,
శర్కరాగ్ధ్రికసూక్ష్మేలా వేశి మరిచ మిశ్రితమ్. ౧౬౪
దధిమస్తురసాలాస్యాత్ ప్రోక్తా శిఖరిణీచసా,

వ్యా. బెల్లము, దానిమ్మపండ్లపులుసు, దనియాలు, ఉప్పు, గంధమాంసి, మాదీఫల ములరసము వీసినన్నిటినిగూర్చి పక్వముచేయబడిన మజ్జిగ సిక్థక మనబడును. మరియు చక్కెర, శుంఠి, పిప్పళీలకులు, గంధమాంసి, మిరియాలు వీసినన్నిటిని పెరుగుమాది తేటలోగూర్చి సిద్ధముచేసిన నయ్యది రసాల యనియు, శిఖరిణి యనియు చెప్పబడును.

ప్రకారాంతరముగ రసాలయోగము

మూ. దధ్నఃపలాని ద్వాత్రింశత్ త్వగేలార్ధపలం తథా. ౧౬౫
మధ్వాజ్యస్య పలార్ధాంశం కర్షాంశం మరిచస్యచ,
పలాన్యష్టౌచ ఖండస్య శుష్కే వాససిగాలయేత్. ౧౬౬
కర్పూరధూపితేభాండే ఛాయాయాం స్థాపయేదిదమ్,
రసోత్తమారసాలేయం సజీరాగ్ధ్రికసైన్ధవమ్. ౧౬౭
హింగునాధూపితం మస్తు యదుక్తం గన్ధమస్తు తత్,

వ్యా. పెరుగు ముప్పదిరెండుపలములు, లవంగపట్ట ఏలకులు అరపలము, తేనె నెయ్యి అరపలము, మిరియాలు ఒకకర్షము (కాలుపలము), ఖండశర్కర యెనిమిదిపలములు, వీసినన్నిటి నొకటిగగూర్చి శుభ్రముగ తెల్లనైనవస్త్రమున వడగట్టి పచ్చకప్పుర ముచే పరిమళించుధూపముచేసి యొకభాండమున బోసి సీడలో నుంచవలెను. ఇయ్యది మిక్కిలి యంత్తమమైన రసము కల్గినది. ఇది యొకవిధమైనరసాల యనబడును. పైజెప్పిన మడ్డుకమనందు జీలకర, అల్లము, ఉప్పు, ఈమూడిటిని కలిపి ఇంగువ తిరుగబోతపెట్టినచో నయ్యది గంధమస్తు వనబడును.

శుక్తంజరక్రమ

మూ. వ్యోషజీరకసాముద్రదీప్యైన్ధవసైన్ధవైః. ౧౬౮

త్రిజాతథాన్యలశునైః దధిమస్తు యుతం స్థితమ్,
ధూపితే వాసితే భాణ్డే నామ్నా భుక్తంజరం స్మృతమ్. ౧౬౯

వ్యా. త్రికటుకములు (శుంఠి, పిప్పలి, మిరియాలు), జీలకర, ఉప్పు, ఓమము, సైంధవలవణము, ఆవాలు, త్రిజాతకము (ఏలకులు, లవంగాలు, దాల్చినచెక్క), దనియాలు, ఉల్లిపాయలు, వీనినన్నిటిని పెరుగుతేటలో కలిపి, భాండసంస్కారమున చెప్పిన విధముగ పొగవేసి వాసనబట్టియుండుపుండలో బోసియుంచినచో నయ్యది భుక్తంజర మనబడును. (భుజింపబడినయాహారమును జీర్ణింపజేయునది యని భావము.)

కాంజికకల్పక్రమము

మూ. ధాన్యకైశ్చూర్ణితైరీషత్ బీజపూరస్య పల్లవైః,
ఏలయా సైన్ధవేనాపి యుక్తాం పూతం ఋణం స్థితమ్. ౧౭౦
శృజ్జిబేరరసోపేతం జీరకక్షోదమిశ్రితమ్.
వ్యాఘ్రితం హింగునాచైవం నిదాఘేకాంజికా హితమ్. ౧౭౧

వ్యా. దనియాలను పొడిచేసి, మాదీఫలవృక్షములచిగుళ్లు, ఏలకులు, సైంధవలవణము, వీనినన్నిటిని మజ్జిగలో చేర్చి కొంతకాల ముంచి పడగట్టి అందు అల్లపురసమును, జీలకరపొడిని కలిపి పక్వముచేసి యింగువ తిరుగబోతపెట్టిన నయ్యది కాంజిక మనబడును. ఇయ్యది యెండకాలమున మిగుల హితకరము.

మరియొకకల్పభేదము

మూ. పఞ్చకోలగుడజీరకోషణైః దాడిమామలకలుఙ్గవారిభిః,
సైన్ధవార్ద్రసహితైర్విపాచితం తక్రమన్నమపిజారయేద్ధ్రువం.

వ్యా. పంచకోలములు, బెల్లము, జీలకర, పిప్పళ్లి వీని చూర్ణమును, దానిమ్మపండ్ల రసమును, నెల్లికాయలరసమును, మాదీఫలములరసమును, సైంధవలవణమును, శుంఠిని వీనినన్నిటిని మజ్జిగలో కలిపి పక్వముచేసినచో నయ్యది మిక్కిలి గురుత్వముజేయుపదార్థముల భుజించినను అట్టి యాహారమునుగూడ జీర్ణింపజేయును.

మూ. ఈషత్తక్రంచ చిఞ్చామ్లం శర్కరైలార్ద్రకం తథా.
తణ్డులామ్బు తథాహింగుధూపితా వ్యఞ్జనం స్మృతమ్. ౧౭౩
సితామథ్వాదిమధురారాగాస్తత్ర్పచ్ఛకాన్తయః.
తేసామ్లాష్షాడబాలేభ్యః పేయాళ్చాంశుకగాలితాః. ౧౭౪
మన్దమధురాకషాయాః అమ్లరసాః స్వల్పకటుతిక్తాః,

యుక్తలవణాశ్చ కార్యాః ఫలయోగాష్షాడబాశ్చిత్రాః. ౧౭౫
గుళికాచిక్కణం చూర్ణం లేహ్యం పేయశ్చ షాడబః,
తిక్తిర్ణ్యామాతులుఙ్గస్య మృద్వీకాసహకారయోః. ౧౭౬
దాడిమస్యాప్యతిశయాత్ పక్వాథాపేయషాడబః,
తవ షాడబాః పేయాః రాగాఖ్యారాగయోజనాత్. ౧౭౭
శస్యతే పానకం సర్వం వితానేన పరిస్కృతమ్,
స్వచ్ఛం దృష్టిప్రియం హృద్యం సుగన్ధ మధురం హిమమ్. ౧౭౮

వ్యా. కొంచెము మజ్జిగ, పులిచింతాకుపులుసు, చక్కెర, ఏలకులు, అల్లము, పీని నన్నిటిని బియ్యము కడిగిననీటిలో జేర్చి పక్వముచేసి ఇంగువ తిరుగబోతపెట్టినచో నయ్యది వ్యంజన మనబడును. పంచదార లేనె మున్నగువానిచే మధురంబై యొకింత పులుపుకల్గి స్వచ్ఛముగ లేతగనుండునది రాగ మనబడును. పైజెప్పిన ద్రవ్యములతోగూడి ఆమ్లరసముగల్గి మిక్కిలి చిన్నగానది లేహ్యరూపమైన షాడబ మనబడును. గుడ్డలో వడియగట్టబడినది పేయ(త్రాగదగిన) షాడబ మనబడును. మరియు కొంచెముగ మధుర కషాయరసంబులును, అధికమైనయమ్లరసంబును, మిక్కిలి స్వల్పమైనకటుతిక్తరసంబులును యథోచితముగలవణరసంబును, లగిసినఫలరసంబులును గల్గియుండునట్లు చిత్రరూపములుగ షాడబములను గల్పింపవలెను. మరియు గుళిక, చిక్కణము, చూర్ణము, లేహ్యము, పేయము, సని షాడబము ఐదువిధములు. మరియు పేయ మషుషాడబము చింతపండు పులుపు, మాదీఫలరసము, ద్రాక్షపండ్లరసము, ఖర్జూరమిడిరసము, దానిమ్మపండ్లరసము, ఆను నీ ద్రవములు ఐదును అధికముగ నుండుటచే పైదివిధములుగ నుండును. మరియు నట్టిషాడబములు పైజెప్పినరాగము అనుదానితో గూర్చినరాగషాడబ మనబడును. మరియు పానకము ఏదియైనను శుభ్రముగ వడగట్టి స్వచ్ఛమై చూచుటకు రమ్యమై మనసుకు ఆహ్లాదజనకమై మంచి పరిమళముగల్గి మధురమై చల్లగా నుండవలెను.

గుళికా-చూర్ణషాడబములు

మూ. ఈషత్కషాయలవణం వర్జితం లవణేనవా,
పేషితై స్మాతులుఙ్గార్జ చుక్రికోత్పలసారకైః. ౧౭౯
ఆర్ద్రదాడిమసిన్ధూత్థ కపిత్థామ్లైర్విచూర్ణితైః,
ఆదధాతే ముఖామోదం గుళికాశ్చూర్ణషాడబాః. ౧౮౦

వ్యా. కొంచెము వగరుకల ద్రవ్యములను ఉప్పుచేర్చియైనను చేర్పకయైనను, మాదీ ఫలరసమును తులసిరసమును సంపంగిరసమును కలిపి మెత్తగ నూరి లేతమజ్జిగలో కలిపి

పరిమళద్రవ్యములచే వాసనగలిగించినచో నయ్యది గుళికాపాడబమని చెప్పనగును. శుంఠి, దానిమ్మకుండ్లరసము, సైంధవలవణము, వెలగపులుసు వీనినన్నిటిని భావనచే యెండించి మెత్తగ పొడిచేసి లేటమజ్జిగలో కలిపి పక్వముజేసిన నయ్యది చూర్ణపాడబ మని చెప్పనగును. ఈరెండువిధములైన పాడబములును ముఖమునకు మంచిపరిమళమును కలిగించును.

చిక్కణపాడబము

మూ. అష్టామత్స్యండికాయాస్సృక్కిః అంశారుచకధాన్యయోశ్చ,
పటోద్వాదీప్యకాజాజ్యోశ్చ త్రయశ్శుశ్శీవరాళయోశ్చ. ౧౮౧
చత్వారోదాడిమామ్లస్య వృక్షామ్లస్య నవైవచ,
సర్వతుల్యం కపిత్థామ్లం తుల్యం యోజ్యముదశ్వితి. ౧౮౨
గ్రహణ్యరుచ్యతీసార హరేచ్చిక్కణపాడబః,
కురుతే ముఖవైశద్యం పాచిధత్తేచ సౌష్ఠవమ్. ౧౮౩

వ్యా. చక్కెరపాకము ఎనిమిదిభాగములు, రుచకము, దనియాలును ఒకభాగము, ఓమము జీలకర రెండుభాగములు, శుంఠి లవంగములును మూడుభాగములు, దానిమ్మ పులుసు నాల్గుభాగములు, చింతపండుపులుసు తొమ్మిదిభాగములు వీనికన్నిటికిని సమ భాగము వెలగపులుసు, ఈభాగముల ప్రకార మన్నింటి నొకటిగగూర్చి చక్కగ నూరి లేటనీరు మజ్జిగలో కలుపునది. ఇది చిక్కణపాడబ మనబడును. ఇయ్యది గ్రహణిరోగ మును, అరోచకరోగమును, అతిసారమును హరించును. నోట జిగురులేక స్ఫుటముగ నుండును. ఆహారమును జీర్ణింపజేయును. శరీరమునకు సౌష్ఠవమును కలిగించును.

లేహ్యరూపమైనపాడబము

మూ. పరిపక్వామలకరసే తీవ్రాన్వామత్స్యండికాభాగమ్,
శుణ్ఠీపణమధుతిలజం పృథక్చ మత్స్యండికార్ధాంశమ్. ౧౮౪
మృద్వగ్నినాపరిపచేత్ మధుసారథజీరకాన్వితం లీఢమ్,
జయతి వలీపలితానిచ జనయతి చన్ద్రోపమాం కాన్తిమ్. ౧౮౫

వ్యా. చక్కగా పండి పరిపక్వములైన నెల్లికాయలరసమునకు సమభాగముగ చక్కెరపాకమును కలిపి అందు పులిమజ్జిగను చక్కెరపాకమున కర్ధభాగంబును, పిప్పళ్లను, తేనెను, నువ్వులనూనెను కలిపి మృద్వగ్నిజ్వాలయందు పక్వముచేసి అందు తేనెను, పరిమళద్రవ్యములైన పచ్చకప్పురము ముస్తగువానిని, జీలకర్రను కలిపి చప్పరించి సేవిం చినచో వలీపలితములు లేక ముదిమిని పోనడచి చంద్రునిలో సమానకాంతిని కలిగించును.

లేహ్యరూపమైనపాడబము

మూ. ఏకచతుర్భకుడవైః తైలపురాణామ్లబీజపూరరసైః,
చిఞ్చామ్లసదృశఖడ్డో సువిపక్వో మన్దవహ్నినాసమ్యక్. ౧౮౬
ఏోషత్రిజాతసైన్ధవదీరకముష్టిం సమావపేత్తస్మిన్,
విన్యస్య ధాన్యరాశౌ పక్షం లిహ్యాన్మహాసలో భవతి. ౧౮౭

వ్యా. నువ్వులనూనె ఒకకుడవము, పుల్లనివుఙ్జిగ నాల్గుకుడవములు, మాదీఫలముల రసము ఎనిమిదికుడవములు, పులిచింతాకురసమును చక్కెరయు సమభాగములు, వీనినన్నిటి నొకటిగ జేర్చి మందాగ్నియందు చక్కగ పక్వముజేసి, అందు త్రికటుకములు (శుంఠి పిప్పలి మిరియాలు), త్రిజాతకము (ఏలకులు లవంగపత్రి దాల్చినిచెక్క), సైంధవ లవణము, దీలకర్ర, వీనినన్నిటిని ముష్టిప్రమాణము అందు చేర్చి మూతవాసెనకట్టి చీల చేసి పదునైదుదినములు ధాన్యపుటమున నునిచి, సేవించిన జీర్ణశక్తి వృద్ధియై చక్కగ నాకలిపుట్టును.

ద్రవరూపమైనపాడబము

మూ. త్రిస్త్రిణీకరమర్ద్రామ్లమాతులుంగేక్షుదాడిమాత్,
రసాత్ గుడకపిత్థార్ధశర్కరాసారభాన్వితమ్. ౧౮౮
వాతపిత్తకఫాహన్తి హృద్యోఽయం ద్రవపాడబః. ౧౮౯

వ్యా. చింతపండుపులుసు, కలివి (వాక)కాయలపులుసు, మాదీఫలములరసము, చెరకురసము, దానిమ్మపండ్లరసము, బెల్లము, వెలగకాయలరసము ఇవియన్నియు సమభాగములు, అందుకు సగపాలు చక్కెర, వీనినన్నిటిని కలిపి, అందు పరిమళద్రవ్యములగూర్చి పక్వముజేసిన నయ్యది ద్రవపాడబ మనబడును. దీనిని సేవించినచో వాతపిత్తకఫములను హరించును. హృదయమునకు మిక్కిలి హితకరము.

రాగ మనుద్రవిశేషము

మూ. కోలదాడిమవృక్షామ్ల ద్రాక్షాధాన్యామ్లసైన్ధవైః,
సమధుఏోషకర్పూరైః కృతో రాగో రుచిప్రదః. ౧౯౦

వ్యా. రేగుపండ్లు, దానిమ్మపండ్లరసము, చింతపండు, ద్రాక్షపండ్లరసము, ధాన్యామ్లము, సైంధవలవణము, తేనె, త్రికటుములకలు (శుంఠిపిప్పలిమిరియాలు), పచ్చ కప్పురము వీనినన్నిటినిగూర్చి పక్వము చేయబడినరాగము మిక్కిలి రుచిని కల్గించును.

పండ్లరసమును ద్రవింపజేయువిధము

మూ. బమ్బూఫలానాం స్వరసోగుడసైన్ధవసంగమాత్,

ఆమ్రస్య సారంకతకలిలశేలుకపిత్థజైః. ౧౯౧
చూర్ణైర్వ్యాపటునావాపి గుడనాగరకేనవా,
ఫలం కదళ్యాః కుసుమైః చిఞ్చాయాః మరిచేనచ. ౧౯౨
జమ్బ్వాదుమ్బరకల్కాద్యా శిగ్రుమూలేన పానసమ్,
కపిత్థం చవ్యకల్కాద్యా తాళా తాళాంస్త్రిరేణుభిః. ౧౯౩
కేసరం మాతులుఙ్గస్య తాళపత్రోత్థభస్మనా,
ససైన్ధవేన మృదితం ద్రవేద్విధృతమాతపే. ౧౯౪

వ్యా. నేరేడుపండ్లస్వరసమున బెల్లమును సైంధవలవణమును జేర్చి యెండలో నుంచిన ద్రవరూపము నొందును. మామిడిపండురసమున చిల్లగింజలను, నువ్వులను, విరిగి చెట్టుపట్టను, వెలగపట్టను వీసిని చూర్ణముచేసి కలిపియైనను, ఉప్పును కలిపియైనను, బెల్లమును శొంఠిపొడిని కలిపియైన మర్దించి యెండలో బెట్టిన పలుచగ ద్రవించును. ఆరటిపండునందు చింతపువ్వులను మిరియాలను చూర్ణముచేసి కలిపి మర్దించి యెండలో నుంచిన ద్రవించును. పనసపండు తొనలరసమున నేరేడుపట్టను ఆత్తిపట్టను కల్కముచేసి కలిపియైనను, మునగచెట్టువేరును కల్కముచేసి కలిపియైనను మర్దించి యెండలో నుంచిన ద్రవించును. వెలగపండును చవ్యమును కల్కముచేసి కలిపి మర్దించి యెండలో నుంచినను ద్రవించును. తాటిపండును తాటిచెట్టుపేళ్లను చూర్ణముచేసి కలిపి మర్దించి యెండలో నుంచిన ద్రవించును. మాదీఫలముల కేసరములతో తాటియాకులబూదిని సైంధవలవణమును కలిపి మర్దించి యెండలో నుంచినచో ద్రవించును.

నారికేళరసము

మూ. నారికేళామ్బుమత్స్యణ్డీయోగాత్కర్కన్ధుజం ఫలమ్,
చిఞ్చాపుష్పం వికసితం దృషజ్జర్ఝరితాం రసైః. ౧౯౫
బహుశోనారికేళస్య మర్దయిత్వా పరిస్రవేత్.

వ్యా. మరియు రేగుపండు టెంకాయనీళ్లసంయోగమునైనను చక్కెరసంయోగము చేతనైనను రసమును స్రవించును. చక్కగా వికసించిన చింతపువ్వులను రాతిమీద నునిచి ద్రవమునుపోసి నూరి అందు టెంకాయనుచేర్చి నూరినయెడ టెంకాయనుండి రసము స్రవించును.

పానకము

మూ. మర్దితం శర్కరాతోయైః మాతులుఙ్గస్య కేసరమ్,

శర్క రాతీరభిన్నా వా తీరా వాప్లేనభేదితమ్,
రసేన యేన కేనాపి, తృజ్ఞాగైలావరాళకైః. ౧౯౭
వర్ణార్థమాషద్ధృష్టేన పక్వం చిఞ్ఛాఫలేనచ,
కుఙ్కుమేనాథవాఘృష్టం బహుశోవస్త్రగాళితమ్. ౧౯౮
అచ్ఛం కస్తూరి కర్పూరవాసితం పానకం హితమ్,

వ్యా. చక్కెరను సీళ్లలో కలిపి అందు మాడీఫలముల కేసరములనుజేర్చి చక్కగ మర్దించునది. లేక చక్కెరను పాలలోనైనను పులుపుగలనిమ్మపండ్లరసము మున్నగువానిచే విరిచి రూపాన్తరమునొందించి తేటయైన నీటితోనైనను కలిపి ద్రవముగజేసి అందు మాడీ ఫలముల కేసరములను కలిపి చక్కగ పిసికి మర్దించునది. అందు లవంగపుపట్ట, నాగకేసర ములు, ఏలకులు, లవంగములు వీనిని పొడిచేసి కలుపునది. పిమ్మట వర్ణముకల్గుటకుగాను చింతపండురసమును, కుంకుమపువ్వును కొంచెము నూరి కలిపి, అనేకపర్యాయములు వస్త్ర మున వడగట్టి, పిమ్మట కస్తూరిని పచ్చకప్పురము అందు కలిపి వాసనగలిగించిన నయ్యది పానక మనబడును. ఇయ్యది మిక్కిలి హితకరమైనది.

తాపహరపానకము

మూ. మర్దితం గుడతోయేన పక్వచిఞ్ఛాఫలం స్మృతమ్. ౧౯౯
స చతుర్జాతకర్పూరం ధూపితం క్లాన్తితాపజిత్,

వ్యా. బెల్లమును పానకము కలిపి చక్కగ పండినచింతపండును మర్దించి కలిపి, అందు చతుర్జాతమును (లవంగపట్ట, ఏలకులు, లవంగాలు, నాగకేసరములు), పచ్చకప్పుర మును జేర్చి ధూపముచేసియుంచునది. దీనిని త్రాగినచో బడలికయు తాపంబును శమించుచుం.

ఆరుచిహరలేహ్యము

మూ. స్విన్నం నిర్హస్థబదరం గాళితం సగుడోషణమ్. ౨౦౦
ధూపితం వాసితం చాపి లిహ్యాదరుచనుత్తయే,

వ్యా. రేగుపండ్లను ఉదకముపోసి యుడకబెట్టి రసముపిండి తొక్కుతీసి యూరస మున బెల్లమును పిప్పళ్లనుజేర్చి వడగట్టి సుగంధద్రవ్యములచే ధూపముచేసి వాసనకలిగించి లేహ్యపక్వముజేసి సేవించినచో నరోచకము పోవును.

సన్తర్పణము

మూ. ద్రాక్షాదాడిమఖర్జూరమృదితామ్బుసశర్కరమ్. ౨౦౧
సలాజచూర్ణమథ్వాజ్యం సన్తర్పణముదాహృతమ్,

వ్యా. ద్రాక్షపండు, దానిమ్మవిత్తులు, ఖర్జూరపుపండు, వీనినన్నిటిని నీళ్లలో కలిపి మర్దించి ఆరసమున చక్కెరను, వేలాలపిండిని, లేసెను, నేతిని కలిపి సేవించినచో నయ్యది సంతర్పణమగు. (ఇంద్రియాదుల వాప్యాయత నొందించి శ్రమమును పోగొట్టునని భావము.)

పంచసారపానకము

మూ. ద్రాక్షామధూకఖర్జూరకాశ్మర్యైస్సపరూషకైః. ౨౦౨
తుల్యాంశైః కల్పితం పూతం శీతం కర్పూరవాసితమ్,
పానకం పఞ్చసారాఖ్యం దాహతృష్ణానివర్తకమ్. ౨౦3

వ్యా. ద్రాక్షపండు, ఇప్పపువ్వులు, ఖర్జూరపుపండు, గుమ్మడు, ఈతపండ్లు వీనిని సమభాగములుగగుర్చి యుదకములో వైచి, యొకింతసేపు నానబెట్టి చక్కగ మర్దనము చేసి వడగట్టి, అందు పచ్చకప్పురమును వాసనకై చేర్చి వాసెనగట్టి చల్లబడున ట్లుంచిన నయ్యది పంచసారపానక మనబడును. ఇయ్యది తాపమును దప్పిని నివర్తింపజేయును.

మరియు ఫృక్షము, పిప్పలి, పచ్చకర్పూరము, లేసె, చక్కెర, ఈయైదిటిని జేర్చి సిద్ధముచేయబడినపాలు పంచసారపానక మని కొందరు చెప్పెదరు. పైజెప్పినపానకములను క్రొత్తదియగు మట్టిమఠలోబోసి కలిగొట్టపువ్వులను పచ్చకర్పూరమును జేర్చి వాసెనగట్టి యుంచిన చల్లగ నుండును.

ఉదమన్థము

మూ. సక్తవస్సర్పిషాయుక్తాః శీతవారిప్లుతాశ్చ...,
నాత్యచ్ఛోదమన్థాస్స్యుః మన్థాః ఫలరసైః స్మృతాశ్చ. ౨౦౪

వ్యా. సత్తుపిండియందు నెయ్యి కలిపి చల్లనినీళ్లలో కలియబెట్టి మిక్కిలి లేటుగాక కొంచెము చిక్కగ నుండునది ఉదమంథ మనబడును. అట్టి సత్తుపిండిలో పండ్లరసమును కలిపినచో నయ్యది కేవలము మంథ మనబడును.

కాండాకి

మూ. మూలసస్యపళాశాద్యైః కాణ్డాకీవటకక్రియా.

వ్యా. ములగింగడ్డలు ఆవకూర మున్నగువానినిగుర్చి చేయబడినపడియములు కాండాకి యనబడును.

క్షీరపాకోదమంథము

మూ. నారికేళపరిక్షోదాత్ క్షీరమున్నామ్బుమర్దితాత్. ౨౦౫
క్షీరం కపిత్థపేశీచ పక్వం పృష్ట్యం సశర్కరమ్,

క్షీరపాకోదమస్థోఽయం క్షీప్త్వాక్షీరావశేషితమ్. ౨౦౬

వ్యా. టెంకాయలో వేడినీళ్లుపోసి మెత్తగ నూరి పిడిచినచో టెంకాయపాలు వచ్చును. వెలగపండులో నీళ్లుపోసి మర్దించి యూరసమును పైజెప్పిన టెంకాయపాలతో కలిపి శర్కరనుకూర్చి అందు పాలుపోసి పాలుమాత్రము మిగులునట్లు క్షీరపాకవిధిగ కాచిన నయ్యది క్షీరపాకోదమస్థమని చెప్పబడును.

క్షీరపాకభేదములు

మూ. కాస్తపాత్రే స్థితం క్షీరం తద్రసాయనముత్తమమ్,
తచ్చార్ధశేషం పేయం స్యాత్ లేహ్యం త్ర్యంశావశేషితమ్.
పాదావశిష్టం పిణ్డం స్యాత్ శర్కరాప్తాంశశేషితమ్,

వ్యా. పైజెప్పినప్రకారము పక్వముచేయబడినక్షీరమును కాంస్యలోహముచే చేయ బడినపాత్రములో నుంచిన నయ్యది మిక్కిలి రసాయనముగ నుండును (జరావ్యాధిహర మని భావము). అట్టిపాలు సగము ఇగురునట్లు కాచిన నయ్యది పేయ మనబడును. మూడవపాలు మిగులునట్లు కాచిన నయ్యది లేహ్యము (నాలుకతో నాకదగినది) అన బడును. నాల్గవపాలు మిగులునట్లుకాచినచో నయ్యది పిండము (ముద్ద) అనబడును. ఎని మిదపభాగము మిగులునట్లుకాచిన నయ్యది చక్కెర యగును.

పెరుగును పేరబెట్టువిధము

మూ. అర్ధస్థమిాషత్తక్రం తత్ మాతులుఙ్గఫలే(రసే)నవా. ౨౦౦
శీతయాహాధృతం కుమ్భే నూతనే రాగయుక్తయే,
చిత్రకాక్షిత్వచాయుక్తే ప్రణిధాయాధమజ్జభిః. ౨౦౯
కపిత్థస్య సుపక్వస్య షడ్భిర్భాగైర్భవేద్యది,
పత్థ్యం చోర్ధ్వం తతః కాలాత్ అత్యమ్లం స్యాదధస్తతః. ౨౧౦
దధ్యవస్థామసంప్రాప్య దుగ్ధావస్థామతత్యయత్,
అన్తరావర్తివిజ్ఞేయం మన్దకం తద్విషోపమమ్. ౨౧౧

వ్యా. పాలను సగభాగము మిగులునట్లు కాచి చల్లనైనపిదప మజ్జిగనైనను లేక మాదీఫలరసమునైన కొంచెముగ నాపాలలో తోడుపెట్టి, కొత్తకుండలోభాగమున చిత్ర మూలము వేరుపట్టను మెత్తగనూరి పూసి యెండబెట్టి యాకుండలో పైజెప్పినపాలను పోసి, అందు చక్కగ పండిన వెలగపండును కలిపి పడిలముగ మూసి యారుఝాములకాల ముంచిన నయ్యది చక్కగ పేరి పెరుగుగ నగును. ఆరుఝాములకన్న నధికకాలముంచి నచో మిక్కిలి పులియును. కావున ఆరుఝాములకాలమువర ఉంచబడిన పెరుగు మిక్కిలి

పథ్యకరముగ నుండును. ఆరుజాములకు ముందు పెరుగురూపమునొందక పాలరూపమున మారి మధ్యమావస్థ నుండునది మన్దక మనబడును. అయ్యది విషతుల్యమై యపథ్యముగ నుండును.

తక్రభేదములు, వానిగుణము

మూ. మన్థేన మథితాద్దధ్నో నవనీతం తతో హరేత్,
మజ్జకామథితం చేలాశీతం కర్పూరధూపితమ్. ౨౧౬
విశ్వకైడర్యసిన్ధూత్థైః ఆసుతం తక్రమగ్నికృత్,
ధూపితం వాగ్గుజీరాభ్యాం ఆర్ద్రికక్షోదమిశ్రితమ్. ౨౧౩
ఏలాసైన్ధవచూర్ణాఢ్యం రోచనం దీపనంచ తత్,

వ్యా. పైపేర్కొనవిధముగ పేరబెట్టిన పెరుగును కవ్వముతో (నీళ్లు కలపక) చిలికి వెన్న వెలువరుచును. ఇయ్యది 'మజ్జిక, మథితము'అని చెప్పబడును. దీనిని వస్త్రగళితముచేసి చల్లగ నుండునటులుంచి పచ్చ కర్పూరముచే వాసనగల్గించి అందు తుంచిన, కాయఫలమును సైంధవలవణమును పొడిచేసి కలిపి పూర్వమెట్టిన నమ్మది జాతరాగ్నిని వృద్ధినొందించును మరియు పైపేర్కొనవిధముగ చిలుకబడినమజ్జిగలో ఆల్లమును నూరి కలిపి, ఇంగువ, జీలకర్ర ఈరెంటిని తిరుగబోతబెట్టి వీలుకులకు సైంధవలవణమును పొడిచేసి కలిపిన నట్టిమజ్జిగ రుచిని బుట్టించును. అగ్నిని దీపింపజేయును.

వెన్నకాచి నేయిచేయువిధము

మూ. నవనీతం నవంధౌతం సుపక్వం మృదునాగ్నినా. ౨౧౪
పల్లవైః కాసమర్దస్య తామ్బూలీ శతపుష్పయోః,
గోధూమబీజైరథవా ప్రత్యగ్రం జాయతే ఘృతమ్. ౨౧౫
ఘనవస్త్రపరిస్రావైః క్షుద్రజన్త్వభిరక్షణమ్,

వ్యా. పైపేర్కొనవిధముగ పెరుగును చిలికి వెలిదీయబడినవెన్నను శుభ్రమైన నీళ్లతో నిర్మలముగ కడిగి సూక్ష్మమైన యగ్నిజ్వాలచే కాచి అందు కవెందాపచిగుళ్లను, లేతతమలపాకులను, సదాపచిగుళ్లను వేసి చక్కగ కాచవలెను. లేక గోధుమగింజలనైన వేసి కాచవలెను. అటు కాచినచో నెయ్యి యగును. అట్టి నేతిని దట్టముగ నుండు గుడ్డనై వడగట్టి చిన్నసన్ననిపురుగులు అందు చేరనీయక కదిలముగ నుంచి కాపాడవలెను.

నీటిని శుభ్రపరచువిధము

మూ. వ్యాపన్నస్యామ్బుసః కుర్వాత్ అగ్న్యర్కాయసపిణ్డకైః. ౨౧౬
ఖదిరాఙ్గారదగ్ధేన తపనం కర్పరేణవా,

పర్ణిమూలబిస్వగ్ధి ముక్తాకతకశైవలైః. ౨౧౬
వస్త్రగోమేళనాభ్యాం వా కారయేత్తత్ప్రసాదనమ్,
ప్రవాతే స్థాపయేదమ్బునిక్షేపేత్తత్ర వాలుకాః. ౨౧౭
యష్టిభిర్భ్రామయేచ్ఛుభ్రం వ్యజనైర్వీజయేన్మృదు,
వస్త్రేణాభ్యుద్ధరేదఫ్ననిక్షేపదనలమ్బయేత్. ౨౧౮
శిక్యాయాంచేలిసలిలం జాయతే లఘుశీతలమ్,

వ్యా. త్రాగవలసిననీళ్లు చెడుగాలి మున్నగుకారణములచే చెడియుండెనేని అట్టి నీళ్లను నిప్పుతో కాచి యొండలో బెట్టి పిదప ఇరుపముద్దను నిప్పున కాల్చి నీళ్లలో ముంచ వలెను. లేక మట్టిమూకుడును చుండ్రకొయ్యనిప్పులో నెట్లగ కాల్చి యానీటిలో నుంచ వలెను. పిదప పర్ణిమూలము (గ్రంథికవిశేషము), తామరదుంపలు, ముత్యములు, చిల్లగింజ, పాచితీగెలు అనునీద్రవ్యములనుంచి, గుడ్డచేత వడగట్టి యానీటిని శుభ్రముగ జేయ నగును. పిమ్మట నాతేటనీటిని మట్టికుండలో బోసి నిరాటంకముగ గాలివీచుప్రదేశమున యిసుకబోసి దానిపై నీటికుండ నునిచి గట్టులతో నీళ్లను బిరబిర త్రిప్పుచు వీపనలచే మెల మెల్లగ వీవనగును. ఆనీళ్లను గుడ్డచే పలుమారు పైకెత్తి విడువవలెను. పిదప కొంతసేపు నీటికుండను నీళ్లలో నుంచవలెను. పిమ్మట ఉట్టియందుంచి వ్రేలాడగట్టవలెను. ఇట్టి సంస్కారమును జేసినచో జలము నిర్దుష్టమై శుభ్రమగును. మిక్కిలి తేలికయై చల్లగ నుండును.

ఉదకమును పరిమళింపజేయుసంస్కారము

మూ. చన్దనవాలకకుష్ఠైః క్రమవృద్ధైః పారిభాష్యత్రుటిసైవ్యైః. ౨౨౦
త్రిభిరుత్తరైశ్చవిహితైః సలిలానీతసురభయస్త్యభయే,
కుష్ఠకేసరపత్రైలా చూర్ణకేతకవాసితమ్. ౨౨౧
దివ్యగన్ధం భవేద్వారిమోహితాళికదమ్బకమ్,
పుష్పాణి జాతిపున్నాగవాసన్తి వకుళాదయః. ౨౨౨
మజ్జర్యశ్చామ్రఖర్జూరపుష్పాణి జలవాసనే.

వ్యా. శ్రీగన్ధము, కురువేరు, చంగల్వకోష్టు, పారిభాష్యము ( ) ఏలకికాయలు, పట్టివేళ్లు ఇందులో మూడేసి యొక్కొకనుగంధగణము వీనిని యొకదాని కన్న నొకదానిని రెట్టింత లుండునట్లుగూర్చి నీళ్లలో నుంచినచో నీరెండుగణములును నీటిని పరిమళింపజేయును. మరియు చంగల్వకోష్టు, నాగకేసరములు, ఆకశత్రి, ఏలకి

కాయలు వీనిచూర్ణమును చేతను, మొగలిపుష్పములచేతను పరిమళీకరింపబడిన జలము గుమ్మెద లనుకూడ భ్రమింపజేయగలిగిన దివ్యపరిమళము కల్గియుండును. మరియు జాజిపువ్వులు, పొన్నపువ్వులు, పాదిరిపువ్వులు పొగడపువ్వులు మున్నగునుగంధకుసుమంబులును, మామిడి పూగొత్తులును, ఖర్జూర పుపూగొత్తులును, వానిపుష్పములును జలమునకు పరిమళమును కల్గించును. కావున అట్టిసుగంధద్రవ్యములచేతను, సుగంధకుసుమములచేతను జలమునకు వాసన గల్గించి త్రాగుట కుపయోగింపదగు నని భావము.

జలపానముసేయువిధము

మూ. శ్లక్ష్ణైః ప్రవాళరుచిరైః పరమృత్పవిత్రైః
లోష్టాశ్మఘృష్టజలధౌతఖరాంశుతల్పైః
సద్భద్రశైలగుడకేసరపుష్కరైలా
లాభోతమాలతగరాగరుదత్తధూపైః. ౨౨౩
విన్యస్తగన్ధకుసుమైః కరకైర్మనోజ్ఞైః
నాళైః కషాయవిశదైరపిచర్మపాత్రైః
వస్త్రావకుణ్ఠనయుతైః భృశమమ్బుశీతం
సేవేత హేమచషకేనబిసేనశుక్త్యా. ౨౨౪
ఏవం కల్పితమాహారం భోక్తుకామః పిబేజ్జలమ్,
ససైన్ధవం శృతం దివ్యవరాళవ్యోషచిత్రకైః. ౨౨౫

వ్యా. నున్నని పవడములవలె రమ్యములైయుండునట్లు మంచిమట్టితో జేయబడిన గొరిగెముంతల (ఒకప్రక్కనీళ్లుబైటవెడలించుటకు దగునట్లు రంధ్రముగల మట్టిపాత్రల)ను మట్టిపెళ్లలను సన్ననిరాళ్లను నీళ్లనుబోసి చక్కగ తోమి నీళ్లతో శుభ్రముగ కడిగి యెండ నెండించి, తేనె నూనె బెల్లము నాగకేసరములు పుష్కరమూలము ఏలకులు లక్కకానుగ ఆకుగ్రంథితగరము అగరు అను నీద్రవ్యములగూర్చి పొగబట్టి, అందు పరిమళించుపుష్పము లను వైచి సంస్కారముచేయబడిన యాగొరిగెముంతలయంతైనను, తామరకాడలు మున్నగుపగరువస్తువులచే సంస్కరింపబడిన చర్మపాత్రములయంతైనను, వైద్యోక్తినరీతిగ సంస్కరింపబడిన జలము నునిచి, దానిపైని వస్త్రముచే మూసి, మిక్కిలి చల్లనైన యాజల మును బంగరుపాత్రముచే త్రాగవలెను. లేక గొరిగెకుండుబంధిమున తామరకాడతైనను గొట్టమునైనను బెట్టి నోటిచే నీళ్లను పీల్చి త్రాగనగును. లేక ముత్తెపుచిప్పలచే నానీటిని గ్రహించి త్రాగవలెను. ఇత్తెఱంగున సంస్కారవిశేషములచే గల్పింపబడినశుద్ధజలమును భోజనసమయమునందు లవంగపుమొగ్గలును త్రికటుకములును చిత్రమూలమును కొంచెము సైంధవమును గూర్చి కాచబడినజలమును త్రాగవలెను.

భోజనయోగ్యకాలము

మూ. విసృజ్యైవ విణ్మూత్రే హృదయసవిమలే దోషే స్వస్థగే
విశుద్ధే చోద్గారేష్వపగతేషు వాతేష్వనుసరతి,
అథాగ్నావుద్రిక్తే విశదకరణే దేహే చ సులఘౌ
ప్రయుఞ్జీతాహారం విధినియమితం కాలస్సహితమతః ౨౨౬

వ్యా. మలమూత్రములు విసర్జించి, హృదయము నిర్మలమైవాతాదిదోషములు తమతమస్థానములందు నిలుకడగా, ఆమరససంబంధము లేక త్రేపులు శుద్ధముగ వెడలుచుండ, ఆకలి కల్గియుండగ, వాతమనులోమముగ సంచరించుచుండగ, జఠరాగ్ని ప్రజ్వలించి యాహారమును జీర్ణింపజేయ సమర్థముగ నుండగ చక్షురాదీంద్రియములు వానివాని వ్యాపారములయందు సమర్థములై నిర్మలములుగ నుండగ, శరీరము మిక్కిలి చులకనగా నుండగ, నాహారము నుపయోగింపవలెను. ఆట్టి యాహారము శాస్త్రోక్తపద్ధతి ననుసరించి యుండవలెను. పైచెప్పినలక్షణములు గల్గియుండుసమయము ఆహారమును భుజించుటకు దగినది.

భోజననియమము

మూ. కాలే పాత్యంశుచిహితం స్నిగ్ధోష్ణం లఘు తన్మనాక్,
షడ్రసం మధురప్రాయం నాతిద్రుతవిలమ్బితమ్. ౨౨౭
స్నాతశ్శుద్ధాభి విక్తస్థో ధాతపాదకరాననః,
తర్పయిత్వా పిత్ర్యాన్ దేవాన్ అతిథీన్ బాలకాన్ గురూన్.
ప్రత్యవేక్ష్య తిరశ్చోపి ప్రతిపన్నపరిగ్రహాన్,
సమీక్ష్య సమ్యగాత్మానం అనిన్దన్నభ్యవహరేత్. ౨౨౮
ఇష్టమిష్టైస్సహాశ్నీయాత్ శుచిభక్తజనాహృతమ్,

వ్యా. మనుజుడు విధ్యుక్తప్రకారము స్నానముచేసి, మిక్కిలి యాకలికల్గి భోజనమునం దిష్టముపొడమియుండగ, కాళ్లుసేతులుకడిగికొని యేకాంతస్థలమున గూర్చుండి, ఆహారపదార్థముల నిందసేయక, మాటలాడక, పితృదేవతలను దేవతలను అతిథులను శిశువులను ఆచార్యులను అన్నాదులచే దృప్తినందించి, తాను పెంచుచుండుపశువులు గుఱ్ఱములు పశువులు మొదలగుతిర్యగ్జంతువులకును తగునాహారం బిడి, వానిసాఖ్యం బారసి, తనమనసు కింపైనదియు, ద్రవప్రాయంబును, పరిశుద్ధులై తనయందు ప్రీతిగలవారిచే దేబడినదియు, తనకు హితకరంబును, పరిశుద్ధంబును, తృణకేశాదులచే దుష్టము కానిదియు, సుఖోష్ణంబును, లఘువును, మధురాదిషడ్రసములతోగూడినదియు, అందును

ముఖ్యముగ మధురరసప్రధానంబును నగు నాహారమును, తనశరీరమున కానుకూల్యము నాలోచించి, తనకిష్టులగువారింగూడి పైజెప్పినవిధియుక్తాహారకాలమున భుజింపవలెను. మరియు నతివిళంబముగనైనను అతిశీఘ్రముగనైనను భుజింపక, యథాసావకాశముగ నట్టియాహారపదార్థములయందు మనసు నిలిపి భుజించవలెను.

భుజింపదగనియాహారము

మూ. భోజనం తృణకేశాదిజుష్టమున్మిశ్రకృతం పునః. ౨౩౦
శాకావరాన్న భూయిష్ఠం అత్యుష్ణలవణం త్యజేత్,

వ్యా. గడ్డిపోచలు వెండ్రుకలు ఈగెలు మున్నగుజంతువులు మున్నగువానితో గూడినదియు, పక్వముచేసి చల్లారినపిదప మరల నగ్నిసంబంధముచే వేడిగ జేయబడినదియు, మిక్కిలి తక్కువగ జేర్చబడినకూరలు వ్యంజనములు కల్గినదియు, లేక శాకాదుల మిక్కిలి యధికముగ గూర్చినదియు, మిక్కిలి యుష్ణంబును మితిమీరినలవణము కల్గినదియునగు భోజనము హితముకాదు. కావున పైజెప్పినయాహారమును భుజింపందగదు.

కిలాటాదిశీలననిషేధము

మూ. కిలాటకధికూర్చికాక్షౌరశుక్తామచూలకమ్. ౨౩౧
కృశశుష్కవరాహావిగోమత్స్యమహిషామిషమ్,
మాషనిష్పావశాలూకబిసపిష్టవిరూఢకమ్. ౨౩౨
శుష్కశాకాని యవకాఫాణితంచ నశీలయేమ్,

వ్యా. కిలాటము, పెరుగు, కూర్చిక (జున్ను), క్షౌరము, శుక్తము, పచ్చిముల్లంగి, కృశించినజంతువులమాంసము, ఎండినమాంసము, పంది గొట్టె ఆవు చేపలు దున్నపోతుఅను నీజంతువులమాంసంబులు, మినుములు, అరుములు, తామరదుంపలు, తామరకాడలు, పిండితోజేయబడినపదార్థములు, ఎండినశాకములు, యవశాకము, ఫాణితము (చక్కెర పాకము) అను నీపదార్థములను విశేషముగ ప్రతిదినంబును అలవాటుగ భుజింపందగదు.

ఇచ్చట "శీలయేత్" అనుపదమునకు ప్రతిదినము అలవాటుచేయుట యని యర్థము కావున పైజెప్పినపదార్థములను ప్రతిదినంబును నిరంతరముగ నుపయోగింపం జనదు గాని అప్పుడప్పుడును ఒకానొకసమయమున నుపయోగించుట నిషిద్ధముకాదని భావము.

స్వస్థతయందు సేవింపదగినపదార్థములు

మూ. శీలయేచ్ఛాలి గోధూమయవపాష్టికజాఙ్గలమ్. ౨౩౩
పథ్యామలకమృద్వీకాపటోలీ ముద్గశర్కరాః,

ఘృతం దివ్యోదకం క్షీరం క్షౌద్రం దాడిమసైన్ధవమ్. ౩౩౪
స్వాస్థ్యానువృత్తికృద్యచ్చ రోగోచ్ఛేదకరం చ యత్,

వ్యా. రాజనంపుధాన్యము, గోధుమలు, యవలు, ఆరువదినాళ్లసంబావులు, జాంగలమాంసము, కరకకాయలు, ఉసిరికకాయలు, ద్రాక్షపండు, పొట్లకాయలు, పెసలు, పంచదార, నెయ్యి, పాలు, క్షౌద్రము (చిట్టీగెలచే గూర్చబడినకపిలవర్ణముగల తేనె), దివ్యోదకము (వర్షధారలనుండి క్రింపడక మునుపు నడమనే గ్రహింపబడిన జలము) దానిమ్మపండ్లు, సైంధవలవణము వీనిని ప్రతిదినంబును విడువక యుపయోగింప నగును. మరియు శరీరస్వస్థతను కాపాడునట్టి (ఆయూబ్బుతువుల కనుగుణముగ నియమింప బడిన) పదార్థములను, అన్నపానాదులను రోగహారములగు నేలవేము మున్నగుద్రవ్య ములను విశేషముగ నుపయోగించవలెను.

మరియు "త్రిఫలాం మధుసర్పిర్భ్యాం నిశి నేత్రబలాయచ" అను వాగ్భట వచనప్రకారము నేత్రములకు బలముకల్గుటకై త్రిఫలచూర్ణమును నేతిలోను తేనెలోను కలిపి ప్రతిదినము రాత్రులయం దుపయోగించవలెనని తెలిసెడి.

క్షీరాదిపానయోగ్యపాత్రలు

మూ. అథ శుష్కప్రదిగ్ధాని పయశ్చోష్ణం హిరణ్మయే. ౩౩౫
పేయం మాంసరసం యూషాః వ్యఞ్జనానిచ రాజతే,
ఖడకామ్బలికాః కాంస్యపాత్రే పర్పటకానిచ. ౩౩౬
వజ్రవైడూర్యపాత్రేషు రాగషాడబటుండుకాః,
ఘృతం కాలాయసే దద్యా తామ్రపాత్రే హిమం పయః. ౩౩౭
పానీయం పానకం మద్యం మృణ్మయే కాచ్చనేఽపివా,
కారస్పటికపాత్రేషు భక్ష్యాః పర్ణపుటేషు తు. ౩౩౮
దీపనం విమలస్థాల్యాం సువిస్తీర్ణే మనోరమే,
భక్ష్యాం స్తు దక్షిణే పార్శ్వే ముఖోద్ఘర్షేణ పిణ్డికాః
లేహ్యా వేయాదికం చాన్యత్ తన్మధ్యే వినివేశ్యచ,

వ్యా. శుష్కపదార్థములను, చిక్కగనుండు ద్రవపదార్థములను, వేడిపాలను బంగరుపాత్రలలో నుంచి సేవింపనగును. మాంసరసమును, యూషములను, వ్యంజన ములను వెండిపాత్రలతో త్రాగవలెను. ఖడయూషములను, కాంబలికములను, పర్ప టకము (అప్పడము)లను కంచుపాత్రలలో సేవింపనగును. రాగములు, షాడబములు,

టుండుకములు, అనుపానకములను వజ్రవైడూర్యపాత్రలతో సేవింపనగును. నేతిని ఇనుప పాత్రలలోను, చల్లనినీటిని తామ్రపాత్రలలోను ఉంచి యుపయోగింపనగును. పానకమును మద్యమును మట్టిపాత్రయందైనను బంగరుపాత్రయందైన నునిచి త్రాగవలెను. భక్ష్యములను నిక్షడిపాత్రలయందైనను, స్ఫటికపాత్రలయందైన నునిచి ఆహుదొప్పల యందైన నునిచి యుపయోగింపనగును. అగ్నిని దీపింపజేయుపదార్థములను విమలమను లోహముయొక్క విశాలరమ్యపాత్రలయం దుంచవలెను. మరియు భక్ష్యములను దక్షిణ పార్శ్వమున నోటనుంచుకొని నమలి తినవలెను. ముద్దగనుండుపదార్థములను నోటితో జుట్టి తినవలెను. లేహ్యములను పేయములను నోటిమధ్యమున నుంచుకొని భుజింపనగును.

బిసాదిపదార్థములభుజించుక్రమము

మూ. బిసేక్షుమోచచో చామ్రమోదకోత్కారికాదికమ్. ౨౪౦

అద్యాద్ద్రవ్యం గురుస్నిగ్ధం స్వాదుమన్దం స్థిరం పురః,
విపరీతమతశ్చాన్తే మధ్యేఽమ్లలవణోత్కటమ్. ౨౪౧

వ్యా. గురుత్వంబును స్నిగ్ధత్వంబును మాధుర్యంబును స్థిరత్వంబును మాన్ద్యమును కల్గిన తామరకాడలు, చెరకు, ఆరటి, మామిడి, కుడుములు, ఉండ్రాళ్లు మున్నగుపదార్థములను భోజనసమయమున తొలుదొలుత భుజింపవలెను. పైజెప్పినగుణములకు విరుద్ధములైనలఘుత్వము, రూక్షగుణము, తీక్ష్ణగుణము, కటురసము సరగుణమును కల్గినపదార్థములను భోజనాంతమున భుజింపనగును.

మరియు పులుపును ఉప్పును ప్రధానముగ కలపదార్థములను భోజనమధ్యమున భుజింపవలెను. "కటుం లవణమమ్లం వా పూర్వమాహారమాహరేత్, ఆహారో మధురో హ్యగ్రే గురువిష్టభ్యజీర్యతి" అని ఖరనాదవచన మున్నది. కారముగాని ఉప్పగగాని లేక పుల్లగగాని యుండుపదార్థములను తొలుత భుజించవలెను. అటుగాక మధురాహారమును గురుపదార్థములను తొలుత భుజించినచో నవి స్రోతస్సులను బంధించి విదాహాపస్థనొంది పిదప జీర్ణించును అని యర్థము. ఈవాక్యమునకును పైజెప్పినమూలవాక్యమున జెప్పినపద్ధతికిని పరస్పరము విరుద్ధముగ నున్నది. ఇట్టిభేదములు దేశభేదము, దేవతత్వభేదము మున్నగువాని ననుసరించి యేర్పడినట్లు తోచెడి. ముఖ్యముగ ఖరనాదనియమమే యుక్తమును లోకమునం దలవాటును సైయున్న దని తోచెడి.

కొన్నిభోజనీయములు

మూ. నపక్వమిశ్రితమన్యత్ర మాంసాద్భక్ష్యోపదంశతః,
నాశేషం సర్పిషః క్షీరదధిమధ్వమ్బుశుక్తతః. ౨౪౨

భోజనాదిషు మధ్యేషు నిత్యమాహులకం హితం,

వ్యా. పర్యుషితమైన (ఒక అహోరాత్రకాలమునకు అధికముగ నుంచబడిన) యాహారపదార్థమును భుజింపరాదు. (పక్వముచేయబడినయన్నమును వ్యంజనాదులను ఒక దినమునకంటె నధికకాల ముంచిన నయ్యది పర్యుషిత మనబడును. అట్టిపర్యుషితమును భుజింప దగ దని యర్థము). మాంసము, భక్ష్యములు, ఉపదంశములు (ఊరగాయలు మున్నగునవి) ఇవిమాత్రము పర్యుషితములైనను భోజనమున కర్హములు. మరియం నెయ్యి, పాలు, పెరుగు, తేనె, నీళ్లు, శుక్తము, ఇవిదక్క తక్కినభోజనపదార్థములను నిశ్శేషముగ భుజింపదగదు. (నెయ్యి మున్నగువానినిమాత్రము భోజనపాత్రములో నుంచుకొన్నదానిని మిగులనీయక నిశ్శేషముగ భుజించవలె నని భావము. మరియు భోజనప్రారంభమునను భోజనమధ్యమునను ఉపరికకాయలతో జేయబడినపచ్చడి మున్నగువానిని ఉపయోగింప నగును. ఉపరికకాయలనుమాత్రము ప్రతిదినంబు నుపయోగింపదగును.

ఆహారపరిమాణము

మూ. గురూణాం మధ్యసౌహిత్యం లఘూనాం నాతితృప్తతా,
అన్నేన కుక్షేర్ద్వావంశౌ పానే నైకం ప్రపూరయేత్. ౨౪3
ఆశ్రయంపవనాదీనాం చతుర్థమవశేషయేత్,

వ్యా. గురుపదార్థములకు అర్ధతృప్తికలుగునంత భుజించుట తగినపరిమాణము. లఘువుగ నుండుపదార్థములకు కొంచెము తక్కువగ తృప్తికల్గునట్లు భుజించుట తగిన పరిమాణము. మరియు భుజించునపుడు ఉదరమునొక్క రెండుభాగములను ఆహారపదార్థములగు నన్నాదులచేతను, ఒకభాగము నుదకముచేతను నిండింపవలెను. కుక్షిలో నాలవభాగమును వాతాదులు సంచరించునిమిత్తము కాలిగా నుంచవలెను. ఇదియే ఆహారపరిమాణము.

మరియు భుజించునపుడు ఒక్కొక్కవ్యంజనమును భుజించునప్పుడును నీళ్ల నొక గ్రుక్కెడుత్రాగి కంఠశుద్ధిజేసికొనుచుండవలెను. అటుచేసినయెడ ఆయావ్యంజనము యొక్కరుచి స్ఫుటముగ గానవచ్చి రుచికరమగును. ఈవిషయమును సుశ్రుతాచార్యులిట్లు లుపదేశించి. "ప్రక్షాళయేదద్భిరాస్యం భుజ్యానశ్చ ముహుర్ముహుః, విశుద్ధే రసనే తస్మై రోచతేఽన్నమపూర్వవత్."

హీనాతిమాత్రాదినిషేధము

మూ. హీనాతిమాత్రమశనం అత్యమ్బువిషమాశనమ్. ౨౪౪
విరుద్ధావత్సమశనం త్యజేదధ్యశనం తథా,

వ్యా. హీనమాత్రగా (తాను భుజించవలసినపరిమాణమునకు తక్కువగా) భుజించినను, అతిమాత్రముగ (తాను భుజించుపరిమితికన్న నధికముగ) భుజించినను, అధికముగ

పీర్లతోగూడి భుజించినను, విషమాశనంబును, విరుద్ధాశనంబును, సమశనంబును, అధ్యశనంబును, ఇనియన్నియు నానేకరోగముల గల్గించును కావున పీనినన్నిటిని విడువవలెను.

మరియు హీనమాత్రాతిమాత్రభోజనమున గల్గువైపరీత్యము వాగ్భటాచార్యులచే నిట్లుపదేశింపబడియె. "భోజనం హీనమాత్రం తు నబలోపచయాజసే, సర్వేషాం వాతరోగాణాం హేతుతాంచ ప్రపద్యతే, అతిమాత్రం పునస్సర్వా నాశుదోషా ప్రకోపయేత్." తక్కువపరిమాణముగ భుజించినచో శరీరమునకు పుష్టిని ఓజస్సును కల్గింపదు. పలుదెరంగులైనవాతరోగములను కల్గించును. మితిమీరి భుజించినచో త్రిదోషములను అతిశీఘ్రముగ ప్రకోపించును అని యర్థము. ఇట్టిదోషములు సంభవించును కావున న్యూనాధికపరిమాణములేక "గురూణా మర్థసాహిత్యం" ఇత్యాదివాక్యములచే వైద్యులెప్పిన నియతప్రమాణముగ భుజింపవగునని భావము. మరియు ఎంతపరిమాణముతోభుజించి మనుజునకు సుఖముగ జీర్ణమై రోగముల గల్గింపకుండునో అయ్యది యాహారమునకు ముఖ్యప్రమాణము. ఈవిషయమును వాగ్భటాచార్యుడు "మాత్రాప్రమాణం నిర్దిష్టం సుఖం యావద్ధిజీర్యతి" అని యుపదేశించెను.

మరియు సమశన-అధ్యశన-విషమాశనముల లక్షణంబును, వానిచేగల్గువైపరీత్యంబును వాగ్భటాచార్యులచే నిట్లు చెప్పబడియె:—"మిశ్రం పథ్యమపథ్యం చ భుక్తం సమశనం స్మృతమ్, విద్యాదద్ధ్యశనం భూయోభుక్తస్యోపరిభోజనమ్, అకాలే బహుచాల్పం వా భుక్తం తు విషమాశనమ్, త్రీణ్యప్యేతానిమృత్యుంవా ఘోరాన్ వ్యాధీన్ సృజన్తివా" పథ్యకరమ్మైన శాలిధాన్యము మున్నగువానిని, అపథ్యములగుయవకము మున్నగువానిని ఒకటిగగూర్చి భుజించుట సమశనము. భుక్తిగ భుజించినయాహారము జీర్ణముగాకమునుపే తోడనే మరల భుజించుట యధ్యశనము. అకాలమునందు భుజించినను అధికముగ భుజించినను మిక్కిలి స్వల్పముగ భుజించినను విషమాశనము. ఈమూడువిధములైన యాహారం బులును మరణమునైనను మిక్కిలి క్రూరములగుగుల్మాదిరోగములనైనను తప్పక కలిగించును అని యర్థము.

మరియు భోజననియమమును "సాయం ప్రాతర్మనుష్యాణాం భోజనం విధినిర్మితమ్" అని వ్యాసులు చెప్పియున్నారు. మనుజులు ఉదయమునను సాయంకాలమునను (పగలు రాత్రి) రెండుమార్లు భుజించుట విధివిహితమని వైవాక్యముచే దెలియించున్నది కావున నీరెండుపర్యాయములుకాక మరల భుజించుట దుష్టమని భావము. అదియే అధ్యశనము.

విరుద్ధాశనలక్షణము

మూ. యత్పిత్తశ్లేష్మదోషముల్లేశ్య నవారే త్తత్సమాసతః. ౩౮౫

విరుద్ధం తద్ధిధాతూనాం ప్రత్యనీకతయాస్థితమ్,

వ్యా. ఏదైన నొకద్రవ్యము దోషమును వెడెట్టి దానిని హరింపకయే యుండిన నయ్యది సంగ్రహముగ విరుద్ధమని చెప్పబడును. అయ్యది ధాతువులకు విరుద్ధముగ నుండును కావున విరుద్ధాహారమని భావము.

వైజెప్పబడినది విరుద్ధాహారసామాన్యలక్షణము. ఇదిగాక క్షీరమత్స్యాదులు పరస్పర సంయోగముచే విరుద్ధములగును. కావున నవిగూడ విరుద్ధాహారములగును. వివరము క్రింద జూడనగును.

మరియం విరుద్ధాహారమున గలుగురోగములు తంత్రాంతరమున నిట్లు చెప్ప బడినవి:—"విస్ఫోటగుల్మమదవిద్రధిమేహాయక్ష్మలేజోబలస్మృతి మతీన్ద్రియచిత్తనాశమ్. కుర్యాద్విరుద్ధమశనంజ్వరమస్రపిత్తం అష్టౌ గదాంశ్చ మహతో విషవచ్చ మృత్యుమ్." విరుద్ధమైనయాహారమును భుజించినచో స్ఫోటకలు గుల్మము, మత్తాత, విద్రధి, ప్రమేహము, రాజయక్ష్మము, ఆను నీరోగములను గలిగించును. తేజస్సును, బల మును. స్మృతిని, బుద్ధిని, ఇంద్రియములను, చిత్తమును నశింపజేయును. జ్వర మును రక్తపిత్తమును గలిగించును. విషమునుబోలె క్రూరమై వాతరోగము, అశ్మరి, కుష్ఠము, ప్రమేహము, ఉదరము, భగందరము, అర్శస్సు, గ్రహణి, అనునీయెనిమిదిమహా రోగములను కలిగించును. మహావ్యాధులు "వాతవ్యాధ్యశ్మరీకుష్ఠమేహోదరభగన్దరాః అర్శాంసి గ్రహణీశ్చాష్టౌ మహారోగాః ప్రకీర్తితాః" అనువాక్యముచే తంత్రాంతరమున పరిగణనముచేయబడెను.

విరుద్ధాశనమునగలుగురోగములు

మూ. విస్ఫోటశోథమదవిద్రధిగుల్మయక్ష్మ
తేజోబలస్మృతిమతీన్ద్రియచిత్తనాశాన్,
కుర్యాద్విరుద్ధమశనంజ్వరమస్రపిత్తం
అష్టౌదరాణి మహతోవిషతుల్యమృత్యుమ్. 258

వ్యా. స్ఫోటకము, శోథమదము, విద్రధి, గుల్మము, రాజయక్ష్మము, అనునీరోగ ములను; తేజస్సు బలము స్మృతి (జ్ఞాపకశక్తి), బుద్ధి, ఇంద్రియములు, చిత్తము, వీని నాశమును; జ్వరము, రక్తపిత్తము, ఎనిమిదివిధములైన యుదరములు, ఎనిమిదివిధములైన మహారోగములు, అనునీరోగములను విరుద్ధాహారము విషతుల్యమై కలిగించును. ఒకసమయ మున మరణమునుకూడ కలిగించును. (వైకసబరచిన తంత్రాంతరశ్లోకమునకును ఈమూల మునకును కొంచెము భేదము కనబడుచున్నది.)

ద్రవ్యావిరోధమునకు కారణములు

మూ. బలినాం మిథో గుణానాం విషమతయాసమతయాప్యభయథాపి,
సంస్కారాదివశేనత భవతి నిసర్గాదపి విరోధః. ౩౪౭

వ్యా. ద్రవ్యములు కొన్ని తమయందలి ప్రబలమైనగుణసంసర్గముచే పరస్పర విరుద్ధములగు కొన్నివిషమభాగములుగ నొండొంటిగూర్చిన విరుద్ధములగును. కొన్ని సమ భాగములుగ జేర్చిన విరుద్ధములగును. మరికొన్ని సమభాగముగనైనను విషమభాగముగ నైనను ఒండొంటగలసిన విరుద్ధములగును. కొన్నిద్రవ్యములు సంస్కారవిశేషాదులంజేసి విరుద్ధములగును. కొన్నిద్రవ్యములు పైజెప్పినకారణముల నపేక్షింపక స్వభావముచేతనే విరుద్ధములగును.

క్షీరవిరుద్ధములు

మూ. క్షీరం కులుత్థైః పనసేన చ మత్స్యైర్న్యః
తప్తం దధి క్షౌద్రఘృతేచమాషమ్,
వార్యుషితారాత్రిషు సక్తవశ్చ
తోయాన్తరాస్థే యవకాస్తథాచ. ౩౪౮

మత్స్యమాంసగుడధన్వమూలకైః ప్లుష్టమాహారితసేవితంపయః,
శాకజామ్బవసురాసవైశ్చ తత్ మారయత్య బుధమాశు సర్పవత్.
కులుత్థపిణ్యాకదధీనిమాంసమజాజ్గలం లైలుశేషసుమ్లమ్,
కాపోతకం సర్షపతైలభ్రష్టం వల్లూరమాంసం క్షవకంచ మద్యం
ప్రరోహవల్లీ ఫలశుష్కశాకం ఫలం విశేషేణచ రాజజమ్బ్వాః,
రాజించజగ్ధ్వానపి బేత్పయాంసినాద్యాత్పయోభిః నపయశ్చపీత్వా.

వ్యా. పాలను ఉలవలతోనైనను, పనసకాయతోనైనను, మత్స్యములతోనైనను గూర్చి త్రాగదగదు. పెరుగును వేడిగ కాచి యుపయోగింపంజనదు. తేనెను నేతిని కలిపి యుపయోగింప నర్హముకాదు. మాషములను సత్తుపిండిని ఉదకమునందు రాత్రు లుంచి యుపయోగింపగూడదు. యవకములను నడుమనడుము నీట్లత్రాగుచు నుపయో గింపందగదు. మరియు మత్స్యములు, మాంసములు, బెల్లము, ఎండుముల్లంగి, వీనితో గలిసినయాహారముజేసినపిదప పాలను సేవింపందగదు. మరియు శాకములు, నేరేడుపండ్లు, సురామద్యము, అనువానితో దేనితోనైనను కలిపి పాలను సేవింపందగదు. జ్ఞానములేని మనుజుడు పైజెప్పినవానితోగూడ పాలనుజేర్చి సేవించినచో నయ్యది సంసర్గవిరుద్ధ మగుటంజేసి సర్పవిషముబోలె చంపును. మరియు ఉలవలు, తెలికపిండి, పెరుగు, అనూప

మాంసము, తైలము (నువ్వులనూనె), పలుదెరంగులైన పుల్లనిద్రవ్యములు, అవనూనెలో సంస్కరింపబడిన కపోతమాంసము, వల్లూరమాంసము, ఝషకము, మద్యము, మొలకతూర, గుమ్మడికాయ, ఎండుతూరలు, పెద్దనేరేడుపండ్లు, ఆవాలు, ఈపదార్థములను వీనించిన పిదప పాలను త్రాగగూడదు. మరియు పైజెప్పినవానితోగూడ పాలనుజేర్చి యుపయోగించినను, పాలను ద్రాగి పైజెప్పినవాని నుపయోగించినను విరుద్ధమై విషతుల్యమగును.

కొన్నివిరుద్ధాహారములు

మూ. ఉష్ణేన శీతంచ నవం పురాణైః జీర్ణంచ భూరైర్యుగపద్విరుద్ధమ్,
తచ్చోపయుక్తంయదితద్విరుద్ధం ప్రకోపయేత్తత్కఫవాతపిత్తమ్.

వ్యా. ఉష్ణమైనపదార్థముతో చల్లనిపదార్థమును కలిపియు, క్రొత్తవియగు ధాన్యాదులతో ప్రాతవియగు ధాన్యాదులగలిపియు; ముదిరినకాయలు మున్నగువానితో లేతవి యగువానినిగూర్చియు సమకాలమున నుపయోగింపంజనదు. మరియు నుమునుప యోగించిన శీతపదార్థమును, ప్రాతవానినుపయోగించినపిదప క్రొత్తవియగుధాన్యాదు దులను, ముదిరినకాయలు మున్నగువాని నుపయోగించినపిదప లేతవానిని యుపయోగించినచో విరుద్ధమై వాతపిత్తకఫముల మూటిని ప్రకోపింపజేయును కాన నట్లుపయోగింపంజనదని భావము.

క్షీరమిత్రవర్గములు-ఆజీర్ణపదార్థజరణవస్తువులు

మూ. ఖర్జూరామలకసింధూత్థపటోలార్ద్రికనాగరమ్,
హరీతకీంచ క్షీరేణ యద్యశ్నాన్వదుహి షంత్రమాత్. 312
మరిచమధయాశార్ద్రామ్లాభివీతకనాగరం,
శిశిరసలిలేతక్రం స్యాత్పాయసేసతిదుర్జరే
మధితవిజయాకోష్ణా బిసనాళకేస్వరసేప్యుతం
శిశిరసలిలం తాక్ష్యేషు స్యాత్తథా పృథుకేపటుః. 313

వ్యా. కల్కుండ, ఉసిరిక, సైంధవలవణము, పొట్ట, అల్లము, శుంఠి, కరకకాయలు ఇవియన్నియు క్షీరమునకు మిత్రములు. మరియు ఏయేవస్తువు మధురరసంబున శీత వీర్యంబు నగునో అవియన్నియు క్షీరమునకు హితములైయుండును.

మరియు చల్లనివీర్యు జీర్ణముకాకుండినచో మిరియములు, కరకకాయ, నిమ్మకాయ, యము, తానికాయ, శుంఠి ఇవి యుపయోగించినచో జీర్ణమగును. పాయసము జీర్ణము కాకున్నయెడ మజ్జిగ నుపయోగించుటది. తామరకాదలస్వరసమునకు విజయాపత్రమును

మథితముచేసి సుఖోష్ణముగ నుపయోగించునది. లేక నెయ్యి నుపయోగించునది. నెయ్యి చల్లనినీళ్లును, అటుపులు జీర్ణముకానప్పుడు ఉప్పు నుపయోగింపవలెను.

కొన్ని ద్రవ్యములకు విరుపు

మూ. శీతం తోయం థాన్యకం పాయసేస్యాత్
గోధూమే వాత్యుష్ణతక్రంతు ముద్గే,
భార్జ్జే మాషేవైదళేచ ప్రస్తా
నిష్పావేస్యా ద్రామఠం సైన్ధవంచ. ౩౫౪
పిష్టోష్ణామ్బుశీతామ్బుథాన్యామ్లేఽధితేథయా,
శస్యతే మోదకే ముస్తా తక్రే ముస్త్వథయాపునః. ౩౫౫
ఐణేయ మాంసే శుష్కారిమేషకోత్థోఽథవావమిః,
ఆమమూషకమాంసం వా తీక్ష్ణం వా ప్రతిథేషజమ్. ౩౫౬
సపద్మ కేసరశ్శఙ్ఖో జమ్బ్వాముద్గశ్చ భృఙ్గజే,
జలకుక్కుటజేమాంసే శరపుఙ్ఖస్సనాగరః. ౩౫౭
మాంసే కురద్యాభుజగారివల్కం
మూలంతు శిగ్రోః వృకలావమాంసే,
మత్స్యేతు తక్రం వరణస్య పత్రం
శీతోదకం ద్వాంక్షలతాదళంచ. ౩౫౮

వ్యా. పాయసము జీర్ణముకానిచో చల్లనినీళ్లును దనియాలును ఉపయోగించినచో శమించును. గోధుమలు జీర్ణముకానినాడు మిక్కిలి పులిసినమజ్జిగయు నుపయోగింప నగును. మరియు పెసలకు పులిసినమజ్జిగయు, మినుములకును సెనగలకును భారంగియు, ఆనుములకు ఇంగువయు సైంధవలవణంబును, పిండితోజేయబడిన భక్ష్యాదులకు కొంచెము వేడిగనుండుజలంబును, ధాన్యామ్లమునకు చల్లనినీళ్లును, మథితమునకు కరకకాయలును, ముడుములకు తుంగగడ్డలును, తక్రమునకు మిగడ లేక కరకకాయలును, ఇట్టిమాంస మునకు కలిచంద్రరసంబును, లేక వమనముజేయించుటయు, లేక యెలుకపచ్చిమాంసం బును, లేక అవాలును ప్రతిథేషజము (విరుపు) అగును. (పైజెప్పిన ద్రవ్యముల నధిక ముగ నుపయోగించుటచే నవి జీర్ణముగాక వైపరీత్యముగ పరిణమించు సాయోద్రవ్యమున కాయావిరుపువస్తువుల నుపయోగించుకొఱకు దానగలుగుచెడుగు నివర్తించు నని భావము).

మరియు తుమ్మెదలవిషమునకు పద్మకేసరంబులును, శంఖంబును, నేరేడును, పెస లును విరుపు. నీరుకోడిమాంసమునకు వేంపలియు కొంతియు విరుగుడు. మరియు కురరి యనుపిట్టయొక్కమాంసమునకు ముంగిసతోలును, తోడేలియొక్కయు తీతువుపిట్ట

యొక్కయు మాంసములకు మునగచెట్టువేరును, మత్స్యములకు మజ్జిగ ఉలిమిరియాకు చల్లనినీట్లు కాకిదొండాకు అనునవియం, విరుపు అగు నని భావము.

విషప్రతివిషములు

మూ. గుఞ్జాశిగ్రుశిఫాకపిత్థజఫలం గోథాత్వచోబర్హ్మిజమ్
జమ్బ్వారగృధకాలశేయకటుకీయోగోవరాహోద్భవే,
ఆజేకాలకపిత్థమస్తుసురరంశస్తం తథా తత్పలే
ఖారే తక్రతలోద్భవం ప్రతిషిషం సర్వారివల్కాంతథా. ౨౫౯
కుక్కుటపిశితే శిగ్రుశిఫాస్యాత్
త్వక్చ తథావిహితాభుజగారేః
మూషకపలలే శిగ్రుజటావా
మూషకమేహాహితం శిశజేతు. ౨౬౦
మథిత మథవాజమిబ్బరాన్లం చ మూషకజేపలే
మదనకశిఫానిస్గణ్యోష్ణామ్బుసామహిపామిషే,
మదనఫలేఽప్యరేదత్వాజ్గసూనదళోషణమ్
సకలపిశితేమద్యం ప్రత్యౌషధం మరీచానిచ. ౨౬౧

వ్యా. గురిగింజచెట్టువేరుకును మునగవేరుకును వెలగపండు ప్రతివిషము. ఉడుము చర్మమునకు వెమలియాకలు ప్రతివిషము. పుదిమాంసమునకు నేరేడు, రేల, కాలశేయము ( ) కటుకరోహిణి అనునవి ప్రతివిషములు. మేకమాంసమునకు కరివేపాకు, వెలగపండు, మిగడ, కురర (పెన్నెడపులుగు) మాంసము ఇవి ప్రతివిషములు. గాడిద మాంసమునకు మజ్జిగయు, నూనెయు, వెమలియు ప్రతివిషములు.

మరియు కోడిమాంసమునకు మునగవేరును, ఎలుకమాంసమునకు ముంగిసచర్మం బును మునగవేరును, కుందేటిమాంసంబునకు ఎలుకమాంసంబును ప్రతివిషములు. మరియు ఎలుకమాంసమునకు చిలికినమజ్జిగయైనను నిమ్మపండ్లరసమైనను ప్రతివిషములు. దున్నపోతు మాంసమునకు వ్రుంగచెట్టువేరైనను నల్లవావిలియైనను వేడినీళ్లతో గూర్చినది ప్రతివిష మగును. వ్రుంగపండునకు అ మేదపుపట్ట మొసరపళ్ళు మిరియాలు ప్రతివిషము.

మరియు నానావిధములైనమాంసముల కన్నింటికిని మద్యంబును మిరియాలును ప్రతివిషమగును.

మరికొన్నివిషప్రతివిషములు

మూ. భీమ్బ్యాశ్చ భిల్లాశ్చ కోష్ణం జలమథతిలజం వాస్తికర్ణ్యామగస్త్యే
పాఠశుణ్ఠ్యార్ద్రికాణి ప్రతివిషముదితం కచ్ఛురానాళికాయామ్,

వందాచిఞ్ఛామ్లతైలామలకయుదనకేఒంకోలమేహారివల్కం
శస్తం స్యాద్వర్జితవ్యామదనమథభృశంసల్లవేతణ్డులామ్భఃి. ౨౬౨
కగ్లాభూద్వయకాలశేయమరిచం స్యాన్నారికేళం ఫలం
బిమ్బాలాబుఫలే పునర్నవశిఫాకూశ్మాణ్డశారిష్మయోఃి,
నిష్పావేతిలతైలకోష్ణసలిలం చిఞ్ఛాఫలం సూరణే
కోష్ణామ్భఃి ఫలమూలకన్దకసలస్నేహాషుసర్వేష్వపి. ౨౬౩

వ్యా. దొండాకుకూరకును చిల్లీశాకమునకును కొంచెము వేడిగ నుండుజలము ప్రతిషేధజమగును. వాస్తికర్ణి (బలురక్కసి)కి నువ్వులనూనె ప్రతివిషము. ఆవినెకూరకు నీళ్లును, తుంతియు, అల్లంబును, ప్రతివిషములగును. చేదునాళీకశాకమునకు దూలగొండియు, చింతపండుపులుసుకు నూనె, మ్రింగపండుకు ఊసిరికపండు, దొడ్డుగుకు తంగేడు పట్ట అనునవి శ్రేష్ఠమగు విరుగుడు. మ్రింగపండుతో అందుగుబియ్యపుకడుగును విరోధించును. దొండపండును, సొరకాయకును, తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు, కాలశేయము, మిరియాలు, టెంకాయ ఇవియన్నియు ప్రతివిషములు. పెద్దగుమ్మడికాయకును గినియకును గలిజేరువేరు ప్రతివిషము. అనుములకు నువ్వులనూనెయు గోరువెచ్చనినీళ్లును ప్రతివిషములు. కందగడ్డకు చింతపండు ప్రతివిషము. మరియు పలుదెరంగులగు పండ్లు వేళ్లు దుంప ఆకులు మున్నగువానికిని, నూనె మొదలగుస్నేహముల కన్నిటికిని వేడినీళ్లు సామాన్యముగ విరుపుగనుండును.

మరికొన్ని విరుగుడులు

మూ. రమ్భాయాం ద్రాక్షవల్లీమరిచమపి ఫలే పానసేశృఙ్గిబేరం
తైలే తక్రేచ తక్రం సమరిచలవణం నారికేళంచ చోక్తే,
విశ్వం చూతస్య పర్వం ఫలమపిసుసితం తణ్డులం నారికేళే
మన్దం దణ్డాహతం వాతలఫలశివయోస్నైన్ధవాఢ్యం హరన్తి.
కోలాజ్యోలఫలే పత్థ్యామాతులుఙ్గఫలేసితా,
బామ్బవే ముద్గయూషం స్యాత్ ఫలే సర్వత్ర నాగరమ్. ౨౬౪
శాల్మలి మరిచే మరిచం తామ్బూల్యాం కేతకీచలవణే స్యాత్,
హిఙ్గునిగోమయసలిలం చిఞ్ఛామ్లం మృత్కపాలం వా. ౨౬౫

వ్యా. అరటికి ద్రాక్షయును, పనసపండుకు మిరియములును, నూనెకును మజ్జిగకును అల్లంబును, మూమిడిపండుకు మిరియాలును, ఉప్పునుగూర్చిన మజ్జిగయును, టెంకాయయు, తుంతియు, పండినమూమిడిపండుకు, పంచదారయు, బియ్యంబును, కొబ్బరికి

శాటిపండును, గుమ్మడి రేగుపండు అనువానికి సైంధవముతోగూడిన మంథముగాని దండా హతము (ఇవిరెండును మజ్జిగభేదములు) గాని విరుగుడు లగును.

రేగుపండుకును దూడుగపండుకును కరకకాయలు ప్రతివిషము. మాదీఫల ములకు చక్కెరయు, నేరేడుపండ్లకు పెసరకట్టును విరుగును. మరియు ఫలజాతి కన్నిటికిని శుంఠి విరుగును.

మరియు మిరియములకు బూరుగయు, తమలపాకులకు మిరియాలును, లవణమునకు మొగలిపువ్వును, హింగువకు ఆవుపేడరసంబును, చింతపండుపులుపును, మట్టిపెంకును విరుగు నుండును.

అన్యచ్చ

మూ. అత్యమ్బుపానేససితప్తతీక్ష్ణాః స్యాస్తుర్దయూషేగుడతీక్ష్ణవారి,
కోష్ణేఖరేచామ్బునిసోష్ణదాచస్యాచ్ఛర్కరైలోష్ణజలోపతాపే.
శుణ్ఠీమధూకేతిలబోషణాని చిం చాటుపథ్యాశ్ఘృతకాకతిక్తాః,
దుగ్ధోద్భవేజీవలతావికారేవదన్తివైద్యాఃపృథగేవతజ్ఞాః. ౨౬౮

వ్యా. సిళ్ళ నధికముగ త్రాగినందుచే గలిగినవికారమునకు చక్కెరగూర్చిన మిరియాలు విరుపు. పెసలకట్టుచే గలిగినవికారమున బెల్లంబును వేడిసిళ్లును విరుపు. కొంచెము వేడియైనసిళ్లవలనను మిక్కిలి తీక్ష్ణమైనసిళ్లవలనను కలిగినవ్యాపత్తునందు చక్కెర విరుపుగ నుండును. వేడిసిళ్లచేగలిగిన తాపమునందు ఏలకులు విరుపుగ నుండును. పాలచే గలిగినవికారమునందు శుంఠి, ఇప్ప, నూనె, పిప్పలి, చింతపండు, తానికాయలు, కరక కాయలు, నెయ్యి, కాకతిక్త (కాకిదొండ) పాలతీగె, వీనితో నెద్దానినైన నుపయోగింప వలె నని వైద్యులు చెప్పెదరు.

పెరుగుకువిరుపులు

మూ. దధ్నిముద్గరసోథాత్రిసర్పిఃక్షౌద్రంసితోపలమ్,
పథ్యానాగరయోఃక్వాథఃకల్కోవాప్రతిభేషజః. ౨౬౯

వ్యా. పెరుగుకు పెసలకట్టును, ఉసిరికకాయలును, నెయ్యియు, ఖండశర్కరయు, కరకకాయలను శుంఠినిచేర్చి పక్వముచేయబడిన కషాయంబును, ఆరెండిటిపల్కంబును ప్రతిభేషములు.

మజ్జిగవిరుపు

మూ. తక్రవ్యాపత్పిప్పలీశుణ్ఠీకృష్ణామరిచనాగరమ్,
సీధ్వమ్లోష్ణతముదకంపథ్యామథనం చయోజయేత్. ౨౭౦

వ్యా. మజ్జిగచే గలిగినవ్యాపత్తులయందు గినియ, పిప్పలి, మిరియాలు, శుంఠి, నల్లవావిలి, చల్లనినీళ్లు, కరకకాయలు, తానికాయలు, వీనిలో నెద్దానిసైన నుపయోగింప నగును.

నేతికి నెన్నకువిరుపు

మూ. కటుకీఫలతక్రవిశ్వజమూబ్బమరిచోష్ణామ్బుగపి త్తతక్రపేయాఃి,
ఘృతజేవిహితాపికారజాతేనవనీతప్రభవేకటుత్రయంస్యాత్.

వ్యా. నేతిచేగలిగినవ్యాపత్తునందు కరకకాయలు, మజ్జిగ, శుంఠి, నేరేడుపుడ్లు, మిరియాలు, వేడినీళ్లు, వెలగపండును, మజ్జిగనుగూర్చి పక్వముచేయబడినగంజి ఇవి యన్నియు నుపయోగింపందగు. నెన్నచేగలిగినవ్యాపత్తులయందు త్రికటుకము లుపయో గింపనగును.

స్నేహాదులు జీర్ణముకానిచో విరుపు

మూ. స్నేహోష్వజీర్ణేషుసుఖామ్బుశస్తం స్యాత్ క్షీరమద్యే విశృతేమహిష్యాఃి, నిర్గుణ్డిపత్రైశ్చతథైవమూలేపకోష్ణకంచాపిసుఖోష్ణమమ్బు.

వ్యా. నెయ్యి నూనె మున్నగుస్నేహద్రవ్యములు జీర్ణముకానియెడ చల్లనినీళ్లను, పాలును మద్యంబును నుపయోగింపందగును. ఎనుము (గేదె)పాలు జీర్ణము కానియెడ నల్ల వావిలియాకులను ప్రేళ్లను వేర్చి వేడిగ నీళ్లుకాచి యుపయోగింపందగును.

ఇక్ష్వాదివికారప్రతిక్రియలు

మూ. ఇక్షుస్వాదవికారే కూష్మాణ్డం పీలుకంచమధుజన్యే,
శిశిరామ్బుతక్ర జనితేనీలినీన్యాయాసపల్లిగుడపుష్పాఃి,
విష్ణుక్రాన్తే తిక్తం కులుత్థా మధుకంచ తైలజేవికృతౌ.
తైలేతైలే శింశుపాఘర్మతక్రే తోయం ఖాలీపత్రపిణ్యాకపానం,
మద్యేగోధావల్కలంవాసతూలాత్ కిండల్కం వాశర్కరావా ఘృతేన. 129

వ్యా. చెఱకురసము క్రాగినందువలన గలిగినవికారమునందు పుల్లగుమ్మడిరసమును, లేక క్రాగినందువలన గలిగినవికారమునందు వరగోగుపండును, మజ్జిగవలనవికారమునందు చల్లనినీరును, నీలిరసమువలనివికారమున దూలగొండిపేరు ఇప్పపువ్వును, విష్ణుక్రాంతవికార మున మిరియమును, నూనెవలనివికారమున నులవపిండి యష్టిమధుకమును, తిలతైలవికార మున నిరుగుడును, వేడిగనున్న మజ్జిగవలనివికారమునందు మంచినీరును, లేక నీరుతూటి

కూర తెలికపిండియం, మద్యవికారమున వటపత్రిచెట్టుపట్టగాని బూరుగుపూలకింబల్క-ములుగాని, నేతిలో గలిపినచక్కెరగాని విరుగుడు లగును.

తాంబూలవికారప్రతిక్రియలు

మూ. తామ్బూలోత్థవికారేమధురమధుఫలంశీతతోయేననస్యం
తత్తాన్యంవాలిసక్తూమరిచగళనితాసైన్ధవంశీతవాతః,
చిఞ్చాన్లుంఠీరయష్టీక్షుకమధుఘృతంనారికేళస్యతోయం
కేశాఘ్రాణంశిరోనామపిభవతిసమాధానకృచ్ఛర్దనం చ. ౨౨౩

వ్యా. తాంబూలముచే గలిగినసొక్కుకు మిక్కిలి మధురమైనఫలంబును, చల్లని నీళ్లచే నస్యముచేయుటయు, చన్నీళ్లత్రాగుటయు, రాజపుటియ్యముచే జేయబడినసత్తు పిండియు, మిరియాలును, పంచదారయు, చల్లనిగాలియు, చింతపండుపులుపును, పాలును, అతిమధురంబును, తేనెయు, నెయ్యియు, టెంకాయనీళ్ళును, బిడ్డలవెండ్రుకలమూళ్ళును టయు, వాంతిజేయుటయు, ఇవియన్నియు నుపయోగింపదగును.

అనుపానావశ్యకత

మూ. స్థిరశాంగతమక్లిన్నమన్నమద్రవపాయినః,
భవత్యాబాధజననమనుపానమతఃపిబేత్. ౨౨౪

వ్యా. నీళ్ళు మున్నగుద్రవపదార్థములను త్యాగకయే కేవలము అన్నాద్యాహార పదార్థములమాత్రము తినినచో నట్టియాహారపదార్థములు కఠినములై ద్రవములేక యుండును. (వండవలచినబియ్యము మున్నగువానియందు నీళ్ళుచేర్చక నిష్పన్నమై నుంచినచో ద్రవసంబంధములేమిజేసి గట్టిగ చిట్టెముగట్టి చెడిపోవునకదా? ఆరీతిగనే ద్రవసంబంధములేక భుజింపబడిన యాహారము జాఠరాగ్నిసంబంధమునంజేసి కఠినమగునని భావము) దానంజేసి లేనిపోనిబాధలు కడుపులోసంభవించును; కావున అనుపానమును ఆహారమును భుజించుసమ్పుడు అవశ్యముగ జేయవలెను.

అనుపానములలో నుదకముశ్రేష్ఠము

మూ. ఉదకంత్వనుపానానాంసర్వేషాంశ్రేష్ఠముచ్యతే,
రసానామప్రతిగ్రాసాత్తస్మాద్ధోమేష్వనిన్దితమ్. ౨౨౫

వ్యా. పాలు పానకము మున్నగుద్రవరూపములైన యనుపానద్రవ్యములలో కేవలము శుద్ధజలము మిగుల శ్రేష్ఠమైనది. ఉదకమునందు ఏవిధమైనరసంబును లేదు కావున ఆహారపదార్థములయందలి మధురాదిరసములను కెరుపదు. కావున వాతాది ధోషములయందును జలపానము నిషిద్ధముకాదు.

యవాదిభక్షణమునం దనుపానము

మూ. అనుపానంహిమంవారి యవగోధూమయోర్హితమ్,
దధ్నిమద్యేవిశేషాద్రే; కోష్ణంపిష్టమయేషుతు. ౨౭౬
శాకమున్గాదివికృతౌమస్తుక్రాస్లుకాఞ్జికమ్,
సురాకృశానాంపుష్టస్యకృశస్థూలానాంతుయూదకమ్. ౨౭౭
శోషేమాంసరసోమద్యేమాంసేస్వల్పేచపావకే,
వాతధ్యాపథాధ్వభాగస్త్రీలఙ్ఘనాతపకర్మభిః. ౨౭౮
క్షీణే బాలేచవృద్ధేచపయఃపథ్యంయథామృతమ్,

వ్యా. యవలు, గోధుమలు, పెరుగు, మద్యము, విషపదార్థములు, లేనె వీనిని భుజించినతోడనే చల్లగనుండునీళ్లను అనుపానముగ త్రాగుట మిక్కిలి హితకరము. పిండితో జేయబడినభక్ష్యాదుల భుజించినపుడు కొంచెము వెచ్చనైనజలమును త్రాగుట మంచిది. శాకములను, పెసలు మున్నగువానిచే చేయబడినపదార్థములను భుజించినపుడు పెరుగుమొదలుమిగడను, పులిసినమజ్జిగను, కాంజికమును అనుపానముగ త్రాగుట హితము. శరీరము కృశించినవారు శరీరపుష్టికై సుర యనుచుద్యమును త్రాగవలెను. శరీరము మిక్కిలి బలిసియున్నవారు కృశించుటకై లేనెను నీళ్లను కలిపి త్రాగవలెను. ఉదరోగమున మాంసరసము అనుపానమునకు హితము. మాంసమును తినినయప్పుడు మద్యమును పానముగ జేయనగును. జఠరాగ్ని మందగించియున్నపుడును మద్యానుపానము హితము. మరియు వ్యాధులచేతను, క్రూరములగునౌషధములసేవించుటచేతను, స్త్రీసంభోగముచేతను, లంకణములచేతను, ఎండతాకుడు చేతను, అధికముగ పనులజేయుటచేతను ఇట్టి కారణములచే శరీరము కృశించినవారును, వృద్ధులును, బాలురును పాలు త్రాగవలెను. (పాలు అమృతమునుబోలె బలము శరీర వర్ణము ఓజస్సుకాంతి ఆయువు ఆరోగ్యము మున్నగువాని వృద్ధినొందించును కావున పైజెప్పినకారణములచే శరీరము కృశించినవారును వృద్ధులును బాలురును క్షీరమును విశేషముగ పానముజేయవలెనని భావము.)

మాంసమున కనుపానము

మూ. మద్యం మద్యోచితానాం తు సర్వమాంసేషు పూజితమ్. ౨౭౯
అపుద్యపానాముదకం ఫలామ్లశ్చాపి శస్యతే,

వ్యా. మద్యపానమున కర్హులగువారు సకలమాంసములు భుజించునపుడును అనుపానముగ మద్యము నుపయోగించుట యుచితము. మద్యపానమున కర్హతలేనివారు ఉదకముతోనైనను పులుపుగలపండ్లరసముతోనైనను మాంసమున కనుపానముగ నుపయోగింపనగును.

అనుక్తానుపానసంగ్రహము

మూ. విపరీతం యదన్నస్య గుణైస్సాన్నదవిరోధి చ. 370
అనుపానం సమాసేన సర్వథా తత్ప్రశస్యతే,

వ్యా. అన్నము వడియములు మున్నగు నాహారపదార్థములకు విపరీతగుణములు గల్గినదియు సంసర్గాదివిరోధములేనిదియు నగునానుపానము మిక్కిలి ప్రశస్తము. ఇది యనుపానసంగ్రహము.

(విపరీతగుణముగలదియన:—స్నిగ్ధముగ నుండుదానికి రూక్షమైన యనుపానంబును, రూక్షముగ నుండుదానికి స్నిగ్ధమైన యనుపానంబును, ఉష్ణముగ నుండుదానికి శీతంబైన యనుపానంబును, శీతంబుగ నుండుదానికి నుష్ణంబైనయనుపానంబును, మధురమైనదానికి అమ్లంబైనయనుపానంబును,. అమ్లమైనదానికి మధురంబును విపరీతములు. ఇత్తెరంగునసే తక్కినగుణములకును విపరీతముల గల్పించునది.)

మరియు ననుపానగుణములను వాగ్భటాచార్యు లిట్లు లుపదేశించిరి:—"అనుపానం కరోత్యూర్జాం తృప్తిం వ్యాప్తిం దృఢాఙ్గతామ్, అన్నస్యాప్తశైథిల్య విక్లిన్నజరణానిచ" అనుపానము శరీరమున బలము గల్గించును. తృప్తిని బుట్టించును. ఆహారపదార్థమును శరీరమున వ్యాపింపజేయును. అవయవములను దృఢపరచును. ఆహారపదార్థములు ముద్దగ నున్నచో శిథిలముగను మృదువుగనుజేసి జీర్ణింపజేయును. అని భావము.

భోజనానంతరనియమము

మూ. తతోపనీయ పాణిస్థ మన్నమన్నేన భూపతిః. 371
తథా దన్తాన్తరగతం శోధనేన శనైశ్శనైః,
గణ్డస్యోపనిధాతాస్తమాధాతస్సక్తలోచనః. 372
అఙ్గుళ్యగ్రాభ్యుపైర్గ్రాహ్యా భూమే రుత్క్షేపితం కఫమ్,
విధాయ ముఖవైశద్యం తామ్బూలైర్గన్ధవస్తుభిః. 373
ఋజురూర్ధ్వాతథాసీత యావదన్నం ప్రతిష్ఠితమ్,

వ్యా. పైపెచ్చినవిధముగ నియమముతోగూడి భుజించినపిదప చేతనంటికొనియుండు మెతుకులను విదలించి, పండ్లసందుల నిరికికొనియుండులేపములను దంతశోధనార్థమైన సన్ననిపుల్ల మున్నగువానిచే మెలమెల్లగ వెలికిందీసి శోధించి, నోట వాసనయం టిడ్డును వదలునందాక నీళ్లతో శుభ్రముగ కడిగికొని, కన్నులను కడిగి ప్రేక్షణకాలచే భోజనకాల మున వెడలి కుత్తుక నిరికికొనియున్న కఫమును బయిట వెడలించి యుమిసి భూమిపైబడిన కఫమును మట్టిచే గప్పి, తాంబూలము పచ్చకప్పురము మున్నగుగంధద్రవ్యములచేత

ముఖమునకు విశదత్వమును గల్పించి, భుజింపబడినయాహారము భోజనమున సుస్థిరముగ నిముడునంతదనుక వంకరలేక చక్కగ తూర్చొనియుండవలెను.

శయనక్రమము

మూ. తత శ్శుతపదం గత్వా వామపార్శ్వేన సంవిశేత్. ౩౫౪
తేన ద్వాత్రింశతిం మాత్రాం దక్షిణే పఞ్చవింశతిమ్,
శయీత ద్వాదశోత్తా నస్త్వర్ధం వోత్తరభోజనః. ౩౫౫

వ్యా. ఆహారము భోజనమున సుస్థముగ నిమిడినపిదప నూరడుగులు మెల్లమెల్లగ నడచి పిదప నెడమప్రక్క పరుండవలెను. మరియు ముప్పదియక్షరముల నుచ్చరించునంత కాలము ఎడమప్రక్కను, ఇరువదిరైదు అక్షరముల నుచ్చరించునంతకాలము కుడి ప్రక్కను, పండ్రెండు లేక పదునారుఅక్షరముల నుచ్చరించునంతకాలము వెలికిలను క్రమముగ పరుండవలెను. (పైపైచెప్పినరీతి పరుండినగో నాహారము భోజనమున చక్కగ నిమిడియుండు నని భావము.)

రాత్రిభోజననియమము

మూ. శర్కరామాక్షికఘృతక్షీరైస్సాన్నాన్నిశి భోజనమ్,
విదాహ్యన్నపానాని దివా భుఞ్జీత మానవః. ౩౫౬
తద్విదాహప్రశాన్త్యర్థం రాత్రౌ క్షీరం ప్రశస్యతే,
తామ్బూలం నైవ సేవేత క్షీరం భుక్త్వైవ మానవః. ౩౫౭

వ్యా. మానవుడు రాత్రులయందు చక్కెర, తేనె, నెయ్యి, పాలు, ఈనాల్గింటితో గూర్చి భుజింపనగును. పగటియందు విదాహకరము (మంటపుట్టించునవి) లగునన్న పానాదులసేవించిన దానగల్గు తపనశాన్తించుటకై రాత్రులయందు పాలు త్రాగుట చాల ప్రశస్తము. మరియు పాలను త్రాగినపిదప తాంబూలమును సేవింపందగదు.

స్త్రీసంభోగనియమములు

మూ. గ్రామ్యధర్మే త్యజేన్నారీం అనుత్తానాం రజస్వలామ్,
అప్రియామప్రియాచారం దుష్టసంకీర్ణమేహనామ్. ౩౫౮
అతిస్థూలాం కృశాం సూతాం గర్భిణీమన్యయోషితమ్,
వర్ణనీమన్యయోనిం చ; గురుదేవనృపాలయాన్. ౩౫౯
చైత్యశ్మశానాయతనచత్వరామ్బు చతుష్పథమ్,
పర్వాన్యనద్యం దివసం శిరోహృదయతాడనమ్. ౩౬౦

అకాన్యశితోఽధృతిః క్షుద్వ్యా దుస్థిన్యక్తాజ్ఞః పిపాసితః,
బాలోవృద్ధోఽన్యవేగార్తః త్యజేద్రోగీ చ సజ్జమమ్. ౨౯౧

వ్యా. మనుజుడు వెలికిలబరుండుస్త్రీతోను, రజస్వలతోను సంభోగముచేయరాదు. మరియు నిష్టముకానిదియు, ఇష్టముకానిదురాచారములుకల్గినదియు, గుహ్యరోగములు కలవారితో సంభోగముచేయునదియు, అనేకులతో సంభోగముచేయునదియు, మిక్కిలి స్థూలమైనదియు, మిక్కిలి కృశించినశరీరముకల్గినదియు, ప్రసవించినబాలింతరాలును, గర్భవతియు, ఇతరునిభార్యయు, బ్రహ్మచర్యమును బూనినదియు, తనకన్న నితరజాతి యందు బుట్టినదియు నగుస్త్రీ సంభోగమునకు అర్హురాలు కాదు; కావున అట్టిస్త్రీలను సంభోగకృత్యమున విడువందగును. మరియు గురువులయిండ్లను, దేవాలయములయందును రచ్చబట్టులయందును, రుద్రభూములయందును, హోమాగ్ను లుండుప్రదేశములయం దును, అంగణములయందును, నీళ్లయందును, నాల్గుపీఠులు గలయుప్రదేశమునను సంభో గము జేయంజనదు కావున అట్టిప్రదేశములు సంభోగమువిమయమై విడువందగును. మరియు పున్నమ మొదలగుపర్వదినములయందును పగటియందును సంభోగము చేయ రాదు. సంభోగకాలమున శిరస్సునందును హృదయమునైనయు తాడనము చేయంజనదు. మరియు నధికముగ భుజించినవాడును, ధైర్యములేనివాడును, ఆకలిగొన్నవాడును, దప్పి గొన్నవాడును, బాలుండును, వృద్ధుడును, మలమూత్రాదివేగముల నొందియున్నవాడును, రోగపీడితుడును నగు మనుజుడు సంభోగము చేయరాదు. మరియు కరచరణాద్యవయవ ముల వ్యత్యస్తముగ నుంచుకొని సంభోగము సేయరాదు.

ఋతుభేదముచేసంభోగనియమము

మూ. సేవేత కామతః కామం పుష్టో వాజీకృతాం హిమే,
త్యక్తాద్వసన్తశరదోః పుష్టాద్వృష్టినిదాఘయోః. ౨౯౨

వ్యా. మంచుకాలమైన హేమంతశిశిరఋతువులయందు వాజీకరణౌషధాదులచే తాను పుష్టినొంది వాజీకరణౌషధాదులచే పుష్టినొందినస్త్రీతో కామసుఖమును తనకిచ్చ వచ్చినట్లు లనుభవింపనగును. వసంతశరదృతువులయందు (మధ్యమ బలముగ నుండుటు జేసి) మూడేసిదినముల కొకతూరి సంభోగముచేయదగును. వర్షగ్రీష్మఋతువులయందు (బలము చాల తక్కువగ నుండును కావున) పదునైదుదినముల కొకసాడు సంభోగము జేయనగును.

నియములేనిసంభోగమున గల్గుహాని

మూ. శ్రమక్లమోరుదౌర్బల్యం పుంస్త్వేన్ద్రియబలక్షయః,

అపర్వ (కాల) మరణం చస్యాత్ అన్యథా గచ్ఛతస్త్రియమ్.

వ్యా. వైద్యోపనిషన్నియమము ననుసరింపక తనకిచ్ఛవచ్చినట్లు స్త్రీలోలు డగునెడ శ్రమంబును, బడలికయు, ఘోరవ్యులబలహీనంబును కలుగును. పుంస్త్వము నశించును చక్షురాదీంద్రియబలంబును శరీరబలంబును క్షీణించును. ఇంతియగాక తుద కకాలమరణంబును సంభవించును.

సంభోగనియమమున గల్గుగుణములు

మూ. స్మృతిమేధాయుశ్చారోగ్యపుష్టీంద్రియయశోబలైః,
అధికామన్దజుసో భవన్తి స్త్రీషు సంయతాః. ౩౯౪

వ్యా. స్త్రీలవిషయమై వైద్యోపనిషన్నియమము ననుసరించి నటించువారు జ్ఞాపకశక్తియు, బుద్ధియు, ఆయుష్యును, ఆరోగ్యంబును, శరీరపుష్టియు, ఇంద్రియబలంబును యశంబును, మిక్కిలి యధికములై శుక్రపాటవము కల్గియుండురు. మునలితనము అధికముగాక స్వల్పముగ నుండును.

సంభోగమనపయఃపానము

మూ. పయః పీత్వా స్త్రియం గచ్ఛేత్ స్త్రియం గత్వా పయః పిబేత్,
సద్యో బలకరం క్షీరం సద్యో బలహరాస్త్రీనయః. ౩౯౫

వ్యా. క్షీరము సేవించునప్పుడే బలమును కల్గించును. స్త్రీలును సంభోగసమయము నసే (కాలవిళంబు లేక) బలమును హరించెదరు. కావున తొలుత పాలుద్రాగి పిమ్మట స్త్రీలతో రమించవలెను. సంభోగానంతరము మరల నప్పుడే పాలుద్రాగవలెను. (పాలు క్షణమాత్రమునసే బలమును గల్గించునది కావున స్త్రీసంభోగమునగల్గిన బలహీనత నప్పుడే హరించుకావున ముందును వెనుకను సంభోగసమయమున పాలు ద్రాగవలె ననిభావము)

నిద్రావ్యత్యయమున గల్గుదోషము

మూ. అకాలేఽతిప్రసఙ్గాచ్చ న చ నిద్రా నిషేవితా,
సుఖాయుషీ పరా కుర్యాత్ కాళరాత్రిరివాపరా. ౩౯౬

వ్యా. అకాలమున నిద్రపోయినను, అధికముగ నిదురించినను, నిదురనుమానినను, అయ్యది కాళరాత్రినిబోలె సుఖమును ఆయుష్యును నశింపజేయును.

నిద్రాస్వరూపము

మూ. సర్గాదిమూలప్రభవా తమోమూలా తమోమయీ,
భావస్వాభ్యత్తమసో రాత్రౌ నిద్రా ప్రాయేణ జాయతే. ౩౯౭

వ్యా. నిద్ర యనునది సృష్టికి ముందుపుట్టినది. దీనికి తమస్సే కారణము. తమో గుణస్వరూపమైనది. అట్టిత మోగుణరూపమైననిద్ర రాత్రులయందు తమస్సు వ్యాపించి యుండుటవలన తరుచుగ సంభవించును.

నిద్రాకాలము

మూ. యథాకాలమతో నిద్రాం రాత్రౌ సేవేత సాత్మ్యతః,
అసాత్మ్యాజ్జాగరాదర్థం ప్రాతస్స్వప్యాదభుక్తవాన్. 37
నిర్ణీతాది నచర్యేతమృతుచర్యాథ వక్ష్యతే,

వ్యా. కాబట్టి నియతకాలము నతిక్రమించక సాత్మ్యము (అలవాటు) ననుసరించి రాత్రియందు నిద్రించవలెను. రాత్రులయందు జాగరము అసాత్మ్యము (అలవాటులేనిది) కావున నొకవేళ రాత్రులయందు అలవాటును దప్పినిదురమేల్కాంచినచో తాను నిదురమాని యున్నకాలములో నర్థకాలము పగటిభూట ఉదయకాలమున భోజనమునకు ముందు నిదురింపవలెను. ఇత్తెఱంగున దినచర్య సవిశేషముగ నిరూపింపబడియెను. పిమ్మట ఋతుచర్యానియమము చెప్పబడును.

ఋతుచర్య, ఆందుగ్రీష్మఋతుచర్య

మూ. గ్రీష్మే జాఙ్గలశాలిముద్గకదళీద్రాక్షారసాసవ,
స్వచ్ఛం పాణ్డురబర్హ్మాణి మణిహీరం సితాసక్తవః,
పాథఃపాటలవాసితం సుశిశిరం కర్పూరవన్మల్లికా,
మాలాచన్దనచన్ద్రికాహిమగృహే నిద్రా చ మధ్యన్దినే. 38

వ్యా. గ్రీష్మఋతువునందు జాంగలజంతుమాంసంబును, శాలిధాన్యముచే సిద్ధమైన యన్నంబును, పెసలపప్పు, ఆరటిపండ్లు, ద్రాక్షపండు, రసాల, ఆసవము, స్వచ్ఛమై తెల్ల నైనవస్త్రములు, ఎనుముపాలు, పచదార, సత్తుపిండి, పాదిరిపుష్పములచే పరిమళించుచు చల్లనై పచ్చకర్పూరముతోగూడిన పానీయము, మల్లెపుష్పులమాలికలు, చందనము, వెన్నెల మున్నగువానిచే చల్లనైనగృహమున మధ్యాహ్నకాలమున నిదురించుట, ఇవి యన్నియు మిక్కిలి హితము.

వర్షర్తుచర్య

మూ. శుద్ధేరాస్తాపనం స్యాదనుఘుణసమయే జాఙ్గలం మధ్వరిష్టం,
జీర్ణం ధాన్యం చ యూషం దధిరసముచితం స్వర్జికాషడ్గుకూలమ్,
పానీయం దివ్యకాపం క్వథితమపి భజేద్దర్దినే తు ప్రభూతే,
వ్యక్తామ్లస్నేహమన్నం స్ఫుటపటు చ లఘు ఝొద్రవన్నిర్ద్రవంచ.

వ్యా. వర్షఋతువునందు విరేచనాదులచే శోధనముచేసినపిదప ఆస్థాపనవస్తి కర్మ చేయుట, జాంగలజాంతువులమాంసము, తేనె, అరిష్టము, ప్రాతవియగుధాన్యములు, యూషము, సౌవర్చలవణమును పంచకోలములను చూర్ణముచేసి కలపబడిన వెలగుమొదలేట, దివ్యజలము (ఆకాశోదకము), కూప(బావి)జలము, ఇవియన్నియు హితకరములు. మరియు మిక్కిలి సూర్యరశ్మి లేక గాఢముగ మబ్బుగ్రమ్మియున్నపుడు కాచిన వేడినీళ్లను సేవించుట, ఆమ్లరసంబును స్నేహంబును కలిసినయన్నంబును, స్వచ్ఛముగ నుప్పుకల్గి లేని కరైు తేనెతోగూడి ద్రవములేనిపదార్థంబులను హితములు.

శరదృతుచర్య

మూ. తిక్తం నామ ఘృతం విరేచనమస్మిన్నుత్తమే,
సక్షీరం ఘృతశర్కరాధ్యమశనం ముద్గాః పటోలం మధు.
ధాత్రీజాంగలరాగపాడబరసాః హంసోదకం చన్దనమ్,
కర్పూరాః కుసుమాని చన్ద్రకిరణాస్సాధ్యాని గీతాని చ. 30

వ్యా. శరదృతువునందు తిక్తకఘృతమును పానముచేయుటయు, విరేచనంబును, రక్తమోక్షముచేసికొనుటయు మంచిది. మరియు నేతిని చక్కెరను పాలను కూర్చినయన్నమును భుజించవలెను. వెలపప్పు, పొట్లకాయలు, తేనె, ఉసిరికకాయలు, జాంగలమాంసము, రాగములు, పాడబములు, మాంసరసములు, హంసోదకము, ఇవియన్నియు హితములు. మరియు చందనమును పచ్చకర్పూరమును కలిపి పూసికొనుట మంచిది. పుష్పమాలికలధరించుటయు, చంద్రకిరణములసేవించుటయు, ఉన్నతములగు మేడలపైనుండుటయు, గానమును వినుటయు చాల ప్రశస్తము.

హంసోదకలక్షణమును వాగ్భటాచార్యు లిట్లు చెప్పిరి. "తప్తం తప్తాంశుకిరణైః శీతం శీతాంశురశ్మిభిః, సమస్తాదోష్యహోరాత్రం అగస్త్యోదయనిర్విషమ్, శుచిహంసోదకం నామ నిర్మలం మలజిజ్జలమ్, నాభిష్యన్దివవాహార్యం పానాదిష్వమృతోపమమ్" పగటియందు సూర్యకిరణములచే వెచ్చనై రాత్రులయందు చంద్రకిరణములచే చల్లనై అగస్త్యోదయమునందేసి విషరహితమై పరిశుద్ధమైనజలము హంసోదక మని చెప్పబడును. ఇయ్యదిసరస్సులయందును తటాకాదులయందును నిర్మలమై పరిశుద్ధముగ నుండును. ఇట్టి హంసోదకము కఫమును వాతమును ప్రకోపింపజేయసమస్థితి నుంచును. కావున పానాదులకు ఇయ్యది యమృతమునుబోలె నారోగ్యదాయకముగ నుండును. ఇట్టి హంసోదకము శరదృతువునందు పానాదులకు ముఖ్యముగ నుపయోగింపందగును. పైచెప్పినయుదకము హంసలబోలి తెల్లగనుండి హంసలకుగూడ పానార్హమైనది కావున హంసోదక మని ప్రాచీనర్షిపుంగవులు వ్యవహరించిరి.

హేమన్తశిశిరఋతువులచర్య

మూ. హేమన్తే శిశిరే చ వాతశమనైః తైలైస్తిశిరోవస్తయః,
సేకాభ్యఞ్జనమర్దనాదివిధినా స్నానం లఘూష్ణామ్బరమ్.
చర్చాకుఙ్కుమదర్శయోఃశ, అగరుణా ధూపః ఫలం మేదురం,
గోధూమేక్షుగుడానవాయనతయః క్షీరం ఘృతాశ్శోష్మణో.

వ్యా. హేమంత శిశిరఋతువులయందు వాతహరములగు బలాదితైలములచేత శిరోవస్తులు చేయవలెను. మరియు నావాతహరతైలములచే శరీరమునకు లేపనముచేసి మర్దనముచేసికొని విధ్యుక్తప్రకారము స్నానముచేసి బలుచనై వేడిగనుండువస్త్రముల గట్టికొనవలయును. కుంకుమపుష్పమును కస్తూరిని కలిపి శరీరమని పూసికొని, అగరుచే ధూపగ వేసికొనవలయును. మిక్కిలి మృదుత్వగనుండుపుష్పమును, గోధుమలు, చెరకు, బెల్లము, వీనిని ఆహారమునకై యుపయోగింపగును. నూతనముగ యౌవనవతులగు స్త్రీలతో సంభోగించ వలెను. వేడిగనుండుపాలను నేతిని పానమునకై యుపయోగింపగును.

వసంతఋతుచర్య

మూ. తీక్ష్ణచ్ఛర్దనవమనాదివిధితై తశ్లేష్మప్రకోపస్తతః,
స్నాతశ్శర్దనకుఙ్కుమాగరుకృతాలేపః పురాణం యవమ్,
గోధూమం మధుజాఙ్గలాని చ భజేన్మార్ద్వీకమధ్వాసవాన్,
మధ్యాహ్నం గమయేన్వసన్తసమయే గోష్ఠీభిరుద్యానతః. 303

వ్యా. (శిశిరకాలమున మధురస్నిగ్ధాద్యాహారములచేతను కాలస్వభావముచేతను మిక్కుటముగ సంచితమై ఘనీభవించినకఫము వసంతర్తువునందు తీక్ష్ణములగు సూర్యకిరణ ముల వేడిచే కరగి నీరువలె నగును. అయ్యది స్రవించుటచే జాఠరాగ్నిచెడి యనేకరోగ ములను కల్గించును. కావున ఆట్టికఫమును శ్వరగ వారింపజేయుట వసంతఋతువున మొదటికృత్యము. ఈవిషయమునే వాగ్భటాచార్య లిట్లు చెప్పిరి:—"కఫశ్చితోహి శిశిరే వసన్తేఽర్కాంశుతాపితః, హత్వాగ్నిం కురుతేరోగాన్ అతస్తం త్వరయా జయేత్.")

పైజెప్పినరీతిగ ప్రకోపించినకఫమును మిక్కిలి తీక్ష్ణములగౌషధాదులచే వమ నము నావనము మున్నగువిధులచే శమింపజేసి పిదప విధ్యుక్తప్రకారము స్నానముచేసి, చందనమును కుంకుమమును అగరునుగూర్చి శరీరముపై పూసికొనవలెను. ప్రాతయవలును గోధుమములును లేశెయు జాంగలజంతువులమాంసంబులును మార్ద్వీకాసవంబును మధ్వా సవంబును ద్రాక్షయన్నియు పానభోజనముల కుపయోగింపవలెను. మధ్యాహ్నకాలమున నుద్యానవనమునకేగి మనసు కుల్లాసమును బుట్టించు సంగీతాదిగోష్ఠిచే కాలము గడప వలెను.

ఋతువులలో మధురాదిరససేవనక్రమము

మూ. శీతే వర్షాసు చాద్యాం స్త్రీ వసన్తేఽన్త్యాం రసాం భజేత్,
స్వాదుం నిదాఘే శరది స్వాదుతిక్తకషాయికామ్. 30౪

వ్యా. హేమంతశిశిరవర్ష ఋతువులయందు మొదటివియగు మధురామ్లలవణరసంబులు మూడును, వసంతఋతువునందు తిక్తకటుకషాయరసంబులు మూడును, గ్రీష్మఋతువునందు మధురరసంబును, శరదృతువునందు మధురతిక్తకషాయరసంబులు మూడును సేవింపదగును.

ఋతువులలో నన్నపానసేవననియమము

మూ. స్నిగ్ధోష్ణం శీతవర్షాసు నిదాఘే స్నిగ్ధశీతలమ్,
వసన్తకాలే రూక్షోష్ణం రూక్షం శీతం ఘునాత్యయే. 30౫

వ్యా. శీతకాలమైన హేమంతశిశిరఋతువులయందును, వర్షఋతువునందును స్నిగ్ధంబును ఉష్ణంబు నైనయన్నపానాదుల సేవింపవలెను. గ్రీష్మఋతువున స్నిగ్ధంబును శీతంబునగు నన్నపానాదుల నుపయోగింపదగును. వసంతఋతువున రూక్షంబును ఉష్ణంబు నైన యన్నపానాదుల సేవింపనగును. శరదృతువునందు రూక్షంబును శీతంబును నగు నన్నపానాదుల సేవింపవలెను.

సద్యోబలహరములు

మూ. శుష్కమత్స్యాః స్త్రియో వృద్ధా బాలార్కస్తరుణం దధి,
రాత్రౌ శాకం రతిప్రాప్తిః సద్యో బలహరాణి షట్. 30౬

వ్యా. ఎండినమత్స్యములు, వృద్ధులగుస్త్రీలు, ఉదయమున లేతయెండ ( ) తోడి పేరకయుండుపెరుగు, రాత్రులయందు శాకము, స్త్రీసంభోగము, ఇవి యారును సేవించినవెంటనే బలమును హరించును.

సద్యోబలకరములు

మూ. ఆర్ద్రమత్స్యాః ఘృతం క్షీరం వ్యాయామస్తరుణీస్త్రియః,
జాఙ్గలాని చ మాంసాని సద్యోబలకరాణి షట్. 30౭

వ్యా. పచ్చిచేపలు, నెయ్యి, పాలు, దేహపరిశ్రమము, యౌవనవతులగు స్త్రీలు, జాంగలమాంసములు ఈయారును సేవించినవెంటనే బలమును గల్గించునవి.

విషమునందు శ్రద్ధయావశ్యకము

మూ. ఆయుర్ఘృతే గుడే రోగో మృత్యుర్లీనో విషాశిషు,
ఆరోగ్యం కటుతిక్తేషు బలం మాంసే వయస్యపి. 30౮

వ్యా. నేతియందు ఆయువును, బెల్లమునందు రోగంబులును, విషముతోగూడిన సర్పములయందు మృత్యువును, కటుతిక్తరసములుకలపదార్థములయందు ఆరోగ్యంబును, మాంసమునందును పయస్సునందు బలంబును లీనముగ దాగియుండును. కావున పైజెప్పిన విషయమును గమనించి నడువదగునని భావము.

స్వస్థరక్షణములు

మూ. అశితేనాంబుసా స్నానం పయఃపానం వయస్త్రియః,
స్వస్థానాం పథ్యమామ్నాతం స్నిగ్ధముష్ణం చ భోజనమ్. 30

వ్యా. కొంచెము వెచ్చనైయున్ననీళ్లచే స్నానంబును, పాలుద్రాగుట, మంచివయసున నుండుస్త్రీలతో క్రీడించుట, స్నిగ్ధమై కొంచెము వేడిగనున్న నన్నాదులభుజించుట ఇవియన్నియు రోగాదులు లేక స్వస్థతనుండు వారికి పథ్యకరములు.

ఆరోగ్యకారణములు

మూ. కాలోఽనుకూలో విషయామనోజ్ఞాః
ధర్మ్యాః క్రియాః కర్మసుఖానుబన్ధి,
సత్వం విధేయం విశదా చ బుద్ధిః
భవన్తి ధీరస్య సదా సుఖాయుః. 31

అశేషవల్భ్యేష్వకృతప్రయత్నం
కృతాదరం నిత్యముపాయవత్సు,
జితేన్ద్రియం నాసుపతన్తి రోగాః
తథాఽలయుక్తం యది నాస్తి దైవమ్. 32

వ్యా. అనుకూలమైనకాలము, మనోహరములగువిషయములు, ధర్మమును దప్పని క్రియలు, సుఖమును గల్గింపదగినవ్యాపారము, సత్వగుణము, నిర్మలమైనబుద్ధి, ఇవియన్నియు బుద్ధిమంతునకు ఎల్లప్పుడును సుఖమును గల్గించును. మరియు తనకు లభింపని వస్తువులవిషయమై ప్రయత్నముచేయనివాడును, ప్రయోజనకరములై యుపాయముచే సాధింపదగినవిషయములయందు ఎల్లప్పుడు మిక్కిలి యాసక్తికలవాడును, ఇంద్రియములను తనవశమున నుంచుకొనినవాడును నగుపురుషునకు దైవము ప్రతికూలముగాక యనుకూలముగ నుండునెడ వానిని రోగములు బాధింపనేరవు. (దైవయత్నము ప్రతికూలముగనున్నచో నెన్నిగుణసంపత్తులున్నను కొనసాగవని భావము)

మూ. శ్రుతచరితసమృద్ధే కర్మదక్షోదయాళౌ
భిషజి నిరనుబన్ధం దేహరక్షాం నివేశ్య
భవతి విపులతేజాః స్వాస్థ్యకీర్తి ప్రభావాః
స్వకుశలఫలభోగీ భూమిపాలశ్చిరాయుః. ౬౧

వ్యా. శాస్త్రజ్ఞానమునందు అనుభవమునందును పరిపూర్ణుడై యూరికేరి, ఉచిత చికిత్సాదివిధానక్రియలయందు సమర్థుడై దయాపరుడైనవైద్యునియందు తనశరీరమును కాపాడునట్టిభారమును సందేహపడక నిలిపి నిశ్చింతగానుండురాజును, ఆరోగ్యమును గోరుసామాన్యులనుగూడ అధికమైనతేజస్సును, ఆరోగ్యమును, కీర్తిని, ప్రభావమును, దీర్ఘాయువును, విశేషముగ భోగానుభవమును నిరంతరముగ బొందజాలగలరు.

ఇతి పరహితసంహితాయాం తృతీయోఽధికారః.

పరహితసంహిత

అథాతురవృత్తాధికారః, చతుర్థాఽధికారః

రోగపరీక్షావశ్యకత

మూ. రోగమాదౌ పరీక్షేత తదనన్తరమౌషధమ్,
ఆరమేభ త్వన్యథా న్వాస్థవిద్యాహాన్యయశో భవేత్. ౧

వ్యా. చికిత్సచేయ నుద్యమించినశాస్త్రీయవైద్యుడు తొలుత రోగమును సవిమర్శముగ బరీక్షించి యియ్యది నిర్ణయించి పిమ్మటనౌషధమును దదనుగుణముగ నిర్ణయించి చికిత్సచేయ నారంభించవలెను. రోగపరిజ్ఞానములేకయే చికిత్సచేయ నారంభించినచో దనచేయుచికిత్స సఫలముగాకపోవ్చను. దానంజేసి తనకుగల్గబోవులాభమునకును విద్యకును హానియుఁ, అపకీర్తియు తప్పక సంభవించును. (కావున తొలుత రోగమును శాస్త్రపరిజ్ఞానముచేతను యుక్తిచేతను చక్కగ గమనించి తత్తదనుగుణముగ చికిత్సచేయ నారంభించుట సమంజసమని భావము).

త్రివిధరోగములు

మూ. దృష్టాపచారజఃకశ్చిత్ కశ్చిత్పూర్వాపచారజఃి,
తత్సఙ్కరాద్భవత్యన్యః వ్యాధిరేవం త్రిధా స్మృతాఃి. ౨

వ్యా. రోగములలో గొన్నిదృష్టాపచారజములు. (లోకమున ప్రత్యక్షములుగ గనబడుమిథ్యాహారవిహారాదులచే సంభవించునవి). మరికొన్నివ్యాధులు పూర్వాపచారజములు. (పూర్వజన్మమున దనచే జేయంబడినపాపకృత్యములచే సంభవించినవి). మరికొన్ని పైచెప్పిన (దృష్టాపచార-పూర్వాపచార) కారణముల రెంటిసంసర్గమున కల్గినవి. ఇట్టికారణభేదములచే దృష్టాపచారజములు, పూర్వాపచారజములు, ఉభయసంకరజములు నని వ్యాధులు సంగ్రహముగ మూడుతెఱంగులు.

త్రిదోషములకు సర్వరోగముఖ్యకారణత్వము

మూ. దృష్టాపచారాత్పాపాద్వా ద్వయాద్వా వికృతిం గతాఃి,
దోషా ఏవ హి సర్వేషాం రోగాణామేకకారణమ్. 3

వ్యా. దృష్టాపచారములగు నపథ్యాసారవిహారాదులచేనైనను, పూర్వజన్మమున జేసిన పాపకృత్యములచేనైనను, ఈరెండుకారణముల సంసర్గముచేనైనను వాతపిత్తకఫము

లను దోషములు మూడును ప్రకుపితమ్మలై నానావిధరోగములకును ముఖ్యకారణమగును. (దోషవైపరీత్యములేక రోగములు జనించవు; కావున కారణాంతరములచే ప్రకోపించి వైపరీత్యమునొందిన త్రిదోషములే రోగముల కన్నింటికిని ముఖ్యకారణము లగు నని భావము).

త్రివిధరోగశమనోపాయములు

మూ. అపథ్యాసుగుణారమ్భాః పథ్యాయోగదపథ్యజాః,
అపథ్యేన వినా కర్మ తత్ క్షయాదుభయోద్భవాః. ౪
అపథ్యేఽల్పేఽపరమ్భాః ప్రథామ్యాదుభయేన చ,

వ్యా. మనుజులు వివిధములగు నపథ్యములజేయుదురో దాని కనుగుణముగ జ్వరాదిరోగములు కల్గును; కావున నారోగములు (దృష్టాపచారములు) పథ్యసేవనముచే శాంతినొందును. అపథ్యసేవనములేకయే కేవలము పూర్వజన్మకృతపాపకర్మవలనబుట్టిన (పూర్వాపచారజ)రోగములు అట్టి కర్మక్షయము నిపర్తింప శాంతినొందును. కొంచెముగ నపథ్యములసేవించుటచేతను జన్మాంతరకృతకర్మబాహుళ్యముచేతను ప్రబలముగ పుట్టిన (దృష్టాపచార-పాపకర్మసంసర్గజ) రోగములు పథ్యసేవనముచేతను పాపకర్మనశించుటచే తను (ఈరెంటిచేత) శమించును.

ఈవిషయమునే వాగ్భటాచార్యులు "విపరీతశీలనాత్పూర్వాః, కర్మజాః కర్మసంక్షయాత్, గచ్ఛత్యుభయజన్మాతు దోషకర్మక్షయాత్ క్షయమ్" అనుశ్లోకముచే విస్పష్టముగ జెప్పిరి.

దోషముల చయ-ప్రకోప-ప్రశమలక్షణములు

మూ. వృద్ధిః క్షయో వా వికృతిః సమానపరిశీలనాత్. ౫
చయో వృద్ధిస్స్వధామ్న్యేవ ప్రద్వేషో వృద్ధిహేతుషు,
విపరీతగుణేచ్ఛా చ; కోపస్తూన్మార్గగామితా. ౬
అజ్ఞానాం దర్శనాస్పేషాం అస్వాస్థ్యం రోగసమ్భవః,
క్షయస్వరూపస్త్రిదినమసమానసేవణాత్. ౭
క్షయహేతుషు విద్వేషో రుచిర్వస్తుగుణేషు చ,
స్వస్థానస్థస్య సమతా వికారాసమ్భవశ్శమః. ౮

వ్యా. దోషములు స్వప్రమాణమునకంటె నధికముగ వృద్ధినందినను, లేక స్వప్రమాణమునుంటె తీణించినను అయ్యది దోషములవికృతి యనబడును. ఇట్టివికృతి దోషములను సమస్థితికి దెచ్చునాహారవిహారాదులచే శాంతినొందును. వాతాదిదోషములు తమ

స్థానమునందే వృద్ధినందిన నయ్యది చయ మనబడును. అట్టిదోషములు చయావస్థనొంది నపుడు నాయాదోషముల వృద్ధినొందించుగుణములయందు ద్వేషంబును, వానిక్షయమునకు హేతువులయందు అభిలాషయు జనించును.

(వాతము చయమునొందినపుడు వాతవృద్ధికి హేతువులగురూక్షాదిగుణములు గల పస్తువులయందు ద్వేషంబును, వాతక్షయమునకు కారణములైన స్నిగ్ధాదిగుణములు గలవస్తు వులయం దభిలాషయు బొడమును. అట్టిలక్షణములనుబట్టి వాతము చయావస్థ (స్వస్థాన మునందేవృద్ధి) నొందినదని యెఱుంగదగును. ఇత్తెఱంగుననే పిత్తకఫములకును వృద్ధిహేతు వులను క్షయకారణములను గమనించి చయావస్థను నిర్ణయించునది.)

మరియు వాతాదిదోషములు వానివానికి నిర్ణయింపబడిన నెలవులవిడిచి మార్గాంత రములనుండి స్థానాంతరమునకుబోయి సంచరించిన నయ్యది ప్రకోప మగబడును. అట్టియెడ వాతాదిదోషముల ప్రకోపమునకు వేరువేరుగ జెప్పబడినలక్షణములు గానబడును. అట్టి ప్రకోపముచే శరీరము స్పష్టతప్పి రోగములు కల్గును.

మరియు మూడుదినములు వాతాదిదోషములకువిషమములగుగుణములు కలవస్తువుల సేవించిన నాయాదోషములు ప్రకోపంచును. అట్టిప్రకోపమునందు క్షయమునకు హేతువులైన గుణములు గలవస్తువులయందు ద్వేషముకల్గి రుచింపకుండును. ఈలక్షణమునుబట్టియే దోషము ప్రకోపావస్థ నున్న దని యెఱుంగునది.

మరియు దోషములు స్వస్థానమున వృద్ధిక్షయములులేక సమస్థితినుండినచో నప్పుడు వికృతిచెందకయుండును. అదియే దోషసామ్యావస్థ, అప్పుడు దోషములు శమనమునన్న వని యెఱుంగునది.

త్రిదోషములకు కాలకృతచయాద్యవస్థలు

మూ. చయప్రకోపప్రశమాః వాయోః గ్రీష్మాదిషు త్రిషు,
వర్షాదిషు తుపిత్తస్య శ్లేష్మణశ్శిశిరాదిషు. ౯
ఇతి కాలస్వభావోఽయం.....

వ్యా. గ్రీష్మ-వర్ష-శరదృతులయందు వాతము క్రమముగ చయ-ప్రకోప-ప్రశమా వస్థలనొందును. (వాతము గ్రీష్మఋతువునచయంబును, వర్షఋతువున ప్రకోపంబును, శరదృతువున శమంబును నొందునని భావము)

మరియు వర్ష-శరత్-హేమంతఋతువులయందు పిత్తము క్రమముగ చయ-ప్రకోప-ప్రశమముల నొందును. (పిత్తము వర్షఋతువున చయంబును, శరదృతువున ప్రకోపంబును, హేమంతమున ప్రశమంబును నొందు నని భావము)

మరియు శిశిర-వసన్త-గ్రీష్మఋతువులయందు కఫము వరుసగ చయ-ప్రకోప-ప్రశమములనొందును. (కఫము శిశిరఋతువున చయంబును, వసంతఋతువున ప్రకోపమును, గ్రీష్మఋతువున ప్రశమమును నొందు నని భావము).

ఇత్తెఱంగున వాతపిత్తకఫములకు చయప్రకోపప్రశమావస్థలు ఆయాఋతుస్వభావమునం గల్గును. కావున నిది కాలకృత మగు నవస్థాభేదములు.

ఆహారాదివశమున చయాదులుగల్గుట

మూ. .....ఆహారాదివశాత్పునఃౘ

చయాదీ యాన్తా సద్యోపి దోషాః కాలేఽపి వా నతు. ౧౦

వ్యా. మరియు వాతాదిదోషములు అన్నపానాదిరూపములగు ఆహారభేదము చేతను విహారాదులభేదముచేతను, తక్షణమనచే (పైజెప్పినకాలనియతినపేక్షింపకయే) చయప్రకోపప్రశమముల నొందును. మఱియు అన్నము, పానము, రసాయనము, వాజీకరణము, వమనము, విరేచనము మొదలగువాని ప్రయోగముల నుపయోగించినచో వాని సామర్థ్యమునంజేసి వాతాదిదోషములు వాని చయాద్యవస్థలకు నియతములగు కాలమునందును చయప్రకోపప్రశమముల బొందకుండును. (పైనియమముచేత వాతాదిదోషములు చయాద్యవస్థలనొందుటకు పైజెప్పిన కాలనియమమునకంటె ఆహారవిహారాదులే ముఖ్యకారణము లని తేలుచున్నది.)

వాతము ప్రకోపించుటకు కారణములు

మూ. తిక్తోషణకషాయాల్పరూక్షప్రమితభోజనైః,
ధారణోదీరణనిశాజాగరాత్యుచ్చభాషణైః. ౧౧
క్రియాతియోగభీశోకచిన్తావ్యాయామమైథునైః,
గ్రీష్మాహోరాత్రిభుక్తాన్తే ప్రకుప్యతి సమీరణః. ౧౨

వ్యా. చేదు, కారము, వగరు అనుసీరసములుగల పదార్థముల భుజించినను, మిక్కిలి కొంచెముగ భుజించినను, జిడ్డులేక రూక్షములుగనుండు పదార్థముల భుజించినను, నియతకాలము నతిక్రమించి భుజించినను, మలమూత్రాదులు వెడలనున్నతరి వానిని వెడల నీయక నిరోధించి వేగమునాపియున్నను, వానివేగము లేనియపుడు బలపంతముగ మల మూత్రాదులవెడలించినను, రాత్రులయందు నిద్దురమేల్కాంచియున్నను, మిక్కిలి బిగ్గరగ మాట్లాడినను, వమనము విరేచనము మున్నగుపంచకర్మములను వానిప్రమాణము నతిక్రమించి యధికముగజేసికొన్నను, భయపడినను, దుఃఖించినను, మనస్సున మిక్కిలి చింతించినను, దేహపరిశ్రమమును అధికముగజేసినను, కనబలమునకు మిక్కుటముగ సంభోగముజేసి

నను, ఇట్టికారణములచేత వాతము ప్రకోపముచెందును. మరియు గ్రీష్మకాలమునందును, పగటియన్నమున (మూడవభాగమున)ను, రాత్రికడపటిమూడవభాగమునను, భుజించిన యాహారము జీర్ణమగుసమయమందును, కూడ వాతము ప్రకోపించును.

పిత్తప్రకోపకారణములు

మూ. పిత్తం కట్వమ్లతీక్ష్ణోష్ణపటుక్రోధవిదాహిభిః,
శరన్మధ్యాహ్నరాత్ర్యర్ధవిదాహసమయేషు చ. ౧౩

వ్యా. కారము పులుపుగలపదార్థములభుజించినను, తీక్ష్ణగుణముకల ఆవాలు మున్నగువానినిసేవించినను, ఉష్ణవీర్యంబును గుణంబును కలపదార్థములను, ఉప్పగలపదార్థములను, మంటపుట్టించుపదార్థములను భుజించినను, కోపపడినను పిత్తము ప్రకోపించును. మరియు శరదృతువునందును, మధ్యాహ్నకాలమునను, అర్ధరాత్రికాలమునను, భుజించినయాహారము జీర్ణించుమధ్యకాలమునందునుగూడ పిత్తము ప్రకోపించును.

కఫద్వంద్వప్రకోపకారణములు

మూ. స్వాద్వమ్లలవణస్నిగ్ధగురుర్వభిష్యన్దశీతలైః,
ఆస్యాస్వప్నసుఖాజీర్ణదివాస్వప్నాతబృంహణైః. ౧౪
ప్రచ్ఛర్దనాద్యయోగేన భుక్తమాత్రవసన్తయోః,
పూర్వాహ్ణే పూర్వరాత్రే చ శ్లేష్మాద్వన్ద్వస్తసంకరాత్. ౧౫

వ్యా. మధురరసంబులును, ఆమ్లరసంబులును, లవణరసంబులు నగుపదార్థముల భుజించినను, స్నిగ్ధంబులును (మిక్కిలి జిడ్డుగల్గినవియు), అజీర్ణము కల్గించునవియు, నాసారంధ్రములు మున్నగుస్రోతోమార్గముల ద్రవముబుట్టించునవియు, గుణవీర్యములచే శీతలంబులును నగుపదార్థముల భుజించినను, ఎల్లప్పుడు కూర్చొనియండినను, నిదురించినను, సుఖము నధికముగ ననుభవించుచున్నను, భుజించినయాహారము జీర్ణముగాకున్నను, పగటి పూట నిదురించినను, శరీరమును బలియజేయుపదార్థముల నధికముగ నుపయోగించినను, అవసరమైనప్పుడు వమనవిరేచనాదులచే శోధనముచేసికొనకున్నను, కఫము ప్రకోపించును. మరియు భోజనముచేసినవెంటను, వసంతఋతువునందును, రాత్రియొక్కయు పగటియొక్కయు మొదటిమూడవభాగమునందును కఫము ప్రకోపమునొందును. మరియువాత పిత్తకఫములకు మూటికిని వేరువేరుగ జెప్పినకారణములతో రెండేసిదోషములకారణములు సంక్రమించినపుడు రెండేసిదోషములు ప్రకోపించును. ఇదియే ద్వంద్వజవ్యాధికికారణమగును.

త్రిదోష(సన్నిపాత)ప్రకోపకారణములు

మూ. మిశ్రీభావాత్సమస్తానాం సన్నిపాత స్తథా పునః,
సజీర్ణాజీర్ణవిషమవిరుద్ధాధ్యశనాదిభిః. ౧౬
వ్యాపన్నమద్యపానీయ శుష్కశాకామమూలకైః,
పిణ్యాకమృద్వసురాపూతిశుష్కకృశామిషైః. ౧౭
దోషత్రయకరైస్తైస్తైః తథాన్నపరివర్తతః,
థాతోర్దుష్టాత్ పురోవాతాత్ గ్రహావేశాద్విషాద్గరాత్. ౧౮
దుష్టాన్నాత్పర్యుషాస్నేహాత్ గ్రహోజన్యగ్రపీడనాత్,
మిథ్యాయోగచ్చ వివిధాత్ పానానాం చ నిషేవణాత్. ౧౯
స్త్రీణాం ప్రసవవైషమ్యాత్ తథా మిథ్యోపచారతః,
నిదానమేతద్దోషాణాం.....

వ్యా. పైని త్రిదోషములకు వేరువేరుగ జెప్పబడిన ప్రకోపకారణములు అన్నియు మిశ్రముగనున్నయెడ దోషములు మూడును సమకాలమున ప్రకోపమునొం దును. ఇదియే సన్నిపాతరోగములు గల్గుటను కారణము. మరియుం:—పథ్యములును అపథ్యములుసైన యనేకపదార్థముల నొకటిగజేర్చి భుజించుట, ఆహారము జీర్ణముకాని యపుడు మరల భుజించుట, విషమాశనము (అకాలమున భుజించుట, లేక పరిమితి కధిక ముగసైనను మిక్కిలి తక్కువగసైనను భుజించుట), పరస్పరవిరుద్ధములగు క్షీరమత్స్యా దుల నొకటిగజేర్చి భుజించుట, భుజించినతోడనే మరల భుజించుట, ఇవి మున్నగుభోజన భేదములచేతను త్రిదోషములు సమకాలమున ప్రకోపించును. మరియు పురుగులు మున్నగు వానిసంబంధమునంజేసి దుష్టములగుత్రాగుడునీళ్లు మద్యము మున్నగుద్రవపదార్థములద్రావి నను, ఎండినకూరగాయలను దుంపలను భుజించినను, తెలికపిండి, మట్టి, యవలు, సారాయి దుర్గంధమైనమాంసము, ఎండినమాంసము, కృశించినజంతువులమాంసము, ఈపదార్థములను భుజించిన ను త్రిదోషములు ప్రకోపించును. మరియు రసము గంధకము మున్నగుధాతు వులసంబంధముచే దుష్టమైనగాలిచేతను, తూర్పుగాలిచేతను, భూతాదిగ్రహము లావే శించుటచేతను, స్థావరజంగమరూపమైన విషమునొక్కసంబంధముచేతను, శరీరమున నిమిడి జీర్ణముగాకుండువిషముచేతను, అట్టివిషములసంబంధముచే దుష్టమైనయన్నమును భుజించుట చేతను, కొండపై నెక్కుటచేతను, సూర్యాదిగ్రహములలో క్రూరములైనగ్రహములు జన్మనక్షత్రములో కలియుటచేతను, పలుదెఱంగులైనవిహారాదులను గ్రమము నతిక్ర మించిచేయుటచేతను, పలుదెఱంగులైన పానద్రవ్యములను విధినియమములేక సేవించుట

చేతను, స్త్రీలకు సాధారణముగాక అక్రమమైన ప్రసవము కల్గుటచేతను, ప్రసవించిన బాలింతరాండ్రు అపథ్యములగు నాహారవిహారాదుల సల్పుటచేతను, (ఇట్టికారణములచే గూడ వాతాదిదోషములు మూడును సమకాలమున ప్రకోపించును. ఇట్టికారణములచే ప్రకుపితములగుమూడుదోషములచే గల్గిదరోగములు సాన్నిపాతికములు. ఇత్తెఱంగున వాతపిత్తకఫములు వేరువేరుగను, అన్నియు సమకాలముగ కలిసియు ప్రకోపించుటకు నిదానములు కారణములు చెప్పబడినవి.

ప్రవృద్ధవాతకృత్యములు

మూ. .....వృద్ధస్తుకురుతేఽనిలః. ౨౦

కార్శ్యకార్ణ్యశ్లక్ష్ణకామిత్వకమ్పానాహశీతకృద్ధ్మీహా,
బలనిద్రేన్ద్రియభ్రంశప్రలాపభ్రమదీనతాః. ౨౧

వ్యా. వాతము వృద్ధినొందినపుడు శరీరము కృశించును. శరీరము నల్లబడును. వేడిని కోరును. శరీరము వడకును. ఆనాహము (కడుపుబ్బరము) కల్గును. మలము బంధించును. బలమునకును నిద్రకును ఇంద్రియములకును హానికల్గును. అర్థములేక మాటలాడును. చక్రమువైనున్న వానివలె శరీరము తిరుగునట్లుండును. మిక్కిలి దీనముగ మాటలాడును. (వృద్ధినొందినవాతము వైశేషికనక్రియల జేయుననిభావము)

ప్రవృద్ధపిత్తకృత్యములు

మూ. పీతవిణ్మూత్రనేత్రత్వాక్తృట్ క్షుత్ప్రదాహాల్పనిద్రతాః
పిత్తం.....

వ్యా. పిత్తము వృద్ధినొందినచో మలము మూత్రము నేత్రములు త్వక్కు ఇవి యన్నియు పచ్చనగును. ఆకలిదప్పులు అధికమగును. నిదుర తగ్గును.

ప్రవృద్ధశ్లేష్మకృత్యములు

మూ. .....శ్లేష్మాగ్నిసదసత్ప్రసేకాలస్యగౌరవమ్. ౨౨
శైత్యశైత్యశ్లథాఙ్గత్వం శ్వాసకాసాతినిద్రతాః,

వ్యా. శ్లేష్మము వృద్ధినొందినపుడు జఠరాగ్ని మందగించును. నోట నీరూరును. పనులయం దాసక్తిలేక స్త్రీలుమాలికగానుండును. శరీరము బరువుగనుండును. శరీరము తెల్లనై చల్లగ నుండును. అవయవములు శిథిలములుగ నడలిన ట్లుండును. శ్వాసకాసంబులును అతినిద్రయు కల్గును. (వృద్ధినొందినకఫము వైశేషికలక్షణముల గల్గించు ననిభావము).

ప్రవృద్ధరసరక్తకృత్యములు

మూ. రసోఽపి శ్లేష్మవద్రక్తం ప్లీహావిసర్పనిద్రధీ. 13
కుష్ఠవాతాస్రపిత్తాస్రగుల్మోపకుశకామలాః,
వ్యఙ్గాగ్నిసాదసమ్మోహరక్తత్వఙ్మేత్రమూత్రతాః. 14

వ్యా. రసధాతువు వృద్ధిచెందినచో శ్లేష్మవృద్ధియందు జెప్పబడిన అగ్నిమాంద్యము మున్నగువానిం గలిగించును. రక్తమువృద్ధినొందినయెడ విసర్పము, ప్లీహము, నిద్రధి, కుష్ఠము, వాతరక్తము, పిత్తరక్తము, గుల్మము, ఉపకుశమనుదంతరోగము, కామల, వ్యంగము, అగ్నిమాంద్యము, మోహము, చర్మము నేత్రములు మూత్రము అనుమీనియందు రక్తవర్ణము, ఇవి మున్నగువికారముల గల్గించును.

ప్రవృద్ధమాంసమేదోధాతువులకృత్యములు

మూ. మాంసాద్గణ్డార్బుదగ్రన్థిగణ్డోరూదరవృద్ధితాః,
కణ్డాదిష్వధిమాంసంచ; తద్వన్మేదస్తథాశ్రమమ్.
అల్పేఽపి చేష్టితే శ్వాసం స్ఫిక్స్తనోదరలమ్బితాః. 15

వ్యా. మాంసము వృద్ధినొందుటవలన గండము (గండమాలగళగండము) అర్బుదవ్రణము, గ్రంథులు అను నీరోగములు కల్గును. చెక్కిట్లును, తొడలును, ఉదరంబును బలిసియుండును. కంఠమునందును నోటియందు లోభాగమున దవుడలయందును, నాలుకయందును అధికమాంసము కలుగును.

మరియు మేదస్సు వృద్ధినొందినను పైజెప్పినగండాదిరోగములు కల్గును. మరియు ఎంతమాత్రను పనిచేసినను విశేషముగ శ్రమంబును కలుగును. శ్వాస మధిక మగును. పిరుదులును స్తనంబులును ఉదరంబులు వృద్ధినొంది వేలునట్లుండును.

ప్రవృద్ధఅస్థి-మజ్జ-శుక్రములకృత్యములు

మూ. అస్థ్యధ్యస్థ్యధీదన్తాంశ్చ;మజ్జానేత్రాఙ్గగౌరవమ్,
పర్వసు స్థూలమూలాని కుర్యాత్ కృచ్ఛ్రాణ్యరూంషి చ. 16
అతిస్త్రీకామతాం వృద్ధం శుక్రం శుక్రాశ్మరీమపి,

వ్యా. అస్థివృద్ధినొందినయెడ అస్థులపై నస్థులును, దంతములపై దంతములును కల్గును, మజ్జవృద్ధినొందినచో నేత్రములయందును అవయవములయందును గురుత్వము కలుగును. కృచ్ఛ్రసాధ్యములై స్థూలములైన మూలములు కలపిటికలు వ్రేళ్లగణుపులయందు కల్గును. శుక్రము వృద్ధినొందినయెడ స్త్రీసంబంధమైనకామము మిక్కిలి యధిక మగును. శుక్రాశ్మరీరోగము సంభవించును.

ప్రవృద్ధమలమూత్రములకృత్యములు

మూ. కుక్షౌ వాటోపమాధ్మానం గౌరవం వేదనాం శకృత్. 28
మూత్రం తు వస్తినిస్తోదం కృచ్ఛ్రేప్యకృతసంజ్ఞతామ్,

వ్యా. మలము వృద్ధిజెందినచో కడుపుబ్బరించును. ప్రేవులు గడవిడగా నరచును. గురుత్వముగా నుండును. శరీరమున వేదనకలుగును. మూత్రము వృద్ధినొందినపుడు పొత్తి కడుపున సూదులపొడిచినట్లు బాధకలుగును. మూత్రము వెడలినను వెడలకున్నట్లు బాధ కలుగును.

ప్రవృద్ధస్వేదాదికృత్యములు

మూ. స్వేదోఽతిస్వేదదౌర్గన్ధ్యకణ్డూ: వీవం చ లక్షయేత్. 29
దూషితాదీనపి మలాన్ భావాన్ స్వగురుతాదిభిః,

వ్యా. స్వేదము వృద్ధిజెందిన-చో నధికముగ చెమటవెడలును. శరీరముపైని దుర్గం ధంబును దురదయు కల్గును, ఇత్తెరంగునసే కన్నులు చెవులు ముక్కు- వీనియందలి మల ములవృద్ధిని ఆయాస్థానములయందలి మలాధిక్యమునుబట్టియు, గురుత్వమును దురదను బట్టియు గమనించునది.

క్షీణవాతకృత్యములు

మూ. లిఙ్గం క్షీణేఽనిలేఽఙ్గస్య సాదోఽల్పం భాషితే హితమ్,
సంజ్ఞానాశస్తథా శ్లేష్మవృద్ధ్యుక్తామయసమ్భవః. 30

వ్యా. వాతము స్వప్రమాణమునకంటె తగ్గి క్షీణించినచో హస్తపాదాద్యవయవ ములకు వానివానికృత్యములయందు శక్తితగ్గును. స్వల్పముగ సంభాషించును. శరీరముపై ప్రజ్ఞతప్పును. శ్లేష్మవృద్ధిలోజెప్పియున్న అగ్నిమాంద్యాద్యుపద్రవములును కల్గును. (ఈ ప్రకరణమున "క్షీణే" అనుపదమునకు స్వప్రమాణమునకంటె తగ్గినది యని యర్థము. కావున వాతాదులు వానివానిపరిమితికన్న తక్కువగనున్నపుడు ఆయారోగములు కల్గు నని యర్థము. అటుగాక వాతాదులు బొత్తుగ నశించినప్పుడు శరీరధారణమున కవకాశమే యుండదోదు).

క్షీణపిత్తకఫకృత్యములు

మూ. పిత్తే మన్దోఽనలశ్శీతం ప్రభాహానిః; కఫే భ్రమః. 31
శ్లేష్మాశయానాం శూన్యత్వం హృద్గ్రీవాశ్లథసన్ధితా,

వ్యా. పిత్తము క్షీణించినపుడు అగ్నిమాంద్యంబును, శీతలంబును, శరీరకాంతివా నియం కల్గును. కఫము క్షీణించినయెడల భ్రమము కల్గును. కఫమును స్థానములైన రొమ్ము

శిరస్సు కీళ్లు మొదలగుస్థానములయందు శ్లేష్మము లేకుండును. రొమ్ము నొప్పికల్గును. కీళ్లు సడలును.

క్షీణరసరక్తకృత్యములు

మూ. రసే కార్శ్యం భ్రమశ్శ్రమః గ్లానిశ్శబ్దాసహిష్ణుతా. 30
రక్తేఽస్రశిరప్రీతిశ్చిరాత్సైథిల్యరూక్షతాః.

వ్యా. రసధాతువు క్షీణించినపుడు శరీరముపై బిడ్డలేక రూక్షముగ నుండును. లేక శరీరము కృశించును. భ్రమము కల్గును. శోషయం బడలికయం శబ్దమును సహింప లేమియు కల్గును. రక్తము క్షీణించినచో పులుపుకలవస్తువులయందును మిక్కిలి చల్లనైన వస్తువులయందును అభిలాష కల్గును. సిరలు శిథిలములై యుండును. శరీరముపై బిడ్డ లేకుండును.

క్షీణమాంసమేదఃకృత్యములు

మూ. మాంసేఽస్థ్యగ్లానిగండస్ఫిక్ శుష్కతాసన్ధివేదనాః. 31
మేదసిస్వపనం కట్యాః ప్లీహోన్నవృద్ధిః కృశాఙ్గతా

వ్యా. మాంసము క్షీణించినచో ఇంద్రియములకు గ్లానియం, చెక్కిళ్లయందును పిరుదులయందును కృశతయు, సందులయందు సూదులగ్రుచ్చువిధముగ వేదనయు కల్గును, మేదస్సు క్షీణించినపుడు నడుము బలహీనమై చమటపోయుండును. ప్లీహము వృద్ధినొందును, శరీరము కృశించును.

క్షీణాస్థిమజ్జాకృత్యములు

మూ. అస్థ్యస్థితోదస్వదనంద న్తకేశనఖాదిషు. 33
ఆస్థ్నాంమజ్జనిసౌషిర్యంభ్రమస్తిమిరదర్శనమ్.

వ్యా. అస్థులు క్షీణించినచో అస్థులయందు వేదనకల్గును. దంతములు, వెండ్రుకలు, గోళ్లు మున్నగునవి యూడును, మజ్జ క్షీణించినపుడు అస్థులయందు సందు లేర్పడును. చక్రము నున్నవానివలె ఒడలు తిరుగును. చీకటిలో నున్నట్లు కన్నులు గానరాకుండును.

క్షీణశుక్రకృత్యములు

మూ. శుక్రేచిరాత్ప్రసిచ్యేత శుక్రం శోణితమేవ వా. 34
తోదోఽత్యర్థం వృషణయోః మేఢ్రం ధూమాయతీవచ,

వ్యా. శుక్రము క్షీణించినయెడ సంభోగసమయమున చిరకాలమునకు శుక్రము పైలంవెడలును, లేక రక్తము పైలువెడలున. మేఢ్రరంధ్రమునుండి పొగవెడలునట్లు బాధ కల్గును. ఆండములయందు అధికముగ నొప్పిపుట్టును.

క్షీణమలమూత్రస్వేదకృత్యములు

మూ. పురీషేవాయురన్త్రాణిసశబ్దోవేష్టయన్నివ. 34
కుక్షౌభ్రమతియాత్యూర్ధ్వంహృత్పార్శ్వేపీడయత్భృశమ్,
మూత్రేఽల్పంమూయేత్కృచ్ఛ్రాత్ వివర్ణం పాస్రమేవవా. 35
స్వేదోరోమచ్యుతిఃస్తబ్ధరోమతాస్ఫుటనం త్వచః,

వ్యా. పురీషము క్షీణించినపుడు వాతము శబ్దముతోగూడి ప్రేవులను చుట్టుకట్లు ఉదరమునందే తిరుగుచు రొమ్మునందును ప్రక్కలయందును అధికముగ బాధకల్గించును. ఒకసమయమున పైకెగసి వ్యాపించును. మూత్రము క్షీణించినసమయమున మూత్రము మిక్కిలి స్వల్పముగనైనను, మిక్కిలి కష్టముగనైనను బైటవెడలును. అట్టిమూత్రము రంగుమారియైనను, లేక రక్తముతోగూడియైనను బైటవెడలును. చెమట క్షీణించినపుడు వెండ్రుకలు రాలును. లేక శరీరముపైనిరోమములు స్తంభించును. చర్మము పగులును.

సూక్ష్మమలక్షయలక్షణములు

మూ. మలానామతిసూక్ష్మాణాందర్శనం లక్షయేత్ క్షయమ్,
స్వమలాయనసంశోషతోదశూన్యత్వలాఘవైః. 36

వ్యా. మిక్కిలి సూక్ష్మములగుటంజేసి బహుకష్టముచే గమనింపవలసిన మిక్కిలి సూక్ష్మములైన మలములయొక్క క్షయమును ఆయామలస్థానములయొక్క శోషబాధశూన్యత (మలాభావము) లాఘవము మొదలగులక్షణములచే దెలియనగును.

ధాతువులవృద్ధిక్షయములకు కారణములు

మూ. స్వస్థానస్థస్యకాయాగ్నేరంశాధాతుషుసంశ్రితాః. 37
తేషాంసామ్యాతిదీప్తిభ్యాంధాతువృద్ధిక్షయోద్భవః.

వ్యా. శరీరమున సంస్థానమునందుండు కాయాగ్నియొక్క అంశములు ఆయాధాతువులతో సంక్రమించియుండును. ఇదియే ధాత్వగ్ని యని చెప్పబడును. అట్టిధాత్వగ్నులు సమస్థితినున్నప్పుడు ఆయాధాతువు వృద్ధినొందును. అట్టిధాత్వగ్నియొక్కదీప్తి మిక్కిలి యధికమైనపుడు ఆయాధాతువులు క్షీణించును. కావున ధాతువులవృద్ధిక్షయములకు ధాత్వగ్నులసమస్థితి అతిదీప్తులు కారణము లని భావము.

ధాతువులవృద్ధిక్షయక్రమము

మూ. పూర్వోధాతుఃపరాంహుర్యాత్ వృద్ధఃక్షీణశ్చతద్విధమ్,
రసాదిష్వేషదోషేషు వ్యాధయస్సమ్భవన్తియే.
తజ్జాతా ఇత్యుపచారేణ తానావక్ష్యతదాహవత్. 40

తత్రాస్థిని స్థితో వాయుః పిత్తం తు స్వేదరక్తయోః,
శ్లేష్మాశేషేషు తేనైషా మాశ్రయాశ్రయిణాం మిథః.
యదేకస్య తదన్యస్య వర్ధనక్షపణౌషధమ్.

వ్యా. రసాదిధాతువులలో ముందటిధాతు కొకటి క్షీణించినచో నయ్యది తక్కినధాతువులను వరుసగ క్షీణింపజేయును. అయ్యది వృద్ధినొందినచో తక్కినధాతువులను వరుసగ వృద్ధినొందించును. (రసరక్తాదిధాతువు లేదును ఒకదానివలన నొకటి కల్గును. అట్టియెడ రసధాతువు వృద్ధినొందినచో దాన జనించురక్తధాతువును, రక్తధాతువు వృద్ధినొందినచో దానంగల్గుమాంసధాతువును ఇత్తెఱంగుననే తక్కినధాతువులను వరుసగ వృద్ధినొందును. ఇత్తెఱంగుననే ముందటిధాతువు క్షీణించినచో వరుసగ తక్కినధాతువులును క్షీణించు ననియు భావము) అత్తెఱంగున రసాదిధాతుల నాశ్రయించియుండుదోషములు దుష్టములై వానికి నెలవులైన ధాతువులను చెరిచి రోగముల గల్గించును. అట్టి రోగములు వాతాదిప్రకోపమునగల్గినను వాని కాశ్రయములైనధాతువైషమ్యమున (వృద్ధిక్షయములచేత) గల్గిన వని గౌణముగ వ్యవహరింపబడును.

మరియు వాతము ఆస్థుల నాశ్రయించియుండును. పిత్తము చెమటను రక్తమును ఆశ్రయించియుండును. కఫము తక్కినమాంసము, మేదస్సు, మజ్జ, శుక్రము అనునాల్గు ధాతువుల నాశ్రయించియుండును. ఇత్తెఱంగున వాతాదిదోషములును రసాదిధాతువులును పరస్పరము ఆశ్రయాశ్రయిభావమునొందియుండును. మరియు వైశెష్యనిరీతిగ ధాతువులవృద్ధిక్షయములు వరుసగ నొకటినొకటి యాశ్రయించియుండును కావున ఒక ధాతువును వృద్ధినొందించునౌషధము వేరొకధాతువునకును వృద్ధికరమగును. ఒకధాతువును క్షీణింపజేయునౌషధము వేరొండుధాతువునకు క్షీయకరమగును.

వాతాదిక్షయవృద్ధివికారసామాన్యచికిత్స

మూ. వాయోస్తు వృద్ధిక్షయజా జయేద్బృంహణలఙ్ఘనైః. ౪౨

వ్యా. వాతము యొక్క వృద్ధిక్షయములచే గల్గురోగములయందు బృంహణౌషధములచేతను లంఘనౌషధములచేతను చికిత్స జేయనగును. (వాతవృద్ధియందు బృంహణౌషధంబుచేతను, వాతక్షయమునందు లంఘనౌషధముచేతను చికిత్సచేయవలెనని భావము).

ఇచ్చట సవివరణము నెఱుంగునది:—వాతాదిదోషత్రయవృద్ధిక్షయములచే గల్గు రోగములకు చికిత్స జెప్పునప్పుడు వాగ్భటాచార్యులిట్లు చెప్పిరి:—"వృద్ధిక్షయసముద్భవాన్, వికారాన్ సాధయేచ్ఛీఘ్రం క్రమాల్లఙ్ఘనబృంహణైః, వాయోరన్యత్ర; తజ్జాంస్తు తైరేవోత్క్రమయోజితైః" వైశెష్యనిరీతిగ దోషధాతువులు సంతర్పణముచే వృద్ధియు, అపతర్పణముచే క్షయంబును నొందును; కావున అట్టి దోషధాత్వాదివృద్ధిచే

గల్గినరోగములయందు లంఘనచికిత్సయు, క్షయముచే గల్గినరోగములయందు బృంహణ చికిత్సయు చేయవలెను. (ఇది హేతువిపరీతచికిత్స) ఈనియమము వాయువునకుతప్ప తక్కినపిత్తకఫములకు విధింపబడినది. వాతమునకుమాత్రము పైజెప్పిననియమమునకు వ్యతిరేకముగ వాతవృద్ధియందు బృంహణముబును, వాతక్షయమున లంఘనంబును చేయవలెనని యం భావము. ఇదియే దోషధాతుమలములవృద్ధిక్షయములయందు సామాన్యచికిత్స.

రక్తాదిదోషవృద్ధిక్షీరజనిత్రరోగచికిత్స

మూ. విశేషాద్రక్తవృద్ధ్యుక్తా రక్తస్రుతివిరేచనైః,
మాంసవృద్ధిభవా రోగా శస్త్రక్షారాగ్నికర్మభిః. ౪౩
స్థౌల్యకార్శ్యోపచారేణ మేదోజానస్థిసంక్షయాత్,
జాతా క్షీరఘృతైస్తిక్తసంయుతైర్వస్తిభిస్తథా. ౪౪
విడ్వృద్ధిజానతీసారక్రియయా విట్క్షయోద్భవా,
మేషాజమధ్యకుల్మాషయవమాషతిలాదిభిః. ౪౫
మూత్రవృద్ధిక్షయోత్థాంస్తు మేహకృచ్ఛ్రచికిత్సయా,
వ్యాయామాభ్యంజనస్వేదమద్యైస్స్వేదక్షయోద్భవా. ౪౬

వ్యా. రక్తవృద్ధిచే గలిగినరోగములయందు రక్తమోక్షణవిరేచనములచే చికిత్స చేయవలెను. మాంసవృద్ధిచే గలిగినరోగములయందు శస్త్రకర్మ, క్షారవిధి, అగ్నికర్మలను చికిత్సచేయవలెను. మేదోవృద్ధివలనం గలిగినరోగములయందు స్థౌల్యోపచారములను, మేదస్సుక్షయించుటచే గలిగినరోగములయందు కార్శ్యమునకు జెప్పినయుపచారములను జేయందగును. అస్థిక్షయమువలనగలిగినరోగములయందు తిక్తద్రవ్యములతోగూడిన క్షీరఘృతములచేతను, వస్తిక్రియలచేతను చికిత్సజేయవలెను. పురీషవృద్ధిచే గలిగినరోగములయందు అతిసారమునకు జెప్పినచికిత్సలం జేయవలెను. పురీషక్షయమునం గలిగినరోగములయందు పొట్టేలుయొక్కయు మేకపోతుయొక్కయు మధ్యశరీరమునందలి మాంసముచే చికిత్సజేయవలెను. మరియు మినుములు అలచందలు కారామణులు నువ్వులు మున్నగు మలవృద్ధికరంబులగు ద్రవ్యముల నుపయోగింపంజను. మూత్రవృద్ధియందు ప్రమేహచికిత్సలను, మూత్రక్షయమునందు మూత్రకృచ్ఛ్రమునకు జెప్పినచికిత్సలను జేయనగును. స్వేదక్షయముచే గలిగినరోగములయందు వ్యాయామము, అభ్యంజనము, స్వేదవిధి, మద్యము, అనువానిచే చికిత్సల జేయంజను.

ఇవి రక్తాదిధాతువృద్ధిక్షయములకు విశేషముగ జెప్పబడినచికిత్సలు. మరియు:— మజ్జవృద్ధిచే గలిగినరోగములయందు మధురముగను శీతలముగను ఉండుభోజనములు వాతకరములు. శుక్రవృద్ధిచే గలిగినరోగములయందు సంభోగంబును, వ్యాయామంబును,

శుక్రమును శుద్ధిచేయునట్టి యాహారవిహారాదులు వాతకరములు, ఈవిషయము అష్టాంగసంగ్రహమున నిట్లు చెప్పబడినది:—"శుక్రమజ్ఞామయాన్నాంతు భోజనం స్వాదు శీతలమ్. శుద్ధివ్యవాయవ్యాయామాయచ్చాన్యచ్ఛుక్రశోధనమ్."

దోషవృద్ధిక్షయకరణోపాయము

మూ. యదన్నం ద్వేష్టి యదపి ప్రయేతాఽవిరోధి యత్,
తత్త్యజేత్ తత్సమాన్నంవా తేతే నృద్ధిక్షయాజయేత్. ౪౭

వ్యా. మనుజుడు ఏవిధమైనయాహారమునపై ద్వేషించుచో అట్టియాహారమును వదలి ఏవిధమైనయాహారమును కొరునో అట్టియాహారమును, విరోధమును గలిగించక యుండు ఆహారమును భుజించినయెడ ఆయాదోషములయొక్కయు ధాత్వాదుల యొక్కయు వృద్ధిక్షయములు కాంతించును.

దోషధాత్వాదులప్రకోపక్రమము

మూ. చయాత్ క్షయాచ్చ దోషాణాం కోష్ఠకుర్యాద్బహూగదాన్,
దోషాదష్టారసైద్ధాతూన్ దూషయన్స్యుభయే మలాన్. ౪౮

వ్యా. దోషములు చయాపత్తి (స్వస్థానమునసే స్వప్రమాణాధికముగ వృద్ధినొందుట)చేతను, పైజెప్పినరీతిగ (స్వప్రమాణమునకన్న) క్షీణించుటచేతను ప్రకోపము నొందును. మరియు అయోగమిథ్యాగ అతియోగములుగ నుపయోగింపబడిన మధురాదిరసములచేవాతాదిదోషములు దుష్టములై రసాదిధాతువులను దుష్టములుగజేయును. దుష్టములగు దోషంబులును ధాతువులును రెండును పురీషాదిమలములను దుష్టములుగజేయును. అట్టిదోషాదులు నానావిధములగురోగములను గలిగించును.

స్రోతోదుష్టలక్షణము

మూ. అతిప్రవృత్తిస్సంగో వాసరాణాం గ్రన్థయోఽపివా,
విమార్గతోవాగమనం స్రోతసాం దుష్టలక్షణమ్, ౪౯

వ్యా. స్రోతస్సులు దుష్టములైనయప్పుడు ఆయాస్రోతస్సులనుండి స్రవించుమలాదులు అధికముగానైనను వెడలును. లేక బైటవెడలక బద్ధగించును. లేక యవి గ్రంథివలె కఠినములగును. లేక మార్గాంతరములనైన వెడలును. ఇది స్రోతోదుష్టలక్షణము.

దోషధాత్వాదులచే రోగోత్పత్తిక్రమము

మూ. వ్యాపీన రసధాతుర్వా విక్షేపోచితకర్మభిః,
యుగపత్సర్వతోఽజస్రం దేహో విక్షిప్యతే సదా. ౫౦
క్షిప్యమాణాః ఖలైగుణ్యాద్రసస్సృజతి యత్ర సః,

తస్తిగ్ వికారం కురుతే ఖే వర్షమివతోయదః. ౫౧
దోషాణామపి చైవం స్యాత్ ఏకదేశ ప్రకోపనమ్,
ప్రతిరోగమితి క్రుద్ధా రోగధిష్ఠానగామినః. ౫౨
రసాయనీః ప్రపద్యాశుదోషాదేహేఽపి కుర్వతే,

వ్యా. (శరీరమునందెల్ల వ్యాపించియుండు) వ్యానవాతముచేత విక్షేపమునకు (పలుదెరంగుల వ్యాపింపజేయుటకు) దగినపనులంజేసి రసధాతువు విక్షిప్తమైన సమకాల మున శరీరమునందెల్ల వ్యాపించుచు నెల్లప్పుడును సర్వశరీరమున నుండును. అట్లు రస ధాతువు వ్యానవాతముచే వ్యాపింపజేయునపుడు అట్టి రసధాతువు సంచరించుమార్గము విషమస్థితి నుండుటవలన నయ్యది యెచ్చట నడ్డగింపబడి నిలచునో ఆస్థానమున (ఆకసమున గాలిచే విక్షిప్తమైనమేఘము వర్షించువిధముగ) రోగమును కలిగించును. వాతాదిదోషము లును ఇత్తెఱంగుననే శరీరమునం దేకదేశమున ప్రకోపించి రోగమును గలిగించును. మరియు వాతాదిదోషములు మిథ్యాహారాదులచే బ్రకుపితములై ఆహారోగములకు స్థానముల వ్యాపించి రసము ప్రవహించు సిరలజేరి శరీరమునం దాహారస్థలములయందు రోగముల గలిగించును. ఇత్తెఱంగుననే ప్రతిరోగమునకును ఉత్పత్తిక్రమము నెఱుంగునది.

వాతకృత్యములు

మూ. స్రసనం సవ్యధస్వాపసాదరుక్తో దభేదనమ్. ౫౩
సద్దాజ్జృంభజ్జసజ్ఞాచ దన్తహర్షణతర్షణమ్,
కమ్పపారుష్యసౌషిర్య శోషస్పన్దన వేష్టనమ్,
స్తమ్భః కషాయరసతా వర్ణశ్యావోఽరుణోఽపికా,
కర్మణివాయోః.....

వ్యా. అంకితులు మోకాళ్లు మున్నగుకీళ్లు జారుట, నొప్పి, స్పర్శము శరీరమునకు దెలియకుండుట, అయాఅవయములచే జేయవలసినపనులయందు వానివానికి శక్తియుడు గుట, శరీరమున పోటు, సూదులగ్రుచ్చినవిధముగ పోటు, పగులగొట్టబడినవిధముగ బాధ, మలమూత్రాదులు బైటపెడలక యడ్డుపడుట, అవయవములకు భంగముకలుగుట, అవయవములు ముడుచుకొనియుండుట, దంతహర్షము, దప్పికల్గుట, వణకు, శరీరము పరుషముగనుండుట, అస్థులయందు రంధ్రములుపడుట, శరీరము శుష్కించుట, అవ యవము లదరుట, అవయవములు గొంకరులుపోవుట, చేతులు, కాళ్లు మున్నగునవయవ ములు ముడుచుటకు చాచుటకును వలనుపడక స్తంభించుట, నోరు పగరుగనుండుట, శరీర వర్ణము శ్యామలముగనైనను అరుణవర్ణముగనైన నుండుట ఇవియన్నియు వాతముయొక్క కృత్యములు.

పిత్తకృత్యములు

మూ. .....పిత్తస్య రాగదాహోష్మ పాకితాఃపి. ౫౫
స్వేదః క్లేదస్స్రితిర్గోధః సదనం మూర్ఛనం మదః,
కటుకామ్లౌ సౌవర్ణః పాండుకారుణవర్ణితాః. ౫౬

వ్యా. శరీరము రక్తవర్ణమగుట, శరీరమునందెల్లమంట, ఆవిరిపచ్చునట్లుండుట, జీర్ణశక్తికలుగుట, చెమటపట్టుట, చెమ్మకలుగుట, స్రవించుట, గోధము (పైచెప్పిన క్లేదమధికమగుట), క్రియలయందు సామర్థ్యములేకుండుట, మూర్ఛకలుగుట, మదము (తిక్కదొత్తినట్లుండుట), కటుకామ్లరసములు, తెలుపు ఎరుపువర్ణములుతప్ప తక్కిన వర్ణములు, ఇవియన్నియు పిత్తముయొక్కకృత్యములు.

కఫకృత్యములు

మూ. స్నేహ్మణ స్స్నిగ్ధకాఠిన్య కణ్డూ శీతత్వగౌరవమ్,
మిన్థోపలేప స్థైమిత్యశోఫాప క్వ్యతి నిద్రతాః. ౫౭
వర్ణశ్వేతోరసౌ స్వాదులవణౌ చిరకాదితా.

వ్యా. స్నేహము (జిడ్డు), కాఠిన్యము, దురద, చల్లదనము, బారము, స్రోతోబంధము, అస్థ్యాదుల కుపలేపము, స్థైమిత్యము (అవయవములపై తడిగుడ్డగప్పినట్లు మొద్దుబారియుండుట), శోఫ (నంజు), అజీర్ణము, అతినిద్ర, తెల్లనిరంగు, మధురలవణరసములు, పనులయం దాలస్యము ఇవియన్నియు కఫముయొక్క కృత్యములు.

దోషలక్షణప్రయోజనము

మూ. ఇత్యశేషామయవ్యాపి యదుక్తం దోషలక్షణమ్. ౫౮
దర్శనాద్యైరవహిత స్తత్సమ్యగుపలక్షయేత్,

వ్యా. ఇట్లెయింగున పైచెప్పబడినవాతాదిదోషలక్షణములు ఎవ్వికలవో అయ్యవి కలుదానింగులైన వ్యాధులన్నింటియందు వ్యాపించియుండును. వ్యాధులయొక్క యవస్థాభేదములను విభాగములను జక్కగ దెలిసినవైద్యవరుడు వానిలక్షణములను దర్శన-స్పర్శన-ప్రశ్నాదులచేత సావధానముగ జక్కగ గమనించవలెను.

రోగద్వైవిధ్యము (నిజాగన్తుభేదము)

మూ. నిజాగన్తు విభాగేన ద్విప్రకారాస్సమాసతః. ౫౯
ఆమయాస్తేషు తు నిజాశ్శారీరాదోషహేతుకాః,
యేభూతవిషవాయ్వగ్ని శస్త్రభజ్జాదిసమ్భవాః. ౬౦
రాగద్వేషభయాద్యాశ్చ తే స్యు రాగన్తవోగదాః,

వ్యా. రోగములు (అవాంతరభేదములచే నానావిధములుగ నుండినను) నిజములనియు, ఆగంతుకము లని సంగ్రహముగ రెండు తెఱంగులుగ నుండును. అందు వాతపిత్తకఫములను శారీర (శరీరసంబంధములైన) దోషములయొక్క వైగుణ్యమును కారణముగఁ గొని సంభవించుజ్వరాదిరోగములు నిజములు, భూతావేశము, విషము, గాలి, నిప్పు, గాయములు, అస్థిభంగము మున్నగుబాహ్యకారణములచే సంభవించినరోగములును, రాగము ద్వేషము భయము మున్నగుమనోవికారములచే గల్గురోగంబులును ఆగంతువులు.

సాధ్యాసాధ్యవిభేదములు

మూ. సాధ్యాఽసాధ్యావితివ్యాధిః ద్విధా తౌ తు పృథగ్విధా,
సుసాధ్యః కృచ్ఛ్రసాధ్యశ్చ యాప్యశ్చాప్యనుపక్రమః.

వ్యా. పైపైఁ జెప్పినరీతిగ నిజాగంతుభేదములచే రెండువిధములైన వ్యాధులును సాధ్యములును, అసాధ్యములు నని రెండువిధములు. మరియు నీరెండువిధము లైనవ్యాధులలో సాధ్యములు సుఖసాధ్యములనియు కృచ్ఛ్రసాధ్యములనియు, అసాధ్యములు యాప్యము లనియు, అనుపక్రమములనియు రెండేవిధములు.

సుఖసాధ్యలక్షణము

మూ. సర్వౌషధక్షమే దేహో యూనః పుంసోఽతిధాత్మనః. ౬౨
అకర్మగోఽల్పహేత్వగ్రరూపరూపోఽనుపద్రవః,
అతుల్యదేశదూష్యర్తు ప్రకృతిః పాదసంపది. ౬౩
గృహ్ణాత్యనుగుణేష్వేకదోషమార్గోనవస్సుఖః,
సుఖసాధ్యస్సుఖోపాయః కాలేనాల్పేనజాయతే. ౬౪

వ్యా. శరీరము ఔషధముల నోరువఁజాలియుండి రోగి యౌవనమునుండి ఇంద్రియముల తనవశమున నుంచుకునియుండువాఁడై, వానికి జనించురోగము పూర్వజన్మకర్మక్షయమునం జనించక, స్వల్పకారణములచేత స్వల్పపూర్వరూపములతో గూడి యుపద్రవములు లేక, దేశమునకును దూష్యములగు ఋతువునకును ప్రకృతికిని సమానగుణముకాక పాదచతుష్టయసంపత్తికల్గి తగినయిండ్లలో బనించినరోగము ఒకదోషముచే నొకమార్గము నశించి నూతనముగ జనించినచో నయ్యది సుఖసాధ్యమగును. అట్టి రోగసుఖోపాయము చేతనే స్వల్పకాలమున సాధింపదగియుండును. కావున నయ్యది సుఖసాధ్యమనబడును.

కృచ్ఛ్రసాధ్యలక్షణము

మూ. కృచ్ఛ్రైరుపాయైః కృచ్ఛ్రస్తు మహాద్భిస్సుచిరేణతు,
అసాధ్య లజ్జసజ్కీర్ణైః తథాశస్త్రాదిసాధనః. ౬౫

వ్యా. పైజెప్పినవిషయములకు వ్యతిరేకముగ జనించి శరీరమునకు మిగుల కష్టములగల్గించి దుర్ఘటములైనయుపాయములచే చిరకాలమునకు మిక్కిలి పూనికతో సాధింపదగినవ్యాధి కృచ్ఛ్రసాధ్య మనబడును. మరియం సాధ్యాసాధ్యలక్షణములు మిశ్రముగనుండువ్యాధియు, శస్త్రములు అగ్నిక్షారము విషము మున్నగువానిం బ్రయోగించి సాధింపబడినవ్యాధియు కృచ్ఛ్రసాధ్యమగును.

యాప్యరోగలక్షణము

మూ. శేషతాన్యా దాయూ పోయాశ్చ్యాః పథ్యాభ్యాసాద్విపర్యయే
దత్వాల్పం సుఖమల్పేన హేతునా సంప్రజాయతే. ౬౬
యాతి నాశేషతాం రోగిశర్మభో నియతాయుషః,
ప్రపతన్నివవిష్టమ్భైః థార్యస్తత్రాతురోహితైః. ౬౭

వ్యా. ఆయుశ్శేషముకలవానికి అసాధ్యలక్షణములతో గూడియుండువ్యాధి జనించినచో నయ్యది హితములగు నాహారవిహారాదులచే నాయుశ్శేషకాలము గడపదగినదిగనుండును. కావున నయ్యది యాప్యము, మరియు యాప్యరోగము చికిత్సాసమయమున కొంచెముగ శమించి మరల స్వల్పకారణముచేనైనను ప్రకోపముబొందును. రోగికి ఆయువు శేషించి యుండుటంజేసి యప్పుడే చంపనోపక, పూర్వకర్మశేషమున జనించుటంజేసి నిశ్శేషముగ శమింపక బాధించుచుండును. కావున నట్టియాప్యరోగములయందు హితములగు నాహారవిహారాదులచే నుపచరించుచుండినయెడ బాధలు తీవ్రతజూపక కొంతమట్టుకు సవ్యాముగ నుండును. అటుగాక వ్యతిరేకముగ నాహారాదుల నుపయోగించిన మిక్కిలి తీవ్రములగు బాధలగల్గించును. (ఇది యాప్యమునసాధ్యము)

ప్రత్యాఖ్యేయలక్షణము

మూ. పరోఽసాధ్యః క్రియాస్వస్యాః ప్రత్యాఖ్యాయాతివర్తతే,
తస్మా దుపేక్ష్య ఏవాసౌ స్థితోఽత్యన్తవిపర్యయే. ౬౮
ఔత్సుక్యమోహారతి కృద్దృష్టరిష్టోఽతినాశనః,
సాధ్యయోరపి సంయోగో బలినోర్యాత్యసాధ్యతామ్. ౬౯

వ్యా. పైజెప్పినసాధ్యలక్షణములకు విరుద్ధముగ అస్థిమజ్జశుక్రధాతువులను మర్మసంధుల నాశ్రయించి జనించి పట్టిచికిత్సలజేసినను వానికి లొంగక శాంతినొందకమిక్కిలి తనతీవ్రతనే జూపుచుండును. అట్టివ్యాధికి చికిత్సజేసియు లాభముకల్గదోదు కావున చికిత్స మానవలెను. ఇదియే ప్రత్యాఖ్యేయ (నిరసింపదగినది) మను నసాధ్యము. మరియు నీయసాధ్యమునందు మిక్కిలి యాశయం, చిత్తనాశంబును, ఏకార్యమునం దిచ్ఛలేకుండుటయు మరణచిహ్నంబులును చక్షురాదీంద్రియనాశంబును కల్గును.

మరియు మిక్కిలి బలిష్ఠములైన రెండువ్యాధులు ఏకకాలమున నొకటిగనూడి నచో నయ్యవి సాధ్యములుగనున్నను సంసర్గమునంజేసి యసాధ్యమే యగును.

వ్యాధులకు కారణాంతరములచేగల్గు నవస్థాభేదము

మూ. నాసాధ్యస్సాధ్యతాం యాతి సాధ్యో యాతిత్వసాధ్యతామ్,
పాదావచారాద్దైవాచ్చ యాంత్యవస్థాస్తయం గదాః. ౭౦

వ్యా. అసాధ్యలక్షణములు పూర్ణముగ నుండువ్యాధి యొకప్పుడును సాధ్యము కానేరదు. సాధ్యలక్షణములు కలవ్యాధియు మిథ్యాహారాదికారణములచే నొకప్పుడు అసాధ్యముగ మారును. కొన్నిసమయములయందు వైద్యుడు ద్రవ్యము పరిచారకులు రోగి యనునట్టిపాదచతుష్టయ ముయొక్క సంపత్తిభేదముచేతను దైవవశమునను ఒక యవస్థయందుండు వేరొకయవస్థాంతరమునొందును. (కృచ్ఛ్రసాధ్యము సుఖసాధ్యముగను, సుఖసాధ్యము కృచ్ఛ్రసాధ్యముగను సాధ్యము అసాధ్యముగను, ఇత్తెఱంగున నవస్థాభేద ముల నొందు నని భావము.)

అరిష్టలక్షణములు

మూ. శిరోరోగారుచిశ్వాస మోహావిడ్భేదతృడ్భ్రమైః,
ఘ్నన్తి సర్వామయాః క్షీణస్వరధాతుబలానలమ్. ౭౧
వాతవ్యాధిరపస్మారీ కుష్ఠరోగ్యుదరీహృయా,
గుల్మీ మేహీచ తాన్ క్షీణాన్ వికారాల్పేపి వర్జయేత్. ౭౨

వ్యా. మనుజుని కేరోగముకల్గినను అట్టిరోగములయందు శిరోరోగము, అరుచి శ్వాసము, చిత్తభ్రమము, మలము ఉండలుగట్టుట, దప్పి, భ్రమము, అనురోగములు ఉప ద్రవములుగ సంభవించినచో మనుజుని చంపును. మరియు నేరోగమునంజైనను కండ స్వరంబును, రసరక్తాదిధాతువులును, శరీరబలంబును, అగ్నియు ఇవియన్నియు క్షీణించి నచో రోగిని చంపును. మరియు వాతవ్యాధి, అపస్మారము, కుష్ఠము, ఉదరము, హృయ రోగము, గుల్మము, ప్రమేహము, అను నీరోగములుగలవారికి వైద్యోపనస్వరధాత్వా దులు క్షీణించినచో వైద్యోపనరోగములు స్వల్పముగ నున్నను అట్టిరోగిని విడువందగును. (రోగ మసాధ్యము కావున చికిత్సజేయంజనదని భావము).

మలమూత్రాదులయం దరిష్టలక్షణములు

మూ. మూత్రం పురీషం నిష్ఠ్యూతం రేతశ్చాప్సునిమజ్జతి,
నిష్ఠ్యూతం బహువర్ణం వా యస్య మాసాత్యనశ్యతి. ౭౩

వా. ఏమనుజానిమూత్రమైనను పురీషమైనను ఉష్ణమైనను శుక్రమైనను ఉదక మున నుంచినచో పైకితేలక మునుగునో అట్టిమనుజుడు ఒకమాసమునకు లోపల మృతి నొందును. మరియు ఉష్ణ ములుదెరంగులైనవర్ణములు కల్గియున్నను ఒకమాసమునకు లోపల మృతినొందును.

వ్యాధిసామాన్యముగనరిష్టలక్షణములు

మూ. బలమాంసక్షయస్తీవ్రో రోగవృద్ధిరరోచకః,
యస్యాతు రస్య లక్ష్యన్తే త్రిపక్షాన్నసజీవతి. ౭౮

వ్యా. శరీరబలంబును మాంసంబును క్షీణించి, రోగము మిక్కిలి తీవ్రముగ వృద్ధి నొంది అరోచకముకల్గినచో నట్టిరోగి మూడుపక్షములకు పైని జీవింపలోపడు. (పదు పైదుదినములలో మృతినొందుననుట),

చరకమున "త్రీనహాన్నసజీవతి" యనుపాఠ మున్నది. ఈపాఠమున పైలక్షణ ములు కల్గినరోగి మూడుదినములకుపైని జీవింప డని యర్థము.

వ్యత్యయరూపారిష్టలక్షణములు

మూ. వికారాయస్య వర్ధన్తే ప్రకృతిః పరిహీయతే,
రాత్రౌ దాహో దివా శీతం వ్యత్యాసశ్చన్ద్రసూర్యయోః. ౭౯
యస్యోత్క్లిశ్యేత్ కఫః కణ్ఠం వాతపిత్తాన్వితోఽథవా,
కణ్ఠేచ యస్య స్ఫురణం అఙ్గుళ్యాంచ దినేదినే. ౮౦
సహసాజాయతేయస్యవికారస్సర్వలక్షణః,
నివర్తతే వా సహసా సవినశ్యతి. ౮౧

వ్యా. ఏమనుజునకు తనకు స్వాభావికమైనప్రకృతి క్షీణించి వ్యాధులు మిక్కుటము వృద్ధినొందునో ఎవనికి రాత్రియందు చంద్రునివలన తాపంబును, పగటియందు సూర్యునివలన చల్లదనంబును స్వభావమునకు వ్యతిరేకముగ దోచునో, ఎవనికి గర్భములో నుండి కఫము కంఠములోని కెగయునో, ఎవనికఫము కఫములతోగూడియుండునో ఎవనికి కంఠమునందైనను అంగుళియందైనను ఆదరుబాటు ప్రతిదినము కల్గునో అట్టిమనుజుడు శీఘ్రముగ మృతినొందును. మరియు నెవ్వనికి జ్వరాదిరోగములు కారణములేకయే ఆయారోగములకు చెప్పినలక్షణములన్నిటితోగూడి తటాలున సంభవించునో, లేక, చికి త్సాదిప్రతిక్రియలేకయే తటాలున నివర్తించునో అట్టిరోగి యతిశీఘ్రముగ మృతి నొందును.

ఆసన్నమరణలక్షణము

మూ. ఊర్ధ్వశ్వాసం గతోష్ణాంగం శూలోపహతవం క్షణమ్,
శర్మవాఽనధిగచ్ఛన్తం బుద్ధిమాన్ పరివర్జయేత్. 27

వ్యా. రోగికి ఊర్ధ్వశ్వాసము జనించి శరీరమువై వేడి యుండిగి చల్లబడి గెజ్జల యందు పోటుపుట్టి యించుకైన సుఖములేక కష్టబడుచున్నరోగి బ్రతుకడు; కావున ఆట్టిరోగిని బుద్ధిమంతుడగు వైద్యుడు చికిత్సచేయక విడువందగును.

వైద్యునిపిలువను దూతవచ్చినకాలముచేగల్లు అరిష్టము

మూ. తథార్ధరాత్రే మధ్యాహ్నే సన్ధ్యయోః పర్వవాసరే,
షష్ఠీ చతుర్థీ నవమీ రాహుకేతూదయాదిషు. 28
భరణీ కృత్తికాశ్లేషా పూర్వాద్రా పితృనైరృతే,
ఆగమిష్యన్తి దూతా వా యస్య నాస్యస్య జీవితమ్. 29

వ్యా. రోగిచే వైద్యుని బిలుచుటకై పంపబడినభటుడు అర్ధరాత్రియందైనను, మిట్టమధ్యాహ్నమునందైనను, ఉదయసాయంసంధ్యాకాలములయందైనను, అమావాస్య పూర్ణిమ మున్నగు పర్వదినములయందైనను, షష్ఠి నవమి చవితి యనుతిథులయందైనను, రాహుకేతువులకాలమునందైనను, భరణి కృత్తిక ఆశ్లేష పూర్వాషాఢ పూర్వాభాద్ర పూర్వఫల్గుని ఆర్ద్ర మఘ మూల అను నీనక్షత్రములతోగూడిన దినములయందైనను వైద్యునిచెంతకుపోయి పిలిచినచో ఆట్టిరోగి జీవింపడు.

ఔషధసంబంధమైనయరిష్టము

మూ. యమున్ద్దిశ్యాతురం వైద్యస్సమ్పాదయితు మౌషధమ్,
యతమానో నశక్నోతి దుర్లభం తస్య జీవితమ్. 30

వ్యా. వైద్యుడు ఏరోగికి వైద్యముచేయుటకై ఔషధమును సంపాదింప బ్రయత్నింప నాయౌషధము దొరకకుండునో ఆట్టిరోగి జీవించుట దుర్లభము.

ఔషధసిద్ధిసంబంధమైనయరిష్టము

మూ. విజ్ఞాతం బహుశస్సిద్ధం విధివచ్చోపచారితమ్,
నసిధ్యత్యౌషధం యస్య నాస్తి తస్య చికిత్సితమ్,

వ్యా. ఔషధములజేయువిధానపద్ధతులు జక్కగదెలిసి యనేకపర్యాయములు చేసి యలవాటుననుండిన యౌషధమును ఒకరోగికి చికిత్సకై మరల విధ్యుక్తప్రకారము చేసినను అట్టియౌషధము చక్కగ కుదరక పక్వముచెడినయెడల అట్టిరోగికి చికిత్సజేసియుం ప్రయోజనముండదు. (జీవించుట దుస్తరమని భావము).

స్వతంత్ర-పరతంత్ర-పూర్వరూప-ఉపద్రవరూపవ్యాధిభేదములు

మూ. ద్విధా స్వపరతన్త్రాభ్యాం వ్యాధయోస్త్యాః పునర్ద్విధా,
పూర్వజాః పూర్వరూపాఖ్యాః జాతాః పశ్చాదుపద్రవాః. ౮౨

వ్యా. వ్యాధులు స్వతంత్రములు, పరతంత్రములు నని రెండు తెఱంగులనుండును. అందు పరతంత్రములనునవి పూర్వరూపములు, ఉపద్రవములు నని రెండు భేదములు కల్గి యుండును. అందు తొలుత జనించినరోగము పూర్వరూపము, ఒకవ్యాధి జనించిన పిమ్మట నింకొకవ్యాధికల్గిన నయ్యది యుపద్రవము.

స్వతంత్రపరతంత్రలక్షణములు

మూ. యథా స్వజన్మోపశమాః స్వతన్త్రాః స్పష్టలక్షణాః,
విపరీతాస్తతోఽన్యేతు, విద్యాదేవం మలానపి. ౮౩

వ్యా. శాస్త్రమున చెప్పియుండు ప్రకారము ఉత్పత్తియు, సుఖానుబంధరూపమైన యుపశయంబునుకల్గి, ఆరోగమునకు చెప్పియుండులక్షణములు స్ఫుటముగ గానవచ్చు నట్టి రోగము స్వతంత్రమనాబడును. పైచెప్పినలక్షణములకంటె విరుద్ధములగులక్షణములుగలవి పరతంత్ర మనబడును. (స్వతంత్రరోగములవలె స్పష్టమైనలక్షణంబులను శాస్త్రమున చెప్పినరీతిగ నుత్పత్తియు లేక, అస్పష్టమైనలక్షణములు కల్గినది పరతంత్రరోగమని భావము). మరియు వాతపిత్తకఫములను దోషములు మూడునుగూడ ఆయారోగముల యందు స్వతంత్రపరతంత్రభేదములు కల్గియుండును. ఆట్టిభేదముల వ్యాధులకు చెప్పిన స్వతంత్రపరతంత్రలక్షణములబట్టియే యెఱుంగనగును.

స్వతంత్ర-పరతంత్రరోగచికిత్సాక్రమము

మూ. తేషాం ప్రధానప్రశమే ప్రశమోఽశామ్యతస్తథా,
పశ్చాచ్చికిత్సేత్తూర్ణం వా బలవత్తముపద్రవమ్. ౮౪
వ్యాధిర్లిష్టశరీరస్య పీడాకరతరోహి సః,

వ్యా. స్వతంత్రరోగములు శాంతినొందినచో పరతంత్రరోగములును క్రమంతట శాంతినొందును. (కావున పరతంత్రరోగములకు ప్రత్యేకముగ చికిత్సచేయ నవసరము లేదనుట). స్వతంత్రరోగములకు చేసినచికిత్సచేతనే పరతంత్రరోగము బలిష్ఠమై యున్నచో స్వతంత్రము శమించినపిదప పరతంత్రమునకు ప్రత్యేకముగ చికిత్సచేయ నగును. మరియు నుపద్రవరూపమైన పరతంత్రరోగము స్వతంత్రమునకన్న బలిష్ఠమై మిక్కిలి బాధాకరముగ నున్నచాడు అట్టిపరతంత్రరోగమునకే చికిత్సను తొలతచేయుట ముఖ్యము. (కాని అట్టిచికిత్సమాత్రము స్వతంత్రమునకు విరోధి కాకుండవలెను.). అట్టి

స్థితిలో స్వతంత్రవ్యాధిచే మిక్కిలి క్లేశమునొందినరోగికి ప్రబలమైన యుపద్రవము మరింతకష్టముల నిచ్చుమడింపజేయును కావున తొలుతనే స్వతంత్రరోగమునకు విరోధించ కుండునట్లు ఉపద్రవమునకు చికిత్సజేయుట ముఖ్యకర్తవ్యము.

సామనిరామరోగభేదము

మూ. రోగా స్సామనిరామత్వ భేదేన ద్వివిధాపునఃి,
ఊష్మణోఽల్పబలత్వేన ధాతు మాధ్యమపాచితమ్. ౮౭
దుష్టమామాశయగతం రసమామం ప్రచక్షతే,
అన్యే దోషేభ్యవేవాతి దుష్టేభ్యోఽన్యేన్యమూర్ఛనాత్. ౮౮
ఖోద్రవేభ్యో విషస్యేవవదన్త్యామస్య సమ్భవమ్,
ఆమేన తేన సంపృక్తాః దోషాదూష్యాశ్చ వర్ధితః. ౮౯
సామా ఇత్యుపదిశ్యన్తే యేచ రోగా స్తదుద్భవాఃి,

వ్యా. రోగములు సామములు, నిరామములని రెండు తెఱంగులు. ఆదియెట్టులన:— భుజింపబడినయాహారమును పచింపజేయుపాచకాగ్నిబలహీనమై యుండుటంజేసి ధాతువు లలో ప్రాగ్గమికంబైనరసధాతువు చక్కగ పచనముగాక ఆమాశయమునజేరి వాతాదులచే దుష్టమైనచో నట్టిద్రవరూపమైనరసము ఆమమని చెప్పబడును; మరియు ఆరుకలలోనుండి విషముబుట్టువిధముగ పరస్పరమిశ్రభావముపొంది మిక్కిలి దుష్టములైన వాతాదిదోష ములనుండి యామము జనించునని కొందరాచార్యులు పచించెదరు; అట్టియామముతో గూడియుండు వాతాదిదోషములును, అట్టివాతాదులచే దూషితములై వృద్ధినొందినరసాది దూష్యములును, అట్టిదోషదూష్యములవలన సంభవించిన జ్వరాదిరోగములును సామములని చెప్పబడును.

మరియు "ద్రవం గుర్వనేకవర్ణం, హేతుస్సర్వరోగాణాం, స్నిగ్ధపిచ్ఛలమామం, తస్తువదనుబద్ధం, కాలదుర్గన్ధి" అని యామలక్షణమును కొందరాచార్యులు చెప్పిరి. ద్రవ రూపమును భారంబును, నానావర్ణంబులునుగల్గి, సర్వరోగములకును హేతుభూతమై, స్నిగ్ధంబును పిచ్ఛిలంబునై తీగెలవలె నుండుద్రవము ఆమము, అయ్యది యనేకోపద్రవ ములగల్గించును. దుర్గంధముగ నుండు నని భావము.

సామనిరామలక్షణములు

మూ. స్రోతోరోధబలభ్రంశగౌరవానిలమూఢతాఃి. ౮౦
ఆలస్యాపక్తినిష్ఠీవమలసఙ్గారుచిక్లమాఃి,
లిఙ్గం మలానాం సామానాం నిరామాణాం విపర్యయఃి. ౮౧
నిదానమేతత్సామాన్యంవక్ష్యతేఽథచికిత్సితమ్,

వ్యా. స్రోతోమార్గములబంధించుట, బలహాని, గురుత్వము, వాతము ధారాళముగ సంచరించకుండుట, కునికిపాటు, ఆహారమును భుజించిన కీర్ణముకాకుండుట, నోటి వెంట నీరువెడలుట, మలమూత్రస్వేదాదులు బైటవెడలకుండుట, అరోచకము, బడలిక, అరోచకము ఇవియన్నియు ఆమముతోగూడిన మలములలక్షణములు, పైజెప్పిన స్రోతోబంధాదిలక్షణములు లేకుండుటయే నిరామలక్షణములు. ఇత్తెఱంగున వాతాదులకు సామాన్యమైనవిధానము, చెప్పబడినది. దానికి దగినచికిత్స యీక్రింద వివరింపబడును.

వాతప్రకోపసామాన్యచికిత్స

మూ. వాతస్యోపక్రమస్స్నేహస్స్వేదస్సంశోధనం మృదు. ౯౨
స్వాద్వమ్లలవణోష్ణాని భోజ్యాన్యభ్యఙ్గమర్దనమ్,
వేష్టనం త్రాసనం సేకః మద్యం పైష్టికగౌడికమ్. ౯౩
స్నిగ్ధోష్ణా వస్తయో వస్తినియమస్సుఖశీలతా,
దీపనైః పాచనైస్సిద్ధాస్స్నేహాశ్చానేకయోనయః. ౯౪
విశేషాన్మేద్యపిశితరసస్తైలానువాసనమ్,

వ్యా. స్నేహపానము, స్వేదకర్మ, మృదువైనసంశోధనౌషధసేవనము, మధుర-ఆమ్ల-లవణరసంబులును ఉష్ణవీర్యంబులునగు భక్ష్యాదుల సుభోజనించుట, అభ్యంగస్నానము, ఒడలు పిసికించుకొనుట, వస్త్రములు మున్నగువానిచే శరీరమును బొట్టుట, భయపఱచుట, దశమూలాదికషాయములచే సేకముచేయుట, పైష్టికము గౌడికమునను మద్యముల పానముజేయుట, స్నిగ్ధముగ నుష్ణముగనుండు కషాయాదులచే వస్తిక్రియజేయుట, వస్తి విధానమున జెప్పినవస్తిక్రియానియమముల దప్పక యాచరించుట, సుఖముగనుండుటయందు అలవాటుజేయుట, అగ్నిని దీపింపజేసి ఆహారమును పచింపజేయు ద్రవ్యముల చేర్చి పక్వముచేయబడిన నువ్వులనూనె మున్నగుస్నేహద్రవ్యములను పానముజేయుట ఇవియన్నియు ప్రకోపించిన వాతమునకు దగిన సామాన్యచికిత్సలు. మరియు పుష్టికరమైన మాంసరసము, తైలము, ఆనువాసనవస్తి ఇవి వాతమునకు విశేషచికిత్సలు.

అప్రయత్నముగ కటాలున సంభవించినభయము వాతమును ప్రకోపింపజేయును కావున "క్రియాతియోగభీశోక" అనువాక్యమున భయము వాతప్రకోపమునకు కారణముగ జెప్పబడినది. ఆటుగాక వాంతోన్మాదాదిరోగములయందు ప్రయత్నపూర్వకముగ భయపఱచుటవలన వాతప్రకోపము శాంతినొందును. అను నభిప్రాయముచేత నియ్యెడ భయపఱచుట వాతశామకముగ జెప్పినది సంగత మని యెఱుంగునది.

పిత్తప్రకోపసామాన్యచికిత్స

మూ. పిత్తస్య సర్పిషః పానం స్వాదుశీతైర్విరేచనమ్. ౮౧
స్వాదుతిక్తకషాయాణి భోజనాన్యౌషధాని చ, ౮౨
సుగన్ధశీతహృద్యానాం గన్ధానాముపసేవనమ్. ౮౩
కణ్ఠే గుణానాం హారాణాం మణీనామురసా ధృతిః,
కర్పూరచన్దనోశీరైరనులేపః కుచేకుచే. ౮౪
ప్రదోషశ్చన్ద్రమాస్నాతం హారిగీతం హిమోఽనిలః,
అయం త్రణసుఖం మిత్రం పుత్రస్సన్దిగ్ధముద్ధవాక్. ౮౫
చన్ద్రానువర్తినోదారాః ప్రియాశ్శీలవిభూషితాః,
శీతామ్బుధారాకాగర్భాణి గృహాణ్యుద్యానదీర్ఘికాః. ౮౬
సుతీర్థవిపులస్వచ్ఛసలిలాశయనేకశే,
సామోజ్జిజలతీరాన్తే కాయమానే ద్రుమాకులే. ౮౭
సామ్యా భావాః పయస్సర్పిః విరేకశ్చ విశేషతః,

వ్యా. ఘృతపానము, మధురముగ శీతవీర్యముగనుండు నౌషధములచే విరేచనము చేయించుట, మధుర-తిక్త-కషాయరసములుగల యాహారములభుజించుట, ఆట్టిరసములుగల యౌషధములసేవించుట, మంచిపరిమళంబును చల్లదనంబును కల్గి మనసునకింపైనవాసనల నాఘ్రాణించుట, ముత్యాలహారముల కంఠమునదాల్చుట, మరకతము చంద్రకాంతము పద్మరాగము మున్నగుమణులను రొమ్మునధరించుట, పచ్చకర్పూరమును చందనమును వట్టి వేరును పలుమారు మేన నలదికొనుట, సాయంకాలమును సేవించుట, గారచే తెల్లగ శుభ్రముగనుండు గృహమున వసించుట, వెన్నెలలో విహరించుట, మనోహరమగుసంగీత మును వినుట, చల్లని మెల్లగాలిని సేవించుట, నిర్బంధములేనిమిత్రునితో స్వేచ్ఛగ సల్లాపముచేయుట, వచ్చిరానిమాటల మాటలాడుపుత్రునితో నాటలాడుట, తనయిష్టము నను సరించి నటించుచు మిక్కిలిప్రేమగల్గి మంచిస్వభావముగల భూషణములధరించిన ప్రియురాండ్రతో సరససల్లాపాదిక్రీడలసల్పుట, చల్లని నీటిధారలతోగూడిన యింద్లయందును ఉపవనములయందును నడబావులయందును విహరించుట, స్వచ్ఛమై విశాలమైనజలముగల సరోవరముల యిసుకదిబ్బలయందును, కమలములుగల సరోవరతీరములందును పలుదెఱంగు లైన వృక్షములచే సంకులమైనపందిరులయందును వసించుట, ఇవియన్నియు పిత్తము ప్రకోపించినపుడు చేయదగినసామాన్యచికిత్సలు. సౌమ్యములగు పదార్థములసేవించుటయు పిత్తమును శమింపజేయును. మరియు ఘృతపానము విరేచనము ఈరెండును పిత్తప్రకోపమున విశేషచికిత్సలు. (ముఖ్యమైనచికిత్స యని భావము).

కఫప్రకోపసామాన్యచికిత్స

మూ. శ్లేష్మణో విధినా యుక్తం తీక్ష్ణం వమనరేచనమ్. ౬౭
అన్నం రూక్షాల్పతీక్ష్ణోష్ణం కటుతిక్తకషాయకమ్,
దీర్ఘకాలస్థితం మన్యా రతిప్రీతిః ప్రజాగరః. ౬౮
అనేకరూపో వ్యాయామః తీక్ష్ణం రూక్షం విమర్దనమ్,
విశేషాద్యమనం యూషః క్షుద్రం మేదోఘ్నమౌషధమ్. ౬౯
ధూమోపవాసగణ్డూషాః నిస్సుఖత్వం సుఖాయ చ,

వ్యా. శాస్త్రవిధి ననుసరించి తీక్ష్ణమైనయౌషధాదులచే వమనవిరేచనములను జేసి కొనుట, రూక్షంబును తీక్ష్ణంబును ఉష్ణంబును కటుతిక్తకషాయరసభూయిష్ఠంబును నగు నాహారపదార్థముల భుజించుట, అట్టి యాహారమును కొంచెముగ సేవించుట, మిక్కిలి ప్రాతది యగుమద్యమును సేవించుట, రతిసౌఖ్యమును అనుభవించుట, రాత్రులయందు విశేషముగ నిదుర మేల్కాంచియుండుట, విల్లు నెక్కుపెట్టుట. కుస్తీయున్నగుపులచేయుట మున్నగు శరీరపరిశ్రమమును విశేషముగ జేయుట, చింత, రూక్షత్ర, మర్దనము ఇవియన్నియు కఫము ప్రకోపించినపుడు చేయదగినసామాన్యచికిత్సలు. మరియు వమనము, యూష, మౌషీకమను లేవి, మేదోహరములగునౌషధాదులు ధూమపానము, ఉపవాసము, గండూషము, మిక్కిలి సౌఖ్యములేకుండుట ఇవియన్నియు కఫప్రకోపమున విశేషచికిత్సలు. (ఇవి ప్రధానము లనిభావము).

సంసర్గ-సన్నిపాతచికిత్స

మూ. ఉపక్రమః పృథగ్దోషా యోఽయముద్దిశ్య కీర్తితః. ౭౦౦
సంసన్నిపాతేషుకుపితం యథాస్వం వికల్పయేత్,

వ్యా. ప్రకోపముచెందిన వాతాదిదోషముల నుద్దేశించి వేరువేరుగ నైజెప్పబడిన సంసర్గసన్నిపాతములయందును ప్రకుపితములగువాతాదిద్విదోషసంసర్గమును నిరూపించి తత్తదనుసారముగ రెండేసిదోషములకు జేరిన చికిత్సలకలిపి చేయవలెను. త్రిదోషముల ప్రకోపరూపమైన సన్నిపాతమునందు త్రిదోషములకు వేరువేరజెప్పిన చికిత్సలంగలిపి చేయనగును.

ఎట్టులన:—వాతపిత్తసంసర్గమున వాతపిత్తములకు వేరువేరజెప్పిన చికిత్సలను మిశ్రముగను, వాతకఫసంసర్గమున నారెంటికిని వేరువేరజెప్పినచికిత్సల మిశ్రముగను, పిత్తకఫములసంసర్గమున పిత్తకఫలకు వేరువేరజెప్పినచికిత్సల మిశ్రముగను, సన్నిపాతమున త్రిదోషములకు వేర్వేరజెప్పినచికిత్సల మిశ్రముగను జేయవలెనని భావము.

వాతపిత్తసంసర్గాదిచికిత్సాక్రమము

మూ. వైగ్రీష్మః ప్రాయో మరుత్పిత్తేవాస్తు కఫమారుతే. ౧౦౧
మరుతో యోగవాహిత్వాత్ కఫపిత్తే తు శారదః,

వ్యా. వాతపిత్తసంసర్గమునందు బుతుచర్యాధ్యాయమున గ్రీష్మబుతుచర్యకు జెప్పిన లవణాదులవర్జించి మధురముగ నుండునన్నాదుల భుజింపవలెను. కఫవాతముల సంసర్గమునందు వసంతబుతుచర్యకుం జెప్పిననియమముల నాచరింపగును. కఫపిత్తసంసర్గ మున శరదృతుచర్యయందు జెప్పిననియమముల బ్రాయికముగ నవలంబింపగును. మరియు సన్నిపాతమునందు వర్షర్తువునకు జెప్పినక్రమము నవలంబించుట యుక్తము.

సంసర్గసన్నిపాతమునచికిత్సాకాలము

మూ. చయమేవ జయేద్దోషం కుపితం త్వవిరోధయన్. ౧౦౨
సర్వకోపే బలీయాంసం శేషదోషా విరోధతః,

వ్యా. వాతాదిదోషములలోగో నొకదోషము ప్రకోపించినపుడు అట్టిదోషమునకు విరోధము కల్గకుండునట్లు తక్కినదోషములను చయావస్థయందే ప్రకోపమునొందనీయక చికిత్సజేయవలెను. దోషములన్నియం ప్రకోపించినపుడు వానిలో నేదోషము ప్రబల ముగనుండునో దానికి తక్కినరెండుదోషములకు విరోధములేకుండునట్లు తొలుత చికిత్స జేయవలెను.

చికిత్సాయోగశ్రేష్ఠత్వము

మూ. ప్రయోగశ్శమయేద్వ్యాధిం యోన్యమన్యముదీరయేత్.
సాసా విశుద్ధశుద్ధస్తు శమయేద్యోన కోపయేత్,

వ్యా. ఒకవ్యాధిని శమింపజేసి యితరములగువ్యాధులను ప్రకోపింపజేసెడి చికిత్సా ప్రయోగము ప్రశస్తముకాదు. ఇతరవ్యాధులను ప్రకోపింపజేయకయే ప్రకుపితమైన వ్యాధినిమాత్రము శమింపజేయుచికిత్సాప్రయోగము మిగుల ప్రశస్తము. కావున నితరవ్యాధుల విరోధములేక ప్రకృతవ్యాధికి చికిత్సజేయవలెను.

సామదోషచికిత్సావిధానము

మూ. సర్వదేహప్రవిసృతా సామా దోషాన్న నిర్హరేత్. ౧౦౪
లీనా ధాతుష్వనుత్లిష్టా ఫలాదామాద్రసాని చ,
ఆశ్రయస్య హి నాశాయ తే స్యుర్దుర్నిగ్రహత్వతః. ౧౦౫

వ్యా. దేహమునందెల్ల వ్యాపించినవిగను, రసాదిధాతువులయందు లీనములుగను, స్వస్థానమునుండి చలించినవిగను, ఆమముతోగూడినవిగను నుండువాతాదిదోషములను

శుద్ధిచేయుట యశక్యంబు కావున ఆట్టిస్థితినుండు వాతాదిదోషములను పవనవిరేచనాదులచే శోధనచికిత్స చేయంజనదు. చక్కగ పండినమామిడి మొదలగుఫలములనుండి తీయబడినరసము దాని కాశ్రయమైనఫలమునకు నాశమును గల్గించునట్లు వమనాదులచే శోధనముచేయబడిన వాతాదిదోషములు వానికాశ్రయమైనశరీరమును కప్పక చెరచును. (కావున పైజెప్పినయవస్థనుండుదోషములకు శోధనచికిత్స చేయంజనదని భావము).

సర్వశరీరగతసామరోగచికిత్సాక్రమము

మూ. పాచనైర్దీపనైస్నే హైస్తథా స్వేదైశ్చ పరిష్కృతాన్,
శోధయేచ్ఛోధనైః కాలే యథాసన్నం యథాబలమ్. ౧౦౬

వ్యా. పాచనంబులును అగ్నిదీపనంబులు నైనస్నేహస్వేదములచే సంస్కరింపబడిన ఆమయుక్తవాతాదిదోషములను ఆయాదోషములకు సమీపమైననుండుమార్గములను రోగియొక్క బలాబలస్థితిని అనుసరించి తత్తదనుగుణముగ మృదు-మధ్య-తీక్ష్ణరూపములగు శోధనౌషధములచే శాస్త్రవిధి ననుసరించి యుచితకాలమున శోధనచికిత్స చేయవలెను.

శోధనద్రవ్యోపయోగమార్గములు

మూ. హన్యాత్క్రమేణ ఊర్ధ్వం వ్రణేన ద్రవ్యమూర్ధ్వమాశయాన్మలాన్,
ఘ్రాణేన చోర్ధ్వాజ్ఞాథాన్ పక్వాధానాన్గుదేన తు. ౧౦౭

వ్యా. నోటిమార్గముగ నుపయోగింపబడిన శోధనౌషధము ఆమాశయమునసనుండు మలమును శీఘ్రముగ హరించును. నానారంధ్రములనుండి యుపయోగింపబడినశోధనౌషధము మెడకు పైభాగమునసనుండుమలమును శీఘ్రముగ హరించును. గుదద్వారమునుండి యుపయోగింపబడిశోధనౌషధము పక్వాశయమునసనుండుమలముల శీఘ్రముగ హరించును.

ఆమధారణనిషేధము

మూ. ఉత్క్లిష్టస్థానథ ఊర్ధ్వం వానచామాన్ వహితః స్వయమ్,
థారయేదౌషధైర్దోషాన్ విధృతాస్తే హి రోగదాః. ౧౦౮
ప్రవృత్తాన్ ప్రాగతో దోషానుపేక్షేత హితాశినః,
విబద్ధాపాచనైస్తైస్తైఃపాచయేన్నిర్వ్రణేతవా. ౧౦౯

వ్యా. స్వస్థానమునుండి చలించి యగ్నోమార్గమునుండిపైనను ఊర్ధ్వమార్గమునుండి పైన ఔషధములచేగాక తమంతటనే పైటవెడలునట్టి యామదోషములను స్తంభనౌషధములచే వెడలనీయక నిరోధింపబడనదు. అటుగాక ఆట్టిదోషములను నిరోధించినయెడ నయ్యవి జ్వరాదిరోగముల గల్గించును; కాబట్టి పైలువెడలుదోషముల నుపేక్షింపవలెను గాని తొలుత నౌషధాదులచే నిరోధింపదగదని భావము. తనంతట పైటవెడలి పొంచెము

శమించియుండుదోషములను శాస్త్రమున జెప్పబడిన ఆమూపాచఔషధములచే జీర్ణంబగ నట్లు చేయవలెను. లేక శోధనౌషధములచే వెడలింపవలెను. గాని ఆమదోషమును లేశ మాత్రమైన నుంచరాదు.

తిర్యగ్గతదోషచికిత్సాక్రమము

మూ. ప్రాయస్తిర్యగ్గతా దోషాః క్లేశయన్త్యాతురాంశ్చిరమ్,
కుర్యాన్న తేషు త్వరయా దేహాగ్నిబలవత్క్రియామ్. ౧౧౦
శమయేత్తాన్ ప్రయోగేణ సుఖం వా కోష్ఠమానయేత్,
జ్ఞాత్వా కోష్ఠప్రపన్నాంశ్చ యథాసన్నం వినిర్హరేత్. ౧౧౧

వ్యా. తిర్యగ్గతములైనదోషములు చాలకాలమువరకును తరుచుగ రోగిని కష్టపఱ చును. అట్టిస్థితియందు దేహబలమును అగ్నిబలమును ఎరింగినవైద్యుండు శీఘ్రముగ త్వర బడి చికిత్సజేయందగదు. అట్టి తిర్యగ్గతదోషములను వైద్యకతంత్రములం జెప్పినప్రయో గములచే శమనచికిత్స జేయవలెను. లేక దేహమునకు బాధగలుగనీయక క్రమముగ కోష్ఠమును జెందునట్లులానైన జేయవలెను. ఏదప నాదోషములు కోష్ఠమున జేరియుండు టను చక్కగ దెలిసికొని ఆయాదోషములకు సమీపముననుండు మార్గములనుండి వానిని వైట వెడలింపవలెను.

శోధనచికిత్సాపశ్యకత

మూ. దోషాః కదాచిత్కుప్యన్తి జితా లఙ్ఘనపాచనైః,
యే తు సంశోధనైర్నుద్ధాః న తేషాం పునరుద్భవః. ౧౧౨
యే తే తు చ యథాకాలం మలానాం శోధనం ప్రతి,
అత్యర్థం సఞ్చితాస్తే హి క్రుద్ధాస్యుర్జీవితచ్ఛిదః. ౧౧౩

వ్యా. లంఘనపాచనరూపచికిత్సచే దోషములు సమస్థితినున్నను నయ్యవి స్వల్ప కారణములచేగూడ నొకప్పుడు మరల ప్రకోపమునొందును. సంశోధనచికిత్సచే శుద్ధము లైనదోషములు మరల నొకప్పుడును ప్రకోపమునొందవు. మరియు మలములకు శోధనము జేయ నవసరమైనప్పుడు తగినకాలమున శోధనముజేయనిచో మలములు మిక్కుటముగ సంచితములై ప్రకోపమునొంది తుదకు ప్రాణహరముగ నేర్పడును. కావున అవసరమై నప్పుడు శోధనచికిత్సను ఏమరక యథావిధిగ జేయుట ముఖ్యము.

వాతాదిదోషశోధనకాలము

మూ. శ్రావణేకార్తికేచైత్రే మాసిసాధారణేక్రమాత్,
గ్రీష్మవర్షాహిమచితాం వాయ్వాదీనాశునిర్హరేత్. ౧౧౪

వ్యా. గ్రీష్మకాలమున వృద్ధిఁబొందినవాతమునకు శ్రావణమాసమునందును, వర్షర్తువున వృద్ధినొందినపిత్తమునకు కార్తికమాసమునందును, హేమంతశిశిరకాలములయందు వృద్ధి నొందినశ్లేష్మమునకు చైత్రమాసమునందును యథాక్రమముగ శోధనము చేయనగును. వృద్ధినొందినదోషములకు శోధనచికిత్స జేయుటకు పైఁజెప్పబడినక్రమముగ వాతాదులకు శ్రావణాదిమాసములు సామాన్యముగ నుండును. కాఁబట్టి అట్టిదోషములకు పైఁజెప్పినకాలము నందే శోధనము నుపయోగించవలెనని భావము.

రోగాధిక్యమునందు శోధనకాలము

మూ. స్వస్థస్యవృత్తముద్దిశ్య వ్యాధౌ వ్యాధినశేన తు,
కృత్వా శీతోష్ణవృష్టీనాం ప్రతీకారం యథాయథమ్. ౧౧౫
ప్రయోజయేత్క్రియాం ప్రాప్తాం క్రియాకాలం న హాపయేత్,

వ్యా. పైఁజెప్పబడిన శోధనచికిత్సార్హకాలనియమము రోగములులేక స్వస్థతనుండు వారి నుద్దేశించి చెప్పఁబడినది. వ్యాధి యుత్కటముగ నున్నచో నాయావ్యాధి ననుస రించి శోధనకాలమును నిర్ణయించుకొనవలెను. అది యెట్లు లనగా:—శోధనమునకు అయుక్తమైనకాలమునందును శీతము ఉష్ణము వర్షము అనువానికి యథాక్రమముగ ప్రతీ కారముఁజేసి యావశ్యములగు శోధనాదిక్రియల జేయవలెను. గాని తగినకాలముకాదని తక్కాలమున నావశ్యకముగ జేయవలసినచికిత్సజేయ నుపేక్షింపదగును. అట్లు చేసినచో వ్యాధి బలవత్తరమగును. కావున చికిత్సావసరమును విడువదగదని భావము.

సందిగ్ధావస్థనుండు రోగములకు చికిత్సాక్రమము

మూ. వికారాణామకుశలో న జిహ్రీయాత్కదాచన,
న హి సర్వవికారాణాం నామతోఽస్తి ధ్రువా స్థితిః. ౧౧౬
సవేద కుపితో దోషః సముత్థానవిశేషతః,
స్థానాన్తరాణి చ ప్రాప్య వికారాన్ కురుతే బహూన్. ౧౧౭
తస్మాద్వికారప్రకృతిరవస్థానాన్తరాణి చ,
బుద్ధ్వా హేతువిశేషాంశ్చ శీఘ్రం కుర్యాదుపక్రమమ్. ౧౧౮

వ్యా. రోగముల కన్నిటిని పేరులును వానిలక్షణములును వైద్యకతంత్రముల యందు విపులముగ నిరూపింపబడినవి. అయినను కొన్నివ్యాధులకు వాని పేరులును స్థానా దులును నిర్ణముగ దెలిసికొనుట కష్టసాధ్యముగ నుండును. కావున కేవలము పేరులం బట్టియే రోగపరిస్థితులం గమనించి యియ్యది యని నిర్ణయించుట వలనుపడకుండును. అట్టియెడ వైద్యవరుడు వ్యాధియొక్కపేరు తనకు స్ఫుటముగ దెలియలేదని సిగ్గుపడి

చికిత్స మానియుండక అట్టిరోగముయొక్క స్వరూపలక్షణాదులంబట్టి వాతాదిదోష సంబంధమును గమనించి ఇయ్యది యని నిర్ణయించి అట్టిరోగదోషాదులకు ప్రతికూలములగు చికిత్సల గల్పించి ప్రతీకారము చేయందగును.

మరియు వాతాదిదోషములతో నేదైన నొకటి కారణముచే స్వస్థానమునువదలి యితరస్థానమునకేరినచో నానేకరోగముల గలుగజేయును. కాబట్టి పైజెప్పినరీతిగ రోగ పరిస్థితిని గమనించుట కష్టముగ నున్నను అట్టిరోగోత్పత్తికి ముఖ్యకారణములుగ నుండు వాతాదిదోషములను రోగహేతుభేదములను, స్థానవిశేషములను, నిదానభేదములను చక్కగ నెరింగి తగినచికిత్స గల్పించి చికిత్సజేయవలెను.

హేతువిపరీతాది చికిత్సాభేదములు

మూ. హేతువ్యాధివిపర్యస్తవిపర్యస్తార్థకారిణాం,
ఉపక్రమాస్తు యై రోగాస్తన్నిదానవిపర్యయాత్. ౧౧౯
చికిత్సే దనుబద్ధే తు సతి హేతువిపర్యయమ్,
త్యక్త్వా యథాయథం వైద్యో యజ్జ్ఞాత్వాద్వ్యాధివిపర్యయమ్,
తదర్థకారివాదోషే పక్వేత్విద్ధేచ పావకే. ౧౨౦
హితమభ్యఞ్జనస్నేహపానవస్త్యాదియుక్తితః,

వ్యా. చికిత్స రోగహేతువునకును, రోగమునకును, హేతువ్యాధులరెండిటికిని విపరీతంబునై మూడువిధములు. మరియు హేతువునకు విరుద్ధముగానున్నను హేతువిపరీతార్థకరంబును, వ్యాధికి విపరీతముగానున్నను వ్యాధి విపరీతార్థకరంబును, హేతువ్యాధులు రెంటికిని విరుద్ధముగానున్నను నారెంటికిని విరుద్ధార్థకరంబునునై మరల మూడువిధముల నుండును. (ఇవియన్నియుం గలసి హేతువిపరీతము, వ్యాధివిపరీతము, హేతువ్యాధి విపరీతము, హేతువిపరీతార్థకారి, వ్యాధివిపరీతార్థకారి, హేతువ్యాధి విపరీతార్థకారియని చికిత్స యీరువిధములుగ నుండునని భావము.)

అందు ఏచికిత్సచే వ్యాధికి కారణములైన మిథ్యాహారవిహారాదులకు విరుద్ధము లైనగుణాదులుకల యౌషధాదులచే వైద్యులు రోగములకు చికిత్సజేయుందురో అయ్యది హేతువిపరీత చికిత్స యనబడును. రోగము ఒక్కదోషముచేతనేగాక ఇతరదోషానుబంధ మున జనించినపుడు రోగకారణములగుదోషములకు చికిత్స పరస్పరవిరుద్ధగుణములుగ నుండును కావున హేతువిపరీతచికిత్సజేయ వలనుపడదు; అట్టియెడ హేతువిపరీతమును వదలి కేవలము వ్యాధికి విపరీతమైనచికిత్సను జేయనగును.

దోషములు పక్వములై జఠరాగ్ని దీప్తికల్గియున్నప్పుడు హేతువ్యాధులకు విరుద్ధముగానున్నను హేతువుకైనను, వ్యాధికైనను, రెంటికైనను విరుద్ధముగువ్యాధి

శమనరూపమైనఫలమును గల్గించుహేతువ్యాధి విపరీతార్థకరములగు అభ్యంజనము, స్నేహపానము, వస్తిప్రయోగము మున్నగుచికిత్సలజేయవలెను.

ఇచ్చట నీవివరణము నెఱుంగునది:—ఆయూజ్వరాదిరోగములకు జేయునట్టిచికిత్స వైజెప్పినరీతిగ హేతువిపరీతాదిభేదములచే నారువిధముల నుండును. అందు రోగములకు హేతువులైన యూహారవిహారాదులకును వాతాదిదోషములకును విరుద్ధములగు గుణాదులు గల ఔషధాన్నవిహారాదుల నుపయోగించుట హేతువిపరీతచికిత్స, రోగములకు విరుద్ధములైన యౌషధాదుల నుపయోగించుట వ్యాధి విపరీతచికిత్స, హేతువ్యాధుల రెండిటికిని విరుద్ధములగునౌషధాదుల నుపయోగించుట హేతువ్యాధి విపరీతచికిత్స, హేతువునకు విరుద్ధగుణముగాకున్నను వ్యాధి నివృత్తిరూపమగువిరుద్ధఫలమును గలిగించు నౌషధాదుల నుపయోగించుట హేతువిపరీతార్థకారిచికిత్స, వ్యాధికి విరుద్ధము (గుణాదులచే)గాకున్నను వ్యాధిని నివర్తింపజేయుఁ బౌషధాదుల యుపయోగము వ్యాధివిపరీతార్థకారిచికిత్స, హేతువ్యాధులురెండిటికిని విరుద్ధగుణములుగాకున్నను ఆరెంటికిని విరుద్ధముగ వ్యాధిని శమింపజేయుఁబౌషధాదుల నుపయోగించుట హేతువ్యాధివిపరీతార్థచికిత్స. ఇత్తెరంగున నారువిధములైన చికిత్సాభేదముల నెఱుంగునది. మరియుం నీయూరింటి ననుసరించి యూషధాహారవిహారాదుల కుదాహరణములు మున్నగువిషయములు మాచే విరచితములగు మాధవనిదానవ్యాఖ్యానమునందును, వాగ్భటనిదానవ్యాఖ్యానమునందును విస్తరముగ విమర్శింపబడినవి. విస్తరభీతిచే మరల వాని నియ్యెడ వివరించుట మానితిని. కావున నందు జూచునది.

బృంహణలంఘనాదిచికిత్సాభేదములు

మూ. తత్ర హేతువిపర్యస్తో ద్విధా బృంహణలఙ్ఘనాత్. ౧౩౧
బృంహణం స్యాద్బృంహ్యాయ లాఘవాయ చ లఙ్ఘనమ్,
శోధనం శమనం చేతి తౌ పృథగ్ద్వివిధౌ తయోః. ౧౩౨
బహిర్నిస్సారయేద్దోషాన్ సమానోదీరయత్యపి,
సమీకరోతి విషమాన్ ద్విప్రకారస్తు బృంహణః. ౧౩౩
కల్పతే శమనాయైవ వాయోః పిత్తనిలస్య చ,

వ్యా. వైజెప్పినరీతిగ హేతువిపరీతమైనచికిత్స బృంహణము లంఘనము ననుభేదములచేత రెండువిధములు. అందుకృశించినశరీరమును స్థూలముగ బలియజేయునది బృంహణచికిత్స. స్థూలముగనుండు శరీరమును కృశతనొందించునది లంఘనరూపచికిత్స. (ఇందు బృంహణమనుదానికి సంతర్పణమనియు, లంఘనమనుదానికి అపతర్పణమనియు

చామాంతరములు వాగ్భటాదులచే "ఏకస్యాన్తర్వణ ప్రశ్న ద్వితీయశ్చాపతర్పణా" ఇని మున్నగువాక్యములచే జెప్పబడినవి.)

మరియు పైజెప్పబడిన బృంహణలంఘనములు రెండును ఒక్కొక్కటిశోధనము శమనము నని రెండేసిభేదములు కల్గియుండును. లోనునుండుదోషములను పైటపెడలించి సమములుగ నుండుదోషములను జేపెట్టకుండునది శోధనము. విషమములుగ నుండుదోష ములను సమస్థితి నొందించునది శమనము. పైజెప్పినరీతిగ శోధన శమనరూపములచే రెండు విధములైన బృంహణౌషధములును వాతమును పిత్తవాతమును శమింపజేయనేగాని ప్రకో పింపజేయవు. (లంఘనరూపమైన శోధనముమాత్రము ఒకానొకపుడు వాతమును పిత్తవాత మును ప్రకోపింపజేయును అని భావము).

బృంహణక్రియార్హులు

మూ. బృంహయేద్వ్యాధిభైషజ్యమద్యస్త్రీశోకకర్శితాన్. ౧౨౪
భారాధ్వోరఃక్షతక్షీణరూక్షదుర్బలవాతలాన్,
గర్భిణీం సూతికాం బాలవృద్ధాన్ గ్రీష్మేఽపరానపి. ౧౨౫
మాంసక్షీరసితాసర్పిర్మధురస్నిగ్ధవస్తిభిః,
స్వప్నశయ్యాసుఖాభ్యఙ్గస్నాననిర్వృతిహర్షణైః. ౧౨౬

వ్యా. వ్యాధి, ఔషధము, మద్యపానము, స్త్రీసంభోగము, శోకము, బరువును మోచుట, త్రోవనడుచుట, ఉరఃక్షతము అను నీకారణములచే కృశశరీరమునొందినవారును; రూక్షశరీరములుగలవారును, బలహీనులును, వాతప్రకృతికలవారును, గర్భవతియు, ప్రస వించినబాలింతరాలును, బాలురును, వయోవృద్ధులును బృంహణచికిత్సచేయ నర్హులు. మరియు గ్రీష్మఋతువున సర్వసాధారణముగ నందరకును బృంహణచికిత్స చేయందగును. మరియు పైజెప్పినవారికి మాంసము, పాలు, చక్కెర, నెయ్యి, మధురముగ స్నిగ్ధముగ నుండు వస్తిక్రియలు, నిద్ర, మంచము మెత్త మున్నగువానిపై సుఖముగ పరుండి యుండుట, అభ్యంగస్నానము, మనోవ్యాకులములేక సుఖముగ నిశ్చింతగ నుండుట, సంతోషమును గల్గించుట మొదలగువానిచే బృంహణక్రియను జేయనగును. అందును వ్యాధివశమున కృశించినవారికి పైజెప్పిన మాంసాద్యాహారములచే విశేషముగ బృంహణ క్రియను జేయవలెను.

బృంహితలక్షణము

మూ. బృంహితే స్యాద్బలం పుష్టిః తేజస్యాధ్యామయసంక్షయః,

వ్యా. వైద్యుచేసిన బృంహణక్రియను చక్కగజేసినచో శరీరబలంయును పుష్టియు చక్కగ కల్గును. అట్టి బృంహణక్రియచే సాధింపదగినరోగము నివర్తించును. అట్టిలక్షణ ములబట్టి బృంహణక్రియ చక్కగ పనిచేసెనని యెఱుంగునది.

బృంహణాతియోగమునగల్గురోగములు

మూ. అతిస్థౌల్యాపచీమేహజ్వరోదరభగన్దరాన్. ౧౨౯
కాసపన్యాసకృచ్ఛ్రాశ్మకుష్ఠాద్యాంశ్చాతిబృంహణాత్,

వ్యా. బృంహణచికిత్సను అధికముగజేసినచో శరీరము మిక్కిలి స్థూలమగును. అపచి ప్రమేహము, జ్వరము, ఉదరము భగందరము, కాసము, సన్యాసమనుమానసికవ్యాధి, మూత్రకృచ్ఛ్రము, అశ్మరీరోగము, కుష్ఠము మున్నగు ననేకరోగముల గల్గించును.

శోధన-శమనచికిత్సావాంతరభేదములు

మూ. నిరూహో వమనం కాయశిరోరేకోఽస్రవిస్రుతిః. ౧౩౮
లఙ్ఘనే పఞ్చధా శుద్ధిః; సప్తధా శమనం పునః,
పాచనం దీపనక్షుత్తృడ్వ్యాయామాతపమారుతాః. ౧౩౯

వ్యా. నిరూహవస్తి, వమనము, కాయవిరేచనము, శిరోవిరేచనము (నస్యము), రక్తమోక్షణము అని లంఘనరూపమైన శోధనచికిత్స యైదుభేదములు కల్గియుండును. శమనౌషధము పాచనము, దీపనము, క్షుణ్ణిగ్రహము (ఆకలిని నిరోధించుట), తృష్ణా నిగ్రహము (దప్పిని నిరోధించుట), వ్యాయామము (శరీరమునకు ఆయాసమును బుట్టిం చుకుస్తీ మున్నగువానినిచేయుట), ఆతపము (ఎండనుండుట), మారుతము (గాలినిసేవిం చుట) అని యేడువిధములు. (ఈయేడును లంఘనరూపములైన శమనచికిత్సాభేదములు).

లంఘనచికిత్సార్హులు

మూ. మేహామదోపాతిస్నిగ్ధజ్వరోరుస్తమ్భకుష్ఠినః. ౧౩౦
విసర్పవిద్రధిప్లీహాశిరఃకర్ణాక్షిరోగిణః,
స్థూలాంశ్చ లఙ్ఘయేన్నిత్యం శిశిరేత్వపరానపి. ౧౩౧

వ్యా. ప్రమేహము, ఆమదోషము మిక్కిలి స్నిగ్ధమైనశరీరముగల్గియుండుట, జ్వరము, ఊరుస్తంభము, కుష్ఠము, విసర్పము, విద్రధి, ప్లీహము శిరోరోగము, కంఠరో గము, నేత్రరోగము, శరీరస్థౌల్యము, అను సీరోగములుకలవారు ఎల్లప్పుడును లంఘన చికిత్స కర్హులు. మరియు శీతకాలమునందు వైద్యునిరోగులేకాక స్వస్థతనున్నవారును కూడ లంఘనక్రియ నాచరింపదగుదురు. స్థూలశరీరులకు ఎల్లపుడు లంఘనముచేయంబను.

లంఘనోపయోగక్రమము

మూ. తత్ర సంశోధనైస్తీక్ష్ణైల్యబలపిత్తకఫాధికాన్,
తృట్తృష్ణానిగ్రహైర్దోషై స్వాస్థ్యార్థమధ్యబలైర్దృఢాన్. ౧౩౨
సమీరణాతపాయాసైః కిముతాల్పబలైర్నరాన్,

వ్యా. మరియు లంఘనక్రియకు అర్హులకలవారిలో శరీరస్థౌల్యంబును బలంబును పిత్తకఫములును అధికముగకలవారికి శోధనరూపమైన లంఘనచికిత్సను ప్రయోగింపనగును. మధ్యబలములగు నామదోషాదులచే బీడితులగుదృఢకాయులకు ఆకలిని నిగ్రహించుట, దప్పిని నిరోధించుట అనులంఘనమును ప్రయోగింపనగును. స్వల్పబలములకలదోషములచే బీడింపబడినవారికి గాలినిసేవించుట, ఎండలోనుండుట, వ్యాయామము అను నీలంఘనచికిత్స లను ప్రయోగింపవలెను.

అపతర్పణమునగల్గుగుణము

మూ. శాన్తి రామవికారాణాం భవతీత్యపతర్పణాత్. ౧౩౩

వ్యా. పైజెప్పినవిధముగ బలాదులతారతమ్యమును గమనించి లంఘనచికిత్స నాచరించినచో నామదోషమున సంభవించినరోగములన్నియు శాంతినొందును.

దోషబలతారతమ్యముచే లంఘనోపయోగక్రమము

మూ. త్రివిధం త్రివిధేదోషే తత్సమీక్ష్య ప్రయోజయేత్,
తత్రాల్పే లంఘనం పథ్యం మధ్యే లఙ్ఘనపాచనమ్. ౧౩౪
ప్రభూతే శోధనం తద్ధి మూలాదున్మూలయేన్మలాన్,

వ్యా. దోషము స్వల్పముగ నున్నపుడు లంఘనము జేయుట యుక్తము. మధ్యబలముగ నుండునపుడు లంఘనపాచనములజేయుట యుక్తమము. దోషము మిక్కిలి ప్రబలముగనుండునెడ శోధనరూపమైనలంఘనము జేయుట యుక్తమము. శోధనము మలములను మొదలంట నిర్మూలముజేయును గావున దోషము బలవత్తరమైనపుడు శోధనమునే యుపయోగించుట సమంజసము. ఇత్తెఱంగున అల్పమధ్యప్రబలభేదములచే మూడుతెఱంగులైన దోషములయొక్కబలతారతమ్యమును గమనించి పైజెప్పినరీతిగ లంఘనము నుపయోగించవలెను.

లంఘితలక్షణము

మూ. సమలేన్ద్రియతాసర్గోమలానాం లాఘవం రుచిః. ౧౩౫
తృట్సమోదయశుద్ధహృదయోద్గారకణ్ఠతా,
వ్యాధిమార్దవముత్సాహ స్తన్ద్రినాశశ్చ లఙ్ఘితే. ౧౩౬

వ్యా. లంఘనక్రియచేసినప్పుడు ఇంద్రియములు నిర్మలములుగనుండుట, మలమూత్రాదులు సరళముగవెడలుట, శరీరము చుల్కనైయుండుట, నోట రుచికల్గుట, ఆకలియుండుట, దప్పియు సమకాలమునగల్గుట, హృదయంబును త్రేపులును కంఠంబును ఆమసంబంధము లేక నిర్దుష్టములుగనుండుట, వ్యాధి యొద్ధత్యము తగ్గియుండుట, ఉత్సాహముపుట్టుట, కునికిపాటులేకుండుట ఈలక్షణములుకల్గినచో లంఘనచికిత్స చక్కగ పనిచేసినదని యెఱుంగనగును. (పైగెప్పినవానిలో రెండుమూడులక్షణములు కల్గినేని లంఘనము చక్కగ పనిచేసినది యనియే యూహింపవగును.)

లంఘనాతియోగమునగల్గురోగములు

మూ. అతికార్శ్యం భ్రమః కాస స్తృష్ణాధిక్యమరోచకః,
స్నేహాగ్ని నిద్రాదృగ్రోగిత్ర శుక్రౌజ స్తుత్స్వరక్షయః. ౧౩౭
వస్తి హృన్మూర్ధజఘ్నారు త్రికపార్శ్వరుజాజ్వరః,
ప్రలాపోద్ధ్వానిలగ్లాని చ్ఛర్ది పరాస్థిభేదనమ్. ౧౩౮
వరోచ మూత్రగ్రహాద్యాశ్చ జాయన్తేఽతి విలఙ్ఘనాత్,

వ్యా. లంఘనమును అధికముగచేసినచో శరీరము మిక్కిలి కృశతనొందును. ఒడలం తిరుగును. దగ్గుకల్గును. దప్పి యధికమగును. నోట రుచితప్పును, శరీరమున స్వాభావికముగ నుండుచిడ్డు నశించును. జఠరాగ్ని మందగించును. నిదుర బట్టదు. నేత్ర శ్రోత్రేంద్రియములవ్యాపారములు నశించును. శుక్రంబును ఓజస్సును క్షీణించును. ఆకలి నశించును, కంఠస్వరము హీనస్వరమగును. వస్తియందును హృదయమునందును శిరస్సునందును పిక్కలయందును తొడలయందును నడుమ్ముక్రిందిభాగమునను ఇరుప్రక్కల యందును తీవ్రమైననొప్పి కల్గును. జ్వరమువచ్చును. ప్రలాపంబును ఊర్ధ్వశరీరమున వాతరోగంబును బడలికయు వాంతియు కల్గును. ప్రేళ్లు మున్నగువానిగణుపులయందును అస్థులయందును పగులదీయునట్లు బాధకల్గును. మలమూత్రములు బద్ధగించును. ఇవియేగాక యితరములగువ్యాధులును సంభవించును.

బృంహణలంఘనములవిశేషవిధి

మూ. నబృంహయేల్లఙ్ఘనీయాన్ బృంహ్యాంస్తు మృదులఙ్ఘయేత్. ౧౩౯

వ్యా. లంఘనమున కర్హులగువారికి బృంహణముజేయ నవసరమున్నను బృంహణము జేయంజాలదు. బృంహణక్రియార్హులకు లంఘనముజేయ నవసరమున్నచో మృదువైన లంఘనమునుపయోగింపవగును. (మరియు నట్టిపరిస్థితియందు సంతర్పణ అపతర్పణోభయ రూపమైనచికిత్సను దేశకాలాదిబలముల కనుగుణముగ నుపయోగించి యుపచరింపవగును.)

శబ్దమయమును వాగ్భటాచార్యులు "యుక్త్యావా దేశకాలాది బలతస్తానుపాచరేత్" అనువాక్యముచే నుపదేశించిరి.

వ్యాధి విపరీతచికిత్సాభేదములు

మూ. అపథ్యానాం పరిత్యాగాత్ పథ్యానాం పరిశీలనాత్,
సేహనాద్ భైషజస్యేతి త్రిధా వ్యాధి విపర్యయః. ౧౪౦

వ్యా. వ్యాధికి పథ్యములుగాని (వ్యాధిని వృద్ధినొందించు) యాహారాదుల విడచుట, వ్యాధికి పథ్యకరములై వ్యాధిని నివర్తింపజేయ సమర్థములైన యాహారాదులసేవించుట, వ్యాధికి విరుద్ధమై వ్యాధిని హరింపజేయుంగౌషధములసేవించుట అను నీమూడును వ్యాధి విపరీతచికిత్సలగును. (వైద్యోక్తినరీతిగ వ్యాధి విపరీతచికిత్స మూడువిధములని భావము).

సిద్ధౌషధప్రయోగము

మూ. సిద్ధానామపియోగానాం పూర్వేషాం దార్ఢ్యమావహన్. ౧౪౧
సప్తాహేన క్రియాలాభే క్రియామన్యాం ప్రయోజయేత్,

వ్యా. ఔషధయోగములు శాస్త్రసిద్ధములై యనేకపర్యాయములు ప్రయోగించుటచే వ్యాధిని వృత్తియందు నమ్మకముకల్గియున్నను ఆట్టియౌషధమును ప్రయోగించుటచే చేడుచినములవరకును గుణముకలుగకుండునెడ, ఆయౌషధమును విడిచి వేరొకయౌషధమును ప్రయోగింపవలయును.

వ్యాధిక్షీణుడు విడువదగినవి

మూ. శీతోదకోపచారిత్వం వ్యవాయం రాత్రిజాగరమ్,
వేగోపరోధవ్యాయామాన్ క్రోధశోకహిమాతపాన్. ౧౪౨
ప్రవాతేయాతయానాధ్వభాష్యాత్యాసనసంస్థితీః,
నీచాత్యుచ్చోపధానాహ స్స్వప్నధూమరజాంసిచ. ౧౪౩
వ్యాధిక్షీణాః త్యజేత్ప్రాయః సర్వకర్మస్వయం క్రమః,

వ్యా. చల్లనినీళ్లచే స్నానపానాద్యుపచారములసేవింపుట, స్త్రీసంభోగముచేయుట, రాత్రులయందు నిదురమేల్కొనియుండుట, మలమూత్రాదివేగముల నిరోధించుట, దేహపరిశ్రమమునుచేయుట, కోపపడుట, దుఃఖించుట, మంచును ఎండనుసేవించుట, మిక్కిలి తీవ్రమైనగాలిలో నుండుట, వాహనములపై సవారిచేయుట, త్రోవనడచుట, బిగ్గరగ మాటలాడుట, చాలకాలము కూర్చొనియుండుట, లేక నిలబడియుండుట, మిక్కిలి పొట్టిగనైనను ఎత్తుగనైననుండుతలగడపై తలనిడిపరుండుట, పగటియందు నిదురించుట,

పొగయందును దుమ్మునందు నుండుట ఈపనుల నన్నిటిని రోగములచే బీడింపబడువాడు వదలియుండవలెను. అన్ని చికిత్సలయందును పైజెప్పినవానిని బొత్తుగ వదలియుండవలెను.

మఱికొన్ని విరుద్ధక్రియలు

మూ. యాయాః క్రియాః కృతా స్తస్య కుపితః కుర్వతే భృశమ్.౧౪౪
తద్రోగవృద్ధిం మరణ మన్యాన్వావ్యాపదోభృశమ్,

వ్యా. రోగికి చేయబడులవలన రోగము ప్రకుపితమై వృద్ధినొందునో, లేక మరణమునైను ఇతరములగురోగములనైను కల్గించునో అట్టిపనులనన్నిటిని బొత్తుగ విడువవలెను. ఇది వ్యాధివిపరీతమగు సామాన్యచికిత్స.

వ్యాధినిశ్శేషతకాపథ్యకత

మూ. నివృత్తోపి పునర్వ్యాధిః అల్పేనాయాతి హేతునా,
దేహమార్గీకృతే దోషశ్శేషే సూక్ష్మేఇవానలః. ౧౪౫
తస్మాత్తమనుబధ్నీయాత్ ప్రయోగేణానపాయినా,

వ్యా. తగినచికిత్సలచే వ్యాధినివర్తించినను దోషసంచారమునకు మార్గముగ నేర్పడినశరీరమునందు లేశమాత్రమైనను దోషము లీనముగనున్నచో స్వల్పమైనకారణము దొరకినను, (మిక్కిలి సూక్ష్మముగ మిగిలియున్న నిప్పు స్వల్పమైనయాధారముదొరకినను వృద్ధినొంది దహించువిధముగ) మరల వ్యాపించి బాధింపందొడంగును. కావున వ్యాధి హరించినను కొన్నిదినములవరకును తగినచికిత్సను జేయుచు పథ్యములగునాహారాదుల నియతిదప్పక యాచరించవలెను.

పథ్యసేవనావశ్యకత

మూ. ఔషధేన వినావ్యాధిః పథ్యాభ్యాసేన శామ్యతి. ౧౪౬
న తు పథ్యవిహీనస్య భేషజానాం శతైరపి,

వ్యా. ఔషధములేకున్నను కేవలము పథ్యము సభ్యసించుటచేతనే వ్యాధి శాంతినొందును. ఆహారాదులయందు పథ్యనియమములేక యెన్నియౌషధములసేవించినను వ్యాధి నివర్తికానేరదు. కావున పథ్యము సభ్యసించుట ముఖ్యకర్తవ్యము.

పథ్యాభ్యాసక్రమము

మూ. సాన్నత్యాత్పదభావాద్యా పథ్యం ద్వేష్యత్వమాగతమ్. ౧౪౭
కల్పనావిధిభిస్తైస్తైః ప్రియత్వంగమయేత్పునః,
మనసోవ్యానుకూలేన తుష్టిరూర్జామతిర్బలమ్. ౧౪౮
సుఖోపభోగతాచ స్యాత్ వ్యాధేశ్చాతః పరిక్షయః,

సాధ్యదోషత్రయవ్యాధి వైషమ్యేనచ యద్రుజిః. ౧౮౯
తస్మాత్పథ్యోపచారజ్ఞ యోగేనాన్నం వికల్పయేత్,

వ్యా. పథ్యకరమైనపదార్థము తనమనసు కింపుగాక ద్వేషబుద్ధి యావస్తువునందు కల్గియున్నను ఆట్టిపథ్యమును ప్రతిదినమునందు నభ్యాసముచేసియైనను పావు అర ముప్పావువంతున అలవాటుచేసియైనను ఆయాసంస్కారాదికల్పనా భేదముచేత సంస్కరించి నాల్గవపాలుగనైన కొంచెముకొంచెముగ నానాటి నలవాటుచేసి యిష్టమైనదానినిగ జేసి కొనవలెను. ఆరీతిగ మనసు కనుకూలముగజేసికొనినచో దానివలన మనస్సంతోషంబును, మనోబలంబును, బుద్ధియు, శరీరబలంబును, సుఖాయుర్ధంబును కల్గి వ్యాధియు నానాటి నివర్తించును. సాధ్యములగువాతాదిదోషత్రయములకును వ్యాధికిని విరుద్ధములైన గుణములుకల వస్తువులయం దభిరుచి ముఖ్యముగ రోగికి కలుగవలెను. ఆట్టిపథ్యసేవనముచేత వ్యాధి శాంతినొందును కావున పథ్యోపచారములను దెలిసినవైద్యుడు తత్తదనుగుణముగ వ్యాధ్యాదిపరిస్థితుల ననుసరించి యాహారమును పథ్యకరముగ గల్పించవలెను.

అన్నపానాదు లహితములైనచో జేయువిధి

మూ. అన్నపానౌషధం దోషమాత్రాకాలాద్యపేక్షయా. ౧౫౦
అహితే నాపి సాత్మ్యేన కేనచిత్సహితం హితమ్,
సాత్మ్యం హ్యాశుబలం ధత్తే నాతిదోషబలం వ్యాపి. ౧౫౧

వ్యా. ఆయావ్యాధులకు నిర్ణీతములైన అన్నము పానము ఔషధము ఈమూడును దోషము పరిమాణము కాలము మున్నగువాని ననుసరించి తత్తదనుగుణముగ తనకలవాటులో (సాత్మ్యమై)నుండు హితము కాని (అపథ్యకరమైన) వానితోగూర్చి యుపయోగించినయెడ అట్టియన్నపానౌషధములుకూడ పథ్యముగ నగును. ఏలన:—చిరకాలము నుండి యలవాటుచేసి (సాత్మ్యమై)యుండుద్రవ్యము మిక్కుటముగ దోషములను బలపరచక అతిశీఘ్రముగ శరీరమునకు బలమును కల్గించును. (కావున ఆట్టిసాత్మ్యమైనద్రవ్యము హితముగాకున్నను దానితోగలిపి హితాన్నపానౌషధముల నుపయోగించినచో సాత్మ్యమైనయహితపదార్థగుణమును తిరస్కరించి యన్నపానాదులు తమగుణములను శీఘ్రముగ జూపి పనిసేయునని భావము).

మండపేయాదిలక్షణములు

మూ. సిక్థైర్విరహితోమణ్డ: పేయాసిక్థసమన్వితా,
ఘనసిక్థావిలేపీస్యాత్ తేన ప్రస్థోస్తితే జలే. ౧౫౨
ద్రవ్యేభ్యోఽర్ధపలం దత్వా కుర్యాదర్ధావశేషితమ్,

తస్మిన్ పలేన లాజానాం భృష్టాద్వాతణ్డులాద్యవాత్. ౧౫౩
మణ్డమాసిక్థవిక్లిత్తేః ప్రసృతే నార్ధశేషితమ్,
పేయాం విలేపీయడవేత్యాదర్ధవిలేపనాత్పచేత్. ౧౫౪
కృతాకృతరసాయూషాః స్నేహోదిరసవర్జితాః,
స్వల్పమాంసపటుస్నేహోదకలావణికస్మృతాః. ౧౫౫
త్రీణభాగత్రిభాగార్ధం దిశేత్తు గురులాఘవమ్,

వ్యా. మెతుకులు లేకుండుద్రవముగ కాచబడినగంజి మండ మనబడును. మెతుకు లుండునట్లు కాచబడినగంజి పేయ యనబడును. మెతుకులు విచ్ఛేదముగ నుండునట్లు కాచ బడినగంజి విలేపి యనబడును. మరియు నొక ప్రస్థమాత్రజలమునం దర్ధపలము బియ్యమును వైచి జలమునం దర్ధభాగము మిగులునట్లు కాచబడినగంజి మండ మనబడును. ఒక ప్రస్థ పరిమితమగుజలమున పరిపేలాలనైనను వేచబడినబియ్యమునైనను యవలనైనను ఒకపల మాత్రమును వైచి యర్ధభాగము మిగులునట్లు కాచబడినది మండ మనబడును. ప్రసృత మాత్రజలమున పైజెప్పినరీతిగ ద్రవ్యమును జేర్చి యర్ధభాగము మిగుల కాచబడినగంజి పేయ యనబడును. కుడపమాత్రజలమున పైజెప్పినరీతిగ ద్రవ్యమునుచేర్చి గరిటె కంటి నొనునట్లు కాచబడినగంజి విలేపి యనబడును. మఱియు యూష యనునది కృతము అకృతము నని రెండువిధములు. అందు నూనె ఉప్పు కారము చేర్చి కాచబడినపప్పుకట్టు కృత మనబడును. నూనె మున్నగువానిని జేర్చక కాచబడినపప్పుకట్టు అకృత మనబడును. స్వల్పముగ మాంసమును ఉప్పునుజేర్చి నీట్లనుబోసి కాచబడినకట్టు లావణిక మనబడును. అట్టియూషములలో మొదటికృతమునుది నాల్గవపాలు చుండునట్లును, రెండవది అకృ తమునుది మూడవపాలు చుండునట్లును, మూడవదియగులావణికము అర్ధభాగము చుండు నట్లును పక్వముజేయంబను. ఈమూడును నొకదానికన్ననొకటి లాఘవము కల్గియుండును.

కృతాకృతలక్షణము తంత్రాన్తరమున నిట్లు చెప్పబడినది:—"అస్నేహలవణం సర్వ మకృతం కటుకైర్వినా, విజ్ఞేయం లవణస్నేహకటుకైః సంస్కృతం కృతమ్".

ఉష్ణోదకభేదము

మూ. యత్కాష్ఠాద్యమానం నిర్గన్ధఫేనం స్యాన్నిర్మలం లఘు,
ద్రవ్యకల్పేఽమ్బుసః ప్రస్థం కథయ్నుం పాదశేషితమ్ ౧౫౬
స్యాత్కాథోదహీనం పిత్తఘ్నుం హీనమగ్ధేన వాతనుత్,
కేవలార్ధకృతం తోయం త్రిదోషశమనం లఘు ౧౫౭

వ్యా. నీళ్లు కాచునప్పుడు వానయు నురుగును లేకయున్నచో నయ్యది నిర్మలంబును చల్లనయు నైయుండును. మఱియు ఆకూరోషమును హరించునట్టిశుంఠి మున్నగు ద్రవ్యమును కర్షమాత్రమునందు ఒక ప్రస్థపరిమిత మగుజలమునుబోసి నాల్గవపాలు మిగులునట్లు చుండకాచిన నయ్యది కఫమును హరించును. అట్టిజలమును నాల్గవపాలు చుండి మూడుభాగములజలము మిగులునట్లు కాచిన నయ్యది పిత్తమును హరించును. సగపాలు మిగులునట్లు కాచబడిన నయ్యది వాతమును హరించును. ద్రవ్యమునుజేర్చక జలమును మాత్రము సగము మిగులునట్లు కాచిన నయ్యది త్రిదోషముల శమింపజేయును. తేలికగ నుండును.

రాళ్లు మున్నగువానివేడిచే కాగిననీళ్లగుణము

మూ. పాషాణరూప్యమృద్ధేరుజతుతాపార్కతాపితమ్,
పానీయముష్ణం శీతం వా త్రిదోషఘ్నం తృడార్తినుత్. ౧౫౮

వ్యా. రాయి పెండి మట్టి వెల్లలు బంగరు లక్క ఆరునీద్రవ్యముల వేడిగ కాల్చి యావేడిచేనైనను ఎండవేడిచేనైనను కాచబడినజలము వేడిగనున్నను చల్లనైనను త్రిదోష ముల హరించును. డప్పిచే గల్గుబాధను పోనడచును.

పిత్తాధిక్యమునజలతాపవిధి

మూ. తప్తేపయసినిర్వాప్య మణిముక్తే సముద్భవేత్.
శీతం హితమిదం వారిపిత్తే పిత్తాధికేతథా, ౧౫౯

వ్యా. చంద్రకాంతము మొదలగునుణులుగాని మంచిముత్తియములుగాని నిశ్వలో వెచ్చజేసి నీటిలో ముంచి యానీటిని పడియగట్టి చల్లగానుండుదానిని పిత్తదోషముదు పిత్తాధిక్యమగలరోగములందును పానముచేయించవలెను.

సౌమ్య - ఆగ్నేయౌషధములు, వానిస్థానము

మూ. హిమవద్వింధ్యశైలాభ్యాం ప్రాయోవ్యాప్తానసుందరా,
సౌమ్యం పత్రాదితత్రాద్యం ఆగ్నేయం వైద్యమౌషధమ్.

వ్యా. భూమియంతయు హిమవత్పర్వతముచేతను వింధ్యపర్వతముచేతను ప్రాయికముగ వ్యాప్తమైయుండును. అందు హిమవంతమునందు ఆకులు మున్నగునౌషధము లన్నియు సౌమ్యగుణము కల్గియుండును. వింధ్యమునంగలయౌషధములన్నియు ఆగ్నేయ (అగ్నిసంబంధమైన) గుణము కల్గియుండును.

ఆనూపాదిదేశములగ్రహింపదగినయౌషధములు

మూ. స్వాదూనాం యోగ్యమానూపకటుకానాంతు జాఙ్గలమ్,
కషాయతిక్తయోరమ్లపటోస్వాస్థారణస్తయోః,

వ్యా. మధురరసములుకలయౌషధములను గ్రహించుటకు అనూప(జలస్రాయమైన) ప్రదేశముయోగ్యమైనది. కటురసముగల యౌషధములగ్రహించుటకు జాంగల(స్వల్పమైన జలము వృక్షాదులుకల) ప్రదేశముయుక్తము. తిక్తాన కషాయ-తిక్త, అమ్ల-లవణరసములు గల యౌషధముల గ్రహించుటకు సాధారణప్రదేశము యుక్తము.

మధురాదిషడ్రసములకు బలవత్తరకాలనియమము

మూ. రసాః కట్వమ్లలవణాస్వాదుతిక్తకషాయకాః. ౧౬౦
భవన్తి బలసమ్పన్నాః ఘుర్మాదిష్వృతుషుక్రమాత్,

వ్యా. కటు(కారము)-ఆమ్ల(పులుపు)-లవణ (ఉప్ప)-స్వాదు(తీపి) - తిక్త(చేదు)-కషాయ (వగరు) రసములుకల -యౌషధద్రవ్యములు గ్రీష్మాదిఋతువులలోటియందును వరుసగ మిక్కిలి బలవత్తరములై యుండును. (కటురసౌషధము గ్రీష్మఋతువునందును, ఆమ్లరసౌషధము వర్షర్తువునందును, లవణరసౌషధము శరదృతువునందును, మధురరసౌషధము హేమంతఋతువునందును, తిక్తరసౌషధము శిశిరఋతువునందును, కషాయరసౌషధము వసంతర్తువునందును వరుసగ వీర్యవంతములై యుండునని భావము). కావున ఆయాఋతువునందు పైనెప్పినరీతిగ మధురాద్యౌషధముల గ్రహించుట యుక్తము.

గ్రహింపదగినయౌషధలక్షణము

మూ. ధన్వసాధారణే దేశే సమే సన్మృత్తికే శుచౌ. ౧౬౧
శ్మశానచైత్యాయత నవాల్మీకవర్జితే,
మృదౌ ప్రదక్షిణజలే కుశరోహిషసంస్కృతే. ౧౬౨
అఫాలకృష్టేఽనాక్రాన్తే పాదపైర్బలవత్తరైః,
శస్తే భేషజం జాతం యుక్తం వర్ణరసాదిభిః. ౧౬౩
జన్త్వాజుష్టం దవాదగ్ధం అవిదగ్ధంచ వైకృతైః,
భూతైశ్ఛాయాతపామ్బ్వాద్యైః యథా కాలనిషేవితమ్.

వ్యా. శీతోష్ణపరిస్థితులు సమముగను, మిట్టపల్లములులాగాక చదరముగను, మంచి సత్తువయైన మట్టికల్గినదియు, శ్మశానము పదుగురు గుమిగూడుస్థలమునుగాక బొరియలును పుట్టలును లేక మృదువై ప్రదక్షిణముగ వ్యాపించుజలముకల్గి కుశలు పచ్చికయు కల్గి నాగలిచే దున్నబడక ప్రబలమైనవృక్షములచే నాక్రమింపబడకుండునదియు నై పరిశుద్ధమైన ప్రదేశమున జనించినయౌషధము మిక్కిలి ప్రశస్తము. మఱియు నాయౌషధము మంచివర్ణము మధురాదిరసమును కల్గి పురుగులు మున్నగుబంతువులచే నాక్రమింపబడక కొంచెమైనను ఇతరవికృతులచేనైనను దగ్ధముకాక యుండవలెను. ఎండ నీడ జలము

మున్నగుపంచభూతములగుణముచే నవసరమైన యాయాకాలములయందు అనుగుణముల సేవింపబడియు నుండవలెను. (వైశేష్యినగుణములు పూర్తిగ కల్గినయౌషధము గుణోత్తరమై గ్రాహ్యమై యుండు నని భావము).

◆ భేషజమును గ్రహించుక్రమము ◆

మూ. అథకల్యాణచరితః బ్రాహ్మణశ్చిరుపోషితః,
చతుర్థిక్షు బలిం దత్వా సురామాంసాక్షతాదిభిః. ౧౬౫
"దైవతేభ్యో నమస్తేభ్యో నివస్తీహయేశ్రితాః,
గచ్ఛంతు మత్ప్రసాదాత్వసంక్షుద్రాః త్యక్త్వేమం వాసమవ్యయమ్.
భైషజ్యార్థం గృహీష్యామి సర్వప్రాణభృతామిమమ్,
వృక్షం నలోభాన్నక్రోధాత్ బ్రాహ్మణార్థే విశేషతః." ౧౬౬
మన్త్రేణానేన విధినా రక్షోబంధనమాచరేత్,
అపరేద్యుర్నచే త్కిఞ్చిత్తత్ర వైకృత మద్భుతమ్. ౧౬౭
యుగమాత్రోద్గతే సూర్యే విధాయ స్వస్తివాచనమ్,
పూర్వాగ్రముత్తరాగ్రం వా పాతయే దుద్ధరేత్తతః. ౧౬౮
"యేన త్వాం ఖనతే బ్రహ్మా యేన త్వాం ఖనతే హరిః,
తేనాహం త్వాం ఖనిష్యామి ఋష్యశాఖేన పాణినా." ౧౬౯

(ఇతి ఖననమంత్రమ్)

"ఓం నమస్త్వోషధిభ్యః పూర్వాపరాస్థనిష్కథ,
వీరుత్కస్మి మహాదీర్ఘం కురుగ్వం ప్రార్థయామివః. ౧౭౦
ఓం ఔషధేశ్వరి, పచపచ, దహాదహా, హానహాన,
దారయదారయ, విష్ణో, తుభ్యంనమః. ౧౭౧

(ఇదంగ్రహణమన్త్రమ్)

వ్యా. ఔషధమును గ్రహింపదలచినమునుఱాడు శుభలక్షణములతోగూడి భక్తి శ్రద్ధలుకలవాడై శుభదినమున నుపవసించి తాను గ్రహింపదలచిన ఔషధిరూపమైన చెట్టుకు వాల్గుదిక్కులయందును మద్యము మాంసము ఆక్షతలు మున్నగువానిచే బలినిచ్చి, "దైవతేభ్యోవిశేషతః" అనుమంత్రముచే రక్షగట్టి, యారాత్రి యూరకుండవలెను. పిమ్మట మరుసటిదినమున నాఔషధిచెంత కరిగి పరిశీలించగా నాఔషధికి సంబంధించి యేవిధమైన యద్భుతంబును వికృతంబునులేని చిహ్నముల గమనించునది. అట్టి వికృతిలేని యొడ ఉదయకాలమున రెండుమారల ప్రార్థనపిమ్మట స్వస్తివాచనముచేసి, "యేవత్వాం—

పాణిసా" అనుమంత్రముచే త్రవ్వి, యాయౌషధిని గూర్చుకొనగలైనను ఉత్తరపుగొనగ లైనను పదునట్లుచేసి, పిమ్మట "ఓం నమస్స్వ...తుభ్యంనమః" అనుమంత్రముచేత వేరు మున్నగుఔషధముల గ్రహించునది. చిన్నచెట్లుగ నున్నచో పైమంత్రముచే పెల్లగించి వేరు మున్నగుదానిని మంత్రపూర్వకముగ గ్రహించునది.

"ఏహస్తముచేత బ్రహ్మాయు విష్ణువును నిన్ను త్రవ్వెదరో అట్టిహస్తముచేత నిన్ను త్రవ్వెదను" అని ఖననమంత్రమున కర్థము. "ఓయౌషధములారా! మీకు నమస్కారము. ప్రతియౌషధమునందును గొప్పవీర్యమును కల్గియుండుడు" అని యౌషధ గ్రహణమంత్రమున కర్థము.

"ఈవృక్షము నాశ్రయించియుండు దేవతలకెల్ల నమస్కారము. ఈవృక్షమును సకలప్రాణులకును హితమునుజేయుంటకై అందును విశేషముగ బ్రాహ్మణులనిమిత్తము ఔష ధముజేయుంటకై గ్రహించెదను; కాని యీవృక్షమును ఆత్మలాభమునకును, క్రోధము చేతను చెరుపదలంచినవాడనుకాను; కావున నీవృక్షము నాశ్రయించియుండు మీరెల్ల రును నాయందు కినుకలేక యీవృక్షమును వదలి వేరొండుచోటికి బొండు; వేడెదను" అని రక్షాబంధనమంత్రమున కర్థము.

ఓషధులభద్రపరచుక్రమము

మూ. గృహీతమేవం వాతాగ్ని రజోభిరనుపాహతమ్,
ప్రచ్ఛన్నం యోగ్యపాత్రస్థం ప్రాగుదగ్ద్వారలక్షితే. ౧౨౩
నివాతాంశే ప్రవాతాంశే బహుపుష్పోపశోభినీ,
గుప్తే స్నిగ్ధే శిక్యేతు స్థిత, కాలేవ కల్పయేత్. ౧౨౪

వ్యా. పైచెప్పినక్రమము ననుసరించి గ్రహించబడినయౌషధులును యుక్తమగు పాత్రలో నునిచి గాలిచేతను నిప్పుచేతను ధూళిచేతను చెడకుండునట్లు పైని మూతయుంచి తూర్పువాకిలియైనను ఉత్తరపువాకిలియైనను కలిగి పూజార్థమైనపుష్పములు మున్నగు ద్రవ్యములతోగూడి గుప్తముగనుండు ఇంటిలో గాలిపీచుప్రదేశమునందైనను గాలిలేని స్థలమునందైనను ఉట్టిమీద పదిలముగ నుంచునది. ఇత్తెరంగున పదిలముగ నుంచబడి యౌషధమును అవసరమైనపుడు ఉపయోగించునది.

ఓషధులు నిలవయుండుకాలము

మూ. సక్షీరం తదసంపత్తే అనతిక్రాన్తవత్సరమ్,
ప్రత్నంశస్తం గుడూచ్యాద్యా ధాన్యకృష్ణావిడఙ్గకమ్. ౧౨౫

వ్యా. వెనుక చెప్పినభద్రశ్రలేకున్నను పాలతోగూడియుండు చెట్లయొక్కమూలికలు ఒకసంవత్సరమువరకు నిలవయుండును. బెల్లము, తేనె, దనియాలు, పిప్పళ్లు, వాయువిడంగములు ఆనునవి ప్రాతబడినవే శ్రేష్ఠములుగా నుండును.

గ్రాహ్యమైన ఆవుయొక్కపాలు మొదలైనవాని వివరణము

మూ. పయోబాహ్యయణం గ్రాహ్యం విన్మూత్రాం తచ్చనీరుజాం,
వయోబలవతాం ధాతు పిచ్ఛశృంగసిరాదికమ్. ౧౭౬

వ్యా. ఈనినఒకసంవత్సరమునకు లోపలనుండు ఆవుయొక్కపాలను గోమయమును గోమూత్రమును గ్రహింపనగును. అట్టియావులు రోగములులేక యుండవలెను. మరియు కొన్నిజంతువుల రక్తాదిధాతువులను నెమలి మున్నగువానిపింఛమును కొమ్ములను నరములు మున్నగువానిని ఔషధమునకై గ్రహించవలసినప్పుడు మిక్కిలి బలిష్ఠములై రోగాదులచే బీడింపబడక మంచివయసున నుండుజంతువులనుండి గ్రహించవలెను.

పచ్చివిగనే యుంపయోగింపవలసినయౌషధములు

మూ. వాశాకుటజకూష్మాణ్డ శేతావర్ష్యమృతాబలా,
కురణ్టైరణ్డపనసఖర్జూరబిసభూస్తృణాః. ౧౭౭

పఞ్చమూలం లఘుమహత్తృణాఖ్యం మాంసమార్ద్రికమ్,
శారిబాముష్ణనోశీరం కముదం కన్దమాదకమ్. ౧౭౮

నిశాద్వ్యర్ద్రమేవయోజ్యం తత్ యదిశుష్కం నవీర్యదమ్,

వ్యా. ఆడ్డసరము, కొడిసెపాల, పెద్దగుమ్మడి, పిల్లపీచర, తిప్పతీగె, చిట్రాముట్టి పేరామట్టి, గోరింట, ఆముదపుచెట్టు, పనస, ఖర్జూరపుచెట్టు, తామర మున్నగువానికాడలు, అవురుగడ్డి, లఘుపంచమూలములు, మహత్పంచమూలములు, తృణపంచమూలములు, మాంసము, అల్లము, సుగంధపాల, కురువేరు, తుంగగడ్డలు, పట్టివేరు, తామరపువ్వులు, జలమునఁబుట్టినతామరకలువ మున్నగువానిదుంపలు వీనిని ఔషధమునకై గ్రహించునపుడు పచ్చివిగనే చేర్పనగును. అవి యెండినచో వీర్యవంతములు కానోపవు. (కావున పచ్చివే శ్రేష్ఠము లని భావము).

క్వథ్యారములు (పట్టలనేగ్రహించవలసినయౌషధులు)

మూ. ద్వికరఞ్జారశుజమ్బ్వాకుటజబిల్వాదిషు త్వచో గ్రాహ్యాః,
శ్యామాశ్వమారచిఞ్చా చిత్రకసిల్వాదితో మూలాత్. ౧౭౯

వ్యా. కానుగు, కలుగానుగు, ఆరటి (పెద్దపేము) నేరేడు కొడిసెపాల లవంగపుచెట్టు ఇవిమున్నగువానిని గ్రహించవలసినచో ఈచెట్లపట్టను గ్రహించవలెను. మరియు

నల్లతెగడ, గన్నేరు, చింతచెట్టు, చిత్రమూలము, నీలిచెట్టు ఇవిమున్నగువానిపట్ట గ్రహించ వలసినచో వీనివేరుపట్టలను గ్రహింపవలెను.

◆ బెరడునువిడిచిగ్రహింపదగినవి ◆

మూ. నిస్త్వక్ శుణ్ణ్యమృతాభీరులశుంఠం బాలబిల్వకమ్,

వ్యా. శుంఠి, తిప్పతీగె, భీరు (పిల్లిపీచర), ఉల్లి, బాలబిల్వములు (లేతమారేడు కాయలు) ఇవి పైబెరడును విడదీసి లోపలిభాగములు గ్రహింపనగును.

◆ విశేషవిధిలేనిస్థలమున సామాన్యపరిభాష ◆

మూ. అనిర్దిష్టప్రసిద్ధేషు మూలం గ్రాహ్యం త్వగాదిషు,
ద్రవేఽనుక్తేజలం, కాలేప్రాతః, అంశేసమాంశకా,

వ్యా. ఎచ్చటనైననోషధులయోగమునందు ఓషధినామమాత్రమును నిర్దేశించి యాయోషధియొక్క వేరుపట్ట మున్నగునంగముల విశేషముగ జెప్పనియెడ వేరును మాత్రము గ్రహింపనగును. క్వాథాదియోగములయందు ద్రవవిశేషములగు పాలురసములు మున్నగువానిని నిర్దేశించకున్నయెడ సామాన్యముగ నచ్చోట జలమును గ్రహించవలెను. ఔషధమును సేవించుట మున్నగుకృత్యములకు కాలమును విశేషవిధిగ నిర్దేశించనిచో ప్రాతఃకాలమని నిర్ణయించునది. కొన్నియౌషధముల యోగములయందు ఓషధిద్రవ్యముల పరిమితిని వేరువేరుగ జెప్పనియెడ సమభాగములని నిర్ణయించునది.

◆ 1. శోధనాదిగణములు, (అందు వమనములగల్గించుద్రవ్యగణము) ◆

మూ. వక్ష్యన్తే వ్యవహారార్థాశ్శోధనాదిగణాః పరమ్, మదనమధుక
లమ్బానింబబింబీవిశాలాత్రపుసకుటజమూర్వాదేవదాలీక్రిమిఘ్నాః,
బిడుశదహనచిత్రాః శోశవత్యోకరఞ్జాః కణలవణవచైలాసర్షపా
శ్చర్దనాని. ౧౮౦

వ్యా. ఈశాస్త్రమునందు నచ్చటచ్చట వ్యవహరించుటకు లోకమున వాడుకగొర కును శోధనాదిగణద్రవ్యము లీక్రింద వివరింపబడును:—మ్రంగ, ఇప్ప, ఆనుగు, వేప, దొండ, పెద్దపాపర, చేదుబోస, కొడిసెపాల, చాగ, దేవదాళి (డావరడంగి), వాయు విడంగములు, నీరుప్రబ్బలి, చిత్రమూలము, నీరుప్రబ్బలి, చిత్రమూలము(?), ఎలుకచెవి యాకు, చేదుబీర, పెద్దబీర, కానుగు, పిప్పళ్లు, ఉప్పు, వస, ఏలకులు, ఆవాలు ఇవి వమన ములు గల్గించుద్రవ్యములు.

◆ 2. విరేచనద్రవ్యగణము ◆

మూ. నిశోత్థ కుమ్భ త్రిఫలాగవాక్షీస్నుక్ శఙ్ఖినీ నీలిని తిల్వకాని,

శ్యామాకకమ్పిల్లకహేమదుగ్ధాదుగ్ధాని మూత్రాణి విరేచనాని.

వా. సాగదంతి, తెగడ, త్రిఫలము (కరకశాడిఉరిక), పాపరుఉదము, బొంత బెముడు, శంఖిని (తెల్లదింటెన), నల్లదింటెన, లొద్దుగు, తేల, కంపిల్లకము, స్వర్ణక్షీరి, ఆవు మున్నగువానిపాలు, వానిమూత్రములు ఇవి విరేచనముల గల్గించుద్రవ్యములు. (విరేచనగణము).

3. నిరూహణవస్తిగణద్రవ్యములు

మూ. మదనకుటజకుష్ఠదేవదాళీ మధుకవచాదశమూలదారురాస్నాః,
యవమిసికృతవేధనం కులుత్థో మధులవణత్రివృతోనిరూహణాని.

వ్యా. మ్రంగకాయ, కొడిసెపాల, చెంగల్వకోష్టు, దేవదాళి, ఇప్ప, వస, దశమూలములు, దేవదారు, సన్నరాష్ట్రము, యవలు, పెద్దసదాపు, ఆవడ, ఉలవలు, తేనె, సైంధవలవణము, తెగడ ఇవియన్నియు నిరూహవస్తిక్రియకు ఉపయోగించుద్రవ్యములు.

4. శిరోవిరేచనద్రవ్యగణము

మూ. కిల్లాపామార్గవోష్టదార్వీ సురాలాబీజం శైరీషం బార్హ్తంశైగ్రవంచ, సారోమాధూకఃసైన్ధవం తార్క్ష్యశైలం త్రుట్యాపృథ్వీకాశోధయస్త్యుత్తమాఙ్గమ్. ౧౮3

వ్యా. వాయుంవిడంగములు, ఉత్తరేణి, త్రికటుకములు, ప్రూనిపసుపు, శ్రేష్ఠమైన సర్జరసము, దిరిసనపుగింజలు, ములకవిత్తులు, మునగవిత్తులు, ఇప్పచెట్టుయొక్కచేవ, సైంధవలవణము, ఎండినరసాంజనము, పెద్దయేలకులు, పిన్నయేలకులు, హింగుపత్రి ఇవియన్నియు శిరోవిరేచనద్రవ్యములు.

5. వాతహరద్రవ్యములు

మూ. భద్రదారునతం కుష్ఠం దశమూలం బలాద్వయమ్,
వాయుం వీరతరాదిశ్చ విదార్యాదిశ్చ నాశయేత్. ౧౮౪

వ్యా. దేవదారు, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, దశమూలములు, చిట్టాముట్టి, పేరాముట్టి క్రిందచెప్పబడు వీరతరాదివిదార్యాదిగణముల ద్రవ్యములు ఇవియన్నియు వాతమును హరింపజేయును.

6. పిత్తహరద్రవ్యములు

మూ. దూర్వానంతా నింబవాళాత్మగుప్తా గుంద్రాభీరుశీతపాకీ ప్రియఙ్గుః, న్యగ్రోధాదిఃపద్మకాదిస్థిరేద్యే పద్మం వన్యాంశారిబాదిశ్చపిత్తమ్. ౧౮౫

వ్యా. గరికి, రోగటిదూలగొండి, వేము, ఆడ్డసరము, దూలగొండి, కాకివెదురు, పిల్లి పీచర, కురువింద, వ్రేంకణము ఇవిచేరి దూర్వాదిగణము. ఈదూర్వాదిగణమును, క్రింద చెప్పబడు న్యగ్రోధాదిగణంబును, పద్మకాదిగణంబును ముయ్యాకుపొన్న, నక్కతోకపొన్న, తామర, దుందిలము, కారిబాదిగణంబును ఇవియన్నియం పిత్తమును హరించుద్రవ్యములు.

7. కఫహరద్రవ్యములు

మూ. ఆరగ్వధాదిరర్కాదిర్ముష్కకాద్యోఽసనాదికః,
సురసాదిస్సముస్తాదిర్వత్సకాదిశ్చలాసజిత్. ౧౭౬

వ్యా. ఈక్రిందచెప్పబడు ఆరగ్వధాదిగణము, అర్కాదిగణము, ముష్కకాదిగణము, అసనాదిగణము, సురసాదిగణము, ముస్తాదిగణము, వత్సకాదిగణము ఈయేడు గణములు గలద్రవ్యములు కఫమును హరించును.

8. జీవంత్యాది(జీవనీయ)గణము

మూ. జీవన్తి కాకోల్యౌ ద్వే మేదే ముద్గమాషపర్ణ్యౌచ,
ఋషభకజీవకమధుకం చేతి గణో జీవనీయాఖ్యః. ౧౭౭

వ్యా. పాలకూర, కాకోళి, క్షీరకాకోళి, మేద, మహామేద, అడవిపెసర, అడవిమినుము, ఋషభకము, జీవకము, అతిమధురిము ఇవి యన్నియం చేరి జీవన్త్యాదిగణ మనబడును. (ఇదియే జీవనీయగణ మని సామాంతరముచే చెప్పబడును).

9. విదార్యాదిగణము, దానిగుణము

మూ. విదారిపఞ్చాఙ్గులవృశ్చికాలీ వృశ్చీరదేవాహ్వాయశూర్పపర్ణ్యః,
కణ్డూకరీజీవనహ్రస్వసంజ్ఞే ద్వేపఞ్చకే గోపసుతాత్రిపాదీ. ౧౭౮
విదార్యాదిరయం హృద్యో బృంహణో వాతపిత్తహా,
శోషగుల్మార్జఃప్లీహోర్ధ్వశ్వాసకాసహరోగణః. ౧౭౯

వ్యా. తెల్లనేలగుమ్మడు, చిట్టాముదిపుచెట్టు, తేలుమంచిచెట్టు, గలిజేరు, దేవదారు, కారుమినుము, దూలగొండి, జీవపంచమూలము, (పెద్దపీచర, కాకోళి, మనుబాల, జీవకము, ఋషభకము), హ్రస్వపంచమూలము (వాకుడు, ములక, ముయ్యాకుపొన్న, నక్కతోకపొన్న, పల్లేరు), సుగంధపాల, హంసపాది ఇవియన్నియుంజేరి విదార్యాదిగణమని చెప్పబడును. ఈగణమునందలి ద్రవ్యము హృదయమునకు వాతమును జేయును. శరీరమునకు పుష్టిసిల్లించును. వాతపిత్తములు, శోష, గుల్మము, ఒడలినొప్పుల, ఊర్ధ్వశ్వాసము, కాసము వీనినన్నిటిని హరించును.

10. శారిబాదిగణము, దానిగుణము

మూ. శారిబోశీరకాంశ్మర్య మధూకశిశిరద్వయమ్, ౧౯౦
యష్టీపరూపకం హన్తి దాహపిత్తాస్రతృడ్జ్వరాన్. ౧౯౧

వ్యా. సుగంధపాల, పట్టివేళ్లు, పెద్దమద్దు, ఇప్ప, తెల్లనిచందనము, రక్తచందనము, అతిమధురము, చిట్టీత ఇవియన్నియుఁజేరి శారిబాదిగణము. ఈగణద్రవ్యములు సర్వాంగతాపమును, పిత్తరక్తమును, దప్పిని, జ్వరమును హరించును.

11. పద్మకాదిగణము, దానిగుణము

మూ. పద్మకపుణ్డ్రావృద్ధితుగక్షీర్యః శృఙ్గ్యామృతాదశజీవనసంజ్ఞాః,
స్తన్యకరాహితమాగతపిత్తాస్రాః ప్రీణనజీవనబృంహణవృష్యాః.

వ్యా. పద్మకము, పుండరీకము, వృద్ధి, తుగాక్షీరి, బుద్ధి, కర్కటకశృంగి, తిప్పతీగ జీవనీయగణమున జెప్పబడిన పదిద్రవ్యములు. ఇవియన్నియుఁజేరి పద్మకాదిగణమనబడును. ఈగణద్రవ్యములు వాతపిత్తములహరించును. చనుబాలను కల్గించును. ఇంద్రియాదులకు ప్రీణనమగును. వీర్యమును వృద్ధినొందించును. ఇంద్రియపుష్టిని కల్గించును.

12. పరూషకాదిగణము, దానిగుణము

మూ. పరూషకం వరాద్రాక్షోకట్ఫలం కతకోత్పలమ్,
రాజాహ్వాందాడిమం శాకం తృణ్మూత్రమయవాతజిత్. ౧౯౩

వ్యా. చిట్టీత, త్రిఫలములు, ద్రాక్ష, కాయఫలము, చిల్లగింజ, కలువ, పాలకూర, దానిమ్మ, బోకు ఇవియన్నియుఁజేరి పరూషకాదిగణ మనబడును ఈగణద్రవ్యములు దప్పిని, వాతరోగమును మూత్రరోగములను హరించును.

13. అంజనాదిగణము, దానిగుణము

మూ. అఞ్జనం ఫలినీమాంసీ పద్మోత్పలరసాఞ్జనమ్,
సైలామధూకనాగాహ్వం విషాన్ధ్రాపిత్తనుత్. ౧౯౪

వ్యా. స్రోతోఞ్జనము (సౌవీరాఞ్జనము), ప్రేంకణము, జటామాంసి, తామర, కలువ, రసాఞ్జనము, ఏలకులు, ఇప్ప, నాగకేసరములు ఇవియన్నియుఁజేరి అంజనాదిగణ మనబడును. ఈగణద్రవ్యములు విషములను, అంతస్తాపమును, పిత్తమును హరించును.

14. పయోలాదిగణము దానిగుణము

మూ. పటోలకటురోహిణీచన్దనం మధుస్రవనిమూచిపాఠాన్వితమ్,
నివర్తి కఫపిత్తకుష్ఠజ్వరాన్ విషజ్వరమరోచకం కామలామ్.

వ్యా. చేదుపొట్ల, కటుకరోహిణి, చుంఠనము, చాగ, తిప్పతీగె, విషబొద్ది ఇవి యన్నియుచేరి కటూలాదిగణ మనబడును. ఈగణద్రవ్యములు కఫమును, పిత్తమును, కుష్ఠములను, విషమును, వాంతిని, అరోచకమును, కామలను హరించును.

15. గుడూచ్యాదిగణము, దానిగుణము

మూ. గుడూచీ పర్పకారిష్టధాన్యకం [illegible]స్వనమ్,
పిత్తగ్లాస్జ్వరవిష్ణి దాహతృష్ణాఘ్నమగ్నికృత్. ౧౯౬

వ్యా. తిప్పతీగ, పిడ్డకింప, పెసి, దనియాలు, రక్తచందనము ఇవియన్నియు జేరి గుడూచ్యాదిగణము. ఈగణద్రవ్యములు పిత్తమును, కఫమును, జ్వరమును, వాంతిని, సర్వాంగతాపమును, దప్పిని హరించును. జఠరాగ్నిని దీపింపజేయును.

16. ఆరగ్వధాదిగణము, దానిగుణములు

మూ. ఆరగ్వధేంద్రయవపాటలకాంతిక్తా నింబామృతామిధుపసాస్రవ
వృక్షిపాఠాః, ఛూసీమ్యసైర్యకిరాతపటోలనక్తమాలయుగ్మసప్తచ్ఛదాగ్ని
సుషలీఫలబాణపుంఖాః. ౧౯౭

ఆరగ్వధాదిర్జయతి చ్ఛర్దికుష్ఠవిషజ్వరాన్,
కఫమేదోవ్రణప్రమేహాంశ్చ దుష్టవ్రణవిశోధనః. ౧౯౮

వ్యా. తూల, గొడిసెపాల, పాదిరి, గిరిగి ము, ఏము, తిప్పతీగె, చాగ, పుల్లవేలం, చిరుబొద్ది, నేలవేము, మూలుగకొంట, చుంచుపొట్ల, [illegible]నుగు, కలుకానుగు, ఏడాకులపాన్న, చిత్రమూలము, ఆకు, వ్రంగకాయ, నల్లగోరింట [illegible] ఇవియన్నియుంజేరి ఆరగ్వధాదిగణమని చెప్పబడును. ఈగణద్రవ్యములు వాంతి, కుష్ఠములు, విషము, జ్వరము, కఫము, దురద, ప్రమేహము అను వ్యాధుల హరించును.

17. అసనాదిగణము, దానిగుణములు

మూ. అసనతిసశిభూర్జశ్వేతవాహాప్రకీర్యాః ఖదిరకదరిభద్రశింశపామేష
శృంగ్యశ్మి, త్రిహిమతేపలాశాబ్జోర్జకిశ్శారిసాతా క్రముకధవకుల్జ
చ్ఛాగకర్ణ్యశ్వమారాః ౧౯౯
అసనాదిర్విజయతే శ్విత్రకుష్ఠకఫక్రిమీన్,
పాణ్డురోగం ప్రమేహంచ మేదోదోషనిబర్హణాః. ౨౦౦

వ్యా. పెసి, నెమ్మి, భూజపత్రి, మద్ది, నెమలియిడుగున్నాను, చంద్ర, వెలిచంద్ర దిరిసనము, శింశుప (ఇరుగుడు), బిద్ది, మేషశృంగి, త్రిహిమము (శ్వేతచందనము, రక్తచందనము, పీతచందనము), తాటి, మోదుగ, ఆగరు, టేకు, ఏపి, పోక, ధవవృక్షము,

కర్కాటకశృంగి, నల్లమద్ది, గన్నేరు ఇవియన్నియుఁజేరి అసనాదిగణమని చెప్పబడును. ఈగణద్రవ్యములు శ్విత్రము, కుష్ఠము, కఫము, క్రిములు, పాండురోగము, ప్రమేహము, మేదోరోగము ఆను నివ్యాధుల హరించును.

18. వరణాదిగణము, దానిగుణము

మూ. వరణాసైరీయకేయుగ్మశిగ్రూవరదపూతనామోరటబీజపిచ్ఛికాః,
ద్విబృహతీద్వికరఞ్జయూథ్యద్వయం బహుశిఃపల్లవదర్భరుజాకరః.
వరణాదిః కఫం మేదో మన్దాగ్నిత్వం నియచ్ఛతి,
ఆమవాతం శిరశ్శూలం గుల్మంచాస్తంసవిద్రధిమే. ౨౦౨

వ్యా. ఊలిమిరి, ఎట్టినిగోరింట, పచ్చగోరింట, పిల్లపెర, చిక్రమూలము, చాగ, మారేడు, ఒద్ది, వాసుడు, ములక, కాయగు, కలుగారుగు, తక్కోలము, కరికాయ, మునగ, కుశదర్భ, ఆదొండ ఇవియన్నియుఁజేరి వరణాదిగణం మనబడును. ఈగణద్రవ్యములు కఫమును, మేదోవృద్ధిని, అగ్నిమాంద్యమును, ఆమవాతమును, శిరంశూలని, గుల్మమును, అంతర్వద్రధిని నివిసన్నిరో ని హరించును.

19. పోషకాదిగణము, దానిగుణము

మూ. పోషకస్తుత్థకం హింగుకాసీసప్వయసైన్ధవమ్,
సశిలాజతుకృష్ణాగుల్మమేదఃకఫాపహం.

వ్యా. పోషకము (చవుడు) పైటల్తుత్థము, హింగువ, కాసీసము, పుష్పకాసీసము, సైంధవలవణము, శిలాజతువు ఇవియిన్నియుఁజేరి పోషకాదిగణ మనబడును. ఈగణము మూత్రకృచ్ఛ్రమును, అశ్మరిని, గుల్మమును, మేహరోగమును, కఫరోగమును హరించును.

20. వీరణాదిగణము, దానిగుణము

మూ. వేల్లంతకారణే కిబూకవృషాశ్మభేదగోకణ్టకోత్కట సహాచరభాణ
కాశాఃవృశ్చీవనీనలకుశద్వయగుణ్డగున్ద్రాశ్వదంష్ట్రకమోరటకురణ్టక
రమ్భపార్థాః. ౨౦౩
వీర్యోపరితరాదోష్ణీయం హన్తి వాతకృతాగదాన్.
అశ్మరీశర్కరామూత్ర కృచ్ఛ్రాఘాతరుజాహరాః. ౨౦౪

వ్యా. "ఉపనహ్యతే (బధ్యతే చర్మపట్టాదినా)-ఉపనాహః" అనువ్యుత్పత్తిచేత చర్మము గుడ్డ మొదలగువానిచే సౌషధవిశేషములగూర్చి కట్టుగట్టి చెమటబుట్టించుక్రియకు ఉపనాహస్వేదమని పేరుకల్గినది. ఆదియెట్టులన:—పసు, సురాబిజము, సదాపు, దేవదారు అను నీద్రవ్యములనాల్గిటిని; స్నేహము, పులిగంజి, మజ్జిగ, పాలు, అను నీద్రవములబోసి నూరి అందు ఉప్పును అధికముగజేర్చి కలియబెట్టి యిండికించి చెమటబుట్టింపదలచినచోట నునిచి చర్మము మున్నగువానిచే కట్టుగట్టునది. మరియు నిత్తెఱంగుననే నువ్వులు, అగసి విత్తులు, మినుములు మున్నగు ఉష్ణవీర్యములైనధాన్యములనైనను; చెంగల్వకోష్ఠు, అగరు, గ్రంథకరము, తులసి మున్నగుగంధద్రవ్యములనైనను; సన్నరాష్ట్రము, ఆముదపుగింజలు, జటామాంసి, అనునీద్రవ్యములనైనను; పైజెప్పినరీతిగ స్నేహము పులిగంజిమున్నగుద్రవములతో నూరి కలిపి చర్మము మున్నగువానిచే కట్టుగట్టునది. ఇటియు నుపనాహస్వేదమగును. ఈచెప్పిన యుపనాహస్వేదమందు కేవలము వాతమాత్రము ప్రకోపించినయపుడు చేయుపలెను. వాతము కఫముతోగూడి ప్రకోపించినపుడు సురసాదిగణద్రవ్యములను పైగెప్పినరీతి పక్వముజేసి యుపనాహము చేయునది. పిత్తముతోగూడి వాతము ప్రకోపించినపుడు పద్మకాదిగణద్రవ్యములగూర్చి పైజెప్పినరీతి నుపనాహము చేయునది. ఇత్తెఱంగున పైజెప్పినసమూహవిధములైన ఉపనాహస్వేదములను వరుసగ కేవలవాతమునందును, కఫసంసృష్టవాతమునందును, పిత్తసంసృష్టవాతమునందును ఫలమరు నుపయోగించునది. ఈయుపనాహస్వేదములు మూడును సాల్వణస్వేద మను నామాంతరముచే జెప్పబడును.

ఉపనాహస్వేదబంధనక్రమము

మూ. స్నిగ్ధోష్ణవీర్యైర్ధాన్యాద్యైర్మృదుభిః చర్మపట్టైర్వితతిభిః. 339
అలాబేవాతజిత్పత్ర కౌశేయా వికశాటకైః,
బద్ధం రాత్రౌ దివాముక్తం ముక్తం ప్రాగ్రేద్యురాకృతమ్.

వ్యా. స్నిగ్ధంబును ఉష్ణవీర్యంబును దుర్గంధరహితంబునై పెల్లగనుండుచర్మపట్టము చేత నుపనాహస్వేదమునందు బంధనముచేయవలెను. ఒకవేళ ఆట్టి చర్మపట్టము దొరకని యెడ వాతహరమయిన యాముదపాకము, ఆకేయము (నారమడిగుడ్డ), కంబళము మున్నగువానిచేనైన బంధనము చేయవలెను. ఆట్టి చర్మపట్టాదులచే పైజెప్పినపద్ధతిప్రకారము కట్టుకట్టుసెడ రాత్రులయందు కట్టినదానిని పగటియందును, పగలుకట్టినకట్టును రాత్రుల యందును విడదీసి అప్పుడే మరల యథావిధిగ కట్టవలెను.

ఊష్మస్వేదప్రకారము

మూ. ఊష్మాతూత్కారికాలోష్టకపాలోపలపాంసుభిః,
పత్రభఙ్గేన థాన్యేవ కరీషసికతాతుషైః. 332
అనేకోపాయసంపన్నైః ప్రయోజ్యో దేశకాలతః,

వ్యా. ఊత్కారిక(యవలు మినుములు అముచపువిత్తులు అగసివిత్తులు కుసుమవిత్తులు వీనిని పక్వముచేసి చేయబడినముద్ద), మంటిగడ్డ, చిల్లపెంకులు, రాయి, ధూళి, ఆకుల సమూహము, ధాన్యము, ఏరుడుపిడకలు, ఇసుక, ఉమక వీనిలో నెద్దానినైన తగునుపాయములచే మిక్కిలి వేడియగునట్లుచేసి, దానియావిరిచే దేశకాలదోషమూహ్యాదుల చక్కగ గమనించి చేయబడినస్వేదము ఊష్మస్వేద మనబడును. (ఆవిరిచే చేయబడిన స్వేదనము ఊష్మస్వేదము).

ఊష్మస్వేదనాడీస్వేదము

మూ. సుఖోపవిష్టం స్వభ్యక్తం గురుప్రావరణావృతమ్,
పాస్తి శుణ్డకయానాడ్యా స్వేదయే ద్వాతరోగిణమ్. 33ఎ

వ్యా. పైపెచ్చినద్రవ్యములను చక్కగ పెడిచేసి ప్రక్కన గొట్టముకల యొక పాత్రలో నునిచి మూతి మూసి, వాతరోగముకలవానికి ఆభ్యంజనముచేయించి సుఖముగ నొకచోట (గాలిలేనిప్రదేశమున బూర్చుండబెట్టి, పైపెచ్చినపాత్రమును వానిచెంత నిడి యొకదట్టమైన (దుప్పటి మొదలగు గుడ్డ క్రమ్మి, యీపాత్రముయొక్క గొట్టము నుండి యావిరిని శరీరముపై ప్రసరింపజేసి చెమటపుట్టించునది. దీనిని నాడీస్వేదమని తంత్రాంతరమున చెప్పిరి.

రెండువిధములైనద్రవస్వేదము

మూ. ద్వివిధస్తు ద్రవస్నేహః పరిషేకావగాహతః,
తైలథాన్యామ్లగోమూత్ర క్వాథయూషపయోరసైః. 33ఏ
పరిషేకో; ఽవగాహస్తు వాతఘ్నైర్వా పూరితే,
కోష్ణే కటాహోద్రోణ్యాం వా తద్ద్రయోజ్యో విశేషతః. 33ఐ

వ్యా. ద్రవస్వేదము పరిషేకమనియు, అవగాహమనియు రెండువిధములు. తైలము, పులిగంజి, గోమూత్రము, వాతహరౌషధములచే సిద్ధమైనక్వాథము, వాతహరద్రవ్యములచే సిద్ధముచేయబడినయూషమును, పాలు, మాంసరసము, అనునీద్రవములను సుఖోష్ణముగజేసి దానిచే శరీరమును తడిపి చెమటఱుట్టించిన నయ్యది పరిషేకస్వేద మనబడును. పెద్దగొట్టమునందైనను, పెద్దకటాహమునందైనను, గొప్పతొట్టియందైనను వాతహర

ద్రవ్యములచే సిద్ధమైన నేలాదిస్నేహమును ఉపయోగించి శరీరమునకు అవగాహస్వేదమును చేయవలయును. దీనినే ఆస్థాపనమని కూడ అందురు.

[illegible] కారణము పొడవుగా, శరీరవాసనాగారములలో [illegible] మానసికశ్చింతాదిచేతను, దశమూలాదిచేతను, స్నేహవస్తి సుకుమారుడగు వానికిని, దీర్ఘకాలము నేతిని ఉపయోగించిన వానికిని, వాసనాచ్ఛాదితమగు స్నిగ్ధ సిద్ధస్నేహ సుఖమైతే వాడు పూర్ణ శరీరుడగునేనిలే, అవగాహ్యతురస్త్రీతో అర్థము లిచ్చి రుక్షుచ." (మునగ, వీరణము, బిల్వాముపము, కాకుగు, తులసి, గన్నేరి. దిరిసెనము, అగ్గసరము, వెదురు, తిల్లేపు, దాడి, పెద్దవ్రాను వీనియాకులు వచ్చాదిగణద్రవ్యములు ఆనూపజాంగులయొక్కయు జలజాంగుళయొక్కయు మాంసము, పిత్తమూలములు, ఈ సిద్ధద్రవ్యములలో నొక్కొకదాని నైనను, రెండిటినైనను, లేక అన్నిటినైనను, ఆయా కోషధారములగ ఘృతాదులలో నొకస్నేహద్రవ్యమునజేర్చి, సుఖోష్ణము, బలము, క్షీరము వీనిని వాతాదిదోషానుగుణ్యముగ కలిపి సిద్ధముచేయబడిన పాయసము నొకకుండలోనైనను, గిన్నెలోనైనను, వెదురుగొట్టములోనైనను నిండించి రోగశరీరముపై గుడ్డపై వైజెల్లనట్టి పాయసముచే సుఖోష్ణముగ తడుపవలెను. ఇది పరిషేక మనబడిన స్వేదము.

మరియు వాతము సర్వశరీరమున వ్యాపించియుండునపుడును, ఆర్థ్రోగోగము మూర్ధకృచ్ఛ్రము మొదలగువ్యాధులయందును పైజెప్పనట్టి పాయసముచే నిండిన తొట్టిలో రోగి ప్రవేశించి కూర్చుండిన నయ్యది యవగాహస్వేదము.)

తాపాదిస్నేహములకు ప్రత్యేకవిషయములు

మూ. తాపోష్మణీ కఫప్రాయే ఉపనాహో ద్రవః పునః,
సమీరణే స్నేహ్యశివా కించిత్పిత్తసమన్వితే. 380
నిర్వాతం గృహమాయాసః గుహాప్రావరణం భయమ్,
ఉపనాహావక్రోధ భూరిపానం క్షుధాతపః. 381
స్వేదముత్సాగయేదేభిః వాతశ్లేచ కిఫావృతే,

వ్యా కఫప్రచురమైనవాతమునందును తాపస్వేదంబును ఉష్మస్వేదంబును చేయందగును. కొంచెముగ పిత్తముతోగూడిన వాతమునందును, కఫమునందును ఉపనాహద్రవస్వేదముల రెంటిని ఉపయోగించవచ్చును. కఫముచే వాత మావరింపబడినయప్పుడు గాలిలేని యింటనుండుట, శరీరమున కాయాసమునుకల్గించుపనులజేయుట, గుహలో ప్రవేశించుట,

శరీరముపై పట్టలగప్పికొనుట, భయపడుట. ఉపస్నానస్వేదము, యుద్ధము, కోపము, అధికముగ పానము చేయుట. ఆకలి, ఎండ అను నీకృత్యములచే చెమటబుట్టించవలెను.

స్వేదకర్మయందు కొన్నివిశేషనియమములు

మూ. నివాతేఽస్తర్బహిస్స్నిగ్ధః జీర్ణాన్న స్స్వేదమాచరేత్. 323
అల్పం వంక్షణయోస్స్వేదం గృహ్యుష్కహృదయేనవా,
పద్మోత్పలాదిభిస్తప్తైః పిండ్యాద్యావాచ్ఛ్వసన్వచక్షుషీ. 324
శీతైస్తప్తాపలీపద్మముకుళోత్పలభాజనైః,
ముహుఃకరైశ్చ సజలైస్స్వేదయేతోహృదయం స్పృశేత్. 325

వ్యా స్వేదకర్మజేసికొనగలచినవాడు స్నేహపానము శరీరాంతర్భాగమునను, అభ్యంగనము శరీరముబైభాగమునను స్నిగ్ధమై భుజించినయాహారము చక్కగ జీర్ణమైన సమయమున, గాలిలేనిప్రదేశమున జేరి స్వేదకర్మనుజేసికొనవలెను. మఱియు స్వేదకర్మము జేయునపుడు వెచ్చలుగ నుదు స్వల్పముగను, నేత్రములయందును వృషణములయందును హృదయంబైని మిక్కిలి స్వల్పముగను జేసినగాని లేక కన్నులు మున్నగుస్థలములయందు స్వేదకర్మ జేసిపిడుట కడుశ్లాఘ్యము.

మరియు స్వేదకర్మజేయునపుడు తామరపువ్వులు, కలువలు, పెదురుబియ్యపుపిండి యుండ వీనిలో నొకదానిచే కన్నులు మూసియుంచవలెను. చల్లగనుండు ముత్యాలహారములచేనైనను, తామరమొగ్గలచేనైనను, కలువపువ్వులచేనైనను, చల్లగనుండుపాత్రములచేనైనను, జలముతోనుండియుండు అరచెయ్యిచేనైను స్వేదకర్మచేసికొనువానియొత్తును పలుమారు స్పృశించవలెను

సమ్యక్స్విన్నలక్షణములు

మూ. సమ్యక్స్విన్నేహిమాత్వం స్వేదస్రావోఽజ్గమార్దవమ్,
లాఘవం క్షేపథుస్తంభశీతశూలరుజోఽపిచ. 326

వ్యా చక్కగ స్వేదవిధిచేసినప్పుడు చలువను కోరును. చెమట ఆడ్డులేక ధారాళముగ వెడలును. శరీరము మృదువగును. తేలికగనుండును. వణకు స్తంభించును. శరీరమున చల్లదనంబును శూలనొప్పియు శాంతినొందును. (ఇట్టిలక్షణములబట్టి స్వేదవిధి చక్కగ జేయబడినది యని యెఱుంగునది).

మఱియు పైచెప్పినలక్షణములచే చక్కగ స్విన్నుడని తెలిసి అంగములను మృదువుగ మర్దనముజేసికొని వేడినీళ్లలో స్నానముచేసి, స్నేహవిధికి చెప్పినయంపచారముల జేసికొనవలెనని వాగ్భటాచార్యులు చెప్పిరి.

స్వేదకర్మచేయదగనివారు

మూ. నస్వేదయేదతిస్థూలరూక్షదుర్బలమూర్ఛితాన్,
స్తమ్భనీయక్షతక్షీణాన్నామమద్యవికారిణః. 382
తమిరోదరగరీసర్పకుష్ఠశోషాఢ్యరోగిణః,
పీతదుగ్ధదధిస్నేహ గర్భిణీ కృతవిరేచనాన్. 383
భ్రష్టదగ్ధగుదగ్లాని క్రోధశోకభయార్దితాన్,
తృట్పృష్ణాకామలాపాండుమేహినః పిత్తపీడితాన్. 384

వ్యా. మిక్కిలి స్థూలమైనశరీరముకలవానికిని, శరీరము బిడ్డలేక రూక్షముగనుండు వానికిని బలహీనులకును, మూర్ఛ, రోగముకలవానికిని, స్తంభనక్రియార్హునకును, ఊరుక్షత రోగముకలవానికిని, ధాతువులు క్షీణించినవానికిని, కృశించినవానికిని, మద్యపానముచే వికృతిజెందినవానికిని, తిమిరము నేత్రరోగము ఉదరరోగము విసర్పము కుష్ఠము శోష ఆఢ్యరోగము (వాతరక్తము) అను శిరోగములుకలవారికిని, పాలు పెరుగు స్నేహద్రవ్యము తేనె వీనిలో దేనిచేతనైన పానముజేసినవానికిని, విరేచనౌషధమును సేవించినవానికిని, అతిసారమునైనను క్షారాగ్నికర్మలచేతనైనను గుదము స్వస్థానమునుండి భ్రష్టముగను దగ్ధముగను ఉండువానికిని, బడలిక క్రోధము శోకము భయము వీనితోగూడియుండువానికిని ఆకలిదప్పులచే పీడింపబడినవానికిని, పాండురుచేతను ప్రమేహముచేతను పీడింపబడినవారికిని, పిత్తం బధికరించినవానికిని, గర్భవతియు పుష్పవతియు ప్రసవించినదియు నగుస్త్రీకిని వీరి కందరకును స్వేదకర్మ చేయంజనదు. ఒకవేళ పైజెప్పినవారికి విమూచి మున్నగుప్రాణాపాయకరములగు క్రూరవ్యాధులు సంభవించి అవశ్యకముగ స్వేదకర్మను జేయవలసినట్లు తటస్థమైనప్పుడు మృదువుగ స్వేదకర్మముచేయనగును.

ఇచ్చట నీవివరణము నెఱుంగునది:—మిక్కిలి స్థూలశరీరునకు స్వేదకర్మము జేసిన యెడ మేదస్సు క్షీణించి మిక్కుటముగ శరీరమునకు సంక్షోభము కల్గును. రూక్షశరీరుడు మున్నగువారికిజేసిన అతికార్శ్యము కల్గును. ఆకలిదప్పులుకలవారికిచేసిన శరీరమున మిక్కిలి బడలికకల్గును. కామలపాండురోగముకలవారికి చేసినపిత్తము మిక్కిలి ప్రకోపించి వ్యాధి ప్రబలమగును. పిత్తరోగముకలవారికిజేసిన పిత్తము వృద్ధినొంది రోగ మధికమగును. గర్భిణికిజేసినచో గర్భమునకు ఆపత్తుకల్గి కష్టము సంభవించును. రజస్వలకుజేసినయెడ రక్తస్రావ మధికమగును. ప్రసవించిన స్త్రీకి జేసినయెడ శరీరము మిక్కిలి కృశించి బలహీన మగును. కావున పైజెప్పినవారికి స్వేదవిధి చేయదగ దని భావము.

స్వేదకర్మాస్తులు

మూ. [illegible] ౩౫౧

[illegible]

[illegible] ౩౫౨

[illegible]

[illegible] ౩౫౩

వ్యా. శ్వాసకాసములు, పీనసము, ఎక్కిళ్లు, దుర్బుద్ధిరము, మలబంధము, స్వరభేదము, వాతరోగము, కఫరోగము, ఆమరోగము, శరీరస్తంభము, శరీరము బరువుగనుండుట, (ఒడలినొప్పి, నడుము ఇరుప్రక్కలు పీకుట, కీళ్లవాపులు ఇవి పట్టుపట్టియుండుట) అండవృద్ధి, ఖల్లీవాతము, ఆమోమవాతము, వాతశోణితము, మూత్రకృచ్ఛ్రము, అర్శస్సు, వ్రణము, గ్రహణి, మూత్రాఘాతము, ఆధ్మానాహము, ఈను నీరోగములుగలవానికి ఆయారోగములకు శ్లేష్మప్రధానదోషముల మీద చెప్పిన స్వేదకర్మమును యథాక్రమముగ జేయవచ్చును.

ఇచ్చట ఆధ్మానాహ మనగ నూపిస్తంభవాహ మని యర్థము. మూత్రస్తంభమునకే ఆధ్మానాహ మని పర్యాయనామము. ఔషధవిషయమును మాధవకరుడు "తమూత్రస్తమ్భ మిత్యాహుః ఆధ్మానాతమథాపరే" అనువాక్యమున జెప్పెను.

స్వేదాతియోగమునకు రోగములు, దానిచికిత్స

మూ. పిత్తాస్రకోపతృష్ణార్తా స్వేదాద్దుస్వేదనభ్రమాః,
సన్దీపీడాజ్వరశ్వాసకృమ్యర్బుదగదాన్వితమ్. ౩౫౪
స్వేదాతియోగాచ్ఛర్దిశ్చ; తత్ర స్తమ్భనమౌషధమ్.

వ్యా. స్వేదాతియోగమున రక్తపిత్తప్రకోపము కల్గును. తృష్ణ, మూర్ఛ, స్వరభంగము, శరీరకార్శ్యము ఇవి కల్గును. మరియు బిడలు తిరుగును. కీళ్లయందు బాధకల్గును. జ్వరమువచ్చును. శ్యామరక్తవర్ణములగల పొడలుకల్గును. వాంతికల్గును. ఈవ్యాధులయందు స్తోభస్తులకు స్తంభిపజేయుచికిత్స యనగును.

మరియు వాగ్భటాచార్యుడు—'విషక్షౌద్రాగ్నికీటసారచ్ఛర్దిరత్యాహితేషుచ" అనిచెప్పిరి. విషము, క్షౌద్రకర్మ, అగ్నికర్మ, అతిసారము, వాంతి, మూర్ఛ, వీనిచే బాధనొందినవారికి నిస్తంభనౌషధము ప్రయోగింపదగదని భావము.

స్వేదప్రాశస్త్యము

మూ. స్నేహస్వేదావనభ్యస్య కుర్యాత్సంశోధనం తు యః. 3౫౪
దారుశుష్కమివానామే శరీరం తస్య దీర్యతే,

వ్యా. స్నేహస్వేదవిధులజేయకయే వమనవిరేచనాదిశోధనచికిత్సజేసినచో వారి శరీరము, (ఎండినకొయ్యను చుచినయెడ వంగకుండుటమేగాక చీలువిధముగ) శరీరము చెడిపోవును. కావున శోధనాదిచికిత్స కన్నిటికంటె స్నేహస్వేదవిధులు చాల ముఖ్యము లని భావము.

స్వేదకర్మమునగల్గుఫలము

మూ. అగ్నేర్దీప్తిర్మార్దవంత్వక్ప్రసాదం భక్తశ్రద్ధం స్రోతసాం నిర్మలత్వం
కుర్యాత్స్వేదోజాడ్యశీతాపహారం స్తబ్ధాంసఘ్నం చేష్టయత్వాశుతస్య.

వ్యా. పైజెప్పినవిధిప్రకారము స్వేదకర్మనుజేసినచో జఠరాగ్ని దీపించును. చర్మము నిర్మలమయి మృదువుగ నుండును. అన్నమపై శ్రద్ధకల్గును. స్రోతస్సులన్నియు నిర్మలము లగును. జడత్వము కునికిపాటు నివర్తించును. సంధిబంధములు స్తంభించి కదలకుండినచో వానిని అట్టిబంధమువదలించి మనులయంను సమర్థములుగ జేయును.

పంచకర్మలు, వానినాచరింపదగినకాలములు

మూ. చర్దిర్విరేకోద్వాపస్తి నావనం కర్మ పఞ్చకం,
జీర్ణే శమనం దేయం, కఫే; జీర్ణే విరేచనమ్. 3౫౬
వస్త్యనన్నే కాంక్షతోన్నం సాయం భుక్త్వాతునావనం,

వ్యా. వమనము, విరేచనము, నిరూహ అనువాసథేపములచే రెండు తెఱంగులైనవస్తు వులు, నావనము (నస్యకర్మము) అను నీయైదును పంచకర్మము లనబడును. అందు వమన ముకు భుజించినయాహారము జీర్ణమగుసమయమున జేయండగును. కఫము ప్రకోపించి నపుడు వమనము యుక్తము. భుజించినయాహారము జీర్ణమైనపిదప అన్నవిరేచనముకు జేయించవలెను. ఆహారము పూర్తిగ జీర్ణించి యాహారముపై నిచ్చబొడమినపుడు వస్తి కర్మజేయవలెను. సాయంకాలమున భుజించినపిమ్మట నస్యకర్మను జేయనగును.

కఫ-పిత్తప్రకోపమున వమన-విరేచనవిధి

మూ. కఫే విదధ్యాద్వమనం సంయోగే వాకఫోల్బణే. 3౫౭
తద్వద్విరేచనంపిత్తే.....

వ్యా. గర్భవతులగుటచేత కఫం బధికముగనుండుట చేతను బిత్తం బధికముగ నున్నపుడును, నిరేచనమును జేయుగూడదు.

వమనము జేయింపదగినవారు

మూ.....విశేషేణతు వామయేత్,

నవజ్వరాతిసారార్తాన్ పిత్తాస్వగ్రాజయత్కృమీన్,
కుష్ఠమేహార్బుదగ్రంథిశ్లీపదోత్తరవాతినః, 3౫౮
శ్వాసహల్లాసకాసీ సప్రసక్తస్తన్యదోషార్థరోగిణః. 3౫౯

వ్యా. నూతనజ్వరము, అతిసారము, ఉదరరోగార్తులను, రాజయక్ష్మము, కుష్ఠము, ప్రమేహము, అపచి, గ్రంథి, శ్లీపదము (బోదకాలు), ఊర్ధ్వవాతము, కాసశ్వాసములు, హల్లాసము, విసర్పము, స్తన్యదోషము, శరీరోర్ధ్వభాగమునందలిరోగములు, అను నీరోగము లన్నిటియందును విశేషముగ వమనము జేయించవలెను.

వమనకర్తవ్యాలు

మూ. అచాక్షుష్యాగర్భిణీకృశాః సద్యఃక్షతో నిత్యదుఃఖితః,
బాలవృద్ధస్నేహస్నిగ్ధాలవ్యాధ్యుత్థితమర్మాణాః. 3౬౧
ప్రసక్తక్షతమధుశ్లీహ తిమిరశ్లీమికోల్బణాః,
ఊర్ధ్వప్రవృత్తవాయ్వస్రగుష్ణవ్యస్తితస్వరాః. 3౬౨
మూత్రాఘాతోష్ణదరీగుల్మీ దుర్నామోదర్శసాం,
ఉదావర్తభ్రమూర్ధ్వాలాపాశ్మర్యరుగార్తరోగిణాః. 3౬౩
ఋతే విషగరాజీర్ణవిగతాభ్యవహారతః,

వ్యా. గర్భిణీస్త్రీలు, కృశశరీరులు, ఆకలికలవారు, ఎల్లప్పుడు దుఃఖించుస్వభావములకలవారు, బాలురు, వృద్ధులు, స్నేహించినవారు, స్థూలశరీరులు, హృద్రోగము, ఊరుస్తంభము అనురోగములుకలవారు, దుర్బలులు, వమనోన్ముఖముగనుండువారు, ప్లీహము తిమిరము (నేత్రరోగము) రోగమున శ్లీములుకలవారు, శరీరమునం దూర్ధ్వభాగమున వాతరోగమైనను రక్తరోగమైనను కలవారు, వస్తికర్మను చేయించుకొనినవారు, కంఠస్వరము క్షీణించినవారు, మూత్రాఘాతము, ఉదరరోగము, గుల్మరోగము, అర్శస్సు, ఉదావర్తము, భ్రమము, ఆస్థీల, ప్రక్కనొప్పి, వాతరోగము అను నీవ్యాధులుకలవారు, మిక్కుటముగ నగ్నిదీప్తికలవారు, వీరందరును వమనము జేయింపందగరు.

మరియు వైద్యోపనిషత్పురుషులు "విషసంబాధము గరసంబాధము, అజీర్ణము, విరుద్ధాన్నభక్షణము, ఇట్టిదోషము లున్నవ్యక్తులకు వమనము చేయింపరాదు. (వైద్యనిషేధింపబడిన బాలవృద్ధాదులు విషాసంబాధ మూర్ఛాదులు తప్పక వమనము చేయింపవలెనని యిట్లు, తక్కినవారలకు వమనము నిషిద్ధమని యిట్లు భావము.)

వమనమంచేయించినచో గర్భిణీస్త్రీలకు గర్భమనము చూనికల్లును. ఆరోగ్యులవానికి బలము నశించును. బాలవృద్ధాదులు భైషధతీక్ష్ణ తీవ్రప్రయోగములుటజేసి వారికి బలహాని కల్లును. హృద్రోగములవారికి హృదయము పగులు చెందుకల్లును. ఎమనోస్థిమము గనుండువారికి ఉదానవాతము ఊర్ధ్వభాగమునజొచ్చి ప్రాణములగూడ పెకలింపజూచును. కావున బాలాదులకు వమనము నిషేధింపబడినది. ఇట్టివారికిని విషాదిపీడా ధర్ముర్గ్రస్తనానాము ఉపాయాంతరమున్నచో విషాదులు నిర్హరింపవ్రతాచరణమునే యించనగును. దానివలన వారి ప్రాణరక్షణమును కల్గుచున్నది.

స్వేదోద్ధరణ లక్షణాలు

మూ. ప్రస్తరమగ్నిర్ధూర్వ్యా ప్రాయేణా మజ్వరేఽపిచ. 263
ధూమాఘ్నిః కఫ్నిద్రాలిః స్నిగ్ధ్వేవత్వేష్ణనిః,

వ్యా. వైద్యోపనిషత్పురుషులు గర్భిణీ మొదలు 'ప్రస్తరమగ్ని' అనువారికి ముందు కలపరు నొగడుగురును జ్వరము లనేకాకృతులు ప్రాయేణ (వమన-విరేచన-వస్తి-నస్యగుహ్యవిరేచనాలు) కర్మలకు ప్రాయమని అస్పష్టులందురు. ఆమజ్వరము కలవాడును వైద్యోపనిషత్పురుషులవాక్యములకు లోనైనాడు. మరియు ధూమోద్గారములవాడు వమనాది విరేచనములకు సుపాత్రుడగు. విషాదివిషములకు మాత్రము అట్లుగాదని ఆస్పష్టులకారు. ఇచ్చట ప్రాయేణ అనుట వీర్ల చెనిమిదిమంది రాజులు గర్భవతియగు స్త్రీమాత్రము విరేచనవస్తి నిషిద్ధముకాదు. 'తు' అని చెప్పటచే తాత్కాలిక మగు సంగ్రహించిరయ్యో మనుచు ఉత్తమ వమనము చేయింపదగు నని చెప్పినది.

విరేచనములక్షణాలు

మూ. విరేకసాధ్యాగుల్మార్శో విసర్పోటవ్యర్థకామలాః. 264
జీర్ణజ్వరోదరగరచ్ఛర్ధ్యమాహాలీమకాః,
విద్రధిస్తిమిరం కాచః స్వర్దిః పక్వాశయస్థితా. 265
యోని శుక్రాశయాదోషాః కోష్ఠగాః ప్రమయోప్రణాః,
వాతాస్రగూర్ధ్వగం కృచ్ఛ్రం మూత్రాఘాతశకృద్గ్రహాః. 266

---

*విష మనగా స్థావరజంగమవిషము. గర మనగా కృత్రిమవిషము.

నమ్యాశ్చ కుష్ఠమేహాద్యాః.....

వ్యా. గుల్మము, ఆర్శోరోగము, విస్ఫోటము, భగ్నము (మంగు), కామల, జీర్ణ జ్వరము, ఉదరము, విషము, ఛర్ది, ప్లీహవృద్ధి, మాలీమకము, విద్రధి, తిమిరము, కాచము, స్యందము, పక్వాశయమునగల్గుబాధలు, యోనిరోగములు, శుక్రరోగము, కోష్ఠగతరోగ ములు, క్రిమిరోగము, వ్రణములు, వాతరక్తము, ఊర్ధ్వగతరక్తపిత్తము, మూత్రాఘాతము, మలబంధము అను నీరోగములుకలవారు విరేచనము చేయించుట కర్హులు. మరియు పవన మున కర్హులని చెప్పబడిన గుల్మము మొదలు ఊర్ధ్వరోగములవరుంగల పండ్రెండురోగములు కలవారును విరేచనమున కర్హులు. (గుల్మాదిరోగముల పండ్రెంటియందును పవనమైనను విరేచనమైనను చేయనగు నని భావము).

విరేచనమున కనర్హులు

మూ.....నతుచేచ్ఛోనవజ్వరీ

అల్పాగ్న్యశ్మోగపిత్తాస్రకృతపాయ్వతిసారిణః. 382

.....స్థాపితక్రూరకోష్ఠాతి స్నిగ్ధశోషిణః.

వ్యా. నూతనజ్వరము, మందాగ్ని, అధోగతరక్తపిత్తము, గుదస్థానమున గాయము, అతిసారము అను నీరోగములుకలవారును, కల్యముతోగూడినవారును, నిరూహవస్తిచేసి కొనినవారును, క్రూరమైనకోష్ఠముకలవారును, మిక్కిలి స్నిగ్ధమైనశరీరముకలవారును, క్షీయరోగులును, వీరందరును బుద్ధిమంతుడు విరేచనముల కర్హులుకారు.

ఇచ్చట నీ విశదము చెరుంగునది:—జ్వరప్రారంభమునసే విరేచనముచేయించినచో అపక్వములైనదోషములు వెలివడి దానంజేసి వాతము ప్రకోపించును. జఠరదీప్తి కొద్దిగ నున్నపుడు బలహీనుడుగ నుండును కావున విరేచనములచ మరింతబలహీనత కల్గును. అధో గతరక్తపిత్తమున విరేచనంబు లఘికములై ప్రాణాపాయము కల్గును. గుదము క్షతమైనప్పుడు విరేచనములైనచో ప్రాణాంతకములైన యుపద్రవములు కల్గును. కల్యముతోగూడియుండు నపుడు గాయములయందు వాతము ప్రవేశించి ప్రాణముల హింసించును. నిరూహవస్తిచేసి కొనినవాడు ఔషధవేగమును సహింపలేడు; కావున బలహీని కల్గును. క్రూరకోష్ఠునకు కోష్ఠమునందలిదోషములు చక్కగ పైటపెడలక హృదయశూల, ఆనాహము, ఛర్ది, మూర్ఛ, బడలిక మొదలగుపద్రవములుకల్గి ప్రాణహానియు సంభవించును. మిక్కిలి స్నిగ్ధ కోష్ఠునకు విరేచనము లఘికములై బలము క్షీణించును. క్షీయరోగముకలవానికి ధాతువులు మరింత క్షీణములై యపాయము కల్గును. కావున పైజెప్పినరోగములయం దెప్పుడును విరేచనము చేయింపగూడదని భావము.

వమన-విరేచనములకు ప్రధానౌషధములు

మూ. అసాత్మ్యపూతిబీభత్సం దుర్దర్శంచ హితం వమా. 3౮౫
వమనే మదనం శ్రేష్ఠం త్రివృన్మూలం విరేచనే,
నిత్యమన్యస్యతు వ్యాధిం దోషమేవ నిశిష్టతా. 3౮౬

వ్యా. రోగికి [illegible] , వరుసగా [illegible] , వాసన కలిగినదియు, చూడ సహ్యముగా [illegible] , గ్రుడ్లు మున్నగు మిక్కిలి హితకరములు. మరియు వమనము [illegible] , విరేచనమును తెలుపవేరును మిక్కిలి ప్రశస్తములు. రెంటిని వ్యాధివిశేషము నపేక్షించి సామాన్యముగ వమనవిరేచనములు ప్రధానముగా నుపయోగింపగును. (మ్రుగ్గయికన్న సిక్తములగు పవరడంగి మున్నుపమనౌషధములు ద్వరాదిరోగవిశేషములయందు హితకార్యములు. మ్రుగ్గయిమాత్ర మనుగా వ్యాధిసామాన్యం గా నుపయోగింపగలిగియుండును. పైన నియ్యని వమనౌషధములలో మిగుల శ్రేష్ఠము. ఆత్తెరంగునసే లెండకున్నసిల్లీములగు విరేచనౌషధములు ఆయావ్యాధివిశేషములయందు హితకారంగియుండును. తెలుపుమాత్రము వ్యాధి సామాన్యముగ నుపయోగించగిన . పైన నియ్యది విరేచనౌషధములలో శ్రేష్ఠ ప్రశస్తము. ఈయభిప్రాయమునే "త్రివృన్నవిరేచనానాం" అని చరకాచార్యులు తెలిపిరి).

సంతర్పణము కర్ణనేత్రములయందు వమనౌషధప్రయోగము

మూ వత్సకాదిప్రతీవాపం పాయిత్వా ఫలమజ్జతః,
నిమ్బార్కాన్యతరక్వాథ సమాయుక్తో నియచ్ఛతి. 3౮౭
బద్ధమూలా సపివ్యాధీ సర్వా స్తర్పణోత్థా,

వ్యా. మ్రుగ్గకాయలగిం లోనినిప్పు మొదలుకొని చిక్కని పదార్థము కాచి, అందు వత్సకాదిగణద్రవ్యములను సమభాగముగ గ్రహించి చూర్ణము చేసి కర్ణ, నేత్రములయందు తర్పణక్రియ చేయగా నుత్పన్నమైనను ఉల్లేపనాయముగానైనను చల్లి [illegible] నయిడి సంతర్పణక్రియ చేయగా కల్గినవియు, చిరకాలముగ ననుసరించి రూఢములమైనవియైనను రోగములన్నియు నివర్తించును.

సంతర్పణమునగల్గినరోగములకు వమనౌషధములు

మూ. శిశిరేవాథమధ్యస్థా శ్లేష్మాస్రాణాదిగామయే. 3౮౯
తైలాభ్యక్తశిరోఽద్దేన పీతస్తితవతాతపే,
సర్వస్తేలయుతోవా హారిమఞ్జరిపత్రజః. 3౯౦

సార్కపత్రే స్రుతఃపాత్రే మంథో వా శ్వాసకాసజిత్,
తద్వత్కృతః కఫశ్యామా రసోవాసిథావితః. 323
ప్రావృతేః కాంజికాశ్లేష్మ క్షిప్త్వైలసమన్వితః,

వ్యా. వైజెప్పినరీతిగ సంభరణము . కృష్ణసారోగములు మున్నగువ్యాధులు కల్గినయెడ శిశిరకాలమున ఆట్రిపానికి తైలము . శిరస్సును సర్వాంగములను అభ్యంగనము చేసి, పేయాదుల పానము చేసిన రోగిని గుండలో నుండ నియమించి ఉష్ణశీతమాత్ర స్వరసమును తైలమున కలిపి, బిల్లేషాలతోగూడిన పాత్రలోబోసి పడగట్టి పానము చేయించినచో శ్వాసకాసములను పరిహరించును. మరియు కఫము ప్రకోపించినపుడు తెగడ రసమును వైజెప్పినరీతిగ బిల్లేడా పాత్రతో గుడ్డ వడబోసి గాంచెసుగతైలమునుజేర్చి పులిగంటిలో కలిపి త్రాగించిగచో కఫము శమించును.

పమనౌషధప్రయోగము, పమనములయొక్కవిధానము

మూ. అథ సాధారణం కాలే స్నిగ్ధస్విన్నం యథావిధి. 328
శ్యేనమయ్యమృష్కపకఫ పిత్త్యామాపతిలాదిభిః,
సిళాసుష్టం సుజీర్ణాన్నం పూర్వాహ్ణే కృతమంగళమ్. 329
నిస్నమిశ్రాత్ సుస్నిగ్ధం పేయయా పీతసర్పిషమ్,
పృథుబొలాబలాబద్ధకిరాట రోగాసురోధతః. 330
ఆకంఠం పాయయేత్తస్మిన్ తతో మిథునసంరసమ్,
వామయేత్ కోష్ఠాదనుగుణం ద్రవ్యం సతోన్నస్థవమ్. 331
ప్రాఙ్ముఖం పాయయేత్; పీతో మహాత్మమనుపాలయేత్,
తస్మాజ్జాతహృష్టాత్మా ప్రసేకశ్ఛర్దయేత్ స్థతః. 332
అజ్జుళిభ్యా మనాయస్తో నాళేన మృదునాథవా,
గళతాల్వోరుజఙ్ వేతానప్రసృష్టాన్ ప్రవర్తయన్. 333
ప్రవర్తయన్ ప్రవృత్తాంశ్చ జానుతుల్యాసనేస్థితః,

వ్యా. వైజెప్పినప్రకారము పమనయోగ్యత్వాయోగ్యతలను చక్కగ గమనించి శీతోష్ణపరిస్థితులు సమముగనుండు శ్రావణాదిమాసములలందు స్నేహస్వేదవిధ్యుక్తప్రకారము స్నిగ్ధస్విన్నశరీరుడయిన, పమనకరంబులగు మత్స్యమును మిసములు నువ్వులు మొదలగు ప్రవ్యములను స్వస్థానమునుండి పరిహరించుచున్న కఫమునలవాడును, వమనము చేయింప దలచినదినమునకు ముందుదినమున రాత్రియందు స్వస్థముగ నిదురించినవాడును, భుజింప

బడినయాహారము చక్కగ జీర్ణమైనవాడును, ఉదయకాలమున దేవ-బ్రాహ్మణ-అగ్ని-గురు-వృద్ధ-పూజలజేసి స్వస్తివాచనములు నొందినవాడును, ఆహారముజేయకుండువాడును నగు ఏమనార్హపురుషునకు ఆయూరోగానుగుణముగ సిద్ధముచేయబడినదియును, లేసెలోడను సైంధవలవణముతోడనుగూడినదియును నగు వమనౌషధమును, మృదుమధ్యక్రూరకోష్ఠభేదముల గమనించి, శక్తవనుగుణముగ మాత్రను కల్పించి, తూర్పుముఖముగ కూర్చుండబెట్టి త్రాగించవలెను.

మరియు వమనముజేయించవలసినవాడు బలహీనుగనుండినచో పేయాయుషగం జితో గలిసినఘృతమును తొలుత త్రాగించి పిదప వమనౌషధమును పైజెప్పినవిధిప్రకారము త్రాగించవలెను. మరియు వృద్ధుడు బాలుడు స్త్రీ భయపడుస్వభావముకలవాడు నపుంసకుడు వీరిలో నెవ్వరికైన వమనముచేయించవలసినచో ఆయూరోగానుగుణ్యముగ కంఠము పరిపక్వమునైనను, క్షీరముసైనను, చెరుకురసముసైనను, మాంసరసముసైనను త్రాగించి, పిదప పైజెప్పినవిధిప్రకారము వమనౌషధమును త్రాగించవలెను.

మరియు నౌషధమును పానముచేసినరోగి వమనముసకు ఒకముహూర్తకాలము దానియందే మనస్సునిడి ప్రతీక్షించి, పిదప మోకాలంతపొడవుగలపీఠమున పై గూర్చుండి నోట నోకిరింతలుపచ్చుతరి రెండుపాణిపల్లవములైనను, మృదువుగనుండు ఆయుర్ధాయెట్టుగాడ మున్నగువానిచేనైనను, కంఠమునందుము నోటిలో దవుడలయందైనను బాధకలుగజేయక, రాకయుండువమనమును పెకలించి, పుచ్చినవమనమును అడ్డగించక వమనమాల వెడలించ వలెను.

వమనకాలోపచారములు, వమనసమ్యగ్యోగలక్షణము

మూ. ఉభే పార్శ్వే లలాటంచ వమతశ్చాస్య ధారయేత్. 370
ప్రపీడయే త్తథానాభిం పృష్ఠంచ ప్రతిలోమతః,
పిత్తస్య దర్శనంయావత్ శ్లేష్మణోభవేత్. 371

వ్యా. వమనములు అగుచుండునపుడు మనుజునిరెండుపార్శ్వములను నుదుటిని పరిచారకులు గట్టిగపట్టుకొని వీపునందును నాభిస్థానమునందు ప్రతిలోమముగ మర్దించవలెను. మరియు పిత్తపసరు పైలుపెడలునంతకాలమైనను, లేక కఫము నశించునంతవరకైనను వమనములు చేయించవలెను.

వమనమునందు పాకప్రతీక్షౌషధము

మూ. అపక్వం వమనం దోషం పచ్యమానం విరేచనమ్,
నస్యా రేద్వ్యుపస్థాతుః పాకం నప్రతిపాలయేత్. 372

వ్యా. వమనౌషధము పాకమునొందకయే దోషమును వెడలించును. విరేచనౌషధము జీర్ణమగుచుదోషమును వెడలించును; కాబట్టి వమనవిధియందు ఔషధముయొక్క పాకమును నిరీక్షింపబనిలేదు.

హీనవేగము లౌషధప్రయోగము

మూ. హీనవేగం క్షణాత్ స్నిగ్ధాల్పలవణోదకైః
వమో తృప్తేశ్చ ....

వ్యా. వమనౌషధము వమనకారములుల్లసివుడల పిప్పళ్లు, ఉసిరికపప్పు, తెల్లవాలు, సైంధవలవణము వీనిని ఉదకమున కలిపి మాటిమాటికి త్రాగి పలుమారు వమనము చేయించవలెను.

వమనాయోగలక్షణములు

మూ. .....తత్ర వేగానామప్రవర్తనమ్. 3౮3
ప్రవృత్తిస్నిగ్ధబద్ధానాం కేవలస్యౌషధస్యవా,
అయోగస్తేన స్నిగ్ధకఫ్లూతోత్క్లేశజ్వరాదయః. 3౮౪

వ్యా. వమనాయోగమనందు (వమనౌషధము చక్కగ పనిచేయనియెడలు) వమనవేగము కలుగకుండును. లేక వమనములు ధారాళముగ వడలక బద్ధగించి కొంచెముగ వడలును, లేక దోషము పైటవడిలక ఔషధముము క్రమ పైటవడలును. ఇవి వమనాయోగలక్షణములు. దానివలన నోట నీరువడలును. శరీరముపై దురదయయి చిద్దురులును జ్వరంబును సంభవించును.

వమనసమ్యగ్యోగ-అతియోగలక్షణములు

మూ. నిర్విబద్ధం ప్రవర్తన్తే కఫపిత్తానిలాః క్రమాత్,
సమ్యగ్యోగేఽతియోగే తు ఫేన చన్ద్రికరక్తవత్. 3౮౫
వమితం హేమతీదాహాః కణ్ఠశోషస్తమోభ్రమాః,
ఘోరావాయ్వామయాః మృత్యుః దీవశోణితనిర్గమాః. 3౮౬

వ్యా. వమనౌషధసమ్యగ్యోగమునందు కఫపిత్తవాతములు వరుసగ కొంచెమైన అడ్డులేక పైటవెడలును. ఇదియే సమ్యగ్యోగలక్షణము వమనాతియోగమునందు నురుగు తోడను, నెమడపురికన్నువంటిరంగుకల గుండ్రనిబిందువులతోడను, రక్తముతోడనుగూడి వమనమగును. శరీరము బలహీనమగును. తాపము కల్గును. గొంతెండును. కన్నులు బాదులుగ్రమ్మినట్లుండును ఒడలు తిరుగునట్లుండును. క్రూరములగువాతరోగములు కల్గును.

జీవమున కాధారమైనశుద్ధరక్తము లైలుపెడలి మరణముకూడ సంభవించును. ఇవి వమనాతియోగలక్షణములు.

వమనానంతరకర్తవ్యాహారాదినియమము

మూ. సమ్యగ్యోగే వమితే క్షణాద్వాన్నవాయుర్భవేత్,
ధూమత్రయనిస్సరణం, కాలాన్నాశ్చ తుష్టత్వతః 3౮౭
ఉష్ణామ్బుపరిషిక్తం నమ్రం భుఞ్జీత,
యూషైర్జాఙ్గలమాంసానాం కృశశ్శుద్ధ్యర్థమాత్మవాన్ భిషక్. 3౮౮

వ్యా. పైజెప్పినరీతిగ సమ్యగ్యోగలక్షణముక్తముగ వమనమ్ములైనయెడ ఆట్టి యాతురుని శీతవాతాద్యుపచారములచే క్షుణ్ణకాలము సేదదిర్చి, స్నిగ్ధ-మస్నతీక్ష్ణ భేదములచే మూడువిధమ్ములైన పంచభేదములలో నొకదానిని సేవింపజేయవలెను. మీదట సాయంకాలమున చక్కగ నాకలిగొన్నయున్నపుడు ముఖోష్ణముగ కుడుసీళ్లిచే స్నానము చేయించి, పెసరు కందిపప్పు ఉలవలు వీనిలో నొకదానిచే సిద్ధమైన కట్టుతోనైనను, జాంగలమాంసరసముతోనైనను ఎట్టివరివియ్యపుటన్నమును భుజింపజేయవలెను.

వమనాయోగేపునర్వమనవిధి

మూ వమనగ మృదుకోష్ఠవ కిసుదక్షాల్పకఫేన వా,
అతితీక్ష్ణం మృదునాస్థాపయేజ్జీర్ణే మధ్యమేన వా. 3౮౯
పీతం స్నేహయాత్యధ్వనిస్తదిష్టవనిస్థలోదయే,
వామయేల్లఘం పునస్స్నిగ్ధం స్నేహ పూర్వమనుక్రమమ్. 3౯౦

వ్యా. మృదుకోష్ఠముకలవాడును, ఆకలికలవాడును, స్వల్పముగ కఫముకల వాడును, మిక్కిలి తీక్ష్ణమైన వమనౌషధమునుసేవించినను, ఆహారము జీర్ణముగాకుండునప్పుడును, మిక్కిలి కష్టముచే వమనములగుస్వభావముకలవాడును, మిక్కిలి మృదువైన వమనౌషధమునుసేవించినను, లేక పరిమాణమునకన్న మిక్కిలి తక్కువగ వమనౌషధమును సేవించినను ఆయౌషధము ఆగ్నేయార్థమున వేడలుగు; కాని తనకిష్టముగ వమనములగర్గింప నోపదు. ఎగపము (కఫము)మాత్ర మధికరించును. అట్టియెడ వానికి మరల స్నేహవిధి జేసి ముందటివలె మరల వమనములజేయింపనగును. వమనవిధికిజెప్పినవిధులనన్నిటిని క్రమముగ నాచరించునది.

వమనముచేగల్గునుపద్రవములకుచికిత్సలు

మూ. యదాతు వమనం పీతం సవాచ్ఛర్దయతే తదా,
మాక్షీకం వ్యోషచూర్ణంచ తక్రమద్దోన పాయయేత్. 3౯౧

పవనే నాతివమతోహృదయం యస్య పీడ్యతే,
తస్మై స్నిగ్ధామ్లలవణైః దద్యాత్పిత్తకఫేఽన్యథా. 3F2
వమనస్యాతియోగేతు శీతామ్బుపరిషేచితం,
పిబేత్పలం ద్రాక్షాయా నిష్పుతక్షౌద్రశర్కరమ్. 3F3
సోద్గారాయాంభృశంచ్ఛర్దా మూర్ఛాయాథాన్యమస్తియోః.
సముద్గాఖ్యజనం చూర్ణం లేహయేత్స్నిగ్ధమిశ్రితమ్. 3F4
వరుత్తోఽస్తిః ప్రవిగ్రాహ్యం జిహ్వాయాం కవలగ్రహాః,
స్నిగ్ధామ్లలవణాహృద్యాః యూషమాంసరసాహితాః. 3F5
ఫలాన్యస్నిగ్ధాన్యూషాంశ్చ తన్మాచాన్యేఽగ్రతోనరాం,
నిస్నేహాతాతు తిలపిణ్యాకల్కలిప్తాం ప్రవేశయేత్. 3F6
వాగ్భిర్వేఽనిలరోగేతు స్నిగ్ధమాంసాదసాధితామ్,
యవాగూం తనుకాం కదన్నాత్ స్నేహస్వేదౌచ కాలవిత్.

వ్యా. యథావిధిగ పానముచేయబడిన ఎముగొమ్మము వమనమైనచో శ్లేష్మచార్ద్ర మును లేనెతోగలిపి సేవించు మిక్కిమిగా లేకపు అనుపానముగ త్రాగవలెను.

మరియు వమనము లఘికముగ సగటుచే చలము ప్రకోపించి హృదయమున బాధగ్లానచో స్నిగ్ధాంబులను ఉప్పలవణరసంబులు నగువానిని సేవింపంబగును. పిత్తకఫము లచే బాధక్లాన్తయెడ పైజెప్పిన స్నిగ్ధాదులకు వ్యతిరేకములగువానిని సేవింపవలెను.

వమనము లఘికముగ నైనచో చల్లనినీట స్నానముచేసి ద్రాక్షపండ్లరసమునందు పరిపేలాలపిండిని నేతిని తేనెను చక్కెరను కలిపి సేవింపు గును.

శ్లేష్మలతోగూడినవమన మధికముగ నగుచున్నచోగ, దినియాలును యవగుస్తెలును అతిమధురమురసాండ్రము వీని నన్నిటిని చూర్ణముజేసి తేనెతో గూడ సేవించవలెను.

వమనములగుసమయమున నాలుక లోనికి లాగికొనిపోయినయెడ స్నిగ్ధంబులును అమ్లరసంబులును హృదయమున కనుకూలంబులును నగుద్రవ్యములచే చేయబడిన కవల గ్రహంబులును, యూషంబులును, మాంసరసంబులును మిక్కిలి హితకరములు మరియు ఎదుటివారు పులుపు అధికముగగలపండ్లను వనియెడుట సమలవలను. (అట్లుజేసినయెడ వానికి లోపలికిపోయిననాలుక యథాస్థితికి మరలవచ్చు నని యభిప్రాయము).

వమనములగుటచేత నాలుక లులపలిక (ప్రమాణమునకన్న నధికముగ) వ్రేలుచున్న యెడ నువ్వులను ద్రాక్షపండును కల్కముచేసి నాలుకకు పూసి మరల లోనికి ప్రవేశింప జేయవలెను.

వాతవ్యాధివిశేషముచేత నోరు పట్టుపట్టియున్నచో నేలిని మాంసమునుగూర్చి సాధింపబడినయువాగువును పలుచగ నియ్యనగును. పిమ్మట స్నేహస్వేదవిధులను కాలోచిత ముగ చేయనగును.

ఏమసప్రయోజనము

మూ. కాసశ్వాసారుచిప్లీహగరపార్శ్వాక్షిహృద్రోగవిషోపసర్గాం,
కణప్రసేకగ్రహణీవికారాఃసశోథముద్యం వమథాశ్చ కదాచిత్.

వ్యా. కాసము, ఊపలేముము (నోరుబుధస్కంధయుగడుట), కంఠస్వరభేదము, అతి నిద్ర, రక్తపిత్తము, నోటికంపు, విషము పేగల్లువ్యాధులు, నోట రక్తము వెడలుట, గ్రహణిరోగ ములు ఇవియన్నియు వమనములు యిచ్చుకొనినవానికి తగ్గించును. మరల నొకపుడును సంధించవు.

వమనవిరేచనవిధి

మూ. అథైనం వా మితం భూయఃస్నేహస్వేదోపపాదితమ్,
శ్లేష్మకాలే గలేజ్జాత్వా రోగం సుస్నిగ్ధవిరేచయేత్. 3౯౯

వ్యా. చుక్కగ వమనముచేయుంచబడినపురుషుడు మరల స్నేహస్వేదవిధుల చేయుంచి మృదు-మధ్య-క్రూర-భేదములచక్కగ సెలపి, శ్లేష్మకాలమునుపరియుత్తర కాలమునందు విరేచనము చేయుంచవలెను.

నాలుగు యిందు విరేచనములకై త్రిఫలాగుగ్గిలోపనోగక్రమము

మూ. వాతేఽన్నమస్త్రిఫలాగుగ్గులుంకటుతైలగవ్యైఃపిబేత్. ౪౦౦
పిత్తేసాజ్యసితాక్షౌద్రం శ్లేష్మేతు త్రిఫలార్కకైఃపిబేత్,
ఎబెత్తపాలుఏనమూత్రేణపిబేత్త్రిఫలాగుగ్గులుమ్. ౪౦౧
కఫ్వాతోల్బణేచూర్ణక్షౌద్రయుక్తాయుక్తంకషాయైఃపిబేత్,

వ్యా. (తెగడ్రక్షీరమునుచిచ్చి దానిపైపెరుగు లోపలనరమువలె నుండుకట్టెను దూరం బుచ్చి పైపెరుగునుమాత్రము నిలియబొట్టి యెండసెండించి మెత్తగ చూర్ణముచేసి యుంచు కొనునది).

విరేచనములచేయుంచవలసినయవసరమున ప్రజెప్పినతెగడచూర్ణమున కొంచెము తుంగిని సైంధవలవణమును పొడి సి కలిపి వాతరోగములయందు పుల్లనిగంబిలోకలిపి యుపయోగించవలెను. పిత్తరోగములయందు పైజెప్పినత్రిఫలచూర్ణములో చక్కరను లేసెను అవునేతిని కలిపి, ఆవు పాలతోనైనను, చెరుకురసముతోనైనను, త్రిఫలములకిపాయి

ముతోనైనను కలిపి త్రాగవలెను. కఫరోగమునందు పైజెప్పినచూర్ణమున కఫమునుహరించు నట్టి పంచకోలాచిచూర్ణము కలిపి గోమూత్రము, మద్యము, కలిసీట్లు, కాంజికము వీనిలో నొకదానితోగూర్చి త్రాగవలెను.

విరేచనముసకు వ్యోషాదిగుటికలు

మూ. వ్యోషత్రిజాతకాచిత్రాన్ క్రిమిఘ్నాన్ వా సుస్త్రీకృత్. ౪౦౨
సైరేవ్నమధుసిగ్రుక్షీరాగుళధీనాం,
మూత్రేలవృక్ష్యజ్వలినీ సుఖభృమకుయే. ౪౦౩
తాపే పాండ్వామదాల్పాగ్నిశ్వాస్పర్వవిమేషుచ,

వ్యా. త్రికటుకములు (శుంఠి, పిప్పళి, మిరియాలు), త్రిజాతకము (ఏలకులు, ఆకుపత్రి, దాల్చినచెక్క), తుంగగడ్డలు, వాయువిడంగములు, ఉసిరికాయలబెరడు ఇవి యన్నియు సమభాగములు, వీనికన్నిటికిని సమభాగము తెగడవల్లిపట్ట, ఎడవల్లిపట్ట సమభాగము పంచదార, వీనినన్నిటి నొకటిగజేర్చి చూర్ణముజేసి లేనెనూలి గుటికలు చేయునది. ఈగుటికలు మూత్రకృచ్ఛ్రము, జ్వరము, కాసము, వాంతి, ఉయము, శోఫ, శ్రమము (బడలుతిరుగుట), తామము, పాండురోగము, అగ్నిమాంద్యము, సర్వవిషోపద్రవములు మున్నగురోగములయందు మిక్కిలి ప్రశస్తమైనవి. (విరేచనకరము).

విరేచనకరలవణాదిచూర్ణము

మూ. త్వగేలాభ్యాం సమాసీట్ తైస్త్రివృత్ తైశ్చ శర్కరా. ౪౦౪
చూర్ణం ఫలరసద్రవ్యగుళ్ భిస్తుప్రాణం పిబేత్ (భిజేత్),
వాతపిత్తకఫోత్థేషు రోగేష్వల్పానలేషుచ. ౪౦౫
నరేషు సుకుమారేషు నిరుపాయం విరేచనమ్.

వ్యా. లవంగపువట్ట, ఏలకులు ఈరెండును సమభాగములు, ఈరెంటికిని సమభాగము సీలిపేళ్లు, వీనికన్నిటికిని సమభాగము తెగడవేళ్ళ ఇత్తెరంగున వీనినన్నిటిగూర్చి చూర్ణముజేసి యాచూర్ణమునకు సమభాగము పంచదారనుకలిపి త్రిఫలకషాయముగ కలిపి అందు లేనెయు సత్తుపిండియుగూర్చి పానముచేసిన సుఖముగ చక్కగ విరేచనములగును. ఇయ్యది వాతపిత్తకఫములచే జనించినరోగములయిందును, జఠరాగ్ని మందగించినవారికిని మిక్కిలి సుకుమారమైన తత్వముకలవారికిని ఉపద్రవములులేక సుఖకరమై యుపాయము గల్గించు విరేచనౌషధము. మిక్కిలి ప్రశస్తమైనది.

విరేచనమునకువ్యోషాదియోగము

మూ. వ్యోషత్రిజాతకం ముస్తావిడఙ్గం గ్రన్థికాభయా. ౪౦౬

త్రీచ సమభాగాని త్రివృదష్టగుణానిచ,
దన్యాత్ భాగద్వయం షడ్భిః సితాసైంధవ మాత్రికా. ౪౦౭
ఏతైరుపహితం భాగైః జగ్ధ్వాశీతోదకం పిబేత్,
వస్తి రుక్సంజ్వరచ్ఛర్ది శోషపాండుభ్రమాపహామ్. ౪౦౮
నిర్వ్యాపన్న మిదం శస్తం విషఘ్నంచ విరేచనమ్,

వ్యా. త్రికటుకములు, త్రిజాతకము, తుగగడ్డలు, వాయువిడంగములు, గ్రంథికము, కరక్కాయలు, ఉసిరికాయలబెరడు, తెగడ ఇవియన్నియు సమభాగములు; దస్తి రెండుభాగములు, చక్కెర సైంధవలవణము, లేక ఇవి మూడును కలిసి ఆరుభాగములు, ఇత్తెఱంగున వీనినన్నిటిని కలిపి తిని చల్లనినీళ్లు త్రాగినచో వస్తియందుకల్గునొప్పి, జ్వరము, వాంతి, శోఫ, పాండురోగము, భ్రమము వీనినన్నింటిని పోగొట్టును. విషమును హరించును. ఇయ్యది పథ్యములేనివిరోచనౌషధము.

హరీతకీకల్పము, విరేచనకరేహుఖండములు

మూ. హరీతకీ మపి త్రివృద్విథాసేనోపతల్పయేత్. ౪౦౯
లిమ్పే దన్తస్త్రివృతయాద్విథాకృత్వేత్తుఖండికామ్.
వీటీకృత్యచ తాం స్విన్నాం పుటపాకేన భక్షయేత్. ౪౧౦

వ్యా. "వాతామయేపిభేదమ్మో" అని యుపక్రమించి చెప్పబడిన తెగడ విధానప్రకారమే కరక్కాయలకుగూడ విరేచనమునకై యుపయోగించునది. మరియు చెరకు తొంటును నిలువున రెండుగ చీల్చి దానిలో ప్రక్క తెగడచూర్ణమును లేపనమునుజేసి రెండుబద్దల నొకటిగజేర్చి పుటపాకవిధిప్రకారము పక్వముజేసి నమలి దానిరసమును మ్రింగినచో సుఖముగ విరేచనములగును.

సుధాకల్పము

మూ. సుధాభిన త్తిదోషాణాం మహాన్తమపి సఞ్చయమ్,
ఆశ్వేతకష్ట(విష్టమ్బా) విభ్రంశానైవతాం కల్పయేదతః. ౪౧౧
మృదౌ శోణేఽబలే బాలేస్వవిదీప్తరోగిణి,
కల్పాగుల్మోదరగరత్వగ్రోగమధుమేహిషు. ౪౧౨
పాణ్డౌ దూషీ విషే శూఫే దోషవిభ్రాన్తచేతసి,
సాశ్రేష్మాకణ్ఠకైస్తీక్ష్ణైః బవాభిశ్చ సమాచితా. ౪౧౩

వ్యా. జేముడు మిక్కిలి పృద్ధిచెంది చిరకాలమునుండి పంచితమైయుండుదోష సముదాయము అతిశీఘ్రముగ భేదించును. అయినను అయ్యది మిగుల కష్టమును కలుగ

చేసి యంపద్రవముల నాచ్చిపెట్టును ; కావున మృదుకోష్ఠముకలవారికిని, బలహీనులకును, బాలురకును, వృద్ధులకును, చిరకాలమునుండి రోగముచే పీడింపబడినవారికిని ఉపయోగింప జనదు.

మరియు గుల్మరోగము, ఉదరరోగము, విషోపద్రవములు, చర్మరోగము, మధు మేహము, పాండురోగము, దూషీవిషము, చాపు, వాతాదిదోషత్రయమునగల్గినచిత్త భ్రమము అను నీరోగములయందు బొంతజెముడుపాలు విరేచనమునకై యుపయోగింపం దగును. మరియు మిక్కిలి వాడియైనముండ్లుగల్గిన జెముడు మిగుల ప్రశస్తమైనది.

విరేచనౌషధానుపానములు

మూ. తృక్కేసరాన్వితకదాడిమైలాసితోపలామాక్షికమాతులుంగైః,
మద్వ్యశ్వత్థైస్తైశ్చమనోఽనుకూలైః యుక్తానిదేయానివిరేచనాని.

వ్యా. లవంగపుపట్ట, నాగకేసరములు, ఆస్వాళకము (కొండమామిడి), దానిమ్మ పండ్లరసము, ఏలకులు, ఖాడశర్కర, తేనె, పనీఫలరసము, పలాశాంగులైనమద్యములు ఇవిమున్నగువానిలో నెవరికి ఏది మనసు కింపుగకుండునో వానిలో విరేచనౌషధముకలిపి వారివారి కిప్పించవలెను.

విరేచనౌషధము వాంతికాకుండుటకై యుపచారము

మూ. ఔషధే పీతమాత్రస్య సిక్థైశ్చీర్ణాతామ్బూనాముఖమ్,
ఛర్దిర్విఘ్నాయముష్ణామ్బు శోధితాం తన్ముఖేమ్యదమ్. ౪౧౫
ఆర్ద్రాం సురభిమాజిఘ్రేత్ గంధం సౌగన్ధికాదిచ,

వ్యా. విరేచనౌషధమును త్రాగినతోడనే ఔషధము వాంతికాకుండుటకై చల్లని నీళ్లను ముఖముపై చల్లవలెను. మరియు ఎండలో కాలియుండు మట్టిపెల్లపై వేడినీళ్ళ బోసి తడిపి దానివాసనను నుర్కుతో నాఘ్రాణించవలెను. సౌగంధికము మున్నగుపుష్ప ములవాసనను మూర్కొనవలెను.

విరేచనాతియోగమున నుపచారములు

మూ. నివాతే సుఖశయ్యాస్థో విబద్ధాస్యం పిబేజ్జలమ్. ౪౧౬
అల్పాల్పముష్ణం శీతామ్బునస్పృశేన్న ప్రవేశయేత్.

వ్యా. విరేచనము లధికముగ నగుచున్నపుడు గాలిలేనిప్రదేశమున సుఖశయ్యపై నిశ్చలముగనుండి విరేచనములఛించుటకై మిక్కిలి కొంచెముగ వేడికల్గియుండునీళ్లను కొంచెముగ త్రాగవలెను. చల్లనినీటిని చేత తాకకూడదు త్రాగదగదు.

వమనవిరేచనములయందు స్వేదాదిప్రవృత్తిక్రమము

మూ. స్వేదప్రసేకైషజ్యక్ కఫపక్వాన్నిలాగ్ క్రమాత్.
యథాచ్ఛర్దన్యాం ప్రవృత్తస్తథాన్యత్రవిరేచనే,
సమీరమూత్రవిట్పిత్తశ్లేష్మణ్యేవ మాపతః. ౪౧౮

వ్యా. వమనౌషధమును సేవించినపుడు తొలుత చెమటయు, పిదప నోటనీరుగారుటయు, పిమ్మట ఊపిరి వడగుటను కల్గును. అటు పిమ్మట కఫంబును పిత్తంబును వాతంబును వరుసగ వెడలును. ఆత్తెఱంగునే విరేచనౌషధమును సేవించినపుడు తొలుత నపానవాతంబును, పిదప పురీషమలపిత్తకఫంబులను వరుసగ వెడలి కడపట అపాన వాతము వెడలును. ఇదియే వమనవిరేచనౌషధములయందు పద్ధతి.

విరేచనములుకానియప్పుడు చేయవలసినయుపచారములు

మూ. ఉత్క్లేజనాద్ధి షైషజ్యం స్యాత్ప్రవృత్తౌతు పాయయేత్,
ఉష్ణామ్బుస్వేదయేదస్య పాణితాపేనచోదరమ్. ౪౧౯

వ్యా. విరేచనౌషధమును సేవించినప్పుడు విరేచనములు కాకుండునెడ ప్రవృత్తింప జేయుటకై వేడినీళ్లను త్రాగవలెను. అట్లు తిని నిష్ఫలమై యూరకుండిన నుదరముపై కాపు పెట్టి చెమట పుట్టింపవలెను. విరేచనౌషధమును సేవించినవాడు విరేచనములు స్వల్పముగ నైనచో నాడు మిశ్రముగ నాగుటము లసి మరునాటిదినమున మరల విరేచనౌషధమును త్రాగవలెను.

విరేచనాయోగ - అతియోగలక్షణములు

మూ. హృత్కుక్ష్యోశుద్ధిః పరిదాహక్లమా విస్త్రాస్రగ్దాఅపిహీనయోగే,
మూర్ఛాగుహ్యభ్రంశకఫాతియోగాశోలోద్గమశ్చాతివిరిక్తలిఙ్గమ్.

వ్యా. హృదయంబును కుక్షియు శుద్ధము గాకుండుట, శరీరసంతాపము, దురద, మలమూత్రములు వెడలక బిగిసిపోవుట లక్షణములు విరేచనౌషధము చక్కగ పనిచేయనినాడు కల్గును. (ఈలక్షణములలట్టి విరేచనౌషధము చక్కగ పనిచేయలేదని యెఱుంగవలె నని భావము.)

మరియు విరేచనము లధికముగనైనచో మూర్ఛగ్రస్తును. గుదము వెలివడును. కఫ బధికముగ వెడలును. కడుపులో శూల పుట్టును. (ఈ లక్షణములు కనుపించినపుడు విరేచనము లధికముగనైనదని యెరుంగునది).

మరియు నష్టాఙ్గహృదయమున అతివిరిక్తలక్షణము లిట్లు చెప్పబడినవి:—నిష్ఠీవ్య పిత్త ముచకం శ్వేతం కృష్ణం సలోహితమ్, మాంసధావనతుల్యం వా మేదః ఖణ్డాధిమేవ

ణా, గుదనిస్సరణం కృష్ణాభ్రమో హేతుప్రవేశనమ్, భవత్యతివిరిక్తస్య తథాతి వమనాతియోగః.'' (విరేచనాతియోగమున మలపిత్తకఫవాతములు క్రమముగ పైలుపెడలినపిదప శ్లేష్మపిత్తసంబంధములేక తెల్లగనైనను, నల్లగనైనను, కొంచెము రక్తయుక్తముగనైనను, లేక మాంసమును కడిగిననీళ్లవలెనైనను, లేక మేదస్సుయొక్కఖండముతో సమానముగ నైనను౦డు ఉదకము పైటపెడలును. దప్పి యధికమగును. ఒడలు తిరుగును. కన్నులు లోనికి లాగికొనియుండును. మరియు వమనాతియోగమునగల్లు శరీరకార్శ్యము మున్నగు లక్షణములును కన్పట్టును.)

విరేచనసమ్యగ్యోగలక్షణములు

మూ. గతేషు దోషేషు కఫాధికేషు తన్వ్యాలఘుత్వే మనసశ్చతుష్టా,
గతేఽనిలేచాప్యనులోమభావం సమ్యగ్విరిక్తం మనుజంవ్యవస్యేత్

వ్యా. పైజెప్పినక్రమముగ మలపిత్తకఫవాతాదిదోషములు వరుసగ పైటపెడలి శరీరము చుల్కనైయుండి మనస్సును సంతోషముకర్గి వాతము అనులోమగతినొంది యున్నచో విరేచనౌషధమున చక్కగ పనిచేసిన దని యెఱుంగునది.

ఔషధము జీర్ణముగాకుండులక్షణములు

మూ. దాహోఽజ్గసదనం మూర్ఛాభ్రమక్లమశిరోరుజాః,
అరతిశ్చలహాసిశ్చ సావశేషౌషధాకృతిః. ౪౨

వ్యా. విరేచనౌషధము జీర్ణమై విరేచనముల పెంట పైటపెడలవలెను. అట్లుగాక ఔషధము కోశమున శేషించినచో శరీరతాపము, ఒడగినొప్పులు, మూర్ఛ, ఒడలుతిరుగుట, బడలిక, తలనొప్పి, పనులయం దిచ్ఛలేకుండుట, బలహాని మొదలగు లక్షణములు కల్గును.

జీర్ణౌషధలక్షణములు

మూ. అనులోమోఽనిలస్వాస్థ్యం తుష్టిస్తృప్తార్తో మనస్వితా,
లఘుత్వే మిన్ద్రియా ణ్యుదారశుద్ధిర్జీర్ణౌషధాకృతిః. ౪౩

వ్యా. వాత మనులోమముగనుండుట, శరీరము స్వస్థముగనుండుట, ఆకలిదప్పులు కల్గియుండుట, మనస్సు నిర్మలముగనుండుట, చక్షురాదీంద్రియములు చుల్కనై వానివాని కృత్యములయందు సమర్థములైయుండుట, ప్రేపులు శుద్ధిగ పెడలుట యీలక్షణములు కల్గినచో నౌషధము జీర్ణమైనదని యెరుంగునది.

విరేచనౌషధసేవనమునలంఘనము

మూ. మన్దవహ్నిమసంశుద్ధం అతిస్నేహం దోషదుర్బలమ్,
అదృష్టజీర్ణంలిఙ్గంచ లఙ్ఘయే త్పీతమౌషధమ్. ౪౪

వ్యా. విశేచనౌషధమును సేవించినపిమ్మట నిగ్ధాహారమే ఆకలిగొన్నపుడు, విశేచనములు కాకున్నను, శరీరమున బడలిక కఫ్ఫ మొ॥ దోషములచే దుర్బలముగానున్నను, విశేచనౌషధము భోజనముకానున్నను, ఈమొదలినవిషయములయందును మరుజూనను లంకణము చేయింపవలెను.

పేయాదిసేవనక్రమము

మూ. పేయాం విలేపీమకృతం కృతంచ యూషం రసంత్రీనుభయంతథైకం,
క్రమేణ సేవేతనరోఽన్నకాలాన్ ప్రధానమధ్యావరశుద్ధిశుద్ధః.

వ్యా. విశేచనముచే గల్గుశుద్ధి ఉత్తమమధ్యమ అధమములని మూడువిధంగుల నుండును; అట్టిశుద్ధులం శుద్ధుడైనమనుజుడు పేయాదులకు మూడు అన్నకాలములయందును, రెండు అన్నకాలములయిందును, ఒక అన్నకాలమునందును వరుసగ సేవించవలెను. అది యెట్లు లన: —

ఉత్తమశుద్ధిచే శుద్ధుడైనవాడు మొదటిదినమున రెండు అన్నకాలములయందును పేయను సేవింపవలెను. రెండవదినమున ఒక అన్నకాలమునందును మూడవదినమున రెండు అన్నకాలములయందును విలేపిని సేవింపవలసును. నాల్గవదినమున రెండు అన్నకాలముల యందును, ఐదవదినమున మొదటియన్నకాలమునందును ఇటుల మూడు అన్నకాలముల యందును అపక్వమైన (శుంఠి లవణము మొ॥లగువానిచే సంస్కారముచేయబడని) యూషమును సేవించవలెను. ఇటులనే మూడు అన్నకాలములను విధిజముచేసి * కృతాకృతరసముల సేవించవలెను. ఇత్తెఱంగున నేడుదినములు గడిచినపిమ్మట క్రమముగ స్వాభావికమైన మామూలు భోజనమును భుజింపవలెను. ఇత్తెఱంగునసే మధ్యమశుద్ధిచే శుద్ధుడైనవానికిని, అధమశుద్ధిచే శుద్ధుడైనవానికిని యథాక్రమముగ పేయాదిక్రమము నూహించుకొనవలెను.

పేయాదిక్రమసేవనప్రయోజనము

మూ. యథాణురగ్నిస్త్వణగోమయాద్యైస్సన్దీప్యమానోభవతిక్రమేణ,
మహాగ్నిరప్యస్థిరసన్నపచ్యస్థూలాన శబ్దసపేయాదిభిరన్నమగ్నిః.

వ్యా. మిక్కిలి స్వల్పముగనుండు అగ్ని తృణములు పిడకలు పొట్టు మున్నగువానిచే రగులబెట్టినచో నానాట క్రమముగ వృద్ధినొంది పెద్దదియై గొప్పదై యన్నిటిని దహించుటకు సమర్థమగుటంగి వమనాదులచే శుద్ధుడుగ నుండుమనుజుని జాఠరాగ్నియుం

---

* కృత మనగా స్నేహోదిసుస్కారము(తిరగబోత)చేసినది. అకృత మనగా దానిని చేయనిది.

వైజెప్పినక్రమముగ పేయాదులసేవించుటచే నానాదు వృద్ధినొందిన యూషరపదార్థముల నన్నిటిని పచి ప సమర్థముగా నగును.

విరేచనవ్యాపత్సాన్యచికిత్స

మూ. అజీర్ణినస్నేహ్మవతో ప్రజతూర్ధ్వం విరేచనమ్,
అతితీక్ష్ణోష్ణలఘుమహాగ్ర్యమతిభూరివా. ౪౨
తత్రచ్ఛర్దిదితా వ్యాపత్ సిద్ధిశ్చ న తథా పిబేత్,
ఆశయే లిస్తతి తతః తృతీయం నావచారయేత్. ౪౩

అన్నత్ర సాత్మ్యాద్ధ్యాద్వా భేషజాన్నిరపాయతః,

వ్యా. అజీర్ణముకలవానికిని, స్నేహమధికముగ వృద్ధినొందినవానికిని మిక్కిలి తీక్ష్ణముగనైనను, ఉష్ణవీర్యముగనైనను, లఘుముగనైనను, మనసు కింపుకానిదిగనైనను, అధిక ప్రమాణముగలదిగనైన నుండువిరేచనౌషధము నిప్పించిన నయ్యది శరీరోర్ధ్వభాగమును జెంది వమనముల గల్గించును. దానివలన విరేచనములు కాకుండుటయేకాక దోషము వృద్ధి చెందును. అట్టివానికి పూర్వమే దోషమునలన విరేచనముకాకుండెనో అట్టిదోషమును శమింపజేసి, మరల స్నేహకర్మనుజేయించి విరేచనౌషధమును యుక్తియుక్తముగ నిప్పించ వలెను. మరల రెండవతూరి ప్రయోగింపబడిన విరేచనౌషధంబును ఆమాశయంబున నిలువక మునుపటివలెనే వమనంబైనచో నట్టివానికి మరల మూడవతూరి విరేచనౌషధము నిప్పింపరాదగదు. అయినను ఔషధము రోగికి మనస్సు కింపుగను, ఉపద్రవముల గల్గించనిదిగను, సాత్మ్యంబుగను నుండునెడ మూడవపర్యాయముగూడ విరేచనౌషధము నిప్పింపదగును.

విరేచనాయోగమునగల్గుపద్రవములు

మూ. అస్నిగ్ధస్విన్న దేహస్య పురాణం రూక్షమౌషధమ్. ౪౯
దోషానుత్క్లేశ్య నిర్హర్తుం అశక్తం జనయేద్గదాన్,
విభ్రంశం శ్వయథుం హిక్కాం తమసోదర్శనం తృషమ్. ౫౦
పిణ్డికోద్వేష్టనం కణ్డూమూరోస్సాదం వినర్ణతామ్,

వ్యా. రోగియొక్కశరీరమునకు స్నేహస్వేదకర్మములజేయించక ప్రాతదిగను రూక్షముగనుండునౌషధమును విరేచనముల నిప్పించినచో నయ్యది దోషములను వానివానిస్థానములనుండి చలింపజేసి, వెడలింప సమర్థముకాక విభ్రంశము, వాపు, ఎక్కిళ్లు, చీకటిగ్రమ్మినట్లు కన్నులు కానరాకుండుట, దప్పి, పిక్కలయందు పడదీయునట్లు నొప్పి, దురద, తొడలయందునొప్పి, వైవర్ణ్యము అను నీయుపద్రవములను కల్గించును.

విరేచనమున మలమూత్రాదివేగముల నిరోధించుటచే గల్గునుపద్రవములు

మూ. పీతౌషధస్యవేగానాం నిగ్రహాన్నాగతాయుషాం.
కుపితాహృదయంగత్వా ఘోరం కుర్యు స్సదానరమ్,
హిక్కాపార్శ్వరుజాకాసదైన్యలాలాఽతిసంభ్రమైః. ౪౩౨
జిహ్వాం ఖాదతి సిస్నంచ్ఛో దన్తాన్ కటకటాపయన్,
నగచ్ఛే ద్విభ్రమం తత్ర వామయే దాశుతం భిషక్. ౪౩౩

వ్యా. విరేచనౌషధమును సేవించినవాడు మలమూత్రవాతాదివేగముల నడ్డగింపం జనదు. అట్లు లడ్డగించినయెడ వాతాదిదోషములు మిక్కుటముగ బ్రకోపించి హృదయ మునజేరి మిక్కిలి క్రూరముగ రొమ్ము పట్టగట్టును. మరియు ఎక్కిళ్లు, పార్శ్వశూల, కాసము, బలహీనత, నోటనీరువెడలుట, కండ్లుతిరుగుట, నాలుకను గొరుకుట, మైమర చుట, పటపట యని పండ్లుగొరుకుట, ఇవి మున్నగునుపద్రవముల గల్గించును. అట్టియెడ వైద్యుడు పొరబడక రోగికి శీఘ్రముగ వమనము జేయించవలెను.

విరేచనాతియోగము

మూ. బహుతీక్ష్ణం తథా ద్రవ్యం మృదుకోష్ఠస్య శోధనమ్,
హృత్వాశు విట్పిత్తకఫాన్ తథాన్నాగ్రహణీం హరేత్. ౪౩౪

వ్యా. మిక్కిలి యూకరిసలవానికిని మృదుసైనకోష్ఠముకలవానికిని విరేచనౌష ధమును మితిమీరియిచ్చినను, మిక్కిలి తీక్ష్ణమైనయౌషధము నిచ్చినను, ఆయౌషధము మల-పిత్త-కఫములను వరుసగ నతిశీఘ్రముగ నే వెడలించి, కొన ద్రవమాత్రములగు రస రక్తాదిధాతువులను అధికముగ బైటవడలించును. ఇదియే విరేచనాతియోగ మనబడును.

విరేచనాతియోగచికిత్స

మూ. తత్రాతియోగే మధురైః శేషమౌషధముల్లిఖేత్,
యోజ్యోఽతి వమనే యోగో విరేకే వమనం స్మృతమ్. ౪౩౫
పరిషేకావగాహాద్యైః సుశీతైస్త్వమ్లసంయుతైః,
గుదభ్రష్టం కషాయైశ్చ స్తమ్భయిత్వా ప్రవేశయేత్. ౪౩౬

వ్యా. పైజెప్పినవిరేచనాతియోగమునందు శేషమున శేషించియుండు విరేచనౌష ధమును మధురద్రవ్యముల నుపయోగించి బైటవెడలింపనగును. ఆటుచేసినను వమనం బధిక ముగనైనచో మృదువుగ విరేచనమున కిప్పించవలెను. విరేచనం బధికముగనైనచో మృదు వైన వమనౌషధమును ప్రయోగింపవలెను. మిక్కిలి చల్లనైయుండు జలాదులచే పరిషే

కంఱును, ఆవగాహంఱును, నల్లనిగాలిసేవించుట మున్నగునుపచారంబులును చేయదగును. ఆట్టి శిరోపచారాదులచేత విరేచనముల నిలుపవలెను. మరియు విరేకాతియోగమున గుదము స్వస్థానమునుండి పైకి పెడగినచో కషాయరసముగలయౌషధముల బ్రయోగించి విరేచనముల నిలిపి గుదమును యథాస్థానమున నిలుపునది.

విరేచనౌషధముపెడలనియెడలచేయువిధానము

మూ. అప్రయత్నాత్యామలాద్రవ్యం సాత్మ్యీభూతం నజీర్యతి,
వమనం వా విరేకం వా తస్మాత్తాభ్యంచ యోజయేత్. ౪౩౭

వ్యా. మలములు బైటపెడలనియెడ విరేచనౌషధద్రవ్యము సాత్మ్యమై జీర్ణము కాకుండును. కావున పైజెప్పినరీతిగ వమనమునైనను విరేకమునైనను చేయించి యౌషధమును బైటపెడలింపవలెను.

సంశోధనఫలము

మూ. బుద్ధిప్రసాదం బలమింద్రియాణాం ధాతుస్థిరత్వం జ్వలనస్యదీప్తిమ్,
చిరాచ్చపాకం వయసఃకరోతి సంశోధనం సమ్యగుపాస్యమానమ్. ౪౩౮

వ్యా. వమనవిరేచనరూపమైనసంశోధనమును శాస్త్ర-అనుభవములననుసరించి శాస్త్రీయముగ జాగ్రత్తతో నుపయోగించినయెడ బుద్ధికి నిర్మలత్వంఱును, చక్షురాదీంద్రియములకు బలంఱును, రసరక్తాదిధాతువులకు స్థిరత్వంఱును, జాఠరాగ్నిదీప్తియు చక్కగ కలిగి యాపనరూపమైనవయసు చిరకాలమువరకును స్థిరముగ నుండును. (కావున సంశోధనమును యథోక్తముగ నుపయోగింపవలె ననుట.)

వస్తికర్మనుపయోగించవలసినవిషయము

మూ. వాతోల్బణేషు దోషేషు వాతే వా వస్తి రిష్యతే,

వ్యా. వాతం బధికముగనున్న దోషములయందును, లేక కేవలవాతమునందును వస్తికర్మ చేయనగునది ఋషివరులచే నిర్ణయింపబడినది. (మరియు కేవలవాతమునందును, వాతపిత్తములయందును, వాతకఫనులయందును వస్తినిప్రయోగించుట యుక్త మని సర్వాంగసుందరవ్యాఖ్యానమున జెప్పబడినది.)

వస్తికర్మత్రైవిధ్యము

మూ. ఉపక్రమాణాం సర్వేషాం సోఽగ్రణీఃస్త్రివిధశ్చ సః. ౪౩౯
నిరూహోఽన్వాసనో వస్తి రుత్తరః.....

వ్యా. పలుదెఱంగులైనచికిత్సలలో వస్తికర్మ మిగుల ప్రధానమైనది అయ్యది నిరూహము, అనువాసనము, ఉత్తరవస్తియు ననిమూఁడుతెఱంగుల మండును.

వస్తి యన చిమ్మనగ్రోవి; కషాయములైనను పాలనైనను తైలములనైనను చిమ్మ నగ్రోవిచే శరీరమున లోభాగమున ప్రవేశింపజేసిన నయ్యది నిరూహవస్తి యనబడును.

తైలము, ఘృతము మున్నగుస్నేహద్రవ్యములను చిమ్మనగ్రోవిచే లోనికి ప్రవేశింప జేసిన నయ్యది అనువాసనవస్తి యనబడును. ఉత్తరమార్గము లగు మేఢ్రాదిరంధ్రముల నుండి వస్తిప్రయోగముచేయుట ఉత్తరవస్తి యని చెప్పబడును.

ఈవిషయము ''కషాయ తీక్ష్ణతైలై ర్యోనిరూహస్తనిర్వ్యాపీ, యస్నేహైర్దీయతే సస్యాదనువాసననామకః'' అనువాక్యములచే తంత్రాంతరమున చెప్పబడినది.

నిరూహవస్తికర్మార్హులు

మూ. .....తేనసాధయేత్,
గుల్మానాహఖుడప్లీహ శుద్ధాతీసా శూలినః. ౪౪౦
జీర్ణజ్వరప్రతిశ్యాయ శుక్రానిలమలగ్రహాన్,
వ్రణాశ్మరీరజోనాశాన్ దారుణాంశ్చా నిలమయాన్. ౪౪౧

వ్యా. గుల్మము, ఆనాహము (కడుపుబ్బరము), ఖుడవాతము, ప్లీహావృద్ధి, శుద్ధాతిసారము, శూల, జీర్ణజ్వరము, పీనసము, వేతోబంధము, వాతగ్రహము (వాతము శరీరమున సంచరించక స్తంభించుట, మలబంధము, పెద్దరోగము, అశ్మరి, రజోనాశము, క్రూరములగువాతరోగములు అను వీవ్యాధులచే పీడితులగురోగులను నిరూహవస్తిచే చికిత్సచేయనగును.

నిరూహవస్తికర్మానర్హులు

మూ. అనాస్థాపాశ్వస్తి స్నిగ్ధః శ్లీతోరస్కో భృశం కృశః,
ఆమాతిసారీవ మిమాన సంశుద్ధోదత్తనావనః. ౪౪౨
శ్వాసకాసప్రమేహార్శోహిక్కాస్థానాల్పవహ్నయః,
శూనపాయుః కృతాహారో బద్ధచ్ఛిద్రోదకోదరీ. ౪౪౩
కుష్ఠీచ మధుమేహీచ మాసాన్ సప్తచ గర్భిణీ,

వ్యా. అతిస్నిగ్ధుడు, ఉరఃక్షతరోగముకలవాడు, మిక్కిలి కృశించినవాడు, ఆమాతిసారరోగముకలవాడు, వమనరోగి, శోధనచికిత్స చేసికొనినవాడు, నస్యకర్మ చేయించుకొనినవాడు, కాసశ్వాసము ప్రమేహము అర్శస్సు ఎక్కిళ్లు ఆధ్మానము అను నీరోగములుకలవారు, స్వల్పమైన జాఠరాగ్నికలవాడు, గుదస్థానమున వాపుకలవాడు, ఆహారము చేసినవాడు, బద్ధగుదోదరము జలోదరరోగముకలవాడు, కుష్ఠరోగి, మధుమేహరోగము

కలవాడు, వీరి కొకప్పుడును నిరూహావస్తిచేయంజనదు. మరియు ఏడుమాసముల గర్భము కలస్త్రీకిని నిరూహావస్తి చేయంజనదు.

ఇచ్చట నీనిర్ణయము నెఱుంగునది:—నిరూహావస్తి అతిస్నిగ్ధశరీరుననగు దోషము లను స్వస్థానముండి ప్రేలుపరచి వాపును ఉదరరోగమును కల్గించును. ఊరుస్తంభనకును కృశించినవానికిని శరీరనాశమును భీస్రమును కల్గించును. ఆమాతిసారముకలవానికి దోషము లను బాగుగ శమి పజేయకశరీరమున మిక్కుటము బాధికల్గించును. వమనరోగికి దోష ములను స్వస్థానముండి చలింపజేసి యూర్ధ్వభాగమున జేర్చును. వమనవిరేచనములచే శోధనచికిత్స జేసిగొనినవ నిక బలహీనము ను డుచేతమున మరింత బలహీనతను కల్గించును. నస్యకర్మ చేసిగొనినవ నికి ఊర్ధ్వభా మున పలి ప్రతోమార్గములు లరుపబడియుండుటం జేసి యాపత్తును కల్గించును. ఎ సశ్వాసముల మున్నగురోగ ములకిలంఘనాదికి దోషములు స్వస్థానమునుండి ప్రేలుపడియుండుటచేత నా రోషములు ఊర్ధ్వభాగమునకు జొనిపోయి చేర్చును. అర్శస్సు మొదలగురోగ ములుగ వారికి మరణము కల్గించును. అల్పమలముకల వారికి జడత్వము స్తబ్ధత్వము మొ లగునుపద్రవముల గల్గించును. ర్భిణిస్త్రీ గర్భనాశ మును కల్గించును. కావున స్నిగ్ధాదులకు నిరూహావస్తిచికిత్స నిషేధింపబడినది యని యెఱుంగునది.

ఆస్థాపన-అనువాసనములకనర్హులు

మూ. ఉదరీచ్ఛర్దిమేహఖిన్నూరుశ్లేష్మాసనవః. ౪౪౪
అనవస్థాపనీయాస్తేనానువాస్యాశ్చపంచన,

వ్యా. మరియు నుదరరోగ ములకలవాడును, ప్రమేహరోగియును, కుష్ఠరోగియును, స్థూలశరీరుడును ఆస్థాపనానువాసనవస్తులకు అర్హులు కానోపరు.

అనువాసనవస్తికిఅర్హులు

మూ. ఆస్థాప్యా వేవచాన్యానాఁ పిశేషాదలపవ్యాయఃి,
రూక్షకేవలవాతార్తాఃి.....

వ్యా. నిరూహావస్తి కర్హులగునుండువారిలందరిను అనువాసనవస్తికిని అర్హులుగ నుండెదరు. మరియు నధికముగ నగ్నిదీప్తికలవారును, కేవలము రూక్షశరీరులును, కేవల వాతముచే పీడింపబడినవారును వీరు విశేషముగ ననువ సనవస్తికర్మకు అర్హులుగ నుందురు.

అనువాసనవస్తికనర్హులు

మూ. .....నత్యూదావ ర్తపీడితాఃి,
అనాస్థాప్యాస్తథా పాండు కామలార్తియ పీనసాఃి. ౪౪౫

నిరన్నప్లీహవిడ్భేద గురుకోష్ఠకఫోదరాః,
అభిష్యన్ది కృశస్థూల క్రిమికోష్ఠాధ్మమారుతాః. ౪౪౬
పీతే విషే గరేఽపచ్యాం శ్లీపదీగలగణ్డవాత్,

వ్యా. ఉదావర్తవ్యాధిచే పీడింపులను, నిరూహవస్తి కర్మాలుకానివారందరునుకూడ ననువాసనవస్తికిని అర్హులుకారు. మఱియు పాండురోగము, కామల, తీయము, పీనస అనునీరోగములుకలవారును, ఆహారములేనివారును, ప్లీహవృద్ధి, మలబంధము, గురుత్వము, ష్ఠీవిరోగము, కఫరోగము, ఉదరరోగము, కృశత్వ, స్థౌల్యము, కృమికోష్ఠము, ఆధ్మ వాతము అను నీరోగములుకలవారును, విషమును గరమును పానముచేసినవారును, అపచి, శ్లీపదము గలగణ్డము అనునీరోగములుకలవారును అనువాసనవస్తికర్మకు అర్హులుకారు (పైదెల్పినపాండువు మున్నగురోగములకలవారికి అనువాసనవస్తి చికిత్సచేసినచో దోషముల స్వస్థానమునుండి పైలుపరచి ఉదరరోగమును కల్గించును; కావున అనువాసనవస్తికర్మకు అర్హులు కారని భావము).

మనవిరేచనాదికాలనిర్ణయము

మూ. పక్వాశయగతే దోషే తతః పక్వాన్నదర్శనమ్. ౪౪౭
సదోషనిరూఢశ్చ న్యాస్యః సస్నేహాస్థాపనద్వయే రచితః,

వ్యా. ఉత్తమమైన శుద్ధిచే శుద్ధుడైనవమితెనకు ఒకపక్షకాలమునకుమిమ్మట విరేచనముచేయించవలెను. మిమ్మట విరేచనముచేయించికొనినవానికి ఒకపక్షమునకుపైని నిరూహవస్తి చేయించవలెను. ఇత్తెరుగున నిరూహవస్తి చేయించుకొనినవానికి అప్పుడే అనువాసనవస్తి చేయించవలెను.

నిరూహవస్తికషాయపరిమితినిర్ణయము

మూ. నిరూహమాత్రాప్రథమే ప్రకుంచోవత్సరాత్పరమ్. ౪౪౮
ప్రకుంచవృద్ధిః ప్రత్యబ్దం యావతషట్ప్రసృతాస్తతః,
ప్రసృతం వర్ధయే దూర్ధ్వం ద్వాదశాష్టాదశస్మృతమ్. ౪౪౯
ఆసప్తతేరిదంమాసం దశైవ ప్రసృతాః పరమ్.

వ్యా. మొదటిసంవత్సరమున కషాయము, స్నేహము వీనిలోగుండియిందు నిరూహవస్తిప్రమాణము ఒక ప్రకుంచము (ఒకపలము), ఒకసంవత్సరమునకుపైని ఆరుప్రసృతములు (పండ్రెండుపలములు) అగువరకును సంవత్సరమున కొక్కొక ప్రకుంచముపంతున వృద్ధిచేయించుండవలెను. దానికిపైని ప్రతిసంవత్సరమునందును ఒక్కొక ప్రసృతముపంతున వృద్ధిచేయించుండవలెను. పండ్రెండువత్సరములవయసుకలవానికిని పండ్రెండుపలములు

ప్రమాణముకలకషాయములు నిరూహావస్తిపరిమితి యని తెలియవలెను. పిదప పదుమూడవ సంవత్సరము మొదలు పదునేడవసంవత్సరమువరకును ప్రతివత్సరమున రెండేసిపలముల చొప్పున నిరూహావస్తికషాయప్రమాణమును వృద్ధిచేయవలెను. పదునెనిమిదవసంవత్సరము నకు పండ్రెండుప్రస్థములు (ఇరువదినాల్గుపలములు) నిరూహావస్తికషాయప్రమాణము. పదునెనిమిదవసంవత్సరముమొదలు [illegible] వత్సరములవరకు పైచెప్పిన ఇరువదినాల్గుపల ములకషాయమునే సిద్ధహావస్తియందు వినియోగింపవలెను. డెబ్బదివత్సరములకుపైని నిరూహా వస్తికషాయమును హరిప్రస్థము (ఆఱువందపలము) యుపయోగింపవలెను. డెబ్బదివత్సర ములవయస్సుండి ఎంచేతనైనను నిరూహావస్తికషాయమును ఇరువదిపలముల కథికముగ నుపయోగింపంజనదు.

ఔషధభేదము, నిరూహానువాసనవస్తిపరిమాణనిర్ణయము

మూ. యథా యథం నిరూహాస్య పాదోమాత్రానువాసనే,

వ్యా. పైచెప్పినరీతిగ ఒకసంవత్సరమువయసు మొదలు వయోభేదమునుబట్టి నిర్ణయింప బడిన నిరూహావస్తికషాయప్రమాణమును గమనించి, ఆయావయసుకుపైచెప్పిన ప్రమాణముతో నాల్గవవంతుపరిమితికలబోషధమును అనువాసనవస్తియందు కల్పింపవలెను. (ఎట్లనగా:— ఒకసంవత్సరమువరకును నిరూహావస్తికషాయప్రమాణము ఒకపలము చెప్పబడినదిగాన, ఆ వయసున అనువాసనవస్తి కషాయమును పలములలో నాల్గవభాగము (కాలుపలము) ఉప యోగింపవలెను. ఇట్లెయింగనే వయోభేదమునుబట్టి ప్రసృతాదిప్రమాణములలో నాల్గవ వంటుపరిమితిని ఆయోపయోగుణముగ నూహించి కల్పించునది.)

అనువాసనవస్తివిధానము

మూ. ఆస్థాప్యం స్నేహితం స్విన్నం శుద్ధం లబ్ధబలం పునః
అశ్వాసనాహ్నం విజ్ఞాయ పూర్వమేవానువాసయేత్,

వ్యా. నిరూహావస్తి కర్మ్హుడును, స్నేహావిధిచేత స్నిగ్ధశరీరుడును, స్వేదవిధిచేత శరీర మున చెమటపుట్టింపబడినవాడును, వమనవిరేచనములచేత శరీరమునందలి యూర్ధ్వాధో భాగములురెంటియందును శుద్ధిచేసికొనినవాడును, పైచెప్పినశోధనాదివిధానముల చే గల్గిన బలహీనము నివర్తించి యథాస్థితిగ మరల బలమునొందినవాడు నగుమనుజుడు అనువాసన వస్తికి అర్హుడని యెఱింగినవానికి అనువాసనవస్తికర్మను జేయనగును.

అనువాసనవస్తియోగ్యతైలయోగములు

మూ. శతపుష్పాకృష్ణైలా మదనామరదారుభిః,
శతాహ్వాపుష్పయష్ట్యాహ్వా వచాచిస్తవచాశనైః.

సుపిష్టైర్ద్వగుణక్షీరం తైలం తోయ చతుర్గుణమ్,
పక్త్వావస్థా విధాతవ్యం మూఢవాతానులోమనమ్. ౪౫౭
అర్శాంసిగ్రహణీదోషం అనాహం విషమజ్వరమ్,
కటూర్వారుస్పృక్షణోద్భూతాం వాతరోగాంశ్చ నాశయేత్. ౪౫౩

వ్యా. కచోరములు, పుష్కరమూలము, పిప్పళ్లు, ఏలకులు, వ్రుంగకాయ, దేవదారు, సదాప, చెంగల్వకోష్టు, తిప్పతీగె, చిత్రమూలము, వస, తిప్పతీగె, చిత్రమూలము, పీనినన్నిటిని మెత్తగ చూర్ణముచేసి, తైలమునకు రట్టింపాలు, నాల్గింతనీళ్లును కలిపి, పైజెప్పిన కల్కద్రవ్యములచూర్ణమును కలిపి తైలపాకవిధిగ పక్వముచేసి వస్తియంత్రములుగ నుపయోగించునది. ఈవస్తిద్రవ్యములను స్థంభించిన వాతమును అనులోమముగ సంచరించును. మరియు అర్శోరోగము, గ్రహణీరోగము, కడుపుబ్బరము, విషమజ్వరము, కటియందును తొడలయందును వీపునందును కష్టమునందును కల్గినవాతరోగంబులను నశించును.

వస్తిద్రవ్యకరండతైలయోగము

మూ. వచా పుష్కరకృష్ణైలామదనామరసిన్ధుభిః,
కాకోలీ ద్వయయష్ట్యాహ్వా ద్విమేదా చతురఙ్గుళైః. ౪౫౪
పాఠా జీవకజీవన్తీ ముస్తా కట్ఫలచన్దనైః,
సరళా గురుపిల్యామ్బువాది గన్ధాగ్నివృద్ధిభిః. ౪౫౫
పిష్టైస్తైలం పచేత్ క్షీరే పఞ్చమూలరసాన్వితమ్,
గుల్మానాహాగ్నిసాదార్శోగ్రహణీమూత్రసంగినామ్. ౪౫౬
అన్యాసనవిధాయక్తం శస్యతేఽనిలరోగిణామ్
సైన్ధవే నాగ్నివర్ణేన శస్తంచానిలజిత్ ఘృతమ్. ౪౫౭

వ్యా. వస, పుష్కరమూలము, పిప్పళ్లు, ఏలకులు, వ్రుంగకాయ, దేవదారు, సైంధవలవణము, కాకోళి క్షీరకాకోళి, అతిమధురము, మేద మహామేద, రేల, చిరుబొద్ది, జీవకము, పాలమూర, తుంగగడ్డలు, కాయఫలము, చందనము, తెగడ, అగరు, మారేడు, తుంగగడ్డలు, పెన్నేరుగడ్డ, చిత్రమూలము, వృద్ధి పీనినన్నిటిని చూర్ణముచేసి నువ్వుల నూనెకు రెట్టింత ఆవుపాలును, పంచమూలకషాయము నాల్గింతలును కలిపి, అందుపైజెప్పిన చూర్ణమును కలిపి, తైలపాకవిధిగ పక్వముచేసి యాతైలమును వాతరోగపీడితులకు అనువాసనవస్తిచేయుటకై యుపయోగించుట చాల ప్రశస్తము. మరియు గుల్మరోగము, కడుపుబ్బరము, అగ్నిమాంద్యము, అరోచకరోగము, గ్రహణీరోగము, మూత్రబంధము అను

నీరోగములయందును అనువాసనవస్తికై యుపయోగించునది. మరియు సైంధవలవణమును నిప్పులో కొట్టుగకాల్చి దానిని ఆవునేతిలో ముంచి యాఘృతముచే ననువాసనవస్తిచేయించిన వాతవ్యాధులు శమించును.

స్నేహవస్తికాలనిర్ణయము

మూ. శీతే వసన్తేచ దివారాత్రౌ కేచిత్తతోఽన్యదా,
న రాత్రౌ ప్రణయేద్వస్తిం దోషోత్క్లేశిహి రాత్రితః ౪౫౮
స్నేహో వీర్యగుతః కుర్యాదాత్మానం గౌరవం జ్వరమ్,

వ్యా. శీతకాలమైన హేమంతశిశిరఋతువులయందును, వసంతఋతువునందును పగటిపూట వస్తికర్మను చేయవలెనని యు, తక్కిన గ్రీష్మ-వర్షా-శరదృతువులయందును రాత్రిపూట వస్తికర్మ చేయవలెనని యు ఋగుభేదముచే కాలనియమమును గొందరు వచించిరి. రాత్రిపూట వస్తిప్రయోగముజేసినచో దోషముల ప్రకోపింపజేయును. మరియు స్నేహద్రవ్యము మిక్కిలి వీర్యవంతమై కడుపుబ్బరమును, ఒడలిభారమును జ్వరమును కల్గించును; కావున నొకవేళయందు రాత్రివేళలందు వస్తిప్రయోగము జేయంజనదు. అన్నిఋతువులయందును పగటిపూటనే వస్తికర్మచేయవలెనని ధన్వంతరిమతానుసారులు నిర్ణయించెదరు.

పగలువస్తికర్మచేసినందునగల్గుగుణము

మూ. అహ్నిస్థానస్థితేదోషే సహ్నాచ నరసాన్వితే. ౪౫౯
స్ఫుటస్రోతో మృదుం దేహం స్నేహఃశీఘ్రం పరిసర్పతి,
అల్పపిత్తకఫం రూక్షం భృశం వాతరుజార్దితమ్. ౪౬౦
భుక్తజీర్ణశనం తంతు రాత్రావప్యనువాసయేత్,

వ్యా. పగటియందు వాతాదిదోషములు వానిస్థానములయందుండును. జఠరాగ్ని యూవారరసము కలియకయుండును. స్రోతోరంధ్రములు అడ్డులేక స్ఫుటములుగనుండును. శరీరము మృదువైయుండును. కావున అట్టి పగటిపూట వస్తిని ప్రయోగించినచో శరీరమున స్నేహగుణము శీఘ్రముగ వ్యాపించును. మరియు పిత్తకఫములు స్వల్పమైశరీరము మిక్కిలి రూక్షమైవాతరోగము తీవ్రముగ నున్నపుడు అట్టిరోగికి ఆస్థాపనబస్తి ఆయ్యది జీర్ణమైనపిమ్మట రాత్రియందైనను అనువాసనవస్తి చేయనగును.

వస్తిప్రయోగవిధానము

మూ. అభ్యక్తస్నాతముచితాత్ పాదహీనం హితం లఘు. ౪౬౧
అస్నిగ్ధరూక్షమశితం సానుపానం ద్రవాదిచ,

కృతచఙ్క్రిమణం ముక్తవణ్మూత్రం శయనే సుఖే. ౪౬౨
నాత్యుచ్చిశ్రితే న చోచ్చీర్షే సంవిష్టం వామపార్శ్వతః,
ఉత్పాదాస్తే శివస్పన్దకాసహాసాదివర్జితమ్. ౪౬౩
సంకోచ్య దక్షిణం సక్థి ప్రసార్యచ తతోఽపరమ్,

వ్యా. వైద్యుడు అనువాసనవస్తిచేయ దలచినవాని ముందుదినము అభ్యంగస్నానము చేయించి వాడు మామూలుగ భుజించిన దానికన్న నాల్గపపాలు తక్కువగ నుండు నదియు, పథ్యకరంబును, శీఘ్రముగ జీర్ణమగునదియు, కొంచెము జిడ్డుకల్గినదియు, కొంచెము రుక్షముగ నుండునదియు, అనుపానముతోగూడినదియు, ద్రవాదిరూపంబును సైన యాహారమును భుంజపజేసి, కొంతసేపు పాదచారిగ సుచరించినపిదప మలమూత్ర ములు విసర్జింపజేసి, పిమ్మట వానిని మిక్కిలి పీడవుగానియు, మిక్కిలి యొత్తుగాక మిత మైనతలగడకల్గినదియు సగుశయనముపై కుడితొడయు ముడుచుకుని యెడమతొడను చాచు కొని యెడమప్రక్క నొత్తగిలియుండునట్లు లొత్తగిలిపరుండియుండ నియమించి, తుమ్ము దగ్గు నవ్వు మొదలగునవిలేక శరీరము కదలించకయుండునట్లుచేసి పిమ్మట వస్తిప్రయో గము చేయనగును.

వస్తిపీడనవిధి

మూ. అథాస్య నేత్రం ప్రణయేత్ స్నిగ్ధే స్నిగ్ధముఖం గుదే. ౪౬౪
ఉచ్ఛ్వాస్యస్య వస్తే ర్వదనం బద్ధ్వా హస్తముకంపయన్,
పృష్ఠవంశం ప్రతితతోనాతి ద్రుతవిలంబితమ్. ౪౬౫
స్నేహం కదుష్ణం సిన్ధ్వాశమిసిక్థూద్గావచూర్ణితమ్,
నాతివేగం న వా మన్దం సత్వేవ ప్రపీడయేత్. ౪౬౬

వ్యా. వస్తియంత్రముయొక్కద్వారములోనుచ్ఛ్వాసవాతమునుపూరించి యయ్యది బైటవెడలకుండునట్లు ద్వారమును బంధించి యాయంత్రమునందు మూతిగొట్టమునకు చమురుపూసి, పరుండియుండిన రోగియొక్కగుదరంధ్రమునకును జిడ్డుకల్గియుండునట్లు చమురుపూసి, మిక్కిలి శ్వేరపడకయు జాగుసేయకయు వస్తియంత్రముయొక్క గొట్టము నునిచి, అతివేగంబును అతిమందంబునుగాక వెన్నెముక కభిముఖముగనొక టేపర్యాయము చేతిని కదలింపక ప్రయోగించవలెను. అందు ప్రయోగించుస్నేహావధము గోరువెచ్చగ నుండవలెను. సైంధవలవణమును సదాపిత్తులను చూర్ణముచేసి కలిపి ప్రయోగించవలెను.

మలమూత్రములు వెడలినచో జేయదగినకృత్యము

మూ. మలమూత్రోదయే భూయః ప్రణయేత్తదపోహ్యచ,

సావశేషంచ కుర్వీత వాయుశ్శేషేహి తిష్ఠతి. ౪౬౭

వ్యా. పైచెప్పినరీతిగ వస్తిని ప్రయోగించునపుడు మలమూత్రములు వెడలినచో వానిని వెడలించి మరల మునుపటివస్తిలోని శేషమును ప్రయోగించునది. మరియు వస్తిలోనిచో షధము కొంచెము మిగిలియుండునే వస్తిపీడనముచేయుట విరమింపవలెను ఎందువలననగా వస్తిలో తుదకు వాయు ప్రవేశించియుండు గు. కాబట్టి ఆవాయువు ప్రేవులలోనికి పోయి బాధించును.

వస్తిప్రయోగానంతరకృత్యము

మూ. ఏవం ప్రణిహితే వస్తౌ ఉత్తానాఙ్గస్య శాక్షతమ్,
పాణిపాదతలే పృష్ఠపాణినా తాడయేత్ స్ఫిచౌ. ౪౬౮
తతాప్పణ్ణభ్యాం తథా శయ్యాం పాదతశ్చ ప్రరుత్పిపేత్,
తతః ప్రసారితాఙ్గస్య సోపధానస్య పార్ష్ణికే. ౪౬౯
ఆహనాత్ ముష్టినాఙ్గం చ స్నేహోనాథ్యజ్యకుద్దయేత్,
వేదనార్తస్యతి స్నేహో న హి శీఘ్రం నివర్తతే. ౪౭౦
యోజ్యశ్శీఘ్రం నివృత్తేన్యః స్నేహోఽతిష్ఠన్న కార్యకృత్,

వ్యా. పైచెప్పినప్రకారము స్నేహవస్తిని ప్రయోగించినపిదప వానిని వెలికిల పరుండబెట్టి నూఱుఅక్షరముల నుచ్చరించునంతకాలము నిరీక్షించి పిమ్మట రోగియొక్క పిరుదులపైభాగమునందును, కాళ్లచేతులయందును చేతితో మెల్లగ కొట్టవలెను. పిమ్మట కాళ్లప్రక్కశయ్యపై మూడుపర్యాయములు పైకెత్తవలెను. పిమ్మట రోగిని కాళ్లుచేతులు చాచి పరుండబెట్టి తలకింపతలగడ యెత్తుగానుండునట్లు పెట్టి ప్రక్కలయందు పిడికిటిచే గ్రుద్దవలెను. మరియు నారోగి వేదనవలన మిక్కిలి పీడింపబడియుండుటవలనను, స్నేహము శీఘ్రముగ వెడలకుండును. ఒకవేళ స్నేహము నిలువక శీఘ్రముగ పైటవెడలినచో స్నేహవస్తి కార్యకారి కానోపదు కావున శరీరముపై స్నేహమునుపూసి మర్దించి మరల వస్తిప్రయోగమును చేయునది.

వస్త్యనంతరభోజనవిధి-ఆనాగతస్నేహానువాసననిషేధము

మూ. దీప్తాగ్నిమాగతస్నేహం సాయాహ్నే భోజయేల్లఘు. ౪౭౧
నైవ చానాగతస్నేహం ద్వితీయేహ్యనువాసయేత్,

వ్యా. అనువాసనవస్తిచేసినపిదప ఆట్టిస్నేహద్రవ్యము పైటవెడలి ఆకలి పూర్తిగ కల్గియున్నచో ఆట్టివానికి సాయంకాలమున లేలికయైనయాహారమును పెట్టవలెను.

స్నేహము పైటవెడలనియెడ రెండవదినమునకూడ ఆస్థాపనమునుపెట్టకూడదు. రెండవదినము మరల ననువాసనవస్తి చేయవలెను.

స్నేహముపెడలుటకుకాలనియమము

మూ. నివృత్తికాలః పరమః త్రయోయామాస్తతః పరమ్. ౪౭౨
అహోరాత్రముపేక్షేత పరతః ఫలవర్తిభిః,
తీక్ష్ణైర్వావస్తిభిః కుర్యాత్ యత్నం స్నేహానివృత్తయే. ౪౭౩
అతిరాత్ర్యాదనాగచ్ఛన్ న చేజ్జాడ్యాదిదోషకృత్,
ఉపేక్షేతైవ హితతోఽధ్యుషితశ్చ నిశాం పిబేత్. ౪౭౪
ఆస్థాపితః కృతచ్ఛర్ది విరేకాన్యతరస్తథా,
ప్రాతర్నాగరథాన్యామ్బు కోష్ణం కేవలమేవవా. ౪౭౫

వ్యా. స్నేహవస్తినిచేసినపిదప మూడుయామములకాలము స్నేహనివృత్తికి ముఖ్యమైనకాలము అంతకుమైన నొకయహోరాత్రకాలమువరకు స్నేహమును పెడలించుటకై ప్రయత్నముచేయక యుపేక్షింపగును. అప్పటికిని స్నేహము పైటపెడలనిచో ఫలవర్తులచేగాని తీక్ష్ణములగువస్తువుల బ్రయోగించుటచేనైన స్నేహము నాకర్షింప యత్నముచేయవలెను. మరియు మిక్కిలి రూక్షగుణమువలన స్నేహము పైలుపెడలక నిలిచి జడత్వము అగ్నిమాంద్యము మున్నగుదోషముల (ఉపద్రవముల) గల్గించకయున్నచో స్నేహము నాకర్షింపకయే యుపేక్ష చేయవచ్చును. అటుపిమ్మట నొకరాత్రియంతయు నిరాహారముగనుండి మరుసటినా డుదయమున శుంఠిని దనియాలుచేర్చి యుక్తముగ కాచబడిన వేడినీళ్లనైనను, లేక కేవలము వేడినీళ్లనైనను సుఖోష్ణముగ త్రాగించవలెను. మరియు ఆస్థాపనవస్తిజేసినపుడు పైజెప్పినరీతిగ కాలము నిరీక్షించి పిదప వమనమునైనను విరేచనమునైనను చేయించి పిమ్మట పైజెప్పినరీతి నుష్ణోదకమును త్రాగించవలెను.

స్నేహవస్త్యంతరముఅనువాసనవస్తిప్రయోగము

మూ. అన్వాసయేత్తృతీయేఽహ్ని పఞ్చమే వా పునశ్చతమ్,
యథాగ్ని స్నేహవర్తిస్సాధ్యత్ అతోఽత్యల్పణమారుతాఽ.
వ్యాయామనిత్యాఽ దీప్తాగ్నిఽ రూక్షోంశ్చ ప్రతివాసరమ్,

వ్యా. ఆరోగికి మరల మూడవదినమునకైనను, అయిదవదినమునకైనను అనువాసనవస్తి చేయించవలెను. లేక రోగియొక్క జాఠరాగ్నిబలము ననుసరించి స్నేహము పక్వమగునట్లు రెండవదినముంచైనను అనువాసనవస్తి చేయించనగును. మరియు వాతం బధిక

ముగుండువారికిని, వ్యాయామముచేయు వారికిని, జాతరాగ్ని తీవ్రముగ నుండువారికిని, సూక్ష్మశ్లేష్మములు వారిని ప్రబలనిచ్చు అనువాసనవస్తి చేయింపగును.

అనువాసనవస్తి సమ్యగ్యోగాతిలక్షణము

మూ. సమ్యగ్గీనాతియోగాశ్చ తన్న స్నేహాపీతవత్. ౪౭౭
కిఞ్చిత్కాలం స్థితోయశ్చ న ఛర్దిపోఽతినస్తతే,

వ్యా. స్నేహవస్తియొక్క సమ్యగ్యోగ-హీనయోగ-అతియోగములను స్నేహపాన మునకుజెప్పిన సమ్యక్-హీనఅతియోగలక్షణములబట్టియే (స్నేహవస్తికిని) యెఱుంగునది. మరియు అనువాసనవస్తిపోసినపుడు స్నేహము కొంచెముకాలము నిలిచియుండి పురీషము అధికముగ బైటపడలక వాతము అనులోమముగ సంచరించుచు పురీషము స్నేహముతో గూడి కొంచెముగ బైటపడినచో అనువాసనవస్తి చక్కగ పనిచేసెనని యెఱుంగనగును.

అనువాసనవస్తివ్యాపత్తులు

మూ. శీతోఽల్పోవాతికే పిత్తేఽత్యుష్ణః కఫేమృదుః. ౪౭౮
అతిభుక్తే గురర్వాచ స్నిగ్ధాయేఽల్పబలస్తథా,
నస్తస్తై రావృతస్నేహో నాయాత్యభిభవాదపి. ౪౭౯

వ్యా. వాతము అధికముగనుండుగోగికి శీతవీర్యముగలయౌషధముగూర్చియైనను, లేక ఔషధమును స్వల్పముగగూర్చియైనను వస్తికర్మచేసినను; పిత్తము ప్రకోపించినపుడు మిక్కిలి యుష్ణమైనయౌషధమునుజేర్చి వస్తికర్మజేసినను; కఫము ప్రకోపించినపుడు మృదువైనవస్తిని ప్రయోగించినను; మిక్కుటముగ భుజించినపుడు గురుగుణముకలవస్తిని ప్రయోగించినను; మలము మిక్కుటసంచయమైనపుడు పరిమితి లేనను వీర్యముచేనైనను స్వల్పబలమైనవస్తిని ప్రయోగించినను, అట్టివస్తి అయోగముజెందిచక్కగ పనిచేయక), వైజెప్పిన శీతాదికారణములచేత మరింత వృద్ధినొందిన వాతాదిదోషములచే నావరింపబడి గుదమార్గమునుండి బైలువెడలకయుండును.

అభుక్తాదులకు స్నేహవస్తిజనితోపద్రవచికిత్స

మూ. అభుక్తే భోజనపాయాపా పేయామాత్రాశితస్యచ,
గుదే ప్రణిహితస్నేహో వేగాన్వావత్యనావృతః. ౪౮౦
ఊర్ధ్వకాయం తతః కణ్ఠాదూర్ధ్వేభ్యః ఖేభ్యవేత్యపి,
కణ్ఠాదాగచ్ఛ తస్తమ్భకణ్ఠగ్రహవిరేచనైః. ౪౮౧
ఛర్దిష్ణ్వాభిః క్రియాభిశ్చ తస్య కుర్యాన్నిబర్హణమ్,

వ్యా. ఆహారమును భుజించినవానిం స్నేహవస్తిని ప్రయోగించినను, గుదము ఉబ్బి యుండువానికి స్నేహవస్తి నపచేయగూడినను, ఛేదయనగుంజినిమాత్రము భుంజించి వానికి స్నేహవస్తి నుపయోగించినను, అడ్డులేక అతివేగముగ శరీరమునందెల్ల వ్యాపించి శరీరోర్ధ్వభాగమునజేరి కంఠమునకు పైభాగమునందు గొంతు నాసిక మున్నగురంధ్ర ములనుండి బైలువెడలును. మరియు పైజెప్పినరీతిగ స్నేహము బైలువెడలినచో కంఠ గ్రహము, వానిని నిలుపునట్టిచికిత్సలు, విరేచనము మొదలగుచికిత్సలచే స్నేహము కంఠ మున జేరకుండునటుల సదుపాయమును జేయనగును.

ఆహారము జీర్ణించినప్పుడు వస్తికర్మానర్హుడు

మూ. జ్వరం విదగ్ధ భక్తస్య కుర్యాత్ స్నేహః ప్రయోజితః. ౪౮ 3

వ్యా. భుజించినయాహారము పూర్తిగ జీర్ణమైనప్పుడు స్నేహవస్తిని ప్రయోగించి నచో జ్వరముపచ్చును.

అపక్వస్నేహవస్తివలన కల్గునుపద్రవములు, వానిచికిత్స

మూ. నాపక్వం ప్రణయేత్ స్నేహం గురం సమ్యగ్విలమ్పతి,
తతః కుర్యాత్తృణ్మోహ కణ్డూశోథాన్ క్రియాత్రవా. ౪౮ 3
తీక్ష్ణోవస్తిః తథా శైలం అక్వపక్వ కసే శృతమ్,

వ్యా. చక్కగపాకమునొందనిస్నేహమును వస్తికర్మయందు ప్రయోగించినచో నయ్యది గుదమునం దంటుకొని దప్పి, మూర్ఛ, జిల, వాపు మొదలగునుపద్రవముల గల్గిం చును. అట్టియెడ తీక్ష్ణములగువస్తులను ప్రయోగించవలెను. మరియు జిల్లేడాకులరసమును కలిపి పక్వమునందుబడినశైలమును గుదమునకు పూయనగును.

నిశ్శేషవస్తిప్రయోగజనితోపద్రవములు, వానిచికిత్స

మూ. అనుచ్ఛ్వస్యతుబద్ధే వా దత్తే నిశ్శేషమేవవా. ౪౮ ౪
ప్రవిష్టః తుభితోవాయుశ్శ్లేష్మతోదకరోభవేత్,
తత్రాభ్యఙ్గోగుదేస్వేదః వాతఘ్నాన్యశనానిచ. ౪౮ 5

వ్యా. వస్తియంత్రద్వారమునుండి గాలినిపోనివ్వక ద్వారమునుమూసి వస్తిప్రయో గముజేసినను, లేక వస్తియంత్రమునందలి కషాయాదులను నిశ్శేషముగ ప్రయోగించినను వాతము లోపల ప్రవేశించి ప్రకోపమునొంది శూలను పోట్లను కల్గజేయును. అట్టియెడ గుదస్థానమున నభ్యంగస్వేదములజేయించి వాతహరములగునన్నపానాదుల నుపయోగించ వలెను.

వేగముగ వస్తి శుద్ధిచేయుటచే గర్భనిరోధకచికిత్స

మూ. ద్రుతం ప్రణీతే సిగ్ధ్మాస్మే సహితోక్తి ర్భవేవ్వా,
స్యా త్తత్ఫలీగుదజఙ్ఘోరుసన్ధి స్తమ్భార్తిభే నమ్. ౪౮౬
భోజనం తత్ర వాతఘ్నం స్వేదాభ్యఙ్గావసేవ స్తయః. ౪౮౭

వ్యా. వస్తియంత్రమును అతిశీఘ్రముగ నాకర్షించినను, త్వరితముగ ప్రయోగించినను, అతిశీఘ్రముగ వైకెత్తినను; నడుము, గుదస్థానము, పిక్కలు, తొడలు, పాత్తి కడుపు ఇవి స్తంభించి పోటును. పగులగీయునటులనొప్పియు కల్గును. అట్టియెడ వాతహర మగుభోజనంబును, స్వేద-అభ్యంగ-వస్తుపుచేయుట యుక్తముగ నుండును.

అనువాసనవస్త్యనంతరము నిరూహవస్త్యావశ్యకత

మూ. ఇతి స్నేహోస్రిచతురైః స్నిగ్ధే స్రోతోవిశుద్ధయే,
నిరూహం శోధనం యుఞ్జ్యాత్ అస్నిగ్ధే స్నేహనంతనోః. ౪౮౮

వ్యా. వైకెప్పినప్రకారము మూడునాల్గుఅనువాసనవస్తులవలన రోగి స్నిగ్ధుడై నపుడు స్రోతస్సు శుద్ధము లగుటకు శోధనకరమైన నిరూహవస్తిని ప్రయోగింప నగును. రోగి స్నిగ్ధుడుకానియెడల మరల శరీరమునకు స్నేహకర్మను జేయవలెను.

నిరూహవస్తిప్రయోగము

మూ. పఞ్చమేఽథ తృతీయేవా దివసే సాధకే శుభే,
మధ్యాహ్నే కిఞ్చిదావృత్తే ప్రవృత్తే బలిమఙ్గళే. ౪౮౯
అభ్యక్తస్వేదితోత్సృష్టమలం నాతిబుభుక్షితమ్,
అవేక్ష్య పురుషం దోషభేషజాసాత్మ్యచాదరాత్. ౪౯౦
వస్తిం ప్రకల్పయేద్వైద్యః తద్విద్వైద్యర్బహుభిస్సహా,

వ్యా. పిదప ననువాసనవస్తినిజేసిన మూడవదినమునందైనను ఐదవదినమునందైనను మధ్యాహ్నము తిరిగినపిమ్మట శుభకరమైనవేళలో బలిపూజాదివైదికకర్మలసలిపి అభ్యంజన స్వేదకర్మలను విధ్యుక్తముగజేసికొని, యథాకాలమున మలమూత్రాదుల విసర్జించి మిక్కిలి ఆకలిలేక కొంచెముగ నాకలిగల్గియుండుసమయమున రోగియొక్కప్రకృతిని దోషమును, ఔషధము గుణాదులను రోగియొక్కసాత్మ్యమును బలమును, ఇని మున్నగుతదనుకూల విషయములను చక్కగ నాలోచించి, రోగివయసున కనుగుణముగ పరిమితిని కల్పించి వైద్యశాస్త్రమును జక్కగ తెలిసినవైద్యులసాహాయ్యమునుపొంది, మిగుల ప్రయత్నముతో నిరూహవస్తిని ప్రయోగింపవలెను.

నిరూహావస్తికాథకల్పనము

మూ. క్వాథయే ద్వింశతిపలం ద్రవ్యస్యాష్టౌ పలానిచ. ౪౯౧

వ్యా. నిరూహావస్తికి నిర్ణయించిన ద్రవ్యములలో నిరువదిపలముల పరిమితి ద్రవ్యములను, ఎనిమిదిపలములు మ్రుగ్గకాయలను, ఈ ద్రవ్యములసముదాయమునకు పదునారు భాగము లధికముగ జలమునజేర్చి నాల్గవపాలు మిగుల కాచవలెను.

వాతాదులయందు నిరూహావస్తి స్నేహపరిమితి

మూ. తతః క్వాథాచ్చతుర్థాంశం స్నేహ, వాతేఽనుకల్పయేత్,
పిత్తే స్వస్థేచ షష్ఠాంశం అష్టమాంశం కఫాధికే. ౪౯౩

వ్యా. వాతము ప్రకోపించియుండువానికి పైజెప్పినప్రకారము సిద్ధముచేయబడిన కషాయమునకు నాల్గవపాలు స్నేహద్రవ్యమును గూర్చవలెను. పిత్తం బధికముగనుండువానికిని స్వస్థతనుండువానికిని పైజెప్పినక్వాథములో నారవభాగము స్నేహమును జేర్చ నగును. కఫం బధికముగనుండువానికి పైజెప్పినక్వాథమునకు నెనిమిదవపాలు స్నేహద్రవ్యమును జేర్చనగును. వాతపిత్తకఫములు మూడును అధికముగ సమానములై యుండునపుడును, స్వస్థముగ నుండునపుడును క్వాథమునకు ఎనిమిదవపాలు స్నేహమును జేర్చనగును.

మూ. సర్వత్రచాష్టమం భాగం కల్కాద్బధ్నాతి వా యథా,
నాత్యచ్ఛసాన్ద్రితావస్తేః పలమాత్రం గుడస్యచ. ౪౯౩
మధుఘట్వాదిశేషం చ యుక్త్యా సర్వం తదేకతః,
ఉష్ణామ్బుకుమ్భబాహ్యేన తప్తం భిజసమాహితమ్. ౪౯౪
ప్రక్షిప్యవస్తౌ ప్రణయేత్ పాయూనా త్యుష్ణశీతలమ్,
నాతిస్నిగ్ధం న వా రూక్షం నాతితీక్ష్ణం న వా మృదు. ౪౯౫
నాత్యచ్ఛసాన్ద్రం నో నాతిమాత్రం నా కటునాతిచ,
లవణం తద్వదల్పంచ.....

వ్యా. వాతపిత్తకఫములకు మూటికిని కల్కద్రవములలో నెనిమిదవపాలు స్నేహద్రవ్యమునుచేర్చినను చేర్చవచ్చును. వస్తి మిగుల లేటగ ఘనముగ నుండకుండునటులు కల్కమును సిద్ధముచేయవలయును. మరియు నాకల్కమునందు ఒకపలముప్రమాణము బెల్లమును, తేనె, లవణము, మొదలగు శక్కినద్రవ్యములనుకూడ యుక్తియుక్తముగ జేర్చుకొనవలెను (ఇచ్చట ఆదిశబ్దముచేత మాంసరసము, సుర, ఆసవము, మూత్రము, క్షీరము, కాంజికము, అనునవి గ్రహింపబడును).

పైపైన్ని యిందుద్రవ్యముల నన్నిటిని పాత్రలోజేర్చి చేడినీళ్లతోకూడియుండు ఒకముగకుండలుమక్క నీటియావిగిచేత పాత్రయు ని ద్రవ్యములను పెచ్చజేసి గరిటెచేత బాగుగ కలియబెట్టి ఉత్కృష్టంబును, అతిశీతలంబును, అతిస్నిగ్ధంబును, అతిరూక్షంబును, అతితీక్ష్ణంబును మిక్కిలి తేటయు అతిమృదువును ప్రమాణాధికంబును హీనప్రమాణాంబును లవణాధికంబును అమ్లాధికంబును గాకుండునట్లు పైయౌషధంబుల సిద్ధపరచి వస్తియంత్ర ముంలోచేర్చి గుదమునందు ప్రయోగించవలయును.

మతాంతరమున నిరూహవస్తిద్రవ్యసంయోజనక్రమము

మూ. .....పక్వస్యైతు తస్యేదః. ౪౯౬

మాత్రాం త్రిపలికాం కుర్యాత్ స్నేహమామ్లీకయోః పృథక్,
కల్కార్ధం మాణిమన్థస్య స్వస్థే కల్కఫలద్వయమ్. ౪౯౭
రసక్వాథాస్లమాత్రాణాం పలాని దశకల్పయేత్,
మామ్లీకం లవణం స్నేహం కల్కం క్వాథ మితి క్రమాత్. ౪౯౮
ఆవపేతనిరూహాణాం ఏషసంయోజనేవిధిః.

వ్యా. స్నేహద్రవ్యమును తేనెను ప్రత్యేకము మూడుపలములును, సైంధవలవణము అర్ధకర్షపరిమితంబును, స్వస్థుండువానికి కల్కము రెండుపలములును, రసము క్వాథము పులుపురసము మున్నగుద్రవద్రవ్యములు పదిపలములును నిరూహవస్తికి జేర్చవలెనని కొంద రాయుర్వేదవేత్తలు చెప్పెదరు. మరియు నొకభాండమున తొలుత తేనెనుబోసి మర్దనము చేసి, పిదప లవణమునుచేసి మర్దనముచేసి మిశ్రము చేయవలెను. పిమ్మట స్నేహద్రవ్య మును, తర్వాత కల్కమును, పిమ్మట క్వాథమును పరుసగకలిపి సిద్ధముచేయవలెను. ఇత్తె రంగున మిశ్రముచేయబడినద్రవ్యములు సమరసములుగ నగును. వస్తిద్రవ్యములను పైపై పిన్నక్రమముగ సంయోగము గానిచో నిరూహవస్తి వ్యాపత్తులేక చక్కగ పనిచేయును. నిరూహవస్తి ద్రవ్యసంస్థానక్రమము ఇదియే యని యెరుంగునది.

తీక్ష్ణమృదువస్తిస్వరూపము

మూ. తీక్ష్ణత్వం మూత్రపీల్వగ్ని లవణక్షారస్నుషైః. ౪౯౯
ప్రాప్తకాలం విధాతవ్యం ఘృతక్షీరైస్తు మార్దవం,

వ్యా. ఔషధములకు గోమూత్రము, వరగోగు, చిత్రమూలము, లవణములు, క్షారములు, ఆవాలు, వీనిచేరికవలన తీక్ష్ణత్వము కలుగును. ఆవునెయ్యి, ఆవుపాలుఈ రెండు చేరుటచేత మృదుత్వము కలుగును. కావున యుక్తకాలముంలో రోగియొక్కబలదోష ప్రవృత్త్యాదుల ననుసరించి తత్తదనుగుణముగ పైపైనతీక్ష్ణమృదుద్రవ్యములచేర్చి వస్తి కర్మను చేయనగును.

శ్లేష్మవాతరోగములకు వీరుడాదివస్తి

మూ. వీరండమూలత్రిఫలం పలాంశాత్ తైర్ద్విపలాంశలవణయుతం గవ్యం,
రాస్నాబలాచిన్నరుహాశ్వగంధాపయస్యా దేవదారు.
పలాని చాష్టౌ సలిలాఢకాభ్యాం విపాచయేదష్టగుణేషు తేషు,
వచాశతాహ్వా మధుపుష్పీ ప్రియంగ్వ్యు గుష్టీకణాచిత్రకబీజముస్తమ్.
దద్యాత్తుషిప్తంసమతాక్షశైలమతిప్రమాణంలవణాంశయుక్తం,
సమాక్షికైలయుతస్సమాత్రో వస్తిర్జయేత్శ్లేష్మకదీపనోసౌ. ౫౦౩
జంఘోరుపాదత్రికపృష్ఠకోష్ఠహృద్గుహ్యశూలం గుదతాం విబంధమ్, గుల్మాశ్మవర్ద్ధిగ్రహణీగుదోత్థాం స్తాం స్తాంశ్చరోగాన్ కఫవాతజాతాన్. ౫౦౩

వ్యా. ఆముదపువేట్లు మూడుపలములు, మోదుగపప్ప మూడుపలములు, హ్రస్వపంచమూలములు 1పలము, దుంపరాష్ట్రము, చిట్టామట్టి, తిప్పతీగె, పెన్నేరుగెడ్డ,గలిజేరు, రేల, దేవదారు ఇవి దినుసుకు ఒక్కొక్కపలము; మ్రుగకాయలు ఎనిమిదిపలములు వీని నన్నిటిని నలగగొట్టి ఒకపాత్రమునవైచి అందు రెండు ఆఢకములు జలముపోసి ఎనిమిదవపాలు మిగులునట్లు కషాయముకాచి అందులో సైంధవలవణము, సదాపవిత్తులు, బోడతరము, ప్రేంకణము, అతిమధురము, పిప్పళ్లు, కొడిసెపాలవిత్తులు, తుంగగడ్డలు అనునీవస్తుద్రవ్యములను ప్రత్యేకము కర్షప్రమాణముచొప్పున చక్కగ నూరి కలిపి అందు సైంధవలవణము నొకకర్షము చేర్చి దానిలో తేనెను, నువ్వులనూనెను, గోమూత్రమును పోసి, విధిప్రకారము వస్తిని ప్రయోగించినపిక్కలు, తొడలు, కాళ్ళు, పెన్నెముకకు క్రిందిభాగము, వీపు, కోష్ఠము, రొమ్ము, గుదము వీనియందలికీలాలు, గురుత్వము, మలబద్ధము, గుల్మము, అశ్మరి, అండవృద్ధి, గుదాంకురములు, కఫవాతములవలన బుట్టిన నానేకరోగములును ఇవియన్నియు నివర్తించును. మఱియు నీవస్తి మలమును శోధించి అగ్నిదీపనమును కల్గించును.

పిత్తరోగహరవస్తి

మూ. యష్ట్యాహ్వారోధ్రాభయా చందనైశ్చ శృతం వయోగ్ర్యం కమలోత్పలైశ్చ, సశర్కరాక్షౌద్రయుతం సుశీతం పిత్తామయాఢ్యా హ్యనిసర్జయేయుమ్. ౫౦౪

వ్యా. అతిమధురము, లోద్రుగ, వట్టివేరు, చందనము, తామరపువ్వు, కల్లకలువలు వీనిని సమభాగములుగజేర్చి ఆవుపాలలోవేసి చక్కగ కాచి అందులో చక్కెర, తేనె

జీవనీయగణద్రవ్యములు వీనన్నిటిని కలిపి శీతముగ వస్తికర్మను ప్రయోగించిన పిత్త రోగములన్నియు పోగొట్టును.

నిరూహవస్తి ప్రయోగాంతరకర్తవ్యము

మూ. ఉల్లాసే దత్తమాత్రేతు నిరూహే తస్మినా అపి,
కృతోపథానస్సజ్జాతవేగశ్చోత్కటికః సృజేత్. ౫౦౫

వ్యా. నిరూహవస్తిని ప్రయోగించినతోడనే పెరికలపరుండి తలగడమీద నానుకొని నిరూహవేగమునందు మిక్కిలి గమనముకలవాడై ఉండవలెను. నిరూహవేగము కలుగునప్పుడు నిరాటంకముగ వదలిపెట్టవలెను.

వేగాభావమున మరల నిరూహవస్తిప్రయోగము

మూ. ఆగతే పవనః కాలోముహూర్తో మృత్యవేపరమ్,
తత్రానులోమికం స్నేహక్షీరమూత్రామ్లకల్పితమ్. ౫౦౬
త్వరితం స్నిగ్ధతీక్ష్ణోష్ణం వస్తి మన్యం ప్రపీడయేత్,
విదధ్యాత్ఫలవర్తిం వా స్వేదనోత్త్రాసనాదిచ. ౫౦౭

వ్యా. నిరూహవస్తి వేగముయొక్క ఆగమనకాలము ఒకముహూర్తపరిమిత మగును. అంతకన్న నధికకాలమునేని మరణమును కల్గించును. నిరూహవస్తివేగము ముహూర్తకాలమునకుపైన పైటవెడలకున్నయెడ అనులోమకరంబును, స్నేహము యవక్షారము గోమూత్రము శర్కరము కాంజికము మొదలగునమ్లద్రవ్యములచేత సిద్ధముచేయ బడినదియు, స్నిగ్ధముగను ఉష్ణముగను ఉండునదియునగు వేరేనిరూహవస్తిని త్వరితముగ ప్రయోగింపవలెను. లేక అర్శస్సులకుజెప్పిన వ్రణగతాయుతోగూడిన ఫలవర్తిసైన నుప యోగింపవలెను. మరియు చెమటపుట్టింపవలెను. భయమును కల్గింపవలెను.

వేగాభావమునం దుపాయాంతరము

మూ. చతస్రాస్తైలగోమూత్ర దధిమండామ్లకాంజికాత్,
ప్రసృతాః సర్షపైః పిష్టైః విట్సంజ్ఞానాహభేదినః. ౫౦౮
విదధ్యాత్ఫలవర్తిం వా స్వేదనోత్త్రాసనాదిచ,

వ్యా. మరియు నువ్వులనూనె, గోమూత్రము, పెరుగుమీదితేట, పులిగంజి వీనిని నాల్గుప్రసృతములు కూర్చి అందు ఆవాలు నూరి కలిపి వస్తినిప్రయోగించిన మలమును భేదించును. కడుపుబ్బరము తీరును, లేక ఫలవర్తిని ప్రయోగించి చెమటపుట్టించి భయ పరచవలెను.

ద్వితీయ-తృతీయాదినిరూహావస్థిప్రయోగము

మూ. స్వయమేవ నివృత్తేతు ద్వితీయోవస్తిరిష్యతే. ౫౦౯
తృతీయోఽపి చతుర్థోఽపి యావద్వాసుసిరూఢతా,

వ్యా. పైచెప్పినరీతిగ ఫలవర్తి మున్నగువానిప్రయోగము లేకయే స్వయముగ నిరూహావస్తి జైలువెడలినచో రెండు మూడునాల్గుపర్యాయములు నిరూహావస్తిని ప్రయోగింపనగును. లేక సంఖ్యానియమములేక బాగుగ నిరూఢత్వము కల్గునంతవరకును నిరూహావస్తిని ప్రయోగించవలెను. (ఇట్లు చెప్పటచేత ఫలవర్తి మున్నగువానిని ప్రయోగించి మిక్కిలి ప్రయాసచేత నిరూహావస్తి జైలువెడలినప్పుడు మరియొకనిరూహావస్తిని ప్రయోగింపజనదని తెలిసెడి.)

నిరూహావస్తిసమ్యగ్యోగాదులు, సమ్యగ్యోగమునపలక్ష్యము

మూ. విరిక్తవచ్చ యోగాదీన్ విద్యాత్ యోగేతు భోజయేత్,
క్రోష్ణేన వారిణా స్నాతం ధన్వమాంసరసోదనమ్,

వ్యా. నిరూహావస్తియందు సమ్యగ్యోగ-అతియోగ-అయోగములను విశేచనము నందుచెప్పిన సమ్యగ్యోగాదులవలె నెరుంగునది. మరియు నిరూహావస్తి సమ్యగ్యోగమున రోగిని సుఖోష్ణమైనవేడినీళ్లతో స్నానముచేయించి, తేలికయైన జాంగలమాంసరసముతో నన్నము తినిపించవలెను.

నిరూహావస్త్యనంతరము ఉష్ణోదకస్నానగుణము

మూ. వికారాయే నిరూహస్య భవన్తి ప్రచలైర్మలైః. ౫౧౧
తే సుఖోష్ణామ్బుసిక్తస్య యాన్తి భుక్తవతశ్శమమ్,

వ్యా. నిరూహావస్తియందు స్వస్థానముండి చలించినవాతాదిదోషములచే గల్గు వికారములు సుఖోష్ణమైనవేడినీళ్లలో స్నానముచేసి పథ్యముగ నాహారమును భుజించినచో నట్టివికారములు శాంతినొందును. (కావున నిరూహావస్తి సమ్యగ్యోగమునందు సుఖోష్ణజలమున స్నానముచేసి హితముగ భుజించుట ముఖ్యకర్తవ్యము).

న్యూనాధికవస్తి ప్రయోగజనితోపద్రవములు

మూ. కుర్వతో వేగసంరోధం పీడితో వాతికూత్రయా. ౫౧౨
అస్నిగ్ధలవణోష్ణో వా వస్తిరల్పోఽల్పభేషజః,
మృదుర్వామారుతో నోర్ధ్వం విక్షిప్తో ముఖనాసికాత్. ౫౧౩
నిరేతి మూర్ఛాహృల్లాస తృడ్డాహాదీన్ ప్రవర్తయన్.

వ్యా. మలమూత్రవాతాదివేగముల నడ్డగించువానికి వస్తికర్మను ప్రయోగించినను, లేక వస్తికర్మమును అధికముగ జేసినను, స్నేహమును లవణమును జేర్చక ఉష్ణవీర్యములగు నౌషధములజేర్చి వస్తి నుపయోగించినను, స్వల్పప్రమాణముగ నౌషధమును జేర్చి యైనను అల్పవీర్యమైన యౌషధమును జేర్చి ప్రయోగించినను, మృదువైనవస్తిని ప్రయోగించినను, ఆవస్థౌషధములు ప్రకుపితవాతము ఊర్ధ్వభాగమున వ్యాపింపజేసి మూర్ఛ, హృల్లాసము, ఉష్ణ, సర్వాంగతాపము మున్నగు నుపద్రవములుగల్గించి నోటినుండియు ముక్కులనుండియు బైటపడలును.

క్యూనాధికనస్యాదిజనితోపద్రవోపచారములు

ఉ॥ మూర్ధ్నాధికనస్యం దిగ్ధస్యాస్య సిధ్మచ్ఛీతామ్బునాముఖమ్. ౫౧౪
వ్యజేదాక్లమనాశాం ప్రాణాయామం చకారయేత్,
పక్వపారోగ్వధంరాజ్యాశ్చైరుష్ణైరధోముఖమ్. ౫౧౫
ద్వేషాన్మిష్యధుస్వేహ ఛీషయే ద్వాగ్నిదంప్రిభిః,
శిస్త్రీలాక్షాగదప్రాయైః వస్తిరేతి తథా హ్యాధః. ౫౧౬
పాణినా స్త్రోర్గళాపీడం కుర్యాన్మ్రియతే యథా,

వ్యా. రోగికి వస్తికర్మను విధిప్రకారముగాక వ్యత్యస్తముగ నుపయోగించినచో మూర్ఛవికారము కల్గును. ఆట్టిసమయమున వానిముఖముపై చల్లనినీళ్లను చల్లవలెను. బడబిక శమించునంతవరకును విసన కొల్లు గాలిని నగిరు. వానిని ప్రాణాయామముచేసి శ్వాస బంధనమొనర్చునట్లు చేయవలెను.అనుచితులను నిస్సహాయులగునట్లు కాచి యాచితులతో వానిదుమునందును, ప్రక్కలయందు, కడుపుపైకును మెలమెల్లగ క్రిందికిదిగజార చరమవలెను. మరియు వానిని బోరగిలపండుబెట్టి వానిపెద్రుకలనుబట్టి పైకెత్తి విదిరించవలెను. సర్పములు, ఘోరలుంగలస్త్రీరజాతువులు, ఆయుధములు, కొరవి, రాజభటులు మొదలగు వానిని జూపి భయపరుపవలెను. ఇట్లు చేసినచో శరీరమున పైభాగములోనిచేరిన నిగూఢవ స్యౌషధము క్రిందికి దిగజారును. మరియు వానికి ప్రాణమున కపాయములేకుండ చేతితో కంఠమును బిగబట్టవలెను. లేక వస్త్రముచేనైనను కంఠమును కట్టవలెను.

ఇట్లుచేసినచో ప్రాణోదానవాతము లడ్డగింపబడుటంజేసి అపానవాతము తనమార్గ మున సంచరించుచు పైభాగమును జెందియుండు వస్త్యౌషధమును క్రిందిభాగమునకు తీసుకొనిరాగలదని భావము. ఈవిషయమున వాగ్భటాచార్యులిట్లు వ్రాసిరి:—

"ప్రాణోదానసిరా ధ్మాద్దుప్రసిద్ధతరాయనాః, అపానాః భవనో వస్తిం తమాశ్వేవాకర్షతి"

మాధుతైలికాదివస్తులు

మూ. నారీణాం సుకుమారాణాం రాజ్ఞాం స్థవిరబాలయోః. ౫౧౭
దోషసంశోధనం బల్యం వర్ణకృన్మాధుతైలికమ్,
దోషఘ్నోయాపనస్సిద్ధః వస్తి రుత్తరసంజ్ఞకః. ౫౧౮
మృదుత్వాత్పాదహీనత్వాత్ కృత్స్నవిధిసేవనాత్,
ఏకవస్తి ప్రణాయిత్వాత్ సిద్ధవస్తిష్వనుస్మృతా. ౫౧౯
ఫలం చ విపులం దృష్ట్వా వ్యపదామప్యసమ్భవః,
యోజ్యస్తతస్సుఖేనైవ నిరూహాక్రమమిచ్ఛతా. ౫౨౦

వ్యా. స్త్రీలకును, సుకుమారశరీరులకును, ప్రభువులకును, ముసలివాండ్రకును, బాలురకును, మాధుతైలికవస్తి ఉపయోగించవలెను. ఇయ్యది దోషములను శోధించును. బలమును శరీరకాంతిని కర్గించును. మరియు యాపనవస్తి దోషహరమైయుండును. సిద్ధవస్తియు ఉత్తరవస్తియు దోషహరములై యుండును. మరియు మాధుతైలము, యాపనము, సిద్ధవస్తి, ఉత్తరవస్తు అను సీసాల్గువస్తువులు, మృదుత్వము కల్గియుండుటచేతను, పాదాంశము తక్కువగా నుండుటచేతను, వస్తివిధానమునాశ్రయించి యనుసరింపక యాచరించుటవలనను, ఒకటేవస్తిని ప్రయోగించుటచేతను పథ్యనియమము విశేషముగ లేదు. వైజేప్పినమృదుత్వాదిగుణములు కల్గియున్నను ఆట్టివస్తిప్రయోగమువలన ఫలమధికముగ నుండును. వస్తివ్యాపత్తులు కల్గవు. కావున బలముకోరువారు వైజేప్పినవస్తులను సుఖముగ నుపయోగింపవచ్చును.

మరియు మాధుతైలికవస్తిలక్షణమును ప్రాచీనాచార్యులిట్లు నుడివిరి:—"యస్మాన్మధు చ తైలం చ ప్రాధాన్యేనాతివర్తతే, మాధుతైలిక ఇత్యేషః విజ్ఞేయోవస్తిచింతకైః." ఈవస్తియందు తేనెయు నువ్వులనూనెయు ప్రధానద్రవ్యములుగ నుండుటంజేసియియ్యది మాధుతైలిక మని చెప్పబడు నని భావము.

మరియు సిద్ధవస్తిలక్షణ సుశ్రుతులచే నిట్లుచెప్పబడినది:—"యస్మిన్ యస్మే యథా వస్తౌ ద్రవ్యా సిద్ధిః ప్రకీర్తితా, సిద్ధవస్తిరితి ఖ్యాతి మునిభిస్సర్వదర్శిభిః." ఏవస్తిని ప్రయోగించినచో శరీరమునకు బలమును, పుష్టియు, సుఖాదులను కల్గునోయయ్యది సిద్ధవస్తి యని భావము. ఈలక్షణముచేత వైజేప్పిన నాల్గువస్తువులును సిద్ధవస్తు లని తెలిసెడి.

మాధుతైలికవస్తిప్రయోగము

మూ. మధు తైలే సమే కృష్ణా సైన్ధవో ద్విపిచుర్బిడమ్ (మిసిఁ),

వీరణ్మూలక్వాథేన నిరూహో మాధుతైలికః. ౫౨౧
రసాయనం ప్రమేహఘ్నః క్రిమిగుల్మాన్త్సవృద్ధినుత్,
సయష్టి మధుకైర్బలః చక్షుష్యోరక్తపిత్తజిత్. ౫౨౨

వ్యా. తేనెయు, నువ్వులనూనెయు సమభాగంబులు. సైంధవలవణము ఒకకర్షము, సదాహవిర్వలు రెండు కర్షలు వీని కల్కమును పూర్వోక్తకషాయములో కలిపి నిరూహవస్తి నుపయోగించిన నపస్మారము, ప్రమేహము, క్రిమి రోగము, గుల్మము, అండవృద్ధిని హరించుచుండు. పైన చెప్పినకషాయములో అతిమధురమును చేర్చి ప్రయోగించినయెడ కన్నులకు మిక్కిలి హితముగ నుండును. రక్తపిత్తమును హరించును.

చాలహారప్రసృతవస్తి

మూ. క్షీరద్విప్రసృతే ద్వౌ తు మధుతైలఘృతాత్త్రయః,
ఖజేన మథితోవస్తిః వాతసూత్ర బలవర్ణకృత్. ౫౨౩

వ్యా. ఆవుపాలు రెండుప్రసృతము (నాల్గుపలము)లు, తేనె, నువ్వులనూనె, ఆవునెయ్యి ఈమూడును చేరి మూడుప్రసృతములు (అనగా ప్రత్యేకము రెండేసిపలములు) వీనినన్నిటిని ఒకటిగ జేర్చి కవ్వముతో చిలికి వస్తిప్రయోగము చేసిన వాతరోగములను హరించి శరీరబలమును కాంతిని కల్గించును.

ఉత్తరవస్తిప్రయోగమున కర్హులు

మూ. వస్త్రో రోగేషు నారీణాం యోనిగర్భాశయేషుచ,
ద్విత్రాస్థాపనశుద్ధేభ్యో విధాత్యవ్వస్తి ముత్తమమ్. ౫౨౪

వ్యా. స్త్రీలకును పురుషులకును వస్తి ము ప్రవృత్తిత్రిలింగోద్భవనిరోగములయందును, స్త్రీలకు యోనియందును గర్భాశయమునందు కల్గురోగములయందును, అట్టిస్త్రీపురుషులకు తొలుత రెండుమూడు ఆస్థాపనవస్తులచే శోధనముచేసి పిమ్మట ఉత్తరవస్తిని ప్రయోగించవలెను. (గుదమునకంటె నుత్తరమార్గమున ప్రయోగింపబడుటవలన ఉత్తరవస్తి యని యియ్యది చెప్పబడును.)

ఉత్తరవస్తిద్రవప్రమాణము

మూ. తస్య శుద్ధిః ప్రకుర్వ్యోవా మాత్రాస్యస్నేహవస్తివత్,

వ్యా. ఉత్తరవస్త్యౌషధమనందు స్నేహద్రవ్యమును శుద్ధిప్రమాణమునైనను ప్రకుంచప్రమాణమునైనను స్నేహవస్తివలె జేర్పవలయును.

వస్త్యౌషధము బైటపెడలనిచో చికిత్స

మూ. అవిసృతాపేషణం చ వస్తి ద్వారే ప్రవేశయేత్. ౫౨౫

పీడయే ద్వాపస్థోనాభేః నిబద్ధో త్తరవస్తినా,
ఆరగ్వధస్యపత్రేషు నిర్గుండ్వాస్స్వరసేనచ. ౫౨౬
కుర్యాద్గోమూత్రపిష్టేషు వస్తిం చాపి ససైంధవైః,
ముద్గైలాస్నాపై స్తుల్యా ప్రవిభజ్యాయాంసిచ. ౫౨౭
నాస్యైగ గమనార్థ యా కాసి వస్థ ళ్ళా కియా,
అగాధూమంబృహ తీ పిప్పలీ ఘట్ట ఫలైః. ౫౨౮
కృతాం వా శుక్తిపాత్రాస్తు ఆవపైస్సపానాగరైః,
వస్తి దోహోఽపరం వస్తుయష్టిక్వాథయుతం మధు. ౫౨౯
తీరవృతిగపాయోవాతీరంవాధృశ (ప్రీతిమ్),

వ్యా. ఉత్తరవస్తిని ప్రయోగించినపుడు వస్త్యాషధము నియతకాలమునకు బైట పడలగన్నయెడ పీమనిశలాకను వస్తిమూత్రద్వారమున ప్రవేశపెట్టవలెను. లేక రోగి యొక్క బొడ్డుకు క్రిందిభాగమున తితో ఒసకింపలెను. మరియు ఆముసిలుటాకులను వాని రసమును సైనను గోమూత్రమునైనను శుద్ధముచేసి అందు సైంధవలవణమును కలిపి మరల ఉత్తరవస్తిని యవలెను. మరియు వస్త్యంత్రమయొక్కరంధ్రమును పెసరిగింజ దూరునంతైనను, పీలకిగింజదూరిన తైనను ఆవగింజదూరునంతైనను బిగిమిని కల్గియుండ వలెను. అట్టిబిగిమిని యోభేదమునుబట్టి యిపచెయోగింపవగియుండును. అట్టిరంధ్రముల నుండి వస్త్యాషధము పెడిలుటకై శలాకను ప్రయోగింపదగును. మరియు కరిదూపము, వాకుడు, పప్పుల్, వ్రంగకాయ, సైంధవలవణము, పీసిసన్నిటిని శుక్తిప్రమాణముచేర్చి శుంఠినిగూర్చి నూరి వస్తి ప్రయోగము చయివలెను. మరియు వస్త్యాషధము పెడలినమ్మట బాధకర్గినచో లతిమధురముకషాయమున లేనైనైనను, అన్ని మొదలగుతీరవృక్షకషా యముసైనను. తీరమునైనను ప్రయోగింపవలెను.

ఉత్తరవస్తిసాధ్యరోగములు

మూ శుక్రం తూష్ణం శోణితం చాజ్ఞానానాం పుష్పోద్రేకం తస్య నాశం చ కష్టమ్, మూత్రాఘాతం మూత్రదోషప్రవృద్ధం యోని వ్యాధిం సంస్థితం చాపరాయ. ౫౩౦
శుక్రోచ్ఛ్వాసం శర్కరామశ్మరీంచ శూలం వస్తే వక్షణౌ మేహనేచ, ఘోరానన్యాన్వస్తిజాంశ్చాపిరోగాన్ హిత్వామేహాన్ ఉత్తరం హన్తివస్తిః. ౫౩౧

వ్యా. పురుషులకు శుక్రంబును స్త్రీలకు శోణితంబును ఈరెంటియందుకల్గిన ఉష్ణమును, స్త్రీలకు కల్గినఆర్తవరక్తాధికస్రావమును, అట్టియార్తవనాశమును, మూత్రదోష ముచే వృద్ధినొందిన మూత్రాఘాతమును, స్త్రీలకు యోనిలో సంభవించెడివ్యాధులను, శుక్ర శోషమును, మూత్రశర్కరను, అశ్మరీరోగమును మూత్రాశయమునందును గజ్జలయిందును మేఢ్రమునందును కల్గినశూలను వీసనస్నిటిని ఉత్తరవస్తి హరించును. మరియు ప్రమేహ ములుతక్క తక్కినవస్తి జనిత్రప్రకారవ్యాధులనన్నిటిని కూడ ఉత్తరవస్తి హరించును.

నస్యవిధి, నస్యార్హరోగములు

మూ. ఊర్ధ్వజత్రువికారేషు విశేషాన్నస్యమిష్యతే,
నాసాపిశిరసోద్వారం తేన తద్వ్యాప్యహన్తితాన్. ౫౩౨

వ్యా. మెడకొండనులకు పైభాగమున జనించురోగముల కన్నిటికిని విశేషముగ నస్యము నుపయోగించవలెను. నాసిక శిరస్సుకు ద్వారము నుండునుకావున నాసారంధ్ర ములనుండి యుపయోగింపబడిన చూర్ణతైలాదులు నాసారంధ్రములనుండి లోభాగమున చెవులు భ్రూమధ్యము కన్నులు నెఱము శిరస్సు ముఖము మొదలగువానియందు ప్రవే శించి శిరమున వ్యాపించి వానియందు జనించురోగములను పోగొట్టును.

విరేచనస్నేహోపయోగవిషయములు

మూ. విరేచనం శిరశ్శూలజాడ్యస్వప్నగళామయే,
శోఫగణ్డకృమిగ్రన్థి కుష్ఠాపస్మారపీనసే. ౫౩౩
కల్కాద్యైర్నవపీడస్తు తిక్తైర్మూర్ధ్నివిరేచనః,
స్థానం విరేచనశ్యూనః .....

వ్యా. (విరేచనము, బృంహణము, శమనము నని నస్యము మూడువిధములు.) అందు విరేచననస్యమును తలనొప్పి, జడత్వము, స్వప్నము, కంఠరోగములు, శోఫ, గండ రోగము, కృమిరోగము, గ్రంథి, కుష్ఠము, అపస్మారము, పడిసెము వీనియందు విశేషముగ విరేచననస్యము నుపయోగించునది.

స్నేహద్రవ్యము లేక తీక్ష్ణద్రవ్యములయొక్క కల్కాదులనేకనే నాసారంధ్రముల నుండి దోషముల వెడలింపజేసిన నయ్యది అవపీడన మను శిరోవిరేచననస్య మగును.

మరియు మిరియములు మున్నగువానిని చూర్ణముచేసి యాచూర్ణమును నాసా రంధ్రములనుండి పీల్చి దోషమును వెడలించిన నయ్యది ధ్మానమను శిరోవిరేచన నస్యము.

విరేచననస్యోపయోగక్రమము

మూ. .....యుఞ్జ్యాత్తం ముఖవాయునా. ౫౩౪

షడఙ్గులద్విముఖయా నాడ్యా భేషజగర్భయా,
సహా భూరితరం దోషం చూర్ణ త్వాదపకర్షతి. ౫౩౫

వ్యా. ఆరంగుళములనిడుపును ఊర్ధ్వాధోభాగములయందు రంధ్రములును లోపల త్రికటుకములు మున్నగు ఔషధములచూర్ణముచే నిండింపబడినగొట్టముచేత నాచూర్ణమును ముఖవాతముపలన నాకర్షించి లోన ప్రవేశింపజేయవలెను. అట్టిచూర్ణము లోపల నుండు అనేకదోషములను పైలుపరచును. ఇత్తెరంగుననే కల్కక్వాథాలనూడ గొట్టముచే లోపలికి ప్రవేశింపజేయవలెను. (లోపలిదోషముల పెడలించుటుకేసి యియ్యది విరేచనస్య మన బడును).

బృంహణనస్యోపకారోపయోగవిషయములు

మూ. బృంహణం వాతజే శూలే సూర్యావర్తే స్వరక్షయే,
నాసాస్య శోషవాన్తర్జే కృచ్ఛ్రనిద్రోద్భేదపీనసకే. ౫౩౬

వ్యా. వాతప్రకోపమున కర్ణశూల, సూర్యావర్తమునుశిరోరోగము, స్వరము క్షీణమైయుండుట, నాసారంధ్రములును నోరును ప్రసన్నము లేక యుండుట, నోట మాట పెడలక బద్ధగించుట, కన్నులచెరిచుటకు కష్టముగ నుండుట, అతినిద్రాహానక మనువాతరోగము, ఈరోగము లన్నిటియందును బృంహణనస్యము నుపయోగింపనగును.

బృంహణనస్యకల్పనము

మూ. బృంహణం ధన్వమాంసోష్ణరసాఽస్యక్షపురైరపి,

వ్యా. జాంగలపశుమనఐట్టిన మాంసపులమాంసరసముచేతను, వానిరక్తముచేతను, చెట్ల జిగురు తను బృంహణనస్యము, తీక్ష్ణగుణములేని స్నేహద్రవ్యములచేతను బృంహణనస్యమును కల్పింపవలెను.

శమననస్యోపయోగవిషయములు

మూ. శమనం నీలికావ్యఙ్గకేశదోషాక్షిరాజిషు, ౫౩౭

వ్యా. శమననస్యమును నీలిక, వ్యంగము, కేశదోషము, కన్నులయందు రేఖలు ఏర్పడుట, శిరస్సున్నగువ్యాధులయందు శమననస్యము నుపయోగింపనగును.

మరియు తీక్ష్ణగుణరహితములగు ఘృతాదిస్నేహములచేతను మాంసాదులచేతను క్షీరముచేతను జలముచేతను శమననస్యమును కల్పించవలెను. ఈవిషయమును వాగ్భటాచార్యులు "శమనం యోజయేత్స్నేహైః క్షీరేణ చ జలేన చ" అనువాక్యముచే చెప్పిరి.

శమననస్యోపకల్పనము

మూ. యథా స్వం యోగికస్నేహైః యథాస్వంచ ప్రసాధితైః,

వ్యా. ఆయూదోషములకు అనుగుణములై స్నేహాదులను కర్తవ్యోగానుగుణముగ సంస్కరించి శమనవస్తి నుపయోగింపనగును.

మర్మప్రతిమర్మసస్యస్నేహమాత్రాభేదములు

మూ. మర్మశ్చ ప్రతిమర్మశ్చ ద్వ్యాథాస్నేహోఽత్రమాత్రయా. ౫౩౮
ప్రదేశేనాఙ్గులీ చర్మస్నాయ్వన్నస్నసముద్భవాత్,
యామత్పతత్యసౌబిన్దుః ఉత్తమాద్యా ఇతి క్రమేణ తే. ౫౩౯
మర్మస్నోస్కృష్టమధ్యోక్తా మాత్రాస్తా వీచ క్రమాత్,
బిన్దు ద్వయోనాః కల్కాదేః.....

వ్యా. పైజెప్పిననస్యభేదములయందు స్నేహముయొక్క మాత్రాభేదముచే మర్మమనియు, ప్రతిమర్మమనియు రెండువిధములు. మఱియు ఔషధముతో బొటనవ్రేలికి ప్రక్కవ్రేలిని రెండుగణుపులవరకు లోపల ముణుంగునటుల ప్రవేశింపజేసి ఆవ్రేలితో బొటనవ్రేలినిజేర్చి యెత్తినయెడల సెంతయౌషధమువచ్చునో ఆయది బిందువనబడును. అట్టిబిందువులు పదియైనచో మర్మనస్యమునకు ఉత్తమమాత్ర యనియు, ఎనిమిదిబిందువులైనచో మధ్యమమాత్ర యనియు, ఆరుబిందువులైనచో అధమమాత్ర యనియు సెఱుంగునది. మఱియు పైజెప్పినఉత్తమ-మధ్యమ-అధమమాత్రలకు వేరువేరుగ నిర్ణయించినబిందుపరిమాణములలో రెండేసిక్కువజేసి కల్కస్వరసాదులకు ఉత్తమమధ్యమఅధమమాత్రల కల్పించునది. (కల్కస్వరసాదులకు ఎనిమిదిబిందువులైనచో నుత్తమమాత్ర యనియు, ఆరుబిందువులైనచో మధ్యమమాత్ర యనియు, నాలుగుబిందువులైనచో నధమమాత్ర యనియు భావము.)

నస్యకర్తానర్హులు

మూ. .....యోజయేన్నతు నావనమ్. ౫౪౦
తోయమద్యగరస్నేహ పీతానాం పాతుమిచ్ఛతామ్,
భుక్తభక్తశిరస్స్నాతా స్నాతుకామస్రుతాసృజామ్. ౫౪౧
నవపీనసవేగార్త సూతికాశ్వాసకాసినామ్,
శుద్ధానాం దత్తవస్తీనాం తథా నార్తవదుర్ధినే. ౫౪౨
అన్యత్రా త్యయికాద్వ్యాధేః.....

వ్యా. ఉదకమును మద్యమును స్నేహమును విషమును త్రాగినవారికిని, పీనిని త్రాగనిచ్చగొనినవారికిని, అన్నమును భుంజించినవారికిని, శరీరస్నానముచేసినవారికిని, శిరస్స్నానముచేయ నిచ్చగొనినవారికిని, రక్తమోచనముచేసికొనినవారికిని, స్త్రీత్వగ పడిసెముపట్టిన

వారికిని, మలమూత్రవాతములవేగమునకే బీడితులకును, బాలితరాలికిని, శ్వాసకాసరోగ పీడితులకును, వమనవిరేచనములచే శోధనచికిత్సనొందిన వారికిని, వస్తికర్మచేసికొనినవారికిని నస్యకర్మను జేయదగదు. మఱియు పన్నబుతువుగాక తక్కినబుతువులయందు మేఘము లావరించియున్నపుడును నస్యకర్మ చేయింపజనదు. మఱియు నస్యకర్మచేతనే నివర్తింపదగిన రోగములు సంభవించినపుడు పైజెప్పననిషిద్ధలకును నిషిద్ధకాలమునందును నస్యకర్మ అవశ్యముగ జేయవచ్చును.

నస్యప్రయోగకాలనిర్ణయము

మూ. .....అథ నశ్యం ప్రయోజయేత్,
శ్లేష్మణి మధ్యాహ్నే పిత్తే సాయం నిశోశ్చలే. ౫౪3
స్వస్థవృత్తేతు వూర్వాహ్ణో శరత్కాలవసన్తయోః,
శీతే మధ్యన్దినేగ్రీష్మే సాయం వర్షాసుసాతపే. ౫౪౪
వాతాభిభూతేశిరసి హిక్కాయామపతానకే,
మన్యాస్తమ్భేస్వరభ్రంశే సాయంప్రాతర్దినేదినే. ౫౪౫

వ్యా. శ్లేష్మవ్యాధులయందు ప్రాతఃకాలమునను, పిత్తరోగములయందు మధ్యాహ్నకాలమునను, వాతరోగములయందు సాయంకాలమునను రాత్రికాలమునను నస్యమును ప్రయోగించవలెను. మఱియు రోగములు లేక స్వస్థవృత్తమున నుండువానికి శరదృతసంతబుతువులలో ప్రాతఃకాలమునందును, హేమంతశిశిరబుతువులలో మధ్యాహ్నకాలమునందును, గ్రీష్మబుతువులో సాయంకాలమునందును, వన్నబుతువులో సూర్యుడు లేకుండ మేఘము లావరించియున్నపుడును నస్యప్రయోగము చేయవలెను. మఱియు శిరమున వాతరోగము సంభవించినవానికిని, ఎక్కిళ్ళు అపతానకము మన్యాస్తంభము స్వరభ్రంశము అను నీరోగములచే బాధింపబడినవారికిని ప్రతిదినమున సాయింప్రాతఃకాలములు రెంటియందును నస్యప్రయోగము చేయవలెను.

మఱియు పైజెప్పినవానికంటె నితరరోగములయందు ఒకదినముమార్చి మఱియొక దినము ఉదయసాయంకాలములురెండిటియందును నస్యమును ప్రయోగించవలెను. ఇత్తెఱంగున నేడుదినములవరకు నస్యప్రయోగము చేయనగునుకాని అంతకుపై దీర్ఘకాలము ప్రయోగింపదగదు. ఈవిషయమును వాగ్భటాచార్యు లిట్లు చెప్పిరి:—"ఏకాహాంతర మన్యత్ర సప్తాహాంచ తదాచరేత్."

నస్యమును ప్రయోగించుక్రమము

మూ. స్నిగ్ధస్విన్నోత్తమాఙ్గస్య ప్రాక్కృతావశ్యకస్యచ,

నివాశశ్చాశ్వకర్ణస్య భగ్నాస్థ్నాం స్నేహనేత్యుపాః. ౫౮౬
అథోక్తాన్యజదేహాన్ స్నేహాన్ సాధారణాన్ ప్రసాధనే,
కణ్ఠోష్ఠ స్నేతపాదస్య క్షిప్తస్నేహాపనం హితే. ౫౮౭
నాసాపుటం పిధాయైకం పర్యాయేణ నిషేచయేత్,
ఊష్మామ్బుతప్తం శ్లేషజ్ఞం ప్రణీడ్యాపిబనాథవా. ౫౮౮

వ్యా. నస్యకర్మచేయదలచినవానికి తొలుత శిరస్సుకు స్నేహకర్మను పిమ్మట స్వేదకర్మను చేయించి; నిశ్యము ఆవశ్యకముగ నెరవేర్చదగిన మలమూత్రవిసర్జనదంతధావనాదికృత్యములజేయించి, వానిని గాలిలేనిప్రదేశమున నమర్చియుండుశయ్యపై పరుండ నియమించి, వానిమెడకొంకులకు వైభాగమున మరల చెమటపుట్టించి, పిదప వంకరటింకరగాక చక్కగనుండునట్లు వెలికిల బరుండ నియమించి, కాళ్లుమాత్రము కొంచెము ఎత్తుగనుండునట్లు కాళ్లక్రింద తలగడపెట్టి, తలమాత్రము కొంచెము వెనుకప్రక్కకు వంగునట్లునిచి, ఒకముక్కురంధ్రమును మూసి, వేడినీటియావిరిచే కొంచెము వైచ్ఛనైనయౌషధమును ముందుచెప్పినగొట్రముచేతనైనను ప్రత్తిచేతనైనను నాసారంధ్రమున లోనికిప్రవేశించునట్లు విడువవలెను. పిమ్మట నాసాసారంధ్రమును మూసి రెండవనాసారంధ్రమున వైభేప్పినరీతిగనే యౌషధమును ప్రయోగింపవలెను. (ఈవిషయమునే 'పర్యాయేణ నిషేచయేత్" అని మూలమున చెప్పియున్నది.)

నస్యప్రయోగానంతరకృత్యము

మూ. దత్తే పాదతలస్కంధ కర్ణాదీనివిమర్దయేత్,
శనైరుచ్ఛిగ్యనిర్హేతే పార్శ్వయోరుభయోస్తతః. ౫౮౯
ఆభేషజక్షయాదేవం ద్విస్త్రిర్వానస్యమాచరేత్
మూర్ధ్నియాం శీతతోయేన సించేత్ పరిహరేత్ శిరః. ౫౯౦

వ్యా. వైభేప్పినరీతిగ నస్యప్రయోగముచేసినపిదప అరచార్లయందును, భుజములనైనను, (అరచేతులయందును) చెవులయందును, నుదుటియందును, మెడనైనను చేతితో మర్దనముచేయవలయును. పిమ్మట నోట జనించుకఫమును మెల్లగ పార్శి కఫముతో కూడి ఇరుపార్శ్వముల వెడలుకఫమును కారియుమియివలయును. వైభేప్పినక్రమముగ ఔషధము నిశ్శేషమగువరకు నుమియుచు రెండుమూడుపర్యాయములు నస్యమును ప్రయోగించవలయును. నస్యప్రయోగముచేయునపుడు మూర్ఛకలిగినచో చల్లనినీళ్లతో శిరస్సుతప్ప తక్కినయంగములను తడుపవలెను. (విరేచననస్యమును ప్రయోగించిన పిదప, దోషదేశసాత్మ్యముల ననుగుణముగ స్నేహప్రయోగము చేయవలయును.)

నస్యప్రయోగసమయమున నిషిద్ధకృత్యములు

మూ. దీనిమానే పునర్నస్యే స్నేహనోక్తే ఖరక్రియాః,
త్యజేద్వివాదప్రహసనాధ్వగమాన్ధ్యరోషితాన్నతమ్. ౫౫౧౧

వ్యా. నస్యమును ప్రయోగించునపుడు కదలుట, చీదుట, కోపపడుట, మాటలాడుట, నవ్వుట ఇవి మున్నగుకృత్యములను జేయంజనదు.

నస్యధూమాదిప్రయోగానర్హులు

మూ. నసస్యమూనసప్తాబ్దే నాతీతాశీతిపత్సరే,
నచోనాస్తాదశేధూమః కబలో నూనపంచమే. ౫౫౧౨
నశుద్ధిరూనదశమేన చాతిక్రాంతసప్తతే,

వ్యా. ఏడుసంవత్సరములవయసుకు లోబడినవానికిని, ఎనుబదివత్సరములవయసుకు పయిబడినవానికిని నస్యమును ప్రయోగింపజనదు. పదుసెనిమిదివత్సరములవయసుకు తక్కువ యయినవానికి ధూమపానముచేయుట తగదు. అయిదుసంవత్సరములు పూర్తికానివానికి కబలమును ప్రయోగింపంజనదు. పదిసంవత్సరములకు తక్కువయైనవానికిని డెబ్బదివత్సరముల వయసుమీరినవానికిని వమనవిరేచనాదిసంశోధనము చేయదగదు.

ప్రతిమర్శనస్యప్రశంస

మూ. ఆజన్మమరణం శస్తః ప్రతిమర్శస్తు వస్తివత్. ౫౫౧౩
మర్శవచ్చగుణవాన్ కుర్యాత్ సహిమీతో (నితోయ్)పసేవనాత్,
నచాత్ర యంత్రణా కాపి వ్యాపదోభ్యమర్శనదభ్యయమ్. ౫౫౧౪

వ్యా. ప్రతిమర్శమనునస్యము వస్తివలెనే పుట్టిననాటనుండి మరణాంతము నియతముగ నుపయోగింపనగును. ఇయ్యది మర్శమనునస్యమువలె సుఖోచ్ఛ్వాసాదిసుగుణములను నితోయోపసేవనమువలన గల్గించును. మఱియుం దీనస్యమున ఉష్ణోదకాద్యుపసేవనము మున్నగు పథ్యనియమములులేవు. శీతోదకాద్యుపసేవనమువలన మర్శనస్యమునందువలె నేత్రస్తబ్ధత్వాదివ్యాపత్తులు ప్రతిమర్శనస్యమునం దొకప్పుడును గల్గదు. (కావున ప్రతిమర్శనస్యము జన్మాంతరమువరకును నిరాటంకముగ నుపయోగింపదగినది యని భావము.)

ప్రతిమర్శనస్యమున కర్హులును, అనర్హులును

మూ. ప్రతిమర్శం శ్రితక్షీణబాలవృద్ధసుఖాత్మసు,
ప్రయోజ్యోఽకాలవర్షేఽపి; నత్విష్టోదుష్టపీనసే. ౫౫౧౫
మద్యపీతేఽబలశ్లోత్రే క్రిమిదోషితమూర్ధని.
తత్కృష్ణోత్క్లిష్టదోషేషు హీనమాత్రతయాపిసః. ౫౫౧౬

వ్యా. గాయములు తగిలినవానికిని, శరీరము కృశించినవానికిని బాలురకును, వృద్ధులకును, సుకుమారులకును, అకాలవర్షము కురియు సమ్మయమున వైజ్ఞానప్రతిమర్శనస్యము నుపయోగింపదగును.

మరియు నాసారోగములలో జ్ఞీనదుష్టపీనసరోగములకలవానికిని, మద్యపానము చేసినవానికిని, శిరోరంధ్రముల ప్రతిబంధముకలవానికిని, శిరమున క్రిమిరోగముకలవానికిని, స్వస్థానమునుండి చలించి వృద్ధినొందినదోషములచే పీడితునకును, ప్రతిమర్శనస్యము ప్రయోగింపంజనదు. ఈ ప్రతిమర్శనస్యము సక్కువయైనమాత్రకల్గినదిగావున దోషములు స్వస్థానమున వృద్ధినొంది చలించుచుండునపుడు వానిని మరలింప సామర్థ్యము లేకయుండును, కావున దోషచలనమున దీని నుపయోగింపందగదు.

ప్రతిమర్శప్రయోగకాలము

మూ. శీతా (నిశా) హర్ముక్తవాన్తాహర్స్వప్నాధ్వశ్రమరేతసామ్.
శిరోఽభ్యఞ్జనగణ్డూష ప్రసాధాఞ్జనమర్శసామ్. ౫౫౨
దన్తకాష్ఠస్య హాసస్య యోఽభోక్ష్యే సౌ ద్విబిన్దుకః,

వ్యా. రాత్రికాలము, పగటికాలమునొక్క ఆతపమునందును, భోజనము, వమనము, పగటినిద్ర, త్రోవనడచుట, శ్రమగల్గియుండుట, సంభోగము, శిరోఽభ్యంజనము, గండూషము, మూత్రోత్సర్జనము, అంజనము, మలపిసర్జనము, దంతధావనము, నవ్వు అను నీపనులు చేసినపెంటనే రెండుబిందువులపరిమితికల ప్రతిమర్శననస్యమును ప్రయోగింపగును.

ప్రతిమర్శపరిమాణము

మూ. ఈషదుచ్ఛ్వలనాత్స్నేహాః యావద్వక్త్రం ప్రపద్యతే. ౫౫౩
నస్యే నిషిక్తం తం విద్యాత్ ప్రతిమర్శం ప్రమాణతః,

వ్యా. స్నేహమును కొంచెముగ నుపయోగించునపుడు నాసారంధ్రములనుండి నోటితో ప్రవేశించునంతపరిమితి నుపయోగింపనగును. అట్టిప్రమాణము కల్పించి నస్యమును నాసారంధ్రములనుండి ప్రయోగించవలెను.

నస్యమునకు తైలప్రాశస్త్యము

మూ. తైలమేవచ నస్యార్థే నిత్యాభ్యాసే నశస్యతే. ౫౫౪
శిరస్యశ్లేష్మథామత్వాత్ స్నేహాః స్వస్థస్యనేతరే.

వ్యా. శిరస్సు కఫమును ప్రధానమైనస్థానము కావున నస్యమునకై నువ్వులనూనెను నిత్యముగ నుపయోగించవలెను. తక్కినస్నేహద్రవ్యములు శ్లేష్మమును వృద్ధినొందించునవి

కావున వానిని నస్యమునకై యుంపయోగింపంజనదు. (నూనెమాత్రము కఫహార మని భావము.)

నస్యాభ్యాసమున గల్గుగుణములు

మూ. ఘనోన్నత ప్రసన్నత్వక్ స్కన్ధగ్రీవాస్య వక్షసః. ౫౬౦
దృఢేన్ద్రియాస్త్వవికలాః (స్వపలితాః) భవేయుర్నస్యశీలినః,

వ్యా. వైద్యులుపబడిన నస్యములను యథోక్తముగ నభ్యాసముచేసి యుంపయోగించువారికి చర్మము గట్టిపడి ప్రసన్నతగల్గి దృఢముగ నుండును. మూపులు, కంఠము, ముఖము, రొమ్ము ఇవియన్నియు దృఢములైయుండును. చక్షురాదీంద్రియములు పటుత్వముకల్గి వానికృత్యములయందు సమర్థములై ప్రవర్తించును. పెండ్రుకలు నెరియక నలుపుకల్గి వృద్ధినొందును.

(ఇచ్చట నీవిషయము నెఱుంగునది:—స్వల్పపరిమాణముచే ప్రయోగింపబడునది ప్రతిమర్శనస్యము. కావున నిది అలస్యముగ పనిచేయును. మర్శమునస్యము అధికపరిమాణముకల్గినది కావున శీఘ్రముగ పనిచేయును. ఈమర్శమునందు అపథ్యసేవనాదులచే నుపద్రవములు కల్గును. ప్రతిమర్శము సామ్యమగుటవలన నొకప్పుడును ఉపద్రవముల గల్గింపదు. ఇఱెంటికిని యిదియే తారతమ్యము.) ఇదియే నస్యవిధి.

ధూమపానవిధి:—

ధూమపానప్రయోజనము

మూ. జత్రూర్ధ్వం కఫవాతోత్థవికారాణామజస్రనే. ౫౬౧
ఉచ్ఛేదాయచజాతానాం పిబేద్ధూమం సదాత్మవాన్,

వ్యా. మనోనిశ్చయముకల్గి హితములగు నాహారవిహారాదులసేవించుమానవుడు మెడకొంపలకు వైభాగమున కఫవాతరోగములు కల్గకుండుటకును, ఒకవేళ పొరబాటున జనించినను అయ్యవి నివర్తించుటకును ఎల్లప్పుడును ధూమమును పానముచేయవలెను.

ధూమపానభేదములు, దాని కర్తలు, అనర్హులు

మూ. స్నిగ్ధోరుధ్వస్తతీక్ష్ణశ్చ వాతే వాతకఫేకఫే. ౫౬౨
యోజ్యో నరక్తపిత్తార్తి విరిక్తోదరమేహిషు,
తిమిరోర్ధ్వానిలాక్ష్యార్తి రోహిణీదత్వస్తిషు. ౫౬౩
మత్స్యమద్యదధిక్షౌద్ర క్షీరస్నేహవిషాశిషు,
శిరసోభిహతే పాణ్డురోగే జాగరితే నిశి. ౫౬౪

వ్యా. స్నిగ్ధము, మధ్యము, తీక్ష్ణము నని ధూమము మూడు తెఱంగులనుండును. అమూటిలో స్నిగ్ధధూమమును కేవల వాతమునందును, మధ్యమధూమమును కఫముతో గూడిన వాతమునందును, తీక్ష్ణధూమమును కేవలకఫమునందును ఉపయోగింపనగును.

మరియు రక్తపిత్తము, విరేచనములైనప్పుడును, ఉదరరోగము, ప్రమేహము, తిమిరమను నేత్రరోగము, ఊర్ధ్వవాతము, కడుపుబ్బరము, రోహిణియనురోగము అను నీరోగములుకలవారు ధూమపానము (పొగపీల్చుట) జేయందగదు.

మరియు వస్తికర్మనుచేసికొనినవారును, మద్యమును మద్యమును పెరుగును పాలు లేనె స్నేహద్రవ్యములు విషము ఈద్రవ్యముల నుపయోగించుకొనినవారును, శిరస్నానం దభిభూతముకల్గినవారును, పాండురోగపీడితులును, రాత్రియందు నిదురమేల్కాంచిన వారునుకూడ ధూమమును పానముజేయందగదు.

ఇచ్చట పైజెప్పినరీతిగ వాతకఫములకుమాత్రము ధూమపానము విధించుటచే పిత్తమునకు ధూమపానము నిషిద్ధమని తెలియుంటచే రక్తపిత్తమునకూడ ధూమపానము నిషిద్ధమని యేర్పడినను ప్రత్యేకముగ రక్తపిత్తమున నిషేధించుటంజేసి, పిత్తప్రకృతికలవానికి కఫరోగము సంభవించినపుడును ధూమపానము కూడదని యేర్పడుచున్నది. లేశమాత్ర మైనను పిత్తసంబంధముకల్గినప్పుడు ధూమపానము కూడ దని ముఖ్యాభిప్రాయము.

ఆకాలధూమపానముచే గల్గుదోషములు, వానియుపచారము

మూ. రక్తపిత్తాస్రబాధిర్యత్వణ్ణూర్ధ్వమదమేహకృత్,
ధూమోఽకాలేఽతిపీతోవా; తత్ర శీతోవిధిర్హితః ॥౬౫॥

వ్యా. ఆకాలమునందును పైజెప్పినరీతిగ నిషిద్ధములైన రక్తపిత్తాదిరోగములయం దును ధూమపానముచేసినను ప్రమాణమునకంటె నధికముగ ధూమపానముచేసినను రక్త పిత్తము అంధత్వమును బధిరత్వమును దప్పిని మూర్ఛను మదము (తిక్క)ను మోహము (చిత్తనాశము)ను కలిగించును. ఆట్టియెడ ఘృతపానము నస్యము పరిషేకము మున్నగు శీతోపచారములచేయుట మిక్కిలి హితకరము.

ధూమమును విడచుక్రమము

మూ. ముఖేనైవోద్ధ్వమేద్ధూమం నాసయాదృగ్విఘాతకృత్,
ఆక్షేపమోహైః పాతవ్యో ధూమస్తు త్రిస్త్రిభిస్త్రిభిః. ॥౬౬॥

వ్యా. నాసారంధ్రములచేనైనను నోటితోనైనను పీల్చబడినపొగను నోటినుండియే బయటవెడలింపవలయునుకాని ముక్కులనుండి బయిటి వెడలింపదగదు. అటుగాక ముక్కు లనుండి వెడలించినచో కన్నులకు తిమిరరోగము మొదలగువానిచే వానికలుగును. తుదియు

ధూమపానముచేయునపుడు మూడేసిమార్లు లోపలికిపీల్చి మూడేసిమార్లు బయట వెదలిం చవలయును.

ధూమపానక్రమము

మూ. శరావసమ్పుటచ్ఛిద్రే నాడీం న్యస్యన్ముఖాద్ధూమమ్,
అష్టాఙ్గుళం వా వక్త్రేణ కాసవాఁ ధూమమాపిబేత్. ౫౬౭

వ్యా. రెండుశరావముల (మూకుళ్లను) సంపుటముగజేసి యందు ద్వారముజేసి యూరంధ్రమున పదియంగుళములైనను ఎనిమిదియంగుళములైనను పొడవుగల యొక గొట్టము నునిచి యాగొట్టమునుండి నోటితో పొగను పీల్చవలెను.

(పొగలేని నిష్పుకణములను ఒకచిన్నమూకుటిలోనునియందుస్నేహద్రవ్యముతో గూడియుండుకాసహారములగు చూర్ణము మున్నగునౌషధము నునిచి, దానిపై నొకమూ మూకుడుమూసి యామూకుళ్లసందును మూసి, వైమూకుడు మధ్యభాగమున నొకరంధ్రము చేసి యూరంధ్రమున పది లేక యెనిమిదిఅంగుళములపొడవుగల యొకగొట్టము నిమిడించి యాగొట్టమును నోట నుంచుకొని పొగను పీలువవలెను.)

ధూమపానమున గల్గుఫలము

మూ. కాసశ్వాసః పీనసోవిస్వరత్వం ఘ్రాతిర్గన్ధః పాణ్డుతాకేశదోషః,
కర్ణాస్యాక్షిస్రావకణ్డ్వాదిజాడ్యం తంద్రా హిక్కా ధూమపం నస్పృశన్తి. ౫౬౮

వ్యా. కాసము, శ్వాసము, పడిసెము, కంఠస్వరము మారియుండుట, నోటియం దును ముక్కులయందును దుర్గంధము, పాండువు, వెండ్రుకలను వర్ణముమారుట మొదలగు రోగములు, చెవులయందును నోటియందును కన్నులయందును నీరుగారుట, దురద, శూల, జడత్వము, మైకము (కునికిపాటు), ఎక్కిళ్ళు అను నీరోగములన్నియుం ధూమపానము చేయు మనుజునిచెంత నొకప్పుడును జేరవు. (ఒకవేళ పైజెప్పినవ్యాధులువచ్చినను ఈధూమ పానముచే నివర్తించును.) ఇదియే ధూమపానవిధి.

చతుర్విధధూమభేదములు, వానివినియోగము

మూ. చతుష్ప్రకారోధూమః స్నిగ్ధశ్శమనశోధనౌ,
రోపణశ్చ, త్రయస్తత్ర త్రిషు యోజ్యాశ్చలాదిషు. ౫౬౯
అన్యోవ్రణఘ్నుః.....

వ్యా. స్నిగ్ధము, శమనము, శోధనము, రోపణము నని గండూషము నాల్గులెఱం గుల నుండును. అందు స్నిగ్ధగండూషము వాతప్రకోపమునందును, శమనగండూషము పిత్త

ప్రకోపమునందును, శోధనగండూషము కఫప్రకోపమునందు, వ్రణముల మాన్పుటకై రోపణగండూషమును క్రమముగ నుపయోగింపదగును.

స్నిగ్ధాదిచతుర్విధగండూషలక్షణములు

మూ. .....స్నిగ్ధో త్ర స్వాద్వ్యమ్లలవణైస్సాధితైర్జలైః,
స్నేహైశ్చోక్తైస్సంశమన స్తిక్త కషాయ మధురౌషధైః. ౫౭౦
శోధన స్తిక్తకట్వమ్ల కటూష్ణైశ్చ రోపణః పునః,
కషాయతిక్తకైః.....

వ్యా. పైచెప్పినసాల్గండూషములలో తీపి పులుపు ఉప్పు అనురసములుగలద్రవ్యములు కలిపి స్నేహద్రవ్యముచే సిద్ధముచేయబడినది స్నిగ్ధగండూషము. చేదు, వగరు, తీపి అనురసములుకల చేదుపొట్ల వేము నేరేడు మామిడి ఇప్ప మున్నగువానికషాయము, శర్కరోదకము తేనె మున్నగుద్రవ్యములచేర్చి సిద్ధముచేయబడినది శమనగండూషము. చేదు కారము పులుపు ఉప్పు అనురసములుకలద్రవ్యములను, ఉష్ణవీర్యములగుద్రవ్యములనుగూర్చి సిద్ధముచేయబడినది శోధనగండూషము. వగరును చేదును కలయౌషధములగూర్చి సిద్ధము చేయబడినది రోపణగండూషము.

గండూషములయందు స్నేహాద్యుపయోగము

మూ. .....తత్ర స్నేహాః క్షీరం మధూదకమ్. ౫౭౧
శుక్తం మద్యం రసం మూత్రం ధాన్యామ్లంచ యథాయథమ్,
కల్కీకృత్యోక్తం పిచక్వం వా యథాస్వస్థం ప్రయోజయేత్.

వ్యా. పైచెప్పినగండూషములలో స్నేహము, క్షీరము, మధూదకము, శుక్తము, మద్యము, మాంసరసము, మూత్రము, ధాన్యామ్లము వీనిని ఆయాదోషానుగుణముగ కల్కములతోగూర్చి పక్వముచేసి శీతలముగగాని ఉష్ణముగగాని స్వర్యానుకూలముగ నుపయోగింపనగును.

గండూషమును ప్రయోగించునియమము

మూ. తన్మనస్కస్సుఖాసీనః నివాతేక్షిప్తదాతవే,
ప్రసన్నముదితస్కన్ధ కపోలోఽచలకన్ధరః. ౫౭౩
క్రమాద్వక్త్ర చతుర్భాగ త్రిభాగార్ధాంశపూరణమ్,
హీనమధ్యోత్తమాం మాత్రాం ద్రవాణాం కోలసమ్మితమ్. ౫౭౪
కల్కం వానాభ్యవహరన్ కిఞ్చిదున్నమితాననః,

వ్యా. గాలిలేక కొంచెము ఎండకల్గిన ప్రదేశమున సుఖముగ కూర్చుండి ప్రసన్నమై సంతోషముతోగూడిన స్కంధకపోలములును, నిశ్చలమైన మెడయుంకలవాడై గండూషమునందే మనస్సు నునిచి గండూషము చేయవలెను. మరియు గండూషౌషధమును నోటిలో నాలుగోభాగమును పూరించినచో హీనమాత్ర, నోటిలో మూడవభాగమును పూరించినచో మధ్యమమాత్ర, నోట సగపాలు నిండునట్లుపూరించినచో నుత్తమమాత్ర. ఈమాత్రానిర్ణయము ద్రవరూపమైనగండూషమునకు చెప్పబడినది. కల్కమైనచో కేవలపండంతపరిమితముగ నుంచుకొనునది. అట్టిద్రవరూపమగుఔషధమునైనను కల్కమునైనను మ్రింగక కొంచెముగ ముఖమును పైకెత్తి గండూషము చేయునది.

గండూషకబలపరిమాణము

మూ. అసఙ్ఘాత్యేనగణ్డూషః కరండకసపోలయోః. ౪౭౫

సఙ్ఘాత్యేతూక్తాః కబలః పర్యాయేణైవ ధారయేత్,

కఫపూర్ణస్యతాయాసాత్ స్రవద్ఘ్రాణాక్షితాతిదా. ౪౭౬

వ్యా. నోట కదలించుటకు సాధ్యముగానట్లు సుపూర్ణముగ నౌషధమునుంచుకొన్నచో గండూషమనియు, కదలించుటకు దగినట్లు ఔషధము నుంచుకొన్నయెడ కబలమనియు చెప్పబడును. ఈగండూషకబలములను పర్యాయముగ నొకటిమార్చి యొకటి నుపయోగించునది. మరియు నోరు కఫము పూర్ణమగువరకైనను, కన్నులనుండియు నాసారంధ్రములనుండియు ద్రవము వెడలునంతవరకైనను గండూషమును ధరించియుండవలెను.

దంతహర్షాదులయందు తిలకల్కాదికగండూషము

మూ. దన్తహర్షే దన్తచాలే ముఖరోగే చ వాతకే,

సుఖోష్ణమథశీతం వా తిలకల్కోదకం హితమ్. ౪౭౭

వ్యా. దంతహర్షమునందును, దంతచలనమునందును, ముఖరోగమునందును, వాతరోగమునందును, నువ్వులకల్కముచే సిద్ధమైనజలము చల్లగనైనను సుఖోష్ణముగనైనను గండూషముచేయుట చాల హితకరము.

గండూషధారణమున తైలమాంసరసోపయోగము

మూ. గణ్డూషధారణేనిత్యం తైలం మాంసరసోఽథవా,

వ్యా. గండూషధారణమును దెల్లపుడును తైలమునైనను మాంసరసమునైన నుపయోగించుట హితకరము.

కొన్నిరోగములయందు ఘృతాద్యుపయోగము

మూ. ఊషాదాహార్దితే పాకే ఓష్ఠే చాగస్తు సమ్భవే. ౪౭౮

విషక్షారాగ్నిదగ్ధేచ సర్పిర్ధార్యం పయోఽథవా,

వ్యా. మంటతాపముకలనోటిపుండునందును, ఆగంతుకకారణములచేనైన గాయము నందును, విషముచేతను క్షారముచేతను అగ్నిచేతను కాలియున్నను, నేతినైనను పాలనైనను గండూషముగ ధరించవలెను.

మాషికగండూషధారణగుణము

మూ. వైశద్యం జనయత్యాస్యే సన్ధత్తాతిముఖే వ్రణాన్.
దాహతృష్ణాప్రశమనం మధూగణ్డూషధారణమ్, ౫౭౯

వ్యా. తేనెను గండూషముగ ధరించినయెడ నోరు నిర్మలముగనుండును. నోటి వ్రణముల నార్చును. తాపమును దప్పిని శమింపజేయును.

ధాన్యామ్లగండూషగుణము

మూ. ధాన్యామ్లమాస్యవైరస్య మలదౌర్గన్ధ్యనాశనమ్.
తదేవా లవణం శీతం ముఖశోషహరం పరమ్, ౫౮౦

వ్యా. ధాన్యామ్లగండూషము నోటియొక్కఅరుచిని మాలిన్యమును దుర్గంధమును హరించును. మరియు సాధాన్యామ్లము ఉష్ణచేర్చక చల్లగ గండూషధారణముచేసినయెడ మిక్కుటముగ ముఖశోషమును (గొంతెండుటను) హరించును.

క్షారోదక-ఉష్ణోదకగండూషగుణము

మూ. ఆశుక్షారామ్బుగణ్డూషోభిన్నత్తిశ్లేష్మణశ్చయమ్.
సుఖోష్ణోదకగణ్డూషైర్జాయతే వక్త్రలాఘవమ్, ౫౮౧

వ్యా. సర్జక్షారము యవక్షారము మున్నగుక్షారములతోగూడినజలమును గండూషము చేసినచో కఫసంచయమును అతిశీఘ్రముగ హరించును. సుఖోష్ణమైనవేడినీళ్లతో గండూషముచేసిన నోరు చుల్కనై యుండును.

స్నేహగండూషధారణగుణము

మూ. ఓష్ఠస్ఫుటనపారుష్య ముఖశోషద్విజామయాః.
సమ్యక్ స్వరోపఘాతశ్చ స్నేహగణ్డూషధారణాత్, ౫౮౨

వ్యా. స్నేహద్రవ్యములను గండూషముచేసిన-చో పెదవులు పగులుటను కఱుకుదనము లేయుండుటను మాన్పును. కుత్తుకయెండుటను దంతరోగములను, కంఠస్వరముయొక్క అఘాతమును మాన్పును.

ఖదిరాదికబలగ్రహగుణము

మూ. ఖదిరక్షీరవృక్షాదిమేదామ్బుకబళగ్రహాः. ౫౮౩

అరోచకాస్య వైరస్య మలభూతిప్రసేకజిత్,

వ్యా. చండ్ర, అత్తి రావి జువ్వి అను క్షీరవృక్షములు, వెలిచండ్ర వీనినిచేర్చి కాచబడినకషాయమును కబలగ్రహముచేసినయెడ ఆరోచకమును, నోటికి రుచితెలియకుండుటను నోటిలో మాలిన్యమును, దుర్గంధమును, నోరు నీరు కారుటను మాన్పును.

పక్వదాహమున మధ్వాదికబలగ్రహము

మూ. దగ్ధవక్త్రే మధుక్షీరసితాసర్పిస్తిలోత్థైః. ౫౮౪

వ్యా. క్షారాదులచే నోరు కాలినయెడ తేనె, పాలు, చక్కెర, నువ్వులు వీనినన్నిటిని గూర్చి కబలగ్రహముచేసినచో హితకరము.

త్రివిధప్రతిసారణము, దానియుపయోగము

మూ. కల్కోరసక్రియాచూర్ణం త్రివిధం ప్రతిసారణమ్,
యుజ్యాత్తత్కఫరోగేషు గణ్డూషవిహితౌషధైః. ౫౮౫

వ్యా. కల్కము, రసక్రియ, చూర్ణము నని ప్రతిసారణము మూడుతెఱంగుల నుండును. అట్టి త్రివిధప్రతిసారణమును గండూషమునకు జెప్పినయౌషధములచే సిద్ధము చేసి కఫరోగములయం దుపయోగింపనగును.

ఇచ్చట జలము మున్నగుద్రవములనుజేర్చి నూరబడినది కల్కమనియు, తేనె మున్నగువానిగూర్చి ద్రవరూపముగ జేయబడినది రసక్రియయనియు, పొడిగాచేయబడినది చూర్ణమనియు మూడిటికిని భేదము నెరుంగునది. మరియు "గణ్డూషవిహితౌషధైః" అని సామాన్యముగ జెప్పినను, ప్రతిసారణము కఫహరము కావున కఫహరశోధనగండూషమునకు జెప్పిన యౌషధములగూర్చి ప్రతిసారణముచేయవలె నని యెఱుంగునది.

త్రివిధముఖాలేపము, వానిపరిమాణము

మూ. ముఖాలేపస్త్రిధాదోషవిషఘ్నోవర్ణకృచ్ఛసః,
ఉష్ణో వాతకఫేశస్తశ్శేషే స్వత్యుశీతలః. ౫౮౬
త్రిప్రమాణశ్చతుర్భాగత్రిభాగార్ధాంగుళోన్నతః,

వ్యా. దోషహరము, విషహరము, వర్ణకరము నని ముఖాలేపము మూడువిధములు. వాతకఫరోగములయందు ఉష్ణముగనుండు ముఖాలేపము హితకరము. పిత్తరోగమునందును, వాతపిత్తరోగమునందును, విషమునందును, మిక్కిలి శీతలమైన ముఖాలేపము, హితకరము. మరియు పైజెప్పిన మూడువిధములగు ముఖాలేపములు వరుసగ అంగుళములో నాల్గవవంతును, మూడవవంతును, అర్ధభాగంబును ఘనముకల్గియుండవలెను. (దోషహరముఖాలేపము కాలంగుళప్రమాణము దళముగను, విషహరముఖాలేపము అంగుళ

ములో మూడవవంతుప్రమాణము దళముగను, వర్ణీకరముఖాలేపము అర్ధాంగుళపరిమాణము దళముగను ఉండవలెనని భావము).

ముఖాలేపధారణక్రమము

మూ. అక్షుష్కస్య స్థితిస్తస్య శుష్కోదూమయతిచ్ఛవిమ్. ౫౮౭
తమార్ద్రయిత్వాషనయేత్ తదన్యేఽభ్యఙ్గమాచరేత్,

వ్యా. పైజెప్పిన ముఖాలేపములను ఎండక తడిగనే యుండునంతవరకు నుంచుట ప్రశస్తము. ఆటుగాక యెండిపుచో చర్మమును ముఖకాంతిని చెరచును; కావున నొకవేళ ముఖాలేపము ఎండినను దానిని నీళ్లచే తడిపి విడదీసినపిమ్మట నభ్యంగనము చేయవలెను.

పీనసాదులయందు ముఖాలేపనిషేధము

మూ. నయోజ్యాః పీనసేఽజీర్ణే దత్తనస్యే హానుగ్రహే. ౫౮౮
ఆరోచకే జాగరితే.....

వ్యా. పడిసెముపట్టినపుడును, ఆజీర్ణరోగమునందును, నస్యప్రయోగము చేసినప్పుడును, హనుగ్రహరోగమునందును, ఆరోచకమునందును, నిదుర మేల్కాంచినప్పుడును పైజెప్పినముఖాలేపము నుపయోగింపంజనదు.

ముఖాలేపసేవనఫలము, దానగల్లుగుణము

మూ. .....స చ హాస్తి సుయోజితః,
అకాలపలితవ్యఙ్గ వలీతిమిరనీలికాః. ౫౮౯
ముఖాలేపనశీలానాం దృఢం భవతి దర్శనమ్,
వదనం చాధిరూఢానాం శ్లక్ష్ణం తామరసోపమమ్. ౫౯౦

వ్యా. విధిప్రకారము చయబడినముఖాలేపము అకాలమునగల్గుపలితము (వెండ్రుకలు సొరయుటను), మంగుమ, ముసలితనమున ఒడలిపైగల్గుమడతలను, తిమిర మను నేత్రరోగమును, నీలిక మను రోగమును హరించును.

మరియు ముఖాలేపనమును నియతముగ నలవాటుచేసినచో కనుచూపు దృఢముగ నుండును. ముఖము వాడక మృదువై తామరపువ్వువలె కాంతియుక్తమైయుండును.

శిరస్సున నుపయోగింపదగినచతుర్విధతైలములు

మూ. అభ్యఙ్గ నేక పిచవః వస్తిశ్చేతి చతుర్విధమ్,
మూర్ధ్నితైలం బలాగుణ తద్విద్యాదుత్తరోత్తరమ్. ౫౯౧

వ్యా. శిరమున నుపయోగింపదగినతైలములు అభ్యంగమనియం, నేకమనియం, పిచుమనియం, వస్తి యనియు నాల్గుతెరంగులు. ఈనాల్గిటిలో క్రమముగ నుత్తరోత్తరము

(అభ్యంగమునకన్న పేకంబును, పేకమునకన్న పిచువును, దానికన్న వస్తియం) గుణాధికముగ నుండును. (ఇచ్చట శిరముపై తైలము నుంచి మర్దనముచేయుట యభ్యంగ మనియం, శిరస్సుపై తైలమును ధారగా విడచుట పేకమనియం, ప్రత్తినైనను గుడ్డముక్కనైనను తైలమున దడపి శిరస్సుపైనుంచుట పిచు పనియం, క్రిందచెప్పబడు శిరోవస్తివిధిప్రకారము శిరమున తైలమును ధరించుట వస్తి యనియు నెఱుంగునది).

చతుర్విధతైలోపయోగవిషయములు

మూ. తత్రాభ్యఙ్గః ప్రయోక్తవ్యో రూక్షక్షుణ్ణానులాదిషు,
అరూంషికా శిరస్తాప దావాపాక ప్రణేషుచ. ౫౯ 2
పరిషేకః; పిచుః కేశపాతస్ఫుటనధూపనే,
నేత్రస్తమ్భేచ; వస్తిస్తు ప్రసుప్తార్దితజాగరే. ౫౯ 3
నాసాస్యశోషే తిమిరే శిరోరోగేచ దారుణే,

వ్యా. పైజెప్పిననాల్గిటిలో నభ్యంగతైలమును శిరమున రూక్షగ (జిడ్డులేక) నున్నప్పుడును, దురదకర్గినపుడును, మురికిచెమటపట్టునపుడు ఉపయోగింపదగును పరిషేక తైలమును అరూంషిక యిమ్ముంగమునందును తలపోటునందును, తలకువేడిచేసినప్పుడును, తలలో పొక్కులులేచినప్పుడును, ఉపయోగింపదగును. పిచువుతైలమును పెడ్డుక లూడునపుడును, పెడ్డుకలుచిట్లునప్పుడును, నాసాంధ్రములయందు పొగపెడలున ట్లున్నపుడును, కన్నులు స్తబ్ధించినప్పుడును ఉపయోగింపదగును. వస్తియనుతైలమును చర్మముపై స్పర్శజ్ఞానముతప్పినప్పుడును, ఆర్దవాతమునందును, రాత్రినిదురమేల్కాంచినప్పుడును, నాసాంధ్రములు నోరును ద్రవముకోలకయెండినప్పుడును, తిమిరమును నేత్రరోగమునందును, క్రూరమైనశిరోరోగమునందును ప్రయోగింపనగును.

శిరోవస్తివిధానము

మూ. విధిస్తస్య నిమగ్నస్య పీతేజానుసమే మృదౌ. ౫౯ ౪
శుద్ధాక్తస్విన్న దేహస్య దినాన్తే గవ్యమాహిషమ్,
ద్వాదశాఙ్గులవిస్తీర్ణం చర్మపట్టం శిరస్సమమ్. ౫౯ ౫
ఆకర్ణబద్ధసస్థానం లలాటే వస్త్రవేష్టితే,
చేలవేణికయాబద్ధ్వా మాషకల్కేన లేపయేత్. ౫౯ ౬
ఊర్ధ్వం కేశభువోయావత్ ద్వ్యఙ్గుళం ధారయేచ్ఛతమ్,
ఆవక్త్రనాసికోల్లేఖాత్; దశాష్టౌషట్చలాదిషు. ౫౯ ౭

మాత్రాసహస్రాణ్య రుజేత్వేకమ్ స్కన్ధాదిమర్దయేత్,
ముక్తస్నేహస్య, పరమం సప్తాహం తస్య సేవనమ్. ౫౯౮

వ్యా. శిరోవస్తిచేయవలసినరోగికి తొలుత వమనవిరేచనాదులచే కోష్ఠమును శుద్ధముచేసి, తైలాదులచే నభ్యంగనము చేయించి, స్వేదవిధిచే నొడలిపై చెమటపుట్టించి, మోకాలెత్తుగర్ల మృదువుగనుండునాస్తరణముపై వానిగూర్చుండబెట్టి, సాయంకాలమున సైనను రాత్రికాలమునందైనను వానినుదుట గుడ్డచుట్టి, పండ్రెండుఅంగుళముల ప్రమాణము గల్గి శిరమునకు సమమైచెవులవరకు కట్టదగినంతగొడ్డుచర్మముసైనను ఎనుబోతు చర్మముసైనను గుడ్డపేలికచేత శిరమునందు గట్టిగకట్టి, మినుపపిండిచేత దానిపై లేపనము చేసి, పిమ్మట వ్యాధిదోషదూష్యాదుల కనుగుణముగ పక్వముచేయబడి సుఖోష్ణముగనుండు స్నేహమును తలమెడ్రుకలనుసైన నొకటిరెండంగుళముల ప్రమాణము నిలిచియుండునట్లు ధారగ విడువవలెను. (ఇదియే శిరోవస్తి) పిదప నాస్నేహద్రవ్యమును నాసారంధ్రముల నుండియు నోటనుండియు నీరు వెడలునంతకాలము ధరింపవలెను.

మరియు అట్టిశిరోవస్తిని వాతవ్యాధులయందు పదివేల (౧౦౦౦౦) అక్షరముల నుచ్చరించునంతకాలంబును, పిత్తప్రకోపమున నెనిమిదివేల (౮౦౦౦) అక్షరముల నుచ్చరించునంతకాలంబును, కఫరోగమున నారువేల (౬౦౦౦) యక్షరముల నుచ్చరించునంత కాలంబును ధరింపవలెను. రోగములు లేక స్వస్థతనుండువాడు వేయి (౧౦౦౦) అక్షరముల నుచ్చరించునంతకాలము ధరింపవలెను.

పైజెప్పినపరిమితికాలము ధరించినపిదప శిరోవస్తిని విప్పి రోగియొక్కశిరస్సు మెడ మొదలగునంగములను వాతముగ మర్దనముచేసి పైజెప్పినరీతిగ నుష్ణోదకాదులచే నుపచరించవలెను.

ఇత్తెఱంగున శిరోవస్తిచేయుటకు పరమావధికాలము ఏడుదినములు. (అనగా మూడు, లేక నాల్గు, లేక యేడుదినములకాలము శిరోవస్తిని ప్రయోగింపదగునని భావము)

కర్ణపూరణధారణవిధి

మూ. ధారయే త్పూరణం కర్ణే కర్ణమూలం విమర్దయేత్,
రుజాయామార్దవం యావత్ మాత్రాశతమవేదనే. ౫౯౯

వ్యా. కర్ణమూలమున మర్దనముచేయుచు చెవిలో బాధతగ్గునంతవరకును కర్ణపూరణమును ధరింపవలెను. రోగములులేక స్వస్థముగనుండువాడు నూరుమాత్రలకాలము కర్ణపూరణమును ధరించనగును. (కర్ణపూరణమన తైలాద్యౌషధములచే చెవులను నిండించుట యనియెఱుంగునది.)

మఱియు మాత్రాలక్షణమును వాగ్భటాచార్యు లిట్లు చెప్పిరి "యావత్పక్ష్మేతి వాస్తాగ్రం దక్షిణం జానుమండలమ్, నిమేషోన్మేషకాలేన సమం మాత్రా తు సాస్మృతా." దక్షిణవాస్తాగ్రమును దక్షిణజానుమండలము నొకకాలములో చుట్టివచ్చునో అట్టికాలము మాత్రాకాల మనబడును. అయ్యది నిమేషోన్మేషకాలమునకు సమముగ నుండును.

మూర్ధతైలసేవనమున గల్గుఫలము

మూ. కచసదనసితత్వపిఙ్జుత్వం పరిపుటనం శిరరస్యమీరరోగాన్,
జయతి జనయతీన్ద్రియప్రసాదం స్వరహనుమూర్ధబలంచ మూర్ధతైలమ్. ౬౦౦

వ్యా. వైజెప్పినయభ్యంజనాదివిధులచే శిరమున తైలాదులనుచుకొన్నయెడ తల వెండ్రుకలాడుట, నెరియుట, పింగళవర్ణముగనుండుట, వెండ్రుకలొసలుచిట్లుట మొదలగువెండ్రుకలదోషములను; శిరస్సును సంధించువాతరోగములను హరించును. మఱియుం చక్షురాదీంద్రియములు నిర్మలములుగనుండును. కంఠస్వరంబునకును దవుడలకును శిరస్సునకు బలము కల్గును.

నేత్రరోగములయం దాశ్చ్యోతనవిధి

మూ. సర్వేషా మక్షిరోగాణా మదావాశ్చ్యోతనం హితమ్,
ఆశ్చ్యోతనమభిష్యన్దే యుఞ్జీతోష్ణం దినక్షయాత్. ౬౦౧

వ్యా. పలుదెఱంగులైననేత్రరోగములయందును తొలుత నాశ్చ్యోతనముజేయుట మిక్కిలి హితకరము. అట్టి యాశ్చ్యోతనమును అభిష్యందాదినేత్రరోగములయందు వ్యాధి సంధించినపిదప రెండుదినములకుమ్మట నుపయోగించవలెను.

ఆశ్చ్యోతనలక్షణము తగ్రాంథాంతరమున నిట్లు చెప్పబడినది.—"ఊష్మిరితేఽక్ష్ణీదృష్మధ్యే బిన్దుభిర్ద్రవ్యభ్రుంశాద్ధితమ్" కన్నులను తెరిచి రెండంగుళములయెత్తునుండి యౌషధబిందువులను కన్నులలో విడచుట యాశ్చ్యోత మని యర్థము.

మఱియు "ఆవ్యక్తేష్వేవరుజాదిష్వేవం తుల్యగుణం పక్ష్మపరిహారేణ ఆక్షిరోగాలేపనం, తచ్చబిడాలకసంజ్ఞకమ్" అని యష్టాఙ్గసంగ్రహమున చెప్పబడినది. రోగము లియ్యవియని స్పష్టముగ దెలియనియప్పుడు రెప్పలనువదలి నేత్రరోగమునజేయబడు ఆలేపము బిడాల మనబడును. ఇయ్యది యాశ్చ్యోతనముతో సమానగుణముకల్గియుండునని భావము.

మఱియు "రుక్తోదకణ్డూఘర్షాశ్రుదాహరాగనిబర్హణమ్" అని వాగ్భటుడుచెప్పెను కావున కన్నులయందు నొప్పి, సూదులతోబొడిచినట్లుపోటు, దురద, ఇసుకతూరినట్లు

బాధ, కంటిలో నీరుకారుట, మంట ఇవియన్నియు నాశ్చ్యోతనముచే నివర్తించునని యెఱుంగునది.

ఆశ్చ్యోతనవ్యత్యయముచే గల్గునుపద్రవములు

మూ. అత్యుష్ణతీక్ష్ణం యదౌషధం దృఙ్నాశాయాతిసేచనమ్,
అతిశీతంతు కురుతే నిస్తోదస్తమ్భవేదనాః. ౬౦౨

కషాయవర్ణాం ఘుష్టం కృచ్ఛ్రాదున్మేషణం బహు,
వికారవృద్ధిమత్యల్పం సంరమ్భమపరిస్రుతమ్. ౬౦3

వ్యా. మిక్కిలి యుష్ణముగను తీక్ష్ణముగనుండు ఆశ్చ్యోతనము కన్నులకు (రోగములను ఎరుపును) నాశమును కలిగించును. మిక్కిలి శీతలముగనుండుఆశ్చ్యోతనము సూదులచే పొడిచినట్లుపోటును నేత్రస్తంభమును కన్నులనొప్పిని కంటికలకను కల్గించును. మఱియు నేత్రఘుష్టము (ఒకటితోనొకటి రెప్పలు అంటుకొనుట) మొదలగునుపద్రవములు కలుగును. ఆశ్చ్యోతనమును అధికముగజేసినయెడ మిక్కిలి కష్టముగ కన్నులదెరచునటులజేయును. మిక్కిలి స్వల్పముగ పనిసయెడ నేత్రరోగమును వృద్ధిజేయును. అపరిస్రుతమైన ఆశ్చ్యోతనము కన్నులను కలకబారజేయును.

ఆశ్చ్యోతనోపద్రవచికిత్స

మూ. సర్పిషాతు సుఖోష్ణేన యోజయేచ్ఛీతలేహి మేనవా,

వ్యా. పైజెప్పినయుపద్రవమును కల్గినప్పుడు నేతిని సుఖోష్ణముగనైనను చల్లగనైనను కన్నులలో నించవలెను.

ఆశ్చ్యోతనసమ్యగ్యోగాదిలక్షణములు

మూ. కాలస్తర్పణవద్యోగే సమ్యగ్జ్ఞాన్యనాధికే అపి. ౬౦౪

వ్యా. ఆశ్చ్యోతనముయొక్క సమ్యగ్యోగ-హీనయోగ అతియోగములకాలనియమమును తర్పణవిధిప్రకారముగ నెఱుంగునది.

అంజనప్రయోగము

మూ. అథాఞ్జనం శుద్ధతనోః నేత్రమాత్రాశ్రితే మలే,
పక్ష్మలిఙ్గాల్పశోఫాతి కణ్డూపైచ్ఛిల్యలక్షితే. ౬౦౫
మన్దఘుష్టాశ్రురాగేఽక్ష్ణి ప్రయోజ్యం ఘనదూషికే,
(ఆర్తేపిత్తకఫాసృగ్భిః మారుతేన విశేషతః.) ౬౦౬

వ్యా. వమనాదులచే శుద్ధమైనశరీరము కలపురుషునకు మలము శరీరమునందు వ్యాపింపక కన్నులయందుమాత్రము చేరియున్నపుడు, కన్నులయందు స్వల్పముగ శోఫయు,

అధికమైనచిలయు, పిచ్చిలత్వమును మొదలగుపక్వలక్షణములు కల్గును. అట్టియెడ అధిక మైనసంస్పర్శము, కంటినీరు, విరుపు, అధికమైనమలము ఇనికల్గినపుడును, పిత్తము, కఫము, వాతము వీనిచే కన్నులుపీడింపబడినప్పుడును విశేషముగ నంజనము నుపయోగింపగును.

త్రివిధాంజనములు, వానిలక్షణములు

మూ. లేఖనం రోపణం దృష్టిప్రసాదనమితి త్రిధా,
అఞ్జనం; లేఖనం తత్ర కషాయాన్లుపటూష్ణకైః. ౬౦౭
రోపణా తిక్తకైర్ద్రవ్యైః; స్యాదుశీతైః ప్రసాదనమ్,

వ్యా. లేఖనము, రోపణము, దృష్టిప్రసాదనము నని అంజనము మూడువిధముల నుండును. అందు వగరు పులుపు ఉప్ప కారము అనురసములుకలవస్తువులగూర్చి సిద్ధము చేయబడినది లేఖనాంజనము (ఇయ్యది శుక్లార్మాదినేత్రరోగములయందు శస్త్రముచే చేదించినట్లు కంటిదోషమును లేఖనముచేయుటంజేసి లేఖనమని చెప్పబడును.) చేదురసము గలద్రవ్యములచే సిద్ధముచేయబడినది రోపణాంజనము. (ఇయ్యది అభిష్యందాదిరోగ ములయందు కంటిలో వ్రణమును మాన్పుటంజేసి రోపణాంజన మనబడును.) మధురము గను శీతవీర్యముగను నుండుద్రవ్యములచే సిద్ధముచేయబడినయంజనము ప్రసాదనము. (ఇయ్యది కన్నులయందలి మలినమును పోగొట్టుటంజేసి ప్రసాదనాంజనమని చెప్పబడును.)

త్రివిధాఞ్జనకల్పనములు

మూ. పిణ్డోరసక్రియాచూర్ణం త్రిధైవాంజనకల్పనా. ౬౦౮
గురౌ మధ్యే లఘౌ దోషే తాః క్రమేణ ప్రయోజయేత్,

వ్యా. పిండము (ముద్దగనుండునది), రసక్రియ (ద్రవరూపముగనుండునది), చూర్ణము(పొడి)నని అంజనకల్పనము మూడువిధములు, ఈమూటిలో పిండరూపమైన యంజనమును దోషము మిక్కిలి ప్రబలముగనుండునపుడును, రసక్రియాంజనమును దోషము మధ్యబలముగనుండునప్పుడును, చూర్ణరూపాంజనమును దోషము స్వల్పముగ నుండునపుడును వరుసగ నుపయోగింపవలెను.

"పిణ్డీ కబలికాప్రోక్తా బద్ధ్యతే పట్టవస్త్రకైః"అను తంత్రాంతరవచనముచే పౌష ధములను నూరి యుండజేసి కన్నులపైబెట్టి వస్త్రపట్టాదులచే గట్టబగినయంజనము పిండ రూపమైన యంజన మని తెలిసెడి.

త్రివిధాఞ్జనశలాకలు

మూ. ప్రశస్తా లేఖనే తామ్రా రోపణే కాలలోహజా. ౬౦౯
అఙ్గుళీచ సువర్ణోత్థా రూప్యజాతు ప్రసాదనే,

వ్యా. లేఖనాంజనమును ప్రయోగించుటకు రాగిచే చేయబడినశలాకప్రశస్తము. రోపణాంజనమును ప్రయోగించుటకు ఇనుముచే చేయబడినశలాకప్రశస్తము లేక వ్రేలిచే నైన రోపణాంజనమును ప్రయోగింపవచ్చును. బంగరుచేనైనను వెండిచేనైనను చేయ బడినశలాకప్రసాదనాంజనమును ప్రయోగించుటకు చాలప్రశస్తము. మరియం దశాం గుళాతనుర్మధ్యే శలాకాముకుళాననా"అని వాగ్భటుడు చెప్పెను. పదియంగుళములపొ డుగాంజనము నడుమ నున్నగను, కొసయందు మొగ్గవంటిముఖమును గలశలాకను అంజన ప్రయోగమున కర్హమనిభావము.

త్రివిధాంజనములప్రమాణము

మూ. పిణ్డస్థ తీక్ష్ణద్రవ్యస్య మృదుద్రవ్యాకృతస్యచ. ౬౧౦
హరేణుమాత్రం ద్విగుణం ప్రమాణం కథయన్త్యపి,
రసక్రియాయామపాన్వాహ్నః విడంగఫలమాత్రకమ్. ౬౧౧
శలాకాద్విగుణాం తీక్ష్ణే చూర్ణేచ త్రిగుణాం మృదౌ,

వ్యా. తీక్ష్ణద్రవ్యములచే జేయబడినపిండమను నంజనమునకు రేణుకయంత్రప్రమాణ ముపయోగింపదగును. మృదుద్రవ్యములచే జేయబడినపిండాంజనము రెండురేణుకలంత ప్రమాణ ముపయోగింపనగును. రసక్రియయనునంజనము ఒకవాయువిడంగమంత్రపరిమితి నుపయోగింపవలెను. తీక్ష్ణద్రవ్యములచే చేయబడినచూర్ణాంజనము రెండుశలాకలపరిమితి ముపయోగింపనగును. మృదుద్రవ్యములచే జేయబడినచూర్ణాంజనము మూడుశలాకల ప్రమాణ ముపయోగింపదగును.

అంజనప్రయోగకాలము

మూ. ప్రాతస్సాయంచ సతతం మధ్యాహ్నేదేయమఞ్జనమ్. ౬౧౨
అత్యుద్రిక్తే బలాసేతు లేఖనీయేఽథవాగదే,
కామమహ్న్యపి నాత్యుష్ణే తీక్ష్ణమఞ్జనం ప్రయోజయేత్. ౬౧౩

వ్యా. దోషములు వృద్ధినొందియుండునపుడు ఉదయకాలమునందును సాయం కాలమునందును రెండుఘాటులు అంజనమును ప్రయోగింపదగును. కఫము మిక్కిలి వృద్ధిక ముగ ప్రకోపించినపుడును, లేఖనక్రియకు అర్హమైన శుక్రార్మము మున్నగురోగముల యందును మిక్కిలి తీవ్రమైనయెండలేని మధ్యాహ్నకాలమునగూడ తీక్ష్ణమైన అంజన మును ప్రయోగింపదగును.

రాత్రులయందు అంజననిషేధము

మూ. నరాత్రావతిశీతేఽతి నేత్రే తీక్ష్ణాఞ్జనం హితమ్,

దోషమస్రావయత్ స్తబ్ధకండ్లూజాడ్యాదికారితత్. ౬౧౪

వ్యా. రాత్రుల నేత్రము కఫాధిక్యమువలన నతిశీతలముగ నుండును. రాత్రుల యందు సౌమ్యగుణము ప్రధానముగనుండును. అట్టి రాత్రులయందు తీక్ష్ణాంజనమును ప్రయోగించినచో కంటిదోషములను స్రవింపజేయ సమర్థముగాక స్తంభము దురద జడత్వము మున్నగు నుపద్రవముల గల్గించును. కావున రాత్రిపూట అంజనము నొకప్పుడును ప్రయోగింపఁజనదు.

ప్రత్యాంజనము

మూ. తీక్ష్ణాఞ్జనాభిసంతప్తే నయనే తత్ప్రసాదనమ్,
ప్రయుఞ్జ్యమానం లభతే ప్రత్యఞ్జనసమాహ్వయమ్. ౬౧౫

వ్యా. మిక్కిలి తీక్ష్ణమైనయంజనమును ప్రయోగించుటచే కన్నులయందు సంతాపమధికమైనయపుడు ఆట్టితాపము శమించుటకై ప్రయోగింపబడినయంజనము ప్రత్యంజనమని చెప్పబడును.

అంజనప్రయోగనిషిద్ధులు

మూ. నాఞ్జయే ద్భీతవమితవిరిక్తాఽశితవేగితే,
క్షుద్ధజ్వరితతాన్తాక్షి శిరోరుక్ శోకజాగరే. ౬౧౬
అదృష్టేఽర్కే శిరస్స్నాతే పీతయోర్ధూమమద్యయోః,
అజీర్ణేగ్న్యర్కసన్తప్తే దివాసుప్తే పిపాసితే. ౬౧౭

వ్యా. భయముపొందినవాడు, వమనవిరేచనములజేసికొనినవాడును, అప్పుడే భుజించినవాడును, మలమూత్రాదివేగములుగల్గినవాడును, కోపాన్వితుడును, జ్వరపీడితుడును, అతిసూక్ష్ముగను అతిప్రకాశముగనునుండువస్తువులఁజూచుటచేత శ్రమనొందిననేత్రములు కలవాడును, తలనొప్పిచే బాధింపఁబడినవాడు, దుఃఖముసంభవించినవాడును, రాత్రి నిదుర మేలొకనియున్నవాడును, శిరస్స్నానముజేసినవాడును, ధూమమును మద్యమును పానము చేసినవాడును, ఆజీర్ణరోగియుం, నిప్పునెగచేతను ఎండచేతను సంతాపమునొందినవాడును, పగలునిదురించినవాడును, దప్పిగొన్నవాడును నగు మనుజునకు అంజనమును ప్రయోగింపం జనదు. మరియుం మేఘాదులచే గప్పబడినసూర్యుడు కానబడకుండునపుడును అంజనప్రయోగము చేయదగదు.

నిషిద్ధాంజనములు

మూ. అతితీక్ష్ణమృదుస్తోక బహ్వాచ్ఛఘనకర్కశమ్,
అత్యర్థశీతలం(స్రబ్ధం) తత్ప్రయుఞ్జానం నావచారయేత్. ౬౧౮

వ్యా. మిక్కిలి తీక్ష్ణంబును, అతిమృదువును, మిక్కిలి కొంచెంబును, మిక్కిలి యధికంబును, మిక్కిలి లేటనైనదియం, మిక్కిలి ఘనంబును, మిక్కిలి కర్కశంబును, మిక్కిలి శీతంబును, అత్యుష్ణంబును నగు అంజనమును ప్రయోగింపదగదు.

అంజనప్రయోగానంతరనియమములు

మూ. అథానుస్నీలయేద్ దృష్టిమన్తస్సఞ్చారయేచ్చనైః,
అజిహ్మే వర్త్మనీక్షిప్తే చాలయేచ్చైవ మఞ్జనమ్. ౬౮౯
నేత్రం వ్యాప్నోతి సహసానచోన్మేషనిమేషణమ్,
నిష్పీడనం వా వర్త్మభ్యాం ప్రోఞ్ఛనం వాసమాచరేత్. ౬౯౦

వ్యా. విధ్యుక్తప్రకారము కన్నుల కంజనమును ప్రయోగించినపిదప కన్నులను తటాలున తెరవక నేత్రగోళములోపలనే మెలమెల్లగ గ్రుడ్డును ఇటునటు కదలించవలెను. పిదప కనురెప్పలను మెలమెల్లగ నర్ణార్చనవలెను. ఇట్లుచేసినచో అంజనౌషధము కండ్లలో నల్లడల శీఘ్రముగ వ్యాపించును. వైద్యోపదేశవిధికి విరుద్ధముగ నిమేషోన్మేషములు చేయకూడదు. రెప్పలను నలపకూడదు. నీళ్లచే కడుగగూడదు.

నేత్రాంజనప్రక్షాళనము

మూ. అథైతౌషధసంరమ్భం నిర్వృతం నయనం యదా,
వ్యాధిదోషర్తుయోగ్యాభిః అద్భిః ప్రక్షాళయేత్తతః. ౬౯౧

వ్యా. అంజనౌషధముయొక్క వేగము నివర్తించి నేత్రములుపోటు మున్నగుబాధ లేక సుఖముగ నుండునప్పుడు, ఆయారోగములకును వాతాదిదోషములకును వసంతాది ఋతువులకును యుక్తమగుజలముచేత కన్నులను కడగవలెను. (ఇదియె అంజనవిధి.)

తర్పణప్రయోగవిషయము

మూ. నయనేతామ్యతి స్తబ్ధే శుష్కోరూక్షేఽభిఘాతితే,
వాతపిత్తాతురేజింహ్మే శీర్ణపక్ష్మవిలేఖనే. ౬౯౨
కృచ్ఛ్రోన్మీలసిరాహ్యసిరోత్పాతతమోఽర్జునైః,
స్యన్దమన్థాన్యతోవాతవాతపర్యాయశుక్లకైః. ౬౯౩
ఆతురే శాన్తరాగాశ్రు శూలసంరమ్భదూషితే,
నివాతే తర్పణం యోజ్యం శుద్ధయోర్యథాయథోః. ౬౯౪
కాలే సాధారణే ప్రాతః సాయంచోత్తానశాయినః,

వ్యా. కన్నులు వాడినట్లుండుట, స్తంభించియుండుట, ఎండియుండుట, స్నిగ్ధములుగాక రూక్షములైయుండుట, అభిఘాతమును పొందియుండుట, వాతపిత్తవ్యాధులచే

పీడింపబడియుండుట, రెప్పవెండ్రుకలూడుట, చూపు స్ఫుటముగ లేకుండుట, కృచ్ఛ్రస్నిగ్ధనము సిరాస్నేహము సిరోత్పాతము తిమిరము అస్రుజనము అభిష్యందము అధిమంథము అన్యతోవాతము వాతపర్యయము శుక్లార్మము అను నీనేత్రరోగములచే పీడింపబడియుండుట, నేత్రములయం దెరుపును కన్నీరును ఊలాబుయు మలబుయు శాంతమైయుండుట, ఇట్టి సమయములయందు మరుజూనకు విరేచనస్నేహముచే శిరస్సును వమనవిరేచనములచే శరీరమును శుద్ధములుగజేసి, సౌమ్యాగ్నేయములుగాక సాధారణమైన వసంతాదికాలములందు గాలియొండదుమ్ములేనిప్రదేశమున శయ్యపై తర్పణముజేసికొనదలచిన వానిని వెలికిల బరుండ నియమించి ప్రాతఃకాలమునందైనను సాయంకాలమునైనను తర్పణక్రియను జేయవలెను.

తర్పణవిధానము

మూ. యవమాషమయీంపాళీం నేత్రకోశాద్బహిస్సమామ్. ౬౫౫
ద్వ్యఙ్గుళోచ్ఛ్రాయదృఢాం కృత్వా యథా స్వంసిద్ధమావపేత్,
సర్పిర్మిశ్రితే నేత్రే తప్తాముష్ణనిలాయితామ్. ౬౫౬
ఆపక్ష్మాగ్రాత్ .....

వ్యా. యవలనైనను మినుములనైనను మెత్తగ నూరి యాపిండిముద్దచేత నేత్రకోశమునకు వెలిప్రక్కల రెండుపార్శ్వములయందును రెండంగుళములపొడవుగ దృఢముగనుండునట్లు నేత్రములకు పాదివలె నుండునట్లు కట్టగకట్టి, దోషదూష్యాదుల కనుగుణముగ సిద్ధముచేయబడినఘృతమును వేడినీళ్లయాచివిచేకరిగించి రోగి కన్నులమూసికొని యుండునపుడు రెప్పవెండ్రుకలు మునుగునంతవరకు కన్నులపై విడువవలెను.

మఱియు వాగ్భటాచార్యులు "నక్తాన్ధ్యవాతతిమిరకృచ్ఛ్రాభోధాదికేషసామ్" అని చెప్పిరి. రేచీకటి, వాతరోగము, తిమిరరోగము, కృచ్ఛ్రస్నిగ్ధనము మున్నగురోగముల యందు దోషదూష్యాదుల కనుగుణముగ సిద్ధముచేయబడినఘృత (క్రొవ్వు)ను వేడినీళ్లచే కరిగించి పైజెప్పినవిధముగ కన్నులపైవిడువవలె నని యర్థము.

తర్పణౌషధధారణకాలపరిమాణము

మూ. .....అథోన్మేషంశనైస్తస్యకుర్వతః,
మాత్రాం విగణయేత్తత్ర వర్ష్మసన్ధిసితాసితే. ౬౫౭
దృష్టేచ క్రమశోవ్యాధౌ శతంత్రీణిచ పఞ్చచ,
శతాని సప్తచాష్టౌచ దశమన్యే దశానితే. ౬౫౮
పిత్తే షట్స్వస్థవృత్తేచ బలాసే పఞ్చధారయేత్,

వ్యా. పైశెప్పినరీతిగ ఘృతాదులను కంటిపై నునిచినపిదప రోగి మెల్లమెల్లగ కను రెప్పలదెరచునప్పుడు, వర్త్మగతరోగములయందు నూరుమాత్రలను, సంధిగతరోగముల యందు మూడుసంఖ్యలమాత్రలను, సితగతరోగములయందు ఐదువందలమాత్రలను, అసిత గతరోగములయందు ఏడువందలమాత్రలను, దృష్టిగతరోగములయందు ఎనిమిదివందల మాత్రలను వరుసగ నొచపలెను. మఱియుం మంథరోగమునందు వేయిమాత్రలను, వాత రోగమునందు వేయిమాత్రలను, పిత్తరోగమునందును రోగము లేక స్వస్థతనుండునప్పు డును ఆరువందలమాత్రలను, కఫమునందు ఐదువందలమాత్రలను, ఎంచవలెను. (అనగ పైశెప్పిననిర్ణయప్రకారము ఆయారోగమునకు శెప్పినమాత్రాకాలమువరకును ఆయా రోగమునందు ఘృతము రోగి కన్నుల నుండునొనియుండి పిమ్మట కన్నుల దెరువవలెనని భావము.)

తర్పణానంతరకర్తవ్యవిధి

మూ. కృత్వాపాఙ్గే తతో ద్వారం స్నేహం పాత్రేతు గాలయేత్, ౬౨౯
పిబే ద్ధూమంచ నేత్రేతవ్యాయరూపంచ భాసురమ్,

వ్యా. పైశెప్పినరీతిగ నాయాదోషానుసారముగ నియతకాలమువఱకును ఘృత ముం ధరించి పిదప కంటిరోగయందు పైశెప్పియించబడినపాళిలో నొకద్వారముచేసి యందుండవచ్చునట్టిస్నేహము నొకపాత్రలోనికి దీసికొనవలెను. పిదప కంటిచీరువ నుంచ బడినపిండిని విడదీసి తుడిచి కఫము శమించుటచే ధూమపానముచేయించి, పిమ్మట కన్ను లను కడిగి మికముగ భుజింపజేయవలెను. మఱియు నాదినము ఆకాశమును ఎండను మిక్కిలి ప్రకాశమైనవస్తువులను జూడదగదు.

వాతాదిదోషములయందు తర్పణనియమము

మూ. ఇత్థం ప్రతిదినం వాయౌ, పిత్తే త్ర్యహాన్తరం, కఫే. ౬౩౦
స్వస్థేచ ద్వ్యన్తరం దద్యాత్, ఆతృప్తే రితి యోజయేత్,

వ్యా. పైశెప్పినక్రమము ననుసరించి వాతప్రకోపమున ప్రతిదినంబును తర్పణ క్రియచేయుచుండవలెను. పిత్తమునందు ఒకదినమును విడిచి మరుదినమువంతున తర్పణ క్రియ చేయుచుండవలెను. కఫమునందును స్వస్థతనుండునప్పుడును నడుమ రెండేసిదినములు మాని తర్పణక్రియ చేయుచుండవలెను. ఇత్తెఱంగున క్రిందశెప్పబడుతృప్తలక్షణములు గానవచ్చునంతకాలము తర్పణక్రియను విడువక చేయుచుండవలెను.

తర్పణముచే తృప్తాదిలక్షణములు

మూ. ప్రకాశక్షమతాస్వాస్థ్యం విశదం లోచనం లఘు. ౬౩౧
తృప్తే, విపర్యయోఽతృప్తే,ఽతి తృప్తే శ్లేష్మజారుజః,

వ్యా. నేత్రములకు పూర్తిగ తృప్తికల్గినప్పుడు ప్రకాశముగనుండువస్తువులను చూచుశక్తి దృష్టికి కల్గును. నేత్రములు నిర్మలమునై రోగములులేక స్వస్థతనుండును. కనురెప్పలు బరువులేక చుల్కనగ నుండును. పూర్తిగ దృష్టిజెందినయెడల వైజెప్పిన తృప్తలక్షణములకు విరుద్ధము (ప్రకాశము మున్నగువాని సహింపలేక విశదముకాక కనురెప్పలు బరువు)గ నుండును. తర్పణక్రియ చే నధికముగ దృప్తినొందినయెడ కఫసంబంధములగురుద మొదలైనరోగములు కల్గును. (ఇది తర్పణవిధి).

పుటపాకవిధి

మూ. స్నేహపీతాతనురివక్లాన్తాద్యష్టిర్హి సీదతి, ౬౩౩
తర్పణానన్తరం తస్మాత్ దృగ్బలాధానకారణమ్,
పుటపాకం ప్రయుఞ్జీత పూర్వోక్తేష్వేవయత్నసు. ౬౩౪

వ్యా. స్నేహమును పానముచేసినవానిశరీరము బడలియుండును. అత్తెఱంగునసే తర్పణవిధిచేత స్నేహపానముచేసిన నేత్రంబును బలముతగ్గియుండును; కాబట్టి తర్పణవిధి సేవించినపిమ్మట, వెంటనే దృష్టికి బలముకల్గునిమిత్తము పుటపాకమును ప్రయోగించవలెను. తర్పణవిధికి ఆర్హములగురోగము లన్నిటియందును పుటపాకవిధి చేయంబగును.

దోషానుగుణముగపుటపాకభేదములు

మూ. స వాతే స్నేహనస్తేష్మసహితే లేఖనోహితః,
దృద్ధర్బల్యేఽనిలే పిత్తే రక్తే స్వస్థే (రక్తేపిత్తే) ప్రసాదనః.౬౩౫

వ్యా. (స్నేహనము, లేఖనము, ప్రసాదనము నని పుటపాకము మూడుతెఱంగుల నుండును.) అందు వాతప్రకోపమున స్నేహనపుటపాకంబును, కఫముతోగూడిన వాత ప్రకోపమునందు లేఖనపుటపాకంబును, చూపునకు శక్తిహీనమైనప్పుడును, వాతపిత్తమునందును, కేవలపిత్తమునందును, రక్తప్రకోపమునందును, రోగములేమియుం లేక స్వస్థతనుండునప్పుడును ప్రసాదనపుటపాకంబును ప్రయోగింపవలెను.

పుటపాకప్రయోగక్రమము

మూ. నేత్రే తర్పణవద్యుఞ్జ్యాత్, రూక్షస్నేహనమధ్యమమ్,
శతం ద్వే త్రీణిమాత్రాణాం, కోష్ణా పూర్వోహిమం పరమ్.
ధూమపోఽస్తే తయోరేవ, యోగాస్తత్రచ తృప్తివత్,

వ్యా. వైజెప్పినరూక్షణ (లేఖన) - స్నేహన-మధ్యమ(ప్రసాదన)ములను పుటపాక ములమూడిటిని క్రమముగ తర్పణవిధిప్రకారము నేత్రములయందు ధరించునది. మరియు లేఖనపుటపాకమును నూరుమాత్రలకాలములవరకును, స్నేహనపుటపాకమును రెండువందల

మాత్రలకాలముకు, ప్రసాదనపుటపాకము మూడవదలమాత్రలకాలముకు ధరింప వలెను. మరియు స్నేహకలేఖనపుటపాకములకు సుఖోష్ణముగను, ప్రసాదనపుటపాకము శీతముగను ప్రయోగింపనగును. మరియు స్నేహకలేఖనపుటపాకముల ప్రయోగించినవెంటనే కఫముగమించుటకై ధూమపానము చేయుచుండవలెను. మరియు వైజేప్పినపుటపాకములు మూడిటికిని సమ్యగ్యోగాయోగములకు తర్పణమునకు జెప్పిన సమ్యగ్యోగాదులబట్టియే లక్షణముల నూహించుకొనవలెను.

తర్పణపుటపాకానర్హులు

మూ. తర్పణం పుటపాకంచ నస్యాశనగ్లాన యోజయేత్. ౬౩౮

వ్యా. జెప్పిన తర్పణ-పుటపాకములను నస్యమునకు అర్హులుకానివారికి ప్రయోగింపంజనదు. ("యోజయేన్నతు నాపనం తోయమధ్యగరస్నేహ"అని యుపక్రమించి నస్యకర్మ నిషేధింపబడినవారికి తర్పణపుటపాకములగూడ నుపయోగింపంజనదని భావము)

తర్పణ-పుటపాకములయందు వాతాహారాదులు

మూ. యావన్త్యహాని యుజ్యేత ద్విస్తతో హితభా(భు)గ్భవేత్,
మాలతీమల్లికాపుష్పైః బద్ధశీతోనివసేన్నిశి. ౬౩౯

వ్యా. ఎన్నిదినములు తర్పణపుటపాకములజేసికొనునో అన్నిదినంబులకన్న రెట్టింపు దినములకాలము వాతాతపరహితములు సల్పుచు నుండవలెను. మరియు రాత్రుల యందు మాలతీపుష్పములు మల్లపుష్పములు గుచ్ఛములపై నునిచి కట్టుకట్టికొని యుండవలెను.

నస్యాదికర్మలకావశ్యకత

మూ. సర్వాత్మనా నేత్రబలాయ యత్నం కుర్వీతనస్యాఞ్జనతర్పణాద్యైః,
దృష్టిశ్చ నష్టాసిధిజగచ్ఛతమోఽయం జాయత ఏకరూపమ్.

వ్యా. లోకమున మనుజులకు కన్నులుచెడినచో ప్రపంచమంతయు గాఢాంధకారము గ్రమ్మినవిధముగ ఘటాటాదివస్తుపరిజ్ఞాన మించుకేనియు లేక యేకాకారమై యే పనిని సాధింపజాలక మూఢులై యుందురు. కాబట్టి యెన్నివిధములనైన నస్య-అంజన-తర్పణ-పుటపాకాదులత త్తదుచితముగ విధ్యుక్తప్రకారముజేసికొనుచు, ఎన్నివిధములనైన కన్నుల గాపాడికొనుట ముఖ్యకర్తవ్యము. (సర్వేన్ద్రియాణాం నయనం ప్రధానమ్"అను నభియుక్తోక్తికూడ నేత్రములకు ప్రాధాన్యమునే తెలుపుచున్నది.)

సిరావ్యధనవిధానము రక్తమోక్షోపాయము

మూ. సిరావ్యధశ్చోత్తమనస్థం ప్రణీతశ్శల్యతన్త్రజ్ఞైః,
యథా సద్యుక్పణిహితః వస్తిః కాయచికిత్సకైః. ౬౪౦

ప్రచ్ఛనేనైకదేశస్థం గ్రన్థిజం జలజన్మభిః,
వారేచ్ఛృఙ్గాదిభి స్నుప్తమసృక్ గ్వ్యాపి సిరావ్యధైః. ఓరం

వ్యా. కాయచికిత్సలో కాయచికిత్సకులచేత ప్రస్తిప్రధానముగ నెట్లుచెప్పబడెనో, అదేవిధముగ శల్యచికిత్సయందు శల్యశాస్త్రజ్ఞులచేత సిరావ్యధనము చికిత్సార్థమై యంప దేశింపబడినది. మరియు శరీరమునందేకదేశమున రక్తముచెడియున్న గంట్లుపెట్టియు గ్రంథి రూపముగనున్నచో అట్టిదుష్టరక్తమును జలగలప్రయోగించియును, సుప్తమైనదలకున్న రక్తమును కొమ్ములు మున్నగువానిచేతను వెడలింపవలెను. రక్తముచెడి శరీరమున వ్యాపించియున్నచో సిరావ్యధనముచేతను వెడలింపవలెను.

సిరావేధనమున కనర్హులు

మూ. నతూనపోడశాతీత సప్తత్యబ్దస్త్రిసాసృజాం,
అస్నిగ్ధస్వేదితాత్యర్థస్వేదితానిలరోగిణామ్. ఓరశ
గర్భిణీ సూతికాజీర్ణ పిత్తాసృక్ శ్వాసకాసినామ్,
అతీసారోదరచ్ఛర్ది పాండు సర్వాఙ్గశోథినామ్. ఓర3
స్నేహపీతే ప్రయుక్తేషు తథా పఞ్చసుకర్మసు,
నాయస్త్రిశాం సిరాం విధ్యేత్ నతిర్యఙ్నాప్యనుత్థితామ్. ఓరర
నాతిశీతోష్ణవాతాద్యైః (ఘ్రే) (ఉ) ష్ణస్నిగ్ధాత్యుష్ణకాద్గదాత్,
విషోపసర్గాచ్చ.....

వ్యా. పదునారుపత్సరములకు లోబడినవయసుకలవారును, డెబ్బదిపత్సరములవయసుకుమించినవారును, రక్తస్రావముచేసికొనినవారును, స్నేహస్వేదములజేసికొనినవారును, గర్భిణీస్త్రీలును, ప్రసవించినబాలింతరాండ్రును, వాతరోగముచేతను అజీర్ణము పిత్తరక్తము, శ్వాసకాసములు అతిసారము ఉదరరోగము, ఛర్ది, పాండువు, సర్వాంగశోథ అనుసీరోగములచే పీడితులును సిరావ్యధనముచేసికొనందగదు. మరియు స్నేహపానముచేసినపుడును, వమనవిరేచనాదిపంచకర్మలజేసికొనినపుడును, సిరావ్యధనము చేసికొనందగదు. మరియు శిరసు బంధింపక వ్యధనముచేయంజనదు. అడ్డముగ వేధింపకూడదు. పొడవుగ వైకిలేవకుండ వేధింపదగదు. అతిశీతలముగనుండుకాలమునను, ఆకసమున మేఘములు ఆవరించియుండునపుడును, సిరావ్యధనముచేయంబనదు. మిక్కిలి వెడిగనున్నకాలమునను అధికముగ గాలివీచుసమయమునను సిరావ్యధనము చేయకూడదు. మరియు నతికష్టమైనరోగిణి విషాదిక మొదలగుక్రూరవ్యాధులయందుమాత్రము పైజెప్పిననిషిద్ధకాలములయందుకూడ

అవసరమైనచో సిరావ్యధనము చేయవచ్చును. విషముచే బాధకల్గినప్పుడును పైనిషిద్ధ కాలములయందుకూడ సిరావ్యధనము చేయవచ్చును.

ఋతుభేదముచే సిరావ్యధనకాలము

మూ. .....హితః కాలే గ్రీష్మేతు శీతలే ౬౮౫
వ్యభ్రేవర్షాసు, హేమన్తే మధ్యాహ్నేచ సిరావ్యధః,

వ్యా. గ్రీష్మకాలమున ఎండలేక చల్లగనుండుసమయమున సిరావ్యధనము చేయవలెను. వర్షర్తువునందు మేఘావరణములేనిసమయమునను, హేమంతఋతువున మధ్యాహ్నవేళయిందును సిరావ్యధనముచేయనగును.

సిరావేధనక్రమము

మూ. అథస్నిగ్ధతనుస్నజ్జ సర్వోపకరణోబలీ. ౬౮౬
కృతస్వస్త్యయనస్స్నిగ్ధ రసాన్న ప్రతిభోజితః (జనః)
అగ్నితాపాతపస్వీనో జానూచ్చాసనస స్థితః. ౬౮౭
మృదుహట్టా త్తకేథాన్తో జానస్థాపితకూర్పరః,
ముష్టిభ్యాం వస్త్రగర్భాభ్యాం మన్యే గాఢం నిపీడయేత్. ౬౮౮
దన్తి ప్రపీడనోత్కాస (చ్ఛ్వాస) గర్హా స్థానానిచాదరేత్,
పృష్ఠతోయ స్త్రియేచ్చైనం వక్ష్యమావేష్టయన్నరః. ౬౮౯
కన్ధరాయాం పరిక్షిప్యన్యస్యాన్తర్వామతర్జనం,
వీక్షోఽస్తస్మళవజ్ఞానాం సిరాణాం యంత్రణోవిధిః. ౬౯౦
తథా మధ్యమయాఙ్గుళ్యా వైద్యోఙ్గుష్ఠవిముక్తయా,
తాడయేత్, ఉత్థితాం జ్ఞాత్వా స్పర్శాఙ్గుష్ఠప్రపీడనైః. ౬౯౧
కుఠారాగ్రలక్ష్యేన్మధ్యే వామహస్తగృహీతయా,
ఫలోద్దేశేషు నిష్కమ్పం సిరాం తద్వచ్చమోక్షయేత్. ౬౯౨
తాడయిత్వా పీడయంశ్చైనాం నిధ్యేద్వ్రీహిముఖేనతు,

వ్యా. సిరావ్యధనముచేసికొనువానికి శరీరమునస్నేహములచే స్నిగ్ధముగజేసి, వస్త్రము, స్నేహము, వైద్యికము మున్నగుసాధకరణముల సిద్ధముచేసి శరీరపుష్టికలపురుషుడు పూజావిధులను మంగళహోమాదులను యథోక్తముగ నెరవేర్చి, స్నిగ్ధంబును రసవంతంబునైన యూషాహారమును భుజింపజేసి, ఎండతేతను అగ్నితేతను తాపస్వేదమునుచేయించి మోకాటి పొడవు యెత్తుకలపీఠముపై రోగిని కూర్చుండబెట్టి ఎలుచనిగుడ్డచే వానిచేతుల (తల వెండ్రుకలనుకట్టి, వానిమోచేతులను మోకాలిపై నునిచి, పిడికిట గుడ్డను బిగుదుచొని

యూపిడికిటిచేత వానిమెడ్రక్క పెద్దనరములను దృఢముగ మర్దించవలెను. అట్టిసమయ మున రోగి పండ్లుకొరుకుచు దగ్గుచు నుచ్ఛ్వాసమును విడుచుచుండవలెను.

మరియం పైజెప్పినవిధముగ కూర్చుండురోగియొక్కవీపునందును గొంతుపైనను గుడ్డచుట్టి దానిమధ్యమందు ఎడమఱుటనవ్రేలును దృఢముగనునిచి సిరలను కట్టవలెను. ఇది ముఖముసదక్క తక్కినస్థలములనుండుసిరలను కట్టనట్టివిధి యని తెలియునది.

పిదప బొటనవ్రేలితో చేరకుండు ఎడమచేతి నడిమివ్రేలుతో నాసిరను కొట్టనలెను. పిదప స్పర్శముచేసైనను బొటనవ్రేలితో నదుముటచేసైనను సిరపైకిలేచినదని తెలిసికొని యాసిరయొక్కనడుమ ఫలోద్దేశముల నునిచి కదలకుండ ఎడమచెతపట్టుకొని కుశారిక యనునాయుధముచేత ఆసిరను గుర్తిపెట్టుకొనవలెను. వ్రీహిముఖమను నాయుధముచేత మరల నాసిరను ఒకమారు తాడనముచేసి బొటనవ్రేలితో బాగుగ నదుముకొని వ్రీహి ముఖమను నాయుధముచేతనే ఆసిరను గ్రుచ్చవలెను.

నాసికా-జిహ్వోష్ఠభాగసిరలవేధించుక్రమము

మూ. అగ్రంప్లేనోన్నమయ్యాగ్రే నాసికామపనాసికామ్. ౬౫3
అభ్యున్నతవిదష్టాగ్ర జిహ్వాస్యాథ తదాశ్రయామ్,

వ్యా. నాసికాగ్రమును బొటనవ్రేలిచే పైకెత్తిపట్టుకొని నాసికాసమీపమున నుండుసిరను వేధించ(గ్రుచ్చ)వలెను. పైతాలుప్రదేశమున కళ్ళముగ నాలుకనుదీసికొనివచ్చి యానాలుకయొక్కకొనను దంతములచే బాగుగ కరచికొనియుండునపుడు నాలుకకు అధోభాగమునందుండుసిరను వేధించవలెను.

హస్తసిరావ్యధనక్రమము

మూ. విద్ధ్యేద్ధస్తసిరాంబాహ్వోరనాకృష్టకూర్పరే. ౬౫౪
బద్ధ్వాసుఖోపవిష్టస్య ముష్టిమగ్రుష్మగర్భిణీమ్,
డోలాస్థం వేధ్యప్రదేశాగ్ర పట్టికాం చతురఙ్గులే. ౬౫౫

వ్యా. చేతిలో సిరావ్యధనము చేయవలసినప్పుడు రోగిని సుఖముగ కూర్చుండ నియమించి మోచేతులు వంచక చక్కగ చేతిని చాపి యుంచి బొటనవ్రేలు అరచేతిలో నిమిడియుండునట్లు పిడికిలిబట్టించి చేతిలో సిరావ్యధనముచేయదలచిన ప్రదేశమునకు పైభాగమున నాల్గంగుళములదూరమున గుడ్డ చుట్టియకట్టి హస్తమునందు సిరను వేధించ వలెను.

పాదమున సిరావేధనక్రమము

మూ. పాదేతు సుస్థితేఽధస్తాత్ జానుసన్ధేర్నిపీడితే,
గాఢంకరాభ్యామాగుల్ఫం చరణే తస్యచోపరి. ౬౫౬

ద్వితీయం కుఞ్చితే క్షిప్తే ఆరూఢే హస్తవత్తతః,
బద్ధ్వావిద్ధ్యేత్సిరాం, ఇత్థమనుక్తేష్వపిలక్షయేత్. ౬౫౭

వ్యా. పాదమును సుస్థముగ భూమిపై నుంచుకొనియుండునపుడు మోకాలిసంధికి క్రింద చీలమండపరకు బిగువుగ హస్తములచే మర్దించి, క్రింది నునిచి యుండుకాలిపై కెండపకాలిని కొంచెముగ వంచియుంచుకొనియుండునపుడు వేధించవలసినస్థానమునకు పైభాగమున హస్తమునను చెప్పినవిధముగ గుడ్డనుకట్టి పాదములయందు సిరను వేధించ వలెను. ఇత్తెఱంగునసే అనుక్తములగు తక్కినస్థలములయందును సిరావ్యధనముచేయుటకు తగినవిధానముల నూహించి స్వబుద్ధి గల్పించి సిరావ్యధనముచేయునది.

ప్రదేశభేదముచే నుపయోగించుశస్త్రములు

మూ. మాంసలే నిక్షిపేద్దేశే ప్రిహ్యాస్యం ప్రిహిమాత్రకమ్,
యవార్ధమస్థ్నిముపరిసిరాం విధ్యేత్కుఠారయా. ౬౫౮

వ్యా. అధికముగ మాంసముకలిగి బలిసియుండుప్రదేశమున వడ్లగింజంతప్రమాణముగల ప్రిహిముఖమును శస్త్రమును ప్రయోగింపవలెను. మఱియు అస్థులపై నుండు సిరలను వేధించునపుడు తారికయనుశస్త్రమును అర్ధయవప్రమాణము ప్రయోగించ వలెను.

సమ్యక్స్రావలక్షణములు

మూ. లాఘవం వేదనాశాన్తిః వ్యాధివేగపరిక్షయః,
సమ్యగ్విస్రావితే లిఙ్గం ప్రసాదో మనసస్తథా. ౬౫౯

వ్యా. సిరావ్యధనము చేయుచోట దుష్టరక్తము చక్కగ పడినప్పుడు శరీరము చులకనై బాధ నివర్తించును. వ్యాధియొక్కవేగము నశించును. మనస్సు నిర్మలముగ నుండును. ఇట్టి లక్షణములబట్టి దుష్టరక్తము చక్కగ స్రవించె నని యెఱుంగునది.

సమ్యగ్విద్ధాదిలక్షణములు

మూ. సమ్యగ్విద్ధే స్రవేద్ధారా యస్త్రే ముక్తేతు న స్రవేత్,
అల్పకాలం వహత్యల్పం దుర్విద్ధాత్తైలచూర్ణవత్. ౬౬౦
సశబ్దమతివిద్ధేతు స్రవేద్ఫేనేన ధార్యతే,

వ్యా. పైచెప్పినవిధిప్రకారము సిరావ్యధనముచేసినప్పుడు ఆట్టిసిర చక్కగ వేధింప బడినచో రక్తము ధారగ స్రవించును. కట్టుబడినకట్టును విప్పినచో రక్తము స్రవించక తనంతనే నిలుచును. బాగుగ వేధింపబడనియెడ కొద్దికాలమువఱకు రక్తము కొంచెముకొంచె ముగ స్రవించునుగాని ధారాళముగ పడలదు. ప్రమాణమునకన్న నధికముగ వేధింపబడిన

సిరనుండి రక్తము శబ్దముతోగూడి యధికముగ స్రవించును. అట్టియెడ తైలమును చూర్ణ మును ప్రయోగించినను మిక్కిలి కష్టముచ రక్తము నిలుచునుగాని తనంతట నిలువదు.

అప్రవృత్త క్తాస్రావమునకు వేల్లాదిలేపము

మూ. అసమ్యగస్రే స్రవతి వేల్లవ్యోషనిశాన్వితైః. ౬౬౧
సాగారధూమలవణతైలైర్దగ్ధ్వోత్సృజామముఖం,
సమ్యక్ప్రవృత్తే క్తోస్రేన తైలేన లవణేనచ. ౬౬౨

వ్యా. రక్తము బాగుగ స్రవించకుండినయెడ వాయువిడంగములు, త్రికటుకములు, పసుపు, గ్రంథికగరము, కరిదూపము, లవణము వీనిన్నిటిని మర్దించి ముద్దగజేసి దీనిచేత సిరయొక్కద్వారమున లేపము చయునది. రక్తము బాగుగ స్రవించునపుడు కొంచెము ఉష్ణ ముగ నుండుతైలమున లవణము కలిపి సిరాముఖమున పూయవలెను.

దుష్టరక్తము స్రవించుక్రమము

మూ. అగ్రే స్రవతిదుష్టాస్రం కుసుమాభ్దివపతికా,
సమ్యక్ప్రస్నత్యస్వయం తిష్ఠేత్ శుద్ధం తదితి నాహరేత్. ౬౬3

వ్యా. కుసుంభిపుష్పవ్వానందు రక్తపర్ణంబును కొంచెముగ పచ్చనిరంగును కలిసియుం డును. అట్టిఱంగునసే చెడ్డరక్తమును మంచిరక్తంబును సిరలయందు చేరియుండును. అట్టి సిరను వేధించి రక్తమును స్రవింపజేయునపుడు పీతవర్ణముకలిసిన దుష్టరక్తము తొలుత స్రవించిపిమ్మట శుద్ధరక్తము తనంతనదె స్రవించక నిలిచిపోవును. దుష్టరక్తము బాగుగ స్రవించి మంచిరక్తము ఒకవేళ తనంత నిలువనిచో నేమరియుండక అట్టిమంచిరక్తమును గమనించి స్రవింపచుండునట్లు లావలెను. రక్తము ప్రాణమునకు ముఖ్యాధారము కావున నయ్యది స్రవించినచో హానికల్గును; కావున శుద్ధరక్తమును వడలనియీక యాపుట ముఖ్యమైనపని.

రక్తస్రావమునమూర్ఛాదులయందు చయదగినవిధానము

మూ. యస్త్రం విముచ్యమూర్ఛాయాం వీజితేవ్యజనైః పునః,
స్రావయే న్మూర్ఛితపున స్త్వపరే ద్యుస్త్ర్యహేపివా. ౬౬౪

వ్యా. సిరావ్యధనముచ రక్తమును స్రవింపజేయునపుడు మూర్ఛగ్రస్తినయెడ యంత్రము నూడదీసి విసరుచు శీతోపచారములచ రోగినిసేదదేర్చి కొంచకొంతసేపు ఆగి మరల రక్తమును స్రవింపజేయవలెను. మరల రోగికి మూర్ఛగ్రస్తుకైడ దుష్టరక్తమునుకూడ నాదినమున స్రవింపజేయక నిలిపి మరుసటిదినమునసైనను, మూడవదినమునసైనను రక్త మును స్రవింపజేయవలెను.

దుష్టరక్తస్రావసంకరకృత్యము

మూ. స్రుతే రక్తే శనైర్యన్త్ర మపనీయహి మామ్బునా,
ప్రక్షాళ్యతైలస్సోతాక్తం బన్ధనీయం సిరాముఖమ్. ౬౬౫

వ్యా. దుష్టరక్తము చాగుగ స్రవించినపిదప యంత్రమును మెల్లమెల్లగా నూడదీసి సిరాముఖమును చల్లనినీళ్లచే కడిగి దానిపై తైలమును బూసి గట్టిగ బంధింపవలెను.

వాతాదిదుష్టరక్తలక్షణము

మూ. వాతాచ్ఛ్యావారుణం రూక్షం వేగస్రాగ్ఫేనిలం,
పిత్తాత్పీతాసితం విస్రమన్యస్ఫుష్ణం స చన్ద్రికమ్. ౬౬౬
కఫాత్ స్నిగ్ధమసృక్పాణ్డు తన్తు మత్పిచ్ఛిలం ఘనం,
సంసృష్టలిఙ్గం సంసర్గాత్ త్రిదోషం మలినావిలమ్. ౬౬౭

వ్యా. వాతమువల్ల చెడినరక్తము శ్యామారుణవర్ణంబులు కలిసి రూక్షమై నురుగుతోగూడి లేటనై వేగముగ గడలి స్రవించును. పిత్తముచే దుష్టమైనరక్తము పచ్చని రంగును నలుపును దుర్గంధంబును కల్గి చంద్రికముతో గూడి చిక్కనై స్రవించును. కఫముచ దుష్టమైనరక్తము స్నిగ్ధంబును, పాండువర్ణంబును, తీగెవలె నుండునదియునై స్రవించును. రెండేసిదోషములచే చెడినరక్తము అట్టి రెండుదోషములకు వేరువేరజెప్పినలక్షణములతో గూడినదయి స్రవించును. త్రిదోషముచ దుష్టమైనరక్తము త్రిదోషములకు వేరువేరజెప్పినలక్షణములన్నియు కలిసి కలబోత మలినమై స్రవించును.

క్షీణాదులకు రక్తస్రావకాలనియమము

మూ. అశుద్ధం స్రావయే దూర్ధ్వయోః సాయమహ్న్యపరేపివా,
క్షీణస్య బహుదోషస్య మూర్ఛయాభిద్రుతస్యవా. ౬౬౮
స్నేహోపస్కృతదేహస్య పథ్యాభుక్తవతోదూషితం,

వ్యా. వాతాదులచ దుష్టమై చెడినరక్తమును పైజెప్పిననియమమును విడువక రక్తమును స్రవింపజేసి, మరల నాటిసాయంకాలమునసైనను మరునటిదినమునసైనను రక్తమును స్రవింపజేయవలెను. మఱియు శరీరము క్షీణించి దోషము ప్రబలముగనుండి మూర్ఛగ్రస్తమున్నయెడ ఆట్టివానికి స్నేహవిధానముచే స్నిగ్ధశరీరునిగజేసి యొకపథ్యకాలమునకు పైన వానికి మరల సిరావ్యధనముచేసి రక్తమును స్రవింపజేయవలెను.

దుష్టరక్తసామశేషానుజ్ఞ

మూ. కిఞ్చిచ్ఛేషేఽపి దుష్టాస్రే నైవ రోగోఽతివర్తతే. ౬౬౯
సశేష మప్యతోథార్యం న చాతిస్రుతిమాచరేత్,

వ్యా. చెడ్డరక్తము కొంచెము మిగిలియున్నను రోగము వృద్ధికాజేరదు; కావున దుష్టరక్తము కొంచెము శేషించియున్నపుడే రక్తస్రావమును నిలుపవలెను. శుద్ధరక్తము ప్రాణాధారమైనది కావున అధికముగ స్రవింపజేసినయెడల వాని కల్గును. కావున కొంచెము దుష్టరక్తము మిగిలియున్నను బాధకముగాదు. గాన ఎప్పుడైనను రక్తము నధికముగ స్రవింపజేయరాదు.

పైజెప్పినరీతిగ శేషించినదుష్టరక్తమును శమనౌషధములచే శమింపజేయవలెను. ఈవిషయమును సుశ్రుతు లిట్లు పలికించిరి:—"సశేషం దుష్టరుధిరమపి కుర్యాద్విచక్షణ:, న చాతి ప్రస్రుతిం కుర్యాత్ శేషం సంశమమాపద్యతే"

దుష్టరక్తస్రావపరిమాణము

మూ. అశుద్ధం బలినోఽప్యస్రం నప్రస్థాత్ స్రావయేత్పరమ్. ౬౭౦
అతిస్రుతేవా మృత్యుస్యాన్నిర్ధారణావాచలామయాత్,

వ్యా. బలిష్ఠుడగునుండుపురుషునకైనను దుష్టరక్తమును ప్రస్థపరిమాణమునకన్న నధికముగ వెడలింపరాదగదు. అట్లుకాక ప్రమాణమును కధికముగ స్రవింపజేసినచో మరణము సంభవించును. లేక దారుణములగువాతరోగములు కల్గును.

స్థానభేదముచే రక్తస్రావపరిమాణభేదము

మూ. శాఖాసూపసమాస్రంతు శోణితస్యావసేచనమ్. ౬౭౧
ముఖే పాదావశేషం స్యాత్ అన్యత్ర శేషయేత్.

వ్యా. హస్తపాదములయందు రక్తమోచనముచేయునపుడు దుష్టరక్తము పూర్తిగ స్రవించి కనంతట శుద్ధరక్తము నిలుచునంతవరకు రక్తస్రావము చేయనగును. ముఖమున రక్తమోక్షముచేయుచెడ నాల్గవపాలు మిగులునట్లును, మిక్కినస్థలములయందు దుష్టరక్తములో సగము మిగులునట్లును రక్తస్రావముచేయనగును.

వమనాదులయందు ప్రస్థపరిమితి

మూ. వమనేచ విరేకేచ తథా శోణితమోక్షణే. ౬౭౨
సార్ధత్రయోదశపలం ప్రస్థమాహుర్మనీషిణ:,

వ్యా. వమనమునందును విరేచనమునందును రక్తమోక్షణమునందును ప్రస్థపరిమాణముచెప్పఁబడుచున్నరపలము ఒకప్రస్థమని గ్రహింపవలెను. (అనగా 16 పలములు కాదని భావము.)

రక్తము స్రవించకుండుటకు కారణములు

మూ. ధీమార్చాయస్త్రశైథిల్య కుణపశస్త్రాతితృప్తయ:, ౬౭౩

తామత్వావేగితాస్వేదా రక్తస్యాస్రుతిహేతవః,

వ్యా. భీయము, మూర్ఛ, యంత్రమ(కట్టు)ను దృఢముగగాక శిథిలముగ ప్రయోగించుట, శస్త్రమునకు పదునులేకుండుట, అధికముగ తృప్తిగల్గినట్లు భుజించియుండుట, బలహీనము, మలమూత్రవాతాదివేగములు కల్గియుండుట, చెమటపుట్టించకయుండుట ఈకారణములచేత రక్తము ధారాళముగ పెడలదు. పైపెచ్చినకారణములు రక్తస్రావమునకు ప్రతిబంధకములు కావున ఆట్టిభయాదులు కల్గియుండునపుడు రక్తమోక్షణము చేయంజనదని భావము.)

దుష్టరక్తమును పెడలింపనిచో గల్గురోగము

మూ. అనిర్హారితేతు దుష్టాస్రేరాగశ్వయథువేదనాః. ౬౭౮

వ్యా. పైపెచ్చినరీతిగ దుష్టమైనరక్తమును పడలింపకున్నయెడ శరీరము ఎఱ్ఱబడును. వాపు కల్గును. పోటు మొదలగుబాధలు కలుగును. .

రక్తాతిస్రావమునకు ప్రతిక్రియ

మూ. అతిస్రుతే హి రుధిరే సేకశ్శీతేన వారిణా,
స్వాదుశీతకషాయాన్న పానమాలేపనం హితమ్. ౬౭౯
సిరాగతం వా విభ్రష్టం వీణాదిహరిణాద్యపృక్,
పాతవ్యం తే న వా దగ్ధమృదితే నానువాసనమ్. ౬౮౦
ఉపచారైరుపచరే ద్వ్యథాయథ ముపద్రవాన్,
తా మేవ వా సిరాం విధ్యేత్ వ్యథా స్రస్మదన స్తరమ్. ౬౮౧
సిరాముఖం వా త్వరితం దహేత్తైశలాకయా,

వ్యా. రక్తము అధికముగ స్రవించినచో చల్లనైయుండుసీళ్లచే కడుపవలెను. మరియు మధురఅన్నమును శీతఅన్నమును కషాయరసఅన్నమైన యన్నపానాదులను ఆలేపనఅన్నమును హితకరము. మరియు బీంక లేడి మున్నగుఅంతువులరక్తమును త్రాగవలెను. లేక ఆట్టి రక్తములచే ననువాసనము (పస్తికర్మ)చేయనగును. ఆట్టిసమయమున సంధవించినయుపద్రవములను తత్తదనుకూలముగ నుపచారములచేయవలెను. మరియు మునుపు వేధించియుండుప్రదేశమునకు సమీపమున మరల సిరను వేధించువలెను. లేక అతిశీఘ్రముగ రక్తము స్రవించుసిరాముఖమును కాల్చబడినశలాకచేత కాల్చవలెను.

సిరావ్యధనమున నిమిమతనిర్ణయము

మూ. వామపాదతలే కట్యాం దక్షిణే చరణే తథా. ౬౮౨

వామహస్తే లలాటేచ వధ్యే త్వఙ్ఙ్సిరాః క్రమాత్,
అథవా పాదయోః పాణ్యోః ఫాలే సప్తదినాన్తరమ్. ౬౭౯
అపాఙ్గే ద్వేలలాటేచ జిహ్వాయాం శిరసీ తథా,
ద్వేచోపనాస్యే వేధ్యవ్యే వేధ్యవ్యే చోపకర్ణయోః. ౬౮౦
ఉత్తరేఽహని సంస్థాప్యా ధ్యాన్యం సమవజాయతే,
ఉత్తరేఽహనిగ్రాహ్యా లలాట్యాత్తు చిరంరుజి. ౬౮౧
అక్షిరోగేతు నస్రావ్యే త్యవోచ దృభగవాన్మిః,

వ్యా. ఎడమకాలు, చంకలు, దక్షిణపాదము, చామహస్తము, నుదురు అను నీయైదుస్థలములయందలిసిరలు వేధింపదగును. లేక పాదములయందలిసిరలను హస్తముల యందలిసిరలను నుదుటిసిరలను ఏడుదినములకులోపల వేధింపనగును. మరియు నేత్రాంత ములయందు రెండుసిరలును, నుదుటియందును, కొలుకయందును, నాసాసమీపస్థలముల రెంటియందును, రెండుచెవులసమీపస్థలములయందును సిరల వేధింపదగును. మరియు కర్ణములయందు సిరావ్యవధనము చేయునప్పుడు సిరావ్యధనముచేసిన మరునటిదినము రక్త స్రావమును నిలుపవలెను. లలాటమున సిరావ్యధనముజేయునప్పుడును మరునటిదినమున రక్తమును నిలుపవలెను. బాధ అధికముగనుండునేని చిరకాలమునకు రక్తమును నిలుప వలెను. నేత్రవ్యాధులయందు ఒకప్పుడును రక్తస్రావము చేయదగదు. ఇత్తెఱంగు (పైకెప్పిన రీతిగ)నిమియుమరాజు నిర్ణయించిచెప్పెను.

జలగలభేదము

మూ. జలౌకసోనృణాం యే చ చతుఃషడ్డ్యఙ్గుళాః. ౬౮౨
తాసుచాల్పశిరస్కన్థాః సుకుమారాస్తనుత్వచః,
అధఃకాయే స్త్రియస్థూలాః పుమాంసస్తు విపర్యయే. ౬౮౩
అర్ధచన్ద్రనిభాకారాః పురోవృత్తాశ్చతాసుతం,
చిరోష్ణే బహ్వదోపేచ పుమాంసోఽన్యత్ర తు స్త్రియమ్. ౬౮౪

వ్యా. జలగలు మనుజులయొక్కఆంగుళములచే నాల్గు, లేక ఐదు, లేక ఆరంగుళ ములపరిమాణము నిడివికల్గియుండును. అందు చిన్నతలలుకల్గి సుకుమారములై నిండివైభాగ మున పలుచనిచర్మముకల్గి స్థూలములైయుండునవి స్త్రీజాతిలోచేరినవి. ఇందుకు విరుద్ధ లక్షణములుకల్గి అర్ధచంద్రునిబోలె వంకరలైయుండు ప్రక్కవర్తులాకారములైనవి పురుష జాతిలోచేరినవి. ఈరెండిటిలో చిరకాలమునుండి యనుసరించియుండురోగమునందును,

ప్రబలమైన దోషముకలరోగమునందును పురుషజాతిజలగలను ప్రయోగింపవలెను. తక్కిన దోషములయందు స్త్రీజాతిజలగలను ప్రయోగించునది.

విషముతోగూడినజలగలలక్షణము

మూ. దుష్టామ్బుమత్స్యభేకాహి శవకోథముల్లోద్భవాః,
రక్తాశ్వేతాభృశం కృష్ణాః చపలాస్థూలపిచ్ఛిలాః. ౮౫౫
ఇన్ద్రాయుధవిచిత్రోర్ధ్వ రాజయోరోమశాశ్చతాః.
స్థూలమధ్యాః పరేక్ష్మాణాః పృథ్వ్యామన్దవిచేష్టితాః. ౮౫౬
అగ్రాహిణోల్పపాయినో దుష్టోదకసముద్భవాః,
సవిషావ్యజే దేవ.....

వ్యా. ఆకలములు పడియుండుటచే చెడిననీటియందును, మత్స్యములు కప్పలు పాములు మున్నగునవి చచ్చిచెడిననీటియందును, మురుగుర్లయందును, పుట్టినజలగలు విషముతోగూడియుండును. అయ్యవి రక్తవర్ణంబులును, శ్వేతవర్ణంబులును, కృష్ణవర్ణంబులునై స్థూలములుగను మిక్కిలి చలనస్వభావంబులుగను పిచ్చిలంబులునై యుండును. మరియు నవి ఇంద్రధనుస్సుబోలి చిత్రవర్ణములైనరేఖలు నిడుపుగకర్గి రోమముంలతోగూడియుండును. అందు కొన్ని మధ్యభాగమున స్థూలములై నిమిదలై మెల్లగ సంచరించుస్వభావము కల్గియుండును. చెడిననీటిలోబుట్టిన కొన్ని జలగలు చక్కగ పట్టుగానజాలవు. ఒకవేళ పట్టుకొనినను రక్తమును కొద్దిపీల్చును. ఇవియిన్నియు విషముతోగూడినజలగలు. కావున వీని నెన్నడును రక్తమును పీల్చుటకై యుపయోగింపంజనదు.

విషరహితజలూకాలక్షణము

మూ. .....తతశ్చామ్బుసమ్భవాః. ౮౫౭
నిర్విషాశ్చలశాస్త్రావాః వృత్తాసీలోర్ధ్వరాజయః,
యుక్తాజ్ఞాశ్శిఘ్రపాయినోల్ప బలవత్యోమవాశనాః. ౮౫౮
కషాయ పృష్ఠాస్తన్వఙ్గో కిఞ్చిత్పీతోదరాశ్చయాః,

వ్యా. కలువలు తామరసాచు కల్గి శుద్ధమై నిర్మలముగ నధికమైనజలమున బుట్టిన జలగలు విషరహితములుగ నుండును. అయ్యవి పాచివలె శ్యామవర్ణము కల్గి గుండ్రములై నల్లనియూర్ధ్వరేఖలు కల్గి యుండును.అతిదీర్ఘంబులును హ్రస్వంబులును కాని యాకారము కల్గియుండును. రక్తమును అతిశీఘ్రముగ పీల్చును. మిక్కిలి అధికముగ రక్తమును త్రాగును. వానివీపు కషాయ(మంజిష్ఠి)పర్ణము కల్గి కొంచెము పచ్చనైనయుదరభాగంబును కృశించినశరీరంబును కల్గియుండును.

రక్తపానముచే మదించినజలగలస్వరూపము

మూ. తాఅప్యసృగ్వమనాత్ ప్రతతంచ నిపాతనాత్. ౬౮౯
సీదంతి సలిలం ప్రాప్య రక్తమాత్తా ఇతి త్యజేత్,

వ్యా. పైపెచ్చినరీతిగ విషరహితములైనజలగల నోటినుండి దుష్టమైనరక్తమును కక్కించవలెను. అత్తెఱంగురక్తమును చక్కగ గ్రక్కించకుండుటచేతను ఎల్లప్పుడు రక్తమును పానముచేయుటవలనను రక్తమునే మత్తిల్లియుండును. వానిని యుదకముచే నిండిన కుండలో నునిచిన కదలక సంకటపడుచుండును. అట్టిమదించినజలగలను రక్తస్రావమునకై యుపయోగింపంజనదు.

జలూకాప్రయోగక్రమము

మూ. అథేతరాస్వరజనిస్సవేఽమ్బుసిసంఘ్లాతాః. ౬౮౦
అవస్థి సోమే తక్రే వా పునర్భాష్వాసితాజలే,
నీరుజో మృత్కరీషాభ్యాం కుతాశ్యాపి విక్షుయేత్. ౬౮౧
లాఘయే ద్ఘృతమృ క్షస్య రక్తక్షస్రనిపాతనైః,
పిబన్తీరున్నతస్కన్ధాశ్ఛాదయే న్మృదువాససా. ౬౮౨

వ్యా. పిదప మంచిలక్షణములుకలజలగను పసుపు ఆవాలు ఈ రెండిటికల్కముతో గూడిన జలమునంనైనను కాంజికమునంనైనను మజ్జిగలోనైనను ఈదునట్లుచేసి పిదప శుద్ధమైన జలమున నీదించి దోషరహితముగజేసి మట్టి బూడిదెవీనితోగాని కుతారితోగానివాని శరీరమును రాయవలెను. రోగి శరీరమున రక్తమును పెడలించవలసినచోట మట్టిని నెయ్యిని కలిపియుంచినైనను, శస్త్రముచే గ్రుచ్చి రక్తమును పెడలించినైనను, ఆచోట్లనే జలగను కరిపించవలెను. జలగ తలయెత్తి రక్తమును పీల్చునప్పుడు పలుచనిగుడ్డచే క్రమ్మ(కప్ప)వలెను. అట్లుమూయుటచేత ఈగలు మొదలగువానిచే బాధలేక జలగలు శరీరమున దుష్టరక్తమును బాగుగ పీల్చును.

జలూకాదంశమోక్షణకాలము

మూ. చంశస్యతోదేకణ్డ్వాం హి ప్యాదత్తే శుద్ధశోణితమ్,
విజ్ఞాయతాఅపనయేత్ రక్తగ్రన్థేర్నముచ్యతి. ౬౮3
న చేత్తె న్థవచూర్ణేన తస్యాముఖమువాకిరేత్,

వ్యా. జలగ కరచినొనినచోట పోటుగాని దురదగాని పుట్టినచో జలగ మంచిరక్తమును పీల్చుచున్నదని యెఱింగి ఆజలగను రక్తమును పీల్వనీయక విడదీయవలెను. అయ్యది రక్తపానమునుండి మరలి పట్టువిడువనియెడ సైంధవలవణమును దానినోటిపై చల్లవలెను.

జలూకావమనక్రమము

మూ. పటుతైలాక్తవదనాం శ్లక్ష్ణఖడ్డనరూషితామ్. ౬౯౪
వామయే దథవా చిఞ్చా ఫలామ్లోష్ణముఖామిమామ్,

వ్యా. జలగలను విడదీసినపిదప వానినోటిపై సైంధవలవణముతోగూడినకూరెను పూసి సన్ననిదియ్యపుకూరచుచ్ఛి వమనముచేయించవలెను. లేక చింతపండుపులుసుసైన జలగనోటుంచినచో నయ్యది రక్తమును వెడలగ్రక్కును.

శోషించినదుష్టరక్తస్రావము

మూ. అశుద్ధా స్రావయేద్దంశాన్ హరిద్రాగుడమాక్షికైః. ౬౯౫

వ్యా. జలగలవిడదీసిన వెనుక దుష్టరక్తము మిలిగియున్నచో పసుపు, బెల్లము, తేనె ఈమూడిటిని జలగకాటున నునిచి శోషించినదుష్టరక్తమును మరల వెడలించవలెను.

రక్తమోచనానంతరము చేయదగినయుపచారము

మూ. విస్రావితాస్వజస్రన్యఃశీతైః ప్రక్షాలితం జలైః,
శతధౌతాజ్య పిచునాతద్దంశమవగుణ్ఠయేత్. ౬౯౬
పీతమాత్రం జలూకాభిః పరిషిఞ్చేద్ఘృతేనవా,
శోణితం స్థాపనీయేన స్థాపయిత్వా ప్రసాదయేత్. ౬౯౭

వ్యా. పైజెప్పినరీతిగ జలగల ప్రయోగించి దుష్టరక్తమును వెడలించినవెనుక జలగకరిచినకాటును చల్లనినీళ్లచే శుభ్రముగకడిగి, శీతశతధౌతఘృతముచే తడుపబడినప్రత్తిచే గప్పవలెను. లేక ఘృతముచే తడుపవలెను. మరియు సిరావ్యధనమునజెప్పినవిధుల ప్రకారము రక్తమును మరల యథాస్థానమున నిలుపనగును. మరియు నయ్యది ప్రసన్నముగ (నిర్మలముగ)నగుటకు దగినయుపచారములను జేయునది.

శేషరక్తసంధారణము

మూ. ఉత్క్లిష్టశేషసంధృక్షైః కషాయస్వాదుశీతలైః,
ప్రయోక్తవ్యస్తథాగాద్యాఃసిద్ధయశ్చ సిరాస్వివ. ౬౯౮

వ్యా. శుద్ధమైనరక్తమును జలగపీల్చినపుడు స్థానమునుండి చలించియున్నపుడు దానిని స్వస్థానమున నిలుపుటకై కషాయమధురరసంబులును శీతలంబులునై యౌషధముల ప్రయోగించుటచే సుపచరించునది. ఈవిషయమై ఔషధయోగములను సిరావ్యధనమున జెప్పినవానిని గ్రహించునది.

దుష్టరక్తస్రావఫలము

మూ. దుష్టరక్తాపగమనాత్ సద్యోరోగరుజాంశమః,

వ్యా. చెడ్డరక్తము బైటవెడలుటచేత నాక్షణమునసే రోగములు దానగల్గుబాధ లును శమించును. వాపు తాపము మున్నగునుపద్రవంబులును శాంతినొందును.

శుద్ధరక్తము వెడలుటచే గల్గునుపద్రవములు, వానియుపచారములు

మూ. శుద్ధాస్రేఽతిస్రుతే దంశోత్పకణ్డూశోథవేదనాః. ౬౯౯
భ్రమమూర్ఛాజ్వరమదాః క్రియా యోజ్యా యథాయథం,

వ్యా. శుద్ధమైనరక్తము అధికముగవెడలినచో జలగ కరచినకాటునందు దురదయు వాపును పోటును కల్గును. మరియు బడలు తిరుగును. మూర్ఛగ్రమ్మును. జ్వరమువచ్చును. తిక్కయెత్తిన ట్లుండును. అట్టియెడ నాయాయుపద్రవములకు దగినయుపచారములజేసి వానిని శాంతినొందింపవలెను.

పర్యుషితదుష్టరక్తస్రావశ్యకత

మూ. అశుద్ధం చలితం స్థానాత్ స్థితం గర్తం వ్రణాశ్రయే. ౭౦౦
వ్యస్మిన్భవేత్పర్యుషితం తస్మా న్తత్స్రావయేత్సుధీః,

వ్యా. దుష్టమైనరక్తము జలగలు పీల్చునప్పుడు స్వస్థానమునుండి చలించి వ్రణ మునసే ఆశ్రయించి చిరకాల మున్నయెడ నయ్యది విశేషముగ పులిసి కుళ్లును. కావున అట్టిదుష్టరక్తమును మరల స్రవింపజేయవలెను.

జలగలు దుష్టరక్తమును పీల్చుక్రమము

మూ. సంపృక్తా దుష్టశుద్ధాస్రాత్ జలూకాదుష్టశోణితమ్. ౭౦౧
ఆదత్తే ప్రథమం హంసః క్షీరం క్షీరోదకాదివ,
రక్షేత్ రక్తమదాహ్యాయుః సప్తాహంతానపాతయేత్. ౭౦౨

వ్యా. దుష్టరక్తంబును మంచిరక్తంబును రెండునొకటిగ (పాలునీళ్లువలె) కలిసి యుండును. అట్టియెడ నీళ్లుగలిసినపాలను హంసగ్రహించుభంగి మంచిరక్తమునకలిసినదుష్ట రక్తమునే జలగలు తొలుత పీల్చును. (జలగలకు చెడ్డరక్తమునందు రుచి యధికముగ నుండును కావున తొలుత చెడ్డరక్తమునే పీల్చి పిమ్మట మంచిరక్తమును పీలువ వారంభిం చును; కావున ఆసమయము కనిపెట్టి జలగలను విడదీయవలెనని భావము). మరియు నొక తూరి రక్తమును పీల్చినజలగలు రక్తపానమునంజేసి మత్తిల్లియుండును, కావున అట్టిజలగ లను ఏడుదినములవరకు కాపాడి మదము అణగినపిమ్మట మరల రక్తమును పీల్చుట కుపయో గింప నగును.

శృంగలక్షణము

మూ. హ్రస్వమధ్యోత్తమాయామేఽష్టౌ దశద్వాదశాఙ్గుళం,
సర్వతః సమరంధ్రంచ చర్మనద్ధాగ్రమూచుకమ్. ౭౦౩
త్రియఙ్గుళప్రవేశాస్యం గవాం శృఙ్గం ప్రయోజయేత్,
విషమారుతరక్తాన్బుదుష్టాస్థ్యపభాషణే. ౭౦౪

వ్యా. రక్తమును పీల్చుటకైన గోశృంగము (పశువులకొమ్ము) ఎనిమిదియంగుళముల పొడవు కల్గియున్నయెడ హ్రస్వప్రమాణము. పదియంగుళములనిడివియున్నచో మధ్యప్రమాణము. పండ్రెండు అంగుళప్రమాణమున్నయెడ ఉత్తమప్రమాణము. అయ్యది నిడివి యెంతయుండునో అంతవరకును రంధ్రము సమప్రమాణముగ నడ్డులేకయుండవలెను. దానిచివరను చర్మము కట్టియుండవలెను. అగొట్టము యొక్కద్వారము మూడువ్రేళ్లు ప్రవేశించునంతటివైశాల్యము కల్గియుండవలెను. అట్టిగొట్టమును విషము, వాతము, రక్తము, జలము ఈనాల్గిటిచే నోరు దుష్టమై మాటలాడ సాధ్యముకానుండునపుడు దుష్టరక్తమును పీల్చుటకై యుపయోగింపనగును.

శృంగముతో రక్తమోక్షణక్రమము

మూ. గాత్రం బధ్వోపరదృఢం రజ్జ్వావపట్టేనవాససా,
స్నాయుసన్ధ్యస్థిమర్మాణి త్యక్త్వా స్రక్షనమాచరేత్. ౭౦౫
అధోదేశప్రవిసృతైః పదైరుపరిగామిభిః,
నగాధఘనతిర్యగ్భిః నపదే పదమాచరేత్. ౭౦౬

వ్యా. శృంగముచేత రక్తమోక్షము చేయవలసినస్థానమునకు పైభాగమున దారముచేనైనను, గుడ్డపేలికచేనైనను గట్టిగ బిగకట్టి యచ్చట నుండుస్నాయువులను సంధులను అస్థులను మర్మములను వదలి క్రిందినుండి పైకివ్యాపించునట్లు శస్త్రముచే కాటుపెట్టవలెను. ఆట్టికాటు మిక్కిలి లోతునను అడ్డముగను వ్యాపింపనుండవలెను. మరియుం కాటుపై మరియొకకాటు పెట్టరాదు. (ఆట్టికాటున శృంగమును (కొమ్మును) ఉనిచి దుష్టరక్తమును పీల్చవలెనని భావము)

రక్షమోక్షణముచేసినవారికిషృతసేచనము

మూ. స్రుతాసృజఃప్రదేహాద్యైః శీతైస్సాన్ద్రాద్యాయుకోపతః,
సతోదకణ్డూశోష్ణస్తం సర్పిషోష్ణేన సేచయేత్. ౭౦౭

వ్యా. పైపెవ్రీనరీతిగ రక్తమోక్షణముచేసికొనినవానికి శీతములగు ప్రలేపాదులు చేసినచో వాతము ప్రకోపించి పోట్లును దురదయు కల్గినవాపుసంభవించును. కావున రక్తమోక్షణముచేసినవానికి సుఖోష్ణమైనసేనిని పూయవలెను.

ఆస్లభక్షణనిషేధము

మూ. సర్వాఙ్గశోఫః క్షీణానాం ఆస్లభోజనసంభవః,

వ్యా. మరియు రక్తమోక్షణముచే క్షీణదేహులు పులుపుగలపదార్థములు భుజించి నచో సర్వాంగమునందును శోఫ సంభవించును.

రక్తమోక్షణముచేయదగనివారు

మూ. దుర్నామోదరశోఫార్శ గర్భిణీ పాణ్డురోగిణామ్. 207
ప్రమేహాణాంచ శ్వయథో గ్నివిస్రావ్యాః కథఞ్చన,

వ్యా. దుర్నామమనురోగముకలవారికిని, ఉదరరోగముకలవారికిని, సర్వాంగశోఫ కలవారికిని, గర్భిణీస్త్రీలకును, పాండురోగముకలవారికిని, వాపుతోగూడినప్రమేహరోగు లకును రక్తమోక్షణము చేయందగదు.

శస్త్రాదులకన్నక్షారముప్రశస్తము

మూ. సర్వశస్త్రానుశస్త్రాణాం క్షారశ్శ్రేష్ఠోబహూనియత్. 208
ఛేద్యభేద్యాదికర్మాణి కురుతే విషమేష్వపి,
దుఃఖాపచార్యశస్త్రేషు తేన సిద్ధిమయాత్యుచ. 210
అతికృచ్ఛ్రేషు రోగేషు యచ్చపానేపి యుజ్యతే,

వ్యా. ఛేదనభేదనాదికృత్యములకుగాను శస్త్రములును ఉపశస్త్రములును పలువిధ ములచే చెప్పబడినవి. అట్టి శస్త్రోపశస్త్రముల కన్నిటిలో క్షారము మిక్కిలి శ్రేష్ఠమైనది. ఏల యనఁ:—క్షారము శస్త్రాదిసాధ్యములైన ఛేద్యభేద్యలేఖ్యాదివ్రణాదులయందు ఛేదన భేదనాదికృత్యములను సుఖముగ జేయును. మిక్కిలి కష్టముచేత శస్త్రప్రయోగముచేయ దగిన నాసార్శస్సు అర్బుదము మున్నగురోగములయందును, హెచ్చుతగ్గులైవిషమస్థితి నుండుప్రదేశములయందును, శస్త్రప్రయోగముచేతను సాధింప నలవికానివ్రణముల యందును, మిక్కిలి ప్రకోపమునొంది కష్టసాధ్యములైనవ్రణాదులయందును క్షారము సుఖముగ నుపయోగింపదగియుండును. క్షారము కేవలము బాహ్యరోగములకేగాక అంత ర్గతరోగములయందు పానాదులకును ఉపయోగింపదగియుండును. ఇట్టికారణములచేత క్షారము శస్త్రాదులకన్న మిక్కిలి శ్రేష్ఠతమమైనదియని యెరుంగునది.

పానలేపనములకు క్షారోపయోగము

మూ. సపేయోఽర్శోఽగ్ని సాథాశ్మగుల్మోదరగరాపిషు. 211
యోజ్యస్సాక్షౌద్రషట్పిత్తకఫాహృద్గ్రహ సుప్తిషు,
భగన్దరాహిచి (ర్బుద) గ్రన్థినాడీదుష్టవ్రణాదిషు. 213

వ్యా. మరియు నాహారము ఆరోగ్యారోగ్యమునందును, అగ్నిమాంద్యమునందును, అశ్మరిగుల్మము ఉదరము విషము ఆధ్మానము శూల మున్నగురోగములయందును పానము చేయదగియుండును.

మషము, శ్విత్రము, బాహ్యార్శస్సు, కుష్ఠము, సుప్తిస్పర్శము తెలియకచర్మము మొద్దుబారియుండుట), భగందరము, అపచి, (ఆర్బుదము), గ్రంథి, దుష్టములగునాడీ వ్రణములు, వీనియందు లేపనమునకై యుపయోగింపనగును.

పిత్తాదిరోగములయందు తారనిషేధము

మూ. సతూభయేఽపి మోక్తవ్యః, పిత్తే రక్తేచ లేఖనే (బలేఽబలే),
జ్వరేఽతిసారే హృన్నాభ్యోరోగీ పాణ్డ్వామయేఽరుచౌ. ౭౧౩
తిమిరే కృతసంశుద్ధా శ్నేయథా సర్వగాత్రగే,
భీరుగర్భిణ్యృతుమతీ స్రోద్దవృత్తఫలయోనిషు. ౭౧౪
విషపీతేఽజీర్ణపాకేచ పీతఘృతే ప్రమేహిణి,
అజీర్ణేఽన్నే శిశౌవృద్ధే ధమనీ సన్ధిరుగ్ణసు. ౭౧౫
తరుణాస్థి సిరాస్నాయు సేవనీగళనాభిషు,
దేశేఽల్పమాంసేవ్రణ మేఢ్రస్రోతో నఖాన్తరే. ౭౧౬
వక్త్రరోగాదృతేఽక్ష్ణోశ్చ శీతవర్ష్మోష్ణదుర్దినే,

వ్యా. పిత్తరోగము, రక్తరోగము, బలాధిక్యము, మిక్కిలి బలహీనము, జ్వరము, అతిసారము, హృదయరోగము, శిరోరోగము, పాండురోగము, అరోచకము, తిమిరమను నేత్రరోగము అను నీరోగములయందును; వమనవిరేచనాదిశోధనచికిత్సజేసికొనినప్పుడును, భయస్వభావముకలవాడును, గర్భవతులైనస్త్రీలును, ఋతుమతియైనస్త్రీలును, స్రోద్దవృత్తఫలయోని యను ఉదావృత్తరోగములస్త్రీలును, విషపానముచేసినప్పుడును, అజీర్ణపాకమను నేత్రరోగమునందును, మద్యపానముచేసినప్పుడును, ప్రమేహరోగమునందును, భుజించినయాహారము జీర్ణముకాకుండునప్పుడును, శిశువులును (బాలురును), వృద్ధులును, ధమనుసంధులు మర్మములు తరుణాస్థిసిరలు స్నాయువులు సేవనులు కంఠము నాళీ అను నీశరీరావయవప్రదేశములయందును, స్వల్పముగమాంసముగల స్థలమునందును, వ్రణములు మేఢ్రము స్రోతస్సులు అను నీప్రదేశములయందును, గోళ్లనడుమను, అను నీవిషయములయందు వైజెప్పినతారమును పానమునకును లేపనమునకునుకూడ నుపయోగింపదగదు. మరియు వక్త్రరోగ మొక్కటిదక్క తక్కిననేత్రరోగములయందును తారము నుపయోగింపదగదు. (వక్త్రరోగమునమాత్రము తారము నుపయోగింపవచ్చును.) మరియు

శీతకాలమైన హేమంతశిశిరఋతువులయందును, గ్రీష్మకాలమునందును, వర్షర్తువునందును, మేఘములు ఆవరించియుండుసమయములయందును, వైజేపినసౌరమును పానాలేపనముల కుపయోగింపంజనదు.

ఇచ్చట ఉద్దవృత్తఫలయోని ఆనుదానిలక్షణము తంత్రాంతరమున నిట్లు చెప్పబడి నది:—"వేగదావర్తనాద్యోని ప్రవేశయతిమారుతః, సఫేనిలం రజశ్చిచ్ఛ్రిత్ ఉదావృత్తం విముఞ్చతి. ఇయు చాఁపడావర్తము వేగముగ యోనిని పీడించి నురుగుతోగూడియుండుఁగోణితమును యోనినుండి మిక్కిలి కష్టముచే వెడలించును. ఇయ్యది యుదావర్తమను యోనివ్యాపత్తు యొక్క భావము.

సర్వకర్మోపయోగ్యసౌరము

మూ. తాలకర్కటికారమ్మా చ త్రాకోరక్తమార్గవః. ౭౧౭
తిలకాణ్డశ్చ తత్సారే సిద్ధే సౌరపలం క్షిపేత్,
సముద్రశుక్తేః సౌరంచ సౌరోఽయం సర్వకర్మసు. ౭౧౮

వ్యా. తాటియాకులు, దోసచెట్టు, ఆరటి, పుట్టగొడుగు (బొక్కలు), ఎఱ్ఱనితోట కూర, నువ్వులచెట్లకాడలు వీనినన్నిటిని సౌరపాకవిధిప్రకారము పక్వముచేసి, అందు సముద్రమునందుముత్తెపుచిప్పలసౌరము నొకపలముచేర్చి సౌరపక్వముచేసిన యియ్యది సౌరకర్మల కన్నిటికిని యుపయోగింపఁబగియుండును.

సౌరపాకప్రక్రియ

మూ. సాగరశుక్తిపలాశద్వాత్రింశత్పలికభసిత ముష్మేస, ప్రక్షోద్వాస కృదూషరమర్ధావశేషక్వేన, అర్ధాఢకేన పక్వా చతుష్పలై శ్శంఖనాభిభసిత్తైశ్చ. ౭౧౯

తస్మిన్ దర్వీపాకే సబుద్బుదనృతే భవేత్సారః, ద్రోణం పలాశకదళీ ఖరమఞ్జరీణాం సౌరస్య షడ్భిరహిమై రుదకార్ధశేష్టు, తావత్పచేద్భవతి భస్మజహీసుమం నసత్పిచ్ఛమచ్ఛుపరం పరిగృహ్య యత్నాత్. ౭౨౦

సౌరేణ కర్కటికయాపటుశాటికైర్వా తత్సారచూర్ణం సితమసృణ మాదరేణ, మృత్తస్య శఙ్ఖశకలస్య పలాన్యథాష్టౌ క్షిప్త్వాత్ర భస్మపయసా పరిపిష్టకల్కైః. ౭౨౧

దన్తీద్రవన్తిత్రివిషాఖలకాలమూలకట్ఫలరామఠవచాచిరిబిల్వ

పత్రైః, సస్వర్జికా జ్వలనలాజ్గలికావ్యామూలై రర్ధార్ధపాలికమితై రపి పార్థమేభిః. 2౨1

సం సాధ్య తత్ర భిషజాసతథా విపక్వం క్షీరోదయో భవతి నైవ తనుర్నసాద్ర్యో, తేనైకవిద్ధవిధినాస పునర్భవన్తి దుష్టారుజోనృషు నగా ఇవ వజ్రదగ్ధాః. 2౨3

వ్యా. సముద్రములోని ఆలుచిప్పలభస్మము మోదుగుకట్టకాల్చినబూడిద వీనిని 32 పలములు తీసి మధ్యములో చవుదుకలిపి వెచ్చబెట్టి దానితో నసేకసార్లు తడిపి వడగట్టి యామధ్యము నొకఆఢ్ఢకమును పాకముచేయుచు నందు శాల్గుపలములు శంఖనాభికాల్చినభస్మమును కలిపి గరిటె కంటుగొనునంతచిక్కగా నగుపఱకు పాకముచేసి ఱుదగలు పచ్చుచుండగా తీసిన నిది యొకవిధమగుక్షీర మగును.

*మోదుగుక్షీరము, అరటిక్షీరము, ఉత్తరేణిక్షీరము వీనిని కలిపి ద్రోణముంచి అందు వేడినీరు ఆరుఆర్ద్రణములుచేర్చి ఆది యెట్టిగా నగువరకు వండవలెను. అటుపిమ్మట జిగురుగలిగి తేటగానుండు నద్దానినితీసి కంబళిగుడ్డతోగాని చక్కనినూలుగుడ్డతోగాని దానిని వడకట్టి యాక్షీరరసములో కొంతతీసి యందు కాల్చినశంఖపుచక్కలు 8 పలములుపడవేసి యాభస్మోదకమంతో నేనూరి యదియు, పిన్ననేపాళము, పెద్దనేపాళము వీని వేళ్లు, అతివస, ఎఱ్ఱచిత్రమూలము, కంకుష్ఠము, ఇంగువ, వస, చిరిబిల్వముఆకులు, గుగ్గిలము, తెల్లచిత్రమూలము, పొత్తిగడ్డ వీనిని ప్రత్యేకము అరపలముచొప్పున దానిలో కలిపి తిరిగి చక్కగా వెనుకటివిధముగా దర్వీప్రలేపము కలుగువరకువండి ఎక్కువ గట్టి పడనివ్వక తీసిన నిది యొకక్షీరమగును. ఈక్షీరముచే నేరోగమునకు చికిత్సించినను తిరిగి రోగముపుట్టదు. ఎట్లనగా నింద్రునివజ్రమనదగు పిడుగుపడిచో చెట్లు ఎట్లుతిరిగి అంకురింపవో అటులనే అని తెలియవలెను.

క్షీరమును ప్రయోగించువిధానము

మూ. క్షీరసాధ్యే గదేచ్ఛిన్నే లిఖితే స్రావితే తథా,
క్షీరం శలాకయా దత్వా శ్లోత్ప్రావృతదేహయా,
మాత్రాశతముపేక్షేత క్షీరకర్మవిచక్షణః,
వ్రణరోగేషు నిర్బుజ్జ్యవర్మీ పిచుమాపునః. 2౨4
మధూచ్ఛిష్టేన వాచ్ఛాద్య కృష్ణభాగం వినిక్షేత్,

*క్షీర మనగా బూడిదెనుసీటెలోకలిపి అనేకసారులు డోలాయంత్రములో వడగట్టినసీరు.

పద్మపత్ర తనుక్షౌరలేపో బ్రూణేఽర్బుదాదిషు. ౭౫౫
ప్రక్షాళ్యదిత్యం నిషణ్ణస్య సమున్నమ్యాస్య నాసికామ్,
మాత్రావిదథ్యాత్పఘ్నాచ్ఛనైత్ తద్వారర్శసికర్ణజే. ౭౫౬
హేయభేషాణినాచాత్ర ద్వారం ప్రచ్ఛాద్యవాక్షతమ్,

వ్యా. క్షౌరప్రయోగముచే సాధింపదగిన అర్శస్సు అర్బుదము మున్నగురోగముల యందు అట్టి ఆరోగ్యంకులములు మున్నగువానిని చేయనలేఖనములజేసినపుడును రక్తమోక్షణముచేసినపుడును సలాకతు గుడ్డపేలికనుజుట్టి అట్టిప్రణమున క్షౌరము(వైజెప్పినశలాకచే) నుంచవలెను. పిదప నూరు అక్షరముల సుచ్చరించునంతకాల మూరనుండవలెను. ఇది సామాన్యముగ క్షౌరప్రయోగవిధి.

మరియు క్షౌరసాధ్యములగువర్మ్ము (కనురెప్పల)రోగములయందు కనురెప్పల వెలికిల దీసి నల్లగుడ్డును ప్రత్తిచేసైనను, తేనెమైనముచేసైనను మూసి అందు తగలనీయక కనురెప్పలయందుమాత్రము క్షౌరమును శలాకముచే నుంచవలెను. మరియు వర్మ్ములయందుపయోగించుక్షౌరము తామరపువ్వులంత పలుచగనుండవలెనుగాని అంతకన్న దళముగ నుండకూడదు. నాసికార్బుదము మున్నగురోగములయందును తామరపువ్వురే కంతపలుచగనుండునట్లు క్షౌరమును ప్రయోగింపవలెను. మరియు నాసికార్బుదరోగములయందు రోగిని సూర్యున కభిముఖముగ కూర్చుండబెట్టి నాసికాగ్రమును వైకెత్తి క్షౌరమును నునిచి యేబదిమాత్రలకాలము ధరించవలెను. (కన్నులుమాత్రము మిక్కిలి సుకుమారము లైనవి కావున స్వల్పమాత్రకాలమే కన్నులలో ధరించవలెను.) మరియు చెవులలో సంభవించు ఆరోగ్యరోగమునందును వైజెప్పినరీతిగనే క్షౌరమును ప్రయోగింపనగును. కర్ణార్శస్సున చెవిరంధ్రమును(క్షౌరము చెవిరంధ్రములో చొరనీయక మూసి ప్రయోగింపనగును.

క్షౌరప్రమార్జనాద్యుపచారములు

మూ. క్షౌరం ప్రమార్జనేనానుపరిమృజ్యావగమ్యచ. ౭౫౭
సుదగ్ధం ఘృతమధ్వక్తం తత్ప్రయోజ్యస్తుకాజ్ఞైకై:,
నిర్వాపయేత్తదాసాజ్యైః స్వాదుశీతైః ప్రలేపయేత్. ౭౫౮
అభిష్యన్దినిభోజ్యాని యోజ్యాని స్నేదనాని (యు) చ,
యదిచ స్థిరమూలత్వాత్ క్షౌరదగ్ధం నజీర్యతే. ౭౫౯
ధాన్యామ్లబీజయష్ట్యాహ్వాతైలైరాలేపయేత్తతః,
శోధనాని ప్రలేపాంశ్చ కషాయాన్లవర్తయః. ౭౬౦
వ్రణాధికారే యట్రోక్తం తచ్చాత్రాపి నియోజయేత్,

వ్యా. పైజెప్పినరీతిగ క్షారమును ప్రయోగించి నియమితమైనమాత్రకాలము నిరీక్షించి పిదప పథ్యము మొదలగువానిచే క్షారమును తుడిచి క్షారము చక్కగ పనిచేసినదా? లేదాయని చక్కగ గమనించి క్షారముచే చక్కగ దగ్ధమైనస్థలమున లేపనమును నేతిని కలిపి పూసి, పాలచేనైనను పెరుగుమీనిలేటచేనైనను కాండికముచేనైననుకడిగి మధురంబులును చల్లనివియు నైనపస్తువ్రలను నేతిలోకలిపి పూయవలెను. క్షారవిధిజేసినపిదప కఫమును వృద్ధి నొందించునవియు నగుమిరుములు పెరుగు మున్నగునన్న పానాదులను క్షారముచే దగ్ధమైన స్థానము శిథిలమగుటకై యందదలంగించవలెను.

మరియు క్షారముచే దగ్ధమైనస్థానము రోగము దృఢమైనమూలము కల్గియుండుట వలన శిథిలము(పైజెప్పినయాహారాదులచే)కాపండుచెడ రోగముకల్గినస్థలమున ధాన్యామ్ల బీజము (పులిసినయన్నము), అతిమధురము, నువ్వులు ఈమూటిని నూరి లేపనముచేయ నగును.

మరియు వ్రణాధికారమునజెప్పిన వ్రణశోధనములైన ప్రలేపములును, కషాయములును, వర్తులును మున్నగునవి యుపయోగింపనగును.

క్షారసమ్యగ్దగ్ధాదిలక్షణములు

మూ. యథామృదుసమస్పర్శం పక్వజామ్బవసన్నిభామ్. 230
ఈషత్ స్ఫుటితతామ్రాగ్రం సమ్యగ్దగ్ధం తదావదేత్,
విపర్యయేతు దుర్దగ్ధం కణ్డూజాడ్యాదిభిస్తథా. 231
క్షారః తత్ర పునఃపాత్యైః; శోఫజ్వరవిసర్పకైః,
దాహారాగశిరోరోగపాకిరక్తాతివిస్రవైః. 232
ఊష్మణా మూర్ఛయా చాపి దగ్ధమత్యగ్నిమాదిశేత్,

వ్యా. క్షారమును ప్రయోగించినస్థలమున మృదువై సమస్థితినుండి చక్కగ పండిన నేరేడుపండువంటిరంగుకల్గి కొంచెము చిట్లినట్లు చీలికలుకల్గి కొసయందు తామ్రవర్ణము కల్గియున్నచో నయ్యది క్షారముచే చక్కగ దగ్ధమైన(కాలుపబడిన)దని యెరుంగునది. పైజెప్పినలక్షణములకు విరుద్ధమునుండి దురద, మొద్దుబారియుండుట మున్నగులక్షణములు కానపచ్చినచో బాగుగ దగ్ధముకాలేదని యెఱుంగునది. ఆట్టియెడ మరల క్షారమును ప్రయోగింపనగును.

మరియు క్షారమును ప్రయోగించినపుడు అస్థలమున వాపును, జ్వరంబును, విసర్పంబును, అధికముగమంటయు, ఎరుపురంగును, తలనొప్పియు, పుండును, అధికముగ రక్త

స్రావంబును ఆవిరివచ్చునట్లు ఉష్ణంబును, మూర్ఛయుకల్గినచో శీతమునే మిక్కిలి శీతల మని (అతిదగ్ధమని) యెఱుంగునది.

నాసాదిఇంద్రియములయతిదగ్ధలక్షణములు

మూ. గుదే విశేషాన్మూత్రసంరోధాతి ప్రవర్తనమ్. 232
పుంస్త్వోపఘాతో వృషణస్య సదనాద్ధ్రువమ్,
నాసాయానాసికా పంక్షరణా కాఙ్క్షినోదగ్ధవః. 233
భవేన్న విషయాజ్ఞానం తద్వత్ శ్రోత్రాదికేష్వపి,

వ్యా. శీతమునే గరష్ఠాహారము విశేషాధిక్యముగ దగ్ధమైనచో మలమూత్రములు వెడలకుండును. లేక ఒకప్పుడు మలమూత్రము లధికముగ వెడలును. పురుషత్వము (వీర్యము)నష్టమగును. గుదము అధికముగ చీలి దానంజేసి మరణముకూడ సంభవించును.

మరియు శీతమునే నాసిక అతిదగ్ధమైనచో ముక్కుదూలము పగులును. ముక్కు ముడుచుకొనును. ముక్కునకు వాసనను గ్రహించుశక్తి చెడిపోవును. ఇత్తెఱంగునే చెవులు మున్నగునింద్రియములు యధికముగ దగ్ధములైనపుడు ఆయాయింద్రియవ్యాపారముల నుడిగి చెడిపోవును.

శీతాతిదగ్ధోపచారములు

మూ. జ్వరాతిసారమూర్ఛార్తిర్వమనం శీతవిభ్రమే. 234
పాయయేదతివేగే (యోగే) తుతంచ శీఘ్రం ఘృతం దధి,
సగుడం వా దధిరసం తైలం వా ససితోపలమ్. 235
స్వరసస్య కపిత్థాన్మూద్దాడిమామలకాత్తథా,
దద్యాత్ప్రస్థాసర్పిషః ప్రస్థం పచేత్ శీతార్తినుత్ ఘృతమ్. 236

వ్యా. శీతము యథోక్తముగకాక వ్యస్తముగ పనిచేసినచో జ్వరము, అతిసారము, మూర్ఛ, పోటు మున్నగుబాధ, వమనము మున్నగునుపద్రవములు సంభవించును. అట్టి పైపెచ్చిన అతిదగ్ధమనందు అతిశీఘ్రముగ పెరుగును నేతిని కలిపి త్రాగించవలెను. లేక బెల్లమును పెరుగులో కలిపి త్రాగించవలెను. మాంసరసముసైనను, పంచదారతోకూడిన తైలముసైనను త్రాగించవలెను. మరియు వెలగపులుసును, దానిమ్మపులుసును, ఉసిరికకాయల పులుసును రెండేసిప్రస్థములును, నెయ్యి యొకప్రస్థమును కలిపి ఘృతపాకవిధి ననుసరించి పక్వముచేసి యాఘృతమును సేవించినచో శీతాతియోగమున గల్గినయుపద్రవములు శాంతినొందును.

◆ క్షౌరవిధిచేరక్తాతిస్రావమునకుపచారములు ◆

మూ. శోణితే నాతివృత్తేతు బాహ్యాన్తాగ్ని సిరావిధిః,
అతిప్రవృత్తం వూర్ధ్వేక్తే రాశునిర్వాపయేన్తుహుఃి. 23ఎ
వాతపిత్తహరాశ్చేష్టాః సర్వాశ్చ శిశిరాః క్రియాః,
అతోఒధికప్రమాణం యఃి తద్దాహ్యావసకృద్దహేత్. 24ం
యానం పానం దివాస్వప్నం గుర్వాన్నమతిభోజనమ్,
వ్యాయామం కలహాం చైవ కృతక్షౌరవిధిస్త్యజేత్. 24ం

వ్యా. క్షౌరముచే రక్తము విశేషముగ స్రవించుచెడ సిరావ్యధనమునందు రక్తాతి యోగమునకు చెప్పినయుపచారములను, అగ్నికాపంబును చేయునది. అంతట నిలువక మిక్కుటముగ రక్తము స్రవించుచెడ పైచెప్పినఘృతము మస్తు ఆరనాళము మున్నగువానిచే నుపచరించి నిలుపనగును. వాతపిత్తహరంబులును, పలుదెరంగులైన శిశిరోపచారంబులు నన్నియు మిక్కిలి హితకరములు. అంతట నిలువక మిక్కిలి రక్తము స్రవించుచెడ సిరా విధియందు చెప్పినరీతిగ పలుమారు అగ్నిచే (దహింపదగినస్థలములు)పలుమారు దహించునది.

మరియు గుట్టములు మున్నగువానిపై సవారిచేయుట, కల్లు సారాయి మున్నగు వానిని త్రాగుట, పగలు నిదురించుట, గురుత్వముచేయుఆహారముల భుజించుట, మితి మీరి భుజించుట, దేహమునకు శ్రమమును కల్గించుపనులచేయుట, కలహమాడుట వీని నన్నిటిని క్షౌరకర్మ చేసికొనినవాడు విసర్జింపవలెను.

◆ క్షౌరకర్మజ్ఞానావశ్యకత - దానిప్రాశస్త్యము ◆

మూ. విషాగ్నిశస్త్రైశనిమృత్యుకల్పఃక్షౌరోభవత్యల్పమతిప్రయుక్తఃి,
సవేవ సమ్యగ్జ్ఞతిమత్ప్రయుక్తఃరోగాన్నిహన్యాదచిరేణఘోరాన్.

ఇతిక్షౌరవిధిః.

వ్యా. తెలివితక్కువయగువైద్యుడు విధానంబును అనుభవజ్ఞానంబును తెలియక క్షౌరము నుపయోగించినచో నయ్యది విషమును అగ్నిని శస్త్రమును మృత్యువునుబోలి ప్రాణహరంబై యుండును. అట్టిక్షౌరమే విధానము అనుభవమును చక్కగ తెలిసి దేశకాల దోషమూహ్యాదుల చక్కగ కనుఁగొనిన వైద్యవరునిచే ప్రయోగింపబడినచో మిక్కిలి క్రూరతరములగురోగముల నన్నింటిని అతిశీఘ్రముగ రూపుమాపి యమృతతుల్యమై యారోగ్యము సొనకూర్చును. (కావున క్షౌరమును మిక్కిలి జాగరూకుడై యుపయోగింపవలె ననుట).

అగ్నికర్మ, దానిశ్రేష్ఠత్వము

మూ. అగ్నిః ఔషాదపిశ్రేష్ఠః తద్ధ్యగానామసంభవాత్,
భేషజౌషధశస్త్రేభ్యస్తు సిద్ధానాం ప్రసాధనాత్. 283

వ్యా. అగ్నికర్మ ఔషధప్రయోగమునకన్న మిగులశ్రేష్ఠము, ఏలన:—నిష్ఫలమైన కాల్చబడినవ్రణమును మొదలగురోగములు మరల నొకప్పుడును జనింపవు. మరియు ఔషధములచేతను ఔషధముల ప్రయోగించుటచేతను శస్త్రములచే ఛేదనాదికృత్యములుచేసినను శమించకుండురోగములు అగ్నికర్మ (నిష్ఫలకాల్చుట)చే శాంతినొందును; కావున నీరెండు కారణములచే నగ్నికర్మ మిగుల శ్రేష్ఠమైనది.

అగ్నికర్మను చేయదగినస్థానములు

మూ. త్వచిమాంసే సిరాస్నాయు సన్ధ్యస్థిషు సయుజ్యతే,

వ్యా. చర్మమునందును, మాంసమునందును, సిరలయందును, స్నాయువ్రణయందును సంధుల (కీళ్ల) యందును, అస్థులయందును అగ్నికర్మను జేయందగును.

చర్మమునందును మాంసమునందును అగ్నిదానము చేయుక్రమము

మూ. భూశంఖమూర్ధ్నోగణేషు అభిష్యన్దవిమన్థయోః. 284
అజ్ఞగ్లౌనౌ చర్మకీలేమషకే తిలకాలకే,
సంస్తమ్భే సరుజేవాజ్ఞే శస్త్రక్షారశలాకయా. 285
పిప్పల్యజాశకృత్సూర్యకాస్తగోదన్తవర్తిభిః,
తృగ్దాహోగణ్డమాలాయాం అస్రావృద్ధౌతథార్బుదే. 286
ఆరోహిభగన్దరగ్రన్థి దుష్టనాడీవ్రణేషుతు,
పూయాలసేవ గాఢేచ వ్రణే సూచీ శలాకయా. 287
జామ్బవౌష్ఠమధూచ్ఛిష్ట మధుస్నేహవసాగుడైః,
హేమాయస్తామ్రరజత కంసైర్వాం సేదహేద్భిషక్. 288

వ్యా. కనుబొమలయందును, కణతలయందు శిరమునందును కల్గివరోగములయందును, అభిష్యన్దమనునేత్రరోగములయందును, విమన్థమనురోగమునందును, ఆవయవములు బడలినప్పుడును, చర్మకీలము మషము తిలకాలకము అనుచర్మగతరోగములయందును, స్తంభించి నొప్పితోగూడియుండు ఆవయవమునందును, ఈరోగము లన్నిటియందును ప్రాణమువలె నుండుశలాకచేసైనను, పిప్పలిఅజ్ఞ మేకపింటిక ఈకొంటిచేసైనను, సూర్యకాంతము గోదంతము వర్తి మున్నగువానిచేసైనను అగ్నికర్మను చర్మముపై జేయవలెను.

(పైజెప్పిన శరశలాకాదులను నిప్పున విధ్యుక్తముగ కాల్చి కనుబొమలు మున్నగుస్థలముల యందు జనించినరోగములయందు చర్మముపైన కాల్చవలెనని భావము).

మరియు గండమాల, ఆంత్రవృద్ధి, అర్బుదము, అర్శోరోగము, భగందరము, గ్రంథి, దుష్టములగుగాడీవ్రణములు, భూయాలసము, అవగాఢ (మిక్కిలి లోతుగాఁబుట్టిన) వ్రణములు ఈవ్రణరోగములన్నిటియందును, సూదులచేనైనశలాకములచేనైనను, జాంబవౌష్ఠమనుశలాకచేనైను మైనము, తేనె, స్నేహద్రవ్యము, వస, బెల్లము అనువీని కాల్చియైనను, బంగరు ఇనుము రాగి రెండి కంచు అనునీలోహములచేనైనను మాంసము నందు కాల్చవలెను.

సిరాదులనుండగ్నికర్మచేయువిధానము

మూ. శ్లిష్టవర్త్మాస్రసృక్ప్రాప్తం...వదన్తనాడ్యుపపక్ష్మసు,
నీల్యసమ్యగ్వ్యధేచ్ఛిన్నే సన్ధిస్నాయుసిరాస్థిసు. 278
లగణేచ సిరాదీనాం దాహో మాంసోదితైర్హితః,

వ్యా. శ్లిష్టవర్త్మము, అసృక్ప్రాప్తము అనునేత్రరోగములయందును, దంతన డియను దంతరోగమునందును, ఉపపక్ష్మమను నేత్రరోగమునందును, నీలికమను రోగమునందును, సిరావ్యధనముచేయునప్పుడు సిరావ్యధమున అసమ్యగ్యోగముకల్గినప్పుడును, సిరచ్ఛిన్నమైనపుడును పైజెప్పిన (మాంసదాహమునకుజెప్పిన) మైనము మున్నగువానిచేతను శలాకచేతను సిరాదాహము చేయవలెను. మరియు సిరలు, సంధులు, స్నాయువులు, సిరలు, అస్థులు వీనినిగూడ పైజెప్పినజాంబవౌష్ఠాదులచేతనే అగ్నికర్మచేయదగును.

అగ్నికర్మకనర్హులు

మూ. నదాహోద్ధ్వర్మశరదోః అస్యేద్వాతోరవారితా. 280
అన్తశ్శల్యాస్రసృజోభిన్నకోష్ఠా భూరివ్రణాతురా,

వ్యా. ఎండకాలమునందును శరత్కాలమునందును అగ్నికర్మచేయంజనదు. మరియు తీరకర్మకు నిషేధింపబడినవారందరును అగ్నికర్మకు తగరు. మరియు లోపల శల్యముకల వారును, భిన్నమైనకోష్ఠముకలవారును, వ్రణములచే మిక్కిలి పీడింపబడినవారును అగ్ని దాహమునకు అర్హులుకారు. (అగ్నికర్మయన శలాకాదులను నిప్పున కాల్చి రోగముకల్గిన చోట వానిచే రక్తవేయుట యని భావము).

పిత్తప్రకృతిగలవాని కగ్నికర్మచేయువిధానము

మూ. పైత్తికం వాత్యయాయుక్తే విహితోష్ణప్రతిక్రియమ్. 281

పిచ్ఛిలాశంచ విదహేత్.....

వ్యా. మరియం పిత్తప్రకృతికలవానికి ఉష్ణమునకు దగినప్రతిక్రియచేసి పిమ్మట పైకెప్పిననిషిద్ధకాలమునందును అగ్నికర్మ చేయదగును. పిచ్ఛిలమైనవ్రణాదులయందును అగ్నికర్మ చేయదగును.

రక్షవేయుపద్ధతి

మూ. .....అథ దాహోత్తరమాతురమ్,
ప్రాక్శిరశ్శాయినం స్నిగ్ధైః ప్రబలైరవలమ్బితైః. (తమ్) 2౫౨
చామ్బవోష్ణాదిభిస్తప్తైః దీప్తాగ్నిసదృశప్రభైః,
అర్ధేన్దు బిన్దువలయస్వస్తిక ప్రతిసారణైః. 2౫3
సరేఖాష్టాపదైర్వ్యాధిస్థానానుగుణకల్పనైః,
విదహేద్భిషగాసమ్యగ్దాహలక్షణసమ్భవాత్. 2౫౪

వ్యా. రక్షవేయవలసినరోగిని తూర్పుప్రక్క తలయుండునట్లు పరుండబెట్టి వానికి స్నేహితులును బలశాలురు నగువారు కదలనీయక రోగిని పట్టుకొనియుండ నియమించి, వ్యాధి రక్షవేయవలసినస్థానము మున్నగువాని కనుగుణముగ అర్ధచంద్రాకారముగనైనను బిందురూపముగనైన గుండ్రముగనైనను స్వస్తికాకారము(+)గనైన రక్షవేయవలసిన స్థానమున గుర్తుకై రేఖల నిర్మించి, పిదప జాంబకాష్ఠము మున్నగుశలాకలను నిప్పువలె కెంపుగనగునట్లు కాల్చి వానిచేత పైగుర్తుపెట్టినస్థలమున రక్షవేయునది. ఇత్తెఱంగున చక్కగ కాలినచిహ్నములు కనిపించునంతవరకును కాల్చవలెను.

సమ్యగ్దగ్ధలక్షణములు దాహానంతరకృత్యములు

మూ. వాతోపహితకైర్వ్యక్తైః అదిభిర్భాసిభిర్యేస్మృతాః,
త్వగ్దాహేశబ్దదుర్దగ్ధత్వక్సజోక్తం చ సముద్భవైః. 2౫౫
మాంసదాహేఽల్పశోఫార్తి శుష్కస్రుక్చితోవ్రణః,
కపోతవర్ణతాచాత్ర, సమ్యగ్దగ్ధే ప్రయోజయేత్. 2౫౬
స్నిగ్ధశీతైస్తు గాఢోరగక్తచన్దనగైరికైః,
లేపస్సాజ్యామృతైరూర్ధ్వం పిత్తవిద్రధివత్క్రియా. 2౫౭
ఇతిపరహితే కాయచికిత్సాసూత్రాధికారః.

వ్యాధి పైకెక్కినరీతిగ రక్షలువేయునపుడు రోగికి బాధతెలియకుండుటకై వానికి వినుటకు మనసు కింపైనమాటలు చెప్పుచు వానిపై పలుమారు చల్లనినీళ్లు చల్లుచునుండవలెను. మరియు చర్మమున కాల్చునప్పుడు చుయ్యనుశబ్దము పుట్టును. ఇంపుగాని (కమురు) వాసన కల్గును. చర్మము ముడుచుకొనును. ఇట్టిలక్షణములబట్టి చర్మము బాగుగ కాలినదని యెఱుంగునది. మాంసదాహమునందు కొద్దిగ వాపుకల్గును. బాధ అధికముగనుండును. వ్రణము తుష్కించి ముడుచుకొనియుండును. పావురమువలె తెల్లనిరంగుకల్గియుండును. ఇవియే సమ్యగ్దగ్ధ (చక్కగకాలిన) లక్షణములు. అట్టి సమ్యగ్దగ్ధలక్షణములు కానవచ్చిన పిదప స్నిగ్ధంబును శీతంబునైన రక్తచందనమును గైరికమును (కావిరాయిని) నేతితో మెత్తగనూరి రక్షవేసినస్థలమున పూయవలెను. పిమ్మట పిత్తవిద్రధివలె నుపచారాదుల నాచరించవలెను.

ఇత్తెఱంగున కాయచికిత్సకుసంబంధించినసూత్రాధికారము సమాప్తము.

పరహితసంహిత

సర్వరోగసామదాయిక ప్రాయశ్చిత్తాధికారః, పఞ్చమోఽధికారః

మూ. అథ కర్మక్షయోపాయాః హేతువ్యాధివిపర్యయౌ,
స్నేహాసహాత్యక్షాద్యే గాంచద్వాద్వ్యధికర్మితాః. ౧
ఏకాం కృచ్ఛ్రమితి కృచ్ఛ్రద్వేతిప్రకాన్ద్రాయణోక్తే,
గవామలాభేనిష్కం వా స్యాచ్చకృచ్ఛ్రితికృచ్ఛ్రకే. ౨
జపేద్వాలేషి (తత్సూక్తం) కూశ్మాండగణహోమకృత్,
సర్వపాపప్రణుత్స్నగ్ధం; అయం వ్యాధి విపర్యయః. 3

వ్యా. పిమ్మట పాపకర్మక్షీణించుటకు దగినయుపాయము చెప్పబడును:—అట్టి యుపాయము హేతువిపర్యయమనియు, వ్యాధివిపర్యయమనియు రెండువిధములు. (హేతువిపర్యయమన:—వ్యాధిని పుట్టించునట్టికారణమగు పూర్వపాపమునకు విరుద్ధమయినది. వ్యాధులకు నేరుగ విరుద్ధమైనది రోగవిపర్యయము.) వ్యాధులచే గల్గినక్లేశము నోర్చుటకుకష్టము కావున అట్టియుపాయముల నాచరించుటకు ముఖ్యమైనది. అందు వ్యాధిపీడితుడు హేతువిపర్యయమునకై కృచ్ఛ్రవ్రతమునుజేసినచో నొకగోవును దానము చేయవలెను. అతికృచ్ఛ్రమునుచేసినచో రెండుగోవుల దానముచేయనగును. చాంద్రాయణ వ్రతమునుజేసినచో మూడుగోవులను దానముచేయవలెను. (అనగా నట్టికృచ్ఛ్రాదులు చేయలేనివాడు గోదానము చేయవలెననిభావము) అట్టిగోవులులేనియెడ ఒకగోవుకు ఒక నిష్కము (నిష్కమనగా ఒకకాసు)వంతున ప్రత్యామ్నాయముగ దానముచేయవలెను. ఇది హేతువిపర్యయమైనయుపాయము. మరియు అట్టిదిచేయలేనివాడు గోవుతోకను పట్టుకొని)గోసూక్తమును జపించి కూశ్మాండగణహోమములజేసినచో నానావిధపాపము లును శాంతినొందును. ఇదియును హేతువిపర్యయమగును. వ్యాధి విపర్యయమైనయుపా యము ఈక్రిందవిపులముగ రోగప్రతిరూపదానము హోమములు మున్నగునవి చెప్ప బడును:—

ఆరోగ్యమునకు సూర్యోపాసనక్రమము

మూ. ప్రతిమూద్విప్రకారాధిదేవతాదేవతాత్మికా,
ఆదాతు దేవతా తత్ర తతః పూజ్యాధిదేవతా. ౪

ప్రాయేణ సూర్యస్సర్వేషాం రోగాణా మధిదేవతా,
ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ ఇతి ఖ్యాతాహిచ స్మృతిః. ౫
హోమ్నః ఫలం తదర్థం వా తదర్థం తేన కల్పయేత్,
సూర్యం ద్విలోచనం పద్మే ద్వే దధానం కరద్వయే. ౬
షోడశద్వాదశాస్రో వాహస్తాత్తైన్నడ్డలీకృతే,
ద్వాదశేనోత్తరప్రాచ్యాం హస్తోచ్ఛ్రియాంచ వేదికామ్. ౭

వ్యా. ఉపాస్యమైనదేవత అధిదేవతయనియం దేవతయనియం రెండులింగములు. అట్టిదేవత కథిష్ఠానరూపమైన ప్రతిమలును దేవతాప్రతిమయనియం అధిదేవతాప్రతిమ యనియం రెండువిధములైయుండును. అందు తొలుత ప్రధానదేవతను పూజించి పిదప నధిదేవతను పూజింపదగును. రోగాదులు సంభవించినపుడు అయ్యవి నివర్తించి యారో గ్యముచేకూరుటకై సూర్యుని ఉపాసించవలెను. ఈవిషయమును "ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అను స్మృతివాక్యము చాటుచున్నది. (కావున నారోగ్యము నభిలషించువారు సూర్యు నుపాసింపవలెను.) ఆట్టియుపాసనమునకు కావలసినప్రతిమను ఒక పలము, ఆరపలము, లేక కాల్పలమైనపరిమితికలబంగరుతో రవిప్రతిమను నిర్మించవలెను. అట్టి సూర్యప్రతిమకన్నులును రెండుకమలములతోగూడిన రెండుచేతులును కల్గియుండ వలెను. మరియు పదునారుచేతులైనను, లేక పండ్రెండుచేతులైనను, లేక యెనిమిదిచేతు లైనను ఆప్రతిమకు కల్గియుండవలెను. ఆట్టి సూర్యప్రతిమను వైశేషికినపరిమితిప్రకారము బంగరుచే నిర్మించి యింటిలో నుత్తరమునకును తూర్పునకును నడమనుండు నీశాన్యదిశ యందు ఒకపండ్రెండుమూరలవిస్తీర్ణ ముండునట్లు మండలమును నిర్మింపవలెను. ఆమండల మున వాయుదిశయందు ఒకమూరెడుఎత్తు కల్గియుండునట్లు ఒకవేదికను నిర్మింపవలెను.

ఆచార్యవరణము

మూ. బ్రాహ్మణం వేదశాస్త్రజ్ఞం దాన్తం శాన్తం కుటుమ్బినం,
సత్యసన్ధం సదాచారం యువానం కరుణామృదుమ్. ౮
దరిద్రం మన్త్రతన్త్రజ్ఞం నివృత్తంచ పరిగ్రహాత్,
ఆచార్యం వరయేద్భక్తి నమ్రస్సత్కారపూర్వకమ్. ౯

వ్యా. వేదశాస్త్రములు చక్కగ తెలిసినవాడును, బాహ్యేంద్రియములను అంతరింద్రి యములను నిగ్రహించినవాడును, దారపుత్రాదికుటుంబముకలవాడును, సత్యముపల్కు స్వభావముకలవాడును, మంచియాచారములుకలవాడును, దయచే మృదువైనమనస్సుకల వాడును, దరిద్రుడును, మంత్రతంత్రముల జక్కగ తెలిసినవాడును, దుర్వాసనములేకయ

కుండువాడునుగను సద్బ్రాహ్మణుని మిక్కిలిభక్తి కలవాడై నమస్కారపూర్వకముగ పూజాదివిధుల సత్కరించి తా జేయదలచినశాంతికర్మకుగాను(కృత్యముల నెరవేర్చులకై) ఆచార్యునిగ వరించవలెను.

బలిదానము

మూ. కృతోపవాసస్తాం రాత్రౌ ప్రతిమామధివాస్యసః,
అర్ధరాత్రే యుతో విప్రైః చతుర్భిర్మండలాద్బహిః. ౧౦
ప్రాచ్యాం పాయసమాంసాదిబలిం నిక్షిప్య మన్త్రితః,
"ఆదిత్యాబుధవోరుద్రాః దేవభూతాని పన్నగాః. ౧౧
బలినానేన దత్తేన శాన్తిం కుర్వన్తు సర్వశః,"
జాగృయాత్.....

వ్యా. వైశేషికవిధిగ నాచార్యుని వరించి నాటికిన ముపవాసముచేసి సూర్యప్రతిమను ధాన్యము మున్నగువానియం దధివాసముచేయించి, అర్ధరాత్రికాలమందు నల్గురు బ్రాహ్మణులతోగూడి, మండలమునకు బైట తూర్పుదిక్కునపాయసము మాంసము మున్నగువానిని "ఆదిత్యాబుధవో—సర్వశః" అనుమంత్రము నుచ్చరించుచు బలినుంచి, నాటిరాత్రి జాగరముండునది.(ద్వాదశాదిత్యులును దేవతలును విశ్వేదేవులును పృథివ్యాది పంచభూతములును పన్నగంబులును వీరుచరును నాయొసంగు నీబలిదానముచేత తృప్తి నొంది శాంతిని కల్గింతురుగాక యని మంత్రమున కర్థము)

సూర్యాదిపూజావిధానము

మూ. .....ఉపసిస్నాత్వా థారయేద్వాససీనవే. ౧౨
నిర్మలే చన్ద్రికా శుక్లే శుక్లమాల్యానులేపనః,
సాలంకారం సపర్యాన్తే మణ్డపస్యాధివేదికమ్. ౧౩
మణ్డలం చతురశ్రం వా తన్మధ్యేఽష్టదళాంబుజమ్,
లిఖిత్వా పిష్టచూర్ణేన తద్బహిఃపర్యుపక్రమాత్. ౧౪
తిలానాం పఞ్చచతురః త్రీన్వా ద్రోణా నథాప్తభిః,
పలైశ్చతుర్భిర్ద్వాభ్యాం వా తామ్రపాత్రం కృతం నవమ్. ౧౫
శాలేయైరక్షతైః పూర్ణం సౌరేణాష్టాక్షరేణతామ్,
స్థాపితాం పఞ్చగవ్యేన వస్త్రాలఙ్కారశాలినీమ్. ౧౬
ప్రతిమామవిన్యస్య తత్ర దేవం దివాకరమ్,
దీప్యమానప్రభాచక్రం సాన్ద్రసిన్దూరరోచిషమ్. ౧౭

దివ్యాభరణసంపన్నం రక్తప్రగ్గన్ధవాససమ్,
సాజ్గహేమారవిన్దస్థ కర్ణికాయాం నిమేదుషమ్. ౧౮
మూలే పూర్వాదిమన్త్రాణాం శుక్రాజ్గారబుధోరగాన్,
గురుమన్దేన్దుకేతూంశ్చ నక్షత్రాణి త్రిశస్త్రిశః. ౧౯
మధ్యతః పూర్వపాత్రాగ్రే రేవత్యన్తానిచానుణమ్,
యథా స్వనామమన్త్రేణ గన్ధపుష్పాక్షతాదిభిః. ౨౦
సరోపచారైరభ్యర్చ్య క్షీరాహారం నివేదయేత్,

వ్యా. వైశేష్పినరీతిగ రాత్రిజాగారముచేసి మరుసటినాడుదయమున స్నానముచేసి నిర్మలములై వెన్నెలబోలె తెల్లనైన రెండుతూతనవస్త్రములను ధరించి తెల్లనిపుష్పమాలికలను తెల్లనిచందనమును ధరించి వైశేష్పినమంటపమున నుండువేదికయందు మండలాకారముగ నైనను చతుర్శ్రముగనైనను మండలముచేసి, దానినడుమ ఎనిమిదిశేకులతోగూడిన పద్మాకారముగ పచ్చిపిండిచేత నిర్మించి, దానిపై ఐదుద్రోణములపరిమితమైనను లేక నాల్గుమూడు ద్రోణములపరిమితమైనను నువ్వులు పోసి, ఎనిమిది లేక నాల్గు లేక రెండుపలములపరిమితి కలరాగిచే క్రొత్తగచేయబడినపాత్ర నుంచి, ఆందు శాలితండులములయక్షతలను నింపి, యాకలశమును వైశేష్పిన యష్టదళపద్మముపై నుంచునది. పిమ్మట వస్త్రాలంకారాదులచే భూషితంబగు సూర్యప్రతిమను సూర్యదేవతాకమైన యష్టాక్షరమంత్రముచే వైశేష్పిన తామ్రకలశముపై నుంచి పంచగవ్యముచే మార్జనముచేయునది. పిదప దేదీప్యమానమైన కాంతిసమూహముకలవాడును, దట్టమైనసింధూరమువంటి కాంతికలవాడును, దివ్యములైన యాభరణములచే నలంకరింపబడినవాడును, ఎఱ్ఱనిపుష్పమాలికలను గంధంబును వస్త్రములును కలవాడును, పూర్ణముగ వికసించిన బంగరుకమలమునందలి కర్ణిక(బొడ్డు)యందుకూర్చొని యుండువాడును నగుసూర్యభగవానుని యావాహనముచేయవలెను. పిమ్మట శుక్రుడు, అంగారకుడు, బుధుడు, రాహువు, గురుడు, శని, చంద్రుడు, కేతువు అను నీగ్రహము లను పూర్వాదిదిక్కులయందు వారివారికి వైశేష్పియుండుస్థానమున వారివారిమంత్రములచే నావాహనముచేయవలెను. పిమ్మట నడునునుంచబడినతామ్రపాత్రకుచుట్టును ఒక్కొక గ్రహమునకు మూడేసినక్షత్రములపంతున అశ్వినిమొదలు రేవతివరకుంగలనక్షత్రముల నిరువదియేడింటిని "అగ్నిర్నః పాతుకృత్తికా" అను మొదలగు ఆయానక్షత్రములమంత్ర ములచే నావాహనముచేసి, గంధము పుష్పములు అక్షతలు మున్నగు పూజార్హద్రవ్య ములచేత షోడశోపచారపూజలజేసి క్షీరాన్నమును నివేదనముచేయవలెను.

శాంతివిధానము

మూ. తత్రైవ సహితో విప్రైః చతుర్భిర్లోహితాన్నవాన్. ౨౧
నిర్వ్రణాన్నవభిర్భక్తాన్ సూత్రైర్భాస్వికరేణవా,
అశ్వస్థానాత్ గజస్థానాత్ వల్మీకాత్తీర్థసంగమాత్. ౨౨
రాజద్వారాచ్చ శకలైః మృత్తికానాంచ చన్దనైః,
రోచనాగుగ్గులుభ్యాంచ పుణ్యతీర్థాన్పురితాన్. ౨౩
పల్లవాలంకృతముఖాన్ శ్వేతవస్త్రేణ వేష్టితాన్,
పఞ్చాభిషేకకలశాన్ స్థాపయిత్వాచ తణ్డులే. ౨౪
ఆపోహిష్ఠాదిభిర్మన్త్రైః హిరణ్యేత్వాదిభిస్త్రిభిః,
పవమానానువాకేన శన్నో దేవ్యనువాకతః. ౨౫
శన్నో వాతానువాకేన భూషయే చాప్యసౌ వాచనాం,
విధాయకత్వబ్రహ్మాణం చతురో బ్రాహ్మణాం జపేత్. ౨౬
అయంతేన మితేవారైః అర్ధేనచ రణేనవా,
హుత్వాపూర్ణాహుతిం చాన్తే ప్రక్షీతావోషమాచరేత్. ౨౭
అనులోమాదక్షిణాంగం అక్షీభ్యామనువాకతః,
ప్రాఙ్ముఖస్యాజ్యసమ్పాతైః అభ్యజ్యాగ్నేశ్చ నిరోగిణః. ౨౮
అభిన్నాగ్రేణ దర్భాణాం హేమగర్భేణ ముష్టినా,
త్రిఃప్రమృజ్యతతశ్శాన్తిం వాచయేత్ బ్రాహ్మణైస్సహ. ౨౯
తే స్నానకలశామోభిః అభిషిచ్య స్వయంపునః,
మార్జయిత్వా యథాపూర్వం దర్భగర్భేణ వాససా. ౩౦
రుక్మం తత్ ప్రతిగృహ్ణీయాత్ సదక్షిణమ్.....,

వ్యా. పిమ్మట ఆచార్యుడు నలుగురుబ్రాహ్మణులతోగూడి నవీనములును ఓడులేని వియ్యమైన విదురాగికలశములను అభిషేకార్థమైయుంచవలెను. ఆట్టికలశములకు నూలు దారములనైనను బంగరుతీగనైనను తొమ్మిది తెచ్చి చుట్టవలెను. మరియు గుట్టములుండు స్థలమునుండియు ఏనుగులుండుస్థలమునుండియు పుట్టనుండియు తీర్థములు కలియుంస్థలమునుండియు రాజద్వారముననుండియు ఇసుకతెచ్చి ఆ ఇసుకను శ్రీగంధమును, గోరోచనమును, గుగ్గిలమును పైజెప్పినకలశములలో నునిచి, పుణ్యతీర్థములజలముచే నిండించి, అందు పంచపల్లవముల నునిచి తెల్లనివస్త్రములచే నలంకరించి చుట్టి, ఆయిదుఅభిషేకకలశములను పైజెప్పినమంటపమున బియ్యముపై నునిచి యలంకరించునది. పిమ్మట నాచార్యుడు

పైవెప్పినవలుగురుబ్రాహ్మణులతోగూడి, "ఆపోహిష్ఠామయోభువః" అనుమంత్రములను "హిరణ్యవర్ణాః...భవన్తు"అనుమూడుమంత్రములను,"పవమానస్సువర్జనః—పునాతు"అనునట్టి యనువాకమును, "శన్నోదేవీరభిష్టయ" అను అనువాకమును, "శన్నోవాతఃపవతాం" అను అనువాకమును, శాంతివాచనమునకు పారాయణముచేసి, పిమ్మట విధాయకులగు నల్గురుబ్రాహ్మణులును బ్రహ్మయు కలిసి నాల్గు బ్రాహ్మణముల జపించి, హోమమంత్రములచే హోమముచేసి, పూర్ణాహుతిని హోమాంతమునచేసి, ప్రణీతాజలముచేత నాయామంత్రములచే ప్రోక్షించవలెను.

పిమ్మట రోగిని తూర్పుముఖముగ కూర్చుండబెట్టి, అక్షీభ్యాం తే నాసికాభ్యాం" అను అనువాకమంత్రములచేత రోగియొక్క ఆయాఅంగములయందు, ఆజ్యసంపాతము (హోమముచేయునప్పుడు ప్రతిఆహుతియందును శేషముగనుండు ఆజ్యమును ఒకపాత్రలోనునిచిన అయ్యది ఆజ్యసంపాతము)చేత ఆభ్యంజనముచేయవలెను. కొనచిట్లకుండు దర్భలచేత బట్టుకొని పిడికిట బంగరునుంచుకొని అట్టిదర్భలచే పైవెప్పినరీతిగ నాయాయంగములయందు అపసవ్యముగ నభ్యంగనముచేయించి ఆపిడికిలిచే మూడుమార్లు అనులోమముగ (శిరమునుండి పాపములకు) నివురవలెను. పిమ్మట శాంతిమంత్రముల జపించుచు ఆచార్యుడు తక్కినబ్రాహ్మణులగూడి స్నానకలశములనెత్తికొని అందలిజలముచే రోగికి అభిషేచనముచేయించి, పిదప ఆచార్యుడుమాత్రము స్వయముగ దర్భచేతబట్టి యాదర్భలచే మంత్రపూర్వకముగ కలశోదకముచే మార్జనముచేసి, కలశమున నుంచిన బంగరుప్రతిమను వస్త్రమును దక్షిణతోగూడ రోగిచేతినుండియు తాను దానముతీసికొనవలెను. (ఆయాకలశములమార్జనముచేసినవారు ఆయాకలశములపైనుంచబడినవస్త్రములను ప్రతిమలను దక్షిణతోగూడ గ్రహించవలెను).

ప్రతిమాదానాదివిధి

మూ. .....అథాతురః,

ఉత్తరాభిముఖశ్శ్వేతవస్త్రమాల్యానులేపనః. 30

శాన్తం గ్రహాణాం నిర్వ్యర్థబన్ధానాంచ విమోక్షణం,

పూర్వాభిముఖమాచార్య ముపశ్యేత్ప్రతిమామపి. 31

గాం తత్ర దక్షిణాం తస్మై మథ్యాహ్నే సముపస్థితే,

"పద్మోద్భవః పద్మకరః సప్తాశ్వోరథవాహనః. 32

ప్రతిమానేన దత్తేన తుష్టస్స్వజగద్గురుః,

ఇహజన్మనియత్పాపం అన్యజన్మనివాకృతమ్. 33

సప్రత్యయాప్రత్యయాభ్యాం తత్సర్వం ఋషయత్వసౌ,
మన్త్రేణానేన దత్వా తం ప్రణిపత్యసమాప్యచ. 3౫
ఆసీమాన్తమనువ్రజ్య తన్ముఖం నాఽలోకయేత్,
ఆచార్యేణాప్యనుజ్ఞాతః ప్రవిష్టోభవనం నిజమ్. 3౬
బుత్విగ్భ్యోఽన్యదక్షిణాం దత్వా కృత్వాఽాధానమగ్నినా,
ధన్వన్తరించ సన్తర్ప్యదీనాఽనాథానుపస్థితాన్. 3౭
మఙ్గళధ్వనినాతోయైః ససర్వౌషధిపల్లవైః,
మన్త్రాభిమన్త్రితైః స్నాతః కృతకౌతుక (బన్ధనైః) మణ్డనః. 3౮
ప్రసన్నతేతాః పుణ్యాహం వాచయిత్వా శతం ద్విజాన్,
తదర్థం వాతదర్థం వా క్రియాసాద్గుణ్యసిద్ధయే. 3౯
మృష్టాన్నైర్భోజయిత్వాథ స్వయంభుఞ్జీతబన్ధుభిః,
యేయేరోగాః ప్రబాధన్తే రాజయక్ష్మాజ్వరాదయః. ౪౦
తేషాం తేషాం ప్రతిచ్ఛన్దదానైస్తాన్యాన్యాః ప్రయత్నతః.

ఇతి సర్వరోగప్రాయశ్చిత్తాధికారః.

వ్యా. వైశేషికనరీతిగ మార్జనాఽక్షతములజేసికొని కలశవస్త్రప్రతిమల దానము చేసినపిమ్మట రోగి తెల్లనివస్త్రములను పుష్పమాలికలను చందనాద్యనులేపములను ధరించి, వైశేషికనరీతిగ శాంతికర్మను చేసి బంధవినిర్ముక్తుడై యాచార్యుని తూర్పుముఖముగ గూర్చుండబెట్టి తాను ఉత్తరాభిముఖుడై ప్రీతితోగూడిన మనస్సుకలవాడైయాచార్యుని బంగరుసూర్యప్రతిమను విధ్యుక్తముగ భూజించి "ఓద్యోద్భవ ఓద్మకర—ఋత్సర్వం ఋషయత్వసౌ" అనుమంత్రముచే మధ్యాహ్నకాలమున నొకబ్రాహ్మణునకు సూర్యప్రతిమను దాన మిప్పించి దానియంగముగ నొకధేనువును దక్షిణగా నియంపవలెను. ఇత్తెఱంగున ప్రతిమాదానముచేసి, దానముతీసికొనినవానిని పొలిమేరదాటునంతవరకను తోడ నరిగి మరలి వానిముఖమును జూడకయే ఆచార్యునియనుమతివడసి తనయింటికి చేరవలెను. పిమ్మట బుత్విజులకు దక్షిణనొసంగి, ఆశ్వినీదేవతలను ధన్వంతరిని భూజించి, అక్కాలమున తటస్థపడిన దరిద్రులను దిక్కతలేనివారిని మనస్సుకు తృప్తికల్గునట్లు సంతోషపరచి, మంగళ తూర్యనినాదములతోగూడ, పలుదెఱంగులైనయోషధులతోడను ఫల్లవాదులతోడనుగూడి మంత్రాభిమంత్రితములైనజలముచే స్నానముచేసి, మనస్సుకు ఉత్సాహమును బుట్టించు నలంకారమునుజేసికొని, నిర్మలచిత్తుడై, పుణ్యాహవాచనమునుజేసి, నూర్గురికైనను ఏబదుగురికైనను ఇరువదియైదుగురికైనను చతుర్విధాహారపదార్థములచే మృష్టాన్నమును సంతృప్తిగ

భోజనంబిడి, తానును బంధుమిత్రాదులనుగలిసి భుజింపనగును.ఇట్టి సంతర్పణముచేసిన తాను చేసినశాంత్రిక్రియ సఫలంబగును. మరియు మనుజులను రాజయక్ష్మజ్వరము మున్నగు నేయే రోగములు బాధించిన దినో [illegible] కరముచేసి వైశ్వానరీతిగ శాంతిచేసి [illegible] యుచు [illegible] చేయు రోగవిషయయూప [illegible] చాలు భక్షనిమ్మయుఁ" అని [illegible]

[illegible]

ముం. త్రిపాచ్ఛ్మ్ష్మ్వాంఘ్రిణిం దర్ష్టాత్రిస్త్రిశీర్ష్ణాజ్వరిం. ౪౧
కాసం కూర్మాజసంస్థానోదీర్ఘోడ్డధరంకృశం,
కరేణ నాదయంతం ఘుణ్ణాం విస్ఫోటోత్థభీషణం. ౪౨
శ్వాసస్త్రిబాహుం పాశాక్షమండలుసముజ్జ్వలం,
హిక్కారోగం పిశాచాభం పతన్నుదాహరామ్యహం. ౪౩

వ్యా. జ్వరము మూడుపాదములును, భస్త్రాయుధంబును, ఎఱ్ఱనికన్నులును, మూడు శిరస్సులును కల్గియుండును. కాసము తాబేటియుంగముపు బోలి దీర్ఘమై దండమును ధరించి కృశతనొంది, చేతితో గంటవాయించుచు, తెరపబడినమిడిగుడ్లుకల్గి మిక్కిలి భయంకరాకారమై యుండును. శ్వాసరోగము మూడుహస్తములును, ఆందొకచేత పాశంబును, వేరొకచేత నక్షమాలికను, మరియొకచేత కమండలమును ధరించియుండును. హిక్కా(ఎక్కిళ్లు) రోగము పిశాచములచే జుట్టబడి ఎతులపై కెక్కికొనియుండును.

రాజయక్ష్మరోగస్వరూపము

మూ. రాజయక్ష్మాకృశతనుః శరచాపాసితర్జనీం,
దధత్త్రిర్నేత్రో దంష్ట్రాభ్యాం దష్టోష్ఠోహస్తముద్యతః. ౪౪

వ్యా. రాజయక్ష్మరోగము కృశించినశరీరముకల్గి నాల్గుచేతులయందు బాణంబును ధనువును ఖడ్గంబును తర్జనియు (చూపుడువ్రేలుచే బెదరించునట్లును)కల్గి, మూడుకన్నులతోగూడి క్రూరములగుకెందుకోరలచే పెదవులకరచికొని బెదరించుచు, చంప నుద్యుక్తమైన ట్లుండును.

ఆర్శోరోగస్వరూపము

మూ. అర్శోరోగః కృశోవక్రః ఖడ్గఖేటభృదూర్ధ్వదృక్,
కపాలమాలాదుర్దర్శః సోష్ణీషః సాహిభూషణః. ౪౫

వ్యా. ఆర్శోరోగము కృశించి వక్రమై కర్తితభేదములు ధరించి పైపూపులు గాచుచు కపాలమాల ధరించుటచే చూడ శక్యముగాక తలపాగకల్గి సారపంతమైన యాధరణములు కల్గియుండును.

గండరోగస్వరూపము

[illegible]

వ్యా. గండరోగము [illegible], పరశువును, ప్రాసము (శూటె)ను, ధనువును, బాణమును వరుసగ ధరించి తలపెద్దుకల వీరభోసిగాని వరువిడినట్లుండును.

జిహ్వాదంతరోగ, భగందరశ్లీపదరోగములస్వరూపములు

మూ. లమ్బాకారా స్థిచౌ జిహ్వా దన్తరోగా ద్విబాహుకా,
భగన్దరగదఃప్రాజః శీర్ణకేశవిబన్ధనః. ౪౭
పద్మాభః పాశాఙ్కుశధరః పీతాసినః కకుద్యుతః,
శ్లీపదః స్త్రీప్రస్తుద్యుః పతకీ తూణధనుర్ధరః. ౪౮

వ్యా. జిహ్వాదంతరోగములు వ్రేలుచున్నతుంట్లును రెండుచేతులును కల్గియుండును. భగందరరోగము మిక్కిలి యున్నతమై తలవెండ్రుకల విరబోసిగొని కాళ్లకుంటియై చేతుల పాశాంకుశములధరించి మూపురముకల్గి పీఠికపై గూర్చొనియుండును. శ్లీపద(బోదకాలు) రోగము స్త్రీయం దాసక్తికల్గి మిక్కిలి బలిసి సురియక త్తిని ధనువును రెండుచేతుల ధరించి యుండును.

మసూరీరోగస్వరూపము

మూ. మసూరి దశవాస్తశ్చ ఖేటదణ్డధనుశ్శరాన్,
ఘణ్టాపాశావసిం శూలం నాగతర్జనికేవహాన్. ౪౯

వ్యా. మసూరీరోగము ఖేటము(డాలు), దండము, ధనువు, బాణము, ఘంట, పాశము, కర్తి, శూలము, నాగము, తర్జని అను నిపదిపరికరణములను పదిచేతుల ధరించి భయంకరముగ నుండును. (మసూరి యన సోపోటకము.)

అనుక్తరోగరూపకల్పనము

మూ. అనుక్తేషు తు రోగేషు రోగాగ్నిజ్వలితేక్షణమ్,
భ్రూభఙ్గభీషణం శక్తిం శూలం పాశాఙ్కుశౌదధత్. ౫౦
చక్రఖడ్గగదావజ్రతూణధనూంషిచ,

నాసాగ్రన్యస్తతర్జన్యా తర్జయేత్ పారిపార్శ్వికాన్. ౪౧
దంష్ట్రాదష్టాధరపుటం దూరాత్ప్రాణిమదక్షిణమ్,
ఊర్ధ్వమాస్యాభిముఖం ధావత్ ప్రహర్తుం పార్శ్వయోర్భృశమ్.
విశీర్ణకేశీరోగాణాం ప్రతిరూపం ప్రకల్పయేత్,

వ్యా. పైశాచికరోగములుకాక తక్కినరోగములస్వరూపము నీక్రిందచెప్పబడు ప్రకారముగకల్పించునది:—రోగమనేయగ్నిచేత జ్వలించుచున్న నేత్రములుకల్గి భీమమయిడిచే భయంకరమై, శక్తికాలము పాశము అంకుశము చక్రము ఖడ్గము గదవజ్రము బాణము ధనుస్సు అను నీయాయుధములను చేతులధరించి, చూపుడువ్రేలిని ముక్కుపై నిడుకొని చెంతనుండువారిని బెదరించుచు, మంత్రములచే పెదవి కరచికొని, ఎడమచేతిని, పైకెత్తికొని యెదురుగ పరువిడుచు, ఇరుప్రక్కల పెద్దుకలవిరబోసికొని, రోగుల చంప బోవునట్లు రూపమును కల్పించవలెను.

ప్రతిమలకు బంగరుపరిమితి

మూ. శతం తస్యాగ్రహస్తం వాహేమ్నో నిష్కాణి తేన తు. ౪౩
అతోఽల్పేనాపి యోఽదద్యాత్ మహాద్దానం నరాధమః;
ప్రతిగృహ్ణాతివా తస్య దుఃఖశోకావహం భవేత్. ౪౪

వ్యా. పైశాచికరోగరూపములతో ప్రతిమలకు నూరునిష్కములబంగరుచేసైనను, ఏబదినిష్కములబంగరుచేసైనను, ఇరువదియైదునిష్కములబంగరుచేసైనను చేయవలెను. అటుకాక అంతకన్న కొద్దువలబంగరుచేత ప్రతిమనుజేసి దానముచేసినచో ఇచ్చినవానికిని తీసికొనినవానికిని దుఃఖము సంభవించును. కావున గొప్పదానమును స్వల్పముగ జేయ దగదు.

రోగప్రతిరూపదానము

మూ. "యేయేరోగాః ప్రబాధన్తే దేహాస్థాస్సతతంతుమామ్,
గృహ్ణీష్వప్రతిరూపంతు సహారోగైర్ద్విజోత్తమ!" ౪౫
మన్త్రేణానేన తద్దద్యాత్ పూర్వరీత్యాకృతార్చనమ్,
బాధమిత్యేవ గృహ్ణీయాత్ తద్రూపం వ్యాధిభిస్సహాః. ౪౬
ఆచార్యోయజమానస్తు మనుమాయాచ్ఛుతం పదమ్,
దర్శనస్పర్శనాలాపాన్ వర్షమేతేన వర్జయేత్. ౪౭

వ్యా. పైజెప్పినపరిమితి ననుసరించి బంగారుతో నారూరోగప్రతిరూపమును యథోక్తముగచేసి పైజెప్పినరీతిగ భూజావిధానమునుజేసి ఆచార్యుని భూజించి "యేయే రోగాఃద్విజోత్తమ!" అనుమంత్రముచే నాచార్యునికి దానమియ్యవలెను. ఆచార్యుడును ఆట్టిదానమును 'నీరోగ్యెక్క సఫలమగునుగాక' యని రోగప్రతిరూపమైనప్రతిమను రోగియొక్కరోగములలోగూడ పరిగ్రహించవలెను. పిమ్మట యజమానుడు దానమును పరిగ్రహించిన యాచార్యునిపెంట నూరడుగులదూర మరిగి మరలి చూడక ఇనయింటికి రావలెను. పిమ్మట నొకసంవత్సరకాలము దానమును తీసికొనినవానితో సంభాషణము దర్శనము స్పర్శనము మున్నగుసంబంధములను బొత్తుగ మానవలెను.

"నాదేహమునందు ఏయేరోగములుచేరి నిరంతరముగ నన్ను బాధింపుచుండునో అట్టిరోగముల ప్రతిరూపమైన యీప్రతిమను ఆరోగములనుగూడ నీవు పరిగ్రహించవలెను" అని పైజెప్పినమంత్రమున కర్థము.

క్రూరవారాదులయందుజనించినవ్యాధికిశాంతికర్మ

మూ. క్రూరవారాస్థితారాశిభారాంశేవిషనాడికాః,
దగ్ధపతిపదషష్ఠ్యష్టపఞ్చమ్యాస్థానపంచకమ్. ౫౫
గ్రహాస్తోభశ్చతుర్థ్యాంగే జాతాఃప్రాయేణమృత్యవే,
అతోఽపమృత్యుహార్థాస్తన్నిష్ఠం మంత్రం మృత్యుఞ్జయం జపేత్. ౫౬
గుడూచీం జుహుయాత్తేన క్షీరేణ స్నపయేచ్ఛివమ్,
వస్త్రం హిరణ్యమాహారం గాం కృష్ణాం మహిషీం మహీమ్. ౫౭
వైద్యజ్ఞం కాలపురుషం దద్యాత్కృష్ణాం స్త్రియానపి,
నానుతాపం భజేద్దత్వా దానం దద్యాదమత్సరః. ౫౮
విత్తశాఠ్యం న కుర్వీత భజేద్వైఫల్యమన్యథా,
నక్షత్రేభ్యో బలిం దత్వా గ్రహయజ్ఞం సమాపయేచ. ౫౯
యది నురాగచ్ఛతి, యాం వ్యాధిం దుస్సాధ్యోపాయమాశ్రితి,

వ్యా. అంగారకవారము మున్నగుక్రూరములైనవారములయందును, క్రూరములగు భరణికృత్తిక మున్నగునక్షత్రములయందును, ఆయానక్షత్రములయొక్క విషనాడ్యంశములయందును, అమావాస్య పాడ్యమి అవ్రమి పంచమి యనుతిథులయందును, గరోత్పత్తి యైనతారా, జన్మ-విపత్-ప్రత్యక్, సైధనము ననుసైదుతారల శని మున్నగుగ్రహములు క్రూరములుగ నున్నపుడును సంభవించినరోగములు ప్రాయికముగ మృత్యువునొందించునుం

శాపమ ఆట్టియపమృత్యువులో లగుటకై మృత్యుంజయ("ఆపమృత్యుమప—స్వాహా"అను) మంత్రమును జపముచేయవలెను. ఆమంత్రముచేతనే గుడూచి (తిప్పతీగె) సమిధలను హోమముచేయవలెను. ఆమంత్రముచే క్షీరము సభిమంత్రించి శిరస్సుపై ప్రోక్షింపవలెను. మరియు వస్త్రమును, హిరణ్యమును, ఆహారధాన్యమును, గల్లనిగోవును, ఎరుమును, భూమిని,

[illegible]

దానము నిష్ఫల మగును. మ ము దివ్రనక్షత్రముల బలివిధానముచేసి ఆదిత్యాదినవ గ్రహములను యధోక్తముగ పూజనము(హోమము)చేసి పిమ్మట పైజెప్పినదానముల నలుపవలెను. ఇత్తెఱంగున శాంతికర్మను చేసినచో సాధింపరానిక్రూరవ్యాధియును అతి శీఘ్రముగ శమించును.

జన్మనక్షత్రాదులయందురోగముగల్గినసంభవించుదోషము

మూ. ఆధానజన్మనిధనప్రత్యగాఖ్యవిపత్కరే. ౬౩
నక్షత్రే వ్యాధిరుత్పన్నః క్లేశాయమరణాయ వా,

వ్యా. గర్భోత్పత్తియైననక్షత్రమునందును, జన్మతారయందును, సైధనతారయందును, ప్రత్యక్‌తారయందును, విపత్తారయందును ఈనక్షత్రములలో వ్యాధి సంభవించినచో మిక్కిలి కష్టము కల్గించును. లేక మరణము నొందించును.

ఆశ్వీన్యాదిజన్మనక్షత్రములగల్గురోగములకు శాంతి

మూ. ఇహాశ్వత్థరాశిజన్మర్క్షోదయసన్ధ్యాసునిర్మలే (లః). ౬౪
గాయత్ర్యష్టోత్తరశతం వారం ద్రవైర్ఘృతప్లుతైః.
హుత్వాతస్తండులే పిష్టలిఖితేష్టారపఙ్కజే. ౬౫
పాత్రం ప్రతిష్ఠాప్య బలిద్రవ్యయుక్తం కృతార్చనమ్,
దేవతానామమన్త్రేణ స్వాహాన్తే నాత్ర సన్నిధౌ. ౬౬
త్రిరాప్లుతస్సింహనాదోద్ధృతే ష్వాయుధపాణిషు,
చైత్యశ్మశానాయతనచత్వరామ్బుచతుష్పథే. ౬౭
వేదారోగశమనాత్ ఇత్థంచాశుద్ధమాశ్వినే,

వ్యా. పైజెప్పినజన్మరాశి జన్మనక్షత్రాదులయందు రోగము సంభవించినపుడు ఉదయకాలమునందైనను సంధ్యాకాలమునందైనను స్నానాదులచే నిర్మలుడై పైజెప్పిన

రీతిగ హోమకుండమును విర్వరచి హోమద్రవ్యమును నేతిలో తడిపి గాయత్రీమంత్ర ముచే నూటయెనిమిదిఆహుతులు హోమముచేసి, మండలమును నిర్మించి, అందు బలి ద్రవ్యములతో గూడిన పాత్ర నునిచి విధ్యుక్తప్రకారము పూజించి, హోమముచేయు

[illegible]

స్థలమున వ్రజసిను ఈ [illegible] వినెడు. ప్రసక్తమ్రమ్ము జన్మతారయైన నానక్షత్రమును నీవిధానము చెయుసది.

మూ. యామ్యేతిలగుడఘృతాక్తాన్యగ్నేయే తిలతణ్డులాన్. ౬౮
ప్రాజాపత్యేహవిర్హోమోదధ్యన్నం సర్వతోబలౌ,

వ్యా. భరణీనక్షత్రము జన్మనక్షత్రమై యానక్షత్రమున రోగము సంభవించినచో నువ్వులను బెల్లమును తేసెసు హోమముచేయువలెసు అగ్ని(కృత్తికా)నక్షత్రమైనచో తిలలును బియ్యమును కలిపి నేతితో తడిపి హోమముచేయునది. రోహిణీనక్షత్రమైనయెడ నేతిని హోమముచేయవలెసు. శ్రవణానక్షత్రములకును దధ్యన్నమును బలిగా నీయ వలెసు.

ఆర్ద్రాదినక్షత్రములందుచేయుశాంతి

మూ. సుద్ధమాషబలిస్నాన్యే గోక్షీరం హోమకర్మణి. ౬౯
పావకం యామ్యవద్రాద్రే పాయసేన బలిక్రియా,
ఆదిత్యే తణ్డులాహుత్వా పూర్వాస్వత్యేతు పాయసమ్. ౭౦
శుద్ధాన్నేన బలిం దద్యాత్ సార్పేన్యగ్రోధపల్లవాన్,
సగ్రామ్యాషధిభిర్హోమోభయాన్నేన బలిక్రియా. ౭౧

వ్యా. మృగశిరనక్షత్రమున బలికి పెసలును ఉద్దులును, హోమమునకు ఆవుపాలును ఉపయోగింపనగును. ఆర్ద్రానక్షత్రమున భరణినక్షత్రమునకుచెప్పిన నువ్వులు బెల్లము తేసె ఈమూడిటిని హోమముచేసి పాయసముచే బలిక్రియను చేయవలెసు. పునర్వసునక్షత్ర మున బియ్యమును, పుష్యనక్షత్రమునకు పాయసమును హోమముచేసి, ఈ రెండునక్షత్ర ములకును శుద్ధాన్నముచే బలిక్రియ చేయవలెసు. ఆశ్లేషానక్షత్రమున మట్టిచిగుళ్లను గ్రామ

మునఖుట్టునట్టియాషధములగూర్చి హోమముచేయవలెను. భక్ష్యములతోగూడినయన్న ముచే బలిక్రియను చేయవలెను.

మఖానక్షత్రమునకు

మూ. గాయత్రీమంత్రజాప్యంచ లక్షమేకం ప్రయత్నతః,
హవనం విధివత్కుర్యా త్తర్పణం మార్జనం తథా. 21

గాయత్రీ జాతవేదమంత్రములను రెండులక్షల పర్యాయములు జపించవలయును. పిమ్మట దశాంశక్రమముగ హోమతర్పణమార్జనములను జేయవలయును.

పుబ్బానక్షత్రమునకు

మూ. గాయత్రీ మూలమంత్రేణ పంచలక్షజపః స్మృతః,

ఎనిమిదవభాగము ద్రవ్యమును బ్రాహ్మణునకు దానము చేయవలయును. పిమ్మట లక్షపర్యాయములు గాయత్రీమంత్రమును జపింపవలయును. గోదానము చేయవలయును.

ఉత్తరాఫల్గునీనక్షత్రమునకు

మూ. హరివంశశ్రవణం కుర్యాద్వారమేకం చ తత్పరః. 23
గాయత్రీమూలమంత్రేణ దశాంశతజపః స్మృతః,

హరివంశమును మిగుల భక్తితో పారాయణముజేయవలయును. మఱియు నా మానవుడు తనగృహమునందలి ద్రవ్యమునం దాఱవభాగమును దానముచేయవలయును. పిమ్మట బదివేలు గాయత్రీమంత్రమును జపింపవలయును.

హస్తనక్షత్రమునకు

మూ. జాతవేదేతి మంత్రేణ పంచాయుతజప స్తథా. 24
గోదానం చ విశేషేణ శయ్యాదానం తథా ప్రియే,

తనయింటియందున్న ద్రవ్యములో నెనిమిదవభాగమును పుణ్యకార్యములయం దుపయోగింపవలయును. పిమ్మట నేబదిపర్యాయములు జాతవేదమును మంత్రమును జపింపవలయును. అంతట దశాంశక్రమముగ హోమతర్పణమార్జనములను జేయవలయును. మృష్టాన్నదానమును జేయవలయును. గోదానశయ్యాదానములను జేయవలయును.

చిత్రాదినక్షత్రములు

మూ. హవిష్యాన్నం బలౌ హోమే చిత్రాన్నం త్వష్టృపాలితే. 25
శుద్ధాన్నేన బలిర్దేవో వాయవ్యే పాయసం యవైః,
ఐన్ద్రాగ్నేయః పాయసం హోమే గన్ధమాల్యే బలౌ బలౌ. 26

మైత్రే ఘృతాన్నం హోమార్థే సూరణః కటుకైః పునః,
ఐన్ద్రేహోమేచరుబలిః నైరృతే మూలమాషకైః. ౭౬
ఆర్యేతు శాలయోహోమే ద్వయోస్తు కృసరోబలౌ,
కుల్మాషావైశ్వాదేవర్థే హోమార్థే పాయసం బలౌ. ౭౭
గన్ధమాల్యబలిర్హోమే వైష్ణవే రక్తతణ్డులైః,
ఘృతముద్గబలిఃశీర సమిద్ధోమశ్చ భానవే, (వాసవే). ౭౮
హోమే మన్దారపుష్పాణి వారుణేపాయసం బలౌ
ప్రాజాపత్యేచ హవిషాజైకపాత్పరికల్పితే. ౭౯
పృషదాజ్యేన హవిషా అహిర్బుధ్న్యబలిః పునః,
అశ్వైఃపూషదైవత్యే గన్ధమాల్యబలిస్త్రిషు. ౮౦
సర్వలక్షణసంయోగో భక్తిర్వైద్యద్విజాతిషు,
చికిత్సాయామనిర్వేదః తచ్చారోగ్యస్యలక్షణమ్. ౮౧

ఇతి చతుర్థాధికారః.

ఇతి శ్రీనాథపణ్డితకృతౌ పరహితసంహితాయాం సాధారణకాణ్డే
ప్రథమస్సమాప్తః.
ఆతురవృత్తాధికారశ్చతుర్థశ్చ.

వ్యా. చిత్రానక్షత్రమునకు నేతితోకూడినయన్నము బలికిని, హోమమునకు చిత్రాన్నమును ఉపయోగింపనగును. స్వాతీనక్షత్రమునకు శుద్ధాన్నముచే బలియుం, యవలతోగూడినపాయసముచే హోమంబును చేయవలెను. విశాఖానక్షత్రమున పాయసమును హోమముచేసి గంధమాల్యములచే బలియుచేయవలెను. అనూరాధానక్షత్రమున నేతితోకూడినయన్నమును హోమముచేసి ఆవాలతోగూడిన కందగడ్డను హోమముచేయవలెను. జ్యేష్ఠానక్షత్రమున చరువు (పక్వాన్నము)ను హోమముచేసి దానినే బలికి నుపయోగించునది. మూలానక్షత్రమున ఔషధములతోగూడినమాలములను, పూర్వాషాఢానక్షత్రమున శాలితండులములను హోమముచేసి, ఈరెండునక్షత్రములకును కృసరము (పెసలపప్పును నువ్వులను బియ్యమును ఒకటిగజేర్చి పక్వముచేయబడినపులగము)ను బలిచేయునది. ఉత్తరాషాఢానక్షత్రమున కుల్మాషము(ఉడికించినమినుము)లను హోమముచేసి, పాయసమును బలియిచ్చునది. శ్రవణనక్షత్రమున గంధమాల్యములను బలియిచ్చి, ఎఱ్ఱనిబియ్యమును

హోమముచేయునది. ధనిష్ఠానక్షత్రమున పెసలను నేతిని బలియిచ్చి, పాలను సమిధలను హోమముచేయవలెను. శతభిషనక్షత్రమున మందారపుష్పములచే హోమముచేసి, పాయసము చే బలినిచ్చునది. పూర్వాభాద్రానక్షత్రమున భరణీనక్షత్రమునకు జెప్పిననువ్వులను బెల్లమును తేనెను కలిపి హోమముచేయునది. ఉత్తరాభాద్రానక్షత్రమున పృషదాజ్యము (నెయ్యిని పెరుగును కలిపినహవిస్సు)చే హోమముచేయునది. రేవతీనక్షత్రమున ఖండ శర్కరచే హోమముచేయునది. మరియం పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి, యను నీమూడునక్షత్రములయందును గంధమాల్యములచే బలిహరణము చేయునది.

మరియం రోగికి ఉండులక్షణములు మంచివియై, వైద్యునియందును బ్రాహ్మణుల యందును ద్వేషబుద్ధిలేక భక్తికల్గి, చికిత్సజేసినొనుటయందు విసుగుచెందక శ్రద్ధగల్గి యున్నచో నారోగికి ఆరోగ్యము చేకూరు నని యెఱుంగునది.

ఇచ్చట నీవివరణము నెఱుంగునది:—ఎవరికైనను జన్మనక్షత్రమునాడు రోగము సంభవించినచో నయ్యది ప్రబలమై మిక్కిలి కష్టసాధ్యమగును కావున దానికి దగినశాంతి జేయుట యావశ్యకము. అట్టియెడ అశ్వినీనక్షత్రములలో నెయ్యది తనకు జన్మనక్షత్ర ముగనుండునో ఆనక్షత్రమున రోగముసంభవించినపుడు పైజెప్పినరీతిగ నాయారోగ్యప్రతి రూపమునుజేసి విధ్యుక్తముగ పూజాదివిధులనెరవేర్చి, ప్రతిమను దానముచేసి మిగ్గిలి పైజెప్పినరీతిగ నాయానక్షత్రములకు జెప్పినద్రవ్యములచే హోమంబును, బలిహరణంబును చేయవలెను. హోమద్రవ్యములు ఆయానక్షత్రమునకు నిర్ణీతముగనున్నను ఆయాద్రవ్య ములను నేతితో తడిపి హోమముచేయవలెను.

మరియు నిచ్చట ఆయానక్షత్రములకు హోమబలిద్రవ్యములనిర్ణయమును వరు సగ జెప్పనప్పుడు మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, అను నీనాల్గునక్షత్రములకుమాత్రము ద్రవ్యనిర్ణయము జెప్పియుండలేదు. గ్రంథకర్త అన్నిటికిని నియతముగ జెప్పి యీనాల్గు నక్షత్రములకుమాత్రము జెప్పకుండుటకు కారణము తెలియదు; కాని ఈవిషయమున గ్రంథపాత ముండునని యూహింపవలసియున్నది.

ఇత్తెఱంగున శ్రీనాథపండితవిరచిత పరహితసంహితయందు సాధారణకాండమనునది ప్రథమకాండము సంపూర్ణము.

ఇతి విశ్వనాథరచితాపరహితబోధిన్యుదారపరతన్త్రా,
పరహిత తన్త్ర వ్యాఖ్యాయాదాద్ధీసతాం ముదేద్యనిశమ్.

ఇతి శ్రీశ్రీశ్రీకాళహస్తిసంస్థానాస్థానవిద్వద్వరేణ్యులును సర్వతంత్రస్వతంత్రులు నగు బ్రహ్మశ్రీ కుంభకోణము లక్ష్మీనృసింహశాస్త్రులవారిచరణకమలసంసేవాసమాసాదిత పాణినీయాదిశాస్త్రవిజ్ఞానసముల్లసితుండును, శ్రీమాన్ వైద్యరత్న పండిత. డి. గోపాలాచార్యులవారి యాయుర్వేదాశ్రమమునం దాస్థానవిద్వాంసుడుగ నున్నవాడును, కౌండిన్యగోత్రవిరాజమాన నుదురుపాటివంశపయఃపారావారసుధాకరుండును, బ్రహ్మశ్రీ అగ్నిచిత్ సీతారామవాజపేయయాజి శ్రీసీతామ్బాసోమపీథిసీతనూభవుండును నగు వైయాకరణ విద్వాన్ శ్రీ పండిత విశ్వనాథశాస్త్రిచే విరచితంబైన పరహితబోధిని యను పరహితసంహితాంధ్రీవ్యాఖ్యానమున సామాన్యకాండ మరు ప్రథమకాండ వ్యాఖ్యానము సమాప్తము.

చెన్నపురిః వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1952

నిఘంటువులు

శ్రీకాంశశేషము, సటీక	...	1	12
విశ్వశేషము, (విశ్వనిఘంటువు) సటీక	...	2	8
మేదినీశేషము ,,	...	4	0
హారావళి, ఏకాక్షరీశేషము ,,	...	1	0
అమరము, ప్రథమకాండము మూలము టీక	...	0	10
అమరము 3 కాండలు, మూలము	...	1	0
అమరము, సటీక, మేలుకాగితము, బలిశో	...	5	0
వావిళ్ల నిఘంటువు 1-వ సంపుటము (అ మొదలు ఔ వఱకు)	...	10	0
,, 2-వ సంపుటము (క మొదలు ఱ వఱకు)	...	12	0
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బరాయశాస్త్రికృతాంధ్రనిఘంటువు		10	0
లఘుశబ్దార్థచంద్రిక ,,	...	6	0
శ్రీవేంకటేశాంధ్రము, పద్యము	...	0	6
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీక, అకారాద్యనుక్రమణికతో	...	2	0
బాలచంద్రోదయము, అలఘుకౌముది	...	1	0
నీటికాలపుకవిత్వము, శ్రీ ఆ ఉమాకాంతముశాస్త్రి	...	3	0
తెనుగుసామెతలు with English Translation by Captain Carr		2	0
Translation Guide, English to Telugu & *Vice Versa*		2	8
సులక్షణసారము, సటీక, కొత్తపల్లి	...	1	8
ఆంధ్రశబ్దమంజరి, బ|| సీతారామాచార్యులు	...	0	8
Sankaranarayana's English-Telugu Dictionary, శ్రీశంకర నారాయణగారి నిఘంటువు, (ఇంగ్లీషుపదములకు తెనుగు అర్థములు)	...	15	0
English-Telugu Pocket Dictionary ఇంగ్లీషు-తెనుగు పాకెట్టుడిక్షనరి	...	5	0
సంస్కృతాంధ్రనిఘంటువు (సంస్కృతపదములకు తెనుగు అర్థములు)		3	8
ఆంధ్రభాషాభూషణము, పద్యవ్యాకరణము	...	0	6
ప్రౌఢవ్యాకరణము, బ|| సీతారామాచార్యులు	...	1	8
బాలవ్యాకరణము, చిన్నయసూరిగారిది	...	1	4
డిటో శ్రీయులును వేంకటరమణయ్యగారి టీకతో	...	3	0
లఘువ్యాకరణము, శ్రీవేవము వేంకటరమణశాస్త్రి	...	1	0
ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణము	...	1	0
శ్రీరావిపాటి గురుమూర్తిశాస్త్రిగారి తెనుగువ్యాకరణము	...	1	8


వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
పోస్టుబాక్సు 1372 292, ఎర్రబాళ్ళవీధి, మద్రాసు. 1

INDIRA GANDHI MEMORIAL LIBRARY
UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

Cl. No. [illegible] Acc. No. [illegible]

DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.



UNIVERSITY OF HYDERABAD, LIBRARY

Acc. No. 25 Call No. 610 T
S34P

AUTHOR శివనాథ

TITLE & Year వరదాంబ అనంతాలు

INDIRA GANDHI MEMORIAL LIBRARY
UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defacted or lost.

Help to keep this book fresh & clean